UNIVERSAL
LIBRARY
OU_206202
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Call No T 181.4 S49B Accession No T1134

Author

Title

This book should be returned on or before the date last marked below

శ్రీ:

భగవద్గీతాశాస్త్రము

తాత్పర్యసహితము.

ఇయ్యది

కడప మ్యూనిసిపల్ హైస్కూలునందు బ్రధానాంధ్రపండితుడగు

కావ్యస్మృతితీర్థ

జనమంచి శేషాద్రిశర్మవిరచితము.



చెన్నపురి

వావిళ్ల ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1930

సర్వస్వామ్యములు గ్రంథకర్తయధీనములు.

PRINTED AT
THE 'VAZHLA' PRESS,
MADRAS. - 1930.

నవీనసమాలోచన.

జ్ఞానస్వరూపుల్లారా! ఈ గ్రంథమున భగవద్గీత సర్వసాధారణమైన ప్రతిపత్తిని పొందినందున దానిలో గొంతభాగము నుదాహరించుట యలవాటుగానైనది. ఈ వ్యాసములు ముఖ్యముగా నుదాహరింపబడిన ప్రకారమున బ్రహ్మవిద్య యని యుపదేశము చేసినవానిని తిరిగి వానినుండి స్వబడుచుండెనని పెద్దలందరు శాస్త్రమాట యొప్పుకొనరు. కాబట్టి వీటిని నేర్చుకొనువారిపంక్తియే యధికము. ఈ ప్రవచనమున ఫలమున్నదా లేదా యనుచర్చ ముప్పిరు వాకినపడినను గీతాశాస్త్రమునందే

"యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహం,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః."

అను శ్రీకృష్ణవాక్యము కినుబడియెడిని. "యాదృశీ భావనా యస్య సిద్ధిర్భవతి తాదృశీ" యన్న సూక్తి కర్తృత్వనికాదు. ఏ భావనముగ భగవంతుని స్మరింతురో యాభావము ననుసరించియే ఫలము గలుగును.

శ్రీకృష్ణావతారతత్త్వమునందు భగవంతునియుపదేశములలో దీనిం జేర్చవలసినందున గీతాశాస్త్రమునకు జిన్నటీక వ్రాసితిని ఆగ్రంథమున నున్న దానినే విశదీసి ప్రత్యేకముగా ముద్రించితిని. పారాయణమున కనుకూలముగా నుండుటకై మూలమునుగూడ జేర్చితిని. భగవద్గీతల కెందఱో వ్యాఖ్యల వ్రాసిరి. నాకుం దోచినట్లు నేనును వ్రాసితిని. కర్మసిద్ధాంత

మునే ప్రధానముగా గీతాశాస్త్రము తెల్పునని నాయాశ
యము. ఈభావము సర్వజనాంగీకారమును గాంచునా యని
ప్రశ్నింతురు. ఇన్ని వ్యాఖ్యలుపుట్టుటయం గారణమది చేహారక
పోవుటయేకదా. నాపరిశ్రమమునఁ దోచినయర్థమును వ్రాసి
తిని. నేను మతస్థాపకుఁడనుగాను. అవతారపురుషుఁడనుగాను.
కావున నావ్రాతలు సర్వసమాదృతింగాంచునన్న మూఢవిశ్వా
సము నాకు లేదు. దీనియం దించుకయే సారముండిన భగవ
దనుగ్రహపాత్రమై వ్యాపించును ఇదియొక్కటియే నాకుంగల
నమ్మకము.

సనాతనమతాచారధ్వంసకులు ప్రచ్ఛన్ననాస్తికులు కొం
దఱు గీతావాక్యముల నుదాహరించుచు విపరీతార్థములఁజెప్పు
చు వర్ణాశ్రమధర్మములు నడుమఁ గల్పింపఁబడిన వందురు. అట్ట
ఘట్టనులయంద వారుచెప్పునర్థ మపార్థమని యించుకపెంచివ్రా
సితిని. వర్ణాశ్రమముల దూషింప నిష్టమున్న నానిచేసి పురు
షార్థముల సాధింపవచ్చును. కాని యది శ్రీకృష్ణవాక్యమునిమా
త్రము చెప్పవలదని కోరెదను. ఇదియే వారికి నాచెప్పమాట.
తక్కినవిషయములు గ్రంథమును బఠించినం దెలియును
ఇందు నాయజ్ఞానమునఁ దప్పులుపడినచో నామందెలిపి సవరిం
చుకొనఁజేయఁ బండితులఁ బ్రార్థించువాఁడ. ఇంతమాత్ర మను
గ్రహము నునుఫుఁడని మఱియొక్కపర్యాయము పండితాఖం
డలులం గోరువాఁడను. ఇంతకంటె విశేషములు లేవు.

ఇట్లని విన్నవించు భక్తపాదసేవకుఁడు,

జనమంచి శేషాద్రిశర్మ.

శ్రీ. శ్రీ. శ్రీ.

భగవద్గీత లు.

మొదటియధ్యాయము.

ఆసమయమున స్థినులెల్ల విచ్చలవిడిగా చుచుకొ
నిస్వమిత్రులబంధువులఁజూచి సంభాషించుచుండుఁ. ( )
శంధి కాలమునఁ నీకొడుకు దుర్యోధనుఁడుపాండవసేనాసముద
యము సమృద్ధికోఁ న్నామానుని ఏణముచేయఁ గట్టాయితంబై
ఫుండఁగాంచి శంసనగునుండఁగ ద్రోణాచార్యునికడకేఁగి
ఫుట్లు వలికెను. ( ) నీను బాచా ర్య! పాండుపుత్రులవశేషం
దున్ని యీగొప్పసేనను వలకించుము. ద్రుపదుపుత్రుఁడు నీవు
శిష్యుఁడు ద్రుపదపుత్రుండు నగుధృష్టద్యుమ్ముని చే నమర్పఁబడ
ఏన్నది. ఆతనియాధిపత్యమున నున్న ది. (౪-౫-౬) నారిసైన్య
మునందును భూతాగ్రేసములు ధనుర్ధరులలోఁ నగ్రగ్యులు యుద్ధ
రంగమున భీమార్జునసమానులు నగువారు పెక్కండ్రు గలరు.
సుయుధానుఁడు విరాటుఁడు మహారథుండగు ద్రుపదుఁడు,

ధృతరాష్ట్ర ఉవాచ.—ధర్మక్షేత్రేకురుక్షేత్రేసమవేతాయుయుత్సవ,
మకాఃపాండవాశ్చైవకిమకుర్వతసంజయ.౧.సంజయఉవాచ.—దృష్ట్వా
పాండవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా. ఆచార్యముపసంగమ్య రాజా
నమబ్రవీత్. ౨. పశ్యైతాం పాండుపుత్రాణామాచార్య మహతీం
చమూం, వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవశిష్యేణ ధీమతా. ౩. అత్ర
శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి. యుయుధానోవిరాట శ్చ

ధృష్టకేతువు, చేకితానుడు, వీర్యశాలియగు కాశీరాజు, పురుజిత్తు, కుంతిభోజుడు, శైబ్యుడు, విక్రమాఢ్యుడగు యుధామన్యువు, అత్యంత శుష్టమూజుడు, నభిమన్యుడు, ద్రౌపదీ పుత్రులందఱును, వసుదానులైన యుభయ పక్షములందలి (వేఱుగుగుర్తింపఁబడిన) ప్రధాన యోధులు (వేన్నుగుర్తింపులతోఁ బోరఁగలవారు) ఇది పాండవసేనావీరవర్ణనాంతము.(౭)ఇక మనసేనయందు సమర్థులగువారిం జేర్కొనుచున్నాఁడను. నాకు నాయకులగువారిని సంజ్ఞార్థముగాఁ జెలిపెద. శ్లోకము

(౮-౯) నీవును (ద్రోణుఁడవు) భీష్మాచార్యుఁడు, కర్ణుఁడు కృపుఁడు, యుద్ధమందు గెలుపునొందఁగల మేటిమగం డితఁడామయ, వికర్ణుఁడు సౌమదత్తియు, జయద్రథుఁడు ననువారు గలరు. వీరుగాక వెక్కుండ్రుశూరులు నాకొఱకై ప్రాణముల నర్పింప సిద్ధముగ నున్నవారు గలరు. నానాశస్త్రాస్త్రధరులు, యుద్ధవిశారదులు. (౧౦) మనబలము భీష్మాభిరక్షితమయ్యును జాలకియున్నది. పాండుపుత్రులబలము భీమాభిరక్షితమై చాలయున్నది. (౧౧) కావున మనప్రయోజనమందుఁగల యెల్లమార్గ

ద్రుపదశ్చ మహారథః. ౪. ధృష్టకేతుశ్చేకితానః కాశీరాజశ్చ వీర్యవాన్, పురుజిత్కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః. ౫. యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్, సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః. ౬. అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ, నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే. ౭. భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః, అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిర్జయద్రథః. ౮. అన్యే చ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః, నానాశస్త్రప్రహరణాస్సర్వే యుద్ధవిశారదాః. ౯. అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితం, పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితం. ౧౦. అయనేషు చ సర్వేషు

ములనాక్రమించి భీష్మునే కాపాడుచూనియుండుడుము. మీరెల్ల రీకార్యమునందు బద్ధాదరులు కావలయును (౧౧) అని దుర్యోధనుడు పలుక వారలకెల్ల సుచ్చాహాసముగలుగుపొంది గురువృద్ధుడగు నాపితాతుహృదయుడు సింహనాద మొనరించి ప్రతాప దుర్యోధనకముగా శంఖమొత్తెను. (౧౨) వెంటనే వారలెల్ల శంఖములు భేరులు చూరించిరి. భేరీశబ్దానకగోముఖవాద్యముల నైనియు మ్రోయుజేసిరి. ఆశబ్దము నిశ్వాక్కుల నెల్లయెడల వ్యాపించెను.

అర్జునవిషాదయోగము.

(౧౪) అట్టితఱి శ్వేతాశ్వములంబూన్చిన యద్భుతరథ మున్నిల్పి మహాధనుర్ధరుడు మాధవుడు పాండవుడు దివ్యశంఖములనూదిరి. (౧౫) అందు హృషీకేశుడగు శ్రీకృష్ణుడు పాంచజన్యమును ధనంజయుడు దేవదత్తమును బూరించిరి. భయంకరకర్ముడగు వృకోదరుడు పౌండ్రమనుమహాశంఖమును బూరించెను. (౧౬) కుంతికిం బుత్రుడగు యుధిష్ఠిరుడు అనంతవిజయ నామకశంఖము

ధృతాభాగముపస్థితౌ, భీష్మమేవాభిరక్షంతు భవంతస్సర్వ ఏవహి. ౧౧. తస్య సంజనయన్ హర్షం కురువృద్ధ: పితామహ:, సింహనాద వినద్యోచ్చైశ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్. ౧౨. తత: శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖా:, సహసైవాభ్యహన్యంత స శబ్దస్తుములోఽభవత్. ౧౩. తత: శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ, మాధవ: పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతు:. ౧౪. పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయ:, పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదర:. ౧౫. అనంతవిజయం

నొత్తెను. నకులసహదేవులు సుఘోషమణిపుష్పకములను శంఖముల నొత్తిరి (౧౭-౧౮) ధనుర్ధారులలో మేటియగు కాశిరాజు మహారథుడగు శిఖండియు ధృష్టద్యుమ్ను విరాటులు, సంగర రంగముల నజయ వెఱుంగనిసాత్యకియు ద్రుపదుడు, ద్రౌపదీపుత్త్రులు మహాబాహువగు నభిమన్యుడు వేఱువేఱ తమతమశంఖముల నొత్తిరి (౧౯) ఆశంఖముల సుఘోషము ధార్తరాష్ట్రులహృదయములు భేదించుచుఁ దుములమై నభమును భూమిని నావరించెను. (౨౦) అంతఁ గపిధ్వజుఁడగునర్జునుఁడు శస్త్రప్రయోగ మారంభింపఁ బడనుండఁగా ధనుస్సు నెక్కుపెట్టి శ్రీకృష్ణపరమాత్మం గాంచి యిట్లు పల్కెను.

(౨౧-౨౩) అచ్యుతా! ఈసంగరమందు నేనెవ్వరితోఁ బోరాడవలయునో యుద్ధము నాతో నొనరింప సన్నద్ధులై యున్న వారిని జక్కఁగాఁ జూచుటకు నాయీరథము రెండు

రాజా కుంతీపుత్త్రో యుధిష్ఠిరః, నకులస్సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ. ౧౬. కాశ్యశ్చపరమేష్వాసశ్శిఖండీ చ మహారథః, ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః. ౧౭. ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే. సౌభద్రశ్చ మహాబాహుశ్శంఖాన్ దధ్ముః పృథక్పృథక్. ౧౮. సఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్, నభశ్చ పృథివీం చైవ తుములోఽభ్యనునాదయన్. ౧౯. అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః, ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః.౨౦. హృషీకేశం తదా వాక్యమిదమాహమహీపతే, అర్జునఉవాచ.—సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత. ౨౧. యావదేతాన్ నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్, కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణ

సేనలనడుమను నిలుపుము. దుర్బుద్ధుడగు దుర్యోధనునకు యుద్ధ
ములోఁ బ్రియము నాపాదింపఁగోరి యుద్ధ మొన
రింపనున్న వారిని నే బరికింపవలయును. (౨౨-౨౩) అని పలికిన
యర్జునునిమాటలు విని హృషీకేశుఁడు తా నడుపఁబూని
యున్న యాదివ్యరథము నాసేనామధ్యభాగమున నిలిపి భీష్మ
ద్రోణప్రాశికృపప్రభృత్యులయెదుటను దక్కినభూపాలసమ
మునను నోపార్థ! వచ్చియున్న యీకౌరవులను జూడుము.
(౨౫) అని భగవంతుఁడు పలికినంతనే యర్జునుఁ డుభయసేనల
యందును గలతండ్రులను, తాతలను, గురువులను, మేనమామ
లను, సహోదరులను, బుత్త్రులను, పౌత్త్రులను, మిత్త్రులను,
మామలను, సుహృదులను దిలకించెను (౨౭) వారెల్లరు యుద్ధ
సన్నద్ధులై వచ్చియున్న వారే. ఎల్లరు బంధువులే కావున వారి
నందఱఁ జూడఁగనే యర్జునునిమది మితిమీఱినకరుణ గలిగెను.
(౨౮) దానిచే నొకవిచారము పుట్టెను. దానిచే మనస్సు వెన్న
వలెంగరఁగెను. కావున శ్రీకృష్ణుని గాంచి యిట్లు భాషించెను.

సముద్యమే. ౨౨. యోద్ధ్యమానానవేక్షేఽహం యఏతేఽత్ర సమాగతాః,
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః. ౨౩. సంజయఉవాచ.—
ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత, సేనయోరుభయోర్మధ్యే స్థాప
యిత్వా రథోత్తమమ్. ౨౪. భీష్మద్రోణప్రముఖతస్సర్వేషాం చ మహీ
క్షితాం, ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి. ౨౫. తత్రా
పశ్యత్స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్, ఆచార్యాన్ మాతులాన్
భ్రాతౄన్ పుత్త్రాన్ పౌత్త్రాన్ సఖీంస్తథా. ౨౬. శ్వశురాన్ సుహృద
శ్చైవ సేనయోరుభయోరపి, తాన్ సమీక్ష్య స కౌంతేయస్సర్వాన్ బం
ధూనవస్థితాన్. ౨౭. కృపయా పరయావిష్టో విషీదన్నిదమబ్రవీత్,

(౨౯) శ్రీకృష్ణా! యుద్ధము చేయఁగోరి వచ్చియున్న యీ మాబంధుజనులఁ జూడఁగనే నాయవయవము లన్నియు విరవిరఁబోవుచున్నవి. మో మెండిపోవుచున్నది. నాశరీరము వడంకుచున్నది. తనువెల్ల రోమాంచితమయ్యెను. కాన మ్రాన్పడుచున్నది (౩౦) ఇంతియగాదు. హస్తమునుండి గాండీవము జాఱిపడి పోవుచున్నది. నాయిచ్చర్మము మాడిపోవుచున్నది. ఇన్నియు నిట్టులుండఁగా నామనస్సు నిలుకడమాని యెట్లో యున్నది ఇంతకు మనశ్శాంచల్యము నాకెన్నఁడును గలుగ లేదు. ఇట్లు లుండుటంబట్టి నే నిందు నిలువఁ జాలకున్నాఁడను. కేశవా! ఇట్టి విషమస్థితి నాదేహమునఁ గలుగుటయటుండనిమ్ము. (౩౧)అమంగళమును సూచించు శకునములను జూచుచున్నాఁడను. ఇవియే విపరీతశకునములని పెద్దలందురు. ఈయుద్ధము నందు నాబంధువులు లోనగువారిని జంపినందున నాకేమియు శ్రేయస్సు కలుగఁబోదు. (౩౨) కృష్ణా! విజయమును గోరను. రాజ్యమును గాంక్షింపను. సుఖముల నాశింపను. ఇందఱిని బంధువులను వధించినతరువాత నాకు రాజ్యమేల? భోగము లేల? జీవితముమాత్ర మేలకి (౩౩) మహానుభావా! ఎవ్వారి

అర్జున ఉవాచ.—దృష్ట్వేమం స్వజనం కృష్ణయుయుత్సుం సముపస్థితం. ౨౮. సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి, వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే. ౨౯. గాండీవం స్రంసతే హస్తాత్త్వక్చైవ పరిదహ్యతే, న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః. ౩౦. నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ, న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే. ౩౧. న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ. కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేన వా. ౩౨. యేషామర్థే కాంక్షితం

కొఱకు రాజ్యమును, భోగమును, సుఖములను మున్నుకావల
యునని మనసున నెంచుచుంటినో వారే ప్రాణములపై నభి
లాషమును మాని ద్రవ్యముల వదలిపెట్టి యుద్ధముచేయ వచ్చి
యున్నారు. పోనిమ్ము. వీరేమి సామాన్యబంధువులని సమా
ధానము చెప్పుకొందునా. ఆవిషయము లేదు. వారెవ్వరెవ్వరో
వచించెద. అవధరింపుము (౩౪)కొందఱు గురువులు, కొందఱు
తండ్రివరుసవారు, కొందఱు పుత్త్రులు, కొందఱు పితామహులు,
కొందఱు మేనమామలు. ఇంకఁ గొందఱు మామలు. కొందఱు
పౌత్త్రులు మఱికొందఱు బావమఱఁదులు. మఱియును గొందఱు
బంధువులుగ నున్నారు. (౩౫) మధుసూదనా! వారు తెగించి
నన్నుఁ జంపినఁ జంపనిమ్ము. మూఁడులోకములు రాజ్య
ముగా నాకుఁగలిగినను నే నాకారణమున వారిం జంపంబలం
పను. ఇట్టి దృఢసంకల్పముగల నే నొకభూభాగముకొఱకై
వధింపఁ దలంతునా (౩౬)జనార్దనా! ధార్తరాష్ట్రులను జంపుటం
జేసి మనకేమి ప్రీతి కలుగఁగలదు? సుఖమేల లేదని ప్రశ్నింతువు
కాఁబోలు? నిరపరాధులమయి ధర్మమునకు లోఁబడిన మనలఁ
జంపఁదలంచు నీపాపాత్ముల వధించుటచే మనలను మహాపాపమే
యాశ్రయింపఁగలదు. (౩౭)మాధవా! అట్టులగుట బాంధవు

నో రాజ్యం భోగాస్సుఖాని చ, త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాంస్త్యక్త్వా
ధనాని చ. ౩౩. ఆచార్యాః పితరః పుత్త్రాస్తథైవ చ పితామహాః, మాతు
లాశ్శ్వశురాః పౌత్త్రాస్శ్యాలాస్సంబంధినస్తథా. ౩౪. ఏతాన్న హంతుమి
చ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన, అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిన్ను
మహీకృతే. ౩౫. నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్స్యాజ్జనార్దన, పాప
మేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః. ౩౬. తస్మాన్నార్హావయం

లంగూడిన యీధార్తరాష్ట్రులను వధింప మనమస్మాలము కాము. అంతియ కాదు స్వామీ! స్వజనమును వధించి మన మేమి సుఖపడుదుము. అదొక సుఖ మనఁదగునా? నీవలెనే వారును బాప మని యుద్ధము మానవలదా యందువేమో. వినుము(౩౮)ఈదుర్యోధనాదులు లోభముచేఁ జెడినబుద్ధులుగలవారు. కావునఁ గులక్షయకృతదోషమును, మిత్రద్రోహానువలనఁ గలుగుపాతకమును గనువారు కారు. కాఁబట్ట వారు తమప్రయత్నమును మానఁజాలరు. మఱొక్కయభిప్రాయము నాకుం గలదు. దానినిను.(౩౯)జనార్దనా! మనము కులక్షయకృతమహాదోషము నెఱుఁగుదుమను. కాన మనమే యిట్టిపాపములనుండి తొలఁగుటకేల ప్రయత్నింపఁ బాడు? ఇట్టిదురాత్మలఁ జంపినదోషమేల కలుగునని ప్రశ్నింతువు కాఁబోలును? (౪౦)కులక్షయము కాఁగాఁ జిరకాలమునుండి యనిచ్ఛిన్నముగా వచ్చునట్టికుల ధర్మములు నశించును. అట్టిధర్మములు నశింపఁగా వంశమెల్ల నధర్మదూషితంబై యగును.(౪౧)శ్రీకృష్ణా! దాన నట్టమేఁగన్న. అధర్మమభివృద్ధినొందుటవలనఁ గులకాంతలు భ్రష్టలగుదురు. కులస్త్రీలు దుష్టులఁ బొందఁగా(౪౨)నో వార్ష్ణేయా వర్ణసంకరమ

వంతం ధార్తరాష్ట్రాన్ స్వబాంధవాన్, స్వజనంహి కథం హత్వా సుఖినస్స్యామ మాధవ. 3౭. యద్యప్యేతే న పశ్యంతి లోభోపహతచేతసః, కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకం. 3౮. కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుం, కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన. 3౯. కులక్షయే ప్రణశ్యంతి కులధర్మాస్సనాతనాః, ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత. ౪౦.అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః, స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః. ౪౧. సంకరో నరకాయైవ

గును ఆవర్ణసంకరము కులము నశింపఁజేసినవారలకుఁ గులమున కును నరకముగొఁఅకేయగును. తర్పదు.టట్లుకాఁగా వారలపితృ దేవతలు పిండము లుదకక్రియలును లేనివార లై యూర్ధ్వ లోకనులు తొలఁగఁగా నధోగతికింబోవుదురుగదా శ్రీహరీ! (౪౩) వర్ణసంకరములను జేయు కుల ఘాతకులనగు నీదోషము లచే నెంతకాలమునుండియో వచ్చుచున్న జాతిధర్మములు నశిం చును. ఓజనార్దనా!(౪౪)నరమేన్వారల! కుధర్మములు తుదముట్టి నశింపఁగా నున్నమానవులకు నరకమునందు నిరంతరవాసము కలుగునని వినుచున్నారము (౪౫)అక్కటా! అయ్యో! మహా పాపమునుజేయ సిద్ధులమైయున్నారమే. ఏరాజ్యమును బడయ నాశించిరాని దానిచే బంధుజనుల వధింపఁబూనితిమికదా (౪౬) నీ పూరకున్న వారు నిన్నుఁ బొలియింపఁగా నందువేమో. శస్త్రసన్న్యాస మొనరించి ప్రతిక్రియ చేయకయున్న నన్ను శస్త్రపాణు లై ధార్తరాష్ట్రులు యుద్ధమునఁ జంపుదురేని యది నాకత్యంతక్షేమకరమే యగును. ధృతరాష్ట్రమహారాజా! అని యీరీతిగాఁ బలికి యర్జునుఁడు శోకభరమున మానసము వివశతనొందఁగా బాణము లెక్కుపెట్టియున్నకోదండమును

కులఘ్నానాం కులస్య చ,పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః ౪౨. దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః, ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః. ౪౩. ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన, నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ. ౪౪. అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయం, యద్రాజ్యసుఖలోభేన హంతుం స్వజనముద్యతాః. ౪౫. యది మామప్రతీకారమశస్త్రం శస్త్రపాణయః, ధార్తరాష్ట్రా రణే హన్యుస్తన్మే పరమక్షేమం. ౪౬. సంజయఉవాచ.—ఏవ

విడిచి యుద్ధరంగమునందు రథంబుపైఁ గూలఁబడెను. అని సంజయుండు తెలిపెను.

ఇది అర్జునవిషాదయోగము.

మహాశయులారా! భగవద్గీతాశాస్త్రమునం దిది తొలి యధ్యాయము. ఇది యర్జునవిషాదయోగ మనంబడును. దీని విషయమున వ్రాయఁదగినవిశేషము లేనిగల వనరాదు. వెక్కు-విశేషములు గలవు. నాయూహల నిందుఁ జొప్పించి వ్రాయక వదలరాదు. వాని నించుక యనధానముతో నాలకింపుఁడు. తొలుచొలుత శ్రీభగవద్గీతలపైఁ గలయాక్షేపములలోఁ గొన్నింటిని వ్రాసి సమాధానము తెల్పెద.

(౧) ఇరుదెగలవారును బ్రాణములఁదీసికొనఁబూని యెపు డెపుడు యుద్ధ మారంభింతమా యని యున్నసమయమున నీ యుపదేశములు జేయ నందు నిన్నింటిని జేయసాధ్యమా? ఇది విశ్వాసపాత్రమా?

(౨) భగవదుపదేశము శ్రద్ధాన్విత నర్జునుఁడు యుద్ధము చేయఁబూనియుండునా? అట్లు పూనినచో నిది యుపనిషన్మా మునకుఁ దగునా?

(౩) శ్రీకృష్ణార్జునులు శ్లోకరూపమునఁ బ్రశ్నోత్తరములను జరపిరా? లేక వారిమాటలను విన్న మతెవ్వరే నిట్లు ఛందో

ముక్త్వార్జునస్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్; విసృజ్య సశరం చాపం శోక సంవిగ్నమానసః. ౪౭.

అర్జునవిషాదయోగః.

మయముగా నొనరించిరా? "అర్జునఉవాచ శ్రీకృష్ణఉవాచ" అను మొదలగునవివరుమఁజేర్పఁబడినవా? లేక వారినోటనుండియే వచ్చెనని నమ్మవచ్చునా? "ఏవముక్తార్జునస్సంఖ్యే" అను మొదలగునవి యెవరు చెప్పిన ట్లూహింపనగును!

(ర) ఈగీతలయం దేవిషయమును శ్రీకృష్ణమూర్తి యుపదేశించినదికలదని మనము నిశ్చయింపవచ్చును?

(శి) మన మీగీతలనుండి కర్మభక్తివైరాగ్యమార్గములలో దేనిని బ్రధానముగా నమ్మి నేర్చుకొనవచ్చును!

అను నీయైదును బ్రధానసంశయములు. వీనికి సమాధానము వ్రాయుచున్నాఁడను.

నాస్తికుల కీసమాధానములు నికిరావు. మొండివాదముచేయఁగలవారలకును రుచింపవు. మఱియావేశముచేనొడలెఱుంగనివారికిని సమ్మతములు కావు. ఇంకెవ్వరికనిన వ్రాసినవిషయమును జక్కఁగాఁ జదివి యిందుఁగలవిషయము సంగతమా యసంగతమా యని యూహించి నిష్పక్షపాతబుద్ధిచేఁ బరిశీలించి దేశకాలములను సందర్భమునుబట్టి యిది వ్రాయఁదగినదే యనితలంచునంత యోర్పుగలిగినవారలకే పనికివచ్చును. భక్తులగుమీరెల్ల నట్టివారే యని నానమ్మకము. కావున మీమోటమింబూనక యెవరేమనుదురో యని భయంపడక నాకేమి నిందుఁ దెలియనివిషయముగలదేమో యని యనుమానింపక ధైర్యముతో శ్రీకృష్ణపరమాత్మపాదారవిందములను ధ్యానించుచు వ్రాయుచున్నాఁడను. ఎట్టి సమాధానమైనను సర్వసమ్మతము కాదని యెల్లరెఱుంగుదురు. ఇంక వినుఁడు.

అర్జునుఁడు కేవలం బాణక్రియాకుశలుఁడే కాఁడు. ఈశ్వరునిగూర్చి తపస్సునందించి యజ్ఞోపవీతధారియైన పరమేశ్వరుని దేవలోకమున కేగివచ్చినవాఁడు. నరనారాయణులలోఁ దిదివ మును లనుట ప్రసిద్ధము. జన్మముచేతను గర్మముచేతఁగూడ సామాన్యులలోఁ జేర్పఁదగినవాఁడు కాఁడు శ్రీకృష్ణునిసాహా పమున వెలుఁగువాఁడు. విద్వాంసుఁడు నిశేషించి లోకజ్ఞుఁడు మొకలవాఁడు. వ్యాసాదిమునులు చెప్పఁగూడనులు పంచర్మించిన సుకృతమూర్తి. కాబట్టి సామాన్యుఁడుఁగాఁడు ధర్మరాజు సంధి ప్రయత్నపుఁజేసిపుడు తదనుగుణముగా మాటలాడువారి లయం కర్మగుఱ్ఱుఁ ధర్మనుఁడే. కాబట్టి కేవలధర్మోద్ధవిష్టమానసుఁడు కాఁడు. ఇతఁడు క్షత్రియోచితముగఁ బాణాఁడు. స్వల్ప మిగుల నధికము. ఇతఁడు వెలవాఁడను భావనగలమున ప్రత్యర్థిసైన్యముల నుండుట వాస్తవము. కాని యీకాలప్రయుద్ధధర్మము లతనిఁ బోల్చి మహాకాలప్రయుద్ధధర్మము లెట్టివని నిర్ణయింప వలదు. ప్రస్తుతకాలశస్త్రాస్త్రములు తీర్చి యుద్ధముచేయ వలయునని, మధ్యాహ్నపూర్వకృత్యముల నిపుడాపొయుఁగదగు నని సాయంకాలమున యుద్ధము నిలుపవలయుననియు నట్టి సాధారణనియమములు. గదాయుద్ధమున నాభిస్థానమునకుఁ గ్రింద నొప్పింపరాదనుసిద్ధాంతము కలదు. ఆయుధములులేని వానిని రెండుచేతు లెత్తి నిలుచున్నవానిని, శరణము కోట నిడుకొనినవానిని, బహువైశ్యువానిని గొట్టరాదనుసిద్ధాంతములు గలవు. నీనిలో నేదే నొకదాన్ని డించుకమార్పు నొంది నదియు నుంఘనమచ్చును. అంతియగాక యుద్ధరంగమునందును సంబంధములఁ దలంచుకొని మాటలాడవచ్చునన్న యేర్పాటు

కూడఁ గలదు. ఈగీతోపదేశానంతరము ధర్మరాజు ప్రతిపక్ష మునునున్న యాచార్యులంజూడఁబోవుట యీవిషయమును దెలుపఁగలదు. మఱియు నీయిరుదెగలవారు సమీపబంధు వులుగాని మారబంధుత్వముగలవారు కారు. సాధుసంగతిగల వారల్పకాలమున విచారగ్రస్తులగుట సామాన్యవిషయమే కాని విశేషవిషయముకాదు. ఇట్టియుద్ధమునఁ గలపరిస్థితులం దలంచి యప్పటివానిం దలంచిన హస్తిమశకాంతరమనియుఁ జెప్పనొప్పదు. పర్వతపరమాణువుల కున్నంతయంతరము కల దనవచ్చును. అట్టులగుట నట్లీగీతోపదేశ మసంగతము కాదు. ఉపదేశము జ్ఞానముకలవారికేకాని కేవలమూఢులకుం గాదు. శ్రీకృష్ణుఁడీభూభారమంతయు "స్వస్వకర్మానుసారముగా ఫలములు గల్గు" నన్నసిద్ధాంతమును వృద్ధగోపనటనఁగా వర్ణి నునిమూలమున వారింపఁబూనెను. అట్టియగ్నుఁడామహా హవసమయమున మోహగ్రస్తుఁడు కాఁగా నాఁగనిం జేయ్చు టయ్యె గీతలనుపేగ ధర్మములు నుపదేశించెను. మహోత్సవయుప దేశములు స్వల్పాక్షరములు, బహ్వర్థగుంభితములు నైయుం డును. కావున గీతాశాస్త్రమునఁ గలవిషయము నొకనూహా ర్హకాలమున (రెండుగడియలలో) నుపదేశింపవచ్చును. అర్జు నునివంటిశిష్యుఁడు శ్రీకృష్ణునిబోలుగురువు దొరికినపు డా యుపదేశము నీతిసార మైయుండును. కావున నీవిషయమున విశ్వాసపాత్రము గానంత యసంగతప్రసంగము కానఁబడదు.

(అ) ఇంక రెండవప్రశ్నమునకుఁ దగుసమాధానము నాలకింపుఁడు. శ్రీకృష్ణుఁ డిందు నర్జునునకుఁ జేయఁదగువిషయ మునే తెల్పెను. కాని సన్న్యాసివిక్తునికాని మునివిక్తునిగాని

తెల్పలేదు. గీతాశాస్త్రమునఁ గలయుఁదేశసారము మాన
వుఁడు కర్మప్రేరితుఁడై తాఁజేయఁదగినకార్యమును జేయ
వలయుననని, చేసినకార్యమునఁ గల్గుఫలమునుఁ దాను గ
నని యూహింపఁ డనియే కాని వేఱుకాదు. అర్జునుని కాసన్న
యమునఁ దనగురువులను బంధువులను సోదరులను జం
పఁదనియు దానఁ గలుగుసుఖము సుఖముకాక దుఃఖమే
యనియుఁ దోఁచెను. వారిని వధిం నీవ్రు కర్మవు కాదనియు
నిమిత్తమాత్రముగ నీవ్రుండ వారివారికర్మమే వారి నశింపఁ
జేయుననియు నీమూలమునఁ గాఁదగినకార్యము నీవ్రు చేయ
వనుటకు భ్రశింపుఁడన్న కాదనియు నీ వొకసాధనమే యనఁ
దగుదుననియు నుఁ దేశించెను. ఫలయుఁదేము ముఖ్యాటుటకే
నమునఁ దనుఁ బ్రజాసృష్టి చేసెను కిల్బిషంబొందుఁడన్న యోగము
నుఁ దెలిపెను. నేను గర్తనుగానని యాతనిమతి కృష్ణుఁడు
టకై జ్ఞానమును దెలిపెను. అంతకు నాతనిగుఁ గలలోభము
తీఱకుండునని విశ్వరూపమును జూపెను. అందు యుద్ధము
చేయఁబూనినవారెల్ల మృత్యువక్త్రసహారమునఁ జొరఁబాఱు
చున్నట్లు కనఁబఱిచెను. ఇన్ని విషయములఁ దెలిపినఁగాని యాత
నిమనం గలశంక నివర్తింపదయ్యెను. కావున నర్జునుఁ డుపదే
శానంతరము యుద్ధమే చేయఁబూనక యభ్యుపేతము దీసివైచి
నచో నది యుదేశమే కానేరదు. దాని నెవ్వరును బఠింప
దగియు సుండదు. మహాత్ములు దానిం బఠించుట స్వస్వకర్మ
ములం దెలిసికొని యారీతి మెలంగుటకేకాని ప్రొద్దుపోవుటకుం
గాదు. దానికింగల యుద్దిశమన్నామము సార్థకమే.

(౨) మూడవప్రశ్నమునకు సమాధానము నాలకిం చుడు. శ్రీకృష్ణ స్వామియు శ్లోకరూపమున మాటలాడలేదు. వారి సంభాషణమునే పరాశర్యజ్ఞుడగు వ్యాసమహాముని ఛందో మయముగ నొనరించెను "ఏవముక్తార్జునస్సంఖ్యే" యనునవి యు వ్యాసమునిచే కల్పితములే. "అతఏవనియం ధూ ర్తలక్షణ" మ్మనునట్లు కొందఱు పండితులు శ్లోకరూపముగానే సంభాష ణము సాగెనినియు నాదుగల "ఋషయఊచుః" అనుమొదలగు నవియు వారివదననిర్గతములేయని గొప్పదనము దాని కింక నారోపింపఁబూని పల్కుదురు. కాని యవి యసంగతకల్పనలు గాని వేఱుకాదు వాని నాధారముచేసికొని గీతలయందవి విశ్వాసముగల మాకనుట కనులర బోసాటు శ్లోకములు శ్రీకృష్ణార్జునవదననిర్గతములు కాకయున్న సాధుఫలసిద్ధులు కాకయుండునా?

"శ్రద్ధధానశ్శుభాం విద్యామాదదీతావరాదపి,
అంత్యాదపి పరం ధర్మం స్త్రీరత్నం దుష్కులాదపి."

మను ౨ అ. ౨౩౮

"అంత్యాచ్చండాలపర్యంతమపి జాతిస్మరాదేర్నిహితయోగ ప్రకర్షాత్ దుష్కృతినోపి భోగార్థమవాప్త చాండాలజన్మతః పరం ధర్మం మోక్షోపాయమాత్మజ్ఞానమాదదీత. తథాఅజ్ఞానమే వోపక్రమ్య మోక్షధర్మేప్యాహ్యజ్ఞానంబ్రాహ్మణాత్క్షత్రియాద్వై శ్యాచ్ఛూద్రాదపిపరమిదంశ్రేష్ఠం శ్రద్ధాతవ్యం శ్రద్ధధానేనేనిత్య మ్, న శ్రద్ధినం స్మృతిరన్యమృచ్ఛేద్విశేషతా" అనికుల్లూకభట్టు వ్రాసెను. అని మనుస్మృతి బోధించెడిని. శ్రీకృష్ణవాక్కు లివి యని మహాప్రాజ్ఞులు వ్యాసులు వచింప నవి ప్రమాణములా

యని శంకించుటయు నొకకర్మలోపమనియేనేభావించువాఁడను. కొంద ఉపనిషత్తులలోఁ గలమహర్షులనామములను గాంచి బెదరి యివి పౌరుషేయము లందుఁ ఆయుఁ నిషదర్థము తన్మహర్షి చే లోకమున న్యాపించఁజేయఁబడిన దనునర్థమును గ్రహించినచో నీసాధ్వసమునకవకాశమే లేదు. మలినచిత్తులకిట్టిభావుల నన్నియు సందియములుగనే తోఁచును. భక్తిదీపము న్నచో నీశంకాధ్వాంతము నిలువఁజాలదు. దాని మది పాదుకొనం జేయవలయును. ఒకరిసాయ మక్కఁ అలేకయే శంకలు తొలఁగి నిర్మలజ్ఞాన మంకురించునసుట కావంతయు ననుమానింపఁ దగిన విషయము కాదు.

(౪) నాల్గవప్రశ్నమునకు వివరించి సమాధానము వ్రాయవలయును కాని యీనాప్రయత్నమున నది యశక్యము. ఐన నించుక వ్రాసెదను. ఇంతపుమిందే కొంత వ్రాసితిని. మిరల నవధరింపుఁడు. మానవుఁడు లోకమునఁ బుట్టినఁ బలు లోకాంతరములఁ దనకర్మఫల మనుభవించి మానవలోకమున ననుభవింపఁ గల తచ్ఛేషము ననుభవించుటకేకాని వేఱు కాదు. ధర్మమను పదము లోకాచారమునఁ జేయఁదగిన దనునర్థమున రూఢిగాం చెను. శ్రీకృష్ణుఁ డాసమయమునఁ గర్మసిద్ధాంతమే ప్రధాన మని యుపదేశించెనుకఁ తప్పదు. అది యర్జునునకు మోక్షము నను గ్రహించుసమయము కాదు. సమయజ్ఞానము శ్రీహరికి లేదనుటయు నొండె ఆయుపదేశము నిష్ఫల మనుటయు నొండె. అంతియగాని మోక్షశాస్త్రమే యనినచో వేఱొండు నామము దానికిం దగదు. కర్మముననే మోక్షము కలదుగాని నిష్కర్మునకు ముక్తియే లేదు. విధినిహితముగా నేచిచేసినను

గర్మమే యనఁబడును. కర్మసిద్ధాంతమున కంతరూఢమగు కానిది వేఱొకఁడు లేదు. కర్మమార్గమున నెట్లు ప్రవర్తించిన ముక్తి కర్హుఁడగునన్న విషయమే గీతాశాస్త్రము తెల్పును. జ్ఞానసహితము కాని కర్మము సత్కర్మ మనఁబడునా? జ్ఞానము చిత్తశుద్ధి విరహితముగాఁ గలుగునా? ఆచిత్తశుద్ధి యోగాభ్యాసము లేక యలవడునా? ఆయోగము చంచలాత్ములకు లభించునా? ఆమన శ్చాంచల్యము దుష్కర్మజనితమన కుండుటకు వలనుపడునా? వీనింబట్టి పరికింపఁగాఁ గర్మ మన్నింటికి మూలమనియే తేలును. సత్కర్మముల నాచరించిన సన్మతి కల్గును. దాన యోగము సిద్ధించు. ఆమూలమున జ్ఞానము దృఢపడును. దాన సత్కర్మముల నాచరించి తత్ఫలముల భగవదర్పణము చేయుబుద్ధి పుట్టును. దాన భగవత్కరుణకుం బాత్రుఁడగును. దానఁ దానభిలషింపకయే ముక్తి కలుగును. ఇందు గోడకు తొలుతఁ బునాదివంటిది కర్మము. దీనిని గాదనరాదు. అర్జునా! నీవు కర్మమాచరింపుము. తత్ఫలమును గోరకుము. అని యుపదేశించుటంజేసియే యతఁడు యుద్ధమునకుం బూనెను. భక్తిజ్ఞానవైరాగ్యములఁ బ్రధానములుగా నుపదేశించియే యున్నచో నతఁడు యుద్ధమునకుంబూనక గాండీవమును బాఱవైచి యడవుల కేగ వలసినదే. వీనినన్నింటిని నిట్టివానింబట్టి యాలోచింపఁగాఁ గీతాశాస్త్రమునఁ గృష్ణుఁడు కర్మసిద్ధాంతమునే తెల్పెనని మన మూహింపక తప్పదు. ఈవిషయ మాయాయితావుల నాయా సందర్భానుసారము వ్రాయుదును. ప్రవృత్తిమార్గమును గదా కర్మసిద్ధాంతమును దెలుపునని కొందఱమతము. ప్రవృత్తి మార్గ మిది యని తెలిపినఁగాని నివృత్తిమార్గముఁ దెలుప

వలసినది. కర్మసిద్ధాంతమునఁ బ్రవృత్తినివృత్తిమార్గములు కలవు. కర్మఫలమును గోరువారు నివృత్తిమార్గమున కర్మలు కాఁజాలరు. కావున విధివిహితములుగాఁ గర్మముల నాచరించి తత్ఫలమును బ్రహ్మార్పణము చేయవలయును. ఇదియే నిష్కామకర్మ మనంబడును. నిష్కామకర్మమాచరింపనివాఁడు లోకమున కుపకరింపఁడు. సుహృల్లెల్ల నిష్కామకర్మము నాచరించియే యితరులకు మార్గదర్శకులైరి. కావున నెల్లవారు కర్మముల నాచరింపవలయుననియు, నందు ముక్తులు కాఁదగినవారు వాని నాచరించుఁ బద్ధతు లివియనియు నిందు బోధింపఁబడియెనని స్పష్టమగును. ఈవిషయమును బోధించునప్పుడు దీనిని దృష్టాంతచయ నానేకవిషయముల సంగ్రహముగ నుపదేశించెను. కావున గీతాశాస్త్రమునఁ బ్రతిపాదింపఁబడినవిషయము కర్మసిద్ధాంతమే.

(౫) దీనికిఁ బైసమాధాననే. భక్తిజ్ఞానవైరాగ్యములు సిద్ధాంతమున నినిడియే యున్నవి. ఇన్నియున్నఁగాని కర్మమును జక్కఁగా నొనరించినవాఁడు కాఁడని యెఱుంగవలయు. ఇట్లు లైదుప్రశ్నులకు నతిసంగ్రహముగ సమాధానము వ్రాసి యర్జునవిషాదయోగ మను నీయధ్యాయమునఁ గలవిశేషాంశములంగూర్చి యించుక వ్రాసెదను.

అర్జునుఁ డింత విషాదము నొందనేల యన్న రాజ్యలోభమున నిందఱ వధించినఁ గులక్షయ మగుననియు, దాన మహాపాపము సంభవించుననియు, దానిచే వర్ణసంకర మగుననియు, సద్దాన జాతిధర్మములు నశించుననియుఁ, గులధర్మములు తుదముట్టఁ బోలియుననియు, నవి సనాతనములు గాన నవి చెడ

రాదనియు నభిప్రాయముచేతనే యనవలయును. తనలాభమున నింతటియనర్థము సంభవించునని యర్జునుఁడు భీతిల్లెను. కుల ధర్మములు చిరకాలమునుండి విచ్ఛిన్నములు గాక వచ్చుచున్నవి కానఁ దనకారణమున నవి నశింపరాదనియు విజయు నాశయము. కులధర్మములు నశించిన నేమన్న నాధర్మలోపమున వంశము దూషితంబగును. అధర్మము వృద్ధికాఁగా నసఁగాఁ గులమంత్రులు ధర్మములు నశింపఁగా వానిస్థానమున నమధ్యా దులు నధర్మవృత్తులు పట్టుపడకమానవు. వానిచేఁ గులకాంతలు భ్రష్టలగుదురు. ను ర్యా నెఱఁబాసి యిష్టానుసారము ప్రవర్తింతురని యర్జునుని యభిప్రాయము. కులకాంతలు భ్రష్టలు కాఁగా నష్టమేమున్నది కారణమునవర్ణసంకరములగును. అనఁగాఁ గులకాంతలు స్వేచ్ఛాచారములు గలవారలై విచ్చల విడిం దిరుగుచు హీనజాతిపురుషులంగూడుదురు గాన సవ్వంశము దుర్వంశముగా మాఱునని పార్థుని తాత్పర్యము. అట్లుకాఁగా నట్లు వర్ణసంకరమునకు హేతుభూతు లగువార లకుఁ దవ్వంశమునకు ననఁగాఁ దజ్జనితులకు నరకమునకే యగును. అట్టిపాపాత్ము లొనరించు పిండోదకక్రియలు తత్పితరుల కెక్కవు. దాన వా రూర్ధ్వలోకచ్యుతిం గాంతురు. మనవంశం దిట్టిపాపాత్ములు పుట్టిరని వారు దుఃఖింతురని భావము. ఇన్నివిధముల నపకారము సవ్వంశమునకుఁ దాను గలుగఁ జేయ నిష్టపడక విషాదమొందెను.

వర్ణములు ధర్మములు ననుదానింబట్టి గీతాశాస్త్రము నభిప్రాయము వర్ణధర్మములు తగుననియే తోఁచునుగాని యవి కాలానుసారము మార్పునొందుననియుఁ దోఁచినట్లెల్ల మార్ప

వచ్చుననియుఁగాదు. "సనాతనాఃఁ"అన్నందునసృష్టినుండి యింత వఱకు నవిచ్ఛిన్నముగా వచ్చునవియే కాని నిన్న మొన్న నెవరిచే తనో కల్పింపఁబడినవి కావని స్పష్టమగును. కొందఱు కాలానుసారముగా వానిని మార్పవలయు నందురు. అది పాటింపఁదగ నిమాట యని నిరాఘాటముగాఁ జెప్పవచ్చును. కాలానుసారముగా ధర్మమును మార్పవలయునన్న నధర్మమును పృథ్వి చేయవలయుననియే కదా భావము. సత్యమును మార్చుట యనఁగా నసత్యమును దానిస్థానమునఁ జేర్పవలయుననియేకదా సారము. అదిన్యాయసమ్మతమగుమాటయా? సజ్జనాఁగీకారయోగ్యమా యది? తుచ్ఛము కాదనవచ్చునా? కాలానుసారముగా మార్పునొందునన్న పురాణవాక్కున కర్థమేమని ప్రశ్నింతురు కాఁబోలు. సమాధాన మాలకింపుఁడు. ధర్మము లనేకములు. తపోనియమములు పెక్కులు. కాని యుగానుసారము మహర్షులే మార్పు నొందించిరి. కలియుగమున కనుకూలముగ నుండునట్టి సులభోపాయముల నిర్దేశించిరి. కృతయుగమున నెంత కాలము తపస్సొనరింపఁదగునో యందు నొకింత కాలము కలియుగమునఁజేసినఁ దత్సమానఫలము కలుగునని యాదేశించిరి. ఇంకను మార్పనఁగాఁ దపస్సే పనికిరాదని మార్పవలయు ననుటయే. సత్కర్మానుష్ఠానము లేక భగవత్కరుణకలుగదని శ్రీకృష్ణుఁడే బోధించునని మీరు చదువఁగలరు. ఆయాఘట్టముల నాయాయివిషయముల మరల మీకు స్మృతికివచ్చునట్లు హెచ్చరించెదను. భగవద్గీతాశాస్త్రము ననుసరించి యాలోచించిన జాతులు వాని కనురూపములగుధర్మములు నుండియే తీఱవలయునని స్పష్టమగును. కాలోచితముగా మనకుఁ దోఁచినటు

మార్పురాదనియే భావము. మార్పువలయునని వాదించువారికి భగవద్వాక్యమునందు విశ్వాసము లేదనియే భావింపవలయును. అనఁగా భక్తులవలె నటించుచు స్వేచ్ఛఁగాఁ బ్రవర్తించుచుఁ దమకార్యములఁ దీర్చుకొనుకపటనాటకసూత్రధారులనియే సిద్ధాంతము.

వర్ణసంకరమునకుఁ బ్రధానహేతువులు స్త్రీలనియే గీతాతాత్పర్యము. ఏలయనఁగా సంతతిని శిక్షించుపని వారియధీనమున నున్నది. చిన్నతనమున సత్ప్రవర్తన మలవడకపోయిన మరల నలవడదు. అంతియకాక కులక్రమాచారములు వాడుకనుబట్టి రావలసినవియే కాని యెప్పుడో నేర్చుకొనవకాశము లేదు. చిన్నప్పటినుండియుఁ బెద్దలప్రవర్తనమునుబట్టి నేర్చుకొనవలసియుండును. కావున నవ్వాని నేర్పుఁగల స్త్రీలది. వారు స్వేచ్ఛాప్రవర్తనమున కలవాటుపడిన నీక నాచారము లెక్కడివి? శీలమెక్కడిది? ఈవిషయమెఱిఁగియే యర్జునుఁడు

"స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః.
సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ,
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః.
దోషైరేతైఃకులఘ్నానాం వర్ణసంకరకారకైఃఁ,
ఉత్సాద్యంతే జాతిధర్మాఃకులధర్మాశ్చ శాశ్వతాఃఁ.
ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన,
నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ."

అని మొఱ్ఱపెట్టుకొనియెను. ఒక్కొక్కరాజకుటుంబము తీసికొనిరాఁగా నందలి యోషిన్మణులు దుర్వర్ణసంకరతఁ బొందుదురని యర్జునుఁడు చెప్పుంగకపోలేదు. పెక్కుసంగరము లావఱికి

యొనరించినవాఁడు కావున నారణరంగమునఁ బడినరాజులకు టుంబము లధోగతిపాలగుటఁ దలంచి తా నిట్లు పరితపించెను. శ్రీకృష్ణుఁడును స్త్రీలమూలమున జాతిధర్మములు నశింపవని చెప్ప లేదు. అది శ్రీకృష్ణపరమాత్మకు సమ్మతమనియే మనము నిశ్చయిం పవలయును. సకలధర్మములు స్త్రీలమూలమున వర్ధిల్లుటయో నశించుటయో జరగును. పురుషులమూలమున నయ్యవి యత్య భివృద్ధిని గాంచుటయు నశించుటయు సాగదా యన్న ప్రశ్న మవ్యక్తప్రలాపమువంటి దగును. కావున స్త్రీలు భ్రష్టులైన సకలధర్మములు నశించుననియు వర్ణసంకరమగుననియు నర్జు నుఁడు తలంచుట సమంచిత మనవలయునేకాని వేఱుగాఁ దలంపరాదు. ధర్మము నశింపరాదన్నభావ మాకాలమున విశే షించి యుండెను. స్త్రీలను బరపురుషులసంగతి మెలంగఁజేయ రాదన్నయూహ యెల్లరకు నుండెను. సదాచార మలవడఁజేసి వారిని రక్షింపవలయుననన్న సాధుభావ మందఱకు నుండెను. పరపురుష సల్లాపసంగతులు వృద్ధిమూలములు గాక చెడుటకు నాధారము లగునన్న నిశ్చయ మాద్యులకెల్లరకుఁ గలిగి యుండెను. శ్రుతిస్మృతులయందు నాదరమప్పటివారి నుండె ననుట కిన్ని యన్ని యని యుదాహరణములు చెప్పవలను పడదు. ఎన్ని యో నీయవచ్చును. అధర్మభయ మాకాలమున సామాన్యముగా లేదన కతఁప్పదు. పూర్వాచారములు పనికి రావన్న వాదమే ప్రబలినది. క్రొత్తయాచారము లన్నను నిలు కడఁ గాంచుటలేదు. తలకొక్కశాస్త్రము. ఒకొక్కని కొక్కొ క్కయాచారము. స్వేచ్ఛ యందఱును నుండవలదా యన్న నుండవలసినదే యనవలయునుగాని సర్వవిషయములయం

దాస్వేచ్ఛ పనికిరాదనక తప్పదు. స్వకార్యార్థమై సదాచార ముల నవలంబించువారు కొందఱు గలరు. తమరు చేయని యాచారముల నుపదేశించువారు కొందఱు గలరు. పరుల వంచింప సదాచారముల నటించువారును గొందఱు కలరు. దుర్వృత్తులఁ గప్పిపుచ్చుటకు యోగుల వేషముల నూనువారు మఱికొందఱు గలరు. ద్రవ్యమునకై మంత్రముల నుపదేశించు వారు ననేకులు కలరు. ఇన్ని విధముల నటించువారు గలరని వచింప నిర్ధారణ మొనరింప బ్రహ్మకైన నవకాశము లేదు. ఇన్ని యున్నను బూర్వశాస్త్రముల పేరులను సభావేదికలపై నుచ్చ రించువారు మాత్రము పెక్కండ్రు గలరు. ఏలన వారిమాటలు నమ్మరని వారే యెఱుంగుదురు. ఎఱింగియు నుపదేశించు చుందురు. భగవద్గీతావాక్యముపహరింపక యే యుపన్యాసము సాగదు. కాని దానియందు నాయుపన్యాసకులకు విశ్వాసము లేదు. తదనుగుణముగాఁ దనప్రవర్తనము మార్చుకొనకయుం డుటయే యందులకు నుదాహరణము. కావునఁ గలికాలమున గీతాశాస్త్రమునకు వ్యాప్తి యుపన్యాసస్థానకాలములయందే కాని మఱియొకచోట లేదనవచ్చును. జాత్యాచారములు పనికి రావనువారే పెక్కండ్రు గలరు. వర్ణములు నిన్న మొన్న కల్పింపఁబడిన వనువారిసంఖ్య యత్యధికము. నాయూహ యిది యని ఱొమ్ము గుద్దుకొనువారే యధికసంఖ్యాకులు. ఇట్టికట్టడికాలమున గీతాశాస్త్రమునకుఁ బ్రచారము చక్కని మార్గమున లేదనుటకన్న నిట్టూర్పులుపుచ్చుచుఁ జెప్పఁదగిన మాట వేఱేదియు లేదు.

ఇక భగవద్గీతాశాస్త్రము నుపదేశించిన శ్రీకృష్ణపరబ్రహ్మ ను దూషించువారు కలరు. శ్రీకృష్ణార్జునసంవాదమును సంగ్ర హించి భారతమును రచించిన శ్రీవ్యాసమహర్షి దుష్ప్రవర్తకుఁ డనువారు కొందఱున్న వారు. వారిమాటలు యుక్తియుక్తము లనియు, సత్యములనియు నుద్ఘోషించువా రింకను గొందఱు కలరు. అట్టిపండితమ్మన్యులను గారవించువా రెందఱో కలరు. ఇట్టులుండ నిక భగవద్భక్తికి మర్యాద యెక్కడ? శ్రీమహా భారతమునకుఁ బ్రమాణతాసిద్ధాంత మేమూల? సర్వము స్వేచ్ఛాప్రవర్తకులయధీనమున నున్నది.

"అనుష్ఠితం తు యద్ధైవైర్మునిభిర్యదనుష్ఠితమ్,
నానుష్ఠేయం మనుష్యైస్తదుక్తం కర్మ సమాచరేత్."

అను స్మృతివాక్యము లొప్పున నిజతపఃప్రభావమున బ్రహ్మ సృష్టికి మాఱుచేయఁగల మహర్షులయుం దివి లోపము లని వచించుటకంటె నజ్ఞానము వెఱ్ఱితియు నుండదు. సంసార మున మునుఁగఁదలఁచుకొన్న వారల కిట్టికుబుద్ధులే కలుగు చుండును. భగవత్పాదారవిందముల సేపించుతలంపుగలవారల కట్టివానిని స్మరింపఁ దలంపే గలుగదు. కావున నట్టిదురాత్మోప ములుచేయక గీతాశాస్త్రమును బఠించి తదర్థమును జక్కఁగా గ్రహించి యనుకూల మున్నంతవఱకు దాని ననుసరింపఁ బ్రయత్నింపవలయును. దానికిఁ బరమసాధనమగు గీతాశాస్త్ర మును బఠింపుఁడు. దానినే యిఁక వాయఁబూనెదను.

ఈ ప్రథమాధ్యాయ మర్జునవిషాదయోగ మనఁబడును. దీనియం దర్జునునకుఁ గల్గినవిషాదము చెప్పఁబడినది. భగవంతుఁ డిట్లు విషాదమునొందు నర్జునుంగాంచి తాఁజేయఁబూనుకా

ర్యమునకు సుసాధనభూతుఁ డగునర్జునుం డిట్లు ఖేదమందెనే యని యూహించి మనోధర్మముగ నపుడున్న విషాదమును దొలఁగింపఁబూనెను. మనస్సు నిర్మలముగ నొనరింప యోగమే సాధనముగాన నద్దానిఁ జేయఁబూనెను. అదియే రెండవయధ్యాయము. దానిపేరు సాంఖ్యయోగమని. దానివిధ మెట్టిదో యెఱుంగఁదగును. సమాహితచిత్తులరై దానిసార మేది యోగ్రహింపుఁడు.

రెండనయధ్యాయము.

సాంఖ్యయోగము.

౧. అర్జునువిషాదమును దెలిపి సంజయుఁడు ధృతరాష్ట్రునితోఁ దరువాతివిషయము నిట్లు చెప్పుచున్నాఁడు. అట్లు దయతోఁగూడి యశ్రుజలములఁ గలఁకనొందిన కన్నులుగల వాఁడగుచు దుఃఖించుచున్న యాయర్జునుం గాంచి శ్రీకృష్ణుఁ డిట్లు పలికెను. (౨-3) అర్జునా! ఇది మిగుల సంకటకాలము. ఇట్టి విషమకాలమున నీమనోవ్యాకుల మేలకలిగెను? ఇది యజ్ఞానులకు నుండఁదగినది. ధర్మవిరుద్ధమైనది. అంతియకాక యపకీర్తిని గల్గించునది కావున నిది నీ కేలగలిగినది? పార్థా! భయం పడకుము. ఈభయము నీవంటియుత్తమపురుషునకు నుండరా నిది సుమా. నీవు శత్రువులఁ దపింపఁ జేయువాఁడవు. హృదయ

సాంఖ్యయోగః.

సంజయఉవాచ.—తం తథా కృపయావిష్టమశ్రుపూర్ణాకులేక్షణం, విషీదంతమిదం వాక్యమువాచ మధుసూదనః. ౧. శ్రీభగవానువాచ.—కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితం, అనార్యజుష్టమస్వర్గ్యమకీర్తికరమర్జున. ౨. క్లైబ్యం మాస్మగమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే, క్షుద్రం హృదయ

దౌర్బల్యము నీచమైనది. అది నీకు నుండఁదగదు. అట్టిదానిని విడిచి చేయఁదగుపని చేయుటకై సిద్ధపడుము. అని భగవంతుఁడు హెచ్చరింపఁగా నర్జునుఁడు ఉత్తర మిట్లు చెప్పెను. (ర) అరిమర్దనుఁడవగు నో మధుసూదనా! నావిన్నప మాలకింపుము. అందఱిలో నాకుఁ బూజార్హులు భీష్మద్రోణాచార్యులు. యుద్ధరంగమున నేను వారి నిసువ్వరను నెట్లు బాణములతోఁ గొట్టఁగలను? వాగ్బాణములచేతను నొప్పింపరాదు. అట్టులుండఁగా నిఁక బాణములుపూని వారితో నే నెట్లు యుద్ధమొనర్తును? నాయభిప్రాయమును జెప్పెద. ఆలకింపుము. (శి) మహానుభావులగుగురువులను జంపక భిక్షమెత్తికొని భుజించి జీవించుటయే యీలోకమున మేలు. గురువులను బాధించి యీలోకమునందు రక్తసిక్తములగు నర్థకామములను భోగముల ననుభవింతునా? ఈనాగురువు లర్థకామములకుం జిక్కి యుద్ధమునుండి మరలక నన్నే మారొక్కనిరేని వారిని జంపవలసియే వచ్చును. అట్టి ఘోరకార్యమునకు నేఁ బాలుపడఁగలనా? (ఓ) శ్రీహరీ! ఇంతియకాదు. యుద్ధము చేయనే ప్రయత్నించితిమేని మనమే వారి నోడింతుమో మనలనే వా రోడింతురో. ఈరెండింటియం దేది యధికతరముకాఁగలదో యెఱుఁగఁజాలము. ఎవ్వారిని వధించి పిదప బ్రదుకఁజాలమో వారే యీధార్త

దౌర్బల్యం క్లైబ్యో క్తిమ్ హరంతేతి. 3. అర్జున ఉవాచ.—కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన, ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన. ర. గురూనహత్వా హి మహానుభావాన్ శ్రేయో భోక్తుం భైక్ష మపీహ లోకే, హత్వార్థకామాంస్తు గురూనిహైవ భుంజీయ భోగాన్ రుధిర ప్రదిగ్ధాన్. శి. న చైతద్విద్మః కతరన్నో గరీయో యద్వా జయేమ యది వా

రాష్ట్రులు మనయెదుట నున్నవారు. వీరినందఱఁ జంపి యెట్లు బ్రదుకఁగల మనుకార్పణ్యము నాకుఁ గలదు. స్వకులక్షయము వలన దోషము. ఈరెండు నాస్వభావమును మార్చివేసినవి. (౭) శౌర్యధిలక్షణము నిపుడు నాయం దగపడవు. యుద్ధము మాని భిక్షాటనమున జీవించుట క్షత్రియునకు ధర్మమా? అధర్మమా యన్నసందేహముచే నాచిత్తము చక్కఁగాలేదు. కావు ననే నిన్నొక్కవిషయ మడుగుచున్నాఁడను. నాకుఁ గల్గిన యీసందేహద్వయమం దేది నాకు శ్రేయస్సు నొసంగునో నిశ్చయించి నాకుం దెలుపుము. నీవు శాసింప నేనర్హుఁడను. కావున నే నీశరణుఁజొచ్చితిని. ఇట్లు నన్నుబోధించి కృతకృత్యుఁజేయుము. (౮) శ్రీకృష్ణా! ఈశోకము నాయింద్రియములను శోషింపఁజేయుచున్నది. దీనిం బోఁగొట్టుపదార్థము నాకేదియుఁ గనఁబడలేదు. ఈలోకమున నిష్కంటకమై సకలవిధైశ్వర్యముల నిండియున్న రాజ్యము, దేవలోకాధిపత్యము నీరెండునుగూడ నా యీశోకమును బోఁగొట్టఁజాలవు.

(౯) అని పలికి సంజయుఁడు ధృతరాష్ట్రునితో మరల నిట్లు చెప్పెను. రాజా! వినుము. శత్రువులకు సంతాపమును

నో జయేయుఃి, యానేవ హత్వా న జిజీవిషామస్తేఽవస్థితాఃి ప్రముఖే ధార్తరాష్ట్రాఃి. ౬. కార్పణ్యదోషోపహతస్వభావాఃి పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాఃి, యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్. ౭. న హి ప్రపశ్యామి మమాపనుద్యాద్య, చ్ఛోకముచ్ఛోషణమింద్రియాణాం, అవాప్య భూమావసపత్నమృద్ధం రాజ్యం సురాణామపి చాధిపత్యం.౮.సంజయ ఉవాచ.—ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశాఃి పరంతపఃి, న యోత్స్య ఇతి గోవింద ముక్త్వా తూష్ణీం

గల్పించునర్జునుఁ డీవిధముగా భగవంతునితోఁ బలికి యుద్ధము చేయఁజాలనని యూరకుండెను. (౧౦) ఓధృతరాష్ట్రా! ఇట్లు రెండు సేనలనడుమ దుఃఖించుచున్న యాయర్జునుం గాంచిప్రసన్న ముఖుఁ డైనవ్వుచున్నట్లు నటించి యిట్లు పలికెను. (౧౧) నీ వెవ్వానిఁగూర్చి దుఃఖించుచున్నావో ఆభీష్మాదులనుగూర్చి దుఃఖింపఁదగవు. స్వజనమును జూచితిని. వీరెల్ల యుద్ధముచేయ సిద్ధముగ నున్నారు. అని దుఃఖించితివికదా. అట్టివారినిగుఱించి నీవు దుఃఖింప నవసరమే లేదు. అంతియకాక పండితులవలె మాటలాడుచున్నాఁడవు. నీవు పండితుఁడవు కావు. పండితులు మృతులగువారినిగూర్చికాని, బ్రతికియుండినవారిగూర్చికాని దుఃఖింపరు నీవు దుఃఖించుచున్నాఁడవు కావునఁ బండితుఁడవు కావు. పండితు లేల దుఃఖింపరని యూహింతువేమో వినుము. (౧౨) పరమేశ్వరుఁడనగు నేనొకానొకప్పుడుగాని లేనివాఁడను గాను నీవును లేనివాఁడవుకావు. ఇందుఁగలరాజులుకూడ లేనివారుకారు. మీరెల్ల మదంశములుగానఁ బూర్వముగాని యిఁకముందుగాని వేరనుమాట లేదు. ఎప్పటికి నుండువారలే. జన్మమరణములు లేనివారలంగూర్చి దుఃఖింప నవసరమేమి? (౧౩) ఆత్మ కీస్థూలదేహమునందు బాల్యకౌమారయౌవనములు జరయుఁ గలుగుచున్నట్లే మఱొకదేహము కలుగుచుండును.

బభూవ హ. ౯. తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత, సేనయోరుభయోర్మధ్యే విషీదంతమిదం వచః.౧౦. శ్రీభగవానువాచ.—అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే, గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః. ౧౧. న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః, నచైవ న భవిష్యామస్సర్వే వయమతఃపరం. ౧౨. దేహినోఽస్మిన్ యథా

పండితుఁడు దేహానాశాదులనుఁగూర్చి మోహము నొందఁడు. స్థూలదేహమునం దీయవస్థలు గలుగుట సాజము, వానింగూర్చి యెఱింగినవా రేల మోహము నొందుదురు? (౧౪) ఓభరత వంశవర్య! పంచతన్మాత్రలవలనఁ గలిగినశీతోష్ణాదీంద్రియముల వగు శబ్దాదివిషయసంయోగములన్న శీతోష్ణసుఖదుఃఖాది ద్వంద్వములను గలుగఁజేయునవి. కలుగుచుఁబోవుచుండునవి. కాఁబట్టి యనిత్యములు. వాని నోర్చుకొనుము. వానియందు విషాదముగాని మోహముకాని పొందకుము (౧౫) పూరుషులలో నుత్తముఁడవగు నోయర్జునా! ఈమాత్రాస్పర్శాదులు సుఖదుఃఖాదిద్వంద్వములను సమానముగాఁ జూచుచు నిశ్చలుఁడుగానున్న యేపురుషుని జలింపఁజేయలేవో యాపురుషుఁడు మోక్షము నొందఁగలఁడు. (౧౬) అసత్తనఁబడు దేహాదిక ముండదనికాదు సత్తనఁబడు నాత్మకభావములేదు. తత్త్వమెఱింగినవా రీరెండింటినిర్ణయమును గనిపెట్టియున్నారు.(౧౭) విజయా! ఏయాత్మ యీప్రపంచమందంతట నిండియున్నదో ఆయాత్మకు నాశములేదని యెఱుంగుము. ఆత్మ యవ్యయము కనుక నీయాత్మకు నాశనము గల్గించున దేదియు లేదు. (౧౮)

దేహే కౌమారం యౌవనం జరా, తథా దేహాంతరప్రాప్తిర్ధీర స్తత్ర న ముహ్యతి. ౧౩. మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః, ఆగమాపాయినోఽనిత్యాస్తాం స్తితీక్షస్వ భారత. ౧౪. యం హి న వ్యథయంత్యేతే పురుషం పురుషర్షభ, సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే. ౧౫. నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః, ఉభయోరపి దృష్టోంఽతస్త్వనయోస్తత్త్వదర్శిభిః. ౧౬. అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతం, వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి. ౧౭. అంత

భారతా! సర్వదా యేకాకారమున నొప్పుచు వినాశరహితమై ప్రత్యక్షాదిప్రమాణములకుం దెలియఁదగముగాని యాత్మకు దేహాదులు నాశముగలవని పల్కుదురు. కావున నింకను జింతింపక యుద్ధముచేయుము (౧౯) పాండవమధ్యమా! ఈయాత్మను జంపువానినిగాఁగాని చంపఁబడువానింగాఁగాని యెవరు తలంతురో వారిరువు రజ్ఞానులు. (౨౦) ఈయాత్మ చంపునది కాదు. చంపఁబడునదియుఁ గాదు. ఈయాత్మ యొకప్పుడైనఁ బుట్టువు కలదికాదు. మరణముకలదియుఁ గాదు. కొంతకాలముండిపోవునదియుఁ గాదు. ఇంకఁ గొంతకాలమునకుఁ గలుగునదియుఁ గాదు. ఇంకెట్టిదనఁగా జననములేనిది. సర్వకాల మేకరీతిగా నుండునది. శాశ్వతము. ఆదిలేనిది. కావున శరీరము పోయినను బోవునదికాదు. (౨౧) ఓపార్థా! నష్టినాశూన్యమై అపచయరహితమై నాశనములేనిదై పుట్టుకయు లేనిదై యుండు దానినిగ నీయాత్మ నెవ్వఁడెఱుంగునో ఆపురుషుఁడు ఎవని నెట్లు చంపును? ఎట్లు చంపించును! (౨౨) మానవుఁడు ప్రాతవస్త్రములనదలి క్రొత్తవస్త్రములను ధరించునట్లుగా నాత్మయు పనికి

వంత ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః, అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత. ౧౮. య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతం, ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే. ౧౯. న జాయతే మ్రియతే వా కదాచిన్నాయం భూత్వా భవితావా న భూయః, అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే. ౨౦. వేదావినాశినం నిత్యం యఏనమజమవ్యయం, కథం స పురుషః పార్థ కం ఘాతయతి హంతి కం. ౨౧. వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి, తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి

రాని వనఁగా సడలినశరీరముల వదలిపెట్టి క్రొత్తవియగుశరీర ములను దాల్చుచుండును. ఇంతియగాదు (౨౩) ఈయాత్మను శస్త్రములు ఛేదింపఁజాలవు. అగ్నియు దహింపఁజాలదు. జలము లు తడుపఁజాలవు. వాయువు శోషింపఁజేయఁజాలదు. (౨౪) మఱియు నీయాత్మ ఛేదింపఁదగినదికాదు. దహింపఁదగినదియుఁ గాదు. తడుపఁ దగినదియుఁగాదు. ఎండునట్లు చేయఁదగినదియుఁ గాదు. నాశనము లేక సర్వస్థలముల వ్యాపించి స్థిరస్వభావము కల దియై మఱియొకరూపమును బొందుస్వభావము లేనిదియైపూర్వ రూపమును వదలునదిగాక యనాదియై యలరునది. వెండియు నీయాత్మ నేత్రములు మొదలగునింద్రియములచేఁగనఁబడనిది. మనస్సునకు నవిషయమైనది.(౨౫)కర్మేంద్రియములచేను గోచరిం పదు. అని తత్త్వవేత్తలుపలుకుదురు. కావున నిట్టిది యాత్మయని తెలిసికొని దుఃఖింపకుండుము.(౨౬)మహాబాహూ! యీయా త్మను సర్వకాలములయందు నాయాయిదేహములందుఁ బుట్టి యవి జనింపఁగా నిదియు జన్మించుచు నవి మృతినొందఁగా నివియు మృతినొందుచునుండు దానినిగూఁ దలంతువేని యా పక్షమునను నీవుశోకింప నవసరమే లేదు. ఏలయందువేని విను.

నవాని దేహీ.౨౩.నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః, న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః. ౨౩. అచ్ఛేద్యోయమదాహ్యోయ మక్లేద్యోఽశోష్య ఏవ చ, నిత్యస్సర్వగతస్థాణురచలోఽయం సనాతనః.౨౪. అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే, తస్మాదేవం, విది త్వైనం నానుశోచితుమర్హసి. ౨౫. అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతం తథాపి త్వం మహాబాహో నైవం శోచితుమర్హసి. ౨౬.

(౨౭) కలిగిన ప్రతివస్తువునకు నాశము నిశ్చయము. నశించినవస్తువులకెల్ల జననము సత్యము. కనుకఁ బరిహరింప వలనుపడని కార్యము విషయమై నీవు దుఃఖింపఁదగవు (౨౮) ప్రథానమే పూర్వరూపముగాఁగలవి శరీరములు. జన్మమరణాంతరాళస్థితి గలవియు అవ్యక్తమందేలయమునొందునవియు నగును.అర్జునా! అట్టి భూతములవిషయమై నీకు శోకింప నవసరమేమి? స్వప్న దృష్టవస్తువులయందెట్లు మోదఖేదములు లేవో యట్లు శోక మునకీవిషయమందునవకాశము లేదు (౨౯) అర్జునా! ఒకానొకఁ డీయాత్మను శాస్త్రముచేతను సద్గురూపదేశముచేతను జూచుచు నాశ్చర్యముగఁజూచుచున్నాఁడు. సర్వగతమై నిత్యజ్ఞానానంద స్వభావమైనయాత్మ యలౌకికమగుటవలన నైంద్రజాలికమువలెఁ గనఁబడుదానిని గాంచినట్లు విస్మయమునఁ జూచుచున్నాఁడు. మఱియొకఁడు ఆశ్చర్యముగా నింకొకఁనితోఁ జెప్పను. అట్లే యింక నొకఁడు వినును. ఇట్టులైన నీయాత్మను దెలిసికొనఁ జాలఁడు. (౩౦) ఓభారతా! ఆత్మసర్వగతము. శాశ్వతము. అవధ్యము. సకలభూతములు వధింపఁబడిన నిది వధింపఁబడదు. కావున నీభీష్మాదుల విషయమయియే కాదు. సర్వభూతములవిషయమునందుఁగూడ నీవు శోకింపఁబనిలేదు. అని తెలిపెను.

జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ, తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి. ౨౭. అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత, అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరివేదనా. ౨౮. ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనమాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః, ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి శ్రుత్వా ప్యేనం వేద నచైవ కశ్చిత్. ౨౯. దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత, తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి.

(౩౧) ము న్నర్జునుఁడు స్వజనమును జూలియించి యేమి శ్రేయస్సు నొందఁగలనో తెలియఁజాలకున్నాఁడనని తెలి పెను. కాన నాసంబియమును బోఁగొట్టవలయునని యెంచి మఱియు నిట్లు పలికెను. పార్థా! నీధర్మ మేమియో యని దానినిగూడ నాలోచించుకొని యాత్మ నశింపనిది గనుక వీరు నశించినను నీవు చలింపఁదగదు. ఏలయనఁగా క్షత్రియులకు ధర్మమునకు విరుద్ధ ముకాని యుద్ధమునకంటె నింకొకటి మేలుకలదా? లేదుకదా? (౩౨)గొప్పశ్రేయస్సు తనంతన తాను వానుండఁగా నేల భయ మున వణఁకెదవని బోధింపఁబూని యర్జునా! ప్రార్థింపకయే యిట్టియుద్ధము ప్రాప్తింపఁగా స్వర్గద్వారము తెఱువఁబడును. ఇట్టిసంగరము నదృష్టవంతులగు రాజులే కాంతురు. వారికంటె సుఖవంతులు గలరా. ఈయుద్ధమున మృతినొందినవారలకొఱ కాస్వర్గద్వారము తెఱువఁబడును. దాని ననాయాసమున రాజులు ప్రవేశించి యందు మహానందము నొందుదురు. వారికంటె నదృష్టవంతు లెవరు? (౩౩) విజయా! అంతియ గాక ధర్మమునకు లోఁబడిన యీయుద్ధమును జేయఁబూ నవేని నీధర్మమును కీర్తిని బోఁగొట్టుకొని పాపమునే

స్వధర్మమపి చావేక్ష్య న వికంపితుమర్హసి, ధర్మాద్ధి యుద్ధాచ్ఛ్రేయో ఽన్యత్ క్షత్రియస్య విధీయతే. ౩౧. యదృచ్ఛయా చోపపన్నం స్వర్గ ద్వారమపావృతం, సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధమీదృశం. ౩౨. అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం నకరిష్యసి, తతస్స్వధర్మం కీర్తిం

పొందుదువు. (౩౪) స్వధర్మకీర్తులు నాను వలదని యొక వేళ నీవందువేమో వినుము. సమస్తభూతములు శాశ్వతమును నీయపకీర్తినే చెప్పుచుండును. ఎల్లవారు గౌరవించుచుండగా జీవించువానికి నపకీర్తి కలుగునే నది మరణమునకంటె మిక్కిలి యధికమైనది. ఇంతియకాదు (౩౫) యుద్ధము చేయవచ్చిన మహారథులందఱును నీవు తప్పుగాంచి భయపడి యుద్ధమునుండి విముఖుడవైతివనియే తలంతురు. ఇంతదనుక నెవ్వరిచేగర బహుమానము నొందుచుందువో వారలే నిన్నుం జులకనఁగాఁ జూతురు. (౩౬) నీకగవారందఱు నోట వచింపరానిమాటలు నిన్నుంగూర్చి పలుకుదురు. నీసామర్థ్యమును దూషింతురు. దానికంటె నధికమగుదుఃఖము వేఱొకటి కలదా! (౩౭) ఓకౌంతేయా! రణరంగమున మృతి నొందుదువేని స్వర్గము నొందఁగలవు. శత్రువులంబొలి యించి జయముంగాంతువా భూలాభసుఖమును ననుభవింతువు కావున నింక లెమ్ము. యుద్ధముచేయ సిద్ధుండవగుము. శత్రువులను జయింతువు. లేదేని మృతినొందుదువు అని నిశ్చయించుకొనుము. (౩౮) కుంతీనందనా! సుఖదుఃఖములను లాభాలాభ

చ హిత్వా పాపమవాప్స్యసి. 33. అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్, సంభావితస్య చాకీర్తిర్మరణాదతిరిచ్యతే. 34. భయాద్రణాదుపరతం మంస్యంతే త్వాం మహారథాః, యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవం. 35. అవాచ్యవాదాంశ్చ బహూన్వదిష్యంతి తవాహితాః, నిందంతస్తవ సామర్థ్యం తతో దుఃఖతరన్ను కిం. 36. హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీం, తస్మాదుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః. 37. సుఖదుఃఖే సమే

ములను జయాపజయములను సమానములుగా భావించుకొని యవ్వల యుద్ధముచేయ సిద్ధపడుము. ఇట్టిపనిచే నీకుఁ బాప ము కలుగదు. (౩౯) కౌంతేయా! పరమార్థవస్తుతత్త్వముఁ దెలుపుశాస్త్రము సాంఖ్యమనంబడును. ఇది తద్విషయమై నీకు బుద్ధి తెలుపఁబడినది. ఇంక నెట్లబుద్ధిగలవాఁడవైనచోఁ గర్మ ముల నాచరించి వానివలనిబంధములను బొందకుందువో అట్టి కర్మయోగవిషయకమగుబుద్ధిని జెప్పెద వినుము. (౪౦) కర్మ యోగమనఁగా నిష్కామకర్మయోగ మనునర్థమును గ్రహిం పుము. ఈకర్మయోగవిషయమై ప్రారంభించి నెఱవేర్పక యున్నచో నిష్ఫలత్వము లేదు. కొంతకాల మాచరించి వదలి నను బాధ కలుగదు. ఆయోగానుష్ఠానము స్వల్పమే యైనను భూరితరసంసారభయమునుండి రక్షించును. (౪౧) ఓయి కురు నందనా! ఈశ్వరారాధనమగు నీకర్మయోగమునందుఁ బరమే శ్వరభక్తిచేతనే నిశ్చయముగాఁ బరిఢవిల్లగలనని నిశ్చయాత్మిక యగుబుద్ధి యొక్కటే యే. నిశ్చయము లేనివారిబుద్ధులు సంఖ్యా తీతములు. కర్మఫలేచ్ఛ ననుసరించి పెక్కుశాఖలుగలవియునగును. అర్జునా! పుష్పితవృక్షమువలెఁ బ్రకాశించుచు వినుటకు రమ ణీయముగానుండు నీచెప్పఁబోవువాక్కును జెప్పువారివిద్వాం

వృత్వా లాభాలాభౌ జయాజయౌ తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి. ౩౮. ఏషాతేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగేత్విమాం శృణు బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి. ౩౯. నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే, స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్. ౪౦. వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురు నందన, బహుశాఖాహ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినాం. ౪౧. యా

ను లనఁబడుదురు. (౪౨) వేదములయందుఁ గొన్ని భాగములు బహ్వర్థవాదఫలసాధనములఁ బ్రకాశింపఁజేయునవి కలవు ఆ భాగములఁగలవాక్యములను నమ్మి స్వర్గమును బశుపుత్రాదులగుఫలముల నొసంగసాధనము లగుకర్మములకంటె వేఱొక పరమప్రాప్యస్థానము లేదని వాదింతురు. వారే యవిద్వాంసులు. (౪౩) కామాకులచిత్తులు. కాఁబట్టియే స్వర్గమే పరమపురుషార్థమని పలుకుదురు. అట్టివారు జన్మనును గర్మములను వానిఫలముల నొసంగునదియు, భోగైశ్వర్యప్రాప్తినిగూర్చి సాధనభూతములగు నైక్రియావిశేషములుగలవో వానిని విశేషించి వచించునట్టివాక్యానే పలుకుచుందురు. ఎవరిట్టివాక్యములను బలుకుచుందురో వారే యవిద్వాంసులు కావున వారి మాటలఁ బాటింపరాదని యెఱుంగుము (౪౪) ఓకురునందనా! భోగములయందు నైశ్వర్యములయందుఁ బ్రసక్తిగలవారలై స్వర్గాదిఫలము లుత్తమములనియు వానికన్న నితర ముత్కృష్టఫలము లేదనియుఁ జెప్పు నర్థవాదవాక్యాచేత మనస్సు తాఁటి మాఱుకాఁగా నుండువారలకు సాంఖ్యమునందు నిష్కామకర్మయోగమునందును బుద్ధిసమాధియందు నిలుకడఁగాంచదు. (౪౫) అర్జునా! వేదములుకర్మఫలసంబంధప్రతిపాదకములు. నీవు నిష్కాముఁడవు కమ్ము. శీతోష్ణములు సుఖదుఃఖములు లోనగుద్వంద్వములవిడిచి సర్వదా సత్త్వగుణప్రధానుఁడవై

మిమాం పుష్పితాం వాచం ప్రవదంత్యవిపశ్చితః. వేదవాదరతాః పార్థ! నాన్యదస్తీతి వాదినః. ౪౨. కామాత్మానస్స్వర్గపరా జన్మకర్మఫలప్రదాం, క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి. ౪౩. భోగైశ్వర్యప్రసక్తానాం తయాఽపహృతచేతసాం, వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే. ౪౪. త్రైగుణ్యవిషయావేదా నిస్త్రైగుణ్యో భవార్జున నిర్ద్వంద్వో

అప్రాప్తస్వీకార మగుయోగమును ప్రాప్తపరిపాలనమగుక్షేమ
మును మానినవాఁడవై యప్రమత్తుఁడవు కమ్ము. ఇదియ నీ కుప
దేశము. స్వధర్మమును సమాశ్రయింపుము. (౪౬) వాపీకూప
తటాకాదులయం దెంతమాత్రము న్నానపానాదిఫలము గలు
గునో జలసంభృతమగు మహాహ్రదమునందు నంతియే ఫలము
కలుగుచున్నది. పరమార్థతత్త్వ మెఱిఁగినబ్రాహ్మణున కన్ని వేద
ములందు నంతియే ఫలము. (౪౭) కౌంతేయా! జ్ఞాననిష్ఠయందు
నీ కధికారము లేదు. కాని తత్త్వజ్ఞానార్థి వగుదువు. కావునఁ
గర్మమునందే నీకధికారము గలదు. ఒకానొకప్పుడు నెట్టియవస్థ
యందును గర్మఫలములు బంధహేతుఫలులుగాన వానియం
దధికారము నీకు లేకయుండుఁగాక. కర్మఫలతృష్ణ లేకుండుఁ
గాక ఎప్పుడు నీకుఁ గర్మఫలమునందుఁ దృష్ణయుండునో యప్పుడు
కర్మఫలప్రాప్తికి హేతువ వగుదువు. కావునఁ గర్మఫలహేతు
భూతుఁడవు గాకుము. అట్లగుదువేని జన్మమునకుఁ గారణ
మగును. కర్మఫల మభిలషింపఁగూడదు కావున దుఃఖరూప
మగుకర్మముచే నేమిలాభమని యనుకొందువేమో. కర్మములను
జేయ మానుటయందు నీకుఁ బ్రీతిలేకయుండుఁగాక. కర్మఫల
ములను గోరి కర్మములను జేయఁగూడనిచో నింకెట్లు వానిం
జేయఁదగునందువేమో వినుము. (౪౮) ధనంజయా! పరమే
శ్వరైకపరతత్త్వమే యోగ మనంబడుఁగదా. దానియందు స్థిరత

నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్. ౪౫. యావానర్థ ఉదపానే
సర్వతస్సంప్లుతోదకే తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః. ౪౬.
కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన, మా కర్మఫలహేతుర్భూర్మా తే
సంగోఽస్త్వకర్మణి. ౪౭. యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ

నొంది యీశ్వరార్థముగాఁ గర్మముల నాచరింపుము. నేను గర్త ననునభిమానమేశము వదలి ముఖ్యముగా నీశ్వరు నాశ్ర యించియే చేయుము. ఫలతృష్ణ మాని చేయఁబడుకర్మమునందు సిద్ధ్యసిద్ధ్యులవలనఁ గలిగినజ్ఞానస్థాపి లక్షణయగుసిద్ధి గలుగు. తద్విపర్యయమే యసిద్ధి యనంబడును. అట్టి సిద్ధ్యసిద్ధ్యులయందు సమానభావముగలవాఁడవై కర్మముల నాచరింపుము. యోగ మనఁనేమి? దేనియందు స్థిరత్వముగలిగి కర్మ మొనరింపుమంటివి? అందువేమో సిద్ధ్యసిద్ధిసమత్వమే యోగ మనంబడును. అది చిత్తసమాధానరూపము గలదని యెఱుంగుము. (౪౯) ధనం జయా! వ్యవసాయాత్మికాబుద్ధి జేయఁబడుకర్మ యోగముబుద్ధియోగ మనంబడును. దానినుండి కామ్యకర్మము దూరమగుటచే నీచ మైనది. జ్ఞానమునందునా శ్రయమగుకర్మ యోగమునుసుష్ఠింపుము. సకామకర్మములు చేయుమానవులు దీనులు. కావున నిష్ట కర్మ ముల నొనరింపఁబూనకుము. సమత్వబుద్ధియుక్తుఁడవై స్వధర్మము ననుష్ఠించుచు నేఫలమునొందుదువో దానిని జెప్పెద. ఆలకిం పుము. (౫౦) సుకృత మనఁగా స్వర్గాదిఫలములఁ గల్గించునది. దుష్కృతమనఁగా నరకమునుగల్పించునది. ఈలోకమున సుకృత దుష్కృతరూపకర్మముల రెండింటినిసమత్వవిషయమగుబుద్ధిచేఁ గూడినవాఁడు వదలఁగలఁడు కావున నట్టిబుద్ధియోగముకొ ఱకుఁ బ్రయత్నింపుము. (౫౧) కర్మములయందుఁ గుశలత్వ

సద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే. ౪౮. దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ, బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫల హేతవః. ౪౯. బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే, తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగఃకర్మసు కౌశలం. ౫౦. కర్మజం బుద్ధియుక్తా

మనఁగా బంధస్వభావము లగుకర్మములయందు సమత్వముగా నుండి వానికి లోఁబడకయుండుటయే యని యెఱుంగుము. ఇష్టానిష్టదేహప్రాప్తియే కర్మజమగుఫలంబగు. దానిని విడిచి యీశ్వరారాధనార్థమే కర్మముల నాచరించుసమత్వబుద్ధిగల వారలెజ్ఞానముకలవారలై జన్మరూపమగుబంధమునుండి విని ర్ముక్తులై సర్వోపద్రవరహితమగు మోక్షపదము నొందు చున్నారు.

(శ్లో) యోగానుష్ఠానజనితత్వై స్వశుద్ధిగలబుద్ధి నా కెప్పుడు కలుగునని ప్రశ్నింతువేమో వినుము. ఏకాలమునందు మోహాత్మకమగు వివేకరూపమగు కాలుష్యమును నీబుద్ధి వ్యతిక్రమింపఁగలదో అతిశుద్ధభావమును బొందఁగలదో, అప్పుడు వైరాగ్యము నొందఁగలవు. శ్రోతవ్యము శ్రుతము నిష్ఫలముగాఁ దోఁచును (శ్లో) మోహాకలిలాత్యయదాస్మిన వివేకప్రజ్ఞనుబొంది నేనెప్పుడు కర్మయోగజఫలం బగుపరమా ర్థయోగమును బొందఁగలనందువేమో వినుము. అనేకవిధము లగుసాధ్యసాధనసంబంధములను బ్రకాశింపఁజేయునర్థములను వినుటచేత విక్షిప్తమైనదగుచు నీబుద్ధి యెప్పుడు స్థిరీభూత మగునో విక్షేపచలనములు లేనివై సమాధియందు నిశ్చలతం గాంచునో అప్పుడు యోగము ననఁగా వివేకప్రజ్ఞయగుసమా ధిని బొందఁగలవు.

హి ఫలం త్యక్త్వా మనీషిణో జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయం. ౫౧. యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి, తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ. ౫౨. శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా, సమాధావచలాబుద్ధిస్తదా యోగమవాప్స్యసి. ౫౩. అర్జునఉవాచ.

(౫౮) అని శ్రీకృష్ణుఁడుపదేశింపఁగా నర్జునుఁడు శంకలు నశింపఁ జేసికొనుకోర్కితో నిట్లు ప్రశ్నించెను. ఓకేశవా! సమాధియందుండు స్థితప్రజ్ఞునకు లక్షణమేది? స్థితప్రజ్ఞుఁ డెట్లు పలుకును? ఎట్లు కూరుచుండును? ఎట్లు ప్రవర్తించును? అని ప్రశ్నింపఁగా భగవంతుఁడు శ్రీకృష్ణుఁ డిట్లు సమాధానము చెప్పుచున్నాఁడు (౫౫)ఏకాలమున మనస్సునఁ గలసకలవాంఛలను వదలుచున్నాఁడో ప్రత్యగాత్మయందే స్వాస్థ్యచేత బాహ్యలాభనిరపేక్షుఁడై పరమార్థదర్శనామృతరసలాభమునఁ దుష్టుఁడైయుండునో అప్పుడు స్థితప్రజ్ఞుఁ డనఁబడును. ఇంతియ కాదు (౫౬) ఆధ్యాత్మికాదిదుఃఖములు ప్రాప్తింపఁగా క్షుభిత మనస్కుఁడు గాక సుఖములు కలుగఁగా విగతస్పృహుండై విగతరాగభయక్రోధుఁడై యుండు మననశీలుఁడు స్థితప్రజ్ఞుఁ డనఁబడును. అని పలికి "స్థితప్రజ్ఞస్యకా భాషా" యన్న ప్రశ్నమునకు బదులు చెప్పఁబూని యిట్లు పలికెను. (౫౭) ఎవ్వఁడు దేహజీవితాదులయందుస్నేహవర్జితుఁడై శుభము లభింపఁగాఁ బ్రశంసింపఁడో ప్రతికూలఫలము గలుగ నిందింపఁడో కేవలము దాసీనుఁడుగ నుండునో యతనిప్రజ్ఞ ప్రతిష్ఠిత యనఁబడును. స్థిరబుద్ధి యనఁబడును. ఇంతియగాదు. (౫౮) ఏకాలమున నట్టి

స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ, స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్.౫౪. శ్రీభగవానువాచ.—ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్, ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే. ౫౫. దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః, వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే. ౫౬. యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్యశుభాశుభం, నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౭. యదా సంహరతే చాయం

యోగి సర్వవిషయములనుండి యింద్రియములను కూర్మము తనయవయవములను లోని కీడ్చుకొనునట్లు మరలించుకొనునో యాతని ప్రజ్ఞ ప్రతిష్ఠిత యనంబడును. ఇంద్రియములనుండి విషయగ్రహణముచేయని దేహాభిమానముగల యజ్ఞానకు విషయములు నివర్తించును. అనఁగాఁ దదనుభవము నివర్తించునని సారము. అభిలాషము నివర్తింపదు. ఆరాగము పరమాత్మను గాంచిన యీస్థితప్రజ్ఞునకుఁ దనకుఁదానే నివర్తించును. అనఁగా నశించునని యెఱుంగుము (౫౯-౬౦)కౌంతేయా! సమ్యగ్దర్శనాత్మిక యగు ప్రజ్ఞను స్థైర్యమును గల్పింపుము. ఓకౌంతేయా! మోక్షమునకుఁ బోవ యత్నించుచు వివేకియు నగుపురుషుని మనస్సు నింద్రియములు బలాత్కారముగా హరించుచున్నవి. ఏలయనఁగా నింద్రియములు ప్రక్షోభకరములుగదా. (౬౧)అట్టి యింద్రియముల వశీకరణముచేసికొని సమాహితుఁడై మత్పరుఁడై అనఁగా వాసుదేవుఁడనగునన్నుఁబరదేవతగా భావించుకొన వలయు. ఎవ్వని సాధీనమునందుండునో యాతనిప్రజ్ఞ ప్రతిష్ఠిత యనంబడును. స్థిరముగా నుండునని యెఱుంగుము. (౬౨-౬౩) గుణబుద్ధిచే శబ్దాదివిషయములఁ జింతించుపురుషునకు వానియం దాసక్తికిలుగును ఆవిషయసంగమువలన నధికకామము గల్గును.

కూర్మోంగానీవ సర్వశః, ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౮. విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః, రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే. ౫౯. యతతోఽప్యమీ కౌంతేయ పురుషస్య విపశ్చితః, ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః. ౬౦. తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీతమత్పరః, వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౬౧. ధ్యాయతో విషయాన్ పుంసస్సంగస్తేషూ

దానివలన నొకానొకప్రతిహతవలనఁ (కోరిక నెఱవేఱమిచే) క్రోధము కల్గును ఆక్రోధమువలనఁ గార్యాకార్యవివేకాభావ మగు సమ్మోహాము గలుగును. ఆసమ్మోహాముచేత శాస్త్రము చేత నాచార్యునిచేత నుపదిష్టమగునర్థస్మృతికి భంగము (చల నము) కలుగును. ఆస్మృతిభ్రంశమువలన బుద్ధినాశము కలు గును. కార్యాకార్యవిషయవివేకాయోగ్యతయే బుద్ధికి నాశ మని యెఱుంగుము. ఆబుద్ధినాశమువలన మృతతుల్యుఁడగును. పురుషార్థాయోగ్యుఁడే మృతతుల్యుఁడని గ్రహింపఁదగును. (౬౪) రాగద్వేషములవదలిన స్వాధీనేంద్రియములచే నిషిద్ధ విషయముల ననుభవించుచున్నను వశవర్తియగుమనస్సుగల వాఁడు శాంతిని బొందుచున్నాఁడు. (౬౫) ప్రసాదము గలిగి నంతనే యతనికి సర్వదుఃఖములు నశించును. ప్రసన్నచేతస్కు నకు వేగమే బుద్ధి ప్రతిష్ఠిత యగును. (౬౬) అవశీకృతేంద్రి యునకు శాస్త్రాచారోక్తదేశములవలన నాత్మవిషయముగల బుద్ధియే కలుగదు. అయుక్తునకు ధ్యానముకలుగదు. ధ్యాన ముచేయనివానికి శాంతి యెక్కడిది? అశాంతునకు మోక్షో నంద మెట్లు కలుగును? ముఖ్యమొక్కమాట వినుము. (౬౭) ఇంద్రియములు శబ్దాదివిషయములందుఁ బ్రవర్తించునప్పుడు

పజాయతే, సంగాత్సంజాయతే కామాత్ క్రోధోఽభిజాయతే.౬౨. క్రోధాద్భవతి సమ్మోహస్సమ్మోహాత్స్మృతివిభ్రమః, స్మృతిభ్రంశాద్బుద్ధి నాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి. ౬౩. రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియై శ్చరన్, ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి. ౬౪. ప్రసాదే సర్వ దుఃఖానాం హానిరస్యోపజాయతే, ప్రసన్నచేతసోఽశ్యాశు బుద్ధిః పర్యవ తిష్ఠతే. ౬౫. నాస్తి బుద్ధిరయుక్తస్య నచాయుక్తస్య భావనా, న చాభావ యతశ్శాంతిరశాంతస్య కుతస్సుఖమ్. ౬౬. ఇన్ద్రియాణాం హి చరతాం

మనస్సును నిరోధింపఁజాలక పోవనిచ్చినయెడల నామనస్సు నీటియందు నౌకను చక్కఁగాఁ బోవనీయక సాంయాత్రికుల మార్గమునుండి యున్మార్గమునకు వాయువు త్రిప్పినట్లు ఆత్మ విషయప్రజ్ఞను హరించును.

(౬౮) అని యింద్రియనిరోధము ప్రధానమని బహువిధముల బోధించి దానిని వదలి మఱొకయర్థమును నిర్వచింపఁబూని యుపసంహరించుచు శ్రీకృష్ణమూర్తి యిట్లనియె. కావున నోమహాబాహూ ! సకలవిధప్రయత్నములచేతనే పురుషునింద్రియములు శబ్దాదివిషయములనుండి మరలించి స్వవశమున నుంచుకొనఁబడునో యాపురుషునిబుద్ధి స్థిరతం గాంచును అని నమ్ముము. లోకమున నిదురింపనివాఁడువలె దర్శనాదివ్యాపారశూన్యుఁడైన సర్వప్రకారములచేత వశీకృతేంద్రియజాలుఁడైన లోకమున నొక్కఁడును గనఁబడఁడు. కావున నీలక్షణ మసంభావితమని యాశంకించుకొని యాశంకను గలుగకయుండఁజేయఁగోరి యిట్లు పల్కెను. (౬౯) ఓయర్జునా! సకలభూతములకు (నాత్మాజ్ఞానధ్వాంతసంవృతమతులగువారికి) నేది నిశయో యట్టినిశయందు దర్శనాదివ్యాపారములు లేనందున నిగృహీతేంద్రియుఁడగుయోగి మేలొక్కనుచున్నాఁడు. విషయబుద్ధిచేత భూతములు మేలుకొని యుండువేళ నాత్మతత్త్వమును జూచుచున్న (ఆలోచించుచున్న) ముని యప్పుడు నిదురించును. ఆకాలమామునికి

యస్మాన్నోనువిధీయతే, సదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి. ౬౭. తస్తాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః, ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౬౯. యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ, యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో

నిశ్చయనుసారమును గ్రహింపుము. పగటివేళ గ్రుడ్డివిగా నుండు గూబలు లోనగువానికి రాత్రియందే చూపు గలదు. పగటివేళ చూపు కలుగదు. అట్లే బ్రహ్మ పగ మాత్మతత్త్వమును బరికించుయోగి నేత్రములు తెఱచుకొని యున్నను, బ్రహ్మమునందే చూపుగలుగును. అంతియకాని విషయములయందుఁ గలుగదు. (౭౦)అర్జునా! అటుల్లైన విష యములయందు దృష్టియుండదు గాన నాతఁ డెట్లు వాని ననుభవించునని శంకింతువేమో వినుము. బహువిధనదులచే నిండిం పఁబడుచున్నను మర్యాద నతిక్రమింపక యున్న సముద్రము నుదకములు తమయంతన ప్రవేశించునట్లు కామములు (విషయ ములు) అంతర్దృష్టి గలిగి, భోగములచే వికారమును బొందిం పఁబడకయున్న నేపురుషశ్రేష్ఠుని బ్రారబ్ధకర్మములచేఁ బ్రోత్స హింపఁబడి ప్రవేశించునో యాముని కైవల్యంబు నొందును. అంతియకాని భోగముల ననుభవించువాఁడు కాఁడు. కాఁబట్టి తమంతన లభించినకామముల నుపేక్షించి లభింపనికామముల యందు నిస్పృహుఁడై (వానింగోరక) ఆత్మసంభావనానిము క్తుఁడై యిది నాదియనునభినివేశము లేనివాఁడై యెవఁడు సంచ రించునో యతఁడు ప్రారబ్ధవశమున భోగముల ననుభవించుచు న్నను సర్వసంసారదుఃఖనివృత్తిలక్షణముగలశాంతినిబొందును. (౭౧-౭౨) ఓయర్జునా! ఇదియే బ్రహ్మజ్ఞాననిష్ఠ. ఈపూర్వో క్త

ముసే. ౬౯. ఆపూర్యమాణమచలప్రతిష్ఠం సముద్రమాపః ప్రవిశంతి యద్వత్, తద్వత్కామాయం ప్రవిశంతి సర్వే స శాంతిమాప్నోతి న కామ కామీ. ౭౦. విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహ్, నిర్మమో నిరహంకారస్స శాంతిమధిగచ్ఛతి. ౭౧. ఏషా బ్రాహ్మీస్థితిః పార్థ

లక్షణములుగలది. పరమేశ్వరారాధనముచేత శుద్ధాంతఃకరణుడగుపురుషుఁడు దీనినిబొంది విమోహమును (సంసారమోహమును) బొందఁడు. ఈబ్రాహ్మీస్థితియం దంత్యకాలమున నుండువాఁడు మోక్షమును బొందును.

ఇది సాంఖ్యయోగము.

మహామనీషులారా!అర్జునుఁడు విషాదమునొందుట పూర్వాధ్యాయమునఁ దెలియనయ్యెను. ఆపార్థునివిషాదమునుమాన్పించి యుద్ధోన్ముఖునిగా నొనరించుటకు భగవంతుఁడు ప్రయత్నించి యీసాంఖ్యయోగము నుపదేశించెను. సాంఖ్యబుద్ధియనియు యోగబుద్ధియనియు రెండువిధములుగా బుద్ధుల నిర్దేశించెను. శ్లో. "ఏషాతేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగేత్విమాం శృణు,

బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి" అనువాక్యముచేత బుద్ధిద్వయము బోధించెనని తెలియందగును. ప్రకృతబోధనమందు సారమేమి ? భగవంతునభిప్రాయమేమి? అనునదియే యిట విచారింపఁదగియున్నది. తాను భూభారహరణార్థ మవతరించెను. ఆని కర్జునుఁడు సాధనము కాఁదగినవాఁడు. ఈయుద్ధముననే ఆపని కావలయును. అర్జునుని వదలిన నీపని కుపయోగించుమానిసి యొక్కఁడు లేఁడని భగవంతునకుఁ దెలియుట చిత్రమనరాదు. అస్మదాదులకుఁ గూడఁ దెలియఁగలదు. అట్లు యర్జునుఁడు శరశరాసనములు

నైనాం ప్రాప్య విముహ్యతి, స్థిత్వా స్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి. ౭౨.

సాంఖ్యయోగస్సంపూర్ణః.

పాఱవైచి మోము విన్నఁదనము వహింప నా కీయుద్ధ మేల యని చేతులు త్రిప్పెను. భిక్షాటనమే మేలనియె. పుత భర్తములు పాడగునని యె. స్త్రీలు భ్రష్టలగుదురని భయపడి యెను. దాన వర్ణసంకరమగునని వెతఁజెందెను. ఉత్తమసంతతి కలుగదని తత్తఱపా టొందెను. ఇన్నిదుష్కార్యములకుఁ దానేల కారణభూతుఁడను గావలయుననియే యాపాస్థ నభిప్రాయమని యంగీకరింపక తప్పదు. యుద్ధము సంసిద్ధముగ నున్నది. కొలఁదిగడియలలో నారంభింప నంద ఱుద్యుక్తు లగుచున్న వారు. ఇట్టికాలమున నర్జునుఁడు పెదవి విఱువఁగా శ్రీహరి యేమి చేయవలయును? తాను యుద్ధముచేయననియే కదా సారథ్యమున కంగీకరించెను! ఇప్పు డేమిచేసిన కృష్ణుని యభిప్రాయము నెఱవేఱును? వేఱొకనియందుఁ బనశక్తి నారోపించి యాతనిమూలమున కార్యసాధనము గావించుకొందమందురు. అది పొసఁగనిపని. పనివాఁడుయజమానుల కవి నాభావసంబంధము గలదు. ఱొట్టనుయందే ధైర్యశక్తి నావహింపఁజేసి విషాదమునే పొందకుండఁ జేయఁదగునని మఱికొందఱు ప్రశ్నింతురు. ఇవియు నంత మంచి ప్రశ్నము కాదు. ఏలయనఁగా, ఈవిషాదము నపసయింప భగవంతుఁడుపదేశింప నాయుపదేశమును బ్రమాణముగా నెల్లరు గ్రహించి కృతార్థులగుదురు. విషాదమే కలుగకున్న నుపదేశింప వలసుపడదు. కారణములేక కార్యము పుట్టదు. ఈవిషాదము కలుగనితఱి శ్రీహరియే యుపదేశించియుండినను ప్రస్తుతప్రశంస యని యెల్లరు హరియుపదేశమే కాదని యందురు. భగవత్తాత్పర్యమున కెన్నియో యుపయోగము లుండును. నిరర్థకముగా

సర్వజ్ఞుఁ డొక్కకార్యముకూడఁ జేయఁడనుట సత్యము కొన్ని కార్యము లనవసరములుగాఁ జేసినట్లు మన కగపడినను వానివలనిఫల మిట్టిదని మన మెఱుంగఁజాలకపోతిమని పరితాపము నొందవలయునేగాని వేఱొకమాట పలుకరాదు. కావున భగవంతుఁడు శ్రీకృష్ణమూర్తి యర్జునువిషాదమును దిలకించి యీతని కిట్టరుణమున నేను గర్వనన్నయహంకారమును దొలఁగించినకాని కార్యము నెఱవేఱదని తలంచెను. సంశయ మొక్కమాటచేఁ దొలఁగవచ్చునుగాని మరల శంకకలుగకుండునా యొక్కమాట చేయంజాలదు. ప్రతిదినము శంకనొంది యర్జునుఁడు శరాసనము నేల వైచుచుండుట మరల శ్రీకృష్ణుఁడుపదేశించుచుండుట. ఆదిన మెట్లో యుద్ధముసాగుట మరల నిల్లు యగుట యనునివి చక్కనిమార్గములు కావు. కలిగినసంశయమును సుంతయే మిగులకయుండఁ దొలఁగించినఁగాని కార్యము చక్కఁగా సాగి భూభారము తొలఁగదని నిశ్చయించి యీసాంఖ్యయోగము నుపదేశించెను.

అర్జునున కిప్పుడు కలుగఁదగిన దేది? అహంకారశూన్యత్వము. నేను గర్తను నామూలమున నిందఱు మృతినొందుదురు. దాన నిన్ను చెఱుగులు గలుగును. ఇన్నింటికి నాధారభూతుఁడను నేను. అను నీమొదలగుదురూహలు తొలఁగవలయును. సత్కర్మముల నాచరింపవలయును. కాని వాని ఫలములను గోరరాదు మానవుఁడస్వతంత్రుఁడు. విధివిహితకర్మముల నాచరింపకయుండుట దోషము. అంతియగాక భగవదాజ్ఞను మీఱినట్లగును. మానవుఁడు నిమిత్తమాత్రమే

కాని కర్తకాఁడు అను నీలోనగునూహలు తోఁచవలయును. అవి దృఢపడవలయును. అట్లులైనఁ గార్యము సాగును. ఇందులకు భగవంతుఁ డేమిచేయవలయును? తొలుత నర్జును నకుఁ గలయహంకారము తొలఁగవలయును. అందులకే సాంఖ్యయోగము నుపదేశించెను. దేనిచేతఁ బరమార్థాత్మ తత్త్వనిరూపణము చేయఁబడునో యది సాంఖ్యమనంబడు. తద్విషయకబుద్ధి సాంఖ్యబుద్ధి యనంబడును. ఆత్మకు జన్మాదిషడ్వికృతిక్రియాభావములవలన నకర్తయాత్మ యని ప్రకరణమునఁ గల యర్థనిరూపణమువలన నేబుద్ధి జనించునో యది సాంఖ్యబుద్ధియని భావము. ఏజ్ఞానుల కాబుద్ధి యుచిత మగుచున్నదో వారే సాంఖ్యులనంబడుదురు. జన్మమునకంటె ముందాత్మకు దేహాదివ్యతిరిక్తకర్తృత్వభోక్తృత్వాద్యవేక్ష గలిగి ధర్మాధర్మవివేకపూర్వకమై మోక్షసాధనానుష్ఠానలక్షణ మగునది యోగమనంబడును. తద్విషయకబుద్ధియే యోగబుద్ధి యనంబడును. అది యెవరి కుచితమో వారే యోగులనంబడుదురు. సాంఖ్యబుద్ధి యని యోగబుద్ధి యను నీరెండుబుద్ధుల నాశ్రయించి రెండునిష్ఠలు భగవంతుఁ డుపపాదించెను. ఈగీతాశాస్త్రమునం దించుకంతయు శ్రౌతస్మార్తకర్మము లాచరించిన ముక్తికలుగునని చెప్పనవకాశములేదని యార్యుల యభిప్రాయ మనవలయు. ఆకర్మములు జ్ఞానయుక్తముగాఁ జేయఁబడి ప్రతిఫలమును గోరనివై ననే కర్తకుపకరించి ముక్తి సాధనములగునని తేలెడిని. పురుషుఁడు తాఁజేయఁదగునని శాస్త్రము విధించినకర్మములను జాతిధర్మముల ననుసరించి చేయవలయుననియు వానివలన లాభముగాని నష్టముగాని

కలిగినచో ఖేదమొందఁదగుననియు దానఁ బాపముఁ గాదనియు స్పష్టముగును.

శ్లో. "సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ,
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి." 3వ

అనునుపదేశ మీవిషయమును దృష్టపఱచెడిని. మఱియు నపకీర్తిని భరించి జీవించుటకంటె మరణము త్తమమని హరి యుపదేశించెను. క్షత్రియజాతికి ధర్మహితమగుయుద్ధము నొనరింపక యున్నచో స్వధర్మమును గీర్తిని బోఁగొట్టుకొని పాపము నొందఁగలవని హెచ్చరించెను. పెక్కండ్రు నీవు యుద్ధము మానఁగా భయంపడి సంగరమును మానె నందురు. దాన నీమర్యాదపోయి లాఘవముగలుగును జుమీ యనియు హరి తేటపఱచెను. నీశత్రువులందఱు నిన్ననరానిమాట లందురు. నీశక్తిని నిందింతురు. అంతకంటె మిక్కిలి దుఃఖ మొక్కఁడు కలదా? యుద్ధమునఁ బడితివేని వీరస్వర్గము దొరకును. జయించితివేని రాజ్యసంపద లలవడును కావున లేచి యుద్ధముచేయ నిశ్చయించుకొమ్మా యని హితము గఱపెను. దుఃఖింపఁదగని విషయమున దుఃఖించుచున్నావు. పండితులు చెప్పఁదగినమాటల నపండితుఁడవగు నీవు పలుకుచున్నాఁడవు. నేనుబండితుఁడను గానాయందువేమో. పండితులు చచ్చినవారి కొఱకుఁ జావనివారికొఱకు దుఃఖింపరని బోధరించెను. ఇందుఁ జచ్చువాఁ డెవ్వఁడు? ఆత్మకు నాశనములేదు. దేహములు స్థిరముగా నుండునవికావు. దేహము లాత్మకుఁ బ్రాతవస్త్ర ములవంటివి. వానిని వదలినవా రెవ్వరు దుఃఖించినట్లు నీ వెఱుఁగుదువా? అట్లే తమంతన నశించుదేహముల నాశనము

కొఱకు దుఃఖించెదవే? ఏల యని చీవాట్లు పెట్టును. యుద్ధము చేయమానుటకుఁ గలకారణము నీకుఁ గలయజ్ఞానమే కాని వేఱుగాదని బోధించెను. ఇట్లు ఫలభంగుల నర్జునునకుఁ గల సంశయములఁ దొలఁగింపఁ బెక్కువిధముల బోధించెను. వేదములు సత్త్వరజస్తమోగుణములఁ దెలుపుకర్మములఁ జేయువారలకుఁ దగురూపఫలములను బ్రతిపాదించును. నీవు నిష్కాముఁడవు కమ్ము. అనఁగా శ్రుతిసిద్ధకర్మములను జేయకుండుమని కాదు. సకామకర్మముల నాచరింపక నిష్కాముఁడవై లోకసంగ్రహార్థము కర్మముల నాచరించి యితరులను మార్గదర్శకుఁడవు కమ్మని మనసున కెక్కఁ బలికెను. స్వధర్మము ననుష్ఠింపకుండకుమని మఱలమఱలఁ దెలిపెను.

శ్లో "కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతుర్భూర్మా సంగోఽస్త్వకర్మణి. ౪౭
యోగస్థఃకురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ,
సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే.౪౮
దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ,
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాఃఫలహేతవః." ౪౯

అను మొదలగునవి వివిధవిషయములను బోధించును.

ఈయధ్యాయము నుపదేశించుటవలన నేర్చుకొనఁదగు సార మేమనఁగా మానవుఁడు జాతిధర్మముల వీడక యాచరించుచు ఫలములఁగోరక సత్కర్మములను హింసాశూన్యముగ జేయుచుఁ దనయందుఁ గర్తృత్వ మారోపించుకొనక తన కృత్య మిది యని యెఱింగి యితరులను మార్గమునఁబెట్టఁ జేయుచు సుఖదుఃఖములు, జయాపజయములు, లాభాలాభ

ములను వానియందు సమత్వము గలిగి వర్తించుచుండవలయు ననియుఁ, గర్మమునందే మానవున కధికారముకాని ఫలములు గోరుటయం దధికారము లేదనియుఁ దాను గర్మఫలహేతువు కారాదనియు, సత్కర్మముల విడువరాదనియుఁ, దా జేయఁ బూనిన సత్కర్మములు సిద్ధించినను సిద్ధింపకయున్నను సముఁడై యుండవలయుననియు, ఫలములు కోరుకర్మములు నీచము లనియు వానియం దాదృతి గలిగియుండరాదనియు నేర్పు కొనవలయు. మఱియు సన్న్యస్తత్వమును నారోపించుకొని పండి తులవలె సంభాషింపరాదు. లోకాపవాదమునను భయంపడ వలయు. లోకులు నిందించునట్లు కార్యములు చేయరాదు. లోకాపవాదమునొంది బ్రదుకుటకంటె మరణమే మేలు. యోగమునందు బుద్ధి నాస్థగలదానినిగాఁ జేయవలయును. భగవంతుని శరణమని నమ్మియుండవలయును. ధర్మనిర్ణయము నందు నధికారముకలవాఁడు కాదగదు. తెలియనివిషయమును దెలిసినట్లు నటించుటకుఁ జెల్ల దందు. కామములను వదలి నిస్పృహుఁడై నిరహంకారుఁడై యుండువాఁడు శాంతిరూపమగు ముక్తి నొందును. నిష్కామస్థితి మోహ మొందదందు. ఒకానొకప్పుడుగాక యంత్యకాలమునందు నీస్థితి యుండవలయును. దాననే ముక్తి కలుగును అను నీమొదలగువిషయము లిందు ముఖ్యములు. నేను గర్తనను నహంకారమును మాని క్షత్రియ జాతిధర్మ మగుసంగరము నొనర్చుచు నామూలమునఁ గలుగు లాభాలాభములయెడ మనస్సునుపేక్ష యుండుమని యర్జునునకు బోధించినమాటలంగలసారము. ఈసాంఖ్యయోగము నుప దేశించుటవలన నర్జునునకుఁ దాను నిమిత్తమాత్రుఁడనే కాని

సర్వమునకుఁ గర్త వేఱొకఁడని తోఁచెను. ప్రధానముగా జాతిధర్మము నాచరించుటవలనఁ బాపము లేదనుభావము స్పష్టమయ్యెను. తాను మాటలాడినమాటలంబట్టి శ్రీహరిబుద్ధినించుక తనపైని ప్రీతికలిగెననియుఁ బొడకట్టెను. తనమనస్సు సంశయాక్రాంతమయ్యెనని హరి యెఱింగె ననుభయము గలిగెను. ఈవిషయము నీక్రిందియర్జునునిప్రశ్నముస్పష్టపఱచెడిని

శ్లో. "కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాఃl
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్." 2

ఈప్రశ్నమును విని శ్రీహరి పక్కున నవ్వెను. అనఁగా జ్ఞానహీనుఁడై యర్జునుఁడు ప్రశ్నించుచున్నాఁడని హరిభావము. ఏలయనఁగా నింతమాత్రము వివేక మర్జునునకు లేదని యిప్పుడే తెలిసికొంటినని హరియూహ యని మన మెఱుంగవలయును. తత్త్వమెఱుంగక యందేదో దోషము గలదని యెవ్వరును నిశ్చయింపఁగూడదనియే దీనిభావము ఇట్టు లీయథ్యాయము కర్మసిద్ధాంతమును జక్కఁగాఁ దెలిపెను. సాంఖ్యయోగమును వివరించెను. ఇఁకఁ దరువాతివిషయమునకుఁ బోవుదము. అది కర్మయోగ మనంబడు. అద్ధాని శ్రద్ధమై నాలకింపుఁడు.

మూఁడవయధ్యాయము.

కర్మయోగము.

(౧) ఇట్లు భగవంతుఁడు శ్రీకృష్ణుఁడు సాంఖ్యయోగమునుఁ బదేశింపఁగా నర్జునుఁడు దానిసారము నొకరీతి గ్రహించి కర్మమునకన్న జ్ఞానమే శ్రేష్ఠమని శ్రీహరితాత్పర్యమని యెఱిఁగి యిట్లు ప్రశ్నించెను. శిష్యుఁడు గురువుచెప్పినవిషయమునందుఁ దా గ్రహింపఁగలిగినవిషయమును గ్రహించి యందుఁ దోఁచిన ప్రశ్నముల నడుగుట విహితమే. దానికి సద్గురువు ఆగ్రహింప రాదు. ఆసంశయను లడఁగ ను త్తరము పలుకవలయును. ఆమర్యాద యీగీతాశాస్త్రమున స్పష్టపడునని పాఠకులు గ్రహింపవలయును. మఱియు శిష్యుఁడు తనకుఁ దెలిసినవిష యమును దెలియనట్లు నటింపరాదు. అది కపటమును చెలు పును. దాన శిష్యున కిసుమంతయు లాభము లేకపోవుటయే గాక గొప్పనష్టముకూడఁ గలదు. ఇట్లు ప్రశ్నించువాఁడు సచ్ఛిష్యుఁ డనఁబడుఁడు. శిష్యునిప్రశ్నము సత్యమైన నద్దానికిఁ దగినయుత్తర మీయకయుండువాఁడు సద్గురు వనంబడుఁడు. ఈమర్యాద శ్రీకృష్ణార్జునసంవాదమున స్పష్టమగును. ఇఁక విషయము నాలకింపుఁడు.

(౨) శ్రీకృష్ణా! కర్మముకంటె జ్ఞానమే యుత్తమోత్తమం బని నీయభిప్రాయ మైనయట్లు నీయుపదేశమునుండి నే గ్రహించితిని. ఈ నాయభిప్రాయమే నీకు సమ్మతమగుపక్షమున

కర్మయోగము.

అర్జున ఉవాచ.—జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన, తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ. ౧. వ్యామిశ్రేణ

న న్నీ కర్మమునం దేల నియోగించెదవు? ఇది హింసాత్మకం బగుట ఘోరమనఁదగును యుద్ధమున హింసేతరకార్య మేమి గలదు? నీకు శిష్యుఁడనని ముందే విన్నవించితిని గదా. (శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్. అని) ఏమియు నెఱుంగని నన్ను సర్వజ్ఞుఁడగు నీవు మహాదారుణమగు కార్యమున నియోగించుట తగునా? ఏల నియోగించితివి? దీనికింగల కారణముం దెలుపుము. కేశవా! క్షత్రియునకు యుద్ధమునకంటె ప్రశస్తహితమగు కార్యము లేదని మున్నే తెలిపితినిగదా. దానిచేఁ గర్మమునకుఁగూడ శ్రేష్ఠత్వమును బ్రతిపాదించితినే మరల నిట్లుల ప్రశ్నించెదవని యడుగుదు వేమో. వినుము. నీవాక్య మొకచోఁ గర్మమును బ్రశంసించును వేఱొకచో జ్ఞానముఁ బ్రశంసించును. కావున సందేహము నుత్పాదించుచున్నది. దానిచే నాబుద్ధియయోమ్మల వలె నూఁగులాడుచున్నది. ఇట్లు పలుకుట నన్ను మోహము గల వానిగఁ జేయనట్లున్న . నీవు సర్వదా స్పష్టముగానే పలుకువాఁడవు కాని సంశయముగలుగఁ బలుకువాఁడవు కావు. పరమకారుణికునకుఁ గూడ మెక్కడిది? నాకేమో భ్రాంతిచే నిట్లు తోఁచుచున్నది కావున మహానుభావా! ఈరెండింటియం దేది శుభమో యొక్కదానిని నిశ్చయించి పలుకుము. దేని నవలంబించిన నేను శ్రేయస్సు నొందుదునో దాని నీవే యాలోచించి పలుకుము. ఒక్కమార్గమునే తెలుపుము. దాని నాశ్రయించి శ్రేయస్సు నొందుదును. అని సంశయాకుల

వాక్యేన బుద్ధిం మోహయసీవ మే, తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహ-

మానసుఁడై యర్జునుఁడు ప్రశ్నింపఁగా నా ప్రశ్నమునకు సదుత్తరం బొసంగఁదలంచి భగవంతుఁ డిట్లు పలికెను.

(౧) పూర్వహితుఁడా! అర్జునా! మృష్ట్యాదియందు సర్వమెఱింగినవాఁడ నగు నేను సర్వేశ్వరుఁడను గావున భూతగణమును బుట్టించి యందు మానవులకు హృదయము నిశ్శ్రేయస్సును గలుగుటకై వేదసూక్ష్ములఁ జెలుఁగు నవసరమందు ద్వివిధ నిష్ఠలు చెప్పితిని. అందు సాంఖ్యులకు జ్ఞాననిష్ఠను జెలిపితిని. కర్మయోగులకుఁ గర్మనిష్ఠను జెల్పితిని. నేను బరస్పరనిరపేక్షముగా ముక్తిసాధనమని నిర్ద్వంద్వజ్ఞాననిష్ఠలను వచించియున్నయెడల నా రెండింటలో నేది యుత్తమమని నీకుఁ దోఁచునో దానిని మాత్రమే చెల్లుచుని నీ వడిగినఁ జక్కఁగా నుండుఁను ఇట్లు నేను జెప్పనే లేదు. నీవు చెప్పితివందువా? రెంటిలోఁ జేతను జ్ఞాననిష్ఠ నొక్కదానినే చెల్పితిని. ఆ రెండును గుణప్రధాన భూతములు ప్రత్యేకించి వానికి స్వాతంత్ర్యముగలవిగాదు కావునఁనే ఒక్కనిష్ఠకే యధికారభేదమును బట్టి రెండుభేదము కిలకని నిర్వచనము చేసితిని. శుద్ధాంతఃకరణులకు జ్ఞానసామికి నారోహించిన సాంఖ్యులకు జ్ఞానపరిపాకము నిమిత్తము జ్ఞానయోగముచేత నన్నుఁగా ధ్యానములోనగువానిచేత బ్రహ్మాకారత్వము చెప్పితిని. సాంఖ్యభూమికి నారోహింపఁ గోరువారలకునఁగా నంతఃకరణశుద్ధి మూలమున సాంఖ్యభూమిక సిద్ధించు నిమిత్తము యోగులకనఁగా వానికుపాయభూతమగు కర్మయోగమునం దధికారులగువారికిఁ

మాప్పుయాఁమ. ఎ. శ్రీభగవానువాచ.—లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ, జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్.

గర్మయోగమున బ్రహ్మపరత్వము చెప్పితిని. చిత్తశుద్ధిగుఁ జిత్తాశుద్ధియు ననుసవస్థల మాప్పుచేత నిష్ఠ రెండు విధములని చెప్పవలసి వచ్చెను. అంతియ కాని నీవు ప్రశ్నించినట్లుచెప్ప లేదు

(౪) అని యుత్తరముచెప్పి చిత్తశుద్ధికలిగి జ్ఞానము చక్కఁగా నుదయించునంతవరుకు వర్ణములకు నాశ్రమములకు నుచితములగు సత్కర్మముల నాచరింపవలయును. అట్లు లాచరింపకయుండినఁ జిత్తశుద్ధికలుగదు కావున జ్ఞానము లభింపదని యర్జునునకుం దెలుపఁబూని యిట్లు పలికెను. పార్థ! సత్కర్మములను జక్కఁగా నాచరించినంగాని నైష్కర్మ్య మనఁబడు జ్ఞానయోగనిష్ఠయే సిద్ధింపదు. అట్టి చక్కని జ్ఞానములేక కర్మములను జేయక వదలుటచేత జ్ఞానయోగనిష్ఠ లభింపదు. సన్న్యాసమునసే ముక్తి సిద్ధించునని శ్రుతి యనువదించుచున్నది. కాన నీకు గర్మము లెందులకు? అని ప్రశ్నింతువేమో. చిత్తశుద్ధిలేక చేయబడు కర్మత్యాగమువలన జ్ఞానము శూన్యమగును గాన మోక్షసిద్ధి లభింపదు. కావున ముక్తికి సాధనము జ్ఞానమేయైనను నది సత్కర్మాచరణమున జనించుచిత్తశుద్ధిమూలకము గానఁ గర్మత్యాగము సుసంగతము కాదు.

(౫) అదేలయందువేమో వినుము. జ్ఞానహీనుఁడెవ్వఁడైనను దనజన్మమధ్యమున రవంతసేపైనను గర్మము చేయక యుండఁజాలఁడు. ఏల యుండఁజాలఁడందువా లోకమున నజ్ఞులెల్లఁ బ్రకృతిసిద్ధములగు సత్త్వరజస్తమోగుణములచేత స్వేచ్ఛలేక యున్నప్పటికిని బరవశులే యగుచుఁ గర్మముచేయునట్లు

---

3. న కర్మణామనారంభాన్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే, న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి. ౪. న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్

చేయఁబడుదురు. పార్థ! కర్మసన్న్యాస మనఁగా నేమని యూహించితివో ముందు నేఁజెప్పినట్లు వానియం దాసక్తిలేకయుండుటయే కాని వానిని విడలుటకాదు. అది యశక్యమగు కార్యమనియు నమ్ముము. ప్రతిమానవునకు స్వభావమున రాగద్వేషాదులు కలుగును. అవి గుణత్రయజనితములు కావున నవియే వీనిచేఁ గర్మములు చేయించును. వానికి లోఁబడి యజ్ఞుఁడు సర్వదా కర్మముచేయుచుండునేకాని క్షణకాలమైన నూరక యుండఁజాలఁడు.

(౬) కౌంతేయా ! నీప్రుషుఁడు తన యంతఃకరణము శుద్ధము కాకపోఁగాఁ గర్మేంద్రియములను నిరోధించి చిత్తము పరిశుద్ధముగామిచేనాచిత్తము నిరోధింపఁజాలక విషయములను స్మరించుచుండునో అట్టివానియాచారము చిత్తవృత్తికి విరుద్ధము నిరర్థకము నగునుగాన నాపురుషుఁడు మిథ్యాచారుఁడని పెద్దలచేఁ జెప్పంబడును. కర్మాన్యాగి యజ్ఞుఁడని యెఱుంగుము. వానిని ప్రశంసింపఁబడదు. వాక్పాణిపాదాదులు కర్మేంద్రియములని చెప్పంబడును భగవద్ధ్యానమను నెపముచేత నింద్రియార్థములను స్మరించుచు, మన స్వచిత్తశుద్ధమగుటచే నాత్మయందు నిలువకపోవును గాన నతఁడే దాంభికుఁడనం బడును. అట్టివారు లోకమున నెందఱో యుందురు.

(౭) ఓయర్జునా! అజ్ఞాని కావునఁ గర్మమునందధికృతుఁడగు నేవాఁడు మనస్సుచేత జ్ఞానేంద్రియములను నిగ్రహించి (నిరో

ర్మకృత్, కార్యతేహ్యవశఃకర్మ సర్వఃప్రకృతిజైర్గుణైఃగీ. ౫. కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్, ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచారస్సఉచ్యతే. ౬. యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభ

ధించి) నిష్కాముడై కర్మేంద్రియములచేతఁ గర్మయోగమును సల్పునో వాఁడు మిక్కిలి శ్రేష్ఠుఁడగుచున్నాఁడు. మిథ్యాచారునికంటె నధికతముఁడని యెఱుంగుము. మున్ను చెప్పిన కపటాచారమునకంటె విరుద్ధమగునాచారము గలవాఁడుత్తముఁడెవ్వఁడనఁగా నిగ్రహించి యనఁగా నీశ్వరార్పణబుద్ధిగా నొనరించి యని గ్రహింపుము. ఊఁతఁడు చిత్తశుద్ధిగలవాఁడు కావునఁ బూర్వము చెప్పినవానికంటె నధికుఁడే యనఁబడును.

(ఆ) కౌంతేయా! అట్లుగావున నీ కర్మము నీకు శాస్త్రముచే విహితమగుచున్నదో ఫలముగోరి చేయఁబడియుండదో యట్టి నిష్కకర్మమును నీ వాచరింపుము. ఫలయందుపేమో కర్మానుష్ఠానము తత్ఫలయోగమునకంటె మిగుల మించి. కర్మము నాచరింపవేని శరీరయాత్రకూఁడ సిద్ధింపదు నిష్కామనఁగా సంధ్యోపాసనాదికర్మమని యెఱుంగఁదగును. ఫలాపేక్షయున్నఁ బ్రత్యవాయము దోషగలుగునో యది నిష్కకర్మమనఁబడును. పర్వకర్మశూన్యునకు శరీరయాత్రకూఁడ గూర్చఁబడదు.

(ఈ) కుంతీనందనా! ఫలములనుగోరి చేయుకర్మమే కర్మము బంధమును గలిగించునదియగును. అంతియగాని ఫలముల నాశించకయీశ్వరార్పణబుద్ధిగాక యనుసంధిస్యయమున జేయునిష్కకర్మమి త్తికకర్మము బంధజనకము కాదేయది కాఁబట్టి నీవు కర్మఫలయం దాసక్తివదలి భగవదర్పణముగాఁ గర్మము నాచరింపుము. సాంఖ్యులు సర్వవిధకర్మములను బంధజనకంబు

---

1) ఇంద్రియాణి, కర్మేంద్రియైః కర్మయోగ మసక్తస్య విశిష్యతే. 2. నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయో హ్యకర్మణ:. శరీరయాత్రాపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణ:. 3. యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధన:.

గావునఁ జేయఁదగదందురు. దాని నిరాకరించుపద్ధతి వినుము. ఎప్పుడుగాని భగవదర్పణముగాఁ జేయుకర్మము బంధకము గానేరదు. కావున నిష్కర్మమునే యాచరింపుము. నిష్కామ ఉడవే యైనచో నీవ్ర కర్మముల వదలక యాచరింపవలయును.

(౧౦) విజయా! ఈ చెప్పఁబోవ్రకారణములచేఁ గూడఁ గర్మము చేయవలయును జుమీ. ఁ లుతో సృష్టిచేయుకాలము నందు బ్రహ్మ ప్రజలను యజ్ఞములతోఁ బుట్టించి యిట్లు పలికెను. ఈయజ్ఞముల నాచరించి మీరు ప్రజలాఁ! వృద్ధినొం దుఁడు. దీనివలన మీరు కోరినభోగములు నొందఁగలరు అను నీ ప్రజాపతి వాక్యములవలనఁగూడ యజ్ఞము ననుష్ఠించువాఁ డుత్కృష్టుఁ డగును. యజ్ఞముల నాచరించుకొలఁదిని మీరు త్తరోత్తరాభివృద్ధి కిలుగును. యజ్ఞమనఁగా నావశ్యకకర్మ జాలమని గ్రహింపుము. కామ్యకర్మము లేల నాఁ డని ప్రశ్నింతువా. ఓ ప్రకరణమున నది నిరూపించితిఁగదా. కావున నిం గనుమే యాయస్థిరుగును గాని సుఖంబుతము కానేరదు. నామా న్యముగా నకర్మమునకంటఁ గర్మము శ్రేష్ఠమనుట యిందుఁగల నాదరము. ఉంటయే కాదు. ఇంకను బ్రహ్మవాక్యములు గలవు. వినుము. మీరు యజ్ఞముల నాచరించి యింద్రియచేతలను హవి ర్భాగము లొసంగుటచేఁ బృష్టినొందింపుఁడు. ఆచేతలు మీ యందుఁ గృతజ్ఞులై ఐశ్వర్యములచే నన్నాదులను గల్పించి మిమ్ము సంతృప్తులను గావింతురు. ఇట్లు మీరొకరినొకరు సంతృప్తులను గా నొనరించుచుండుటవలన మీరు జ్ఞానముగలిగి ముక్తికూడ లభించును. స్వర్గలాభము చెప్పనేల? ఇష్టకామములను యజ్ఞము

తర్థిం కర్మ ణాతేయ ముక్తసంగ స్సమాచర. గీ. సంయజ్ఞా ప్రజా

పిదుకునని యెఱుంగవలయు. (౧౭) మీరు యజ్ఞములమూల
మున దేవతల సంతుష్టులనుగాఁ జేయుదురేని వారు మీకిష్ట
ములగు భోగముల ననఁగా స్త్రీపశుపుత్త్రాదులఁ గల్గింతురు.
అట్లు దేవత లొసంగినవానిని వారి కర్పింపకయే యేమానవుఁ
డనుభవించునో వాఁడు దొంగయే యనంబడును. అనఁగా
నుపకారమునుబొంది మరల నుపకారము చేయకున్న దొంగ
యనంబడుననియే యిచ్చటఁ గలసారము. (౧౪) చేవయజ్ఞాదులు
నెఱవేర్చి మిగిలినయన్నమును భుజించువారు పంచసూనము
లనఁబడుదోషములనుండి విముక్తులగుదురు. అట్లుచేయక శరీర
పోషణమునిమిత్తమై యెవరు పాకముచేయుదురో వారు పాపు
లగుదురు మఱియుఁ బాపమునే భుజించువారగుదురు. (౧౫)
కుంతీనందనా! ఈచెప్పఁబోవు కారణమునుబట్టియూఁడఁ గర్మము
చేయవలయునని యేర్పడుంజుమీ. భక్తింపఁబడి శుక్రశోణిత
రూపముగా మాఱినయన్నమువలనఁ బ్రజలు పుట్టుచున్నారు
కదా. ఆయన్నము పర్జన్యునినుండి కలుగుచున్నది. ఆవర్షమో
యజ్ఞముమూలమునఁ గలుగును. ఆయజ్ఞమన్నో ఋత్విజులు
యజమానుఁడు లోనగువారు కలిసి చేయువ్యాపార మనంబడు
కర్మమునుండి యేర్పడుచున్నది. జగచ్చక్రప్రవృత్తిహేతువగు

స్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః, అనేన ప్రసవిష్యధ్వమేష వోఽస్త్విష్టకామధుక్. ౧౦. దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః, పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ.౧౧. ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః, తైర్దత్తా నప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨. యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః, భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్. ౧౩. అన్నాద్భవంతి భూతాని

టఁగుండఁ కర్మమాచరింపవలసినదేయని దీనినుండి తెలియఁబడు చున్నదికదా. (౧౫) అట్టికర్మము వేదబోధిత మగుచున్నది. ఆ వేదమో పరమాత్మనుండి పురుషనిశ్వాసమువలెఁ గలిగినది. ఈ రీతిగాఁ బరమాత్మవలనఁ బురుషనిశ్వాసరూపమున జగదుపకార ముకొఱకు వేదము ప్రవర్తించును గావున నావేదము సర్వార్థ ములను దెలుపునదయ్యును యజ్ఞము జగచ్చక్రప్రవృత్తికిఁ గారణముగావున యజ్ఞవిధానమునందు ముఖ్యాభిప్రాయము గలదిగ నున్నదని యెఱుంగుము.

(౧౬) పార్థ! ఈప్రకారము వేదములను యజ్ఞము లను బ్రవర్తింపఁజేసి పరమేశ్వరుఁడు నియమించిన యీజగ చ్చక్రము నెవ్వఁ డీలోకమునందు ననుసరించి సాగింపఁడో వాఁ డింద్రియవశుఁడు కావున నతనిజీవితము పాపభూయిష్ఠము వ్యర్థము అగును. పరమేశ్వరవాక్యభూతమగు వేదాఖ్యమైన బ్రహ్మమునుండి మానవులనుఁ గర్మమునందుఁ బ్రవృత్తి దాని నుండి యజ్ఞసంభవము. దానివలనఁ బర్జన్యనియుత్పత్తి.తన్మూల మున నన్నముగలుగుట దానివలన భూతములు వానికి మరల నాకర్మమునందుఁ బ్రవృత్తి యిట్లు వదలనిసంబంధమునఁ బ్రవ ర్తించుచక్రము ననుసరింపనివాఁడు పాపరూపమగు నాయుస్సు గలవాఁ డగును. ఇంద్రియములమూలమున విషయములయం దేయే కారణమున నాసక్తుఁడగునో యీశ్వరారాధనార్థ మగు

పర్జన్యా దన్నసంభవః, యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః. ౧౪. కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవం, తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితం. ౧౫. ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ

కర్మమునందు నిష్ణుకులవాడు కాడో, ఆకారణమువలన వ్యర్థముగా నతడు జీవించువాడగునని గ్రహింపుము.

(౧౭) ఇక్కడ కర్మయోగము నెట్టివార లనుసరింప నక్కఱలేదో చెప్పెద వినుము. ఆత్మవేత్త యగుసన్నా స్యి యెవ్వడు ఆత్మయందే రతిగలిగి యాత్మచేతనే తృప్తినొందు వాడగుచు నాత్మచేతనే సంతోషించువాడగుచు సకలవిష యములయందు మిక్కిలి నిస్పృడైయుండునో అట్టివానికి మాత్ర మేమియు నాచరింపవలసిన లేదు. (౧౮) మఱియు నాత్మరతిగల బ్రహ్మవేత్తకు కర్మము చేయుటవలన బ్రయోజన మేమియు లేదు. చేయకుండుటచేత వనస్థముకూడ గలుగదు. మఱియు నాయాత్మవేత్తకు బ్రహ్మాదిస్థావరాంతము లగుభూత ములలో దేనినిగాని యాశ్రయించి సాధింపవలసిన ప్రయోజన మేమియు లేదు. కాబట్టి యట్టి మహాత్మునకు కర్మము కలుగదు. నీవు నట్టిమహాత్మునకు సంబంధించినవాడవు కావు. (౧౯) కావున నీవు నిత్యనైమిత్తికకర్మములను ఫలాభిలాషములేక చక్కగా నాచరింపుము. ఫలము నపేక్షింపక కర్మము నాచరించు వాడు చిత్తశుద్ధినొంది దానిమూలమున ముక్తినొందు చున్నాడు. ఎందువలన జ్ఞానికిమాత్ర మే కర్మము చేయనక్కఱ లేదో తదితరులకు కర్మ మావశ్యకమో దానికిం గలకారణ మిదియే యని నిశ్చయించుకొనుము. అట్టి యోగ్యత నీకున్నదో

యా, ఆసాం యం ఇంద్రియాణామో మోఘం ఫాల్గున జాయతే. ౧౬. యు స్త్వాత్మరతిరేవ స్యా దాత్మతృప్తశ్చ మానవ, ఆత్మన్యేవ చ సంతుష్ట స్తస్య కార్యం న విద్యతే. ౧౭. నైవ తస్య కృతే నార్థో నాకృతేనేహ కశ్చన, న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయ. ౧౮. తస్మాదసక్తస్సతతం

ఆలోచించుకొనుము. నీవు కర్మముచేయవలసినందుల కింక నొకకారణము కలదు. దానినిసుము.

(౨౦) జనకాదులు సత్కర్మముల నాచరించియేకదా ముక్తినొందిరి దానికింగల కారణమేదో యాకారణమును బట్టియే నీవును కర్మము నాచరింపవలయును. అంతియగాక లోకులు దుష్టమార్గములఁ బ్రవర్తింఁగా దానిని వారించుట కైనను నీవు నిష్కామకర్మముల నాచరింపవలయును. ఈపదా చారమును బ్రమాణముగాఁ గైకొని జనకాదుల నుదాహరణ భూతులని తలంచి నీవు కర్మముల నాచరింపుము. నిన్నుఁ గాంచి పుత్రాదులుఁ గొందఱు చేయుదురు. లేకున్నఁ గొందఱు నీవలెనే మానుదురు. నీవలన లోకమునందుఁ గర్మమార్గము నసంభావ్యమని కలుగఁజాదు. కావున నీవు కర్మమును జేయుటకే తగుదువుగాని కర్మసన్యాసమునకు నర్హుఁడవుకావు. (౨౧) లోకులు గ్రహింపుటకై యేల కర్మముల నాచరింపవలయునఁదువేమో యుత్తమమానవుఁడే యే కర్మము నాచరించునో దానినే తదితరులుకూడ నాచరింతురు. అంతియగాదు. ఆయుత్తమపురుషుఁడు దేనిని బ్రమాణమని గ్రహించునో తక్కుంగలనారెల్లఁ దానినే ప్రమాణముగాఁ బరిగ్రహింతురు. ఇతరులనఁగాఁ బ్రాకృతజనులని యర్థము నెఱుంగుము.

కార్యం కర్మ సమాచర. యస్మాద్ అజ్ఞానాత్ కర్మ పరమాప్నోతి పూరుషః. ౧౯. కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః, లోకసంగ్రహ మేవాపి సంపశ్యన్ కర్తు మర్హసి. ౨౦. యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదే వేతరో జనః, స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే. ౨౧. న మే పార్థా

(౨౨) ఇందులకు నేనే దృష్టాంతమని తెలియుము. వినుము నావిషయమును వివరించెదను. పార్థా! మూఁడులోకములయందును నాకుఁ జేయవలసినకర్మ మేదియు లేదు. లభింపని వస్తువు లభింపవలయుననికదా కర్మము నాచరించుట. సర్వకామములు నాకు లభించియుండుట నాకేదియు లభించవలసినదే లేదు. అట్లుండియు నేను లోకసంగ్రహమునకే కర్మము నాచరించుచున్నాఁడను. (౨౩) కుంతీతనయా! ఇఁక నుత్తమోత్తముఁడనగు నేనే యొత్తరుణమునన్నైనను గర్మమును జక్కఁగాఁ జేయక యూరకుందునే నపుడు మానవులందఱు సర్వవిధముల నన్నే యనుసరించి కర్మానుష్ఠానవిముఖులగుదురు. దానిచే లోకనాశంబే ఫలమగును. కావునను లోకసంగ్రహార్థమై నే నాచరించుచున్నాఁడనని తెలిసికొనుము. (౨౪) అర్జునా! నేను గర్మముచేయకపదలితినా జనులెల్ల నామార్గము ననుసరించి కర్మత్యాగముచేసి వినాశమునొందుదురు. మఱియుఁ గర్మత్యాగమువలన వర్ణసంకరమగుటకుఁ గారణము నేనగుదును. లోకుల ననుగ్రహమునఁ గాపాడ నవతరించిననేనందులకువిరుద్ధముగాఁ బ్రవర్తించి ప్రజలకు నాశముకల్గించినవాఁడ నగుదును.

(౨౫) భారతా! నావలె నీవును గృతార్థమతివి. ఆత్మవిదుఁడవు గూడ నగుదువేని నీవలెనే వేఱొకఁడుఁగూడ నగు

స్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన, నానవాప్త మవాప్తవ్యం వర్తఏవ చ కర్మణి. ౨౨. యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః, మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౨౩. ఉత్సీదేయు రిమే లోకా నకుర్యాం కర్మ చేదహం, సంకరస్యచ కర్తాస్యా ముపహన్యామిమాః ప్రజాః. ౨౪. సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత, కుర్యా ద్విద్వాం

నేని అజ్ఞితరుణమునఁగూడఁ గర్తవ్యము మీకు లేకయున్న నిశ్చయము నను గ్రహించుపొంతఁ గర్మకర్తవ్యమే యగునని నాయభిప్రాయము. వినుము. విద్వాంసులు కానివారు కొందఱు కర్మ ఫలములఁ బేక్షించి యెట్లు శాస్త్రమునఁ జెప్పఁబడిన యట్లు కర్మముల నాచరించుచున్నారో ఆత్మజ్ఞుఁడగు మోగి కర్మఫలా పేక్ష లేనివాఁడయియుఁ గర్మప్రవ్యభిమానమును లేక యారీతి గానే శాస్త్రము ననుసరించియే కర్మము చేయును. కావున విద్వాంసుఁడు నవిద్వాంసుఁడుగూడఁ గర్మములఁ జేయవలయు ననిదినిసారమని గ్రహింపుము. ఇట్లొక్కవిషయము నాలకింపుము (౨౬) కర్తనని భోక్తనని బుద్ధిగలవారై ఫలాపేక్ష చేతఁ గర్మము నొనరించునజ్ఞులకు "మీరు కర్తలుగారు. భోక్తలుగాదు" అనులోనగువాక్యములచేత బుద్ధిభేదమును గల్గింపఁ గూడదు. అంతియగాక నీను బూనికతోఁ గర్మములను జేయుచు వారలచేతఁగూడ సమస్తకర్మములను యథావిధిఁ జేయింపవలయును. కినుకచేతఁ తత్త్వజ్ఞానోపదేశము చేయఁ దగునందువా. అట్లు గాదు. అజ్ఞులు కర్మముల నాచరించుచుండ వారిబుద్ధులఁ జలింపఁజేసినచోఁ గర్మమునందుఁ గలశ్రద్ధ నశించుటయు జ్ఞాన ముదయింపఁదగాన వారు భ్రష్టులగుటయు జరగునుగాన నాపని చేయఁ గాదని నిశ్చయింపుము.

(౨౭) విద్వాంసుఁడు కానివాఁ డెట్లు కర్మాసక్తుఁ డగుచున్న వాఁడో వినుము. కర్మములన్నియును సర్వవిధములచే

స్థానా ఽసక్త శ్చికీర్షు ర్లోకసంగ్రహమ్. అశి. నబుద్ధిభేదం జనయే జ్ఞానాం కర్మసంగినాం, జోషయే త్సర్వకర్మాణి విద్వా న్యుక్త స్సమాచరన్. అఁ. ప్రకృతేః క్రియమాణాని గుణైఃకర్మాణి సర్వశః. అహంకారవిమూ

తను సత్త్వరజస్తమోగుణముల సామ్యావస్థయగు ప్రకృతి కార్యకరణరూపములగు వికారములచేతఁ జేయఁబడుచున్న వి. కాఁబట్టి దానిచే వివేకము నశింపఁజేయఁబడఁగాఁ గార్యకరణ ముల నాత్మగాఁ దలఁచును. వానిధర్మముల నాత్మధర్మము లనుగా భావించును. ఆకర్మములను దాఁజేసినట్లే తలంచు చున్నాఁడు. దీనిచేతనే విద్వాంసునకు నవిద్వాంసునకుఁ గల భేదము నెఱుంగుము. ఇదియే యిందుఁగలవిశేషము (౮౮) అర్జునా! మహాబాహూ! గుణవిభాగకర్మవిభాగములయొక్క తత్త్వమెఱింగిన విద్వాంసుఁడన్నో కరణములు స్వస్వవిషయ ములయందుఁ బ్రవర్తించి సమస్తకర్మములు చేయుచున్నవని తెలిసికొని యాకర్మములయందుఁ గర్తృత్వాభిమానమును బొందకయుండును. గుణవిభాగమనఁగా నేను గుణాత్మకుఁడను గానని గుణములనుండి యాత్మకు విభాగము. నాకుఁగర్మములు లేవని కర్మములనుండియు నాత్మకు విభాగము. ఈరెండువిభాగ ములయందలితత్త్వము నెవ్వఁడు తెలిసికొనుచున్నాఁడో వాఁడు మాత్రము కర్తృత్వాభినివేశము నొందఁడు. ఏలయనఁగా నింద్రియములే గుణములయందు (విషయములయందు) వర్తిం చుచున్నవికాని నేను గాదని తలంచుచుండుట. ఇదియ యిందలి సారమని తలంపుము.

(౮౯) మఱియుఁ బ్రకృతివికారములగుదేహాదులచే సమ్మోహితుఁడైయవివేకి యాత్మయని తలంచి జ్ఞానహీనుఁ డా దేహాదులకర్మములను దమరే చేసినట్లును వానిఫలములను

ధాత్తా కర్తాహమితి మన్యతే. ౮౭. తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవి భాగయోః, గుణాగుణేషు వర్తన్తే ఇతి మత్వా న సజ్జతే. ౮౮. ప్రకృతే

నమరే పొందుచున్నట్లు నభిమానమును బూనుచుందురు. అట్టివారనాత్మజ్ఞులు మందమతులు నగుదురు. కావున వారి కాత్మజ్ఞుఁడగువాఁడు బుద్ధిభేదమును గల్గింపరాదు. కావునఁ దత్త్వజ్ఞులుగూడఁ గర్మము చేయవలయును. నీవన్న నింకను దత్త్వవిదుఁడవు గావు కావునఁ గర్మము చేయవలయుననియె ఱుంగుము. (౩౦) ఈశ్వరార్థము కర్మము చేయుచున్నాఁడనని యూహించుచు వివేకమహిమముచే సర్వాత్మకుఁడను వాసుదేవుఁడనగు నాయందు సర్వకర్మములు సమర్పించి ఫలమునం దభిలాషమువాని మమకారము నుజ్జగించి శోకము నొందక యుద్ధముచేయుము. (౩౧—౩౪) కౌంతేయా! ఈనామతమును (కర్మమును నిష్కాముఁడవై చేయవలయుననెడి) మానవు లెవ్వారు శ్రద్ధగలవారలై నాయం దసూయలేక సర్వదా యనుసరింతురో వారుకూడఁ గర్మములనుండి విముక్తులగుదురు. ఇక నీ కుపదేశించిన యీనామతమును దూషించుచు ననుసరింపరో వారు సర్వవిషయములయందును దత్త్వమెఱుంగు జ్ఞానములేక మూఢులై వివేకహీనులై నశింతురు (౩౩) నిన్ను ద్వేషించుచు నీమతము నాచరింపక యుండువారుకలరా యని యడుగుదువేమో

ర్గుణసమ్మూఢాః సజ్జంతే గుణకర్మసు, తాన కృత్స్నవిదో మందాన్ కృత్స్నవిన్న విచాలయేత్. ౨౯. మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా, నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః. ౩౦. యే మే మత మిదం నిత్య మనుతిష్ఠంతి మానవాః, శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి కర్మభిః. ౩౧. యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతం, సర్వజ్ఞానవిమూఢాం స్తాన్ విద్ధి నష్టా నచేతసః. ౩౨. సదృశం

వినుము. ముందుజన్మములయందుఁ జేసినధర్మాధర్మములు లోన గువాని సంస్కార మీజన్మాదులయందు నభివ్యక్తమగును. అదియే ప్రకృతియనఁబడును. ప్రకృతి యెట్టిదిగానుండునో వానిప్రవృత్తియు నట్టిదిగనే యుండును. ఇది జ్ఞానికిం గూడ సమానమే. ఇంక మూఢునిమాట చెప్పనేల? అందువలన సర్వ ప్రాణులును స్వస్వప్రకృతి ననుసరించి ప్రవర్తింతురు. నేనుగాని మఱొకఁడుగాని యట్లు ప్రవర్తింపరాదని నివారించుటవలన లాభములేదు ప్రకృతి బలవత్తమమని యెఱుంగును.

(౩౪) ఇంద్రియవిషయము లనఁబడుశబ్దాదులయం దొక్కొక్కదానియందు నిష్టమగుదానియందు రాగము, అనిష్టమునందు ద్వేషమును వ్యవస్థితములై యుండును ఈరాగ ద్వేషములను బుట్టించి నీనిమూలమునఁనే పూర్వవాసనారూపమగు ప్రకృతి స్వవిషయమునందుఁ బురుషునిం బ్రవర్తింపఁజేయును. వీనిని గ్రహించినయెడలఁ బురుషుఁడు ప్రకృతికి లోఁబడఁడు. శాస్త్రవిహితముగా నాచరింపఁజాలియుండును. ఇట్లు రాగద్వేషములే మానవునకు శ్రేయోమార్గమునందుఁ ద్రోవయందు దొంగలరీతిగా శత్రువులగును. కాఁబట్టి పురుషుఁడు వీనికి లోఁబడక వివేకజ్ఞానముచేత వీని నడంపవలయును. దీనిం బట్టి పురుషునిప్రవృత్తి ప్రకృతికి లోఁబడియే యుండునన్న విధినిషేధములకు వ్యర్థత గలుగునుగదా యన్నశంక తొలంగును. విషయస్మరణము లోనగువానిచేత రాగద్వేషముల నొదవించి వివేకము లేనిమానవుని ననర్థమునందుఁ బ్రకృతి బలవంతముగఁ

శ్రేష్ఠతే స్వస్యాః ప్రకృతేర్ జ్ఞానవానపి, ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి. 33. ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషావ్యవ

బ్రవర్తించునట్లు చేయుననియు, శాస్త్రమనునది యందులకు మునుపే విషయములయందు రాగద్వేషములుకల్గుటకుఁ బ్రతిబంధక రూపమగు భగవదారాధనమునందుఁ బ్రవర్తిల్లఁజేయునని యు, దానిచే గంభీరప్రవాహమునఁ బడుటకుఁబూర్వమే యోడ నధిష్ఠించువానివలె ననర్థమునొందఁడనియు గ్రహింపుము.

(౩౫) శ్రేయాంతేయా సాంగముగాకపోయినను యథాశక్తి ననుష్ఠితమైనస్వధర్మము సాంగముగా ననుష్ఠింపఁబడిన పరధర్మమునకంటె ను త్తమము. పరధర్మమునందుండి జీవించుటకంటె స్వధర్మము నాచరించుచు మృతినొందుటయైనను లాభమే. ఏలయందువేని పరధర్మాశ్రయణమున నరకప్రాప్తి లోనగు ననర్థము లెన్నియో సంభవించును. కావున నది భయావహమగును ఇంతకుముందు స్వాభావికమగుశాస్త్రాది సాధారణప్రకృతిని బరిత్యజించి స్వధర్మమునందుఁ బ్రవర్తింపవలయునని చెప్పితిని. అప్పుడు స్వధర్మమైనయుద్ధాకము దుఃఖరూపమగుటంజేసి యథాన్యాయముగఁజేయుట యసాధ్యమగుటవలనను బరమధర్మమగు నహింసాత్మికము సుకరంబగుట ధర్మమేయగుటవలనను, దానియందుఁ బ్రవర్తింపఁగోరువానింగూర్చియే యీన్యాయ ముపదేశింపఁబడియెనని తెలిసికొనుము. అని శ్రీహరి బోధించెను.

(౩౬) రాగద్వేషములకు లోఁబడఁదని శ్రీకృష్ణుఁడు తెలుపఁగా నది యశక్యమని యర్జునునిమదికిం దోఁచెను.

స్థితో, తథాపి న వశమాగచ్ఛేత్తో హ్యస్య పరిపంథినౌ. 35. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్, స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః. 36. అర్జున ఉవాచ.—అథ కేన ప్రయుక్తోఽయం పాపం

కావున శ్రీహరిం బిలకించి వాక్కేయా! ఈపురుషుఁడు తా నిచ్ఛ
యింపకయున్నను బలాత్కారమున రాజుచే నాజ్ఞాపింపఁబడిన
సేవకునివలె దేనిచేఁ బురికొల్పఁబడి పాపముచేయుచున్నాఁడు?
దాని నాకుఁ దెలుపుమని ప్రశ్నించెను. అర్జునునిప్రశ్నము విని
యతనికింగలిగినసంశయము నడఁగుంబూని యిట్లుఁ బలికెను.
(36) కాంతేయా దేని నీవు ప్రశ్నించితివో సర్వానర్థములకుం
బ్రధానకారణమైన యాశత్రువు కామమని తలంపుము. ఈకా
మమే ప్రతిహతమగునేని క్రోధమగును. ఇయ్యది సర్వకార్య
ప్రవర్తక మనఁబడు రజోగుణజనితమగును. ఇది బహువిషయం
బగుట మహాశనము సర్వపాపనిమిత్తమగుట మహాపాపము.
కావున నీసంసారమునం దీకామమే శత్రువనియు బలవత్తరమ
నియు నెఱుంగుము. అనఁగా గామముపైఁబడు క్రోధముపైఁబడు.
అని తలంపుము. క్రోధముకూడఁ గామమే. ఎట్లందువా?
కామము దేనిచేతనైన ప్రతిహతమగునెడల క్రోధరూపమున
బరిణమించును. కామజయమే క్రోధజయమగును. ఆకామము
నకు జనని రజోగుణము. సర్వవిధంబులచే రజస్సు క్షయమునొందిం
చినయెడల గామముగూడ క్షయించునని తెలిసికొనుము.
ఈమోక్షమార్గమునం దీకామము శత్రువని యెఱుంగఁదగు.
దీనిని వధించుటకునుగా ముందుదెలిపెదను ఇప్పుడు కామము
ప్రబలశత్రువని నిశ్చయించి యూరక వినును. దీనిజయించు
పద్ధతి బోధపఁడును. ఇది వైరియగుపద్ధతి. సోదాహరణముగా

చరతి పూరుషః, అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః, 36. శ్రీభగ
వానువాచ.—కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః, మహాశనో
మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్. 37. ధూమేనావ్రియతే వహ్ని

నింకను జెప్పెద వినుము. (౩౮) ఏవిధముగా సహజమగుధూ మముచేత నగ్ని యావరింపఁబడియుండునో, ఏరీతిగా మలపదా ర్థముచే నద్దమావృతమైయుండునో, ఎట్లు మావియనుపదార్థ ముచే గర్భము కప్పఁబడియుండునో అట్లే యాకామముచే నిది కప్పఁబడియుండును. ఇది యనఁగా జ్ఞానము. (౩౯) జ్ఞానికి నిత్యశత్రు వీకామమే. ఈకామము పూరింపనలవికానిది. అనఁగా నేకార్యముచేతను దానికిఁ దృప్తికలుగదు. పర్యాప్తి లేనిది. ఇట్టికామముచేతనే జ్ఞాన మావరింపఁబడియుండునని యెఱుంగుము. సర్వప్రాణులకు శత్రువయి జ్ఞానావరణంబగు నాకామమున కధిష్ఠానం బేదో! అని ప్రశ్నింతువేమో! వినుము. ఇంద్రియములు మనోబుద్ధులు. ఈకామమున కాశ్రయములు కామ మీయింద్రియములు లోఁగువాని నధిష్ఠించియుండి వివేకజ్ఞానము నావరించి (కప్పి) ప్రాణి ననేకప్రకారముల మోహము నొందఁజేయుచున్నది. విషయదర్శనశ్రవణాదుల చేతను, సంకల్పాధ్యవసాయములచేతను గామము పుట్టును గాన నింద్రియమనోబుద్ధులు కామమున కధిష్ఠానములని చెప్పఁబడును. శ్రీభరతఋషభరణమా! ఈయింద్రియాదులు కామాధిష్ఠానములగుటనలన నీవు మొలుదొలుత నింద్రియ ములలోఁబఱచుకొని జ్ఞానవిజ్ఞానముల నశింపఁజేయుచు మహా పాపరూపమగు నీకామమనుశత్రువును నీయొద్దనుండి తొలఁ

ర్యధాఽఽదర్శో మలేనచ, యథోల్బేనావృతో గర్భ స్తథా తేనేదం మావృతమ్. ౩౮. ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా, కామరూపేణ కౌంతేయ దుష్పూరేణానలేనచ. ౩౯. ఇంద్రియాణి మనోబుద్ధిరస్యాధిష్ఠానముచ్యతే, ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్

గించుకొనుము. జ్ఞానమాత్మవిషయము. విజ్ఞానము శాస్త్రీయము అనియు దెలిసికొనుము.

(౪౨) కామమును దేనినాశ్రయించి తొలఁగింపవలయు నని ప్రశ్నింతువేమో. దేహము స్థూలము బాహ్యము పరిచ్ఛిన్నము నగును గావున దానికంటె సూక్ష్మత్వము అంతస్థత్వము, వ్యాపకత్వము మొదలగునవి కలవి గావున శ్రోత్రాదులగునింద్రియముల నుత్కృష్టములని పెద్దలు చెప్పుదురు. ఆయింద్రియములకంటె సంకల్పాత్మకమగుమనస్సును బ్రకృష్టమందురు. (౪౩) ఆమనస్సునకంటె నిశ్చయాత్మక మగుబుద్ధి యతిశయమని నిర్దేశింతురు. అట్లు యెవ్వఁడు బుద్ధిపర్యంతము లగుసర్వద్రవ్యములకు నంతరుఁడై ప్రకాశయైనవాఁడు పరమాత్మయని చెలియుము. ఓమహాబాహూ! ఇట్లు బుద్ధికంటె బరుఁడై సర్వాంతరుఁడగువానినిగా నాత్మను దెలిసికొని పరిశుద్ధమై సంస్కృతము నైనమనస్సుచేత మనస్సునేకాగ్రముగా నిలిపి దురాసదం బగు కామరూపశత్రువును వధింపుము. అని శ్రీహరి బోధించెను.

ఇది కర్మయోగ మనఁబడు మూఁడవయధ్యాయము.

---

౪౨. తస్మాత్త్వమింద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ, పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాన నాశనమ్. ౪౧. ఇంద్రియాణి పరాణ్యాహు రింద్రియేభ్యః పరం మనః, మనసస్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరతస్తు సః. ౪౨ ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా, జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్. ౪౩.

ఇతి కర్మయోగః.

ఉత్తమచిత్తులారా! గీతాశాస్త్రమునం దిదియే హృదయమువంటిదని యెఱుంగందగినది. భగవంతుఁ డీయధ్యాయమునం దర్జునునకు జన్మమధ్యమున జేయఁగలకార్యములఁ దెల్పెను. ఈబోధము మనస్సునఁ జక్కఁగా నాటుటకే తక్కిన యధ్యాయగతవిషయములబోధించె ననవచ్చును. దీనిసార మించుక వ్రాయఁదగియున్నయది దాని నవధరింపుఁడు. నా యీ వ్రాత మీమాయభిప్రాయమునకు విరుద్ధముగా నుండవచ్చును. అంతమాత్రమునఁ దూలనాడక చదివి యిందేమేని సత్యమున్న దా యని పరికింపుఁడు. అదియగదా మీవంటిపెద్దల లక్షణము. సాంఖ్యయోగము వినినంతనే యర్జునునకు సంశయమొక్కరీతిగా నుడయించెను. సత్కర్మచరణమునకన్న జ్ఞానమే శ్రేష్ఠమని హరి యుపదేశించెనని తలంచి శంకఁదొలఁగించుకొనఁ గోరి జ్ఞానమే శ్రేష్ఠమైయుండఁగా నీఘోరకర్మమునందేల నియోగించితివని ప్రశ్నించెను. నాబుద్ధి నేల మోహింపఁ జేయుచున్నారనియు నడిగెను నాకు దేన శ్రేయస్సుగలుగునో నిశ్చయించి పల్కుమా యని ప్రార్థించెను. ఈప్రశ్నమునం దొకవిచిత్రమగు నర్థముగలదు. కృష్ణా! శ్రేయస్సుగలిగించుమార్గము లనేకము లుండవచ్చును. అన్నిమార్గములలో నాకు నేమార్గము నాశ్రయించిన శ్రేయస్సుగలుగునో చక్క నాలోచించి పల్కుమా యనియెఁగదా. ఏయేకర్మములుచేసినవారి కేయేమార్గము నవలంబించిన శ్రేయస్సుగలదో నీ వెఱుంగుదువు. అందు నే నేకర్మము నొనరించితినో దాని కేమార్గము నాశ్రయింపఁదగునో ఆమార్గము నాలోచించి యుపదేశింపుమనియెఁగదా. "తదేకం వదనిశ్చిత్య"

అనఁగా భావమేమి? ఎన్ని యోమార్గముల నాకు శ్రేయస్సు గలుగవచ్చును. అం ది త్తరుణమున నొక్కమార్గమే పల్కుము యుద్ధముమాని మునినగుట యొండె. యుద్ధమొనరించుట యొండె. ఈ రెండుమార్గము లిప్పుడు కలవు. ఇం దేది నాకు శ్రేయస్సు నొసంగునో తెలుపుము. సాంఖ్యయోగమును విన్నం తనే నాకేదో కలవర ముదయించెను. ఆగొడవ నాకేల? ఒక్క త్రోవ చూపుము. దాని నాశ్రయించెదను. నామేలు నీయధీనము. అనికదా యీప్రశ్నసారము. దీనింబట్టి చక్కఁగా నూహింపఁగా సాంఖ్యయోగానంతర మర్జునునిచిత్తము విషాదమునుండి మరలినదనియుఁ గర్మమార్గమునందు నిలుకడఁగాంచక యూగులాడుచున్నదనియు దానిఁ దొలఁగించుకొనుటను శాస్త్రములఁజూడ నవసరము లేదనియు నీవొకమార్గము నుజూపిన దాని నాశ్రయించి కృతార్థుఁడ నగుదుననియు నర్జునుభావమైనట్లు కనుపట్టునుగదా. దీనిచే గురుశిష్యభావము కృష్ణార్జునులయందుఁ గనుపట్టిడిని.

"శిష్యస్తేఽహంశాధిమాంత్వాంప్రపన్నమ్"

అన్నశ్లోక మీభావమున కాధార మగునుగదా. సద్గురువుకడ కరిగి శిష్యుఁడు గురూత్తమా! నాకొక్కమార్గమును గనఁబఱుపుము. దానినే యాశ్రయించి కృతార్థుఁడనగుదును. శాస్త్రము లనేకములు. వానియంతరార్థము లసంఖ్యాకములు. వాని నాచరించుమార్గము లనంతములు. ఆగొడవలో నన్ను దింపక యేదే నొక్కమార్గము నన్నుద్ధరించుదాని నాలోచించి నిర్ణయించిన దాని నాశ్రయింతునని ప్రశ్నించుట సాంప్రదాయసిద్ధము.

అర్జునునిప్రశ్నమునఁ గలయభిప్రాయమును హరి యెఱిఁ
గెను. ఇంచుకవిషాదము తోలఁగినది. కాని యింకను గర్మ
యోగసారమునుదెలిపిన నాచాంచల్యము తోలఁగునని యా
లోచించి కర్మయోగము నుపదేశించెను. దా నర్జునుమూలము
ఁ జేయింపఁదలంచుకొన్న కార్యమున కీసిద్ధాంతమే మంచిది.
ఈకర్మసిద్ధాంతము దృఢపఱుటకే యోగము నుపదేశింపఁద
గును. దానిచేతఁగాని మనశ్చాంచల్యము నిర్మూలముకాదని.
మూలోచించెను. కావునసే యర్జునా! నీవుపారఁబడితివి. రెండు
మార్గములు పరస్పరనిరపేక్షములుగా నేఁజెప్పినట్లు భావించి
తివి. రెండుమార్గము లట్లవిగానేఁ జెప్పియుండినయెడల నందేది
నాకర్షమో యోచించి తెలుపుమని నీవడిగినచోఁ జక్కగనుం
దును. ఆరెండింటిచేతను బ్రహ్మ నిష్ఠ నొక్కదానినే తెల్పితిని
చిత్తశుద్ధ్యశుద్ధులను నవస్థలమాప్పుచేత నిష్ఠ రెండువిధములుం
టిని.అంతియేకాని నీప్రశ్న కవకాశముగలుగునట్లు చెప్పలేదు.
సమాధానమును వినుము. నిధివిహితకర్మములుచేయక యూర
కయున్నందున జ్ఞానయోగజనితనిష్ఠ బొందదు. కర్మసన్న్యాస
మువలన నైష్కర్మ్యరూపజ్ఞాననిష్ఠ వానికింగలుగదు. కావునఁ
గర్మములను జేయకయుండఁజాలఁడు. ఈశ్వరార్పణబుద్ధిఁజేసి కర్మ
ములు నాచరించుచుండిన జ్ఞానము తనంతన లభించును. ఫలము
కాలముఁ రాఁగానే క్రియలులేకయే పండునుగదా. అట్లే భగ
వదనుగ్రహము నిష్కామకర్మముల నాచరించుటఁ దనకుఁదానే
లభించునని యెఱుంగుము. కొంతేయా! నీవు కర్మములవదలు
నాశయముకలవాఁడవని తోఁచెడిని. లోకమున నెవ్వఁడుగాని
కర్మముల నాచరింపకయే క్షణకాలమైన నుండఁజాలఁడు. ప్రకృతి

గుణములకు లోఁబడి యెల్లరును గర్మముల నాచరించుచునే యుందురు. పరిష్కారాంతఃకరణుఁడు తానువశుఁడుగాక స్వతంత్ర తఁగర్మముల నాచరించును. ఈయిరువెగలవారికిని భేద మింతియే యని యెఱుంగును. కావున నీ గర్మమును మానుమనుమాట మానుము. అది శక్యమునుగు కార్యము కాదు. లోకమున మిథ్యాచారులు కొందఱు గలరు. వారును జ్ఞానులవలె నటింతురు. యోగులవలె గనఁబడుదురు. కపటసన్న్యాసులని వారినెఱుంగందగుఁ గానివారిచెంతకుఁబోరాదు. ఏలయందువా! వారు మనస్సునఁ బరిశుద్ధులుగారు. వారిమనస్సు విషయలోలతం గాంచునది. కావున వారియాచరణము కపటత వహించును. కనుకనే వారు లోకవంచకులు. సాధుపులవలె నటించి లోకమును మోహింపఁజేయుదురు కాని దాన వారికి మేలులేకుండుఁబోకాదు స్వకృతశ్లోపులు గానఁ బ్రయత్నశ్లేయసమునే తమరు పాడుచేసికొందురు. కావుననే వారిచెంతఁ జేరరాదని నొక్కి చెప్పితిని. మనస్సుచే నింద్రియముల నిగ్రహించి కర్మేంద్రియములచేఁ గర్మము నాచరించువాఁడు తత్కర్మ ఫలాసక్తుఁడు కాఁడని తెలిసికొనుము. నీనిచేఁ నియతములగుకర్మముల నాచరింపవలయుననియుఁ గర్మముల వదలుటకంటె వానినిఁజేయువాఁడుత్తముఁడనఁబరఁగుననియు గ్రహింపుము. కర్మము చేయుపద్ధతి నించుక వినుము. ఈశ్వరార్పణముగాఁ జేయుకర్మములకంటె నితరకర్మముల నెవరుచేయుదురో వారు కర్మబంధనుకులవార లగుదురు. కావుననే ఫలాసక్తుఁడవై వాని నొనరింపుమంటిని. ఈశ్వరార్పణముగాఁ జేయుకర్మస్వరూప మెట్టదందువేని వినుము

బ్రహ్మ ప్రజల సృజించి వారితోడ యజ్ఞముల సృజించును. ప్రాణికోటిని బుట్టించునప్పుడే వానికర్మములఁ బుట్టింప వలయుఁగదా, జననముగాంచఁగనే క్షుద్బాధకలిగినట్లు నటించు శిశువున కాహారము పుట్టింపఁబడియే యుండును. యజ్ఞములు స్వాహాకారకపూర్వకదేవతాసంతృప్తికరములని యెఱుంగుము. ప్రజలు యజ్ఞరూపకర్మమున దేవతల నారాధింపవలయును. దానిచేఁ దృప్తినొందిన దేవతలు వీరికి సుఖకారమును గల్గింతురు. దాన నన్నము గలుగు. దానిచేఁ బ్రజలు వృద్ధినొందుదురు. ఎవ్వరు భగవదాజ్ఞకు వ్యతిరిక్తులగుదురో వారు సర్వకిల్బిషముల నొందుదురు ఏవాఁడేకర్మము చేయవలయునని భగవదాజ్ఞయో వాఁడు దానిని జేయవలయును. చేయకున్నఁ బాపము ననుభవించును నీవు భగవదనుజ్ఞను శిరసావహింపక తప్పదు. ఇది యొకచక్రము. దానియం దొకదాని కింకొకదాని తో సంబంధముండును. ఆసంబంధము నియతము. దాని విడఁదీయఁదలంచుట భగవదాజ్ఞనుమాఱు చేయఁబూనినట్లే యగును అట్టిదనిచేయఁ దలంపకుము. అట్టిదుడవై కర్మము నాచరింపుము. దానిచే సత్త్వశుద్ధిగలుగు. అయ్యది ముక్తిదాయకమగును. ఈహితోకదేశము నా కొక్కనికి మాత్రమా యని సంశయింపకుము. జనకాదులు రాజర్షిసత్తములు వారెల్ల నీ మార్గమునే యనుసరించిరి. లోకసంగ్రహార్థము కర్మముల నాచరించి యితరులకు మార్గదర్శకులైరి. లోకులు సామాన్యదృష్టిం బరికింపఁ బామరులు బుద్ధిమంతు లాచరించున ట్లాచరింపఁ దలంపగొనియుందురు. వారి నుద్ధరించుట బుద్ధిమల్లక్షణము వారిజోలి మనకేల యని విరమింపఁ బూనరాదు అది

మిగులఁ బొరపాటు. నన్నుదాహరణముగా గ్రహింపుము నాకుఁ గర్మాచరణాసక్తియేల? నేఁ జేయఁదగుకర్మ మేదియును లేదు. ఏఫలము నానుం గలుగఁదగినది కలదు? ఏదియు లేనపుడు నేనేలచేయవలయును! నేనొనరింపకయున్న నన్నుఁ గాంచి కొందఱు కర్మముల మానుదురు. వారిం గాంచి మఱి కొందఱు. వారింగాంచి యింకనుం గొందఱు. ఇట్లు పరంపరా న్యాయము ననుసరించి యెల్లరు మానుదురు. నామూలమున లోకమెల్లఁ జెడిపోవును. సంకరమగుటకుఁ గర్తను నే నగుదును. కావుననే లోకసంగ్రహార్థమసక్తుఁడనై కర్మముల నాచరించుచున్నాఁడను. అట్లే నీవు లోకమునఁ బ్రఖ్యాతిగాంచిన శూరోత్తముఁడవు. అట్టి నీవె యుద్ధము మానిన నిఁక నెవ్వరును జేయకయుందురు. క్షత్రధర్మము నశింపఁజేసినవాఁడ వగుదువు. దాన లోకమునకు హాని గల్గును. దుష్టులు చెలరేఁగుదురు. వారి నడంచువా రుండరు. ధర్మమును సాధువులను హింసింతురు. దాని నాపువా రెవ్వరు? కాఁబట్టియే విధివిహితకర్మమును జేయక మానరాదని వచించితిని. అని భగవంతుఁడాదేశించెను.

కొందఱు పామరాచారములని వాని నాచరించువారి నాక్షేపింతురు. అది పొరపాటని భగవంతుఁడు వచించెను. చక్కనిజ్ఞానము లేకున్నను గర్మాచరణ మొనరించువారిబుద్ధిని భేదింపఁబూనరాదు. దాన వారు కర్మనునే మానుదురు. జ్ఞానము లేక కర్మముల నాచరించిన లాభమేమని ప్రశ్నింపరాదు. ఫలాపేక్షఁజేయఁగూడఁ గర్మ మాచరించినను గొంతకాల మా కర్మము వానిని నిష్కామకర్మాచరణాసక్తునిగ మార్చును.

దానిమహత్త్వ మట్టిది. కాఁబట్టి పామరులు ఫలాపేక్షఁ బూని కర్మమాచరించినను జూచుచుఁ దాను నిష్కాముఁడై కర్మ మాచరించుచు సాధు ఉండవలయును. వీనింగాంచి కొంతకాలమున కాపామరుఁడు నిష్కామకర్మాచరణ శీలము కలవాఁడై భగవదనుగ్రహపాత్రుఁ డగును. అని యీయుపదేశసారమని యెఱుంగవలయు.

మహాశయులారా! ఈరీతిగా నీకర్మయోగాధ్యాయమే గీతాహృదయమని యెఱుంగవలయును. భగవంతుని కీకర్మయోగమునం దభిమాన మెక్కుఁడని స్పష్టమగుట కొక యుదాహరణమును జిత్తగింపుఁడు. ఈయధ్యాయముననే ౩౧-౩౨ శ్లోకములయందలిభావమును బరికింపుఁడు. నే నుపదేశించిన యీమతము నెవ్వరు శ్రద్ధగలవారలై యసూయాపరవశులు గాక నిత్యము నవలంబింతురో వారు కర్మముక్తు లగుదురు. ఎవ్వ రట్లుగాక యనుసరింపకుందురో సర్వజ్ఞానవిమూఢులై చెడుదురు అని హరి పలికెను. ఇది శాపముకాదా. అనఁగా నీమతమే నాకు మిగుల సమ్మతమైనది. దీని ననుసరించి కర్మబంధములఁ దగులుకొనక జ్ఞానులగుదురు. అనుసరింపనివా రజ్ఞులగుదురు. అనఁగాఁ గర్మము నామతమును నమ్మి యాచరించిన జ్ఞానము తనంతన లభించును. లేనిచో జ్ఞానము లభింపదు. ఇంతకంటె గీతాశాస్త్రమునందు నాభావ మిదియని యధికముగాఁ జెప్పినవిషయ మెందునుగలదా. ఇదియే భగవత్ప్రీయతమమత మనక తప్పదుకదా. దీనింబట్టియే యర్జునునకుఁ గర్మాచరణమునందు బుద్ధి వ్యాపింపఁజేసెననుట సిద్ధాంతము కాకపోవునా? కావున సాధువులు కాఁదగినవా రెల్ల ఫలాపేక్ష లేక

సత్కర్మముల నాచరించి. వానిమూలమున జ్ఞానము లభింపఁగా దాన ముక్తులుకావలయునని యీయధ్యాయమునుండి తెలిసి కొనఁదగినసారము. ఇంకఁ దరువాతియుఁ దేశము నాలకింపుఁడు.

నాలవయధ్యాయము.

జ్ఞానయోగము.

(౧) ఇట్లు రెండధ్యాయములచేఁ జెప్పఁబడినదియు నవ్యయ ముక్షిఫలముగలదియు నగుకర్మయోగసాధ్య మగుజ్ఞానయోగ మును జెప్పఁబూని హరి యిట్లుతెల్పెను. అర్జునా! ఈయోగ మును మున్ను నేను సూర్యున కుఁ దేశించితిని. ఆభాస్కరుఁడు తనకుమారుఁడగు వైవస్వతునకుఁ జెప్పెను ఆమనువు తనపుత్రుఁ డగు నిక్ష్వాకునకు బోధించెను. (౨) శత్రువు లవరునట్లు విక్ర మించునర్జునుఁడా! ఈరీతిగా క్షత్రియులరంగరచే వచ్చుచున్న యీయోగమును రాజర్షు లెఱింగియుండిరి కాలము విశే షించి జరిగినందున దానిసంప్రదాయము విచ్ఛిన్నమైనది. (౩) బలహీనులు నవశీకృతేంద్రియులు నగువారవలన నీయోగము నష్టముకాఁగా లోకము పురుషార్థము పొందనేరకయుండు టయుం దెలిసి పురాతనమగు నాయోగమునే నేను నీకిప్పుడు తెలిపితిని. నీవు నాకు మిక్కిలి భక్తుఁడవు, చెలికాఁడవుకూడ నైతివి. కనుకనే యీయోగము రహస్యము శ్రేష్ఠము నగునని

జ్ఞానయోగము.

శ్లో. ఇమంవివస్వతేయోగం ప్రోక్తవానహ మవ్యయమ్, వివస్వాన్మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్. ౧. ఏవంపరంపరాప్రాప్త మిమంరాజర్షయో విదుః, సకాలేనేహ మహతా యోగోనష్టఃపరంతప. ౨. సఏవాయంమయా తేఽద్యయోగఃప్రోక్తఃపురాతనః, భక్తోఽసిమేసఖాచేతి రహస్యం హ్యేత

యెఱుంగుము. ఇతరుల కిద్ధి యుపదేశింపను దీనింబట్టి నీయం దెంతవాత్సల్యము నాకుఁగలదో నీమేలు నే నెంతకోరినవాఁడనో యూహించుకొనుము.

(ర) అని శ్రీకృష్ణుఁడు తెలుపఁగా నర్జునుఁ డిట్లు ప్రశ్నించెను. ఇపు డర్జునుచిత్తము సంశయగ్రస్తమై యున్నది. శ్రీకృష్ణా! నీజన్మము తరువాతిది. సూర్యునియుత్పత్తి మునుపే యైనది. కావున నీవు సూర్యునకుఁ దరువాతివాఁడవు. అట్టి నీ వీయోగమును సూర్యున కుపదేశించితినని నాకెటులఁగించితివి. నే నేరీతి నిది చక్కనిదే యని సంశయమొందక నమ్ముదును? ఇం దర్జునునిసంశయ మేమనఁగా. ఈరూపమునన్న నీవు మఱొకదేహమున నున్నపు డాసూర్యున కుపదేశించితివా? ఈ రూపమునఁనే రవి కుపదేశించితివా? మొదటిమాట సరియేయం దువా. అది న్యాయవిరుద్ధము. జన్మాంతరానుభూతవిషయము స్మరింప శక్యముకానిది. శక్యమగునందువా. నాకేల యాజన్మ విషయము స్మరింప శక్యముకాలేదు మనమిరువురము మానవులము కావున నసర్వజ్ఞత్వము మనకు సమానముకదా. ఇంక రెండవమాటయు సరికాదు. సర్గాదియందు నిప్పటిదేహము లేదుకదా. అదియుండినఁగదా యామాట సరియనఁదగును. ఈరీతిగా మఱొకదేహముచే సృష్ట్యాదియందుండుట యుపపన్నమైనను, ఇప్పుడది స్మృతికివచ్చుట మాత్ర మసంగతము. ఈదేహమున నటికిలిగినను సర్గాదియందిదియుండెననుట యెంత మాత్రము సంగతము కానేరదు. అను నీరెండుసందియము లర్జునునిమదినుండెనని యీప్రశ్నమే తెలుపుచున్నది.

ఉత్తమఱ. 3. అపరం భవతోజన్మ పరం జన్మ వివస్వతః, కథమేతద్విజానీ

(౫) అర్జునుననుఁగఁ బంశయములను దీర్చనెంచి భగవం తుఁడు శ్రీకృష్ణుఁ డిట్లు బదులుచెప్పెను. అర్జునా! నీసంశయ ముల నెఱింగితిని వానిం జెప్పెద. శ్రద్ధగా నాలకింపుము. నాకుఁ బెక్కుజన్మములు గతించినవి. నీకు నట్లే గడచెను. అయిన నేను నిరావరణజ్ఞానశక్తిగలవాఁడనౌట దానినన్నింటి నెఱిం గియే యున్నాఁడను. పరంతపా! నీవావరణసహితజ్ఞానశక్తికల వాఁడవుకాన వాని నెఱుఁగఁజాలకయున్నాఁడవు (౬) నేను జన్మరహితుఁడనైనను అవ్యయ మగుజ్ఞానశక్తిస్వభావము కల వాఁడనైనను బ్రహ్మమొదలు స్తంబపర్యంతముగలభూతముల కీశ్వరుఁడైనను త్రిగుణాత్మకమగు నామాయ నంగీకరించి తన్మా యావశమున దేహముగలవానివలెను, జన్మించినట్లును దోఁచు చున్నాఁడను. (ఇటజన్మమనఁగా నపూర్వదేహేంద్రియాదులను గ్రహించుటయని యర్థము. వ్యయమనఁగాఁ బూర్వముగ్రహిం చినదేహేంద్రియాదులవి యోగమనియర్థము.)స్వాంప్రకృతిమ్. అనఁగానాకు నుపాధిభూతమగు, అఘటనాఘటనశక్తిగలది. యని భావము. అధిష్ఠాయ=అనఁగా నిదాభాసరూపమున స్వాధీనము చేసికొని అని సారము. నాకుపాధిభూతమగుచు సర్వకాలము నుండునదికావున నిత్యమనందగి జగత్కారణత్వ సంపాద కమై. మఱియునాయిచ్ఛచేతనే ప్రవర్తించుస్వభావముకలదియు నైన యాయనాదిమాయయే విశుద్ధసత్త్వమయంబుగ నగుట నామూర్తి యగును. దానింగూడిన నాకు బుట్టుకలేమియు

యాం త్వమాదౌ ప్రోక్తవానసి. ౭. శ్రీభగవానువాచ. బహూని మే వ్యతీ తాని జన్మాని తవచార్జున, తాన్యహం వేదసర్వాణి నత్వం వేత్థపరంతప. ౫. అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపిసన్, ప్రకృతిం స్వామ

నాశము లేకుండుటయు సర్వేశ్వరత్వము సంగతములే కాని యసంగతములు కావు. కావున నే నిత్యమగు నీదేహముచేతనే సూర్యునకు నీకునుంగూడ నీయోగము నుపదేశించితినని నేఁ జెప్పుటుచితమే. నామాయచేతనే నాయందు మానవత్వాదులు తోఁచుచుండును. అవి లోకానుగ్రహార్థమేకాని వేఱు కాదు. (అయిన నవి సత్యములుగావని తాత్పర్యము). (౭) భరతకులవర్ధనా! ధర్మము నశించుకాలమునందును, అధర్మము వ్యాపించునప్పుడును నేను మాయచేజన్మము నొందుచున్నాఁడను. (౮) సత్కర్మముల నాచరించువారిని రక్షించుటకొఱకు దుష్కార్యముల నాచరించువారిని నశింపఁజేయుటకును, ధర్మమును జక్కఁగా భూలోకమున స్థిరముగ నుండఁ జేయుటకును నేను బ్రతియుగమునందును జన్మముగలవాఁడ నగుదును. (౯) ఎవ్వఁడీనాజన్మమును సాధురక్షణాదికర్మమును వాస్తవముగ నంతయు నెఱుంగుచున్నాఁడో యతఁడీదేహమును వదలినపిమ్మట మరల జన్మమునొందఁడు. నన్నే పొందును. (౧౦) ఈముక్తినూర్ధ్వమీనాఁడు కల్గినదికాదు. పూర్వమునందుఁగూడ నుండినదే. రాగము భయము క్రోధము వదలిన వారును, బ్రహ్మవేత్తలును (ఈశ్వరాభేదము చూచినవారు)

ధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా. ౬. యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత, అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్. ౭. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. ౮. జన్మకర్మచమేదివ్య మేవం యో వేత్తి తత్త్వతః, త్యక్త్వా దేహం పునర్జన్మ నైతిమామేతి సోఽర్జున. ౯. వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః బహవో జ్ఞానతపసా

నన్నే (పరమేశ్వరుని) యాశ్రయించి జ్ఞాననిష్ఠులగువారు నగు పెక్కండ్రు ఆత్మజ్ఞానమనుతపస్సుచే బరమశుద్ధినొందినవారలై ముక్తినొందిరి. (౧౧) పరమేశ్వరా! రాగద్వేషములు నీకుఁ గలవు. కనుకనే కొందఱికినుమాత్రమే యాత్మభావము నొసఁగెదవు. అందఱికిని నొసఁగవు. అని యందువేమో. పూర్వాధానము వినుము. ఎవ్వరేఫలమునుగోరి నన్నాశ్రయించుచున్నారో నేను వారలకు నాఫలము నొసఁగి యనుగ్రహింతును. పార్థా! ఎవ్వరేఫలమునఁ గోరి తదర్థము ప్రయత్నించినను వారలందఱు జ్ఞానకర్మప్రధానమున నామార్గమునే యన్నివిధముల ననుసరించుచున్నారు. ఈకారణమునుబట్టి నాకు వైషమ్యము లేదని యెఱుంగుము. ఎవ్వరు సకాములై నన్ను మాని యింద్రాదిదేవతల నారాధింతురో వారి నుపేక్షింతునని తలంపరాదు. ఎల్లరు వనఁగా నితరదేవతలనుపేంచువారు గూడ నామార్గమునే యనుసరింతురు. ఇంద్రాదిరూపముల నుండువాఁడను నేనేకదా. (౧౨) కృష్ణా! ఈశ్వరుఁడవగు నీకు రాగాదిదోషములుండఁరాదు. సర్వప్రాణుల యందు వనుగ్రహేచ్ఛ సమానమై యుండఁదగును; నీవు సర్వఫలప్రదాతవు. ఇట్లుండఁగా సర్వం వాసుదేవమయ మనుజ్ఞానముచేత నెల్లరు మోక్షేచ్ఛగల వారలై నీశరణుఁజొరరని యడుగుదువేమో. వినుము మోక్ష దేహవిమోచనమార్గము కర్మఫలసిద్ధినిగోరి యీలోకమునందు మనుష్యులు పెక్కండ్రు దేవతలను సేవింతురు ఎందులకందువా?

పూతా మద్భావమాగతాః. ౧౦. యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహం, మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౧౧. కాంక్షతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః, క్షిప్రం హి

కర్మఫలసిద్ధి మానవలోకమునఁ ద్వరగాఁ గలుగునన్న యాశ యముచేతనే యని యెఱుంగుము. అజ్ఞానప్రతిహతులగుటఁ గొంద ఱింద్రాగ్నిప్రభృతిదేవతల నాశ్రయింతురు. నిష్కా ముఁలై భగవంతుని నన్నాశ్రయింపరు. ఎందులకన్న వారి నారాధించువారలకు శీఘ్రమే తత్ఫలము గలుగు. మోక్షవిము ఖులై యితరనిర్జరుల నారాధించుచున్నారో అందువలననే ముముక్షువులవలె వాసుదేవుని నన్ను శరణుఁజొరరు. (౧౩) శరీరముసకుఁ గారణములగు గుణముల వైషమ్యమువలనఁ గూడ నెల్లరు సమానస్వభావులు కారు. ఈమనుష్యలోకము నందే వర్ణాశ్రమాది కర్మాధికారము. కాని యితరలోకముల నయ్యది లేదనునియము మేల? వర్ణాశ్రమవిభాగముతోఁ గూడినమానవులు నామార్గమునే యనుసరించుచు సర్వవిధ ముల ననన్నే యాశ్రయింతురు ఏల? ఇతరమార్గము ననుసరిం పరు? అని ప్రశ్నించినచో సమాధాన మిట్లని గ్రహింపుము. బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్ర లనఁబడునాలుగువర్ణములును, వారివారిగుణములంబట్టి తత్తత్కర్మములను విభాగించి నేనే సృజించితిని. అయిన నాసృష్టిరూపకర్మమునకు నేను మాయా సంబంధమునఁ గర్తనగుదుంగాని పరమార్థమునఁ గర్తను గా నని యెఱుంగుము. నిత్యేశ్వరుఁడననినుఁ దలంపుము. విషమ స్వభావమగు చాతుర్వర్ణ్యమును సృజించితివికాన వైషమ్యము వారింప నీకు శక్యమగునా యందువేమో యనియే పరమార్థ

మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా.౧౨.చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణ కర్మవిభాగశః, తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్.౧౩. న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా, ఇతి మాం యోఽభిజానాతి కర్మ

దృష్టిచే గర్తను గాదని పచించితిని. సాత్త్వికుఁడు బ్రాహ్మణుఁడు. సాత్త్వికరాజసుఁడు క్షత్రియుఁడు. రాజసతామసుఁడు వైశ్యుఁడు. తామసుఁడు శూద్రుఁడు అని గుణవిభాగమని యెఱుంగుము. కర్మవిభాగము ముందు వచింతును.

(౧౪) నేను గర్త ననునభిమానము లేకుండుటను, కర్మ ఫలమందు నిస్పృహుఁడ నగుటను నన్నుఁ గర్మము లంటవు. కర్మము లంటని యిట్టి నన్నాత్మగా నెవ్వఁడు చక్కఁగా నెఱింగి కర్తృత్వాభిమానముగాని కర్మఫలమునం దిచ్ఛగాని లేకయుండు నో యట్టిసాధువునుగూడ నన్నువలెఁ గర్మము లంటకుండును. కర్మములు దేహజనకము లగుట బంధింపవనిసారము. (౧౫) అర్జునా! కర్త యనునభిమానము ఫలాభిలాషము తమకు లేవని తెలిసికొని పూర్వకాలమునందలి ముముక్షువులుగూడఁ గర్మముల నాచరించిరి. అందువలన నీవును గర్మముల నొనరింపుము. ఈకర్మమును వారికంటె ముందటివా రగుజనకాదులు కూడఁ జేసిరి. అంతియగాక వారికంటెఁ బూర్వకాలమునుండి వరుసగా ననుష్ఠింపఁబడుచువచ్చినదియేకాని యిప్పుడు క్రొత్తగా వచ్చినదికాదు. ఈయుగమునందును బూర్వయుగములందును బూర్వులచేతను వారికంటెఁ బూర్వులచేతను జేయఁబడినదియే కావున నీవును వదలక చేయవలయును. కర్మసన్న్యాసము నీ కర్వ మేకాదు. (౧౬) పార్థా! కర్మమనఁగా నేమి? అకర్మమనగా నేమి? అను నీవిషయమునందు బుద్ధిమంతులుగూడఁ దెలియఁ జాలక మోహమునొందిరి. దేనిని దెలిసిన నీవు సంసారముక్తుఁడ

విభిన్నం నిష్యతే.౧౪. ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః, కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైఃపూర్వతరం కృతమ్.౧౫.కిం కర్మ కిమకర్మేతి కవయోఽ

వగుదువో యట్టికర్మాకర్మములఁ జక్కఁగా నీకుఁ దెలిపెదను. నీవు తత్త్వవేత్తల నడిగితెలిసికొని చేయువలయునేకాని తోఁచినట్లు చేయరాదు. మోహితులగుట స్వభావము. కావునఁ బెద్దల శుశ్రూషించితెలిసికొనిన మోహమొందు నవకాశము లేదు కాఁబట్టి నీవునట్లే చేయుము (౧౭)కర్మమనఁగా దేహాదివ్యాపారరూపము. అకర్మమనఁగా దేహాదివ్యాపారము లేకయుండుట. కవులుకూడ మోహితులగుదురని యేలచెప్పితివి? ఇందుఁ జెప్పఁదగిన చేమియున్నది? అని ప్రశ్నింతువేమో వినుము సమాధానము. పార్థ! శాస్త్రవిహితకర్మతత్త్వము తెలియఁబడియుండును. శాస్త్రవిహితేతరకాక నిషిద్ధముకూడ నగువికర్మతత్త్వముకూడఁ దెలియఁదగినదే. కర్మభావతత్త్వముకూడ నెఱుంగవలసినది. ఎందులకందు నేనో యీకర్మాకర్మవికర్మముల తత్త్వము తెలియుట మిక్కిలి కష్టము. తెలిసిన ట్లగపడుఁగాని చక్కఁగా నెఱుంగుట యసాధ్యము. (౧౮) మంతీనందనా! ఎందుఁ గర్మముకలదని మానవులు సాధారణముగా నూహించుచున్నారో అందుఁ గర్మములేదనియు, నెందుఁ గర్మములేదని యూహించుచున్నారో అందుఁ గర్మముగలదనియు నెవ్వఁడు తెలిసికొనునో యతఁడు జ్ఞానియు, యోగియు సర్వకర్మముల యథావిధి నాచరించినవాఁడు నగు కర్మఁదులతత్త్వ మెట్టిదని ప్రశ్నింతువనియేమో యీయు త్తరము వినుపింతిని. ఓడలోఁ గూరుచుండువాఁ డొడ్డునందున్నవృక్షములు లోనగువానియం

ఒప్యస్య మోహితాః, తత్తేకర్మ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్
౧౬.కర్మణోఽప్యబి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః, అకర్మణశ్చ బోద్ధవ్యం
గహనా కర్మణో గతిః.౧౭.కర్మణ్యకర్మ యఃపశ్యేదకర్మణిచ కర్మ యః, సబుద్ధి

దారోపింపఁబడుకదలికవలెనే, దేహేంద్రియాదివ్యాపారము నందు విహితమునందు నిషిద్ధమునందుంగూడ నేనొనరించుచున్నాఁడ ననుధర్మాధ్యాసముచేత నాత్మయం దారోపితమగు విషయమునందు, అకర్తయగు నాత్మత త్త్వ మూహించుటచేఁ గర్మాధ్యాసము నెవఁడు చూచుచున్నాఁడో, అట్లే దేహేంద్రియాదులు త్రిగుణాత్మికయగు మాయాపరిణామను లగుటచేత నెల్లప్పుడు వ్యాపారసహితము లయియుండఁగా నిర్వ్యాపారుఁడ నై సుఖముగా నున్నాఁడ ననునభిమానమున దూరమునసుండి కనులకువగ్గరనుండు పురుషులయందు నడచువారియందు గమనాభావమువలెనే యారోపింపఁబడిన వ్యాపారోపరతియందు సవ్యాపారములగు దేహేంద్రియాదులస్వరూపమును, నివృత్తిప్రయత్నరూపమైన వ్యాపారము నేపురుషుఁడు చూచుచున్నాఁడో, ఔదాసీన్యావస్థయందు నుదాసీనుఁడనైయున్నాఁడ ననునభిమానమే కర్మమనంబడునుగాన నిట్టి పరమార్థదర్శియగుపురుషుఁడు బుద్ధిమత్త్వయోగయుక్తత్వకృత్స్న కర్మకర్తృత్వములను మూఁడుధర్మములచేతను స్తుతింపఁబడుచున్నాఁడు పార్థా! కర్మశబ్దము విహితనిషిద్ధకర్మనుల బోధించున దగునుగనుక నిందుఁ బ్రథమవాక్యముచేఁ గర్మవికర్మతత్త్వము కనఁబఱుపఁబడినది. ద్వితీయవాక్యముచేత నకర్మతత్త్వము తెలుపఁబడినది. కర్మము బంధహేతువగుటవలన నూరకయే నేను సుఖముగానుండవలయునని నీవు తలంతువేమో యది న్యాయసమ్మతము కాదు. కర్మకర్తృత్వాభిమానము లేనియెడలఁ గర్మము విహితముకాని ప్రతిషిద్ధముకాని కాదు. బంధహేతువు కాకపోవుటవలన నని యెఱుంగుము. కర్తృత్వాభి

మానముకలదేని యూరకయే నేనున్నాఁడ ననునౌదాసీన్య రూప మగునభిమానాత్మకమగుకర్మముగూడ బంధహేతువే యగును. ఏలయనఁగా వస్తుతత్త్వ మిది యని తెలియకపోవుట వలన నని యెఱుంగుము. కావునఁ గర్మవికర్మాకర్మములత త్త్వ మిదికదా యని యెఱింగి యందు వికర్మాకర్మముల వదలిపెట్టి కర్తృత్వాభిమానముగాని ఫలాపేక్షగాని లేక విహితకర్మము నే చేయుమని యీయుపదేశసారమని తెలిసికొమ్ము. ఇంతగా విస్తరించి దీని నుపదేశించుట కర్మాదులత త్త్వము తెలిసికొనుట మిగులఁ గష్టమనుభావముచేతనేగాని వేఱుకాదు. పరమేశ్వరారాధనరూపమగుకర్మము విషయమునఁ గర్మమిదికాదని (అది జ్ఞానహేతువగుటచే బంధక మెంతమాత్రము కాదని) యెవ్వఁడెఱుంగునో, విహితమును జేయకుండుటయందు నది ప్రత్యవాయజనకమగుటవలన బంధహేతువని యెవ్వఁడెఱుంగునో యాతఁడు కర్మము నాచరించువారియందు వ్యవసాయాత్మక బుద్ధికలవాఁడగుట నుత్తముఁడు. దీనియందుఁగలసారతరార్థమిట్లు మదియం దుంచుకొనుము. ఆరురుక్షువునకుఁగూడ నెప్పుడు కర్మము బంధకముకాదో యప్పుడారూఢున కెట్లు బంధకంబగును? ఇంతమాత్ర మెఱింగినవాఁడే బుద్ధిమంతుఁడు. ఆతఁడే యోగియు నగును.

(౧౯) ఈరీతి నెఱింగినవాఁ డెవ్వఁడో, ఎవ్వఁడొనరించుకర్మములు కామసంకల్పప్రయుక్తములు గాక నిష్ఫలవ్యాపారములుగా సాగుచుండునో, కర్మము లోనగువాని యందు నకర్మాదిదృష్టియనేజ్ఞానముచే దగ్ధములగుసకలకర్మములు

మాఁ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ .౧౮.యస్య సర్వేషు సమా

గలయాపురుషుని బరమార్థపండితుఁడని బ్రహ్మవేత్తలు పలుకుదురు. కామ మనఁగా ఫలాభిలాషము. సంకల్ప మనఁగా నేను జేయుచున్నానన్న కర్తృత్వాభిమానము కర్మను లారెండింటఁజే విడువఁబడినకర్మము లెవ్వనివో, లోకసంగ్రహార్థముకాని, బ్రదుకున్కైకాని ప్రారబ్ధకర్మప్రోత్సాహవశమున వ్యర్థచేష్టారూపముగాఁ బరిణమించుచున్నవో, ఆతఁడు జ్ఞానాగ్నిదగ్ధకర్ముఁడగుట నతనిఁ బండితుఁడని పెద్దలందురని నమ్మును. (౧౦) కర్మమునందుఁ గర్తృత్వాభిమానమును దానిఫలమునం దాసక్తిని వదలిపెట్టి యింతకుముందుఁ జెప్పఁబడిన జ్ఞానముచేత నిత్యతృప్తుఁడయి దృష్టాదృష్టవిషయములందును దానిసాధించునుపకరణములయందు నభిసంధిలేనివాఁడగుచుఁ గర్మముచేసినను, ఆతఁడు లోకసామాన్యదృష్టిచేఁ జేయుచున్నాఁడేకాని తనదృష్టిచే నించుకయైనను జేయువాఁడు కాఁడు. ఆసంగమనఁగా భోగాభిలాషము. నిత్యతృప్తుఁడనఁగాఁ బరమానందస్వరూపలాభముచే సర్వత్ర అపేక్షలేనివాఁడు. నిరాశ్రయుఁడనఁగా నద్వైతదర్శనముచే దేహేంద్రియాదిక మెవ్వనినుండి తొలఁగినదో యట్టివాఁడు. కర్మమనఁగా వైదికలౌకికకర్మము. అని గ్రహింపుము (౧౧) కౌంతేయా! ఆశలు వదలిపెట్టి మనోదేహాముల నిగ్రహించుచు విషయవ్యూహమును బరిత్యజించియుండుమహాత్ముఁడు శరీరరక్షణార్థమయి యేచేయఁదగుకర్మము నభిమానశూన్యముగాఁ జేయుచుండును. దాన ధర్మాధర్మరూప

రంభాః కామసంకల్పవర్జితాః, జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః. ౧౯. త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః, కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః. ౨౦. నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వ

పాపమునుగాని సంసారమునుగాని యించుకయైనను బొందడు. జ్యోతిష్టోమాదికము మిక్కిలి విశ్రేష హేతువగునదియే. చక్కని జ్ఞానవశమున నయ్యదియు ఫలజనక మెప్పుడు కాకయుండునో యప్పుడు విశ్రేషమును గల్గింపజాలక శరీరస్థితిమాత్ర నిమిత్తమయిన భిక్షాటనాదికకర్మము బంధహేతువని తలంపకుము. మనోదేహాముల నిగ్రహించుట యనఁగా ప్రత్యాహారముచేత నిగ్రహింపఁబడిన యంతఃకరణబాహ్యేంద్రియసహిత దేహాములు అని యర్థము. ఆశలనఁగా మిాఁదమిాఁదఁ గ్రమ్ము నూహలు. కోరికలనియుఁ జెప్పవచ్చును. (౨౨) తానను బ్రయత్నింపక తనయంతన లభించిన యాహారాదికముచేఁ దృప్తినొందుచు శీతోష్ణసుఖదుఃఖాదు లగుద్వంద్వములు (ఒకదాని వెనుక నొకటిగాఁ దప్పక కలుగునవి.) పీడించుచున్నను మనశ్శాంతి నెడఁబాయక సర్వభూతములయందును బగలేక తానే కార్యముకొఱకు యత్న మొనరింపక యప్రయత్నముగా లభించు నట్టి దొకానొకప్పుడు లభించినను లభింపకపోయినను మోదఖేదములఁ బొందక యట్లే తానకర్తయని తెలిసికొని యించుకయైనఁ గర్తృత్వాభిమానము లేనివాఁడగుచు భిక్షాటనాదికర్మమును శరీరస్థితినిమిత్తము చేసినను, ఆతఁడు బంధమునొందఁడు. సర్వపరిగ్రహములను వదలిన నియతవ్రతునకు శరీరము నిలుచుటకుమాత్రము ప్రయోజనమగుకర్మము తగునని పెద్ద లనుమతి నొసంగిరి. అందు నన్నము వస్త్రము లేక శరీరము నిలువదు. కావున యాచించి స్వప్రయత్నముచేతఁ

పరిగ్రహాః, శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషం. ౨౧. యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః, సమస్సిద్ధావసిద్ధౌచ కృత్వాపి న ని

గూడ నన్న వస్త్రములను సంపాదించుకొనఁదగునా యని సందియము కలుగునేమో యనియే యీవిషయముఁ దెలిపితిని. యదృచ్ఛ యనఁగా శాస్త్రసిద్ధముకాని ప్రయత్నములేకుండుట యని భావము. యదృచ్ఛాలాభ మనఁగా శాస్త్రమనుమతి నొసంగిన యన్న వస్త్రాదికలాభ మేదియో యదియని తాత్పర్యము. సంతుష్టుఁడనఁగా దానికంటె నెక్కువకావలయునను తృష్ణలేని వాఁడని యర్థము. కావున నపేక్షింపక కలిగినలాభముచేఁ దృప్తినొంది యుండవలయునని యెఱుంగుము. ఈనియమమును నను సరించి వర్తించువాఁడు యతిచిత్తాత్ముఁ డనఁబడును (౨౩) కనఁబడుచున్న సర్వప్రపంచమునందు నాసక్తిలేక ధర్మాధర్మాదిక మగుబంధమునుండి విముక్తుఁడై మనస్సు జ్ఞానమునందే నిలిపి యుండువాఁడు భగవత్ప్రీతికొఱకుఁ గర్మము నాచరించిన నట్టి వాఁడు చేయుకర్మము ఫలముతోఁగూడ నశించును. బ్రహ్మవేత్తలగుజనకాదులకు యజ్ఞాదిరూపకర్మము బంధజనకముకాదా యని శంకింతువేమో యనియే యీసమాధానము చెప్పఁబడినది. ఫలాసక్తిలేనివాఁడు గతసంగుఁ డనఁబడును. కర్తృత్వ భోక్తృత్వప్రభృత్యధ్యాసములేనివాఁడు ముక్తుఁ డనఁబడును.

(౨౪) ఒనరించినకర్మము తనకార్యమగుఫలమును గల్గింపకయే సమగ్రముగా నశించుననుదువేమో వినుము. బ్రహ్మవేత్త యజ్ఞాదికర్మము నాచరించునపుడు హోమమునకు సాధనములగు స్రుక్కు స్రువాదులను బ్రహ్మముగనే భావించును. హోమ

బధ్యతే.౨౩.గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః, యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే. ౨౩. బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా

ముచేయుహవిస్సు వానికి బ్రహ్మముగనే కనఁబడును. అగ్నియు బ్రహ్మముగనే తోఁచును. హోమముచేయువాఁడును బ్రహ్మముగనే యగపడును. హోమక్రియయుఁ దత్ఫలముకూడ బ్రహ్మముగనే కనఁబడును. సర్వమును బ్రహ్మముగనే భావించునని యెఱుంగును. యజ్ఞాదిక్రియ యనేకకారకసాధ్యము. దేవత నుద్దేశించి ద్రవ్యమును విడుచుట యజ్ఞము. హోమమనఁగా నగ్నియందాపదార్థమును పడలుట, అందుద్దేశ్యమగుదేవత సంప్రదానకారకము. విడువంబడుచున్న హవిర్నామకపదార్థము ధాత్వర్థమునకు సాక్షాత్తు కర్మము. దానికి ఫలమగుస్వర్గాదికమన్నది వ్యవహితమగుటచే భావనాకర్మము. హవిస్సును దాఁ జేత నుంచుకొని హుతవహునందు వేల్చుటకు నత్యంతసాధనమగుటచే జుహు వనునది మొదలగుపరికరములు కరణములు. ప్రకాశకము కావున మంత్రాదికముకూడఁ గరణమే. ఇవ్విధమునఁ గారకము జ్ఞాపకము ననుభేదముచేతఁ గరణముకూడ రెండువిధములుగా నగును. ఇట్లు శాస్త్రాగమును, అగ్నియందునుచుటయును రెండుక్రియలు. అందుఁ దొలుతటిదానియందు యజమానుఁడు కర్తయగు వేల్చుటయంగనఁగాఁ బ్రజ్ఞోపమునందు యజమాననియుక్తుఁడగు నధ్వర్యువు కర్త. ప్రజ్ఞోపమునకు నధికరణ మగ్ని. ఈరీతి దేశకాలాదికముకూడ సర్వక్రియాసాధారణమయిన యధికరణమని యెఱుంగఁదగు. ఇట్టి క్రియాకారకాదివ్యవహారాదులు బ్రహ్మజ్ఞానకల్పితము లగుటంజేసి బ్రహ్మతత్త్వజ్ఞానమున బాధితములుకాఁగా బాధితానువృత్తిచేఁ గ్రియాకారకాదివ్యవహారాభాసము కనఁబడుచున్నను దగ్ధపటన్యాయమున ఫలము కల్గింపఁజాలదు. బ్రహ్మవేత్తకు

సర్వము బ్రహ్మముగనే తోఁచునుగాని యితరవిధముగాఁ గనఁ బడదు. ఇటీయుఁ బరమేశ్వరారాధనరూపమగు యజ్ఞాదికర్మము జ్ఞానహేతువగుట బంధకము కాఁజాలదు. కావున కర్మమే యగును. (౨౫) లోకమునఁ గొందఱు కర్మనిష్ఠులింద్రాదిదేవతల నుద్దేశించి చేయుయాగములనే చేయుచున్నారు. ఇతరులగు బ్రహ్మవేత్తలు బ్రహ్మాత్మైక్యము నెఱింగినట్టి కర్మసన్న్యాసులు నుపాధిసహితుఁ డగునాత్మ నుపాధిరహితశుద్ధస్వభావమున బ్రహ్మాగ్నియందు హోమము చేయుచున్నారు. ఉపాధులను వేఱుచేసి యాత్మయే బ్రహ్మమని యెఱుంగుచున్నారు. కర్మయజ్ఞమును ముందే చెప్పితిని. చిత్తశుద్ధిమూలమున దానికి ఫలభూతమగుజ్ఞానయజ్ఞము నిపుడు చెప్పితినని తెలియుము. ఇవన్నియు నధికారభేదమునఁ జేయబడుచుండును.

(౨౬) యోగులు కొందఱు శ్రోత్రాదీంద్రియనిగ్రహమనే యగ్నియందు హోమము చేయుచున్నారు. ఇంకఁ గొందఱు శబ్దాదివిషయములను ఇంద్రియములను నగ్నులయందు హోమముచేయుచున్నారు. కొంతేయా! ఇఁకఁ గొందఱనఁగాఁ బ్రత్యాహారపరులని యెఱుంగుము. ధారణధ్యానసమాధులను నీమూఁడు నేకవిషయమై సంయమాగ్నిశబ్దముచేఁ జెప్పఁబడును. అందు హృదయపుండరీకము లోనగుతావుల మనస్సు చాలకాల మునుచుట (నిలుపుట) ధారణ యనంబడు. ఒక్కతావున నిలుపఁబడు చిత్తముయొక్కభగవదాకారవృత్తి ప్రవాహ

హుతం, బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా. ౨౫. దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే, బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి. ౨౬. శ్రోత్రాదీనింద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి, శబ్దాదీన్ విష

మప్పుడప్పుడు ఇతరాకారవృత్తిచే వ్యవహితమైనది ధ్యానమనం బడును. ఇంచుకయైనను విజాతీయప్రత్యయముచే నవ్యవహిత మగు సజాతీయప్రత్యయప్రవాహము సమాధి. ఆసమాధి చిత్త భూమిభేదముచేత రెండువిధములుగ నగు. సంప్రజ్ఞాతము అసం ప్రజ్ఞాతము అని వానిపేరులు చిత్తమునకు భూమిక లయిదు గలవు. క్షిప్తమని, మూఢమని, విక్షిప్తమని, ఏకాగ్రమని, విరుద్ధమని వానిపేరులు క్షిప్తమనఁగా రాగద్వేషాదివశమువలన విషయములం దభినివేశముగలుగుట నిద్రాదికమునకు లోనై నది మూఢ మనంబడును. ఎల్లప్పుడు విషయాసక్తమయ్యు నొకప్పుడు ధ్యాననిష్ఠమగునది విక్షిప్త మనఁబడును. అందు క్షిప్తమూఢములకు సమాధి కవకాశమే లేదు. విక్షిప్తచిత్తము నందు నొకానొకకాలమందుఁ గలుగుసమాధి విక్షేపప్రాధాన్య మున యోగపక్షమునం జేరఁజాలదు. దీపము పెద్దగాలికిఁ జల్లా ఱినట్లు తనంతనే నశించును. ఇంక నేకాగ్రమనఁగా నేకవిష యకథారావృత్తికి సమర్థమై సత్త్వోద్రేకముచేఁ దమోగుణము నంగలుగు నిద్రాదిరూపమగులయము లేకపోవుటవలన నాత్మా కారమగువృత్తి యగుచున్నది. అది రజోగుణముచేఁ గలుగు చాంచల్యరూపవిక్షేపము లేకపోవుటంజేసి యేకవిషయమే యగును. ఈరీతిగా సత్త్వము శుద్ధమైననే చిత్త మేకాగ్ర మగును. ఈభూమియందు సంప్రజ్ఞాతసమాధి యగును. ఆసమా ధియందు ధ్యేయాకారమగువృత్తికూడఁ బ్రకాశించును. దానింగూడ నిరోధించినపుడు నిరుద్ధమగుచిత్తము అసంప్రజ్ఞాత భూమియగును. ఇదియే తదాదిగా విరక్తుఁడై సమాధిఫలభూత సుఖముగూడ నాశింపనియోగికి దృఢభూమియై ధర్మమేఘుం

బనంబడును. ధారణాధ్యానసమాధులు సిద్ధించుటనై సర్వేం
ద్రియములను దత్తద్విషయములనుండి ప్రత్యాహరించుచున్నా
రని తాత్పర్యము. విషయములనుండి నిగ్రహింపఁబడినయిం
ద్రియములు చిత్తరూపములే యగుచున్నవి. దాన విక్షేపము
లేకపోవునుగాన చిత్తము ధారణాదికముచేయ సమర్థమగునని
యెఱుంగవలయును. ఇందుఁ బ్రత్యాహారము ధారణాధ్యాన
సమాధులు యోగాంగములు నాలుగు చెప్పఁబడినవి. ఇట్లు
సమాధ్యవస్థయందు సర్వేంద్రియవృత్తి నిరోధము యజ్ఞ
ముగాఁ జెప్పఁబడును. ఇప్పుడు సమాధినుండి లేచినపుడు రాగ
ద్వేషములులేక విషయభోగ మేదికలదో యదియు మఱొక
యజ్ఞముగా నెఱుంగఁదగును. విషయభోగసమయమందును
గృహస్థులు ఆసక్తిలేక యగ్నులని తలంపఁబడినయింద్రియముల
యందు హవిస్సుగా భావింపఁబడుశబ్దాదులను హోమముచేయు
చున్నారని అది జ్ఞానహేతువగుననియు నిందుఁగలసారము.

(౨౭) కొందఱు సమస్తేంద్రియకర్మములను ప్రాణకర్మము
లను వివేకజ్ఞానముచేతఁ బ్రజ్వలించునట్లు చేయంబడునాత్మ
సంయమయోగాగ్నియందు హోమముచేయుచున్నారు. ధ్యే
యవిషయమగుజ్ఞానముచేతఁ బ్రజ్వలితమగుదానియందు ధ్యే
యమును జక్కఁగా నెఱింగి దానియందు మనస్సును సంయ
మనముచేసి యాకర్మములనన్నింటి నుపరతినొందించుచున్నా
రని దీనిసారము. (౨౮) కుంతీనందనా! కొందఱు తీర్థాదుల

యానన్యే పీంద్రియాగ్నిషు జుహ్వతి. ౨౬. సర్వాణీంద్రియకర్మాణి ప్రాణ
కర్మాణిచాపరే, ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే. ౨౭. ద్రవ్య
యజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే, స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యత

యందు ద్రవ్యము వినియోగించుటయే యజ్ఞముగా భావించి దాని నాచరింతురు. కొందఱు కృచ్ఛ్రచాంద్రాయణాదితపస్సునే యజ్ఞముగా నాచరింతురు. మఱియును గొందఱు యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణాసమాధులనఁబడు నెనిమిదియంగములు గలయోగమునే యజ్ఞముగా నాచరింతురు. ఇఁకఁ గొందఱు విధివిహితప్రకారము వేదపారాయణముచేయుటయే యజ్ఞముగా నుపాసింతురు. మఱియు నొక్కఁకొందఱు శాస్త్రార్థపరిజ్ఞానమునే యజ్ఞముగా గ్రహించి దానినే యనుసరింతురు. ఇతరులు గొందఱు నిరంతరప్రయత్నముచేయువారలు దృఢమహావ్రతమునే యజ్ఞముగా నిశ్చయించి దాని నాచరింతురు. ఈయాఱును యజ్ఞము లనియే తలంపఁబడును. ద్రవ్యయజ్ఞము చేయువారనఁగాఁ బూర్తము దత్తము అనుపేరుగల స్మార్తకర్మములుచేయువారని యర్థము. తపోయజ్ఞు లనఁగాఁ గృచ్ఛ్రచాంద్రాయణాదికతపస్సే యజ్ఞమని నమ్మువారని యర్థము. యోగమనఁగాఁ జిత్తవృత్తినిరోధము. యోగాంగములగు నెనిమిదింటిలోఁ బ్రత్యాహారధారణాధ్యానసమాధులను మున్నే చెప్పితిని. యమనియమాసనములఁ బ్రపుడు చెప్పుచున్నాఁడను. యమము లనఁగా నహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము అని యైదుభేదములు. శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము అనుభేదములుగలవి నియమములు. స్థిరసుఖమైనది యాసనమనంబడును. ఆసనములు పద్మకస్వస్తికాది నామంబుల ననేకవిధములుగా నుండును. హింస యనఁగా

యస్సంస్థితవ్రతాః. ౩౦. అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథా

శాస్త్రవిహితము కాని ప్రాణివధము. అది కృతము, కారితము, అనుమోదితము అని మూఁడువిధములు గలదగును. ఇవ్విధమున నయథార్థభాషణము అవధ్యప్రాణిహింసాసంబంధియగు యథార్థభాషణము అనృతము శాస్త్రవిరుద్ధ మార్గంబునఁ బరులద్రవ్యము గ్రహించుట స్తేయము. అశాస్త్రీయమగు స్త్రీపురుషసంగమము మైథునము, శాస్త్రనిషిద్ధము కాని మార్గంబున దేహయాత్రకుఁ గావలసినంతకంటె నధికముగా భోగసాధనములగ్రహించుట పరిగ్రహము. వీని నివర్తింపఁజేయులక్షణములగునుపరమములు యమము లనంబడును. శౌచముకూడ రెండువిధములుగలది. బాహ్యమని, అభ్యంతరమని వాని పేరులు. జలమృత్తికాదులచే దేహమును గడుగుగుట బాహ్యశౌచము. మైత్రిముదితలోనగువానిచే మదము మానములోనగుచిత్తమలములఁ గడుగుగుట యాభ్యంతరశౌచ మనంబడును. సంతోషమనఁగా దొరకినభోగసాధనములకంటె నధికములు వలదనుచిత్తవృత్తియే. తపస్సనఁగా ఆకలిదప్పులు శీతోష్ణాదిద్వంద్వముల నోర్చుకొనుటయుఁ, గాష్ఠమౌనము, ఆకారమౌనము లోనగువ్రతంబులే యని యెఱుంగందగును. ఇంగితము చేతఁగుండ స్వాభిప్రాయమును దెలుపకుండుట కాష్ఠమౌన మనంబడును మాటలాడకుండుటమాత్రము ఆకారమౌన మనంబడును. అని మౌనభేదములు. మోక్షశాస్త్రాధ్యయనముగాని, ప్రణవజపముగాని స్వాధ్యాయ మనంబడును. ఈశ్వరప్రణిధాన మనఁగా సర్వకర్మములను బరమగురువగు నీశ్వరునియందు ఫలాపేక్షలేక యర్పించుట. ఇవి విధిరూపములని తెలియం

పరే, ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః. ఆ. అపరే ని.

దగును. ఇట్టి యమనియమాదుల నభ్యసించువారు యోగ యజ్ఞు లనంబడుదురు. న్యాయముచేత వేదార్థము నిశ్చయిం చుటయం దాసక్తులు జ్ఞానయజ్ఞు లనంబడుదురు. అతిదృఢము లగు వ్రతములుగలవారు వ్రతయజ్ఞు లను ఖ్యాతింగాంతురు. ఇట్టివారు పెక్కండ్రు గలరనియు నెఱుంగుము. వీరందఱు మోక్షమునొందఁ బ్రయత్నించువారలే.

(౨౯,౩౦) అర్జునా! ప్రాణాయామపరులై కొందఱు పూరకముచేయుచున్నారు.కొందఱు రేచకముచేయుచున్నారు. మఱికొందఱు ప్రాణాపానగతులను నిరోధించి కుంభకము నాచ రించుచున్న వారు. ఇంకఁగొందఱు నియతాహారమును గ్రహిం చుచు నొక్కొక్క వాయువును జయించి దానియం దితర వాయు వులను బ్రవేశపెట్టి జయించుచున్నారు. ఈయజ్ఞములు చేయు వారెల్లరు యజ్ఞకర్మానుష్ఠానముచేతఁ బాపక్షయము నొందు దురు.

(౩౧) ఈరీతిగా యజ్ఞముల నాచరించి యందు మిగిలిన కాలమునం దమృత మనుపేరుగలయన్నమును భుజించువారు క్రమముగా సనాతనమగు బ్రహ్మము నొందుదురు. అట్టివారికి సత్త్వశుద్ధిగలిగి జ్ఞానము ప్రాప్తింపఁగా నిత్యమగు బ్రహ్మము నొందుదురు. ఈయజ్ఞములలో నొకటియైన నాచరింపనివానికి సకలజంతుసామాన్యమునకు సహజమగు నీలోకముకూడ లేదు. ఇక శాస్త్రోక్తసాధనములచే సాధింపవలసిన పరలోకము

యతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి, సర్వేప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్ష పితకల్మషాః.౩౦.యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనం, నాయం.

లేనని విశేషించి చెప్పవలయునా. (3-5) ఈవిధమున ననేకవిధ యజ్ఞములు వేదమూలమునఁ దెలియఁబడియున్నవి. అవన్నియు గర్మజములే (కాయికవాచికమానసకర్మజనితములే) కాని యాత్మజములు గావు. నీవిట్లు ఇవి దేహాదివ్యాపారములే కాని నేను నిర్వ్యాపారుఁడనౌట నీయజ్ఞములు నావ్యాపారములు కావని యెఱుంగఁజాలుదువేని సంసారమునుండి ముక్తుఁడవగుదువు. అర్జునా! ఇవి నాబుద్ధిచేఁ గల్పించిచెప్పినట్లు భావింతువేమో వేదమునఁ జెప్పఁబడినవనియే నమ్ముము. దీనిచేత జ్ఞానయజ్ఞము త్తమోత్తమమని యెఱుంగఁదగు. దీని నెఱింగితివేని సంసారబంధములు నిన్నంటఁజాలవు. ఇట్లనుటచేఁ దక్కుంగల యజ్ఞములు నిష్ఫలములని కాదు. అవియు జ్ఞానసాధనములే యగు. వానిమూలమునఁ గలుగుజ్ఞానమునొంది పిదప నిట్లు చేయుదువేని ముక్తిదొరకునని గ్రహింపుము. (3-6) పరంతపా! అర్జునా! ద్రవ్యసాధ్యమగు యజ్ఞమునకంటె జ్ఞానయజ్ఞము త్తమోత్తమము. ఎందుల కందువేమో సకలకర్మములును జ్ఞానమునం దంతర్భావము నొందును. కావున జ్ఞానయజ్ఞమత్యుత్తమమగును. యజ్ఞములన్నియు సమానములని భావించినచోఁ గర్మమునకు జ్ఞానమునకుసామ్యము ప్రాప్తించును. కావుననే జ్ఞానయజ్ఞమత్యుత్తమమంటిని. జ్ఞానము కర్మమునకు సాధనము కాదు. కర్మముజ్ఞానమునకుసాధనమగును. కాఁబట్టి జ్ఞానమే ప్రధానమని

లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ. 31.ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణోముఖే, కర్మజాన్విద్ధితాన్ సర్వానేవం జ్ఞాత్వావిమోక్ష్యసే. 32.శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞ పరంతపపి సర్వం కర్మా

యెఱుంగుము. (3౪) ఈయత్యుత్తమజ్ఞాన మెట్లు పొందఁదగు నని యూహింతువేమో వినుము. సద్గురువులకడకుంబోయి వారికి నమస్కారముచేసి బంధమోక్షవిద్యావిద్యలస్వరూప మెట్టిదని సంశయములు తొలఁగునట్లు వారిం బ్రశ్నించి వారికి శుశ్రూషచేయుట లోనగునుపాయములతో నాజ్ఞానముం బడయుము. తత్త్వమును సాక్షాత్కారమున నెఱింగిన జ్ఞానులు నీకట్టిజ్ఞానము నుపదేశింతురు. జ్ఞానులనఁగాఁ బదవాక్యనాయాదులగుశాస్త్రములయందు నిష్ణాతులని యర్థము. పెక్కండ్రుజ్ఞానులకడ కరుగుమని యూహింపకుము. జ్ఞానులను బహువచనము మర్యాదను దెలుపునదియే. పూజ్యులవిషయమున బహువచనము సాంప్రదాయసిద్ధమని తెలిసికొనుము. (3౫) అట్టిజ్ఞానమును బడయుదువేని నీవు మరల నిట్లు మోహము నొందకుందువు. ఆజ్ఞానముచేతనే నీవు సర్వభూతములు నీప్రత్యగాత్మయందే యుండుటఁ దిలకింతువు.నాయందు నుండుటయుం జూతువు. శ్రమంపడి జ్ఞానము సంపాదించుకొనఁగా నగుఫల మిదియే యని యూహింపుము. (3౬) అర్జునా! లోకమునందుఁ బాపములుచేసినవా రెందఱో కలరు. నీవు వారందఱికంటె నెక్కుడుపాపములుచేసిన నవియున్నియు నీ కీజ్ఞానముచేతనే తుదముట్టి నశించునని నమ్ముము. నీ వంతటి పాపాత్ముఁడ వని నాభావముకాదు. జ్ఞానాగ్ని సర్వపాపేంధన

ఖలంపార్థ జ్ఞానే పరిసమాప్యతే. 33. "తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా, ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః. 3౪. యద్జ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాండవ,యేనభూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథోమయి. 3౫. అపిచేదసిపాపేభ్యస్సర్వేభ్యః పాపకృత్తమః,

ముల భస్మముచేయునని నీకుఁ దెలుపుటకై యిట్లుచెప్పితిని. దుస్తరపాపవారాశిని జ్ఞానస్ప్లవముచేతనే దాటవలయును. వేఱొకసాధనము దానికిఁ బనికిరాదు. కావున నీవు నట్టిజ్ఞానము నార్జించి తత్సహాయమున నీమోహావారాశిని దరింపవలయును. (౩౭) ఓయర్జునా! చక్కఁగా మండుచున్న యగ్ని దారువుల భస్మముగా నెట్లుచేయునో యట్లే జ్ఞానము సర్వకర్మములను నిర్బీజములుగాఁ జేయును. సముద్రమువలె నుండుపాపమును దాఁటవచ్చుంగాని దానిని నశింపఁజేయ శక్యమా యని భ్రాంతి నొందుదువేమోయనియే యీవిషయము నొక్కిచెప్పుచున్నాఁడను. (౩౮) పార్థా! జ్ఞానమువంటి పవిత్రవస్తువెందును లేదు. కాఁబట్టి కర్మయోగమును సమాధియోగమును జిరకాలము సాగించుటచేతఁ జిత్తశుద్ధినొంది యధికారియగు ముముక్షువు ఆజ్ఞానము నంతఃకరణమునందుఁ బొందుచున్నాఁడు. కావున జ్ఞాన ముత్తమోత్తమమని నిశ్చయింపుము. (౩౯) ఏకాంతంబున నేనిచే జ్ఞానప్రాప్తియగునో ఆయుపాయము నాలకింపుము శ్రద్ధగలవాఁడును, గురూపాసనము, శ్రవణము లోనగువాని యందుఁ బట్టుదలగలవాఁడును, ఇంద్రియనిగ్రహముగలవాఁడునునగు జ్ఞానము నొందుచున్నాఁడు. జ్ఞానమునొందినయెడల నచిరకాలమునందె ముక్తినొందును. శ్రద్ధయనఁగా గురువాక్యమునందును, వేదాంతవాక్యమునందును, ఇది యిట్లే సత్యమను

సర్వంజ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి. ౩౬. యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున, జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా. ౩౭. నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే, తత్స్వయంయోగసంసిద్ధః కాలేనాత్మని విందతి. ౩౮. శ్రద్ధావాఁ లభతే జ్ఞానం తత్పరస్సంయతేంద్రి

నాస్తిక్యబుద్ధి యని యర్థము. శ్రద్ధయుఁ, దత్పరత్వము, జితేం
ద్రియత్వము నను నీమూఁడునుగలవాఁడు జ్ఞానవంతుఁ డగు
నని భావము. ఈమూఁడింటిలో నేదియొయొక్కటియున్న,
జాలదా యనకుము. చాలదనియే నమ్ముము. దీపము వెలుఁగఁ
గనే యంధకారము పటాపంచలగునో యట్లే జ్ఞానము కలిగినం
తనే యజ్ఞానము తొలఁగిపోవును. శ్రద్ధాదిసంపత్తిచే జ్ఞానము
నొందుటకు ముందే కర్మయోగమే శుద్ధినిమిత్త మనుష్ఠింపఁదగి
నది. జ్ఞానము నొందినతర్వాతఁ బరార్థమయియేతప్ప నాచరింపఁ
దగిన దేదియు నుండదని యెఱుంగుము. లోకసంగ్రహార్థము
జ్ఞానియుఁ గర్మమునాచరింపవలయునని మున్నే తెల్పితినిగదా.
(౪౦) సంశయము పాపిష్ఠముగాన దాని నొందరాదని యెఱుం
గుము. అజ్ఞానియు, శ్రద్ధావిరహితుఁడును, సంశయాత్ముఁడును
నాశమొందుదురు. వారియందు సంశయాత్మునకెల్ల విషయము
లందును సంశయములుండుటవలన నిహలోకముగాని పరలో
కముగాని లేదు. ఎందును సుఖముకలుగఁబోవదని నిశ్చయిం
పును. అజ్ఞానియనఁగా శాస్త్రార్థయనముచేయనివాఁడు గావున
నాత్మజ్ఞానము లేనివాఁడని యర్థము. శ్రద్ధావిరహితుఁ డనఁగా,
గురువాక్య వేదాంతవాక్యముల యర్థమునం దిది యిట్లు కానే
కాదని విపరీతజ్ఞానరూపకమైన నాస్తిక్యబుద్ధిగలవాఁ డనియర్థము.
సంశయాత్ముఁడనఁగా ఇది యిట్లగునా కాదా యని యెల్ల విష
యములందును సంశయాక్రాంత చిత్తముకలవాఁడని యర్థము.
ఈమువ్వురిలో మొదటి యిరువ్వురకంటె మూఁడవవాఁడగు

యఃి, జ్ఞానం లబ్ధ్వా పరాంశాంతిమచిరేణాధిగచ్ఛతి. 3౯. అజ్ఞశ్చా
శ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి, నాయం లోకోఽస్తి నపరో నసుఖం

సంశయాత్ముఁడు పాపిష్ఠుఁడగును. అజ్ఞానకు నశ్రద్ధానునకుఁ బర లోకమునూత్రము లేదు. ఇహలోకమున భోజనాదిసుఖములు గలవు. మూఁడవవాని కవియును లేవు. (౪౧) ధనంజయా! జీవేశ్వరైకత్వజ్ఞానముచే సంశయము లెల్ల వీడినవాఁడగుచుఁ బరమార్థజ్ఞాననిష్ఠనొంది ధర్మాధర్మాఖ్యములగు సర్వకర్మములను సన్న్యసించి యించుకయైనను బ్రమాదము లేకయుండు పూరుషుని వాని దేహేంద్రియాదులు చేయుకర్మములు బంధింపవు. (౪౨) భారతా! ఆకారణమువలన నజ్ఞానజనితమయినదియు, హృదయమునఁ బాదుకొన్నదియునగు నీయాత్మవిషయక సంశయమును నేనుపదేశించిన యాత్మతత్త్వనిశ్చయరూప ఖడ్గముచే ఛేదించి యాత్మజ్ఞానమున కుపాయమగు విహితకర్మానుష్ఠానముచేయుము. యుద్ధముచేయ లెమ్ము.

జ్ఞానయోగ మనఁబడు నాల్గవయధ్యాయము సంపూర్ణము.

సుస్థిరమనీషులారా! ఇది భగవద్గీతాశాస్త్రమునందు నాల్గవయధ్యాయము. జ్ఞానయోగమని ప్రసిద్ధిగాంచినది. జ్ఞానకర్మసన్న్యసయోగ మనియు వాడఁబడును. భగవంతుఁడీ యోగమును నుపదేశించుటలోఁ గల సారమేమి? శ్రీహరి తాత్పర్యమేమి? అని విచారించుటుచితము. కర్మయోగమును జదివితిరి. ఇది జ్ఞానయోగము. కావున దీనినుండి తేలెడుసారాం

సంశయాత్మనః. ౪౦. యోగసన్న్యస్త కర్మాణం జ్ఞానసంఛిన్నసంశయం, ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ. ౪౧. తస్మాదజ్ఞానసంభూతం హృత్థ్సం జ్ఞానాసినాఽత్మనః, ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత. ౪౨.

జ్ఞానయోగోనామ చతుర్థోఽధ్యాయః.

శమేమని చర్చించుట మంచికార్యము. జ్ఞానులు కర్మసన్న్యాసులను ప్రథ గలదు కదా. అనఁగా జ్ఞానులు కర్మము నాచరింప నవసరములేదని కొంద ఱూహింతురు. అది న్యాయమా. ఆయూహ కీయోగమున నవకాశ మిసుమంతయేని కలదా యనునదియే ప్రథానము. శ్రీహరి తాను బరమేశ్వరుండయ్యు నర్జునునకుఁ దొలుత సాంఖ్యయోగము నుపదేశించి పిదప గర్మయోగమును దెలిపి ఆవల జ్ఞానయోగము నుపదేశించుటం జేసి నిశ్రేణికాన్యాయము ననుసరించి యొకదానికన్న వేఱొక్కటి మిన్నయని యెన్నఁదగునని కొందఱు పండితమ్మన్యులూహింతురు. కాని యది కేవలము పొరపాటు. సకలకర్మములనుమాని జ్ఞానివి కమ్మనియే యుపదేశించినచో నీయధ్యాయాంతమున

"యోగమాతిష్ఠోత్తిష్ఠభారత."

అని యుపదేశించుట సర్వథా యసంగత మనక తప్పదు. జ్ఞానయోగమును దెలిపి కర్మముల నొనరింపుము. యుద్ధము చేయ లెమ్మని హెచ్చరించు టుచితమని తలంచువా రున్మత్తులు కాకుందురా. యుద్ధముచేయుట కనునర్థ మిచ్చుపద మిందులేదు గాన నందులకుఁ బ్రయత్నింపుమని భగవంతుఁ డుపదేశించెనని యెట్లు నిశ్చయింపఁదగునని కొంద ఱనవచ్చును. కాని గీతాశాస్త్రమునంతయు నుపదేశించి యాయర్జునునిచే భగవంతుఁడు చేయించినపనియేమి ? యుద్ధమేకదా. కావున సహజకర్మము నొనరింపుము. క్షత్రియజాత్యుచితమగు యుద్ధముచేయ సిద్ధపడుమని హరి యాజ్ఞాపించినట్లే నిశ్చయింప నవకాశముకలదు. కావున జ్ఞానయోగము నేటి కుపదేశించె నని మనము తర్కింప వలసియున్నది.

తొలుదొలుత శ్రీకృష్ణపరమాత్మ జ్ఞానయోగము నారంభించుచు నర్జునా! యీకర్మయోగము నేను కల్పించినది కాదు. సృష్ట్యాదిని నేనే భానున కుపదేశించితిని. ఆసూర్యుడు మనువునకుఁ దెలిపెను. ఆతఁ డిక్ష్వాకువునకుఁ దేటపఱిచెను. ఇట్లు పరంపరాప్రాప్తమగు దీనిని రాజర్షు లెఱుంగుదురు. అట్టి సనాతనమగు నీకర్మయోగము చాలకాలముక్రిందటనే నశించినది. ఆవిషయమే యిపుడు నీ కుపదేశింపుచున్నాఁడ ననియె. కర్మ మనాదియని యెఱుంగు మను భావమునే తెలిపెను. రాజర్షు లెఱుంగుదురనుచో నొకవిశేషము కలదు. ఈగీతా శాస్త్రోపదిష్టమార్గము రాజులకే. అందును రాజర్షులకే. అనఁగా వారికిత్యంతోపయుక్తమనియు నితరజాతులకుఁగూడ గ్రాహ్యమగుంగాని ముఖ్యముకాదనియుఁ గొందఱు వాదింతురు. అది యించుమించుగా నాస్తికులవాదనువంటి దగు ననవలయును. భగవదుపదేశము సర్వప్రాణుల కుపయుక్తము కావలయును గదా. అట్లు తెలుపు టెటికనఁగా నీమార్గ మనాదియని యెఱుంగఁదగుననియు నీకంటె జ్ఞానధనులగు పెద్దలందఱు దీని నవలంబించిరనియుఁ దెలుపుటకే యని యెఱుంగఁదగు. నీ వల్పజ్ఞుఁడవు. నీ విట్టిసనాతనమార్గము నెడుఱొక్కునట కధికారి వగుదువా యని హెచ్చరించుటకే కదా? నీవు నాకు భక్తుఁడవు నగుదువు. కావున నీమేలుగోరి యీకర్మయోగముం దెలిపితి ననియే దీనిసారము. ఈమార్గమును వదలిన నీకు వేఱుత్రోవ మేలుగల్గించునది లేదని రహస్యము. ఈసనాతనమార్గము నాశ్రేపింప నీవెంతటివాఁడ వనునది పరమార్థము. ఈకర్మయోగము రహస్యము. ఉత్తమము నగును. అనఁగా నెల్లరకుఁ దెలుపఁద

గఁపుఁయోగ్యుఁడగు శిష్యునకే యుపదేశింపవలయునని శ్రీహరి భావసారము. నాస్తికుల కుపదేశించినను లాభములేదనియుఁ గావున శ్రద్ధాభక్తులుగల వారలకే యుపదేశింపఁ దగుననియు మన మీభాగమునుండి గ్రహింపవలయును. గురువాక్యములందును శాస్త్రమునందును విశ్వాసములేనివాఁడు నాస్తికతుల్యుఁడగును. అట్టివాని కేమాత్ర మీయోగము నుపదేశింపరాదు అనియే శ్రీహరి భావమనుట సత్యము.

ఇట్లుపలుకఁగా నర్జునుఁడు చిత్ర మిది యని భావించెను. కర్మయోగమునందే శ్రీహరి నేను జేయఁదగిన కర్మములుగాని పొందఁదగిన ఫలములుగాని లేవనియు లోకసంగ్రహార్థమే చేయుచున్నాననియుఁ దెలిపి తాను భగవంతుఁడననియుఁ దేట పఱిచెను. కాని యర్జునున కాసమయమున నజ్ఞాన మావరించి యుండుటంబట్టియు బహుసంశయాకులచిత్తుఁడగుటంబట్టియు నీయోగము నుపదేశించినపద్ధతి విని శ్రీకృష్ణా ! సూర్యుఁడు నీకంటె ముందు జన్మించినవాఁడుకదా. తరువాత నెంత కాలమునకో పుట్టిన నీ వెట్లాసూర్యున కుపదేశించితివని ప్రశ్నించెను దీనింబట్టియే యర్జునునకు సంపూర్ణజ్ఞానము లేదనియు, సాంఖ్య కర్మయోగముల నుపదేశింపఁగా వానియందు దృఢవిశ్వాసము కలుగక యేమిచేయుటకుఁ దోఁపకయున్న వాఁడనియుఁ దేటపడియొడిని. కాఁబట్టియే యాతనిమనస్సునఁ గర్మయోగ సిద్ధాంతము చక్కఁగాఁ బాదుకొని తనకృత్యము నొనరింపఁ బూనునట్లు చేయవలయునని హరి తలంచి కర్మసిద్ధాంతసారము మనస్సునకుఁ బట్టుటకే యీజ్ఞానయోగము నుపదేశించెననియు నింకను గలసందియములఁ దీర్పఁ దక్కినవిషయముల నుపదే

శించెననియుఁ దోఁచెడిని. శ్రీకృష్ణు నభిప్రాయ మర్జునునిమూల మున నీరణయజ్ఞము సాగునట్లు చేయవలయుననియేకదా. దానికై జ్ఞానయోగమును దెలిపి సన్న్యాసియగునట్లు చేయఁ బూనునా యనియు బుద్ధిమంతు లూహింపవలంతులే. జ్ఞానము పాదుకొనినఁగాని తాను గర్త నన్నయహంకారము తొలఁగ దనియుఁ దాను నిమిత్తమాత్ర మే యనుభావము పాదుకొన దనియు హరితాత్పర్యము. కావుననే యీజ్ఞానయోగము నుపదేశించెను. దీనిచే నర్జునునకుం గల్గినలాభ మేమి? అనునది యే యిటఁ జేయఁదగు ప్రశ్నము.

భగవంతుఁ డాయర్జునుని ప్రశ్నము విని యోహో! యింకను వీని కీభ్రాంతివదలలేదని తలంచి యాతనిమూల మునఁ బామరులకెల్లఁ దనయపారతత్త్వమును దెలుపఁబూని యిట్లనియె. నేను బుట్టుక లేనివాఁడనైనను సకలభూతముల కధిపతినైనను నాయిచ్ఛాశక్తి నాశ్రయించి పుట్టుచుందును. పుట్టుక కేమిఫలమందువేమో ధర్మగ్లాని యేకాలమున సంభవించునో యప్పుడొకయవతార మెత్తుదును. అధర్మనాశనపూర్వకధర్మస్థాపనమే నాయవతారఫలమని యెఱుంగుము. వేఱుఫల మునుగోరి కాదనియుఁ దెలిసికొనుము. కొంతేయా! దివ్యము లనఁగాఁ బరమపావనములగు నాజన్మకర్మములతత్త్వ మెఱింగి నవాఁ డీదేహమును వదలినపిదప సురల జన్మింపఁ డనియె. అనఁగా భగవంతుఁ డేల యవతరించును? దాన నామహానీయు నకుఁ గలుగు ఫలమేమి? అని యోజించి ధర్మమును గాపాడుటకు నధర్మము నడంచుటకుఁ గదా యని తెలిసికొని ధర్మరక్షణమే భగవత్ప్రీతికరము. దాని నాచరించుట ప్రతిప్రాణికి విధి.

దాన నాపరమేశ్వరుఁడు తృప్తుఁడగునని నిశ్చయించి తనధర్మమును దాఁజేయఁబూనవలయుననియే దీనిసారము. అర్జునునకీభావము తోఁచిన యుద్ధము చేయుననియేకదా శ్రీహరి యీమాటను జెప్పెను. ఏకర్మములు నన్నంటవు. నాకుఁ గర్మఫలమునందు వాంఛలేదు. అనియెవఁ డెఱుంగునో యతనికిఁ గర్మబంధము తొలఁగునను హరివాక్యమున కర్థమేమి? అసక్తుఁడై కర్మముల నాచరింపవలయుననియు దాన నొదవుఫలములను గోరరాదనియుఁ గదా. ఇంతియగాక యర్జునా ముక్తిని గోరు పూర్వులుకూడ నీకర్మముల నాచరించిరి. ఎప్పటినుండియో యీకర్మ మాచరింపబడుచునే యున్నది. వారెల్ల నీకంటె నుత్కృష్టులు. నీవును వారిమార్గము ననుసరింపుము. దాన మేలుకలుగునని హరిచెప్పినవాక్యములను జక్కగా మన మనుచేయవలయును. అప్పు డీగీతాశాస్త్ర మెందుల కుపదేశించెనో బోధపడును.

కర్మమార్గ మెఱుంగఁదరముకాదు. కాని కర్మమునందకర్మమును, అకర్మమునందుఁ గర్మము నెవఁడు చూచుచున్నాఁడో వాఁడే. మనుష్యులలో బుద్ధిమంతుఁడగును. సమస్తకర్మములుచేసినవాఁడే వాఁడు యోగియే. ఎవ్వనిసంకల్పములు కామసంకల్పములేనివో జ్ఞానాగ్నిచే గర్మములను దహించినవానినే పండితుఁడని తత్త్వవేత్తలు పలుకుదురు. అను శ్రీహరి యుపదేశమునఁ గలభావ మూహింపుఁడు. పార్థుఁ డీవఱకు నన్నీఘోరకర్మమును జేయుమని యేల నియోగించెదవని ప్రశ్నించెను. ఆప్రశ్నమునకే పెక్కుసారులు పెక్కురీతుల సమాధానము చెప్పఁబడినది. అనఁగాఁ దాను జేయుకర్మము

నందుఁ గర్తృత్వము నారోపించుకొనరాదనియు భగవదాజ్ఞ యని కర్మమును జేయుచు నుండవలయుననియు దానిచేఁ దత్ఫలమునందు వాంఛ పొడమకుండునని యు నిట్టివాఁడొనరించుకర్మము సత్కర్మముగనే యుండునని యు దాని నితరులు కూడ నాచరింతురనియుఁ తన్మూలమున సత్కర్మము వృద్ధిగాంచునని యు నట్టితఱి నధర్మము తలయెత్తకుండ నడంగునని యు భగవంతు నభిప్రాయమని యూహింపవలసినవిషయము. యజ్ఞములను వర్ణించుచు నన్నింటికంటె జ్ఞానయజ్ఞ ముత్తమోత్తమమని శ్రీహరి యాదేశించెను. జ్ఞానమున సర్వకర్మములు విలీనములగునుగాన నది యుత్తమము కాకుండునా.

ఈరీతిగా నీయోగము తెలుపఁబడినది. కర్మము చేయకయుండరాదు. తత్ఫలమును గోరరాదు. కర్తృత్వము నారోపించుకొనరాదు. ధర్మమనుబుద్ధి నాశ్రయించి కర్మమును జేయుచుండవలయును. అల్పజ్ఞానమునఁ గర్మతత్త్వ మెఱుంగఁదరమని పలుకరాదు. అదియంతవారికే దురూహము. తెలిసినట్లు నటింపరాదు. అది దుర్గతికి మూలము. పెద్దల నాశ్రయించి శాస్త్రములను బరిశీలించి కర్మతత్త్వము నెఱుంగవలయును. కర్మము జ్ఞానసాధనము. దానిమానిన జ్ఞానము వేఱుమార్గమున నలవడదు. అలవడుననుట కల్ల. కర్మము అకర్మము, వికర్మమునువాని నెఱింగి చేయవలయును. సర్వకర్మములు బ్రహ్మార్పణమనుబుద్ధితోఁ జేయవలయును. ఆతఁడు పరిశుద్ధుఁడనఁబడును. అనువిషయములే యిందు గ్రహింపఁదగినవి. ఈపద్ధతి నీజ్ఞానయోగము నుపదేశించి శ్రీకృష్ణపరమాత్మ యర్జునుని మదిఁగల సంశయములఁ గొన్నింటిని దీర్చెను. కాని యర్జునునకు మఱి

కొన్నిశంకలు గలిగెను. ఐనను గర్మసిద్ధాంతతత్త్వము రవంత తెలియఁనయ్యెను. కావున నే చేయఁబోవు ప్రశ్నములు విలక్షణములుగనున్నయవి. వానిం బరికింతము. దానికై ప్రయత్నింతము.

ఐదవ అధ్యాయము.

కర్మసన్న్యాసయోగము.

భగవంతునియుపదేశమును విని యర్జునుఁ డిట్లు మరలఁ బ్రశ్నించెను. (అజ్ఞానసంభూత మగుసంశయమును జ్ఞానరూప ఖడ్గముచే ఛేదించి కర్మయోగము నాశ్రయింపు మనుహరి వాక్యమునందుఁ గలపూర్వాపరవిరోధము గలుగుటయే యతని ప్రశ్నమున కవకాశము.) శ్రీకృష్ణా! కర్మసన్న్యాసము చేయు మనియుఁ గర్మానుష్ఠానము చేయుమా యనియుఁ జెప్పుచున్నావు కదా. ఈరెండు నొక్కకాలమున నొక్కఁడుచేయ శక్యమ గునా. కాదుకదా. అట్లు కావున నీరెండింటిలో నా కేదిశ్రేయ మో దానిని జక్కఁగా నిశ్చయించి నాకుఁజెప్పుము. విరుద్ధ స్వభావములగు రెండు నొకఁడొనరింప నొక్కకాలమున శక్య ముకాదు కావున నీభావమేమో తెలియక యడుగుచున్నాఁడను. దానిసిద్ధాంతమంతయు నాకుఁ దెలియఁజేయ వలనుపడ కున్నను నాకీరెండింటిలో నేది శ్రేయస్కరమో దాని నాలో చించి వచింపుము. ఆరీతిగా నాచరించి కృతార్థుఁడ నయ్యెదను. (౨) అర్జునునిసంశయము నెఱిఁగి శ్రీకృష్ణపరమాత్మ యిట్లు బదులుచెప్పెను. కర్మసన్న్యాసము కర్మయోగము నీరెండును

కర్మసన్న్యాసయోగః.

సన్న్యాసఃకర్మణాంకృష్ణ పునర్యోగంచ శంససి, యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్. ౧. సన్న్యాసఃకర్మయోగశ్చనిఃశ్రే

జ్ఞానోత్పత్తిహేతువులగుట మోక్షము నొసంగునవియే యగును అట్లయినను వానిరెండింటిలోఁ గర్మసన్న్యాసము కంటెఁ గర్మయోగమే యుత్తమమని యెఱుంగుము. అర్జునా! వేదాంతవేద్యమగు నాత్మతత్త్వము నెఱింగినవానికిఁగా గర్మయోగము నేను జెప్పలేదు. అట్లు చెప్పియుండినయెడలఁ బూర్వోక్తకర్మసన్న్యాసముతోటి విరోధము సిద్ధించును. నా భావ మేమనఁగా దేహాత్మాభిమానివగు నీకు బంధువధాది నిమిత్తమగుశోకమోహాదు లేవిగలవో వానిచేఁగలిగిన యీసంశయమును దేహాత్మవివేకజ్ఞానఖడ్గముచేత భేదించి పరమాత్మజ్ఞానోపాయమగు కర్మయోగము నాశ్రయింపుమనియే. కర్మయోగము చిత్తశుద్ధికరమగుట నది లభించినవానికి నాత్మతత్త్వజ్ఞానము కలిగినపిదప దానిపరిపాకముకొఱకు జ్ఞాననిష్ఠాంగముగా సన్న్యాసమును మున్ను వివరించితిని. కావున సంగప్రధానములను వికల్పము సంభవింపమి సన్న్యాసమును కర్మయోగమును నీరెండును భూమి కాభేదము ననుసరించి నిశ్శ్రేయసమును సాధించుచున్నవి. ఐనను వానియందుఁ గర్మసన్న్యాసమునకంటెఁ గర్మయోగ ముత్తమ మగుచున్నది. (3) కర్మసన్న్యాసి కంటెఁ గర్మయోగి యేల యుత్కృష్టుఁడందువేమో వినుము. దుఃఖమును ద్వేషము, సుఖమునందుఁ గాంక్షయు లేని వాఁడయి కర్మయోగము ననుష్ఠించువాఁడు నిత్యసన్న్యాసి యనఁబడును కారణమేమనఁగా రాగద్వేషాదిద్వంద్వములు

యసకరావుభౌ, తయోస్తు కర్మసన్న్యాసాత్కర్మయోగో విశిష్యతే. 2. జ్ఞేయస్సనిత్యసన్న్యాసీ యోనద్వేష్టి నకాంక్షతి, నిర్ద్వంద్వోహి మహాబాహో సుఖం బంధాత్ప్రముచ్యతే. 3. సాంఖ్యయోగౌ పృథగ్బాలాఃప్రవదంతిన

విడిచినవాఁడు సుఖముగా సంసారబంధమునుండి విముక్తుఁడయి ముక్తినొందును. బంధమనఁగా నంతఃకరణదోషరూప మగుజ్ఞాన ప్రతిబంధమనియు గ్రహింపుము. (ర) అర్జునా! కర్మ సన్న్యాసరూప మగుసాంఖ్యమున గర్మయోగమును భిన్నఫల ములు గలవానినిగా నజ్ఞానులు చెప్పుదురు. పండితులుమాత్ర ము రెండింటికిని మోక్ష మొక్కటియే ఫలమని పలుకుదురు. ఎందుకనఁగా నీరెండింటిలో నేదైన నొక్కటి చక్కఁగా ననుష్ఠించినను రెండింటఫలమునుగూడఁ బొందుచున్నాఁడు అనఁగా గర్మయోగమును జక్కఁగా ననుష్ఠించి శుద్ధచిత్తుఁడై జ్ఞాన మూలమున రెండింటిఫలమగు మోక్షమును బొందుచున్నాఁడు. కర్మసన్న్యాసమును జక్కఁగా ననుష్ఠించినవాఁడు తాను మున్ననుష్ఠించినకర్మయోగమునకుఁ బరంపరాఫలమగు జ్ఞానమూల మున రెండింటిఫలమగు మోక్షమును బొందుచున్నాఁడు. కావున నివిరెండును విరుద్ధఫలములుగావని గ్రహింపవల యును. (శి) జ్ఞాననిష్ఠగలకర్మసన్న్యాసు లే మోక్షమును బొందుదురో ఫలాభిసంధిలేక కర్మము ననుష్ఠించుకర్మయోగులుకూడఁ బరమార్థజ్ఞానమార్గమున నామోక్షమును బొందుదురు. కావున సాంఖ్యము కర్మయోగము నొక్కఫలమే కలవని యెవ్వరందురో వారు చక్కనిత త్త్వవేత్త లనఁబడుదురు. అనఁగా నెట్టివారికి సన్న్యాసపూర్వకజ్ఞాననిష్ఠ కనఁబడుచున్నదో, వారి కాహేతువుచేతనే ప్రాగ్జన్మములయందు బరమేశ్వరార్పితకర్మ నిష్ఠ యుండియుండునని యూహింపఁబడుచున్నది. ఎవ్వరికిఁ

పండితాః, ఏకమప్యాస్థితస్సమ్యగుభయోర్విందతేఫలం. ౙ. యత్సాంఖ్యైఃప్రాప్యతే స్థానం తద్యోగైరపిగమ్యతే,ఏవంసాంఖ్యంచయోగంచయఃపశ్యతి

బరమేశ్వరార్పితకర్మనిష్ఠ కనఁబడుచున్నదో వారి కాహేతువు కలుగఁబోవుసన్న్యాసపూర్వకజ్ఞాననిష్ఠ యనుమానింపఁబడు చున్నది.అజ్ఞుఁడగు ముముక్షు వంతఃకరణశుద్ధికొఱకు మొదటఁ గర్మయోగము ననుష్ఠింపవలయును. అంతియకాని కర్మసన్న్యాస ము ననుష్ఠింపఁగూడదు. ఆసన్న్యాసము తీవ్రవైరాగ్యము గలుగునపుడు తనయంతనే కాఁగలదు (౬) మహాబాహూ! ఓయర్జునా! కర్మయోగమే లేనియెడలఁ బరమార్థసన్న్యాసము నొందుట యశక్యము. పరమేశ్వరార్పణబుద్ధితో ఫలాపేక్ష లేక కర్మయోగము ననుష్ఠించుచు నీశ్వరాకారమును మననము చేయుచుండుపురుషుఁడు పరమాత్మజ్ఞాననిష్ఠారూపమయి యొప్పుచున్న పరమార్థసన్న్యాసమును ద్వరగాఁ బొందఁగలఁడు. సన్న్యాసము జ్ఞాననిష్ఠాహేతువు కావున నపరిశుద్ధచిత్తుఁడు గూడఁ గర్మసన్న్యాసమును దొలుదొల్తనే యేల చేయఁగూడదు? అది ముఖ్యముకదా. అని ప్రశ్నింతువేమో యనియే యీ విషయము చెప్పుచున్నాఁడను. కావునఁ గర్మయోగికిఁ గూడ నంతసునందుఁ గర్మసన్న్యాసముచేతనే జ్ఞాననిష్ఠ యావశ్యకము. అందువలననే కదా చిత్తశుద్ధికలుగుటకుఁ గర్మయోగమే తొలు తఁ గర్మసన్న్యాసమునకంటె నుత్తమమగునని నుండే చెప్పితిని. (౭) కౌంతేయా! ముముక్షువగుపురుషుఁడు కర్మయోగ మునఁ బ్రవర్తించుచునుండి యద్ధానిమూలము పరిశుద్ధాంతఃకరణుఁడై దేహేంద్రియములఁ దనవశమున నుండునట్లుచేసి కొని సర్వభూతములకును దానే యాత్మయను చక్కని

సపశ్యతి. ౫. సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తు మయోగతః, యోగ యుక్తో మునిర్బ్రహ్మ నచిరేణాధిగచ్ఛతి. ౬. యోగయుక్తో విశుద్ధాత్మా విజి

జ్ఞానముగలిగి యట్టిజ్ఞాన నిష్ఠయందు వర్తించుచు లోకసంగ్ర హముకొఱకుఁ గర్మముచేయుచున్నను వాని నాకర్మములు బంధింపఁజాలవు. కర్మము బంధహేతువు కావున యోగయు క్తుఁడు ముక్తినొందు నన్న యుపదేశము సరిపడకుండునని శంకింతువేమో యని యూహించియే పరమేశ్వరార్పణము ఫలాభిసంధిరహితము లోనగు గుణములతోఁ గూడినశాస్త్రీయ కర్మము యోగమని చెప్పితిని. పరిశుద్ధాంతఃకరణముగలవాని నిగాఁ జేసినకర్మ మాతనికి బంధకము కాదని గ్రహింపుము.(౮-౯) పరమార్థపరిశీయగు పురుషుఁడు తాఁ జూచునపుడుకాని విను నపుడుగాని స్పృశించునపుడుకాని మూర్కొనునపుడుగాని భుజించునపుడుగాని నడచునపుడుగాని నిద్రించునపుడుకాని శ్వాసమును విడుచునపుడుగాని మాటాడునపుడుగాని విస ర్జించునపుడుగాని గ్రహించునపుడుగాని కన్నులు దెఱచునపు డుగాని వానిని మూయునపుడుగాని యాయాయింద్రియ ములు తమతమవిషయము(కార్యము)లయందుఁ బ్రవర్తించుచు న్నవి. కాని తాఁ నించుకయు నేకార్యమును జేయలేదని సమా హితచిత్తుఁడై యెఱింగియున్నాఁడు. అర్జునా! పాదములకు గమ నము, వాక్కునకుఁ బ్రలాపము, పాయూపస్థలకు విసర్గము, హస్త ములకు గ్రహణము, కాబట్టి కర్మేంద్రియములకు నైదింటికి వ్యా పారములని యెఱుంగవలయు. ఏకారణమువలన సర్వవ్యాపార ములయందును దాన కర్త యని చూచుచున్నాఁడో యాకా

తాత్మా బిలేంద్రియాః, సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి నలిప్యతే. ౭. నైవకించిత్కరోమీతి యుక్తోమన్యేత తత్త్వవిత్, పశ్యన్‌శృణ్వన్ స్పృ శన్‌జిఘ్రన్నశ్నన్‌గచ్ఛన్ స్వపన్‌శ్వసన్. ౮. ప్రలపన్ విసృజన్‌గృహ్ణ

రణమువలననే కర్మము నాచరించుచున్నను బంధింపఁబడఁడని చెప్పితిని (౧౦) తత్త్వము నెఱుంగనివాఁడైనను గర్మయోగమునఁ బ్రవర్తించి (అనుష్ఠానముచేయుచు) తాఁ జేయుచుండు కర్మముల నీశ్వరునకు సమర్పించి యేఫలములను గోరక సర్వ కర్మముల విధివిహితముగా నాచరించునో వాఁడు కర్మముచే యుచున్నను దామరాకు జలములనున్నను దత్సంబంధములేని యట్లు (వాని నంటనట్లు) వాని నంటఁడని యెఱుంగందగు. అవిద్వాంసుఁడు కర్తృత్వాభిమానము కలవాఁడగుటంజేసి బద్ధుఁడే యగునుగదా. ఎట్లీక నతనికిఁ గర్మసన్న్యాసపూర్వ కజ్ఞాననిష్ఠ సిద్ధించునని సంశయింతువని యెఱింగియే యీవి షయ ముపదేశించితిని. లోకమునం దెట్టివారికిఁ దాను జేయు చున్నానను నభిమానముకలదో యట్టివానికిఁ గర్మలేపము దుర్నివారము. ఆతనికిఁ జిత్తశుద్ధిలేదు కావునఁ గర్మసన్న్యాస ము సిద్ధింపదు. కాబట్టి యట్టివానికి దుస్తరసంకటము సంభవించు ననుశంకను వదలుము. (౧౧) మమత్వబుద్ధి వదలి పెట్టి దేహముచేతను, మనస్సుచేతను, బుద్ధిచేతను, నింద్రియములచేతను గర్మయోగనిష్ఠులు ఫలాసక్తిలేక సత్త్వశుద్ధిలభించు నొఱకు గర్మము నాచరించుచున్నారు.ఆకారణమువలననే యట్లు చేయుకర్మమునకు సత్త్వశుద్ధియే ఫలమనియు నిశ్చయింపం దగును. దీనిచేతఁ గర్మము బంధహేతువు కాకుండుటయే

న్ను న్మిషన్ను మిషన్నపి, ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతిధారయన్. ౯. బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగంత్యక్త్వా కరోతియః, లిప్యతే నసపాపేన పద్మపత్ర మివాంభసా. ౧౦. కాయేన మనసాబుద్ధ్యా కేవలై రింద్రియైరపి, యోగినః కర్మకుర్వంతి సంగం త్యక్త్వాఽత్మశుద్ధయే. ౧౧. యుక్తఃకర్మ ఫలం

గాక మోక్షహేతువు కూడ నగునని నిశ్చయింపుము. ఇదియే సదాచారము. (౧౨)భగవత్ప్రీత్యర్థము కర్మ మాచరించుచున్నాఁడనుగాని నాకొఱకుఁ గాదనునిశ్చయముకలవాఁడై ఫలాభిసంధిమాని కర్మముచేయుటవలన సత్త్వశుద్ధి జ్ఞానప్రాప్తి సర్వకర్మసన్న్యాసపూర్వకముగా జ్ఞాననిష్ఠనొంది ముక్తినొందును. అట్టినిశ్చయము లేనివాఁడుమాత్రము కామము తన్ను బురికొలుపఁగా ఫలాభిసంధిగలిగి బద్ధుఁడగును. కర్తృత్వాభిమానము సమానముగాఁ గలయిర్వురలో నొకఁడు ముక్తుఁడగునని యొక్కఁడు బద్ధుఁడగునని చెప్పుటచేత నిట్టివైషమ్యమున కేమికారణమని శంకనొందకుము. భేదము దేన నని నాచెప్పినదానియందు వెఱకుము. చక్కఁగా బోధమగును. (౧౩) ఇంద్రియనిగ్రహము గలదేహి సకలకర్మములను వివేకబుద్ధిచేత (కర్మాధికమునం దకర్మదృష్టిచేత) సన్న్యసించి తొమ్మిది ద్వారములుగలిగి తాఁ బ్రభువుగాఁ గలదగుచు నింద్రియాదిపౌరులతోఁగూడి పురమువలె నున్నదేహమునందుఁ దాఁజేయకయు నింద్రియాదులచేతఁ జేయింపకయు బాహ్యాపేక్ష లేవియు లేకయు నుండువాఁడగుట సుఖముగా నున్నాఁడు. కుంతీనందనా! చిత్తశుద్ధిలేనివానికిఁ గేవలసన్న్యాసముకంటెఁ గర్మయోగమే సముచితమని చెప్పియుంటిని. ఇపుడు చిత్తశుద్ధి గలవానికి సర్వకర్మసన్న్యాసమే శ్రేయంబని చెప్పితినని గ్రహింపుము. ఈ రెండువిషయములకు విరోధము కలదని శంకింపకుము. సకలకర్మము లనఁగా నిత్యనైమిత్తికకామ్యప్రతిషిద్ధ

త్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీం, అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే.
౧౩. సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ, నవద్వారే పురేదేహీ నైవ

కర్మములని యర్థము. ద్వారములు తొమ్మిదనఁగా శ్రోత్రములు రెండు. నేత్రములు రెండు. నాసికలు రెండు. వాక్కొక్కటి. అను శిరస్సునఁగలయింద్రియము లేదు. అధఃకాయమునందు పాయూపస్థలు రెండు. కలిసి తొమ్మిదిద్వారము లగును. దేహియనఁగా నితరగృహమునందుఁ బరునివలె నాదేహమును గారవించినను బరిభవించినను హర్షవిషాదములనొందక అహంకార మమకారములు వదలియుండువాఁడని యర్థము. దేహాభిన్నుఁడు ఆత్మ యని యెఱిఁగినవాఁడు దీనిచేఁ జిత్తశుద్ధిగూన్యునకు సన్న్యాసముకంటెఁ గర్మయోగ ముత్తమంబని విస్తరింపఁబడిన దనియుఁ జిత్తశుద్ధిగలవానికిఁ గర్మసన్న్యాసమే శ్రేష్ఠమనియు సారమని తలంపుము. (౧౪) పరమేశ్వరుఁ డెవ్వరిచేత నేమియుఁ జేయింపఁడు. తాఁజేయఁడు. చేసిన కర్మములకు ఫలముల నిచ్చువాఁడును గాఁడు. అవిద్యాలక్షణ మగుప్రకృతియే సర్వకార్యములను జేయించుచున్నది. ఆత్మకుఁ గర్తృత్వకారయితృత్వములు స్వగతములుగానే యుండి కర్మసన్న్యాసము చేయఁగానవిలేకపోవునా, లేక యాకాశమునందుఁ దలమలినత్వాదులం బోలి వస్తువృత్తిచేతనే కర్తృత్వము కారయితృత్వము ననునివిలేకపోవునా యని సందేహింతువేమో యని యీవిషయము నుపదేశించితిని. అనాద్యవిద్యాకామవశమువలనఁ బ్రవృత్తి స్వభావముగల జీవలోకము నీశ్వరుఁడు కర్మములందు నియోగించుచున్నాఁడుకాని తానే కర్తృత్వాదికమును గల్పింపఁడని యెఱుంగుము. (౧౫) అర్జునా! పరమార్థమున భగవంతుఁడు

కుర్వన్న కారయన్. ౧౩. న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే. ౧౪. నాదత్తే కస్యచిత్పాపం నచై వ

కూడ నెవ్వనిచి యగుపుణ్యపాపములను గ్రహించడు అజ్ఞాన ముచేత జ్ఞాన మావరింపబడియుండుట వలన నవివేకులగుసం సారులు మోహపరవశులై తమ రీశ్వరు నారాధించుచున్నామ నియు, భగవంతుడనుగ్రహించుచున్నాడనియుఁ దలంచుచు న్నారు. జీవేశ్వరులు కర్తృత్వకారయితృత్వములును భోక్తృ త్వ భోజయితృత్వనులును గలవారగుటచే వారికిఁ బుణ్యపాప లేపము సంభవించుటవలన స్వభావము ప్రవర్తించుచున్నదని యెట్లు నిర్ణయింపవచ్చునని సంశయింతువేమో యని యూహిం చియే యీసమాధానమును జెప్పితిని జీవేశ్వరజగద్భేదభ్రమ మున కధిష్ఠానభూతము, నిత్యము, స్వప్రకాశము, సచ్చిదానంద రూపము అద్వితీయము నగుపరమార్థసత్యమ స్వరూపావరణ ముచేత మోహ మొందుచున్నారు. అజ్ఞానమనఁగా నిగ్రహము కూడ దండరూపముగు ననుగ్రహ మేయని తెలియకుండుట యని యిట గ్రహింపుము. దీనిచేతనే భగవంతునందే వైషమ్యమును దలంచుచున్నాడని నిశ్చయించుకొనుము. (౧౬) అట్లు యాత్మా జ్ఞాన మెవ్వరికి జ్ఞానముచే నశించునో వారికిమాత్రము సూర్యుఁ డు సర్వప్రపంచమును ప్రకాశింపఁజేయునట్లు లాజ్ఞానము పర మాగ్రతత్త్వము సర్వమును ప్రకాశింపఁజేయుచున్నది. జ్ఞానులు మాత్రము మోహమునొందరని యీయుపదేశమువలన నెఱుంగుము. (౧౭) కాంతేయా! అట్టి జ్ఞానముచేఁ ప్రకాశిం పఁజేయఁబడు పరబ్రహ్మమునందే బుద్ధిగలవారలై యాపరబ్ర

సుకృతం నిత్యం,ఆజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవ:. ౧౫. జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనా, తేషామాదిత్యవత్ జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్. ౧౬. తద్బుద్ధయస్తదాత్మాన స్తన్నిష్ఠాస్తత్పరాయణా:, గచ్ఛంత్యపు

మ్మమే తారగుచు నాపరబ్రహ్మమందే యాసక్తులై యాత త్త్వమే పరమగతి యనునిశ్చయముగలవార లయియుండు మహాత్ములు జ్ఞానముచే సంసారకారణమగుకర్మము నాశనము కాఁగా మరల జన్మము నొందరు. ఇదియే యీశ్వరోపాసనకు ఫలమని తలంపుము. (౧౮) అర్జునా! ఎట్టివారికి జ్ఞానముచే నాత్మాజ్ఞానము నాశితమగునో యట్టిమహాత్ము లెట్లు తత్త్వమును బరికింతురని శంకింతువేమో వినుము. జ్ఞానవంతులయినపండి తులు విద్యావినయసమృద్ధిగలబ్రాహ్మణునియందును, గోవునం దును, గజశునకశ్వపచులయందును గేవల బ్రహ్మదృష్టియే గలిగియుందురు. కావున సమదర్శనులని చెప్పఁబడుదురు. ప్రార బ్ధకర్మవశమున దేహాముండినను జీవన్ముక్తిరూపమగుజ్ఞానఫల మును పండితులు పొందుదురని దీనిసారము. విద్య యనఁగా వేదార్థపరిజ్ఞానము. బ్రహ్మవిద్యయన్ననిదియే. వేదార్థపరిజ్ఞానము లేక బ్రహ్మవిద్య యలవడదుగదా. వినయమనఁగా నిరహం కారత్వము. మిట్టిపాటు లేకుండుట యని భావము. ఇవి రెండును గలబ్రాహ్మణునియందును, సంస్కారములచే సంస్కృ తముగాకి రజోగుణము ప్రధానముగాఁగల మధ్యమాహ్వా యంబునఁ దనరు గోవునందును, మిక్కిలి తమోగుణముగలిగి సర్వాధమము లనందగు గజశునకశ్వపచజాతియందును, సత్త్వాదిగుణములచేతఁగాని, తజ్జన్యములగు సంస్కారములచే తను స్పృశింపఁబడకయే యుండునట్టిపరమాత్మను దర్శించు

పునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః. ౧౭. విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని, శుని చైవ శ్వపాకేచ పండితాస్సమదర్శినః. ౧౮. ఇహైవ తైర్జిత స్సర్గో యేషాంసామ్యేస్థితంమనః, నిర్దోషం హిసమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి

స్వభావముగలవారు (సమదర్శనులు) గంగానదీపావననిర్మల జలమునందును, దటాకమునఁ గలయుదకమునందును, ఆసవమునందును మూత్రమునందును బ్రతిఫలించుసూర్యునకుఁ దద్గుణదోషములసంబంధమేలాగు లేదో యట్లే చిదాభాసద్వారమునఁ బ్రతిబింబితమగు బ్రహ్మమునకుంగూడ నుపాధుల యందుఁ గలగుణదోషసంబంధము లేదని చక్కఁగా విమర్శించుచు సమానమగుదృష్టిచేత రాగద్వేషములు లేనివారలయి పరమానందస్మరణముచేత జీవన్ముక్తి ననుభవించుచున్నారు. ఎవ్వ రిట్టివారుగ నుందురో వారే సమదర్శను లని యెఱుంగుము. (౧౯) అర్జునా! ఎవ్వరిమనస్సు సర్వభూతముల యందు సమభావమున నుండునో వార లీదేహమును ధరించియే జన్మమును జయించిరి. ఎందులకనఁగా బ్రహ్మము నిర్దోషమును, ఒక్కటియగు వా రట్టిబ్రహ్మమనం దున్నవారు. కావున వారు జన్మమును జయించినవారే. అట్టిమహాత్ములను దోషము లేనియ నంటవు.

(౨౦) ఇట్టి బ్రహ్మవేత్త ప్రియమునొందినపుడు హర్షమునొందఁడు. అప్రియము నొందినపుడు విషాదమునొందఁడు. తాను సర్వభూతములయందును సమదృష్టిగలవాఁడగుచు హర్షవిషాదహేతువగు సమ్మోహము లేక బ్రహ్మజ్ఞుఁడయియే యుండును. బ్రహ్మము నెఱింగినవానిలక్షణము లివ్వియే యని యెఱుంగుము. సిద్ధత్తమోహముగలవాఁడే బ్రహ్మవేత్తయని తలంపుము. (౨౧) బ్రహ్మనిష్ఠుఁడు బాహ్యవిషయములందుఁ

లేస్థితాః.౧౯.న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియం, స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మ విద్బ్రహ్మణిస్థితః. ౨౦. బాహ్యస్పర్శేష్వసక్తాత్మా

ప్రీతిలేనివాఁడు కావున నాత్మానందమును బొందుచున్నాఁడు. అట్లతండు బ్రహ్మమునందే సమాధిచేయుచు నక్షయమగు స్వస్వరూపానందము ననుభవించుచున్నాఁడు. బాహ్యవిషయ ప్రీతి యనేకజన్మములనుండి యనుభవింపఁబడినది. కావున నది మిక్కిలి ప్రబలమయినదగును. అట్టిదానియం దాసక్తమగుచిత్తముగలవానికి నీరీతిగా దృష్టసుఖరహితము, అలౌకికమునగు బ్రహ్మమునం దనికిసంభవించును? పరమానందరూపముకాన నదియన్నచో నదియుక్తముకాదు ఏలయనఁగా నాయానంద మింతకుముందే యనుభవింపఁబడినది కాకుండుటచేతఁ జిత్తస్థితికి హేతువు కాఁజాలదు. అని ప్రశ్నింతువేమో యని యీవిషయమును జెప్పితిని దీనిం జక్కఁగా గ్రహించిన నీసంశయము కలుగదు ఇయ్యది మోహనివృత్తిచే బుద్ధిస్థిరం బగునటుకుఁ దగినహేతువని తెలిసికొనుము. (౨౨) కౌంతేయా! విషయేంద్రియసంయోగములవలనఁ గలుగుభోగము లీలోకమునఁగాని పరలోకమునఁగాని దుఃఖమునే కలిగించును. మఱియు నవి యాదియు నంతము కలవగుటంజేసి యనిత్యములుకూడ నగును. కావున బుధుఁడట్టిభోగములయందుఁ బ్రీతిగలవాఁడయి యుండఁడు. బాహ్యవిషయప్రీతినివృత్తియే కలిగినయెడల నాత్మయం దక్షయసుఖానుభవము కలుగును. అది కలిగినయెడఁ దానిప్రసాదముననే బాహ్యవిషయప్రీతి నివృత్తియుఁ గలుగును. ఇట్లిచ్చట నన్యోన్యాశ్రయము లగుటం జేసి యొక్కటియు సిద్ధింపదని శంకింతువేమో. విషయముల

విందత్యాత్మని యత్సుఖం, స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే.
౨౧.యేహి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవతే, ఆద్యంతవంతకౌంతేయ

యందు దోషదర్శనాభ్యాసముచేతనే తత్ప్రీనివృత్తి కలుగు చున్న దనుసమాధానమున నిశ్శంకుఁడవు కమ్ము.(౨౩) అర్జునా! ఎవ్వాఁడు తాను జీవించియున్నప్పుడే యనుకూలవిషయము లందుఁ గలకామముచేతఁ గలుగు వేగమును ప్రతికూలవిషయ మందలి ద్వేషముచేఁ గలుగువేగమును మరణపర్యంతము జయించి వానికి లోఁబడకయుండునో ఆతఁడే యోగి యనం బడును. ఆమహనీయుఁడే యీప్రపంచమున సుఖముకలవాఁడు నగు. సర్వానర్థప్రాప్తికి హేతువును, నివారింప శక్యముకాని దియు, శ్రేయోమార్గప్రతిపక్షమునయి, యత్యంతకష్టమగు నీదోషమును మహాప్రయత్న మొనరించి ముముక్షువు నివా రించుకొనఁదగునని దీనిసారము. కామ మనఁగా, తన కనుకూల ములు, సుఖహేతువు లగువిషయములు కనఁబడినను వినఁబడి నను స్మరింపఁబడినను వానియందు గుణము ననుసంధించు నభ్యాసముచే రాగాత్మకమైనగర్ధము, అభిలాషము, తృష్ణ లోభము గలది యని యర్థము. అర్జునా! స్త్రీపురుషులపరస్పర విషయముగు నభిలాషమునం దత్యంతరూఢము కామశబ్దము. ధనతృష్ణ లోభమనియు, స్త్రీవిషయతృష్ణకామమనియుఁ జెప్పఁ బడినదికదా. ఇచ్చోటనన్నఁ దృష్ణాసామాన్యాభిప్రాయమునఁ గామశబ్దము ప్రయోగింపఁబడినది. కాన లోభము వేఱుగాఁ జెప్పనైతిని. ఈరీతిగాఁ దనకు ననుకూలములుగానివి దుఃఖ హేతువులు నగువిషయములు కనఁబడుట వినఁబడుట స్మరింపఁ బడుట యనునివికలిగినను వానియందలిదోషము ననుసంధించు నభ్యాసముచే నేయది ప్రజ్ఞ్వలనాత్మకమగు ద్వేషము మన్యువు

య న లేషు రమతే బుధ..ఖి..శశ్నోతీహైవ యస్సోఽథం ప్రాక్శరీరవిమోక్ష.

గలదో యదియే క్రోధమగును. ఈకామక్రోధముల యుత్కటావస్థ లోకవేదవిరోధమై యనుసంధింపఁ బ్రతిబంధమునయి లోకవేదవిరుద్ధవిషయములందుఁ బ్రవర్తించుట కుస్తుఖస్వరూపమయినది నదీవేగసామ్యముచేత వేగమని చెప్పఁబడును. నదీవేగము వర్షర్తువునం దతిశయమై లోకవేదవిరోధము ననుసంధించుటంజేసి యిచ్ఛయింపనివానినిగూడ సుడిలోఁ బడఁద్రోసి ముంచి క్రిందికిం గొనిపోవుచున్నదో ఆలాగున గామక్రోధములవేగముకూడ వర్షాకాలస్థానీయమగు విషయాభిధ్యానాభ్యాసముచే నతిప్రబలమై లోకవేదవిరోధానుసంధానమున నిచ్ఛయింపనివానిం గూడ విషయం బనుసుడియందుఁ బడ్డవైచి సంసారసాగరమునమునుంచి క్రిందికి మహానరకమునకుఁ గొనిపోవు నని వేగపదమున సూచింపఁబడినది. వానిని సహించువాఁడే మోక్షము నొందనర్హుఁడని యిట సారమని తలంపుము. (౨౪) ఏవాఁ డాత్మయందే యానందించుచు నాత్మయందే క్రీడించుచు నాత్మప్రకాశమునే యనుభవించుచునుండునో యోగియగు నాపురుషుఁడు బ్రహ్మభూతుఁడై బ్రహ్మమునందే నిర్వృతిరూపమగు ముక్తిని బ్రదికియుండినపుడే పొందును. కామక్రోధవేగమును సహించుటచేతనే మోక్షము నొందుననునది న్యాయముకాదు. ఇంకేమనఁగా నీరీతిగా నెవ్వని ప్రవృత్తియుండునో వాఁడు ముక్తుఁడని గ్రహింపుము. కామక్రోధవేగమునుమాత్రము సహించియుండి యాత్మయందే యానందింపకయెవ్వఁ డుండునో వాఁడాజన్మమునము క్తిగాంచఁ

ణాత్, కామక్రోధోద్భవం వేగం సయుక్తస్స సుఖీ నరః. ౨౩. యోఽన్తస్సుఖోఽన్తరారామస్తథాన్తర్జ్యోతిరేవ యఃస యోగీ బ్రహ్మ నిర్వాణం బ్రహ్మ

జాలడు. ఆయభ్యాసము కలుగునంతదనుక ముక్తికి బ్రయత్నించుచుండుననియు నెఱుంగుము. (౫౫) ఇంకొకసాధనము ముక్తికి లేదా యని ప్రశ్నింతువేమో కలదు దానిం దెల్పెద. యజ్ఞాదినిత్యకర్మానము నొనరించి దానిచేతఁ బాపము లెల్ల క్షయమునొందఁగా శ్రవణాదులచే సకలసంశయములు తొలఁగఁగా, నింద్రియనిగ్రహము గలిగి భూతహింస వదలి చక్కనిజ్ఞానము నొందియున్నబుషులు ముక్తినొందుచున్నవారు బుషులనఁగా నూర్ధ్వస్రువివేచనాసమర్థులు.వారినే కర్మసన్న్యసులనియు నందురు. ఇదియే మార్గాంతరము. ఈ రెండుమార్గములు సమానములనియే భావింపుము. యజ్ఞాదికర్మానుష్ఠానమునఁ బాపములు తొలఁగి యంతఃకరణము పరిశుద్ధమగును. క్షీణకల్మషులు కాకున్న నంతఃకరణశుద్ధి యేనాఁటికిని సంభవింపదని యెఱుంగుము. నిష్కామకర్మములు చేయక యుండఁ బనిలేని యీవఱకే యుపదేశించితినిగదా. (౫౬) అర్జునా! యింతకుఁబూర్వము కామక్రోధవేగమును సహింపవలయునని చెప్పితినిగదా. ఇపుడు వానిని వదలవలయుననియు దానఁగాని ముక్తిరాదనియునీకుఁ దెలుపఁ బోవుచున్నాను. ఎట్లనఁగాఁ గామక్రోధముల వదలి యాత్మజ్ఞానముకలవారలై మనస్సునిగ్రహించి సమ్యగ్దర్శనము నొందిన మహాత్ములకు జీవన్ముక్తియు, మృతిఁబొందినపుడు విదేహముక్తియు నీరెండుపద్ధతులను ముక్తికలుగును. అనఁగాఁ గామక్రోధములను బుట్టకయుండనే చేయవలయును. అట్టివారికి

భూతోఽధిగచ్ఛతి. ౫౨. లభంతే బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః, ఛిన్నద్వైధా యతాత్మానస్సర్వభూతహితే రతాః. ౫౩. కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసాం, అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితా

దేహాంతమునందే ముక్తికాదు జీవించియున్నను వారికిఁ గల దని యెఱుంగుము. (౨౭,౨౮) అర్జునా! దీనివివరించెద ఆకర్ణింపుము. బాహ్యములగుశబ్దాదివిషయములను చనస్సునఁ బ్రవేశింపనీయక బాహ్యముననే యుండున ట్లొనరించి కనుబొమల యంతరమునందు (భ్రూమధ్యస్థానమున) దృష్టిని స్థిరముగా నిలుచునట్లుచేసి నాసాభ్యంతరమునఁ జరించుచున్న ప్రాణాపాన వాయువులను గుంభకముచే సమముగా నుండునట్లు నిరోధించి యింద్రియములను మనస్సును బుద్ధిని నిగ్రహించి మోక్షమున నత్యంతాసక్తిగలిగి యిచ్ఛాభయక్రోధములు లేక యేమహాత్ముఁడుండునో యాతఁడు సర్వదా ముక్తుఁడుగనే యుండును. ఈశ్వరార్పితస్వభావునకుఁ గర్మయోగానుష్ఠానముచే నంతఃకరణ శుద్ధియు, దానివలన సర్వకర్మసన్న్యాసమును, అద్దానివలన శ్రవణాదితత్పరత్వము గలుగుననియు దానినుండి ముక్తికి సాధన మగుతత్త్వజ్ఞానము పొడసూపునని చెప్పితినిగదా. బ్రహ్మనిర్వాణస్థితిని చెప్పినయవసరధ్యానయోగము సూనింపఁబడియె. అది సమ్యగ్దర్శనమున కంతరంగసాధన మగును దానినే యిపుడు విస్తరించితిని. శబ్దాదివిషయము వెలుపలఁ గలుగునవి. అట్టివానిని శ్రోత్రాదులమార్గమున నాయాయింద్రియంతఃకరణ వృత్తులచే లోపలఁ బ్రవేశింపఁజేసి వానిని మరల వెలుపలనే యుంచవలయును. పరమవైరాగ్యవశమునఁ దత్తదాకారవృత్తిని బుట్టింపక యని దానిభావము ఈశబ్దాదివిషయములే యాంతరము లయినచో నప్పుడు బహిస్సాయములచేతను

త్వనాం.౨౭.స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్ చక్షుశ్చైవాన్తరే భ్రువోః ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ.౨౭.యతేంద్రియమనో

వానిని బాహ్యములుగా నుండఁజేయుట దుర్ఘటమని సారము. స్వభావభంగము ప్రసక్తించుటవలన నవి బాహ్యము లైనయెడల రాగవశంబున నంతర్గప్రవిష్టనులగువానిని వైరాగ్యబలంబున వెలిపుచ్చుట సంభవించును. ఇంక నభ్యాస మెట్లనఁగా నేత్రములను నిమీలించినయెడల నిద్రానామముగల లయాత్మకవృత్తి కలుగును. నేత్రములను దెఱచినయెడలఁ బ్రమాణము, విపర్యయము, వికల్పను, స్మృతి యనువి శ్లేషాత్మకవృత్తులు నాలుగును గలుగును. ఈయైదువృత్తులను లయాఖ్యము ప్రమాణవిపర్యయవికల్పస్మృతు లనువానిని నిరోధింపవలయు ననిభ్రూమధ్యస్థానమున నర్ధము నేత్రముల నిమీలించుట యనుమాటచేఁ దెలియఁబడును. ఆరీతిగాఁ బ్రాణాపానము లనువాయువులయూర్ధ్వాధోగతుల నిరోధించుట యనఁగాఁ గుంభకము చేయుట యని యర్థము. దీనిచేతి నింద్రియమనోబుద్ధుల నిరోధించుశక్తి కలుగునని యెఱుంగుము. సర్వవిషయపరిత్యాగియే మోక్షపరాయణత్వమును గ్రహింపదగును. మనన శీలుఁడు కావలయును. ఇట్టి యభ్యాసాదులుకలవాఁ డెవ్వఁడో యామహాత్ముఁడు సర్వదా ముక్తుఁడే యగును. కన్నులుమూసిన యెడల మనస్సు నిద్రచే లయించును. తెఱచినయెడల మనస్సు బాహ్యముగా వ్యాపించును. ఈ రెండుదోషములను దొలఁగించుటకై యర్ధనిమీలనముచే భ్రూమధ్యమున దృష్టి నిలుపవలయును. ప్రాణాపానవాయువులు రెండు నుచ్ఛ్వాస నిశ్వాసరూపమున నాసాభ్యంతరమునఁ దిరుగుచున్నవి. వానిని ఊర్ధ్వాధోగతి నిరోధముచేత సమాననుగాఁ జేయవలయును.

బుద్ధిర్మనిర్మోక్షపరాయణఃస, విగతేచ్ఛాభయక్రోధో యస్సదా ముక్త ఏవ సఃస.

అని మది నిలుపుము. (౨౯)కొంతేయా! యజ్ఞతపస్సులను గర్తృదేవతారూపుడై భుజించువాడనియు, సర్వలోకములకు మహేశ్వరుడనియు, సర్వప్రాణులకును బ్రత్యుపకార మపేక్షింపక యుపకారము చేయువాడనియు నన్ను నారాయణమూర్తి నని యెవ్వడెఱుంగునో వాడు ముక్తుడగును అర్జునా! సమస్తయాగతపస్సులను గర్తృదేవతారూపమున నేనే యనుభవించుచున్నాడను. ఇంద్రియాదుల నియమించినంతనే ముక్తుడు కాజాలడు. జ్ఞానద్వారమునసే ముక్తుడగుచున్నాడని యెఱుంగందగును.

ఇది కర్మసన్న్యాసయోగము.

మహానుభావులారా! కర్మసన్న్యాసయోగము బఠించితిరి. దీనంగలవిశేషములఁ బరికింపుడు. కర్మసన్న్యాస మనఁగాఁ గర్మములవదలుట అని యర్థము సామాన్యముగా వచింతురు. సావధానముగాఁ బరికించిన దానఁ గలుగుమేలు కీడును బొడకట్టక మానవు. కర్మయోగ ముత్తమమని బోధించి దాని దృఢపఱచుటకై జ్ఞానయోగము నుపదేశించి యావెంటనే కర్మసన్న్యాసయోగము నుపదేశించిన శ్రీకృష్ణమూర్తిభావ మీవిషయమున నేమని యోజింపక మానరాదు. జ్ఞానయోగాంతమునందు శ్రీకృష్ణమూర్తి

"యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయం
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ."

తత్. భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరం, సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి..౨౯.

ఇతి కర్మసన్న్యాసయోగము.

యని యుపదేశించెను. ఆవెంటనే జ్ఞానఖడ్గమున సంశ
యములను ఛేదించి కర్మ మొనరింప లెమ్మని హెచ్చ
రించెను. దానిచే నర్జునున కొక్కసంది మంకురించెను.
శ్రీహరీ ! కర్మసన్న్యాసము మంచిదంటివి. కర్మయోగము
నాచరింప లెమ్మని యాజ్ఞాపించితివి. ఇవి పరస్పరవిరుద్ధములు.
ఇవ్వానిలో నేది నాకు శ్రేయస్కరము? దానిఁజక్కఁగా నాలో
చించి చెప్పుము. ఆమార్గము నవలంబింతునని ప్రశ్నించెను
ఈప్రశ్నసార మేమని హరి చింతించెను. ఒక్కకాలమున
నొక్కఁ డీరెండింటి ననుష్ఠింప వలనుపడదు. కావున నీరెండింటి
లో నేది యుత్తమము? నా కేది యఖిలశ్రేయస్సుల నొడఁ
గూర్చును? దానినిమాత్రమే నాకుఁ దెలుపుమని కదాయని
యూహించి యిట్లు పలికెను. క్రాంతేయా! కర్మసన్న్యాసము
కర్మయోగము ననునీరెండును నిశ్శ్రేయసము నొసంగునవియే.
కాని యవ్వానిలోఁ గర్మసన్న్యాసమునకంటెఁ గర్మయో
గము మంచిది అనియెనీనిభావ మేమి?అర్జునుఁడు కర్మయోగము
నాచరింపవలయును. కర్మసన్న్యాసమున కీతఁడర్హుఁడుకాఁడు.
కావునఁ గర్మయోగమున బద్ధాదరుఁడగునట్లుచేయవలయును
అదెట్లు కలుగును ? కర్తృత్వాభిమానము వదలింపవలయును
దానికి ననుగుణముగాఁ దెలుపఁదగినవిషయములం దెలిపి బుద్ధి
నిస్సంశయముగ నొనరించినఁగాని కర్మాచరణమున సమర్థుఁడుకాఁ
డనియూహించెను. కావుననే కర్మసన్న్యాసమునకంటెఁ గర్మ
యోగము త్తమమని యుపదేశించెను. ఎవ్వాఁడు ద్వేషింపఁడో
వాంఛలుఫలింపవలయుననికోరఁడో,నిర్ద్వంద్వుఁడగునో వాఁడు
నిత్యసన్న్యాసి యనఁబడును. అట్టివానిని సంసారబంధము బా-

ధింపఁజాలదని తెలిపెను. దీనిసారమేమి? ఎవ్వానికి ద్వేషభావము వదలునో, సుఖదుఃఖాదిద్వంద్వములు సులభములుగా జయింపఁ శక్యములగునో వాఁడు కర్మసన్న్యాసము చేయ నధికారి యగునని యేకదా. సాంఖ్యము యోగము సమానము. సాంఖ్య లేస్థానము నొందుదురో కర్మయోగులనఁగా ఫలాపేక్షలేక కర్మముల నాచరించువాఁడు నాస్థానమునే పొందుదురు. ఎన్ని రీతులుండుమార్గములు సమానఫలప్రదములని భావింతురో వారే తత్త్వవేత్తలగుదురు. అని చక్కఁగా బోధించుట పైభావము దృఢపడుటకేకదా! దీనిపై నీయభ్యాయమా మాధారఁడినదని నన్నువలయును. జ్ఞానప్రధానులు సాంఖ్యులు కర్మప్రధానులు యోగులు. వీరిరువురకు ఫలము సమానము ఎన్నఁడు దేని నవలంబింప నన్నలో వారు దాని ననుష్ఠింపవలయును. కర్మసన్న్యాసముచేయనధికారమిట్టిది? అని యిట్లుబోధించుటల యనఁగా గర్మసన్న్యాసమున కధికారము నీకు లేదనియుఁ గర్మాచరణమునకు నీ కధికారము కలదనియు, దానిఫలమును గోరకఁ యాచరింపుమనియు నీకు దాన నుత్తమగతిగలుగకపోదనియుఁ దెలుపుటకేకదా! ఈయుప దేశము కర్మయోగమును దృఢపఱచెడిని. కర్మయోగము తత్సన్న్యాసమునకంటె నుత్తమమని స్పష్టముగాఁ జెప్పెనుకదా. ఇంతకంటె స్పష్టపఱచు టెట్లు?

లోకమునఁ గర్మాచరణపరాయణు లుండవలయును. కర్మసన్న్యాసు లుండవలయును. ఈయిరుదెగలవారివలన లోకమున కుపకారము కలదు. కర్మసన్న్యాస మభ్యసించుటకుఁ దగుమార్గములు కలవు. నిర్ద్వంద్వాదిలక్షణములే యామార్గ

ములు. కర్మాచరణము లేక కర్మసన్న్యాసము సాగదు. కర్మాచరణము జ్ఞానయుక్తము కావలయును. అది లేనిచో గర్మయోగము ఫలచంతము కాఁజాలదు అనఁగా జ్ఞానియగుకర్మయోగి ఫలాభిసంధిరహితుఁ డగును. అట్లు డాకర్మయోగము కర్మసన్న్యాసమువలన నేఫలముకలుగునో దానిని గలిగింప సమర్థమగును. జ్ఞానియగుకర్మయోగియుఁ గర్మసన్న్యాసియు సమానులే యగుదు రని సారము. జితేంద్రియత్వాదులు సాధారణములే యగునుగాని యీయిపదెగలవారిలో నొకరిక్రి బ్రధాన ములు వేఱొకరికి ప్రధానములు కావు అవి లేనిచో జ్ఞానికాఁ జాలఁడు. జ్ఞానరహితుఁ డగుకర్మయోగి కేవలనామధారకుఁ డగును లోకవంచకుఁడుకూడ నగును. కావున జ్ఞానియై ఫలాభిసంధిరహితుఁ డై కర్మయోగి స్వకీయకర్మానుష్ఠానము చేయఁదగునని యేకదా దీనిఫలితము.

యోగి యై కర్మఫలమును వాంఛింపనివాఁడు శాంతి నొందును యోగికానివాఁడు కర్మఫలముల నాశించి చేసిన బంధమును (సంసారసంసక్తిని) బొందుచున్నాఁడని శ్రీహరి యుపదేశించెను. ఫలమునుగోరి చేయుకర్మము లేల బంధములు కావలయు ? అన్నచో ఫలాభిసంధి యహంకారమును గల్గించును.దాన స్వార్థపరత్వము వృద్ధియగును. దానిచేఁ బరహింసాపాదనమున జంకుగలుగదు. అదియే పాపహేతువగు. అట్టివానికి శాంతి యెట్లుదొరకును స్వార్థపరత్వ మశాంతికి హేతువని యీయుపదేశము బోధించెడిని. మనశ్శాంతి సుఖహేతువనియుఁ దెల్పెడిని. మఱి యీకర్మయోగ మేటికన్న జ్ఞానమొదవించుటకు లోకసంగ్రహానునకు నుపకరించును. దీనిసార

మేమనఁగాఁ దాఁజేయుకర్మములు లోకులను గర్మాసక్తులనుగాఁ జేయుచుండవలయుననియుఁ దన కాశాపిశాచికను గల్పింపక దాని నిర్మూలింప సమర్థముగ నుండవలయుననియు నట్లు లాచరించినవాని కాత్మసుఖము దొరకుననియు నగును. ఆత్మ శాంతి లేక ప్రతిక్షణ మాగ్రహపరవశులగువారు చేయుకర్మములు స్వప్రయోజనార్థములనియే మన మెఱుంగదఁగును. శాంత సముద్రమువలెఁ గర్మయోగిమానసము శాంతసంపూర్ణమై యుండును. ఆతఁడే నిజమైనకర్మయోగి. తక్కినవాఁడు జగద్ద్రోహియని మనము నిశ్చయించుకొనవచ్చును దీనింబట్టి మన మూహించినచో శ్రీకృష్ణుఁ డర్జునునకు నీజాతిధర్మమగు యుద్ధమును జేయుము. ఇతరులకు మార్గదర్శకుఁడవు కమ్ము. యుద్ధమునుజేయుటకుఁ గర్తను నేనని యూహింపకుము. ఫలమును గోరకుము. అని శ్రీహరి యుపదేశించెనని పొడకట్టును. కావున గీతాశాస్త్రమంతయుఁ గర్మయోగమును బోధించునదియే కాని వైరాగ్యమును బోధించునది కాదు. ఇందుఁగల జ్ఞానమూర్ధము కర్మయోగానుష్ఠానార్థమయియే యనియు మనము నిస్సంశయముగ నమ్మవచ్చును. వైరాగ్యమునే దెలుపునదియైన నర్జునుఁడు యుద్ధముచేయఁబూనవకాశము లేదు. భగవదుపదేశము నిష్ఫలమనియుఁజెప్పనవకాశము కలుగును. అట్లుగాక కర్మయోగమునే బోధించునది యనియు నయ్యది జ్ఞానసాధనమగుటకుఁ దగినమార్గములు తెలుపఁబడియెననియు మనము నిశ్చయించుకొనిన నేబాధలు నుండవు. కొంద ఱర్జునున కుపదేశించుచు నితరులకుంగూడఁ బనికివచ్చు సకలవిషయములను దెలిపెనని పలుకుదురు. అదియించుకయేఁ బాటింపఁదగనిమాట ఏలయనఁగా. నయ్యది సమ

యము కాదు. సమయోచితజ్ఞానము తక్కువయని శ్రీకృష్ణనియం దారోపించినట్లగును. కావున నిట్టి స్వల్పవిషయములఁ బట్టుపట్టక గీతాశాస్త్రము ముఖ్యముగాఁ గర్మయోగమునే తెలుపునదియని యుఁదదనుకూలములుగ నితరవిషయములు కలవనియు నెఱుం గుట సమంజసము.

పండితలక్షణమును శ్రీహరి తేటపఱచెను. విద్యావినయ సంపన్నుఁ డగు బ్రాహ్మణునియందును గోవునందు నేనుఁగునం దును శునకమునందును జండాలునియందును సముముగా భగ వంతునిం జూచువారనునదియే యాలక్షణము. దీనిచేతఁ గొందఱు నెల్లరు సమానులనియే భగవంతునిభావమని యుద్ఘోషింతురు. కాని యది యసంగతాధికప్రసంగ మనక తప్పదు. జాతిమతముల కిట సంబంధమే కానరాదు. సర్వాంత ర్యామియగు భగవంతునిదేహసంబంధముచేత నుచ్చనీచభావ ములచేఁ జూడక సమానముగాఁ జూచువాఁ పండితులని దీని సారము. దీనిచేత శ్వపచుని సమానగౌరవమునఁ జూడవలయునని కాదు. భగవంతుఁ డందు సమానముగ నున్నను గర్మముచేత నుచ్చనీచభావము లాజీవనియందు లేక పోలేదు ఆసమదర్శనత్వము ప్రపంచాతీతము. అనఁగా లోకవ్యవ హారమునకుఁ గాదు. అట్టివారు కొలఁదిసంఖ్యాకులే యుందురు. కాని యెల్లరు నట్టివారుగ నుండరు. అట్టిమహాత్ములకు నేభేద ము లుండవు. కాంచనమృత్పిండములయందు సమదృష్టి వారికి నుండును. అట్టివారియందుఁ జెల్లఁదగుధర్మము లితరులకుం జెల్లునా? ఏనాఁడును జెల్లవు. కావున నిట్టివిషయముల నాధార

వైదికులనువదింతురు. ప్రత్యక్షానుమానాగమములు మూఁడని యోగులు వచింతురు. వీనిసారమునుబట్టి యూహించిన యోగము సన్న్యాసము సమమేకాని రెండింటికి విరోధము లేదు ఫలసంకల్పత్యాగసామ్యమువలన సన్న్యాసి యగును ఫల సంకల్పత్యాగమువలననే చిత్తవిక్షేపము లేమించేసి యోగి యగును. ఇది సారతరార్థము (3) కర్మఫలములను సన్న్యసించి ధ్యానయోగము నారోహింపఁగోరువానికి నష్టిజ్ఞానయోగా రోహణసంకల్పము గలుగుటకుఁ గర్మానుష్ఠానమే సాధనము. యోగారోహణేచ్ఛ కలిగినపిమ్మట యోగారూఢుం డగుటకుఁ గర్మనివృత్తియే సాధనమగును. కర్మయోగము ప్రశస్తము కావున యావజ్జీవ మనుష్ఠింపవలయునా యని యాశంకింతు వేమో యది తొలఁగుటకే యీయంపదేశమును జేసితిని. (4) యోగారూఢుఁడగు టప్పుడని ప్రశ్నింతువేమోవినుము. సమాధి నభ్యసించుయోగి యేసమయమునందు శబ్దాదివిషయ ములందును నిత్యనైమిత్తికాదికర్మములయందుఁ గొంచెమైన ననుషంగము నొందఁడో యట్లు సర్వసంకల్పములను విడుచునో యప్పు డాతఁడు యోగారూఢుఁడని చెప్పఁబడును. ఇది నేను జేయవలయును. ఈఫలముల ననుభవింపవలయును. అనుమనో వృత్తివిశేషములనఁబడు సమస్తసంకల్పములను దద్విషయ ములయినకామములను, వానికి సాధనములగుకర్మములను ద్యజించుటయే స్వభావముగాఁగలవాఁ డెప్పుడగునో యప్పుడు

ప్రాహుర్యోగం తం విద్ధిపాండవ,న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన. 2. ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే,; యోగారూఢస్య తస్యైవ శమఃకారణముచ్యతే. 3. యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే,

యోగారూఢుఁ డగును. (౫) కుంతీనందనా! సంసారసాగ రమునుండి తన్నుఁదానే యుద్ధరించుకొనఁదగును. అంతియ కాని సంసారసాగరాంతరమునఁ దన్నుఁ దానేఁ పడఁద్రోసికొన రాదు. ఎందుకనఁగాఁ దనకుఁదానే యుద్ధారకుఁ డగుబంధువు, తానే పడ ద్రోయునట్టిశత్రువు. కనుకనే తన్నుఁ దా నుద్ధరించు కొనవలయును. విషయాసక్తి వదలినయెడల మోక్షము, ఆవిష యాసక్తి యుండినయెడల బంధనముకలుగునుగాన నట్టి రాగా దిస్వభావములను వదలవలయుననియే యిటఁగలసారమని గ్రహింపందగును (౬) ఏపురుషుఁడు తాను గార్యకరణసంఘా తమును వశీకరించుకొని యింద్రియముల జయించి యెప్పుడో యాపురుషుఁడు తనకు బంధువగుచున్నాఁడు.నిర్జితేంద్రియుఁడు కానివాఁడో తనకుదానే శత్రువగుచున్నాఁడు. అనఁగాఁ దన కపకారముచేసికొనువాఁ డగుచున్నాఁడు. బాహ్యశత్రువువలె స్వేచ్ఛఁగాఁ బ్రవర్తించుటచేఁ దనకుఁ దానే యపకారము చేసికొనుటవలన శత్రువే యగునని గ్రహింపుము.

(౭) దేహేంద్రియాదులజయించి(స్వాధీనమునఁ నునుచు కొని) ప్రసన్నాంతఃకరణము గలిగి యుండుకర్మసన్న్యసికిఁ బరమాత్మ సదా ఆత్మభావమునఁ ననువర్తించుచుండును. ఇంతియ గాక యాతనికి శీతోష్ణసుఖదుఃఖాదిద్వంద్వములయందును మానావమానములయందును సమబుద్ధిగలిగియుండును. ఇంద్రి

సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే. ౪. ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్, ఆత్మైవ హ్యాత్మనో బంధురాత్మైవ రిపురాత్మనః. ౫. బంధురాత్మాత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః, అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్. ౬.జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః.

యనిగ్రహము గలపురుషునకు బంధువు వేఱొకడు లేడు. తానే బంధువు. అనఁగా సంసారోత్తారణరూపోపకారి యని సారము. శీతోష్ణాదులగుజంట లాతనికి భేదముగాఁ గానరాక సమములుగా నుండునని యెఱుంగుము. (ఴ) కౌంతేయా! శాస్త్ర జన్యమగు పరోక్షజ్ఞానముచేత ననుభవరూపమగు నపరోక్ష జ్ఞానముచేతఁ దృప్తినొందిన మనస్సుగలిగి రాగద్వేషాదులకు నించుకయేఁ జలింపక జితేంద్రియుఁడై సమలోష్టాశ్మకాంచనుఁడై యుండుకర్మయోగి యోగసిద్ధిగలవాఁడని యుదాహరింపఁబడును. జ్ఞానమనఁగా శాస్త్రోక్తములగుపదార్థముల యుఁచేశేమువలనఁ గలిగినది. శాస్త్రవ్యసామాన్యశేంకానిరాకరణఫలమగు నిచారముచేతను ఆరీతిగా మానిని స్వానుభవమున నపరోక్షముగాఁ జేసికొనుట విజ్ఞాన మనంబడునది. విషయసాన్నిధ్యమందు వికారరహితుఁడు కూటస్థుఁడనంబడును. పైఁజెప్పిన లక్షణములుగలవాఁడే యోగారూఢుఁడని యెఱుంగుము.

(ఴ) యోగారూఢుఁడు శ్రేష్ఠుఁడని వివరించితిని. ఇక యోగమునసు సుతియొకయంగము కిలదు. దాని నాలకింపుము. సుహృదుఁడు, మిత్రుడు, శత్రువు, ఉదాసీనుఁడు, మధ్యస్థుఁడు, ద్వేష్యుఁడు, బంధువు ననువీరియందును, పుణ్యకర్మము లొనరించినసాధువులయందును, పాపకర్మములను జేసినయసాధువుల యందును సమబుద్ధిగలపురుషుఁడు యోగారూఢులంచతలో

శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః. ౭. జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః, యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః, ఴ. సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థద్వేష్యబంధుషు, సాధుష్వపి చ పాపేషు

ను త్తముఁ డనంబడును.సుహృదుఁడనఁగాఁ బ్రత్యుపకారమును గోరక పూర్వస్నేహముగాని సంబంధముగాని లేకయే యుప కారముచేయువాఁడు. మిత్రుఁ డనఁగా స్నేహముచే నుప కారముచేయువాఁడు. అరి యనఁగాఁ దాఁజేసినయపకారము నపేక్షింపకయే సహజకార్యమునఁ దన కపకారము చేయు వాఁడు. ఉదాసీనుఁ డనఁగా రెండుపక్షములు వివాదపడుచుం డఁగా నా రెండుపక్షముల నుపేక్షించువాఁడు. మధ్యస్థుఁ డనఁగా వివాదపడు రెండుపక్షములకు హితముగోరువాఁడు. ద్వేష్యుఁడనఁగాఁ దాఁజేసినయుపకారమునకై తన కపకారము చేయువాఁడు. బంధువనఁగా సంబంధముచేత నుపకారము చేయువాఁడు. వీరందఱియందును సమబుద్ధిగలయోగియే శ్రేష్ఠుఁడని యెఱుంగుము. (౧౦) యోగాభ్యాసముచేయు వాఁడు తన్ను వ్యసించి పర్వతగుహలు మొదలగు రహస్యస్థల ములయందుఁ నేకాకియై యంతఃకరణములను శరీరమును నిగ్ర హించి నిష్కాముఁడై కౌపీనాచ్ఛాదనాదుల గ్రహించువిష యమునందుఁగూడ నాసక్తి లేక సర్వదా యంతఃకరణమును సమాధియం దునుపవలయును ఇదియే యోగికి సాంగమైన విధి యని తెలియందగును.ఇఁక జెప్పఁబోవునది యోగవిధియనియుఁ దెలిసికొనుము.

యోగసాధనములు.

(౧౧) పవిత్రస్థానమునందుఁ గదలక మిక్కిలి పొడవు గాక పొట్టిదియుఁ గాక యుండునట్లు క్రింద దర్భాస్తరణము,

---

సమబుద్ధిర్విశిష్యతే. ౯. యోగీ యుంజీత సతతమాత్మానం రహసి స్థితః, ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః.౧౦.శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన

దానిమీఁద జింకచర్మము, దానిపైన వస్త్రమును బఱుపఁబడి యున్న తనయాసనమును స్థాపింపవలయును. ఇది యాసననియమము. (౧౨) అర్జునా! అట్టి యాసనమునందుఁ గూర్చుండి చిత్తమునొక్కయు నింద్రియములనొక్కయు వ్యాపారములనుసాగనీయక నిరోధించి మనస్సు నేకాగ్రము గావించి చిత్తశుద్ధికొఱకు యోగము నభ్యసింపవలయును. ఏకాగ్రమనఁగా రాజసతామసవ్యుత్థానములనే పూర్వోక్తములైన మూఁడు భూములను వదలి యేకవిషయకములగు థారావాహికములగు ననేకవృత్తులతోఁగూడి సత్త్వోద్రేకము గలది యని భావము. యోగ మభ్యసింపవలయుననఁగా సంప్రజ్ఞాతసమాధి నభ్యసింపవలయు నని యర్థము. అదియే నిదిధ్యాసనమనుపేరు గల బ్రహ్మాకారమనోవృత్తిప్రవాహమే యగును. (౧౩) బాహ్యమగు నాసనవిధిని జెప్పితిని. ఇఁక శరీరధారణవిధి నెఱిఁగించెద. దేహమధ్యభాగమును,శిరస్సును, గంఠమును జక్కఁగా నిలుచునట్లుచేసి కదలకయుండ నిల్పి సిద్ధుఁడై స్వకీయనాసికాగ్రమునే చూచునట్లు నేత్రములను నియమించి యవి విషయప్రవృత్తి లేక యంతస్సుఖములుగా నుండునట్లుచేసి యపుడపుడు దిక్కులఁ జూడకయుండ నియమింపవలయు. దిక్కులఁ దృష్టి వ్యాపింపఁజేయుట యోగప్రతిబంధక మగును. ఇది చిత్తైకాగ్రతకుపయోగించుశరీరధారణపద్ధతి యనంబడును.(౧౪)కుంఠీ

మాత్మనః సాత్యచ్చిత్తం సాతిసేచం వైలాభినకుశోత్తరం. ౧౧.తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః, ఉపవిశ్యాసనే యుంజ్యా ద్యోగ మాత్మవిశుద్ధయే. ౧౨. సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః, సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్. ౧౩. ప్రశాంతా

నందనా? ప్రశాంతమగు నంతఃకరణముకలవాఁడై నిర్భయుఁడై (ఏవిషయమునందును సంశయములు లేనివాఁడై) బ్రహ్మచర్యము ననుష్ఠించుచు మనోవృత్తుల నన్నింటిని నిగ్రహించి నాయందుఁ జిత్తము నిలుచునట్లుచేసి నాయందే యాసక్తిగలిగి సమాధి చేయుచు నుండవలయును. ఇచ్చట శాంతమనఁగా హేతునివృత్తిరూపప్రకర్షమని యర్థము. రాగాదిదోషరహిత మగునది యాత్మ. ఇవ్వి రెండును గలవాఁడుగా నుండవలయు. ఇట్టివాఁడు ప్రశాంతాత్ముఁడనంబడును. భయమనఁగా సర్వకర్మపరిత్యాగముచేసినవాఁడను, యోగి నగుదునో కానో యనుశంక యని యర్థము. బ్రహ్మచర్యవ్రత మనఁగా గురుశుశ్రూషా భిక్షాన్నభోజనాదినియమము కలది. నాయందుఁ జిత్తముచేర్చి యనఁగాఁ బ్రత్యక్చైతన్యమందు సగుణమందుఁగాని నిర్గుణమందుఁగాని చిత్తముచేర్చినవాఁడని భావము. (౧౪) ఇఁక యోగఫలమును దెలిపెద. ఈరీతిగా యోగాభ్యాసము చేయువాఁడు సర్వదా నియమితమనస్సుగల వాఁడయి మనస్సును సమాహితముగా నుండఁజేయుచు నా స్వరూపమే యయి మోక్షరూపమగుశాంతిని బొందుచున్నాఁడు. ఇది సంప్రజ్ఞాతసమాధితోఁ గూడుచుండినవాని కగు ఫల మని యెఱుంగుము. అట్టియోగి సాంసారికములగునైశ్వర్యములను, అనాత్మవిషయసమాధిఫలములను బొందఁడు. ఏల యనఁగా నట్టిఫలములు మోక్షోపయోగి యగుసమాధికి భంగకరములు కావున నని భావము. ఇదియే యోగాభ్యాసఫలమని

త్మా విగతభీర్బ్రహ్మచారివ్రతే స్థితః, మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః. ౧౪. యుంజన్నేవం సదాత్మానం యోగీ నియతమానసః, శాంతిం

సారము గ్రహింపుము.(౧౬)ఇక యోగికి ముఖ్యముగా నుండ
దగినయాహారాదినియమనుల వినుము. తన కనురూపమగు
పరిమాణమునకంటె నెక్కువ యగునన్నము తినువానికిని, దాని
కన్న నల్పాహారమును గొనువానికిని,ఆహారమునే మానిన వాని
కిని, ప్రమాణాధికముగా నిద్రించుచుండువానికి, నధికముగా
మేలుకొనియుండువానికిని యోగము సంభవింపదు. అట్టి
వాడు యోగము నభ్యసింప నధికారి కాడు. అనురూపప్ర
మాణమగు నన్నమనఁగా నేది భక్షింపఁబడి జీర్ణమగునో
కార్యములయందు శరీరమునకు సామర్థ్యమును గలిగించునో
యది యని యర్థము. దానిని మితి యధికముగా నన్నము
దినువాఁడు యోగాభ్యాసార్హుఁడు కాడు. అజీర్ణదోషము
వ్యాధిపీడయు దానఁ గల్గునుగాన యోగి కాఁజాలఁడని
సారము. అల్పాహారము గొనువాఁడు శరీరము కృశింపఁగా
నసమర్థుఁ డగును ఆతఁడును యోగి కాఁజాలఁడు. పైందుఁ
బేర్కొనఁబడినవన్నియు సమానములుగా నుండవలయునని
నిశ్చయించుకొనుము. (౧౭) ఇక నెట్లయాహారాదినియమ
ములుగలవానికి యోగము సిద్ధించునని శంకింతువేని వినుము.
నియమితపరిమాణముగల యాహారవిహారములు గలిగి కర్మ
లందు నియమితవ్యాపారము గలిగి నియమితకాలములగు
స్వప్నజాగరములు గలిగియుండు యోగికి సకలసాంసారికదుఃఖ
ములు నశించును. యోగము ఫలించును. కర్ములయందు

నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి. ౧౫. నాత్యశ్నతస్తు యోగోఽస్తి
న చైకాంతమనశ్నతః, న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున. ౧౬.
యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు, యుక్తస్వప్నావబోధస్య

నియమిత వ్యాపారమనఁగా వాగాదిచాపల్యమును వదలుట. కాత్రిప్రమాణమును మూఁడుగా విభజించి మొదటిభాగమున నంత్యభాగమున జాగరణముచేయుచు రెండవభాగమునందు నిద్రించుచుండవలయునని యర్థము. ఇదియే స్వప్నావబోధ నియతి. విహారమనఁగా గమనముచేయుట యనియే యర్థము. వడివడిగా నడవఁడని సారము. (౧౮) ఏసమయమున నట్టివా నిచిత్త మేకాగ్రతనుబొంది యాత్మయందే నిలుచునో సర్వకామ ములనుండియుఁ దృష్ణవదలునో యట్టి యోగి యాసమయమునం దుసమాధిగలవాఁడగును. ఇంతకుముం చేకాగ్రభూమియందు సంప్రజ్ఞాతసమాధి చెప్పఁబడినదికదా. ఇపుడు నిరోధభూమియం దసంప్రజ్ఞాతసమాధి చెప్పఁబడియెనని గ్రహింపుము. పరవైరా గ్యవశమువలన సర్వవృత్తిశూన్యత్వమును బొందింపఁబడి రజ స్తమములవిడనాడినయంతఁగరణస్తత్వము నిర్మలంబగుటవలన సర్వవిషయాకారములఁగ్రహింపసమర్థమైనసకలమునుండియు నివర్తవృత్తిగల దగుటచేత ననాత్మానుకర్షమైన ప్రత్యక్షితి యందువృత్తిహీనంబైనను స్వతస్సిద్ధమైన యాత్మాకారమును వారింప నశక్యమగుటచేఁ జితియే ప్రధానముగాఁ దానుతిరో హితమై నిశ్చలనుగును. ఏకాలముననిట్లగునో యాసమయమున సమాహితుఁడని చెప్పంబడునని పరిగ్రహింపుము. (౧౯)అట్టి సమాహితచిత్త మేలాగున నుండునో వినుము. అర్జునా! చిత్తము నిరోధించి యాత్మసమాధిచేయునట్టి యోగి చిత్త

యోగో భవతి దుఃఖహా. ౧౭. యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే, నిస్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా. ౧౮. యథా దీపో నివాతస్థో నేంగతే సోపమాస్మృతా, యోగినో యతచిత్తస్య యుంజతో

స్థైర్యమునకు వాయుసంచారము లేనిప్రదేశమున నుండుటం జేసి కదలకయుండుదీపమే యుపమానముగాఁ జెప్పఁబడినది. (౨౦) కుంతీపుత్రా! ఇట్లు సమాధి నభ్యసించుచుండఁగా నెప్పుడు యోగానుష్ఠాననిరుద్ధమైన యతనిచిత్తము మిక్కిలి యుపరతి నొందునో, మఱియు నేతరుణమున నిట్టియోగి సమాధిచేతఁ బరిశుద్ధమగు నంతఃకరణముచేతఁ బరమాత్మను దానే యని సాక్షాత్కార మొనరించుకొని సర్వకాలము పరమానందమునొందునో యత్తరుణమున యోగము సిద్ధించె నని తెలియవలయును. ప్రత్యక్చైతన్యమును బరమాత్మాభిన్న ముగను, సచ్చిదానందఘనముగను, అనంతముగను, అద్వితీయ ముగను వేదాంతప్రమాణజన్యవృత్తిచే సాక్షాత్కరించుచుఁ బరమానందసాంద్రమగు నాత్మయందే తృప్తినొందునపుడు యోగసిద్ధి యైనట్లు తెలియవలయునని సారము. సమాధికే స్వరూపముచేతను ఫలముచేతను లక్షణమును నిర్ణయించుచు నదియే ముఖ్యయోగంబని తెలిపితినని మరి నిల్పుము. (౨౧) అంతములేనిదియు బుద్ధిచేతనే తెలిసికొనఁదగినదియు విషయ జన్యముకానిదియు నగుసుఖము నే సమయమున ననుభవించు చున్నాఁడో, యింతియగాక యాత్మస్వరూపమున నున్నవాఁ డయి యెప్పుడు నందుండి రవంతయేని చలనము నొందఁడో యప్పుడు యోగసిద్ధి యయ్యెనని యెఱుంగందగు. ఇదియే యాత్మయందు సంతోషము గలుగుటకు హేతువగును. (౨౨)

యోగమాత్మనఃఽ.ఽ.యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా, యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి. ౨౦. సుఖమాత్యంతికం యత్త ద్బుద్ధిగ్రాహ్యమతీంద్రియం, వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః.

అర్జునా! ఎట్టి యాత్మలాభము నొంది మరల దానికంటె బరు
షార్థము వేఱొకం డున్నదని తలంపఁడో, ఎట్టియాత్మతత్త్వ
మున నున్న వాఁడు శస్త్రపాతాదిదుఃఖము నెంతయధికముగాఁ
గలిగినను జలింపకయుండునో యది యోగమనఁబడును. దీనిచే
యోగమున కచలత్వము సుప్రతిపాదించితినని తెలియవలయును.
(౨౩) సర్వదుఃఖసంబంధాభావము యోగంబని యెఱుంగఁ
దగును. అట్టియోగము నీజన్మమునఁ గాకున్నను జన్మాంతరమున
నైన సిద్ధించునన్ననిశ్చయముతో, నిర్వేదరహితమగు చిత్తము
తోడను సాధింపవలయును. నిర్వేదరహితచిత్తమనఁగా నింత
కాలము శ్రమించి యభ్యసించితిని సిద్ధించినదికాదు. ఇంతకంటె
నధికశ్రమదాయక మేమియుండును? అనుననుతాపమే నిర్వేద
మనంబడును అదిలేనిచిత్తముచేత నఁగా నీజన్మమునఁగాని
మఱొకజన్మమునఁగాని సిద్ధింపఁగలదు. త్వరపడిన లాభమేమి?
అని ధైర్యముతోఁగూడినమనస్సుచేత నని యర్థము. యోగము
శాస్త్రాచారోక్తదేశజనితమగు నిశ్చయముచేత నభ్యసింపం
దగును. (౨౪) మతియు నాలకింపఁదగినవిశేష మిందుఁ గలదు.
సంకల్పమువలనఁ గలుగు కామముల నన్నింటిని వానిసంస్కా
రముగూడ లేకయుండునట్లు వదలిపెట్టి వివేకయుక్తమగు
మనస్సుచేత నింద్రియముల నన్నింటిని సర్వవిషయములనుం
డియు నిగ్రహింపవలయును. సంకల్పమనఁగా విషయములు
దుష్టములేయైనను వానియందశోభనత్వము చూడకుండుటచే

---

౨౧. యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః, యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే. ౨౩. తం విద్యాద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్,స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా. ౨౪. సంకల్ప

శోభనాధ్యాసమని యర్థము. అట్టిసంకల్పమువలన నీవస్తువు నాకుండిన చేలు. అనులక్షణముగల కామములు గల్గుచుండును ఆలాటి శోభనాధ్యాసప్రభవములగు విషయాభిలాషలను, కనఁబడుచుండు ప్రక్కందనవనితాదులయందును, కనఁబడని స్వర్గలోకకల్పద్రుమాప్సరఃప్రభృతులయందును, తనకమువె డలఁగ్రక్కిన పాయసమునందుంబోలె విచారమువలనఁ గలుగు నశోభనత్వనిశ్చయముచేత శోభనాధ్యాసము బాధితమగును. గాఁబట్టి తనయంతనే సకలలోకములఁ బొందునాశను వదల వలయును. ఇంద్రియప్రవృత్తి కామపూర్వకము కావున నట్టి కామము నశించుటచేతఁ జక్షురాదీంద్రియముల సకలవిషయ ములనుండి మరలింపవలయునని దీనిసారము. (౨౫) మెల్ల మెల్లఁగా ధైర్యయుక్తమగుబుద్ధితో విషయములనుండి విర మింపవలయును. మనస్సును ఆత్మనిష్ఠము గావించి యేమియుఁ జింతింపక యుండవలయును. ఎప్పుడైన నొకప్పుడు తప్పక యియ్యది సిద్ధింపఁగలదను నిర్విచారముచేత మెల్ల మెల్లఁగా గురూపదిష్టమార్గంబున మనస్సును నిరోధింపవలయును. ప్రాక్తనకర్మసంస్కారముచేత మనస్సు చలించునే నప్పుడు ధా రణచే దానిని స్థిరముగా నిలుపవలయుననియే దీనిభావము. (౨౬) కుంతీనందనా! చంచలము. అస్థిరమునగు మన స్సేవిష యము ప్రక్కకుఁ జలించునో యావిషయమందు దోష దృష్టిచేతను, వైరాగ్యసంపదచేతను దానినుండి మరలించి

ప్రభవాన్మాంస్త్యక్త్వా సర్వానశేషతః, మనసైవేంద్రియగ్రామం వినియమ్య సమంతతః. ౨౪. శనైశ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా, ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్. ౨౫. యతో యతో నిశ్చరతి

మనస్సు నాత్మసంస్థమును గావింపవలయును. రజోగుణ వశమున మనస్సు చలించుచే నప్పుడు మరలఁ బ్రత్యాహారముచేత దానిని వశీకరించుకొనవలయునని యెఱుంగం దగును. (౨౭) అర్జునా! యీరీతిగా ప్రశాంతమగు మనస్సుగల వాఁడు, మోహాదిక్లేశములు లేనివాఁడు, బ్రహ్మమే సర్వము ననునిశ్చయముగలిగి జీవన్ముక్తుఁడగువాఁడు, ధర్మాధర్మాదివర్జితుఁడునగు నీయోగికి నిరతిశయసుఖము సిద్ధించును. ప్రత్యాహారాదులచేత మాటిమాటికి మనస్సును స్వాధీనపఱచుకొనువానికి రజోగుణము నశించినంతనే యోగసుఖము గల్గుననిభావము. (౨౮) ఈరీతిగా నుక్తక్రమంబున నంతరాయములు లేక యెల్లప్పుడు యోగము నభ్యసించుచున్నయెడల బుణ్యపాపములు వదలి నిరాయాసముగా బ్రహ్మాభిన్నమగు నిరతిశయసుఖము నొందును. ఇదియే యోగాభ్యాసమునఁ గలుగుసుఖమని యెఱుంగుము. (౨౯) పార్థా! యోగమునకు ఫలమగు సర్వసంసారవిచ్ఛేదకారణంబగు బ్రహ్మైక్యదర్శనమును వివరించెద. ఇట్లు సమాధిచేయువాఁడు సాధులచేత విషమములుగాఁ దోఁచునట్టి సర్వభూతములయందును నిర్విశేషమైన బ్రహ్మైక్యదృష్టిగలవాఁడై తనను సర్వభూతస్థునిగాను, సర్వభూతములను దనయందే యున్నవానినిగాను జూచును. ఇదియే

మనశ్చంచలమస్థిరం, తత్ప్రతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్. ౨౬. ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్, ఉపైతి శాంతరజసం బ్రహ్మభూతమకల్మషం.౨౭. యుంజన్నేవం సదాత్మానం యోగీ విగతకల్మషః సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యంతం సుఖమశ్నుతే. ౨౮. సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని, ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః.౨౯.

బ్రహ్మసాక్షాత్కారలక్షణము. (౩౦) ఓయర్జునా! ఎవ్వఁడు నన్ను సర్వాత్మనుగా వాసుదేవునిగా సర్వభూతములయందును గాంచుచున్నాఁడో, సకలప్రాణులను నాయందుఁ జూచుచున్నాఁడో ఆతనికి నే నెప్పఁడును బ్రత్యక్షమయియే యుందును. వాఁడు నాకెప్పఁడును గనఁబడుచునే యుండును. ఆత్మజ్ఞానమునకు సర్వభూతాత్మకునిగా న న్నుపాసించుటయే ముఖ్యకారణమని యెఱుంగుము. (౩౧) సర్వభూతములయందు నేకాకారమునసున్న నన్నెవ్వఁడు తాను నాయట్లు సర్వభూతములయందు నేకాకారుఁడై నాతో నభేదమునఁ బొందుచున్నాఁడో యాయోగి యెట్టి యాచారముగలవాఁ డైనను నాయందే నిత్యముక్తుఁ డై యుండును. ఇట్టివాఁడు విధికి వశ్యుఁడు కాఁడని యెఱుంగవలయును.కర్మసన్న్యాసి యైయుండినను నాయందే యుండునుగాన నిట్టియోగి ముక్తుఁ డగును గాని భ్రంశము నొందఁడని నిశ్చయింపుము (౩౨)అర్జునా! ఎవ్వఁడు తనకేదిసుఖమో యది సర్వప్రాణులకును సుఖమనియుఁ,దనకేదిదుఃఖమో యదియే సర్వప్రాణులకు దుఃఖమనియు దననే యుపమానముగా గ్రహించి తెలిసికొని సర్వప్రాణులకు సుఖమునేచేయుచు హింసచేయక యుండునో ఆతఁడు యోగులలో నుత్తముఁడు. తత్త్వజ్ఞానమనోనాశవాసనాక్షయములనేకకాలమున నలవఱచుకొనుకొఱకు మహాప్రయత్నము చేయవలయునని యర్థము. అందీదై వ్రతజాతంబంతయు నన్ని

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,తస్యాహం న ప్రణశ్యామి సచమే న ప్రణశ్యతి. ౩౦. సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః, సర్వథా వర్తమానోఽపి సయోగీ మయి వర్తతే. ౩౧. ఆత్మౌపమ్యేన సర్వత్ర

తీయుఁడగు చిదానందాత్మయందు మాయాకల్పితంబు గావున మిథ్యయే యని తెలియందగు. ఆత్మయొక్కఁడనే సచ్చిదానందాద్వయుఁడను నేనసుజ్ఞానము తత్త్వజ్ఞానము. దీపజ్వాల సంతానమువలె వృత్తిసంతానరూపమునఁ బరిణమించుచున్నట్టియంతఃకరణద్రవ్యము మనస్సాత్మకమగుటంబట్టి మనస్సని చెప్పఁబడుచున్నది. అట్టిమనస్సునకు నాశమనఁగా వృత్తిరూపపరిణామమును వదలి సర్వవృత్తివిరోధియగు నిరోధాకారమునఁ బరిణామము పూర్వాపరపరామర్శము లేకయే హఠాత్తుగాఁ బుట్టుచున్న క్రోధాదివృత్తివిశేషమునకు హేతువగు చిత్తగతమగు సంస్కారవిశేషమే వాసన. పూర్వపూర్వాభ్యాసముచేతఁ జిత్తమునందు వాసింపఁబడునుగాన వాసన యనువేరుగలిగెను. అట్టివాసనకు క్షయమనఁగా వివేకజన్యమగుచిత్తప్రశమవాసనదృఢమగుటంజేసి బాహ్యహేతువున్నను, క్రోధాదులు పుట్టకుండుట యని భావము. అందుఁ దత్త్వజ్ఞానము కలుగఁగా మిథ్యాభూతమగు జగమునందు మనుష్యశ్వాదికమునందువలె బుద్ధివృత్తి యుదయింపకుండుటచేత నాత్మయు దృష్టుఁడగుటచేమరల వృత్తికినుపయోగము లేకుండుటవలన నింధనరహితాగ్నిహోత్రుఁడువలె మనస్సు నశించును. మనస్సు నశింపఁగా సంస్కారోద్బోధకమగు బాహ్యనిమిత్తము తోడుకుండునుగాన వాసన క్షయించుచున్నది. వాసనాక్షయముకాఁగా హేతువులేమిఁ గ్రోధాదివృత్తి యుదయింపదుగాన మనస్సు నశించును. అది నశింపఁగా శమదమాదిసంపత్తిచే దత్త్వజ్ఞాన ముదయించును. ఇట్లు తత్త్వజ్ఞానోదయముచేత

సమం పశ్యతి యోఽర్జున, సుఖంవా యదివాదుఃఖం సయోగీ పరమోమతః.

రాగద్వేషాదిరూప మగువాసన నశించును. అది నశింపఁగాఁ బ్రతిబంధము లేకపోవుటవలనఁ దత్త్వజ్ఞాన ముదయించును. ఈరీతిఁ బరస్పరకారణంబులని తెలియందగును. ఇదియే యిందు ముఖ్యవిషయము. ఇట్లు నన్ను భజించుయోగులు పెక్కండ్రుందురు కాని వారిలో సర్వభూతదయాళు వగుయోగియే యుత్కృష్టుఁడని సారము. (33) అని పరంతపుఁడు ఉపదేశింపఁగా నర్జునుఁడిట్లు ప్రశ్నించెను. శ్రీకృష్ణా! సమదృష్టింగూడిన యోగమును దేనిని నీ వుపదేశించితివో మనస్సు చంచలమగుటంజేసి యట్టియోగము స్థిరముగా నిలువఁజాలదని యూహించుచున్నాఁడను. (34) శ్రీకృష్ణా! మనస్సు మిగులఁ జంచలమైనది. శరీరేంద్రియములను క్షోభఁబుచునది. ప్రబలము. కావున దానిని వారింప శక్యముకాదు. అంతియకాక ఛేదింప శక్యముకానిది. కావున వాయువును నిగ్రహించుటయెట్లు శక్యముకానికార్యమో దానికంటె మనస్సు నిగ్రహించుట యసాధ్యమగుకార్య మని తలంచుచున్నాఁడను. తత్త్వజ్ఞానముకలిగినను బ్రారబ్ధకర్మభోగముపర్యంతము జీవించియున్న వానికిఁ గర్తృత్వభోక్తృత్వసుఖదుఃఖ రాగద్వేషాదిరూప మగుచిత్తధర్మము శ్లేశహేతువగుటంజేసి బాధితానువృత్తిచేఁ గూడ బంధమగుచున్నది. చిత్తవృత్తినిరోధరూపముయోగము గావున నద్దానిచే నది నివారింపఁబడుటంజేసి జీవన్ముక్తియని చెప్పఁబడుచున్నది. దానిని సంపాదించుటచేతనే యోగి యు

---

3౩. అర్జున ఉవాచ.—యోఽయం యోగస్త్వయాప్రోక్తస్సామ్యేన మధుసూదన, ఏతస్యాహం నపశ్యామి చంచలత్వా త్స్థితిం స్థిరాం. 34. చంచలం హిమనఃకృష్ణ ప్రమాథి బలవద్దృఢం, తస్యాహం నిగ్రహంమన్యే వాయో

త్కృష్టుఁడని చెప్పితిని. అర్జునా! బంధము సాక్షినుండి నివారింపఁబడుచున్నదా. లేక చిత్తమునుండియా? అని ప్రశ్నింపఁబడవచ్చును. అందుఁ బ్రథమపక్షము సరికాదు. తత్త్వజ్ఞానమువలననే సాక్షినుండి బంధను నివారింపఁబడును. కావున నది సరికాదనవలయును. ద్వితీయపక్షమునుగూడ యుక్తము గాదు. స్వభావము నివారింప శక్యముకాదు. విరోధి (ప్రారబ్ధకర్మము) యుండుటవలన శక్యమేకాదు. జలమునుండి చల్లఁదనమును, అగ్నినుండి వేఁడిని నివారింపఁగలుగుదుమా? చిత్తము ప్రతిక్షణపరిణామస్వభావంబగుటవలన ననుకారణమునఁ బ్రయాసపము సరికాదు. ప్రారబ్ధభోగకర్మ మవిద్యాతత్కార్యముల నశింపఁజేయుటకుఁ బ్రవృత్తమగుతత్త్వజ్ఞానమునకుఁ బ్రతిబంధముగావించి సఫలగ్రహణనిమిత్తము దేహేంద్రియాదికమును స్థాపించుచున్నది. ఆకర్మమునకును స్వఫలదుఃఖాదిభోగము చిత్తవృత్తులచేతనే తప్ప సంపాదింప నశక్యము. అకారణమున నొకప్పుడు స్వాభావికములగు చిత్తపరిణామంబులకుంగూడ నెట్లయిన యోగముచే నభిభవముచేయ శక్యమైనను, అప్పుడు కూడఁ దత్త్వజ్ఞానముకన్నను యోగముకంటెను బ్రారబ్ధఫలమగుకర్మము ప్రబలము కాఁబట్టి చిత్తచాంచల్య మావశ్యకములుగకమానదు. కావుననే యోగముచేఁ దన్ని వారణ మశక్యమని నేను స్వాజ్ఞానమువలననే తలంచుచున్నాను. ఈకారణమునఁ దనయుపమాననుచేత సర్వత్ర సముదర్శియగువాఁడు పరమయోగి యనుమాట యనుపపన్నమని నాభావము.

(౩౫) అర్జునునిసంశయమును దాని కాతఁ డుపన్యసిం

రివసుదుష్కరం. ౩౪. శ్రీభగవానువాచ.—అసంశయం మహాబాహోమనో

చినహేతువును విని భగవంతుఁడిట్లు పలికెను. మహాబాహూ! కౌంతేయా! మనస్సు చంచలము, నిగ్రహింపఁ దరముకానిది, అనుభావము నిశ్చయము. సంశయమే లేదు. అయినను యోగాభ్యాసముచేతను, వైరాగ్యముచేతను దాని నిగ్రహింప నవకాశము కలదు నీవు చిత్తవృత్తిత్వము చక్కఁగాఁ దెలిసికొంటివి కావున నాయుపదేశముచేతఁ దానిని గ్రహింపఁ జాలుదువని తోఁచెను. కాఁబట్టిసంతోషించుచున్నాఁడను. అసంయతాత్మునకుఁ బ్రారబ్ధకర్మము ప్రాబల్యము కాఁబట్టి యెంతశ్రమపడినను మనస్సు నిగ్రహింపఁ దరముకాకయుండును. సమాధిమాత్రోపాయుఁడగుయోగి సంయతాత్ముఁడగునుగావున నభ్యాసవైరాగ్యములచేసర్వవృత్తిశూన్యముగా మనస్సుచేయఁబడుచున్నది. నిగ్రహింపఁజాలని యసంయతాత్మునికన్న సంయతాత్ముఁడగు నిగ్రహీతకుఁ గలవిశేషమిదియే. మనోనిగ్రహమునకు మార్గములు రెండు. హఠము క్రమము అనునివియే యా రెండు. ఆరెండింటిలోఁ జక్షుశ్శ్రోత్రాదిజ్ఞానేంద్రియములు వాక్పాణిపాదాదికర్మేంద్రియములు తద్గోళకములనుమాత్రము నిరోధించుటంజేసిహఠమున నిగ్రహింపఁబడుచున్నది. ఆదృష్టాంతముచేతనే మనస్సునుగూడ హఠమున నిగ్రహింపఁగలమని మూఢులకుభ్రమకలుగును. ఆమార్గమున నామనస్సునిగ్రహింప శక్యముకానేకాదని యెఱుంగుము. తద్గోళకమగుహృదయకమలము నిరోధింప శక్యముకాదు. కాఁబట్టి క్రమనిగ్రహమే యుక్తము. అనువిషయమే యీయుపదేశసారమనితలంపును. క్రమనిగ్రహమునందనిన అధ్యాత్మవిద్యాధిగమమొక్కటియేయుపా

దుర్నిగ్రహం చలం, అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే.

యము. అది దృశ్యము మిథ్య యని బోధించును. దృగ్వస్తువు పరమార్థసత్యపరమానందప్రకాశమని తెల్పును. అట్లయినపుడు తనకు గోచరములగుదృశ్యములు మిథ్య యగుటంజేసి వాని యందుఁ బ్రయోజనము లేదనియుఁ, బ్రయోజనవంతమగు పరమార్థసత్యపరమానందస్వరూపమైన దృగ్వస్తువు స్వప్రకాశమగుటంజేసి తనకగోచరమనియుఁ దెలిసి చిత్తము దారువులు లేని యగ్నివలెఁ బనయంతనే యుపశాంత మగుచున్నది. ఇంకెవ్వరు బోధింపఁబడినను దత్త్వమును దెలియంజాలరో యెవ్వఁడు మఱచునో వారలకు సాధుసహవాసమే యుపాయముగాని వేఱొక్కటి లేదు. సాధువులగువారు పలుమాఱు బోధింతురు. మఱువకుండఁ జేయుదురు కదా. ఇంక నెవ్వఁడు విద్యామదాదిదుర్వాసనచేతఁ బీడింపఁబడి సాధువుల ననుసరింప నిష్టపడఁడో వానికిఁ బూర్వోక్తవివేకముచేత వాసనాపరిత్యాగమే యుపాయము. మఱియు నెవ్వఁడు వాసన లతిప్రబలములగుటచేతన వానిని విడువఁజాలకయుండునో వానికిఁ బ్రాణస్పందనిరోధమే యుపాయము. ప్రాణస్పందమును వాసనయుఁ జిత్తప్రేరకములు గావున వానిని నిరోధించినయెడలఁ జిత్తశాంతి యుపపన్నమగును. ఇందుఁగలసార మిదియనియెఱుంగుము. ఇదియే మనోనిగ్రహోపాయము. ఈయుపాయముతప్ప వేఱొండుపాయముచేత నది సాధ్యము కాదు. చంచలమగు దాని నీయుపాయముచేతనే నిగ్రహింపవచ్చునని నిశ్చయించుకొనుము.

(౩౬) మనోనిగ్రహము లేనివానికి యోగము సిద్ధింప

---

౩౬. అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః, వశ్యాత్మనా తు

దని నాయభిప్రాయము. మనస్సును నిగ్రహించి వెండియుఁ బ్రయత్నముచేయువానికి మాత్రము పూర్వము చెప్పినయు పాయమువలన యోగము సాధింప శక్యమగును. తత్త్వజ్ఞాన ముకంటెఁ బ్రబలమైన ప్రారబ్ధభోగమగుకర్మముచే స్వఫలగ్ర హణార్థము మనోవృత్తులు పుట్టింపఁబడుచుండఁగా నెట్లు వాని నిరోధింప సాధ్యమగునని ప్రశ్నింతువేమో యని యీయు పాయమును దెల్పితిని. ఇదియే యీవిషయమున సిద్ధాంతము.

(౩౭) అని యిట్లు భగవంతుఁడుపదేశింపఁగా విని యర్జునుఁడు శ్రీకృష్ణా! అనేకవిఘ్నములవలన దృఢప్రయత్న ములేనివాఁడయి శ్రద్ధతోడ యోగము ననుష్ఠించుచుండి మరణకాలమున నింద్రియవ్యాకులతచేత యోగమునందు స్మృతితప్పినవాఁడు యోగఫలమును బొందనేరఁడుకదా. అట్టి వానికి నేగతి గలుగును? చెప్పుము. (౩౮)ఇట్లా శ్రేయము లేక బ్రహ్మప్రాప్తిమార్గమునందు సిద్ధినొందనివాఁడు కర్మమార్గ మునుండియు, యోగమార్గమునుండియు భ్రష్టుఁడై పెనుగా లికిఁ జెదరినమేఘమువలె నశించునా? ఓమహాబాహూ! నశిం పఁడా; నాకుం దెలియఁజెప్పుము. (౩౯) శ్రీకృష్ణా! నా కీసందే హమునిశ్శేషముగాఁదీర్పవలయును. నీవుదక్క-నీసంశయమును

యతతా శక్యోవాప్తు ముపాయతః ౩౬.అర్జునఉవాచ.—అయతిశ్శ్రద్ధయో పేతో యోగాచ్చలితమానసః, అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి. ౩౭. కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి, అప్రతిష్ఠో మహాబావో విమూఢో బ్రహ్మణిపథి. ౩౮. ఏతన్మే సంశయంకృష్ణ ఛేత్తు మర్హస్యశేషతః, త్వదన్యస్సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే. ౩౯.

దీర్చువారు నాకు మఱెవ్వరును లేరు. సర్వజ్ఞుఁడవగు నీవే నాయీసంశయమును దీర్పవలయును.

(౪౦) అని ప్రశ్నింపఁగా నర్జునునకు సదుత్తర మీయం దలంచి భగవంతుఁ డిట్లనియెను. పార్థా! అట్టియోగభ్రష్టున కీలోకమునందు వినాశము లేదు. అట్లే పరలోకమునందును వినాశము లేదు. వత్సా! శుభకర్మమును జేయువాఁ డెప్పుడును దుర్గతిని బొందఁడు. (౪౧) కర్మసన్న్యాసి యై యోగమార్గమునందుఁ బ్రవర్తించి యోగమునుండి భ్రష్టుఁడగువాఁడు హయమేధాదిమహాయజ్ఞములుచేసినవారికిఁ గలుగుపుణ్యలోకములను బొంది యచ్చట బ్రాహ్మమానముచేతఁ బెక్కువత్సరములు భోగము లనుభవించి యామీఁద యథాశాస్త్రానుష్ఠాతలగు శ్రీమంతులయిన మహాపురుషులగృహమునందు జన్మించును. (౪౨) లేక దరిద్రులయి బ్రహ్మవిద్యావంతులగు యోగులకుల మునందే యాయోగభ్రష్టుఁ డుదయించును. లోకమునం దిట్లు యోగికులంబునందు జన్మము మిక్కిలి దుర్లభమని తెలియము. (౪౩) కురునందనా! యోగివంశమున జన్మించి పూర్వజన్మకృత మగునాత్మవిషయబుద్ధిని బొందుచున్నాఁడు. ఆసంస్కారము వలన మునుపటికంటె నధికముగా నది సిద్ధించునిమిత్తము

శ్రీభగవానువాచ.— పార్థనైవేహ నాముత్ర వినాశస్తస్యవిద్యతే, నహికల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి. ౪౦. ప్రాప్య పుణ్యకృతాంల్లోకానుషిత్వాశాశ్వతీస్సమాః, శుచీనాం శ్రీమతాంగేహే యోగభ్రష్టోఽభిజాయతే. ౪౧. అథవా యోగినామేవ కులే భవతి ధీమతాం, ఏతద్ధిదుర్లభతరం లోకే జన్మ యదీదృశం. ౪౨. తత్ర తంబుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికం, యతతేచతతో భూయ స్సంసిద్ధౌ కురునందన. ౪౩. పూర్వాభ్యాసేన తేనైవ.

యత్నముచేయును. (౪౪) పూర్వజన్మమునందుఁ జేసినయాయ భ్యాసముచేతనే యతఁడు ఇచ్ఛలేనివాఁడైనను మరల యోగా భ్యాసమునకు నాకర్షింపఁబడుచున్నాఁడు. అక్కారణముచేత యోగము నెఱుంగఁగోరి దానియందుఁ బ్రవర్తించినవాఁడుఁ గూడఁ గర్మానుష్ఠానఫలమునకన్న నధికఫలమును బొందు చున్నాఁడు (౪౫) అధికప్రయత్నముచేయునట్టియోగియో చిత్తశుద్ధిగలవాఁడగుచు ననేకజన్మములయందు యోగా భ్యాసము చేయుటవలన వృద్ధినొందిన సంస్కారబలమువలన సమ్యగ్దర్శనమునొంది పరమగతి నొందుచున్నాఁడు. (౪౬) అర్జునా! యోగి తపస్వులకన్ను, శాస్త్రజ్ఞులకంటెఁ, గర్మానుష్ఠానపరులకంటెను మిగుల నధికుఁడు. అందువలన నీవు యోగి వగుము. (౪౭) యోగులలో నానాదేవతోపాసనము చేయువారలలో నాయందే యంతఃకరణమును సమాహితము గావించి యెవ్వఁడు శ్రద్ధతో ననన్నే సేవించుచున్నాఁడో యతఁడు యోగిశ్రేష్ఠుఁడని నాభావము.

ఆత్మసంయమయోగము, సంపూర్ణము.

ప్రీయతే హ్యవశోఽపి సన్, జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే. ౪౪. ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః, అనేకజన్మ సంసిద్ధస్తతో యాతి పరాం గతిం. ౪౫. తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః, కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున. ౪౬. యోఽపి మామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా, శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః. ౪౭.

ఆత్మసంయమయోగః.

భక్తులారా! ఆత్మసంయమయోగమను నాఱవయధ్యాయమును బఠించితిరి. ఈయధ్యాయ ముపదేశించుటలో భగవంతునితాత్పర్య మేమని మనకు సర్వేశ్వరుఁ డొసంగినబుద్ధిబలమున నించుక యరయుదము. ఈయధ్యాయముతోఁ గర్మకాండము ముగిసెనని కొందఱందురు. అది మిగుల సాహసము. ఏలయనఁగా నీగీతాశాస్త్రమంతయు నట్టునటకుఁ గర్మసిద్ధాంతమును దెలుపునుగాని యితరము కాదనియు దానికనుగుణములుగా నితరవిషయము లుండుననియు మున్నే వ్రాసియుంటిని. ఆవిషయమునఁ జర్చింప నవసరము. ఈయాత్మసంయమయోగసారమును జిత్తగింపుఁడు. తొలుదొల్త శ్రీకృష్ణుఁడే యర్జునునిప్రశ్న మక్కఱలేకయే కర్మసిద్ధాంతమును బ్రశంసించెను కర్మమున కంగములు అగ్నిపూజయుఁ దపోదానాదిక్రియలు. అవిలేనివాఁడుమాత్రమే సన్న్యాసికాఁడు. యోగియుఁగాఁడు. ఇంక నెవ్వరనఁగా ఏమానవుఁడు కర్మముల నాచరించుచు వానిఫలములను గోరక నిత్యనైమిత్తికక్రియలు చేయునో అట్టికర్మనిరతుఁడు సన్న్యాసియు, యోగియు నగును. అనఁగా భావమేమి? నిత్యనైమిత్తికక్రియలు విధివిహితములుగా నాచరింపవలయునేకాని తత్ఫలానుభవను నాశింపరాదనియు నట్టివాఁడు సన్న్యాసియు యోగియు ననియేకదా. కర్మముల నాచరింపనిశుకప్రభృతులు యోగులుకారా? అన్న ప్రశ్నము రావచ్చును. సమాధాన మేమనఁగాఁ బ్రాగ్జన్మమున సత్కర్మముల నాచరించి జన్మాంతరమునఁ దత్ఫలభూతమగు సన్న్యసము నొందును. యోగము నభ్యసించును. ఎవ్వాఁడుగాని కర్మాచరణము మాని యున్నతాధికారము నొందఁజాలఁ

డనుట నిరంకుశసిద్ధాంతము. కాబట్టియే కర్మమున కనాదిత్వము చెప్పబడినది. కర్మముల కనాదిత్వ మంగీకరింపకున్న వేదాంత మవ్వల నొక్కయడుగైన సాగదు కర్మముల నంగీకరింపకున్నచో బ్రారబ్ధమనునదియే లేకపోవును. మూలచ్ఛేదకమగునాసిద్ధాంతము నాస్తికులుతప్ప నెవ్వ రంగీకరింపరు. శుకాదు లేమికర్మముల నాచరించి జన్మమునుండి యోగులైరయ్యా యనియడుగరాదు. ప్రాక్కర్మనిరతిఫలమే యది యని యెఱుంగఁదగు. నిన్న నాహారమును గొనకయున్న నేఁడుదయమునఁదనువు బలవంతము కానేరదు. నేటియారోగ్యము నిన్నటి యాహారఫలభూతమే యగును. కావుననే కర్మసిద్ధాంత మప్రతిహత మగును. ఆవిషయమును గుంతీనందనునకుఁ దెలుపుటకే శ్రీహరి ప్రయత్నించెను కర్మఫలములను గోరకయుండుటచే మనస్సు పరిశుద్ధమగును. అనఁగా భగవదనుగ్రహపాత్ర మగును. సన్న్యాసమనఁగా నదియేనిదా. కాషాయదండధారణమునూత్రమే కాదుకదా. సంసారమును ద్యజించుట సర్వత్ర పరమేశ్వరునిగాంచుట యనునవియే సన్న్యాసమునకు లక్షణములు. అట్టివాఁడే సన్న్యాసి. యోగియు నతఁడే. ఎన్ని శాస్త్రములు చదివినను మనసు పరిశుద్ధము కాదు. యోగము నభ్యసించినచో యది పావనమగును. అనఁగా ఫలముల నాశింపదు. శాస్త్రము పఠించినవాఁ డొకఁడు. యోగము నభ్యసించువాఁ డొకఁడు. ఈయిరువురిలో యోగాభ్యాసరతుఁడు తరించును. శాస్త్రపాఠము గావించువాఁడు తరింపఁజాలఁడు. శాస్త్రపఠనఫలమే యోగము. దాని కర్తృఁడయ్యు నాచరింపని వాఁడు తరించుననుట మూఢవాదము. ఆచరణము ముఖ్య

మనియు, విషయపరిజ్ఞానము దానికి సాధనమగుననియుఁ బెద్దల మతము. పెద్దలనఁగా స్వానుభవమున విషయము నెఱుంగు వారని భావము. శాస్త్రజ్ఞానము వ్యర్థమా యనరాదు. అయ్యది కర్మపరిపాకావస్థయందు ఫలించును. కావున భగవంతుఁడు కర్మయోగికి సన్న్యాసికి భేదము లేదని స్థాపించెను. ఈవిషయ మీయధ్యాయమున రెండవశ్లోకము తేటపఱచును. అసన్న్యస్తసంకల్పుఁడు యోగి యొక్కఁడును గాఁ జాలఁడనఁగా భావమేమి? కరతలామలకమేకదా. మూఁడవ శ్లోకము మఱింత చక్కఁగా నీవిషయమును బోధించును. కర్మమే కారణమగునని శ్రీహరి స్పష్టముగా బోధించెను. "నహి కారణం వినా కార్యస్యోత్పత్తిః" అని పెద్దలు నిరూపించిరికదా. భగవంతుఁడు లేక జగత్తు కలుగనేరదు. అట్లే కర్మము లేక యోగము సిద్ధింపదు. కర్మయోగి ఫలాభిసంధిగలవాఁడగునేని కర్మయోగి యనఁబడఁడు. కర్మసిద్ధాంతమును దుర్వినియోగముచేసినవాఁడగును.

యోగారూఢుఁడనఁగా సర్వసంకల్పసన్న్యాసి యని శ్రీభగవంతుఁడు శాసించెను. సత్కర్మానుష్ఠానఫలము సంకల్పరాహిత్యమే యని స్పష్టమయ్యెఁగదా. ఎప్పుడాకార్యము సాగునో యప్పుడాకర్మయోగి యోగారూఢుఁడనంబడును. పరిపక్వమనస్కుఁడగునని సారము. దీనిచేత నర్జునా! కర్మముల నాచరింపుము. తత్కర్మఫలములను గోరకుము. దాన భగవంతుఁడనగు నేను ప్రీతుఁడ నగుదును. అపుడు తరింతువు. ఈయుద్ధకర్మము దారుణము. సాపఫలదమును నిరర్థకఘటాలోచనము మానుము. కర్మాచరణపరాయణుఁడవు కాకయున్న

నధగతితుండవగుదువని బోధించెనని మనము గ్రహింపవల
యును. ఈయుపదేశమువలన నాతనిమనస్సు పక్వమగునది
కాదని యెంచి యింకొక్కవిషయమును దెల్పెను. సంసారము
ఘోరరూపము. సాగరమునకంటె దుస్తరమైనది. దీనిని దాటు
టకు నౌక వేఱొక్కటి కానరాదు. తన్నుఁ దా నుద్ధరించుకొ
నఁదగు. అనఁగా భగవదనుగ్రహమునకుఁ బాత్రుఁడు కావలయు.
అపుడు సాగర మింకిపోవును. అట్లుగాకున్న నది యనంత
మగును. అట్టి సంసారసాగరమునుండి తన్నుద్ధరించుకొనక
యందులోఁ బడిపోవునట్లు చేసికొనువానికంటె మూర్ఖుఁడు
కలఁడా. అనఁగాఁ గర్మరూపుఁడ నగుననున్ను న్యాయమార్గమున
నుపాసింపకయుండుటే మూర్ఖత్వము. ఫలాభిసంధిరహితుఁ డై
కర్మముల నాచరించువాఁడు తన్నుఁదా నుద్ధరించుకొనఁగలఁడు.
అపుడు తనకు బంధు వెవ్వఁడు? తానే. అట్లు చేయనిచోఁ
దనకు శత్రు వెవ్వఁడు? తానే. అర్జునా! ఆలోచించుకొనుము.
ఏదియు క్రమమో? అని భగవంతుఁడు హెచ్చరించెనుగదా.
కర్మ మాచరించుట ముఖ్యతమమని తెల్పుట యింతకంటె
నెట్లు?

ఇంద్రియనిగ్రహము ప్రధానమనియు నది లేకున్నఁ గర్మ
ఫలత్యాగము శక్యము కాదనియు నాకార్యముచేసికొనినఁ
దనకుఁ దానే బంధువగుననియు నది లేకున్నఁ దనకుఁదానే
శత్రువగుననియు స్వామి యుపదేశించెను. ఇంద్రియముల వశీక
రించుకొని ప్రశాంతుఁడై యుండువానికిఁ బరమాత్మ యాత్మ
యందే కనఁబడుచుండును. అదియే యానందము. దాని నను
భవించుటయే ముక్తి. ఆయానందము కలిగినదా లేదా యన్నం

దులకుఁ బరీక్ష శీతోష్ణాదిద్వంద్వములయందు సమబుద్ధి కుదుపు టయే యని హరి తెల్పెను. బంగారమునకు సానఱాయి యెట్టిదో తరించుపూరుషునకు ద్వంద్వసమబుద్ధి యట్టిది. అని కదా దీనిభావము. కాంతేయా! జయాపజయములయందు సమ బుద్ధి నునుపుము. మానావమానములయందు నట్లే మది నుం చుము. అనఁగాఁ గర్తృత్వాభిమానమును వదలుమనియే యీయుపదేశసారము. ఏకాంతముగనుండి చిత్తమును దేహా మును సంయతము లగునట్లుచేసి యాశామాని పరిగ్రహమును మానియుండవలయునని మఱియుఁ దెల్పెను. మనస్సు సమా హితముగా నుండునట్లు చేసికొనుమనియు జయింపవలయు ననుతృష్ణ యుండరాదనియు రాజ్యము దొరకుననునది మంచి యూహాకాదనియు నివిలేనిచో నీయంతఃకరణము పావన ముగా నుండఁజాలదనియుఁ బరమాత్మభావము. మన స్సేకా గ్రముగా నిలిచియుండుటకే ధ్యానయోగము నుపదేశించెను. యోగమునకుఁ దగుసాధనములఁ గొన్నింటిని దెలిపెను. అట్లేల? అని ప్రశ్నింపరాదు. అర్జునునకు యోగశాస్త్రమును పాఠముచెప్ప హరి పూనలేదు. మనస్సంశయములను దొలఁ గించి కర్తృత్వాభిమానము కలుగకుండ నొనరించి యుద్ధము చేయఁ బురికొలుపుటకే యీయుపదేశము. శరచాపములు పాఱవైచి సన్న్యసింపుమని చెప్పుటకు హరిపూనెనా? లేదు. మనోదౌర్బల్యము కలదని యెఱింగి దానిం దొలఁగించినఁగాని యీతని కీకార్యముచేయనుత్సాహజనింపదని నిశ్చయించి దానికిఁ దగుసాధనములఁ దెలుపనే పూనెను. యోగికావలయు ననఁగా నదియే భావము.

ఇంతదూరము శ్రీహరి యుపదేశింపగా విని యర్జు నుడు స్వామీ! సమత్వము నభ్యసింపుమని నీవుపదేశించిన యోగము ఫలింపదని తలంతు. మనస్సు చంచలముకదా. దానిని జయించినగాని యోగ ములవడదు. యోగ ములవడి నగాని యాచాంచల్యము వీడదు. ఈయనోన్యాయ్యదో షము దుర్నివారమని ప్రశ్నించెను ఓహో! నాయుపదేశము నీతడు గ్రహింపజాలకున్నాడని హరి తలంచి యెట్లని పని సంశయము తీర్పదగునని యూహించి కౌంతేయా! నీవిక దరింతువు. ఏలయనగా మనస్సు చంచలమని గ్రహించితివి. అది దుర్నిగ్రహమనియు నెఱింగితివి. వాయువును మూటగ ట్టుటవంటిదనియు గ్రహించితివి. కాన దాని నిగ్రహించుమార్గము గ్రహింపగలవు. అని పొగిడి అభ్యాసవైరాగ్యములచే దాని నిగ్రహింపవచ్చునని పలికెను. అజ్ఞానున కుపదేశించుట సామాన్యముకాదు. ఆతనిమార్గము ననుసరించి మెల్లమెల్లగా నుదాహరణములఁ జూపుచు నెఱిగింపవలయును. కనుకార్జు నుడే శ్రీహరి యవలంబించెను. ఈయుపదేశమున నర్జునుని చిత్త మించుక మార్పుకొంది యింకొకశంకను గల్గింపజాలెను. యోగము నభ్యసించి యది ఫలింపకమున్నే మరణించినవాని గతి యేమగునని యే యాసందేహము. ఈశంకను దొలఁగించిన నీతనికి స్థైర్యము కలుగునని యూహించి హరి యిట్లుబోధించెను. యోగభ్రష్టుఁడు ఇలోకమునందు నాశనము లేదనుటయే కాదు, పరలోకమునందు నాశనము లేదు. మంచికార్యములుచేయు వానికి దుర్గతియే లేదు ఫలమేమనగా సకలపుణ్యకార్యములు చేసినవాని కేపుణ్యలోకములు గల్గునో యాపుణ్యలోకములు

గల్గును. చాలాసంవత్సరములుండి పరిశుద్ధులగు శ్రీమంతుల యింట జన్మించును అని. దీనిభావమేమి? కర్మఫల మనుభవించు టకే జన్మమని కాదా. కర్మఫలత్యాగికిఁ బునర్జన్మము లేదని కాదా. ఇట్లు చంచలమగుమనస్సు చిరకాలయోగాభ్యాసమున నిశ్చల మగునట్లు చేసి పరమగతినొందును. తపస్సుచేయువారికంటెను, జ్ఞానులకంటెను, కర్మముల నాచరించువారికంటెను యోగి యుత్కృష్టుఁడు. కావున నర్జునా! నీవు యోగివి కమ్ము. అని భగవంతుఁ డుపదేశించెను. ఇందుఁగల భగవంతుని తాత్పర్య మేమి? అన్నింటికంటె యోగముత్కృష్టమగును. దాన యోగి యుత్తమో త్తముఁడనియేకదా. తపస్సునకు జ్ఞానమునకుఁ గర్మ మునకు యోగము ప్రధానము యోగాభ్యాసమునఁగాని మనస్సు పరిశుద్ధము అచంచలము కాదు. అవిగల్గినఁగాని చేయఁ బూనుతపస్సు సఫలము కాదు. అది యైనంగాని జ్ఞానము కుదు రదు జ్ఞానముతోఁ గూడి చేసినఁ గాని కర్మములు విధిమంత ములు కావు. కావున యోగము సకలకార్యములకు మూలా ధారము. స్థూణానిఖననన్యాయము ననుసరించి యోగము పరమమైనది.

ఇట్టిదానిఁ గొంద ఱలసులు యోగాభ్యాసము గానడి విద్యవంటిదనియు, జ్ఞానము ప్రధానమని యందురు. పాపము! వారికి మనోనిరోధమునకు యోగముతప్ప వేఱుమార్గము లేదని తెలియదు. వైరాగ్యముకూడఁ గలదు. అది యలవడు టెట్లు? సర్వమునకు మూలాధారము మనోనిగ్రహము. అది యోగాధీనము. కావుననే యోగి సర్వోత్కృష్టుఁడని శ్రీహరి పలికెను గృహమునకు స్తంభ మాధారము. తత్పతనమున

నదియుఁ బడును. అట్లు యోగాధారమగు మనోనిగ్రహము తదభ్యాసాభావమున నిలువనేరదు. అలసులు కానివా రద్దాని నాక్షేపింపరు. అలసులకు యోగాభ్యాస మసాధ్యము. అది మిగులఁ గష్టసాధ్యము గురుసేవాలభ్యము. ఆశ్రమమున కోర్వఁజాలక క్లేశములని నాలుగుమాటలు నేర్చుకొని యెల్ల రకు నుపదేశించుచుందురు. ఆమాటలు నమ్మి కొందఱు మోస పోవుదురు. అట్టివారినోరు మూయించుటకే పరాత్పరుఁ డీ మాటఁ జెప్పెను. కావున యోగాభ్యాసము ప్రధానమని నమ్మ వలయు.

మహాశయులారా! కర్మయోగమున కుపకరణములగు నాఱధ్యాయములు పూర్ణములయ్యెను. ఈయధ్యాయము నందు బుద్ధిశుద్ధిహేతువగు కర్మయోగమున కవధిని గనఁ బఱచి యంత సర్వకర్మసన్న్యాసము నొనర్చినవానికిఁ సాంగమగు యోగమును వివరించి మనోనిగ్రహమునకు నుపాయము నుప దేశించి యోగభ్రష్టునకుఁ బురుషార్థము లేదన్న యనుమాన మును దొలఁగించి భగవంతుఁడు కర్మతత్త్వమును నిరూపిం చెను. కావునఁ గర్మము ఫలాభిసంధిరహితముగా నొనరించిన భగవత్ప్రీతికిఁ బాత్రుఁడగును. గీతాశాస్త్రమున నీకర్మసిద్ధాం తమే చేయఁబడినది. అర్జునుని సన్న్యాసినిఁగాఁ జేయఁబూని పరమాత్మ యుపదేశింపలేదు. యుద్ధముచేయ నుత్సాహవం తునిగాఁ జేయఁబూనెను. కర్మసిద్ధాంతమును బోధించి కర్తృ త్వాభిమానమును దొలఁగించి యతనిమనస్సు ధైర్యయుక్త ముగాఁ జేయఁబూనెను. కావున లోకసంగ్రహమునకై యోగులుకూడఁ గర్మము నాచరింతురు. అస్మదాదులమాట

విశేషించి చెప్పనేల? ఇఁక బై భాగమున నేమి యుపదేశించెనో యని పరికింతము.

ఏడవ అధ్యాయము.

జ్ఞాన విజ్ఞానయోగము.

(౧)ఇట్లు శ్రీహరి యర్జునునకు బోధించి యాతని మనస్సు సంశయరహితముగఁ జేయందలంచి మఱియు నిట్లు చెప్పెను అర్జునా! యోగము సభ్యసించుచు నేనే యాశ్రయముగాఁ గలిగి నాయందే యాసక్తిగలవాఁడ వగుచు నన్ను సర్వలక్షణములతో నిస్సంశయముగా నెట్లు తెలిసికొనఁగలవో యాపద్ధతిని చెప్పెద. ఆలకింపుము. (౨) ఎద్దానిఁ దెలిపినయెడల నిఁక నేదియుఁ దెలియవలసినది యుండదో యట్టి మద్విషయజ్ఞానమును సాక్షానుభవయుక్తముగా నీకుఁ గొదువలేకయుండఁ దెల్పెదను.(౩)మానవులలోఁ బెక్కండ్రలో నొక్కఁడు సిద్ధికొఱకుఁ బ్రయత్నించును. ఆగితిగాఁ బ్రయత్నించుమహాపురుషులలో నొకానొకఁడు నన్నుఁ జక్కఁగాఁ దెలియుచున్నాఁడు. మహాఫలప్రదమగు నీజ్ఞానము నాయనుగ్రహము లేనిచో లభింపఁజాలదు. నాయనుగ్రహముభక్తిలేనివానికి లభింపదు. కావున నాయం దత్యంతభక్తిగల నీకు వివరించుచున్నాఁడను. (౪) పృథ్వీతన్మాత్ర మగుగంధము, జలతన్మాత్ర మగురసము అగ్ని

మయ్యాసక్తమనాఃపార్థ యోగం యుంజన్మదాశ్రయః, అసంశయం సమగ్రంమాం యథాజ్ఞాస్యసి తచ్ఛృణు. ౧. జ్ఞానంతేఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః, యత్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్యమవశిష్యతే. ౨. మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే, యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తితత్త్వతః. 3. భూమిరాపోఽనలో వాయుః

తన్మాత్రమగురూపము, వాయుతన్మాత్రమగు స్పర్శము, ఆకాశ తన్మాత్రమగుశబ్దము,అహంకారము,మహత్తత్వము,అవ్యక్తము ననుభేదంబుల నాప్రకృతి యెనిమిదివిధములుగా భిన్నమయి యున్నది. ప్రకృతిద్వారమున సృష్ట్యాదికర్తయని ప్రతిజ్ఞాతమగు నీశ్వరతత్త్వము నిరూపింపవలయును. అందులకై పరాపరభేదం బునఁబ్రకృతిద్వయమును వివరించుటకే యీవిషయమును దెల్పి తినని గ్రహింపుము (౫) ఇపుడు చెప్పినది యపరప్రకృతి. ఈయ పరప్రకృతికంటె వేఱైనదియుఁ బరిశుద్ధమయి, నా కాత్మభూత మైనదానిని, జీవభూతమగుచు నీజగమునెల్ల ధరించుచున్న దానిని, నాపరప్రకృతి యని యెఱుంగుము. (౬) సర్వభూత ములకు నా యీరెండుప్రకృతులే కారణములని తెలియుము అందువలన నేను సమస్తజగత్తునకు నుత్పత్తినాశములకుఁ గారణం బగుదును. ఈప్రకృతిద్వయమునందును గార్యలింగ కానుమానము ప్రమాణమని తెల్పితిని దానిమూలమున జగ త్సృష్ట్యాదికారణుండ నని తెల్పితిని. ఈవిషయమును జక్కఁగా నెఱుంగుము(౭)ధనంజయా! నాకంటె నితరమైన స్వతంత్రకార ణమేదియు లేదు. అందువలన నాయందు నీజగత్తు సమస్తమును సూత్రమునందు మణులుంబోలె నిలిచియున్నది. (౮) నేను

ఖం మనో బుద్ధిరేవచ, అహంకార ఇతీయంమే భిన్నా ప్రకృతిరష్టధా. ౫. అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరాం, జీవభూతాం మహా బాహో యయేదం ధార్యతే జగత్. ౬. ఏతద్యోనీని భూతాని సర్వాణీ త్యుపధారయ, అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా. ౭. మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ, మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ. ౮. రసోఽహ మప్సు కౌంతేయ ప్రభాస్మి శశి

జలమునందు రసరూపుడనై యున్న వాడను. చంద్ర సూర్యుల యందుఁ బ్రకాశరూపుడను. సర్వవేదములయందుఁ బ్రణవ రూపుడను. ఆకాశమందు శబ్దరూపుడను. పురుషులయందుఁ బౌరుషరూపమున నుండువాడను. ఇట్లనుటచే జగత్తునకు స్థితిహేతువు నేనని యెఱుంగుము. (౯) భూమియందు సురభి గంధముగ నున్నాడను. అగ్నియందు దీప్తిరూపుడనై యున్నాడను. సర్వభూతములయందును జీవరూపుడనై యున్నాడను. తపస్వులయందుఁ దపస్సునై యున్నాడను. (౧౦) పార్థా! సర్వభూతములకును సనాతనమగుబీజము నేనని యెఱుంగుము. మతీయు బుద్ధిమంతులలో బుద్ధిని నేను. తేజస్వులలోఁ దేజస్సు నేనే. (౧౧) ఓభరతర్షభా! బలవంతుల యెడఁ గామరాగములు లేనిబల మేదియో నేను. మతీయు ధర్మమునకు విరుద్ధముకాని కామము నేనే యని తెలిసి కొనుము. కామమనఁగా నప్రాప్తమగువస్తువునం దభిలాషము రాజసము. రాగమనఁగాఁ గోరినవస్తువుప్రాప్తమయినను వెండియు నధికమునందుఁ జిత్తరంజనాత్మకమైన తృష్ణయను పేరుగలది కామము. వానిచే వర్ధింపఁబడిన బలవంతులబలము నేనే. సాత్వికమగు స్వధర్మానుష్ఠనసామర్థ్యము నేనని సారము. స్వధర్మముతో నవిరుద్ధమైనది స్వభార్యయందుఁ బుత్రోత్పత్తి మాత్ర

సూర్యయోశ్చ, ప్రణవస్సర్వవేదేషు శబ్దఃఖే పౌరుషంనృషు. ౮. పుణ్యోగంధఃపృథివ్యాంచ తేజశ్చాస్మి విభావసౌ. జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు. ౯. బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనం, బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్. ౧౦. బలం బలవతాం చాహం కామ

మున కుపయోగి యగునట్టి కామము నేనే యని పరిగ్రహిం పుము. (౧౨) మఱియు సత్త్వగుణముచేఁ గలుగునవికాని రజోగుణముచేఁ గలుగునవికాని తమోగుణముచేఁ గలుగునవి గాని భావము లేవిగలవో యవి యన్నియు నావలననే పుట్టు నవిగా నెఱుంగుము. ఐన నవి నాయధీనములేకాని నేనుచూ త్రము వానియధీనుఁడను గాను. (౧౩) సత్త్వరజస్తమోగుణ వికారములైన రాగద్వేషమోహాదులచే మోహింపఁజేయఁ బడినవా రగుటవలనఁ బ్రాణులు, ఈగుణములకు పిలుకుఁడు డను పర్వవికారశూన్యుఁడ నగుట నన్నెఱుంగరు (౧౪) త్రిగు ణమయమైన మాయయను నీశ్వరుఁడనగు నాయధినియే. దీని నతి క్రమించుట కష్టము. కావున నర్జునా దుల నన్నింటిని విడిచి నన్నే యెవ్వరు శరణుపొందుచున్నారో వా రీమాయను దాఁ టఁగలరని తెలియుము. ఈచెప్పనయనాదిసిద్ధమగు మాయా సంబంధమగుగుణత్రయముచే నిబద్ధుఁగుఁజగత్తునకు సాక్షాం త్కృత్వము లేదుగావున దానిని వదలించుకొనుటకు సామర్థ్యము లేకపోవుటచే నొకానొకసమయమందును, వస్తువివేకమునం దసామర్థ్యమునను హేతువు గదాయుండుటచే మాయాతి క్రమణము సిద్ధింపదని యనుమానింతువేని భగవదేకశరణుం డగువానికిఁ దత్త్వజ్ఞానద్వారమున మాయాతిక్రమణము లభిం చుననియే యిటఁగలసార మని నిశ్చయించి సందేహమును వద

రాగవివర్జితమ్, భర్తృవిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ. ౧౧. యేచైవ సాత్త్వికా భావా రాజసాస్తామసాశ్చ యే, మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి. ౧౨. త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్, మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయం. ౧౩. దైవీ హ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా, మామేవయే ప్రపద్యంతే

లుము. (౧౫) కౌంతేయా! పరమేశ్వరుఁడ నగునన్ను మిక్కిలి పాపముల నొనరించినవారును, నరాధములు భజింపరు. వారు తమకుండుజ్ఞానము మాయచే నపహరింపఁబడుటంజేసి హింసా నృతాదిరూపమగు నాసురభావము నాశ్రయింతురు. కావున నన్ను భజింపఁజాలరు. మఱియు వారు బహుజన్మార్జితదురితప్రతి బంధమువలన నల్పభావముగలవా రగుదురని యెఱుంగును. దానిచేతనే మాయాప్రతిబంధనివృత్తికొఱకు నన్ను భజింపఁ జాలఁరని నిశ్చయింపుము. (౧౬) అర్జునా! పుణ్యవంతులగు మానవులు నన్ను నాల్గుతెగలవారు భజింతురు. చోరరోగ వ్యాఘ్రభీభయములవలన నాపదలపాలగువారును, భగవత్తత్త్వ మిట్టిదని తెలియఁ గోరువారును, ధనమును గాంక్షించు వారును, భగవత్తత్త్వము తెలిసినవారును. ఈనాల్గువిధము లుగ నుండువారలే నన్నుఁ గొలుతురు. ఈభేదములు పుణ్యా కృతారతమ్యముచేఁ గలిగినవని యూహింపవలయును. అర్థ మనఁగా నిహపరలోకసుఖములయందు భోగసాధనమైనదని యర్థ ము. (౧౭) అర్జునా! జ్ఞానులువురిలో సంతతము నాయందు (భగ వంతునియందు) సమాహితుఁడును, నాయం దొక్కనియందే భక్తిగలవాఁడు నధికుఁడు ఆతఁడు జ్ఞాని యనంబడును. నేను జ్ఞాని కాత్మనగుటవలన నాతని కేను బరమప్రియుఁడను. జ్ఞా నియు నా కాత్మయగుట వాఁడు నాకును బరమప్రియుఁ

మాయా మే తాం తరంతి తే. ౧౪. నమాందుష్కృతినోమూఢాః ప్రపద్యంతే నరాధమాః, మాయయాపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః. ౧౫. చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున, ఆర్తోజిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ. ౧౬. తేషాంజ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే, ప్రియో

డగును. ప్రత్యగభిన్నుఁ డగుభగవంతునియందు నిరంతరము సమాహితచిత్తముగలవాఁడును, చిత్తవిక్షేపము లేనివాఁడును గావున నుత్కృష్టుఁడని తెలియందగును. దేహాద్యభిమానము లేమిఁజేసి చిత్తవిక్షేపము సంభవింపదు. దానినేకాంతభక్తికిఁ గుదురును. ఇతరుల కట్టియేకాంతభక్తికిఁ గలుగనవకాశము లేదు. కావుననే యానల్వురియందు నీతఁడుత్తముఁడగునని చెల్పితిని. (౧౮) ఆర్తుఁడు జిజ్ఞాసువు నర్థార్థియు ననునీముప్పువ్వురసుఁడఁ నాకుఁ బ్రియులే యగుదురు. వారికంటెఁ జ్ఞాని నాకుఁ బరమప్రియుఁ డగును. కావున నాతఁడు నేనే యని నానిశ్చయము. ఏల యందువేని వాఁడు తానే భగవంతుఁడని మది నిశ్చయించుకొని నన్నే పరమగతిని బొందుటకుఁ బ్రవర్తించువాఁ డగును. ఆర్తాదులు ముప్పురు నాకుఁ బ్రియులు కారని నీవాశంకింతువని యెంచియే యీవిషయమును జెల్పితినని యెఱుంగుము. (౧౯) అనేకజన్మములు పుణ్యకర్మములు నాచరించుచు దానఁ జిత్తశుద్ధిని గాంచి చివరకు జ్ఞానియై సర్వము వాసుదేవమయమని భావించి నన్నుఁ బ్రత్యగాత్మనుగాఁ బ్రత్యక్షము చేసికొనును. అట్టిమహాత్ముఁడు భావుఁ డీలోకమున మిక్కిలి దుర్లభుఁడని తెలియందగును. మహాత్ముఁడనఁగా మిక్కిలి పరిశుద్ధమగు నంతఃకరణముగల వాఁడగుటఁజేసి జీవన్ముక్తుఁడును, పరోత్కృష్టుఁడు నగు. వాని

హి జ్ఞానినోఽత్యర్థ మహం స చ మమ ప్రియః. ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవమే మతం, ఆస్థితస్సహి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిం. ౧౮. బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే, వాసుదేవ

కితరుఁడు సమానుఁడుకాఁడు. ఆతనికంటె నధికుఁడుండఁడుకదా. (౨౦) కొంతేయా! బహువిధములగు కామములచేత వివేకజ్ఞానము కోలుపోయియుండువారు స్వస్వపూర్వజన్మార్జితమగు సంస్కారమున కనురూపముగా నాయానియమముల నవలంబించి యితరదేవతల నుపాసింతురు. వీరెల్ల రాజసులు తామసులు నగుటఁ గానూభిభూతులగుట క్షుద్రదేవతలను సేవించుచుందురని యెఱుంగందగును (౨౧)అర్జునా! ఎవ్వఁడెవ్వఁ డేదేవతామూర్తిని శ్రద్ధాభక్తులు గలిగి పూజింపఁ గాంక్షించునో వాని వాని కాదేవతామూర్తియంచలి శ్రద్ధనే నేనును స్థిరముగ నిలువఁజేయుచున్నాఁడను. (౨౨)పార్థా! ఆతఁడునామములమున స్థిరమగు నాశ్రద్ధాయోగముఁబూడి యాదేవతామూర్తి నారాధించుచున్నాఁడు. అట్లారాధించి యాదేవతామూర్తివలన నాచేతనే కలుగఁజేయంబడిన యభీష్టములను బొందుచున్నాఁడని తెలియుము. ఆతఁడుపాసించుచేవతామూర్తులుకూడ నామూర్తులేయగును గదా. కాబట్టి నేనే వారికాంక్షితముల నెఱపెరును (౨౩)మందమతులు కాన నాకలకు వినాశమగుఫలమే కలుగును. ఏలయనఁగా దేవతలనారాధించువారు దేవతలనే పొందుదురు. నాభక్తులునూత్రమే నన్నుఁ బొందుదురు. సర్వ

స్వస్వమితి సమాసాత్తా సుమర్ణభేః. ౧౯. కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యంతేఽన్యదేవతాః,తంతంనియమమాస్థాయ ప్రకృత్యా నియతాస్వయా ౨౦. యోయోయాంయాంతనుంభక్తశ్శ్రద్ధయార్చితుమిచ్ఛతి, తస్యతస్యాచలాంశ్రద్ధాంతామేవ విదధామ్యహం. ౨౧. సతయాశ్రద్ధయాయుక్తస్తస్యారాధనమీహతే, లభతేచతతశ్కామాన్ మయైవవిహితాన్హితాన్. ౨౨. అంతవత్తు ఫలంతేషాం తద్భవత్యల్పమేధసాం, దేవాన్ దేవయజో.

దేవతలును సర్వాత్మకుఁడనగు నామూర్తులే యగుదురు. వారి నారాధించుటయు వస్తుస్థితి ననుసరించి యూహింపఁగా నా యారాధనమే యగును. ఎల్లతావుల నంతర్యామినగు నేనే ఫలము నిచ్చువాఁడను. ఐనను నాయందే భక్తినుంచువార లకు నితరదేవతాభక్తులకు వస్తువివేకావివేకములచే ఫల వైష మ్యము కలదని తెలియఁజేసితిని అన్యదేవతాభక్తుల కెప్పటికి నిన్నుఁ బొందనవకాశమే లేదా యని ప్రశ్నింతువేమో. వారికిం గూడఁ జిరకాలమునకు నాయం దేకాంతభక్తి కుదుగును. అపుడు ముక్తి నొందుదురని నమ్ముము (౨౮)పార్థా! వారెందు వలన నన్నే తెలుసుకొనఁజాలరో తెలిపెదను. వినుము. వివేకశూ న్యులు గొందఱు నాశనములేక నిరతిశయమై యలరారు నాపర మస్వరూపము నెఱుంగఁజాలక నన్నుఁ బ్రకాశము లేక యిపుడు ప్రకాశమునొందినవానినిగాఁ (ప్రదివఱకుఁ దెలియ రాక యిప్పుడు తెలియవచ్చినవానిగా) దలంచుచున్నవారు. (౨౯) కుంతీనందనా! నేను గుణాత్మకమగుమాయచేతఁ గప్పఁ బడినవాఁడను. కావున సర్వమానవులకు నెఱుంగ శక్యముకాక యుండును అందువలన మూఢులగుజనులు జన్మము నాశము లేని నన్నుఁ దెలియఁజాలరుందురు. (౩౦) అర్జునా! నేను భూత భావివర్తమానము లగుభూతజాలములనెల్ల నెఱుంగుదును. కాని నన్నుమాత్రము దెవ్వఁడు నెఱుంగఁడు. అందువలననే ప్రాయిక

యంతి మద్భక్తా యాంతి మామపి. ౨౩. అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః, పరం భావమజానంతో మమావ్యయమనుత్తమం. ౨౪. నాహం ప్రకాశస్సర్వస్య యోగమాయా సమావృతః, మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయం. ౨౫. వేదాహం సమతీతాని వర్త

ముగా నెల్ల వారు నన్ను భజింపఁజాలరని యూహింపుము.(౨౯) భగవత్తత్త్వజ్ఞానప్రతిబంధముచేతఁ బ్రతిబద్ధములయిజన్మించు సర్వభూతములు జేనిచేతఁ నిన్నెఱుంగకుండుననిప్రశ్నింతువేమో వినుము. అర్జునా! సర్వప్రాణులు జన్మించునప్పుడే రాగద్వేషాదిద్వంద్వసంజనితమోహావేశమునం జేసి మోహితములై పుట్టుచుండు. కావునసే యజ్ఞానము దృఢమగును. దానసేనే సుఖని. నేనే దుఃఖని అనునభినివేశము కల్గును. దానిచేతనే నన్నెఱుంగఁజాలరు. (౨౮) పుణ్యకర్మము లనేకములు చేసినవారికెవ్వరికిఁ బాపము నశించునో యట్టిపరిశుద్ధాత్ములుమాత్రము ద్వంద్వమోహానిర్ముక్తులగుచు దృఢవ్రతులై నన్ను భజింతురు. తక్కినవారు భజింపఁజాలరు. (౨౯) జరామరణమోక్షమునిమిత్తము నాయందే సమాహితచిత్తము గలిగి యెవ్వరు ప్రయత్నింతురో వారు పరమేశ్వరుని నన్నెఱుంగుదురు. అఖిల బ్రహ్మమే సమస్తాధ్యాత్మవస్తు వనియు సమస్తకర్మరూపమనియు నెఱుంగుదురు. వారు కృతార్థులగుదురు. (౩౦) అర్జునా! ఆధిభూతముతో, ఆధిదైవముతో, ఆధియజ్ఞసంయుతముగా నెవ్వరు నన్నెఱుంగుదురో వారు సమాహితాంతఃకరణులై మరణకాలమందుఁగూడ నన్నెఱుంగుదురు. భజింతురు.మరణకాలమున నింద్రియములు పరవశములుకాఁగా

మానాని చార్జున, భవిష్యాణి చ భూతాని మాంతు వేద న కశ్చన. ౨౬. ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారత, సర్వభూతాని సంమోహం సర్గే యాంతి పరంతప. ౨౭. యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణాం, తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః. ౨౮. జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతంతి యే, తే బ్రహ్మ తద్విదు

నన్ను స్మరింపమఱచువారు కలరు. కాని యీచెప్పఁబడినవారు మాత్ర మట్లుగాక నన్నే స్మరింతురని యెఱుంగుము. ఆధిభూతాధిదైవాధియజ్ఞులవిషయము ముందు తెలిపెదను.

ఇది జ్ఞానవిజ్ఞానయోగము.

మహాత్మేముఖీభూషితులారా ! జ్ఞానవిజ్ఞానయోగమును బఠించితిరి. ఇందలిసార మేమని తర్కించు టనవసరము కాదు. ఆతర్కమే సన్మార్గమును గనఁబఱచును. అది లేనిచో ఫలము సమంజసముగాఁ గల్గఁజాలదని యెల్ల రంగీకరింపఁదగువిషయము లోలుదొల్త నర్జునునకు శ్రీహరి నాకంటె నితర మేదియు లేదనియు దారమునందు మణిగణము గ్రుచ్చఁబడినముండునట్లు నాయందుండుననియుఁ దెలిపెను. దాని కుదాహరణముగా జలమందు రసపదార్థము నేను. చంద్రునందును సూర్యునందును బ్రభాపదార్థము నేను. అని యిట్లే మఱికొన్నింటిని దెలిపెను. మఱియు సర్వభూతములకు సనాతన బీజభూతుఁడనుగా నన్నెఱుంగుమూ యని స్పష్టపఱచెను దీనిసారమేమి? ప్రపంచమునకు సుదాత్మికము. నాయాధారమున నుండును. నేను లేనిచోటు లేదు. నా తేజస్సు ప్రవేశింపనిచో నేదియుఁ బ్రకాశింపదనియేకదా అనఁగా నీకేమియుఁ గర్తృత్వము లేదు. నాచెప్పినట్లు చేయుము.. అనియేకదా శ్రీహరి యాశయము. కర్తను గారయితను నేను గానుండ నీవని నేఁజేయననుటకు నీకేమి యధికారమని హరి

కృష్ణస్యాధ్యాత్మం కర్మ చాఖిలం. ఇతి. సాధిభూతాదిపదేన మాం సాధియజ్ఞం చ యే విదుఃప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః. 30.

ఇతి జ్ఞానవిజ్ఞానయోగః.

మోహచ్ఛరించెనని మన మూహింపవలయును. అట్లయిన నిన్నేల యందఱు సేవింపరని యర్జునుఁడు ప్రశ్నించునేమో యని యెఱింగి శ్రీకృష్ణపరమాత్మ యర్జునా! రాగద్వేషమోహాది ప్రకారభావములచేత మోహింపఁజేయఁబడిన యీప్రాణిసంతతి నన్నెఱుంగఁజాలదనియె నన్ను నీగుణాతీతునిగా నెఱుంగుమా యనియె మాయ యంతశ్శత్రుగలదియా యని యర్జునునకు సంశయముకలుగునని యూహించియే ప్రకృతిస్వరూపము నిట్లు నిరూపించెను. భగవంతునిస్వభావభూతురాలు త్రిగుణమయియు నగునామాయ శ్రమంపడినను దాఁటఁ దరముగానిది. నన్నెవరు భజింతురో వారే యామాయఁ దరింతురు అనఁగా సంసారబంధవినిర్ముక్తులగుదురు. దీనిభావ మేమి? నామాయ దురత్యయ యనఁగా నెంతప్రయాసపడినను దాఁటఁజాలరు. నన్నే నమ్మి యెవరు సేవింతురో వారామాయను జయింతురు మాయామోహితులు గారనికదా. సంసారబంధమునఁ దగులుకొనినవారు భగవంతు నారాధించునూహ కలవారగు టెట్లు? భగవంతు నారాధించిన మాయ తొలంగును. మాయ తొలంగిన భగవంతు నారాధించునూహ కలుగును. ఈ యన్యోన్యాశ్రయదోషము తొలంగు టట్లు? తొలుదొలుత భగవతి యగుమాయ నారాధించి నన్నుగ్రహమునకుఁ బాత్రుఁడై పిదప భగవంతు నారాధింపవలయును. మాయామోహము తనయంతన వదలదు. తదుపాసనముచేతనే తొలంగవలయును. ఇదియే యిటఁగలసారము. ఈవిషయము దీని తరువాతిశ్లోకమునఁ జెప్పఁబడినది

"న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యంతే నరాధమాః,
మాయయాపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః."

ఫై సిద్ధాంత మిశ్లోకార్థారమయినది.

భగవదారాధనతత్పరులు నలువురు. రోగములు తస్కర వ్యాఘ్రాదిబాధలుగలవారొక్కరెగవారు. ఆబాధలు తొలంగ నారాధింతురు. జిజ్ఞాసువులు—అనగా భగవత్తత్త్వమును దెలియఁగోరువారు. వీరు రెండవరెగవారు. ధనార్థులు. వీరు మూఁడవరెగవారు జ్ఞానులు. భగవత్తత్త్వ మిట్టిదని యెఱిఁగినవారు. వీరు నాల్గవరెగవారు. ఈనలువురిలో జ్ఞాను లుత్కృష్టులు. ఏలయనఁగాఁ దక్కినమువ్వురు స్వార్థపరులు. జ్ఞాని స్వార్థపరుఁడు కాఁడు. కర్మసన్న్యాసి. అనఁగా ఫలాభిసంధిరహితుఁడు. కావుననే నుత్కృష్టుఁడని శ్రీహరి బోధించెను. తక్కిన మువ్వురు నాకుఁ బ్రియులే యనియె. ఏల? ఏకారణముచేత నైనను భగవంతు నారాధించినవా రుత్తము లగుదురనియే దీనిసారము. ఇక నన్యదేవతారాధనమునుగుర్చి శ్రీహరిభావ మేమని యించుక పరికింపఁదగును ఒకొక్కరొక్కొక్కకోరికకలవారుగ నుందురు ఆకోరికలు వారిజ్ఞానమును హరించును. కావున నితరదేవతల నారాధింతురు. ఆయారాధనము స్వకీయప్రకృతి కనురూపముగా నుండును. జన్మాంతరార్జిత సంస్కారవిశేషమున నాయాయిదేవతలయం దభిమాన ముదయించును. కాని సర్వరూపములుగల సర్వేశ్వరుఁడేయేభక్తుఁడేయేరూపమును శ్రద్ధచే నారాధింపఁగోరునో యాయాదేవతయందు నిశ్చలభక్తి కలుగునట్లు చేయును. ఆభక్తుఁడట్టిశ్రద్ధచేత నాయాదేవత నారాధించును. ఆదేవతలవలన సకలవాంఛితములను బడయును. ఆకోరికల ఫలింపఁజేయువాఁడు సర్వేశ్వరుఁడే.

ఆర్యులారా! ఈసిద్ధాంతమే పెక్కుతావుల నీకృష్ణావతారతత్త్వమునందు వ్రాయఁబడినదని మీరు రెఱింగినవిషయమే కాని క్రొత్తది కాదు.

"యో యో యాం యాం తనుం భక్త్యా శ్రద్ధయార్చితుమిచ్ఛతి,
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహం.
స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే,
లభతే చ తతఃకామాన్ మయైవ విహితాన్ హితాన్."

అను నీయథ్యాయగతభగవద్వాక్యము నీవిషయమును దృష్టపఱచుచున్నవికదా. అయితేయిందొక్కరహస్యముకలదు. ఆయభీష్టదేవతారూపము సర్వేశ్వరస్వరూపమనియే భావింపవలయును. లేక వేఱుభావనచే నర్పించినచో నాఫలము సమగ్రముగాదు. చేవతాసాన్నిధ్యము దొరకిన నది యనంతకాలముండునటికాదు. భగవద్బుద్ధిచే నారాధించిన శాశ్వతమగును. కావున భక్తుఁడభీష్టదేవతను సర్వేశ్వరునియాకృతివిశేషమనియే భావింపవలయును. అదియే పరమపురుషార్థము నొసంగుననుట సత్యము.

మూఢులు నన్నెఱుంగఁజాలరని శ్రీహరి వాక్రుచ్చెను. వీల? యోగమాయాసమావృతుఁడ నగుట ననియు హేతువు తెల్పెను. దీనిసార మేమనఁగా యోగమాయను సామాన్యమని భావించువారు మూఢులనఁబడుదురు. వారనాదియగు భగవంతు నెఱుంగఁగలరా! "తదనుగ్రహాదవాప్తసకలవాఙ్మయతత్త్వార్థుఁడగుట కర్తవ్యమ్" అనున్యాయము ననుసరించి భగవంతునే యోగమాయ యావరించియున్నపుడది తొలఁగుమని భావించినవాఁడు మూఢుఁడు కాక మఱేమగును? అది యనిర్వచనీయ

మహిమము గలది. కావునసే "మమ మాయా దురత్యయా" అని భగవంతుఁడు దేశించెను. ఎవ్వ రీమాయాదేవి నాధింతురో వారు భగవదారాధన మొనరింపఁదగు ననుజ్ఞానము కలవారగుదురు. అది వాజ్మాత్రము కాదు. క్రియారూప మగును మాటమాత్ర మెల్లవారును బలుకుదురు. క్రియా రూపమది కాంచలేదు. ఎవ్వరికి భగవదారాధనమున శ్రద్ధ నిశ్చలరూపిణియై యలరునో వారే మాయామోహమునుండి నిర్ముక్తులై పరమపదము నొందుదురు. ఈయధ్యాయమునఁ గర్మ సిద్ధాంతము లేదా! కర్మరహితునకు భగవత్ప్రాప్తి గలుగుననియు దాన ముక్తి నొందుననియు నీయధ్యాయమునఁ గలసారము. ప్రధానముగా నీయధ్యాయమున భగవంతు నెఱుంగు సత్కర్మమార్గము తెలుపఁబడినది.

"యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్" అనఁగా నేమము ప్రధానమనిగాక మఱేమగును? అది జ్ఞానసాధనమగునని యెఱుంగఁదగిన ముఖ్యవిషయము. ఇంతట నీవిషయము నుజ్జగించి యవ్వలియధ్యాయమునకు దెలిపెదను.

ఎనిమిదవ అధ్యాయము.

తారకబ్రహ్మయోగము.

(౧,౨)శ్రీకృష్ణమూర్తి యిట్లు జ్ఞానవిజ్ఞానయోగము నుపదేశింపఁగా విని యర్జునుఁడిట్లు ప్రశ్నించెను. పరమేశ్వరా! నీ వుపదేశించిన బ్రహ్మమేది? అధ్యాత్మమనఁగా నేమి? కర్మ మేలాటిది? ఆధిభూత మనఁగా నెట్టిది? ఆధిదైవత మెట్టిదని చెప్పఁబడును? ఆధియజ్ఞు డనఁగా నీదేహమునం దెవ్వఁడని యెఱుంగవల

అర్జున ఉవాచ.—కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ,

యును? ప్రయాణకాలమందు నియతాత్ములచే నెట్లు నీవు తెలి
యంబడుదువు? మధుసూదనా! పురుషోత్తమా! నాకుఁ దెలి
యఁజేయుము. మఱియు నాబ్రహ్మము సోపాధికమా? నిరుపాధి
కమా? అధ్యాత్మమనఁగా శ్రోత్రాదికరణగ్రామమా? ప్రత్యక్చై
తన్యమా? కర్మము యజ్ఞరూపమా? లేక యింకొకటియా?
అని యిట్లర్జునుఁడు ప్రశ్నింపఁగా భగవంతుఁ డాతనియను
మానములను దీర్పఁగోరి యిట్లు సమాధానము తెల్పెను.

(౩) పార్థా! అక్షరమనఁగాఁ బరబ్రహ్మము. దాని
యొక్కప్రత్యగాత్మరూపమే యధ్యాత్మమని యెఱుంగుము.
స్థావరజంగమాత్మకభూతోత్పత్తికి హేతువగుయజ్ఞమే కర్మ
మనుపేర వ్యవహరింపఁబడుచున్నది. ఇట బ్రహ్మమనఁగా నిరు
పాధికమే యని యెఱుంగవలయును. సర్వోపాధిశూన్యమై,
సర్వమునకును బ్రకాశితి యనందగి యవ్యాకృతాకాశాంత
మగుసర్వప్రపంచమును ధరించుననియై యీశరీరేంద్రియసం
ఘాతమునందును విజ్ఞాతమగునిరుపాధికచైతన్య మిట బ్రహ్మ
శబ్దముచే నెఱుఁగంబగును. (౪) పార్థా! జన్మనాశముగలవస్తు
వాధిభూతం బనఁబడును. ఆదిత్యమండలాంతర్గతుఁ డగుపురు
షుఁడు హిరణ్యగర్భుఁ డాధిదైవతమని యెఱుంగుము.
ఈదేహమునందు వేఱువేఱుగానుండు యజ్ఞరూపకర్మమునకు

ఆధిభూతం చ కింప్రోక్త మాధిదైవం కిముచ్యతే. ౧. ఆధియజ్ఞ: కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన, ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభి:. ౨. శ్రీభగవానువాచ.—అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే, భూతభావోద్భవకరో విసర్గ:కర్మసంజ్ఞిత:. 3. ఆధిభూతం క్షరో

నభిమానియగు విష్ణువనగు నేనే అధియజ్ఞుఁడనని పిలువంబడు చున్న వాఁడను. (౫) మృతిసమయమునందుఁ బరమేశ్వరుని విష్ణువును నన్నే చింతించుచు నెవ్వాఁడు శరీరమును విడిచి పోవునో యాపురుషుఁడు నాదగువైష్ణవతత్త్వమునఁ బొందు చున్న వాఁడు. ఇందుల కిసుమంతయు సందియము లేదు. (౬) కౌంతేయా! సర్వదా ఒకానొకదేవతనే భావించుచు దానిని జక్కఁగా నభ్యసించినవాఁ డగుటవలన మరణకాలమునందు నట్లు తాను సర్వదా భావించుచుండిన యేదేవతను స్మరించుచు దేహమును విడలుచున్న వాఁడో యాదేవతనే యతఁడు పొందుచున్నాఁడు. (౭) ఏకారణమువలన నీరీతిగా నంత్యభావన దేవాంతరప్రాప్తికిఁ గారణమగునో ఆహేతువువలన నీవు సర్వకాలములయందును నన్ను స్మరించుచుండుము యుద్ధము నొనరింపుము. ఇట్లు మనోబుద్ధులను నాయందే యుంచిన నన్నే పొందుదువు. నిస్సందేహము. పూర్వజన్మకర్మవాసనయే యంత్యకాలమున స్మృతిహేతువగును. కాని యాతరుణమునఁ బరవశుండగువానికి స్మరణప్రయత్నము సంభవింపదు. కాబట్టి సర్వకాలము నన్నే స్మరించుచుండిన నంతకాలమున నదియే తోఁచునని నమ్ముము. (౮) ఓపార్థా! విషయాంతరములయందుఁ బ్రవ

భావో పురుషశ్చాధిదైవతం, ఆధియజ్ఞోఽహమేవాత్ర దేహీ దేహభృతాం వర. ౫. అంతకాలేచ మామేవ స్మరన్ముక్త్వా కళేబరం, యఃప్రయాతి స మద్భావంయాతి నాస్త్యత్ర సంశయః. ౬. యంయం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం, తంతమేవేతి కౌంతేయ సదా తద్భావభావితః. ౭. తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ, మయ్యర్పితమనోబుద్ధిర్మా మేవైష్యస్యసంశయః. ౮. అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా,

ర్తింపక యేకాగ్రముగా నాయందే నిలుచునట్టి యభ్యాస యోగముతోఁ గూడినచిత్తముతో నన్నే శాస్త్రాచారోపదేశ ముచొప్పున ధ్యానించుచు సూర్యమండలాంతర్వర్తి యగు పరమపురుషుని నన్నే పొందును. సంతతస్మరణమున కభ్యాస మనునది యంతరంగసాధనంబని యిందు సారము. (౯) పార్థా! సర్వజ్ఞుఁడును, జిరంతనుఁడును, సర్వలోకములకును శాసకుఁ డును, నణువులలోఁ బరమాణువును, గర్భఫలముల నన్నింటిని బ్రాణులకు విభజించి యిచ్చువాఁడును, నచింత్యరూపుఁడు సూర్యునకుఁ బ్రకాశమువలె నిత్యచైతన్యప్రకాశముగల వాఁడు, నజ్ఞానాతీతుఁడు నగును త్తమపురుషు నెవ్వాఁడు తలం చునో యతం డాయుత్తపురుషునే పొందును. (౧౦) అర్జునా మరణకాలమునందు నిశ్చలమగుమనస్సునందు భక్తియోగ బలంబులంగూడి భ్రూమధ్యభాగమునఁ బ్రాణమును నిలిపి యేమఱక భగవంతుఁ డగుపరాత్పరునిస్మరించినయెడల నాతండు ప్రకాశస్వరూపుఁ డగుపురుషుని బొందుచున్నాఁడు. (౧౧) కౌంతేయా! ఏయక్షరమును వేదవేత్తలు చెప్పుదురో, దేనిని వైరాగ్యవంతులగు యతులు ప్రవేశించుచున్న వారో, దేనిని దెలియం గోరి సద్గురువుకడం జేరి బ్రహ్మచర్యమునఁ జరించు

పరమంపురుషం దివ్యం యాతిపార్థానుచింతయన్. ౮. కవింపురాణ మనుశా సితారమణోరణీ యాంసమనుస్మరేద్యో, సర్వస్యధాతారమచింత్యరూపమా దిత్యవర్ణం తమసః పరస్తాత్. ౯. ప్రయాణకాలే మనసాఽచలేన భక్త్యాయుక్తో యోగబలేనచైవ, భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్ సతం పరంపురుష ముపైతిదివ్యం. ౧౦. యదక్షరం వేదవిదో వదంతి విశంతియద్యత యోవీత రాగాః,యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తే పరంసంగ్రహేణ ప్రవక్ష్యే

చున్నారో, అట్టి యక్షరమ్మనుపదమును నీకు సంక్షేపముగాఁ జెప్పెదను. కేవలాభ్యాసయోగమునకంటె నంతరంగమై ప్రణవావలంబనమునగు నభ్యాసయోగమును విధింపఁగోరి యీ విషయమును సూచించితిని. ఇక దాని నాలకింపుము (౧౨) పార్థా! ఉపలబ్ధిద్వారము లగు శ్రోత్రాదుల నన్నింటిని సంయమనముచేసి మనస్సును హృదయమున వృత్తిశూన్యముగా నిరోధించి హృదయారవిందమునుండి యూర్ధ్వగతంబగు సుషుమ్నానాడీమార్గమునఁ బ్రాణమును శిరస్సునందునిలిపి యోగధారణము నవలంబింపవలయును. (౧౩) బ్రహ్మనామమైన యేకాక్షరమగు నోంకారమును జపించుచుఁ దదర్థమగు నన్ను సంస్మరించుచు నేమానవుఁడు దేహమును వదలిపోవునో వాఁడు పరమగతినొందును (౧౪) పార్థా! ఎవ్వఁడు విషయాంతరమునందు మనస్సుపోనీయక యావజ్జీవంబును నిరంతరముగా నన్ను స్మరించునో, సర్వదా సమాహితచిత్తుఁడైన యట్టి యోగి నన్నుఁ బొందుట సులభమే యగును. ఎవ్వఁ డీరీతిగా వాయువును నిరోధింపఁజాలకయుండుటం జేసి భ్రూమధ్యభాగమునఁ బ్రాణమును జేర్చి మూర్ధన్యనాడిచే దేహమును స్వేచ్ఛగా విడువ సమర్థుఁడుకాఁడో, కర్మక్షయముచేతఁ బరవశుఁడై దేహమును వదలునో యట్టివానిగతి యేమగునని ప్రశ్నింతువని యూహించియే యీవాక్యమును దెల్పితిని. ఈవిషయ

---

౧౧. సర్వద్వారాణి సంయమ్యమనోహృది నిరుధ్యచ, మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణమ్. ౧౨. ఓమిత్యేకాక్షరంబ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్, యః ప్రయాతి త్యజన్ దేహం సయాతి పరమాంగతిం. ౧౩. అనన్యచేతాస్సతతం యోమాంస్మరతి నిత్యశః, తస్యాహం సుల

మీవఱకే తెల్పియుంటిని. మరలఁ దెల్పుట దార్ఢ్యార్థమని యెఱుంగుము. (౧౫) అర్జునా! మహాత్ములగువారు నన్నుఁ బొంది యుత్తమమగు మోక్ష మనుపేరుగలసిద్ధిని బొందిన వారయి దుఃఖముల కునికిపట్టును, అస్థిరము నగు పునర్జన్మము నొందరు. (౧౬) అర్జునా! బ్రహ్మలోకము లోనగుసమస్తలోక ముల నొందినవారు పునరావృత్తి నొందుదురు. నన్నుఁ బొం దినవారన్నఁ బునరావృత్తి నొందరు. (మరల జన్మింపరు). బ్రహ్మలోకమునొందినవారు పునరావృత్తి నొందరనుప్రవా దము సత్యముకాదని తెలుపుటకే యీవిషయ ముపదేశించి తిని. (౧౭) పార్థా! ఎందువలన బ్రహ్మలోకాదుల నొందిన వారు పునరావృత్తి నొందుదు రందువేమో వినుము. అహో రాత్రసంఖ్యానిదులు బ్రహ్మకు వేయియుగము లొక్కపగ లనియు నంతకాలము రాత్రియనియుఁ జెప్పుదురు. (౧౮) అవ్యక్త మనుపేరంబరఁగు బ్రహ్మదేవుని సుషుప్త్యవస్థ నుండి పగలుఁగాఁగా (ఆతఁడు మేలుకొనఁగా) సర్వప్రా ణులు అభివ్యక్తము లగుచున్నవి. రాత్రిగాఁగా (బ్రహ్మ నిద్రింపఁగా) ఆయవ్యక్తమునందే లయము నొందుచున్నవి. అహోరాత్రములచేతఁ బక్షమాసాదిసంఖ్యచేఁ బూర్ణము గు

భూపార్థ నిత్యయుక్తస్య యోగినః. ౧౫. మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతం, నాప్నువంతి మహాత్మాన స్సంసిద్ధిం పరమాం గతాః. ౧౬. ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున, మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మ నవిద్యతే. ౧౭. సహస్రయుగపర్యంత మహర్యద్బ్రహ్మణోవిదుః, రాత్రింయుగ సహస్రాంతాం తేఽహోరాత్ర విదోజనాః. ౧౮. అవ్యక్తా ద్వ్యక్తయస్సర్వాః ప్రభవంత్యహరాగమే, రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రై

సంవత్సరశతము బ్రహ్మదేవునకుఁ బరమాయుస్సు. కాఁబట్టి కాల పరిచ్ఛిన్నుండగుటంజేసి నిత్యుఁడుకాఁడు. దానిచేఁ దల్లోక ముసుండి పునరావృత్తిగల్గుట న్యాయమేకదా. తక్కినలోకము లన్నియు దానికంటె నల్పములు కావున వానిమాటఁ జెప్పనేల? (౧౯) పార్థా! స్థావరజంగమరూప మగుభూతగ్రామము పూర్వకల్పమున (సృష్టియందు) నేదియుండెనో అదియే యీకల్పమునందును, ప్రళయవేళ రాత్రిగా నుండును. రాత్రికాల ముఁ రాఁగా నవశమయి లయము నొందుచుండును. మరలఁబవలు రాఁగా నవశమై కలుగుచుండును. అనఁగా వేగనశించునదియై నను సంసారమునకు నివృత్తిలేదు. క్లేశకర్మాదులచేఁ బరవశమై మాటిమాటికిఁ బ్రాదుర్భవించుటవలనను, గలిగినది మరలఁ గ్లేశాదికర్మవశమున తిరోహితంబగుటవలనను, నివృత్తిలేకుం డును. ఇట్టి సంసారమునఁ దిరుగుచున్న ప్రాణులందఱకును, స్వాతంత్ర్యము లేమించేసి యవశులైనవారికి జన్మమరణాది దుఃఖపరంపర కలుగుటవలన నీసంసారము తుచ్ఛమనువైరాగ్యము జనియించుకొఱకును, సవానానామరూపుల్లై మరల మరలనావిర్భవించుటవలనను గృతనాశము, అకృతాభ్యాగమదోషము పరిహరించుకొఱ కీయుపదేశమని యెఱుంగుము. దీనిచేత సృష్టిప్రళయప్రవాహ మవిచ్ఛిన్నంబని తెలియందగును. (౨౦) కౌంతేయా! భూతగ్రామబీజమయి, యవిద్యాలక్షణము గు పూర్వోక్తావ్యక్తమునకంటె భిన్నంబై విలక్షణంబై యింద్రియముల కవిషయంబై సనాతనమగు నక్షరాఖ్య

వ్యక్తసంజ్ఞితే. ౧౮. భూతగ్రామస్స ఏవాయం భూత్వాభూత్వా ప్రలీయతే, రాత్ర్యాగమేఽవశఃపార్థ ప్రభవత్యహరాగమే. ౧౯. పరస్తస్మాత్తు భావోన్యోఽ వ్యక్తోఽవ్యక్తా త్సనాతనః, యస్ససర్వేషు భూతేషు నశ్య

మగుభావము పరబ్రహ్మ మేదియుండునో యది బ్రహ్మాది సర్వభూతములు నశించుచున్నను నాశమునొందదు. లోకముల కనిత్యత్వము పరమేశ్వరస్వరూపమునకు నిత్యత్వము ప్రతిపాదింపఁబడెనని దీనిసారము. (౧౧) పాండునందనా! ఏది యవ్యక్తము అక్షరము నని చెప్పఁబడినదో ఆభావమే పరమగతియని శ్రుతులు చెప్పుచున్నవి. దేనింబొంది మఱియు సంసారమునకు మరలిరారో యాభావము నాదగు పరమపదంబగు. (౨౨) పార్థా! ఎవ్వనిలోపల సర్వభూతములు నున్నవో ఎవ్వనిచే నీజగత్తంతయు వ్యాపింపఁబడినదో యాపురుషుఁ డన్నింటికంటె నధికుఁడు. ఆమహాపురుషుఁడాత్మ విషయమగుజ్ఞానముచేతనే పొందఁదగినవాఁడుగాని యుపాయాంతరముచేఁ బొందఁదగనివాఁడగును. అనఁగా దత్ప్రాప్తి కుపాయమే భక్తియోగ మనంబడును. ఈభక్తి యంతరంగోపాయంబని చెప్పఁబడియే యున్నది (౨౩) భరతర్షభా! ఏతద్రూపమునందు మృతినొందినవారై యనావృత్తిని, ఏకాలమునమరణమునొందినవారై యావృత్తిని, యోగులు, ధ్యానయోగులును, గర్మయోగులును బొందుదురో యాకాలమును జెప్పెదను.ఆలకింపుము.ఏకాలాభిమానిదేవతోపలక్షితనూర్ధ్వమునందుఁబోయినయోగులు, నుపాసకులును, గర్మయోగులును యథాక్రమముగా ననావృత్తిని, ఆవృత్తిని బొందుచున్నారో అట్టి కాలా

త్సునవినశ్యతి. ౨౦. అవ్యక్తోఽక్షర ఇత్యుక్త స్తమాహుఃపరమాంగతిం, యంప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ. ౨౧. పురుషస్సపరఃపార్థ భక్త్యాలభ్యస్త్వనన్యయా, యస్యాంతస్థానిభూతాని యేనసర్వమిదంతతం. ౨౨. యత్రకాలే త్వనావృత్తి మావృత్తించైవయోగినః, ప్రయాతాయాంతి

భిమానిదేవతోపలక్షితమార్గమును దెల్పితిని. (౨౪) అగ్నిదేవతయు, జ్యోతిర్దేవతయును, అహర్దేవతయును శుక్లపక్షదేవతయు, నుత్తరాయణదేవతయు నేమార్గమునందుఁ గలరో యామార్గమున మృతిఁబొందిపోయినవారలై బ్రహ్మోపాసకుల గుమానవులు వరుసగా బ్రహ్మమును బొందుచున్నారు. ఇదియే యుపాసకులకు దేవమార్గమనునది. ఇదియే యనావృత్తిమార్గమని తలంపుము. (౨౫) ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనరూపము లగునాఱుసెలలు. వీని నభిమానించినదేవతలమార్గమునందుఁ బోవునట్టి కర్మి చంద్రునిజేరి యాచంద్రలోకమునందుఁ గర్మఫలముల ననుభవించి యది క్షీణంపఁగనే యావృత్తి నొందుచున్నాఁడు. నివృత్తికర్మసహితమగు నుపాసనముచేతఁ గ్రమముక్తియు, కామ్యకర్మములచే స్వర్గభోగానంతరమావృత్తియుఁ గలుగునని యెఱుంగంబగును. నిషిద్ధకర్మములచేతనన్న నరకభోగానంతరమావృత్తి, ఱుద్రకర్మములనొనరించినజంతువులకో యిందే మాత్రమాటకిఁ బుట్టుకగల్గునని యెఱుంగుము. (౨౫) శుక్లంబగు నర్చిరాదిమార్గమునను, కృష్ణమగు ధూమాదిమార్గమునను, జ్ఞానకర్మముల నధికృతులగుజీవులకు శాశ్వతములని చెప్పఁబడినవి అందు నర్చిరాదిమార్గమునఁ బునరావృత్తి నొందఁడు. ధూమాదిమార్గమునఁ

లంకాలం వహ్న్యేమి భరతర్షభ. ౨౩. అగ్నిర్జ్యోతి రహశ్శుక్ల షణ్మాసాఉత్తరాయణం, తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదోజనాః. ౨౪. ధూమో రాత్రిస్తథాకృష్ణ షణ్మాసా దక్షిణాయనం, తత్ర చాంద్రమసంజ్యోతి ర్యోగీ ప్రాప్యనివర్తతే. ౨౫. శుక్లకృష్ణే గతీహ్యేతే జగతశ్శాశ్వతేమతే,ఏకయాయాత్యనావృత్తిమన్యయావర్తతేపునః. ౨౬. నైతే సృతీ పార్థ జానన్

బునరావృత్తి నొందును (౨౭) అర్జునా! ఈరెండుమా
ర్గములను జక్కఁగా నెఱిఁగినయోగి మోహము నొందకుం
డును. కావునఁ బునర్జన్మము నొందించునట్టిదగు కేవలకర్మము
నవలంబింపఁడు. కావున నీవును సర్వకాలములందును యోగము
నభ్యసింపుము. (౨౮) పార్థా! వేదాధ్యయనములయందును,
యజ్ఞానుష్ఠానములందును' దపశ్చర్యలందును, దానములం
దును, నేయేపుణ్యములు కలుగునని విధి విధించుచున్నదో
యోగి యీభాగమునందు నేడు ప్రశ్నములను నిర్ణయముమూ
లముననే దెలిపినవిషయమంతయు నెఱిఁగి యనుష్ఠానము
నడపునేని ఆపుణ్యమంతయు మించి యుత్తమమగు ఫలమును
బొందుచున్నాఁడు. పరబ్రహ్మమున్నతిని నొందుచున్నాఁడు.
కౌంతేయా! ఆత్మప్రకాశము మూలమునఁ దనవిషయమును
గ్రహించుచున్నది కావున నధ్యాత్మమనఁగా నింద్రియమని,
దానిప్రవృత్తిని గలిగించునది సూర్యాదికి మాధిదైవంబని
చెప్పఁబడినది. రూపాదిక మాధిభూతము. సర్వత్రయధిగతమై
ధ్యేయమయి వెలయు నాత్మరూప మేదియో దానిచే దాని
యంతముననే నభిముఖముగా నున్నాను.

ఇది తారకబ్రహ్మయోగము.

సువ్రతులారా! ఎనిమిదవదగు తారకబ్రహ్మయోగ
మును బఠించితిరి. దీనిసారము చాలభాగము పూర్వాధ్యాయ

యోగీముహ్యతికశ్చన, తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున. ౨౭. వేదేషుయజ్ఞేషు తపస్సుచైవ దానేషుయత్పుణ్యఫలం ప్రదిష్టం, అత్యేతితత్సర్వ మిదం విదిత్వా యోగీ పరం స్థానముపైతిచాద్యమ్. ౨౮.

ఇతి తారకబ్రహ్మయోగః.

ములయందే చెప్పఁబడియెను. కొలఁదివిశేషము లిందుఁగలవు. అర్జునుఁడు బ్రహ్మమనఁజేమి? అను మొదలగు ప్రశ్నముల నొనరించెను. ఈ ప్రశ్నమూలమున నర్జునునిచిత్తవృత్తి యెంతదనుక మార్పునొందెనో భగవంతుఁడెఱిఁగి సంతోషించెను. యుద్ధము మహాఘోరకార్యమునుహా నశించి యర్జునకుఁ దనయందుఁ గలకర్తృత్వము వదలుకొనియెను. భగవంతుఁడు సర్వకారణుండని యెఱిఁగెను. కర్మానుష్ఠానము ముఖ్యమని యెఱిఁగెను. కర్మఫలమును గోరకుండుటుత్తమమార్గమని తెలిసికొనియెను. అదియే యొకయోగమని నిశ్చయించుకొనియెను. ఆమీఁద శ్రీహరి తెలిపినవిషయములను గ్రహించెను. మన శ్చాంచల్యముపోవుటకు యోగమే ప్రధానమనియు, వేఱొక యుపాయమున నది వదలదనియుఁ దలంచెను. శ్రీహరియు యోగమునుగుఱించియే పలుభంగుల నుపదేశించుచున్నందున నిది ముఖ్యమని నా కుపదేశించుచున్నాఁడని పార్థుఁ డూహింపఁజాలెను. భగవంతునిసేవించుటకు భక్తిమార్గముకూడఁ బ్రధానమని యెన్నుకొనియెను. బ్రహ్మమనఁగా సోపాధికమా యనుశంకను దీర్చుకొనఁగోరి బ్రహ్మమునుగుఱించి ప్రశ్నించెను. భగవంతుఁడా ప్రశ్నములకుఁ దగినయుత్తర మిచ్చెను. అందొకవిశేషము తెల్పెను

మరణకాలమున నెవ్వఁడీభావముగలిగియుండునో దేహాంతరమున నాభావమునే పొందును. కావున సర్వకాలము నన్నే స్మరించుచుండుము. యుద్ధముచేయుము. మనోబుద్ధుల నాయం దర్పింపుము. నన్నే పొందుదువు ఇందులకు సందేహములేదు అని. దీనిసారమేమి? ఏమానవుఁడైనను మరణ

కాలమున నేభావముగలిగి దేహమును వదలునో దేహాంతర
మున నాభావమునే పొందును. అనఁగాఁ బూర్వకర్మానుసార
మాకాలమున నాస్మృతియే కలుగునని, దాని కనుగుణ
మగురూపము జన్మాంతరమునఁ గలుగునని, కావున సర్వకాల
ములయందు భగవంతునే స్మరింపనలయుననియేకదా దీనిసా
రము. మరణకాలమున భగవంతునిస్మృతి కల్గుట సత్కర్మాను
ష్ఠానఫలమే యగును. అదిలేక యిది కలుగదనుట సిద్ధాంతము.
జన్మాంతరమున దుష్టకర్మములఫల మనుభవింపవలసియుండఁగా
వానికి మరణకాలమున మంచిభావము పొడకట్టునా. సర్వకాల
ములయందును భగవంతుని ధ్యానించునూహా జనించునా.
కావున దీనిచేతను గర్మయోగమే ప్రధానమని తేలెడిని.
అందులకే యుద్ధముచేయుమూ అని శ్రీకృష్ణుడు బోధించెను.
సర్వకాలములయందు నన్నే స్మరించుచు సన్న్యసివికమ్మూ
యని హరిభావమా. కానేకాదు. నన్ను స్మరింపుమనుటంజేసి
నేను గర్తనుకాను. అనుభావ ముదయించునని హరిభావము.
కర్మానుష్ఠానము ముఖ్యమనుటకు యుద్ధముచేయమని శాసిం
చెను. కావున స్వోచితకర్మముల నాచరించువాఁడే కర్మయోగి
యనంబడును. కాని ఫలాభిసంధిరహితుఁడు కావలయును.
అప్పుడే భగవత్కరుణకుం బాత్రుండగును. లేనిచో నచఫలము
లం గాంచును. సర్వమునకు భగవంతుఁడే గతి యనుభావ
ముదయింపదు ఈవిషయము మఱచిపోవకుండుటకే బ్రహ్మ
స్వరూపమును దెలుపుచు నీగొడవలో ఆకర్మసిద్ధాంతమును
మఱచిపోవునేమో యని యనుమానించి యుద్ధముచేయుము.
నన్నుమాత్రము స్మరించుచుండు మని హితముఁ దెలిపెను.

బ్రహ్మలోకము లోనగుస్థానములంగోరి విశేషకృషి సల్పుట వ్యర్థమని యాకృషిచేఁ బునరావృత్తి కలుగునని తెలుపుట కనుగుణముబుద్ధతులం గొన్నింటిని దెలిపెను. ఈభాగమున నెందుఁగాని నాలోకమని యొకఁడు కలదని తెలుపలేదు? ఏల? నాలోకమిదియని తెలిపిన సర్వవ్యాపకత్వము నశింపదా. ఈలోకములు శాశ్వతములుకావు. నాతత్త్వము శాశ్వతము. దాని నొందినవాఁడు పునరావృత్తిం గాంచడనియే హరి బోధించెనని మనము గ్రహింపవలయును. ఆర్యమహాశయులారా! ఈవిషయములనెల్లఁ బరికించినచోఁ గర్మసిద్ధాంతమున్నింటికి మూలాధారమని పొడకట్టుచున్నది. దానినిపూని యేమార్గము నవలంబించినను నేలవదలి సాముచేసినట్లే యగును కావున ఫలమునుగోరక కర్మములను జాతికినిర్ణయించినవానిని దప్పక యాచరింపవలయును. వానినివదలి సులభములని యితరమార్గముల నాశ్రయించిన రెండింటికిఁ జెడుటయేకాని వేఱుగతి కానరాదు. ఇంకఁ బైవిషయమునసంబోవుచున్నది.

తొమ్మిదవయధ్యాయము.

రాజవిద్యారాజగుహ్యయోగము.

(౧) అనిపలికి శ్రీహరి మఱియు వచ్చునని కిట్లుపదేశించెను. కుంతీనందనా! మూర్ధన్యనాడీమూలమున ధారణాయోగమును సగుణముగాఁ దెలిపితిని. దానివలనఁ గలుగుఫలమును, అగ్న్యర్చిరాదిక్రమమునఁ గాలాంతరమందు బ్రహ్మప్రాప్తిలక్షణ

రాజవిద్యారాజగుహ్యయోగము.

శ్రీభగవానువాచ.—

ఇదంతుతే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే, జ్ఞానం విజ్ఞాన సహితం యత్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్. ౧. రాజవిద్యా రాజగుహ

మే యఫునరావృత్తిరూపముగ నిర్దేశించితిని ఇపుడు ఇమ్మూ ర్గముచేతనే మోక్షప్రాప్తిఫల మధిగతంబగును. మార్గాంతర మునఁగాదు అనుగ్రంకను దీర్ఘఁగోరి నీకొకవిషయమును దెల్ప బూనితిని. నీ వేజ్ఞానమునుబొందినఁగాని సంసారబంధమునుండి విముక్తుఁడవుకావో అట్టిగోప్యతమమగు విజ్ఞానము ననుభవ యుక్తముగా నసూయవిరహితుఁడవు నీవని యెఱింగి తెలు పుచున్నాఁడను. ఆమార్గము భక్తిప్రధానము అసాధారణము. అని గ్రహింపుము. శ్రద్ధమెయి నాలకింపుము. (౨) బ్రహ్మ జ్ఞాన మీయఁ విద్యలకెల్లఁ బ్రభువు. రహస్యములం దెల్ల రహస్యము. అనఁగా రహస్యములకు నధిపతి. పవిత్రములయుం దెల్లఁ బవిత్రము. ప్రత్యక్షఫలముగలదియునగు. ధర్మమునకు విరుద్ధముకానిది. సుఖముగా (ఆయాస మించుకంతయులేక) సాధింప శక్యమైనది. నాశములేనిది. కావున దాని నాలకిం పుము. (౩) ఓపరంతపా! ఈధర్మమునందు శ్రద్ధలేనినా స్తికులు శరీరపోషణమాత్రమున నాసక్తిగలపూరుషులు నన్నుఁ బొందఁ జాలరు. అంతియగాక మత్ప్రాప్తికి సాధనమగుభక్తినిగూడఁ బడ యజాలక మృత్యువు క్రమగుసంసారమార్గమునందే పడియుం దురు. అతిసులభమగు నీయుపాయమున నేల యెల్లరు సంసార విముక్తులుకారు? అని సంశయింతువేని యిదియే దానికిఁ దగు సమాధానమని మూలోచింపుము.(౪) నారూప మింద్రియముల కగోచరమైనది. అట్టి నారూపముచే జగంబంతయు నావృతం బయియుండును. సర్వభూతములును నామూలమున నాత్మవంత

పవిత్ర మిదముత్తమమ్, ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయం. ౨. అశ్రద్దధానాః పురుషాధర్మస్యాస్యపరంతప, అప్రాప్యమాం నివర్తంతే, మృత్యుసంసార వర్త్మని. ౩. మయాతత మిదం సర్వం జగద వ్యక్తమూర్తినా

ములగును. కాన నాయందే యవి యుండును నేనుమాత్రము వానియందుండువాఁడనుగాను! (౫) ఆకారణముచేతనే భూతములు నాయందుండునవి కావు ఐశ్వరమగునాయాత్మశక్తిని బరికింపుము. అసంగమై భూతములభరించుచు నారూపముండును. ఐనను భూతములయందున్నట్లు భావింపరాదు. అట్లే భూతములఁ బ్రభవింపఁజేయుచున్నది. అసంగము నారూపమనుటచే వ్యాపకత్వము. ఆశ్రయత్వము, అని మున్నుపదేశించినవిధమునకు విరోధముకదా యని శంకింతువని యూహించియే యసాధారణమగు నఘటితఘటనాచాతుర్యమును బరికింపుమంటిని నాదగుయోగమాయావైభవమూహింప శక్యముగానిదని తలంపుము. అపుడు విరోధమున్నయట్లు తోపదు. (౬) ఎల్లప్రావులఁ దిరుగునట్టి మహోదరి మాణవాయువు సర్వదా యెట్లు నభమునందున్నదో యట్లు లాకాశమువలె సర్వగతుఁడనైన నాయందు సర్వభూతములు నన్నునంటకయే యుండునని తెలిసికొనుము. (౭) కౌంతేయా! అట్టిసర్వభూతములును బ్రళయకాలమునందు నాదైన త్రిగుణాత్మకమగు నపరప్రకృతిని బొందును. మరల వానిని ఉత్పత్తికాలము నందు నేను బుట్టించుచున్నాఁడను. (౮) పార్థా! ఈరీతి

మత్థానాని సర్వభూతాని నచాహం తేష్వవస్థితః. ౫. నచమత్థానిభూతాని పశ్యమే యోగమైశ్వరం, భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః. ౬. యథాకాశస్థితోనిత్యం వాయుస్సర్వత్రగో మహాన్, తథా సర్వాణి భూతాని మత్థానీత్యుపధారయ. ౭. సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతిమామికాం,కల్పక్షయే పునస్తాని కల్పాదౌవిసృజామ్యహం. ౮. ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునఃపునః, భూతగ్రామమిమం

నవిద్యాలక్షణమగు నాత్మైనప్రకృతిని వశీకరించి స్వభావవశ
మున నవిద్యాప్రసుఖదోషజాలముచేతఁ బరవశమై యీప్ర
కృతినుండి కల్గిన యీభూతసమూహమును సమస్తమును
మాటిమాటికి నుద్భవింపఁజేయుచున్నాఁడను. పరమేశ్వరుని
దగు నీసృష్టి దేనికొఱకు? సర్వసాక్షిభూతశ్చైతన్యమాత్రుఁ
డగు నాపరమాత్మకు భోక్తృత్వము లేమివలన నతనికి భోగా
ర్థము కాదు. లభోక్తృత్వము కలదన్నయెడల సంసారిత్వము
సంభవించుటచే నీశ్వరత్వను వ్యాహతమగును. ఈశ్వరుని
కంటెఁ జేతనాంతరము లేదు. కావున నింకొకఁడు భోక్త
కలఁడు. వానికొఱకే యీసృష్టి యన నవకాశమే లేదు. ఈశ్వ
రుఁడే యెల్లతావుల జీవరూపమున నున్నవాఁడు కావునను,
అచేతనమభోక్తయగును గావునను, ఈసృష్టి యీకారణముల
నుబట్టియే మోక్షార్థముగాఁడఁ గాదు. ఏలయనఁగా బంధము
లేమివలనను, ముక్తివిరోధియగుటవలనను, ఈలోనగు ననుప
త్తి సృష్టికి మాయాత్వము సాధించుచున్నచో మాకుఁ బ్రతి
కూలముకాదు. కావునఁ బరిహరింపఁదగినది కాదనుతాత్పర్య
ముచేత మాయామయంబగుటంజేసి ప్రపంచము మిథ్యయని
తెలుపుటకే యీవిషయము నుపదేశించితిని. ఈయుపదేశము
చేత నసంగుఁడవు. నిర్వికారుఁడవు నగు నీవెట్లు సృజింతువన్న
ప్రశ్నము రాఁ దగదు. (ఓ) అట్టులైన విషమమగు భూతగ్రామ
మును సృజించునట్టిపరమేశ్వరునకు నీకుఁ దన్నిమిత్తములగు
ధర్మాధర్మములతో సంబంధము సంభవించునుగదా యందు
వేమో. ధనంజయా! సమాధానము వినుము. ఉదాసీనునివలె

కృష్ణ మవశం ప్రకృతేర్వశాత్. ఆ. నచ మాంతాని కర్మాణి నిబధ్నంతి

నున్న వాఁడను. ఈకర్మములయందుఁగ ర్తృత్వాభిమానముగాని ఫలాపేక్షగాని లేనివాఁడను కావున నన్నాధర్మాధర్మములు బంధింపఁజాలవని యెఱుంగుము. ఒకానొకయుదాసీనుఁడు ఇర్వురు వాదులాడుచుండఁగా జయపరాజయములసంబంధము లేనివాఁడయి వానిమూలమునఁ గలుగు హర్షవిషాదము లొందక నిర్వికారుఁడై యెట్లుండునో యట్లే నిర్వికారుఁడనై యున్న వాఁడ నని యెఱుంగఁదగును. ఇట్లు చెప్పుటచేత నానా విధములగుకర్మములను జేయుచున్న నీకు బీవునకుంబోలె బంధ మేకారణమును లేకపోవునన్న యనుమానము పోలఁగును. (౧౦) భూతగ్రామమును సృజించుచున్న వాఁడ నంటివి. ఉదాసీనునివలె నున్న వాఁడ నంటివి. ఇది విరుద్ధముకాదా. యందువేమో. కౌంతేయా! వినుము. నేను సాక్షీభూతుఁడనై యుండుటంజేసి యవిద్యాలక్షణమగు నాప్రకృతిచరాచరసహితమగు జగత్తును సృజించుచున్నది. నాసాక్షిత్వమునుహేతువుచేతనే ప్రపంచము నానావిధములుగాఁ బరివర్తనము నొందుచున్నది. అనఁగా జన్మాదివినాశాంతవికారజాతమును సదా పొందుచున్న దని యర్థము. ఇందువలన భాసకతామాత్రరూపమగు వ్యాపార ముచేఁ బుట్టించుచున్నానని పలికితిని. అంతమాత్రముచేతనే ఆదిత్యాదులకుంబోలెఁ గర్తృత్వము లేమివలన నుదాసీనుని వలె నున్నానంటిని. ఇందు విరోధ మేలాగువచ్చెను. (౧౧) కౌంతేయా! ఇట్టి నన్ను మానవశరీరధారిని, సర్వభూతములకు

ధనంజయ, ఉదాసీనవదాసీన మసక్తం తేషుకర్మసు. ౯. మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరం, హేతునానేన కౌన్తేయ జగద్విపరి వర్తతే. ౧౦. అవజానంతి మాం మూఢా మానుషీం తనుమాశ్రితం, పరం

నాత్మయగు నాపరమతత్త్వమెఱుంగనివారలై పరిచ్ఛిన్ననిగా దిరస్కరింతురు. (౧౨) అట్టివారికోరికలును, వారు చేయుకర్మములును నిరర్థకములగును. వారిజ్ఞానముకూడ నిష్ఫలంబగును. వారు వివేకశూన్యులగుదురు. మఱియు మోహజనకంబగు రాక్షసప్రకృతి నాసురప్రకృతిని బొందుదురు. భగవదవజ్ఞాన నిందనములచేఁ గలుగుమహాదురితముచేతఁ బ్రతిబద్ధబుద్ధులై నిరంతరనరక వాసము నొందుదురని యెఱుంగును. (౧౩) ఓ పార్థా! పరిశుద్ధచిత్తులైనవారలే దైవియనంబడుప్రకృతినొంది నన్ను సర్వభూతకారణముగను, అవినాశినిగను ఎఱింగి యనన్యాసక్తచిత్తులై సేవింతురు. కామాదులచే నభిభూతముకాని చిత్తముగలవారు పరిశుద్ధచిత్తులనంబడుదురు. (౧౪) సర్వదా నన్నుఁ గీర్తించుచు నింద్రియనిగ్రహము లోనగుధర్మములతోడ యత్నించుచు నన్ను నమస్కరించుచు దృఢవ్రతముగల వారలై నిరంతరము భక్తితో నన్ను పాసించుచున్నారు. ఇది యే మహాత్ములు నన్ను సేవించుప్రకారమని తెలిసికొనుము. (౧౫) బ్రహ్మనిష్ఠులగువారు నన్ను జ్ఞానయజ్ఞమున నుపాసింతురు. అందు నొక్కటియ పరబ్రహ్మమని యుత్తము లేకత్వమున నుపాసింతురు కొందఱు ఆదిత్యాదులరూపమున నేనే

భావమజానంతో మమ భూతమహేశ్వరం. ౧౧. మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః, రాక్షసీమాసురీంచైవ ప్రకృతిం మోహినీం శ్రితాః. ౧౨. మహాత్మానస్తు మాంపార్థ దైవీంప్రకృతిమాశ్రితాః, భజంత్యనన్యమనసో జ్ఞాత్వాభూతాదిమవ్యయం. ౧౩. సతతంకీర్తయంతోమాం యతంతశ్చ దృఢవ్రతాః, నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే. ౧౪. జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతోమా ముపాసతే, ఏకత్వేన

యలమీఁదనని యాయాయి మఱిఁదములు నుపాసింతురు. నీ
కొందలు బహుప్రకారముల నేనున్నయట్లు తలంచి సర్వ
ముఖుఁడనగు నన్ను ననేకప్రకారముల నుపాసింతురు ఎగ
రిట్టి శ్రవణమననినిధిధ్యాసములయం దసమస్థులో వారెల్లరు
మూఁడువిధములుగా నుందురు ఉత్తమమధ్యమాధమములని
వానిపేరులు. వారందఱును దమ కనురూపముగా నన్నుపా
సించుచున్నారని యెఱుంగుము. (౧౬) నిన్నే బహుప్రకార
ముల నుపాసింతురందువేమో వినుము. నేనే క్రతువును.
యజ్ఞము నేనే. అన్నము నేనే. ఔషధము నేనే. మంత్రము,
ఆజ్యము, హోమము నేనే యగుదును. (౧౭) ఈజగంబునకు
నేనే తల్లిని దండ్రిని. కర్మఫలదాతను పితామహుఁడను. నేనే
యెఱుంగఁదగువాఁడను. నేనే పావనపుణ్యకర్మమగుదును.
ప్రణవము నేనే. ఋక్సామయజుర్వేదములు నేనే యగుదును.
(౧౮) కర్మఫలమనఁగా నేనే. పోషకుండను. ప్రభువను. ప్రాణుల
కర్మములకు సాక్షిని. ప్రాణులకు నివాసస్థానంబను. ఆర్తులకు
శరణంబను. ప్రత్యుపకారము నపేక్షింపని యుపకారిని. జగ
త్తున కుత్పత్తికారణంబను. ప్రళయస్థానంబను. నీతిస్థానంబను.
నిక్షేపమ్మను. అవ్యయంబైన యుత్పత్తికారణంబను. ఇన్నియు

పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్. ౧౫. అహంక్రతురహం యజ్ఞ.
స్స్వధాహ మహ మౌషధం, మంత్రోఽహ మహ మేవాజ్యమహ మగ్ని
రహంహుతం. ౧౬. పితాహమస్య జగతో మాతా ధాతా పితామహాః,
వేద్యం పవిత్ర మోంకార ఋక్సామయజురేవచ. ౧౭. గతిర్భర్తా ప్రభు.
స్సాక్షీ నివాస శ్శరణం సుహృత్, ప్రభవ ప్రళయస్థానం నిధానం బీజ

నేనే యని యెఱుంగుము. (౧౯) ఓయర్జునా! సూర్యరూపమున నెండకాయువాడను నేనే. వర్షమును గురియించి మరల నేనే యాసీరి నాకర్షించుచున్నవాడను మరల నేనే వృష్టి నిచ్చుచున్నవాడను. దేవతలయమృతంబు నేనే. మర్త్యులకు మృత్యువు నేనే కారణసంబంధి యై యభివ్యక్తమగు కార్యమగుసత్తు నేనే. అభివ్యక్తము కాని నామరూపంబగు కారణం బనంబడు నసత్తు నేనే యని తెలిసికొమ్ము కావున సర్వాత్మనిగా నన్నుం దెలిసికొని తమతకు యధికారము ననుసరించి బహుప్రకారముల నన్ను నుపాసించుచున్నారని నిశ్చయించుకొమ్ము. (౨౦) అజ్ఞులును సకామములనై ఋగ్యజుస్సామవేదములఁ బఠించినవారును, సోమపానమునుచేసినవారును, నిష్పాపులునగు నేవారలగ్నిష్టోమాదియజ్ఞములచే నన్ను నారాధించి స్వర్గమునొంది సుఖింపఁగోరుచున్నారో వార లాపుణ్యఫలమగుస్వర్గమును బొంది యచ్చట నసంస్కృతములగు దేవభోగముల ననుభవించుచున్నారు ఇట్టివారలకు జన్మమృత్యుప్రవాహము దుర్వారమని యెఱుంగుము. (౨౧) వారు కాంక్షితరూపమగు స్వర్గభోగముల ననుభవించి పుణ్యము క్షీణించినపిదప మర్త్యలోకమును జేరుచున్నారు ఇవ్విధమునఁ గామకాములై వేదోక్తకర్మములనే యాశ్రయించినవారు రాకపోకలనే (జన్మమరణము

మవ్యయం. ౧౯. తపామ్యహ మహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ, అమృతంచైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున. ౨౧. త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే, తే పుణ్యమాసాద్య సురేంద్రలోకమశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్. ౨౦. తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి, ఏవం త్రయీధర్మ

లనే) పొందుచున్నారు. గర్భవాసాదియాతనాప్రవాహము వారలకు నిరంతరంబుగా ననువర్తించును. (౨౨) పార్థా! ఎవ్వారు పృథగ్భావము లేక ననే్న తమ్ముగా భావించి యారాధింతురో నిత్యము భక్తితో ననే్న ధ్యానించునట్టి యట్టివారలకు నేనే యోగక్షేమములను సంపాదించుచున్నాఁడను. కనుక నాభక్తులు నాయనుగ్రహమునఁ గృతార్థులగుచున్నారు. (౨౩) కౌంతేయా! ఎట్టివా రితరదేవతలను శ్రద్ధాసమన్వితులై యారాధించుచున్నారో వారు ననే్న యారాధించుచున్నారు. కాని నాతత్త్వము తెలియక యారాధించుచున్నారు. ఇట్లు చెప్పుట చేత సత్యము నారయ నాకంటె వ్యతిరిక్తమగు దేవతాంతరము లేకుండుటచేత నింద్రాదుల నారాధించువారు నాభక్తులే కావున వారెట్లు గతాగతములఁ బొందుదు రన్న సందేహము నీకుదయింపకుండఁగలదు. (౨౪) కౌంతేయా! సర్వయజ్ఞఫలభోక్తను ప్రభువు నేనేకదా. అట్లు నేనే యజ్ఞములకు భోక్తను ప్రభువు నగుదునని వారెఱుంగరు. కాఁబట్టి యవిధిపూర్వకముగా యజించుటం జేసి వారికిఁ గర్మఫలము సమగ్రముగా సిద్ధింపఁజాలదు అనఁగా నెవ్వారు తత్తద్దేవతలయందు భగవంతునే సర్వాంతర్యామిని జూచుచు యజింతురో వారు భగవదర్పణముగాఁ గర్మముల నొనరించి తద్విద్యాసహితకర్మవశమున నర్చిరాదిమార్గమున బ్రహ్మలోకమునకుంబోయి యాలోకమున

మనుప్రపన్నా గతాగతం కామకామా లభంతే. ౨౧. అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం. ౨౨. యేఽప్యన్యదేవతాభక్తా యజంతే శ్రద్ధయాన్వితాః, తేఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకం. ౨౩. అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ, న తు మామభిజానంతి తత్త్వే

సమ్యగ్దర్శనమునొంది తదోభ్గావసానమున ముక్తులగుదురని సారము. (౨౫) అన్యదేవతాభక్తులై యేవార లవిధిపూర్వక ముగా యజించుచున్నారో వారలకును యజ్ఞఫలం బవశ్యము కలుగును. ఎట్లనఁగా దేవతల నారాధించువా రాదేవతలఁ బొందుదురు. పితృదేవతల నర్చించువారు పితృదేవతలఁ బొందుదురు. భూతేముల నర్చించువారు భూతములనే యొందుదురు. నన్నుఁ బూజించువారు నన్నే పొందుదురు ఇతరదేవతల నారాధించువారలకు ననావృత్తిఫలము లేకపోయినను, తత్తద్దేవతాయాగానురూపమైన యల్పఫలము తప్పక కలుగునని యెఱుంగందగు. (౨౬) నాభక్తులకు నపునరావృత్తిరూపమగు నసంతఫలము కలుగుటకాక యారాధనమున సుఖము కూడ నున్నది. ఎట్లనఁగా ఏమానవుఁడు శుద్ధచిత్తుఁడై భక్తితో నాకుఁ బత్రపుష్పఫలముల నర్పించుచున్నాఁడో యానరుఁడు భక్తిపూర్వకముగా నర్పించిన యాపత్ర్రపుష్పాదులను నేను గ్రహించుచున్నాఁడను. నాయందలిప్రీతిచే సమర్పించినపదార్థము నాకుఁ బరమసమ్మతమని గ్రహింపుము. (౨౭) కౌంతేయా! తనయంతనే ప్రాప్తించినలౌకికకర్మమును దేనిని జేయుచున్నావో ఏభోగమును భుజించుచున్నావో, శాస్త్రనిహితమగు శ్రౌత

నాత్మశ్చ్యవంతి తే. ౨౫. యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః, భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మాం. ౨౬. పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి, తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః. ౨౭. యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్, యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణం. ౨౮. శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబంధనైః,

స్మార్తకర్మ మేది చేయుచున్నావో బ్రాహ్మణాదులకు నేది యిచ్చుచున్నావో, తపస్సును దేనిని జేయుచున్నావో అదియంతయు నాకు సమర్పింపుము. ఇదియే నన్నారాధించుపద్ధతి. పత్రము పుష్పము లోనగుపదార్థములనుగూడ శ్రమంపడి యాగము నకుఁ బశ్వాదులను సేకరించినట్లు సేకరింప నక్కఱలేదు. నీవు చేయుసత్కర్మమునంతయు నాకొఱకుగా నాచరించితినని భావించినం జాలునని తెలిసికొనుము. (౨౮) ఇట్లు సర్వకర్మముల నాకు సమర్పింతువేని యిష్టానిష్టఫలములఁ గలిగించునట్టికర్మములచే విడువఁబడుదువు. ఈరీతిగాఁ గర్మముల నాకు సమర్పించి కర్మముల నాచరించుటయే సన్న్యసమనంజెల్లు. ఈకర్మసన్న్యాసయోగముతోఁ గూడినచిత్తముకలవాఁడవై జీవించియున్నప్పుడే కర్మబంధములవదలి దేహపాతానంతరము నన్నుఁ బొందఁగలవు. ఇదియే నాభజనమునకు ఫలము. (౨౯) భక్తుల ననుగ్రహించుట యభక్తుల ననుగ్రహింపకుండుట యనునీకార్యములచేత రాగద్వేషములు కలవాఁడ వగుదువుకాని పరమేశ్వరుఁడ వగుదువని యీవఁకంతయుఁ జూచి వినుము. నేను సర్వభూతములయందును సమత్వము గలిగియున్నవాఁడను. నాకు ద్వేషింపఁదగువాఁడుగాని ప్రేమింపఁదగినవాఁడుగాని యెవ్వఁడును లేఁడు. ఐన నెవ్వరు నన్ను భక్తితో నారాధింతురో వారు స్వభావముచేతనే నాయందున్నవారే యగుదురు. వారియందు నేనును స్వభావసిద్ధముగనే యున్నాఁడను. కాని యిందులకు రాగము నిమిత్తము కాదు. దేనితో సంబం

సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి. (౨౮) సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః, యే భజంతి తు మాం భక్త్యా

ధమునొందునో తదాకారమును గ్రహించును. ఇదియే స్వచ్ఛ
ద్రవ్యముతో సంబంధించినవస్తువునకుం దగినస్వభావము అస్వ
చ్ఛద్రవ్యమునం దది ప్రతిఫలించును. అస్వచ్ఛద్రవ్యమునకుం
గూడ నిదియే స్వభావము. ఎట్లనఁగాఁ దనయందు సంబంధిం
చినదానియొక్కయు నాకారమును గ్రహింపదు. అస్వచ్ఛద్రవ్య
సంబంధము గలవస్తువునకు నిదియే స్వభావము. దానియం
దయ్యది ప్రతిఫలింపదని భావము. ఎల్లయెడల వ్యాపించియు
న్నట్లైనను సూర్యునిప్రకాశము నిర్మలమగునద్దము మొదలగు
వస్తువులయందే యభివ్యక్తమగునో, ఎట్లు మలినమైన ఘటాది
వస్తువితతియందు నభివ్యక్తము కాదో, ఏతన్మాత్రమున నాసూర్య
ప్రకాశమునకు దర్పణాదులయందుఁ బ్రీతికలదని ఘటాదుల
యందుఁ బ్రీతిలేనిదని అనఁగా ద్వేషముకిలదని చెప్పఁగూడదో,
అట్లే సర్వసముఁడనైనను నిర్మలమగుభక్తులచిత్తమునందు నభి
వ్యక్తి నొందుదును మలినమగు నభక్తులచిత్తమునందు నభివ్య
క్తిని బొందను అట్టి నేనెవ్వనియందును ప్రీతికలవాఁడనుగాను.
ఎవ్వనియందును ద్వేషముకిలవాఁడనుగాను. కావునఁ బక్షపా
తము నాకులేదని గ్రహింపుము (30) పాండునందనా! దు రా
చారుఁడగలవాఁడైన ననన్యభక్తిగలిగి నన్నెవ్వఁడు భజించునో
వాఁడు సదాచారసంపన్నుఁడే యని యెఱుంగవలయును.
ఎందులకందువా! వాఁడు దృఢనిశ్చయముగలవాఁడు. అదియే
పరాకాష్ఠ యనంబడును. ఈయుపదేశముచేత నాభక్తి
ప్రభావము తెలియ శక్యముకానిదని గ్రహింపుము. ఇట
నాచారములనఁగా శాస్త్రనిషిద్ధములగు హింసాదులు కావ

మయి తే తేషు చాప్యహం. 31. అపిచేత్సుదురాచారో భజతే మామనన్య

నియు వంశపరంపరాప్రాప్తములగు శిష్టాచారవిరుద్ధములగు నలవాటులే యగుననియు గ్రహింపవలయును. (౩౧) కౌంతే యా! అంతఃకరణమునందు దృఢనిశ్చయముగలవాఁడగుటం బట్టి యట్టివాఁడు శీఘ్రకాలముననే ధర్మాత్ముఁడగును బాహ్యమగుదురాచారమునుండి వదలఁబడును. నాభక్తుఁడెట్టివాఁడైనను నాశరణొందఁడని దృఢముగాఁ బ్రతిజ్ఞచేయుము. కుతర్కములు వదలి నాభక్తివలన సద్గురువు నాశ్రయించునని యెఱుంగుము. (౩౨) పాపజన్ముఁగలవారలు స్త్రీలు వైశ్యశూద్రులులోనగువారుకూడ నన్నే యాశ్రయించి పరమగతి నొందుచున్నారు. ఆగంతుకదోషములమున దుష్టులగువారలకు భగవద్భక్తిప్రభావమువలనఁ దరణోపాయము మున్ను వివరించితిని. స్వాభావికదోషములచే దుష్టులైనవారలకుంగూడ నిట్టితరణోపాయము గలదనియే యీయుపదేశమని నిశ్చయింపుము. (౩౩) పార్థ! పాపులవిషయ మిట్లుండఁగా నింకఁ బుణ్యజనులు గలబ్రాహ్మణులు రాజర్షులును భక్తులై నన్నాశ్రయించి పరమగతిఁ జెందుదురని వేఱుచెప్పవలయునా? అందువలన నీవు శాశ్వతముగానిదై సుఖమేలేని పురుషార్థసాధనమగు మనుష్యత్వమునొందుట సఫలంబగువిధమున నన్ను భజింపుము. (౩౪)

భాక్, సాధురేవ స మంతవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః. ౩౦. క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి, కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి. ౩౧. మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుఃపాపయోనయః, స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాం గతిం. ౩౨. కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా, అనిత్యమసుఖంలోక మిమం ప్రాప్య భజస్వ మాం. ౩౩. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం

అర్జునా! నాయందు మనస్సుగలవాఁడవుకమ్ము. నాకు భక్తుఁడవుకమ్ము. నన్నే యారాధింపుము. నాకు నమస్కారము లర్పించుచుండుము. ఇవ్విధమున నన్నే పరమగతిగాఁ దలంచి సమాహితుఁడవగుదువేని సర్వభూతాత్మభూతుఁడనగు నన్నే పొందఁగలవు. ఇదియే నన్ను భజించుటకుఁ జక్కనిమార్గము.

ఇది రాజవిద్యారాజగుహ్యయోగము.

భక్తిభరితస్వాంతులారా! రాజవిద్యారాజగుహ్యయోగమును నీతొమ్మిదవయధ్యాయమును మననముచేసితిరి. ఇఁక దీనఁగల సారతరార్థమేది? అని యించుకే విచారింపకుండుట బాగుకాదు. ఈయధ్యాయమున కేపేరేల పెట్టఁబడినది? అనఁగా విద్యలకు రాజు. రహస్యములకు రాజు. అనఁగా బ్రహ్మవిద్యాతత్త్వ మిందుఁగలదు. కావున రహస్యాతిరహస్యము. అని దీని భావము. ఇందు భగవత్సేవాప్రకారము ముఖ్యవిషయము. సులభోపాయముగ భగవంతు నారాధింపవచ్చునని యేలాటి క్లేశము లుండవనియు దీనఁగలసారము. శ్రద్ధలేనిపురుషు లీయోగము నెఱింగియు నన్నుఁ బొందనేరక మరణస్వభావమగు సంసారమార్గము నాశ్రయించి ముక్తికి దూరులగుదురని శ్రీహరి యుపదేశించెను. ఏవిషయమువిన్నను శ్రద్ధగలిగి వినవలయును. లేకున్న సత్ఫల మది యీయాయఁజాలదనియేకదా యీవాక్యభావము. శ్రద్ధగలిగి వినిన దాని నాచరింపఁ దలంపుఁగొనును. అశ్రద్ధ యనునది యాచరణమునకు దూరముగా

నమస్కురు, మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః. 34.

ఇతి రాజవిద్యారాజగుహ్యయోగః.

వానిని నిలుపును శ్రద్ధయే యతిపావని యనియు నదికలవాఁడే గౌరవాస్పుఁడనియుఁ బెక్కుతావుల శ్రీమహాభాగతమునందుఁ దెల్పఁబడినది ఏది ధర్మాచరణమున కభిముఖుని గావించునో దానికంటె సుత్కృష్టమగున దేదియుండును?

జగంబునం దెల్ల నే నున్నాఁడను. నాయందే జగమున్నది. కాని దానికి నేను లోఁబడినవాఁడనుగాను. వాయు వెల్లతావులనుండియు నాకాశమున నున్నది. యట్లే సర్వభూతములు నాయందున్న వ్రేలుంగుము. అని భగవంతుఁడు పలికెను. అనఁగా నాప్రభావ మతర్క్యమని హరి తెలిపెనని మన మెఱుంగవలయును. మఱియు నసంగుఁడని హరి బోధించె ననియు మనము తలంపవలయును. నాయోగమాయ నాశ్ర యించి ప్రాణులఁ బలుసారులు సృజింతును. ఈభూతగ్రామ మంతయుఁ బ్రకృత్యధీనమే కాని స్వతంత్రము గాదు ఆభూత ములు నన్ను బంధింపఁజాలవు. ఆకర్మములయందు నే నుదా సీనుఁడనై యుందును. అని హరి స్పష్టపఱచెను అనఁగా మూల ప్రకృతి నాయిచ్ఛానూత్రమునఁ బ్రపంచమును సృజించునని యు, నే నాకార్యమునఁ బ్రవర్తింపనని యు నేభూతములు నన్ను బంధింపఁజాలవని యు నుదాసీనుఁడనఁగా వానిసుఖదుఃఖముల యందు సంబంధముగలవాఁడనుగాననియు, సాక్షిమాత్రుఁడ ననియు హరి తెలిపెనని మనమెఱుంగవలయును. దీనిచేతఁ త్రిమూర్తు లనఁబడు బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ముక్తిప్రదులు కారని స్పష్టమయ్యెను. ప్రకృతియే సర్వకార్యముల నొన రించుననియుఁ దక్కుఁగలవారెల్లఁ దద్వశంవదులనియుఁ దేట పడియెను. త్రిమూర్తులు ప్రకృత్యతీతులుకారనియు నొక్కపర

మేశ్వరుఁడే ప్రకృత్యతీతుఁడనియుఁ దదిచ్ఛామాత్రమే ప్రకృతి యనియు మనమెఱుంగుట తరణోపాయము.

"మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరం
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే."

అన్న పదియవశ్లోకమే ఫై విషయమును సహస్రధా సిద్ధాంతము చేయుచున్నది.

మూఢులు మనుష్యశరీరమును ధరించిన నన్నెఱుంగక తిరస్కరింతురు. నాతత్త్వము వారికించుకంతయుఁ దెలియదు. నన్ను సర్వభూతాధిపతినిగా నెఱుంగరు. ఏలయనఁగా వారొనరించుకర్మము లట్టివి. రాక్షసి, ఆసురి యగువారిప్రకృతి వారి నట్టివారినిగాఁ జేయుచున్నది. మహాత్ములు దైవియగు ప్రకృతి నాశ్రయించి యనన్యమనస్కులై నన్ను భూతజాలమునకుఁ గారణముగా నవ్యయునిగా నెఱింగి యారాధింతురు అనియెనుగదా. అనఁగా వారు చేయుకర్మముల ననుసరించి ప్రకృతి మార్పునొంది పరమపదమునకు దూరులనుగా నొనరించి క్షుద్రఫలప్రదాత లగుదేవతల నారాధించువారినిగా నొనరించుననికదా సారము. దీనింబట్టి కర్మాచరణమే ప్రధాన మనియుఁ గర్మమే దేవతాద్వేషమును భక్తిని బుట్టించుననియుఁ దేలుచున్నదికదా. కర్మము ప్రధానమవి యీయధ్యాయమునందును జెప్పఁబడినదికదా. గీతాశాస్త్రము కర్మసిద్ధాంతమునే బోధించుననుటకు దృష్టాంత మింకేది కావలయును?

శ్రీహరి తననే నమ్మి పూజింపఁదగుననుటకు సర్వము తానే నని తెలిపెను. ఖొంద ఱితరదేవతలను శ్రద్ధగా నుపాసించినను వారును నన్నే యవిధిపూర్వకముగా నారాధించు

చున్నవారు. కాని నేను యజ్ఞఫలభోక్తనని ప్రభువునని యెఱుం గరు. కావున యాగఫలములను సంపూర్ణముగా నొందఁజాల రని యాదేశించెను. దీనిభావమేమి? సర్వదేవతారూపుఁడను నేనైనను నాతత్త్వము నెఱింగి పూజింపకున్నందున వారి కల్ప కాలఫలములు గలుగుంగాని శాశ్వతసుఖప్రదము లగుఫల ములు కలుగవని సారము. ఎంతయో శ్రమంపడి యజ్ఞములకు వస్తువులు సేకరింపవలయును. నన్నారాధించుట కట్టిప్రయాస మక్కఱలేదు. పత్రము పుష్పము ఫలము లోనగునపి యత్యం తసులభముగా దొరకువానిని భక్తిపూర్వకముగా నాకు సమ ర్పించిన వారిచిత్తము పరిశుద్ధముకావున దానిని బరిగ్రహింతు ననియె మఱియు నర్జునా! నీ వేమిచేయుచున్నావో, ఏమి భుజించుచున్నావో, ఏది హోమముచేయుచున్నావో యాచ కులకు దేని నిచ్చుచున్నావో, ఎట్టితపస్సుచేయుచున్నావో యదియంతయు నాకు నర్పింపుమనియెను. ఏమి దీనియందుఁగల సారము? భక్తిచేత సమర్పించినపదార్థ మెంతమాత్రమైనను జాలుననియుఁ జేయుచున్నకర్మమంతయు శ్రీకృష్ణార్పణమ్మని చేసి నచో నాభావన సద్భావనయగుట నాకర్మము సఫలమ్మగుననియు "భావనామాత్రసంతుష్టహృదయఁగి పరమేశ్వరుఁ" అన్నసూక్తి యేనాఁటికిఁ దప్పదనియు భగవదభిప్రాయమని మనము గ్రహిం పఁదగుసారము. కావున నేదేవత నుపాసించినను, నేకర్మము చేసినను, ఏదానముచేసినను, ఏదేవతాపూజచేసినను భగవదా కృతిని ధ్యానించి తదర్పణబుద్ధితో నొనరించినచో నది నాకుఁ బ్రీతికరమగునని శ్రీకృష్ణమూర్తియే తెలిపెనని మనమెఱుంగు టయేగాక యట్టు లనుష్ఠానముచేయవలయును. ప్రతికార్యము

నందును దానిఫలమునుగోరక నుండవలయు. దానికే సన్న్యాస యోగమనివేరు. శిఖాయజ్ఞోపవీతత్యాగము కాదు.

ఎల్లభూతములు నాకు సమానములు ఒక్కభూతము నందు ద్వేషము వేఱొకప్రాణియందు మైత్రి నాకులేదు. నన్నెవ్వరారాధింతురో వారికి నేబ్రియుఁడను. వారు నాకుఁ బ్రియులు. దురాచారముగలవాఁడైనను, ఇతరధ్యానములేక నన్నే యారాధింతురో వారు సాధువులే ఏలయనఁగా శ్రద్ధావంతులుగదా. యని శ్రీహరి తెల్పెను. దీనినుండి గ్రహింపఁదగినదేది? ఎవ్వరెవ్వరు సత్కర్మముల నాచరింతురో వారు నాకొక్కటియే. దుష్కర్మములనుజేసినవారు నొక్కరూప కాని మదారాధన తత్పరు లగువారలఁ దరింపఁజేయుదును. ఇతరులు కష్టము లనుభవించుచుండఁగాఁ జూచుచుందును. ఇది పక్షపాతము కాదా యనరాదు. మానవప్రయత్నసాధ్యములగు నాచారములు నడపకున్నను నన్నే నమ్మి యారాధించిన ననఁగా నాయందు విశ్వాసము గలిగియుండుటయే పూజ. అంతమాత్రమునసే వారలు సాధువులగుదురు. వారిమనస్సున శ్రద్ధయను అమూల్య పదార్థము కలదు. దానియందే నాకెక్కుడు మక్కువ. ఈహారి వాక్యమునుబట్టి యాలోచించిన నీన్యాయము తేలెడిని. అవకాశముండినంతదనుక శక్తి కనురూపముగా నాచారములను జరపుచు జరపలేనివానికై చింతింపక శ్రీపరాత్పరునే నమ్మియుండినమాత్రమున వాఁడు భక్తుఁ డనంబడును. అవకాశముండినను దేహమున శక్తి యుండినను ఆచారము లేలయని పదలు వారు సాధువులు కాఁజాలరు. వంచకు లనంబడుదురు. ఁొంగతనముచేయుచు నందఱు సమానులే. భేదమేమను పెట్టిదో యిదియు నట్టిది. కావునఁ బరమాత్మయందు శ్రద్ధగలిగియుండుటే

సజ్జనలక్షణము. పార్థ! శ్రీకృష్ణుడును, దుర్యోధనుడును అగు! మానవలోకమునుబొంది నన్నే సేవింపుము. తరింతువు. అనునుదేశమున కొకరహస్యము కలదు. ఈలోకమునగుమనుష్యజన్మము గాంచుట మిక్కిలి మంచిది. ఈజన్మమునసే తరించునవకాశము కలదు. ఇట్టిజన్మము లభించినమనుష్యుడు నాయాజ్ఞ నుల్లంఘించి యవివేకమూలముగుకర్తృత్వము నారోపించుకొనినచో మదాజ్ఞోల్లంఘనమే నీయధఃపతనమునకు హేతువగును. కావున జాగరూకుడవై నాయుత్తరువుచొప్పున ఫలాభిసంధిరహితముగా యుద్ధకర్మము నడపుము. నీ వేకర్మముచేసిన నది నాకర్పింపుమనఁగా భావమేమి? నాయాజ్ఞానుసారముచేయుమనెల్ల సత్కర్మమేయగు. అది నిన్ను సంసారసాగరమున ముంచివేయఁజాలదు ఇదియయాయుపదేశరహస్యము. దీనినిజక్కఁగా నెఱింగినమానవుఁడు భగవత్ప్రాప్తుఁడగును. లేనిచో నధోగతియే సిద్ధించును. ఇఁకఁ దరువాతి శ్రీకృష్ణపరబ్రహ్మయుపదేశించినవిషయమును బరికింతము.

పదియవ అధ్యాయము.

విభూతియోగము.

(౧) అని యిట్లు రాజవిద్యారాజగుహ్యమును బోధించి శ్రీకృష్ణుఁడు మరల నర్జునున కిట్లు పలికెను. తనతత్త్వము దుర్విజ్ఞేయంబగుట నర్జునునిచిత్త మురియాడునేమో యని యెంచి

విభూతియోగము.

శ్రీభగవానువాచ.—భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః, యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా. ౧. న మే విదుస్సురగణాః ప్రభవం న మహర్షయః, అహమాదిర్హి దేవానాం మహా

యే మరల వచించుట. మహాబాహూ! మరల నుత్తమమగు నావాక్యము నాలకింపుము. అది యమృతమువంటిది. సంసార దుఃఖము లుండవు. మహానంద మొనఁగూడును. కావున నీహితము గోరియె తెల్పఁబూనితిని. అవహితుఁడవు కమ్ము. (౭) అర్జునా! దేవతలుగానిమహర్షులుగాని నాప్రభావమును విభూతి రూపమున నాయావిర్భవనమును నెఱుంగరు. ఎందులకనఁగా వారికెల్ల నెల్లవిధంబుల నేనే కారణముగా నున్నాఁడను. వార లకు నేనుత్పాదకుఁడ నగుటచేతను బుద్ధ్యాదిప్రవర్తకుఁడ నగుటచేతను నాయనుగ్రహములేక నన్నెవ్వరు నెఱుంగఁజాల రు. (౩) నేను బుట్టుకలేనివాఁడను. అనాదిని. తురీయరూపుఁడై యజ్ఞానము తత్కార్యములేని మహేశ్వరుఁడని నన్నెవ్వఁ డెఱుంగఁగలునో యతఁడు సమ్మోహావివర్జితుఁడు గావున సమస్తపాపవినిర్ముక్తుఁ డగును. ఇదియే నన్నెఱుంగుటవలనఁ గలుగుఫలమని తెలియుము. (౪-౫) నేను సర్వలోకము లకు మహేశ్వరుఁడ నగుట కీచెప్పఁబోవునవియే కారణ ములు. పార్థా! బుద్ధియు, జ్ఞానము, అసమ్మోహము, క్షమ, సత్యము' దమము, శమము సుఖదుఃఖములు, భవము, అభావము, భయాభయములు, అహింసయు, సమత్వము, తుష్టియుఁ, దపోదానములు, యశము, అయశము అను

ర్షీణాం చ సర్వశః. ౭. యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరం, అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే. ౩. బుద్ధిర్జ్ఞానమసమ్మోహః క్షమాసత్యం దమశ్శమః, సుఖం దుఃఖం భవో భావో భయం చాభయమేవ చ. ౪. అహింసా సమతా తుష్టిస్తపోదానం యశోఽయశః, భవంతి భావా భూతానాం మత్తఏవ పృథగ్విధాః. ౫. మహర్షయస్సప్తపూర్వే చత్వారో

నీభావము లన్నియుఁ బ్రాణులకెల్ల నాయాయికర్మముల కను రూపముగా ననేకప్రకారములుగా నామూలమునసే కలుగు చున్నయవి. భిన్నమూలమునఁ గలుగునవి కావు. అందువల ననే నాలోక మహేశ్వరత్వము దుర్విజ్ఞేయ మనంబడును. (౬) ఈలోకమునందు నెల్లప్రజలు నెవ్వరిచే సృజింపఁబడిరో పూర్వులగు సప్తమహర్షులు నలువుమనువులును మద్గత భావనగలవారలై నాచేతనే మనస్సునే సృజింపఁబడి యీవిర్భవించిరి. మహర్షులనఁగా వేదవేదార్థవేత్తలు సర్వజ్ఞులు. విద్యా సంప్రదాయప్రవర్తకులు నగుభృగువు లోనగుఋషని యర్థము. మనువులు నాలుగ్గురనువాయనిల్వురు ఈసృష్టియంతయు వారల సంతతియే యగు. (౭) నా యీవిభూతిని, ఐశ్వర్యమును ఎవ్వాఁడు చక్కఁగా నెఱుంగుచున్న వాఁడో యాతఁడు నిశ్చలమగుసమ్యగ్దర్శనము నొందుచున్నాఁడు. ఇందులకు సంశయము లేదు. (౮) నేను బరబ్రహ్మమగుదును. సర్వజగత్కారణుఁడ నగుదును. నామూలమునసే వికారభూతజగత్తు నడచు చున్నది. అని యెఱింగి తత్త్వవేత్తలు పరమార్థతత్త్వమునం దభినివేశముగలవార లగుచు నన్ను నారాధింతురు ఇట్టివారలే నన్నెఱుంగఁగలరని యెఱుంగవలయు. (౯) మఱియు వినుము. నాయందే మనస్సు నునిచి సర్వేంద్రియములను

మనఃస్థా, మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాఃప్రజాఃి. ౬. ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతఃి, సోఽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయఃి. ౭. అహం సర్వస్య ప్రభవో మత్తఃసర్వం ప్రవర్తతే ఇతి మత్వా భజంతే మాం బుధా భావసమన్వితాఃి. ౮. మచ్చిత్తా మద్గతప్రాణా బోధయంతఃి పరస్పరం, కథయంతశ్చ మాం నిత్యం

నాయందు నిలిపి శుద్ధతజీవనము గలిగినవారలగుచు నన్నే పర స్పరము తెలుపుకొనుచుఁ దమశిష్యులకు నెల్లబోధించుచు నిరం తరను సంతోషముగలిగి సుఖము నొందుదురు. (౦౯) ఆరీతిగా నిరంతర మేకాగ్రతగలిగి పరమప్రీతితో నన్నారాధించువారికి నేను నాతత్త్వ మెఱుంగుటను సాధనమగుబుద్ధియోగము నొసంగుదును. (౧౦) పార్థా! అట్టివారి ననుగ్రహించుటకై నేను వారియంతఃకరణవృత్తియందున్నవాఁడ నగుచుఁ బ్రకాశ మానమగు జ్ఞానదీపముచే వారియవివేకజన్యమగు మిథ్యాజ్ఞా నంబనెడి యంధకారమును నశింపఁజేయుదును. అనగా బుద్ధి యోగము నిచ్చి దాని ననుభవపర్యంతము గావించి యవిద్యా కృతంబగుసంసారము నశింపఁజేయుచున్నాఁడనని గ్రహింపుము.

(౧౨-౧౩)అని శ్రీహరి యుపదేశింపఁగా నర్జునుఁ డిట్లు ప్రశ్నించెను. భగవంతా! నీవే పరబ్రహ్మమవు. పరమతేజో రూపుఁడవు. పరమపావనుఁడవు. నిన్ను నిత్యుఁడవని, దివ్యుఁడ వని, ఆదిదేవుఁడవని, అజుఁడవని, సర్వవ్యాపకుఁడవని, మహా పురుషుఁడవని వసిష్ఠాదిమహర్షులందఱు దేవర్షియగు నారదుఁ డును, అసితుఁడును, దేవలుఁడును, వ్యాసుఁడును జెప్పు చున్నారు. నీవును నాకుఁ జెప్పుచున్నావు. (౧౪) కేశవా భగ

తుష్యంతి చ రమంతి చ. ౯. తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతి పూర్వకం, దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతితే. ౧౦. తేషా మేవానుకంపార్థ మహమజ్ఞానజం తమః, నాశయామ్యాత్మభావస్థో జ్ఞాన దీ పేన భాస్వతా. ౧౧. అర్జునఉవాచ.—పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్, పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుం. ౧౨. ఆహుస్త్వామృషయస్సర్వే దేవర్షి ర్నారదస్తథా, అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే. ౧౩. సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి

వంతా! నాకేది నీవుచెప్పచున్నావో అదియంతయు సత్యమే యగునని తలంచుచున్నాఁడను. నిరుపాధికమగు నీస్వభావమును దేవతలు దానవులు నెఱుంగరు. కావున నాకితరుణమున నీయైశ్వర్యవిషయమై శంక తొలఁగినది. (౧౫) ఓపురుషోత్తమా! భూతజాలములఁ బుట్టించుమహాశక్తిమంతుఁడవు. భూతముల కెల్ల నధిపతివి. దేవదేవుఁడవు. జగద్రక్షకుఁడవు. నీయంతట నీవే నీస్వరూపము నెఱుంగుదువు. ఇతరులు నిన్నెఱుంగ సమర్థులుకారు. (౧౬) శ్రీకృష్ణా! నీ వేయేవిభూతులచే లోకజాలమును వ్యాపించియున్న వాఁడవో, అట్టి నీవిభూతు లప్రాకృతములు గావున నితరుల కెఱుంగ సాధ్యములు గావు. కాఁబట్టి నీవే నాకెఱిఁగింపవలయును. (౧౭) యోగతత్త్వము నెఱిఁగిన భగవంతుఁడా! నేను నిన్ను నేవిధమున ధ్యానించిన నెఱుంగుదును? ఏయేవస్తువులయందు నిన్ను ధ్యానింపవలయు? నాకు నెఱిఁగింపుము. (౧౮) జనార్దనా! నీయోగమును విభూతిని మఱియు విస్తరించి నాకుఁ దెలియఁజెప్పుము. నీవాక్యామృతము నెంత విన్నను నాకు సంతృప్తి కలుగకున్నయది.

(౧౯) అని ప్రశ్నింపఁగా విని భగవంతుఁ డిట్లు బదులు

శేషవ, నహి తే భగవ[ఇ] వ్యక్తిం విదుర్దేవా న దానవాః. ౧౪. స్వయమే వాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ, భూతభావనభూతేశ దేవదేవ జగత్పతే. ౧౫. వక్తుమర్హస్యశేషేణ దివ్యాహ్యాత్మవిభూతయః, యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి. ౧౬. కథం విద్యామహం యోగిస్తాం సదా పరిచింతయన్, కేషు కేషుచ భావేషు చింత్యోఽసి భగవన్మయా. ౧౭. విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన, భూయఃకథయతృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతం. ౧౮. శ్రీభగవానువాచ.—

చెప్పెను. కురుశ్రేష్ఠా! దివ్యములగు నావిభూతులను ముఖ్యము లయినవాని నిప్పుడే సీకుఁ దెల్పెదను. నావిభూతులకుఁ బారము లేదు. కాఁబట్టి సాకల్యముగా వచింప శక్యము కాదు. కొన్నింటిని మాత్రమే తెల్పెదను. (౧౦) నిద్రను జయించిన యోయర్జునుఁడా! సర్వభూతములహృదయమున నున్న ప్రత్యగాత్మను నేనేయని ధ్యానింపఁదగును. అట్లుధ్యానించుటకశక్తుఁడైనచో నీకఁట జెప్పఁబోవుభావంబుల నన్ను ధ్యానింపవచ్చును. సర్వభూతములకు నాదియు మధ్యము నంతము నేనేకదా. (౨౧) ద్వాదశాదిత్యులలో విష్ణువను పేరుగల యాదిత్యుఁడను నేను. ప్రకాశించువస్తువులలో సహస్రకరుండగు సూర్యుఁడను నేను. మరుత్తులను దేవతాభేదములలో మరీచి యనుమరుత్తు నేను, నక్షత్రములలోఁ జంద్రుఁడు నేను. ప్రత్యగాత్మధ్యానముచేయఁ జాలనివా రిట్లు బాహ్యధ్యానములను జేయవలయును. (౨౨) వేదములలో సామవేదము నేను. దేవతలలో నింద్రుఁడు నేను. ఇంద్రియములలో మనస్సు నేను. భూతములలోఁ జైతన్యము నేను. (౨౩) ఏకాదశరుద్రులలో శంకరుఁడు నేను. యక్షరాక్షసులలోఁ గుబేరుఁడను నేను. అష్టవసువులలో నగ్ని నేను.

హంత తే కథయిష్యామి దివ్యాహ్యాత్మవిభూతయః, ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యంతో విస్తరస్య మే. ౧౯. అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః, అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ. ౨౦. ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్, మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ. ౨౧. వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః, ఇంద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా. ౨౩. రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసాం, వసూనాం పావకశ్చాస్మి మేరుశ్శిఖరి

పర్వతములలో మేరుపర్వతము నేను. (౨౫) పార్థ! పురోహితులలో ముఖ్యుడైన బృహస్పతి నేనే నని యెఱుఁగుము. సేనాపతులలో దేవసేనాపతియగు కుమారస్వామి నేను. సరస్సులలో సముద్రుఁడు నేను. (౨౫) మహర్షులలో భృగుమహర్షి నేను. అక్షరంతములగు వాక్కులలో నోంకారము నేను. యజ్ఞములలో జపయజ్ఞము నేను. స్థావరములలో హిమాలయపర్వతము నేను. (౨౬-౨౭) సమస్తవృక్షములలో అశ్వత్థము నేను. దేవర్షులలో నారదుఁడు నేను. గంధర్వులలోఁ జిత్రరథుఁడు నేను. సిద్ధులలోఁ గపిలమహాముని నేను. అశ్వములలో అమృతమథనసమయమునందుఁ బుట్టిన ఉచ్చైశ్శ్రవము నేను. గజేంద్రములలో ఐరావతము నేను. మనుష్యులలో రాజు నేనని తలంపుము. (౨౮-౨౯) ఆయుధములలో వజ్రాయుధము నేను. ధేనువులలోఁ గామధేనువు నేను. ప్రజలఁ బుట్టించుమస్మదుఁడు నేను. సర్పములలో వాసుకి నేను. నాగములలో నాదిశేషువు నేను. జలదేవతలలో వరుణుఁడు నేను. పితృదేవతలలో అర్యముఁడు నేను. నిగ్రహముచేయువారిలో

ణామహం. ౨౩. పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిం, సేనానీనామహం స్కందస్సరసామస్మి సాగరః. ౨౪. మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరం, యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః. ౨౫. అశ్వత్థస్సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః, గంధర్వాణాం చిత్రరథస్సిద్ధానాం కపిలోమునిః. ౨౬. ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్, ఐరావతం గజేంద్రాణాం నరాణాం చ నరాధిపం. ౨౭. ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్, ప్రజనశ్చాస్మి కందర్పస్సర్పాణామస్మి వాసుకిః. ౨౮. అనంతశ్చాస్మి నాగానాం వరుణో

యముఁడు నేను. (౩౦-౩౧) దైత్యులలోఁ బ్రహ్లాదుఁడు నేను. గణియించువారిలోఁ గాలము నేను మృగములలో సింహము నేను. పక్షులలో గరుత్మంతుఁడను నేను. పవిత్రముచేయువానిలో వాయువు నేను. ఆయుధధారులలో వనరథపుత్రుఁడగు రాముఁడు నేను. మత్స్యములలో మకరము నేను నదులలో గంగానది నేను. (౩౨) ఓయర్జునా! సృష్టులవలన నుత్పత్తిస్థితిలయములు నేను. విద్యలలో నధ్యాత్మవిద్య నేను. వాదించువారిచేయు నానాసంగములలో వాదము నేను. (౩౩-౩౪) అక్షరములలో నకారము నేను సమాసములలో ద్వంద్వసమాసము నేను. అక్షయకాలము నేను. సర్వతోముఖుఁడై కర్మఫలము నిచ్చువాఁడను నేను సర్వమును హరించుమృత్యుదేవతను నేను. కలుగఁబోవుకళ్యాణములలో నుత్కృష్టకల్యాణము నేను. స్త్రీలలోఁ గీర్తియు లక్ష్మియు సరస్వతియు స్మృతియు మేధయు ధృతియు క్షమయు నేను. (౩౫) సామములలో బృహత్సామము నేను. ఛందోవిశిష్టఋక్కులలో గాయత్రియనుఋక్కు నేను. మాసములలో మార్గశీర్షమా

యాదసామహం, మృగాణామహమ్మా చాస్మి యమస్సంయమతామహమ్. ౩౯. ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలఃకలయతామహం, మృగాణాం చ మృగేంద్రోఽహం వైనతేయశ్చపక్షిణాం. ౩౦. పవనఃపవతామస్మి రామశ్శస్త్రభృతామహం, ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ. ౩౧. సర్గాణామాదిరంతశ్చ మధ్యం చైవాహమర్జున, అధ్యాత్మవిద్యా విద్యానాం వాదఃప్రవదతామహం. ౩౨. అక్షరాణామకారోఽస్మి ద్వంద్వస్సామాసికస్య చ, అహమేవాక్షయఃకాలో ధాతాహం విశ్వతోముఖః. ౩౩. మృత్యుస్సర్వహరశ్చాహం భవిష్యతాం, కీర్తిశ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిఃక్షమా. ౩౪. బృహత్సామ తథా సామ్నాం

సము నేను. ఋతువులలో వసంతర్తువు నేను (౩౬) కరుల వంచించువారిజూదము నేను. తేజస్వులలో తేజస్సు నేను. జయించువారిజయము నేను. యత్నవంతులయత్నము నేను. సాత్త్వికులసత్త్వమునేను. (౩౭-౩౮) వృష్ణివంశసంభూతులలో వాసుదేవుడను నేను. పాండవులలో ధనంజయుడు నీవు నేను. మునులలో వ్యాసుడు నేను. కవులలో శుక్రుడు నేను. ఉత్పథగాములను నిగ్రహించువారిచేయునిగ్రహము నేను జయింపఁగోరువారిచేయుజయోపాయము, గుహ్యములలో మౌనము నేను. జ్ఞానవంతులజ్ఞానము నేను (౩౯) ఏయర్జునా! సకలభూతములకును బ్రరోహకారణమేదికిలదో అది నేను. చరస్థిరములలో నేదియును నన్ను వదలియుండునది లేదు (౪౦) పరంతపా! నాదివ్యవిభూతుల కంతము లేదు. నాయనంతవిభూతులలో నేకదేశభూతమగు విభూతివిస్తరమునూత్రమే నీకిప్పు డుపదేశించితిని. (౪౧) లోకమున నేయేవస్తువైశ్వర్యవంతమైకాని శ్రీమంతమై బలాధ్యతిశయము కలదియై కాని

గాయత్రీ ఛందసామహం, మాసానాం మార్గశీర్షోఽహమృతూనాం కుసుమాకరః. ౩౫. ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహం, జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహం. ౩౬. వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః, మునీనామప్యహం వ్యాసః కవీనాముశనా కవిః. ౩౭. దండో దమయతామస్మి నీతిరస్మి జిగీషతాం, మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహం. ౩౮. యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున, న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరం. ౩౯. నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప, ఏషతూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరోమయా. ౪౦. యద్యద్విభూతిమత్సర్వం శ్రీమదూ

యుండునో ఆయావస్తువు నాతేజస్సునంశమునఁ బుట్టినదాని నిగా నెఱుంగుము. (౪౨) అర్జునా! ఇపుడు నేనెఱిఁగించిన నిశ్శేషముకాని యీవిభూతివిస్తారము నెఱుంగుటంజేసి నీకేమి లాభము? నిశ్శేషనుగా నెఱుంగుపద్ధతి యేచనఁగా నీసర్వ ప్రపంచమును నేనొక యంశమున ధరించియున్నాఁడను.

ఇది విభూతియోగము.

దీర్ఘదర్శనులారా! గీతాశాస్త్రమున విభూతియోగ మనంబడు పదియవయధ్యాయమును దిలకించితిరి. ఇందేమివిశేషము కలదు? అనియే తోఁచును. కాని యించుక పరిశీలించిన నెన్నియోవిశేషము లిందుఁ గానంబడియెడిని. వానియందు నొకటిరెండునిషయములం బరిశీలింతము. భగవదనుగ్రహము వలనఁ దోఁచినవానిని స్మరింతము ఈవిషయముచెప్పుటేల యని యూహింతువేమో నాప్రభావమును దేవతలు మహర్షులు తెలియఁజాలరు. కావున నేనే చెప్పవలసివచ్చినదని శ్రీహరి తెల్పెను. అటంగా మాయానిబద్ధులు మాయాతీశునిమహత్త్వ మింతయని ఇట్టిదని తెలియఁజాలరనియేకదా భావము? ఆదేవత లకు నామహర్షులకుఁ గారణము నేనేకదా. కార్యము కారణ సర్వస్వము నూహింపఁజాలదు. అట్లే నేనాదిగాఁగలదేవతలు,

---

ర్జితమేవవా, తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్. ౪౧. అథవా బహునైతేన కిం జ్ఞానేన తవార్జున, విష్టభ్యాహమహం కృత్స్నమేకాంశేన స్థితో జగత్. ౪౨.

ఇతి విభూతియోగోఽధ్యాయః.

ఋషులు నామహత్త్వ మిట్టిదనిమాత్రము నిశ్చయముగా నెఱుంగఁజాలరు లేశము నెఱిఁగిన నెఱుంగుదురేమో. కను కనే తెలుపఁబూనితిని అనఁగా లోకమునఁ బ్రకృతిబద్ధులగు పామరులు భగవత్తత్త్వ మిదియని తెలుపఁబూను టసంగత మని సారము. తమ కెఱుంగనిదానిని బోధించు టుచితము కాదుకదా.

ఎవ్వఁడు నన్నుఁ బుట్టుక లేనివానినిగా ననాదిగా సర్వ లోకేశ్వరునిగాఁ దెలిసికొనునో మూఢుఁడుకాని యతఁడు మానవులలోఁ బాపవిముక్తుఁడని తలంపఁజను. అని హరిఁ దెల్పెను భగవత్తత్త్వ మెఱుంగుటకంటె బుణ్యకార్యము లేదనియు సకలపుణ్యములు దానికే తోడ్పాటు గావించుననియు మన మెఱుంగఁదగును. సకలపుణ్యము లాచరించినఁగాని మనస్సు పావనతఁగాంచదు. అది లభించినఁగాని భగవత్తత్త్వ మెఱుక పడదు. ఇఁక వానికిఁ బాపము లెక్కడిని? ఇం దతిశయోక్తి యేమికలదు? బుద్ధియు జ్ఞానము లోనగునవి యిరువదొక్కఁడుభావములు భూతములకు నావలననే వేఱువేఱుఁబద్ధతులుగా స్వస్వకర్మానుసారము కలుగుచుండునని శ్రీహరి తెలిపెను. ఇందలిసార మేమనఁగా ప్రాణులు కర్మానుసారము వీనిఁబొందుదురనియు నందు సంపూర్ణముగాఁ గర్మము నాచరించినవారు ఫలమును సంపూర్ణముగా నొందుదురనియు నది రవంతయైన వానిలో నించుకమాత్రమే కలుగుననియు సారమనక తప్పదు. దీనిచేతను గర్మయోగమే ప్రధానమని తేలెడిని. కర్మమూల మునలనే యివ్వి కల్గును. కాని యాకర్మము భగవత్స్వరూపమే. కావునలనే నావలననే కలుగునని కృష్ణమూర్తి తెల్పెను.

ఈవిభూతియోగమును సాకల్యముగా నెవ్వఁడెఱుఁగునో వాఁడు వస్తు సాక్షాత్తుగాఁ గాంచఁగలఁడు. సంశయమొందఁ బనిలేదు. అని హరివాక్యము కన్పట్టెడిని. ఈయోగమున సర్వత్రవసించు నన్నెఱింగిన ముక్తుఁ డగునన్నదియే ప్రధానము సర్వవస్తువులయందు నేరూపమున భగవంతుఁగాంచుట యేమి సామాన్యమా? ఆభాగ్యముకలిగిన భగవత్కారణకుఁ బాత్రుఁడుకాఁడా. దాన ముక్తి చేకూరదా. ఇందులకేమిసందియము. అనఁగా సర్వత్ర భగవంతునిగాంచుట యనునదియే ముక్తిసాధనమని యత్యుత్తమతపఃఫలమని తేలెడిని. ఇది కుదురుఁబట్లనునదియే యిచ్చట సంశయము. కుదిరినచో ముక్తి దొరకును. దానికి యోగమే ప్రధానము. ఆయోగము లభించుసదృష్టము కలుగుట సత్కర్మాధీనము. ఇన్నింటికి మూలాధారము కర్మమని సిద్ధాంతము. అట్టిభాగ్యము కలుగుతఱి జ్ఞానదీపము వెలుంగునఁట. అప్పుడే యజ్ఞానజంబగు తమస్సుతొలంగునఁట. ఇదేమి సామాన్యకర్మమున నెఱవెఱునా? ఎన్నిజన్మములకైనను సత్కర్మముల నాచరింపక కలుగునట్టి భాగ్యము కాదు. దీనిచేఁ గర్మమున కెంతప్రధానత్వమును చెప్పఁబడినదో మన మూహింపవచ్చును. అది మానినచో నేలవడలి సాముచేసినట్లేకదా.

ఈయుపదేశమును వినఁగా నర్జునునకు సంశయముదయించి ప్రశ్నింపసాగెను. శ్రీకృష్ణా! నిన్నునీవే యెఱుంగుదువు. ఇతరు లెఱుంగఁజాలరు. సర్వత్ర నిన్నుఁ గనుఁగొనవలయు నంటివి. నీవిభూతు లెట్టివి? వానిచేఁగదా నీవు జగములనెల్ల వ్యాపించియున్న వాఁడవు? ఇదివఱకు వచించినది చాలదా యనక విస్తరించి తెలుపుము. తృప్తిలేకున్నయది.

ఇదియే యర్జునుని ప్రశ్నము. ఇప్పటి కర్జునునకు శ్రీకృష్ణుడు సర్వవ్యాపకుఁడని తెలిసినది. అట్టి నిన్నుఁ గనుఁగొను టట్లు? అనుసంశయ ముంకురించినది అట్టితఱి శ్రీహరి మనశిష్యుఁడు దారికి వచ్చుచున్నాఁడు. మనస్సునఁగలశంకలు తొలఁగించి నిలుకడఁగాంచఁజేయవలయునని తలంచి తనవిభూతులను దెల్పెను. ఏవిషయమున నేది ప్రధానమో తెలిపెను. కొన్ని తెలిపి యర్జునా! నావిభూతు లిన్నియని యెట్లు తెలుప శక్యమగును? పాండవులలో నగ్రసుఁడనువేఁగల నీవు నేనే యగుదును. సర్వభూతములలోఁ దేజోవంతములగునవియెల్ల నాస్వరూపములే. బీజరూపమున నన్నింటియందుందును. అని తెలిపెను. తేజోహీనమైనది నాస్వరూపముకాదా యనునూహ పనికిరాదు. అని హరిభావమే కావలెను. సత్కర్మముల నాచరింపక యాచరించిన మేలని యూహించినవారికిఁ దేజస్సు ఉండి లేనట్లుండును. ఆచరించినకొలఁది నది హెచ్చుచుండును. తేజస్సే యాతనిసత్కర్మములఁ జాటుచుండును. తేజోవిహీనుఁడసత్కర్మముల నాచరించువాఁడుకదా. అట్టివానియందును భగవదంశము లేదని భావముకాదు. అది ప్రకాశింపదు. మలిన దర్పణమువలె నుండును.

అని యిట్లు శ్రీకృష్ణమూర్తి ప్రపంచమున నేదియేది ప్రకాశవంతమో యదెల్ల నాస్వరూపమని తెలిపెను. మానవులయం దధికప్రకాశము బ్రాహ్మణులయందుఁ గలదని ప్రవాదము కలదు. ఈవిషయము రాజవిద్యారాజయోగమునందుఁ జెప్పఁబడినది.

"మాం హి పార్థ వ్యపాశ్రిత్యయేఽపి స్యుఃపాపయోనయః,
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాంగతిం.

కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా,
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్." 33

అనుశ్లోకములయందుఁ గనఁబడియెడిని. నన్నాశ్రయించిన పాప జన్ములగు స్త్రీవైశ్యశూద్రులు పరమగతినొందుదురుకదా. ఇంక బ్రాహ్మణులును భక్తులగు రాజర్షులును బరమగతినొందుదురని చెప్పవలసినదేమి? అనఁగా భావమేమి? స్త్రీవైశ్యశూద్రులు లోనగువారే తరింతురఁట. ఇఁక బ్రాహ్మణులేమైన నడుగవలెనా యనికదా హరిభావము. బ్రాహ్మణులయందు భగవదంశ మధికముగా నుండుననియేకదా. కొందఱు జాతులు కల్పితములే కదా యందురు. వర్ణములు నాలుగున్నయట్లు గీతాశాస్త్రమునఁ బెక్కుతావులఁ గలదు. అన్ని తావులను భగవంతుఁడే తెలిపినట్లున్నది. అభివ్యక్తము ప్రపంచముకాఁగాఁ గర్మనిమిత్తఁ గాంచినదాదిగా అనఁగా మానవసృష్టి మొదలుకొని జాతులను భగవంతుఁడే గుణకర్మములనుబట్టి నిర్ణయించినట్లు తేటపఱచెను. గుణకర్మములనుబట్టి యేర్పడుననికాదు ఏర్పఱచితిననియే గీతావాక్యము. ప్రతిదినము నూర్పు నొందుచుండుననియుఁగాదు. అది కేవలము కల్పితము కాన దానియం దాస్తికులు విశ్వాసమునుపరాదు. బ్రాహ్మణబ్రువు లుండుటంబట్టి కలికాలమగుటనట్టికల్పనము చేయఁబడుచున్నదని యెన్నవలయుంగాని వేఱుగాదు.

ఇట్లు లీయధ్యాయమున శ్రీహరి యర్జునునకుం గల భక్తిని దృఢపఱుప నెంచి విభూతియోగమును దెలిపెను. వానిని గ్రమంబునఁ బూఁజింపుమని హెచ్చరించెను అర్జునుఁడవగు నీవు నేనే యనుటచే నాయపరస్వరూపమవగు నీవు నాయాజ్ఞ నెఱవేర్పఁ దగుదువని కాదా. అనఁగా లేనిపోని సంది

యసుల నుంచుకొనక యుద్ధము చేయుమని మరలమరలఁ గర్మసిద్ధాంతమును స్మృతికిం దెచ్చుచుండును. ఏలయనఁగా నాతనిమూలమున నేకార్యము చేయింపఁదలంచెనో యాకార్యము కర్మసిద్ధాంతమునకులోఁబడినచో కాన నావిషయమున నతనిమనస్సుఁబరియాపకయుండ బోధించుననియు, భగవదారాధనముఁ స్థులలో నీయధ్యాయమునఁ దెలిపినపద్ధతి యుత్తమమనియు మన మూహించి యారీతిగా భగవంతుని సర్వవస్తువులయందుఁ జూడఁదగినజ్ఞానముగలవారమగుటకు నేర్చుకొనవలయును. దానికి యోగము ప్రధానము కావున యోగాభ్యాసమునకై ప్రయత్నించుట భక్తులలక్షణము రిక్తూటలవలన లాభములేదనియు నవిలోకమునువంచించువారి వేయగునని యు మనమెఱుంగవలయు. ఇఁక దనువాతి భగవదుక్తిని బఠింతము.

పదునొకండవయధ్యాయము.

విశ్వరూపసందర్శనయోగము.

(౧) శ్రీకృష్ణపరబ్రహ్మ మీరీతిగా విభూతియోగముఁ బదేశింపఁగా నర్జునుఁడు వినయముతోఁ గనిట్లు ప్రశ్నించెను. భగవంతా! నన్ననుగ్రహించుటకై పరమపావనము, రహస్యంబు, నాత్మవిషయము నగునీవాక్యముపదేశించితివో యావాక్యము చేత నాయవివేకము నశించెను. ఆత్మ కర్తృత్వాదులు లేనివాఁడని యెఱిఁగితిని. (౨) కమలాక్షా! భూతములయుత్పత్తినాశములను నీమూలమున విస్తరించి విన్నాఁడను మఱియు నక్ష

విశ్వరూపసందర్శనయోగము.

అర్జునఉవాచ.—మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితం, యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ. ౧. భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా, త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్య

యంబగు నీమాహాత్మ్యంబునుగూడ వివరించితిని నీవు సృష్టికర్తవైనను సర్వనియంతవైనను శుభాశుభకర్మములను జేయించువాడవైనను, బంధము మోక్షమును లోనగువిచిత్రఫలములనొసంగువాడవైనను, నిర్వికారత్వము, వైషమ్యరాహిత్యము, నసంగము, నౌదాసీన్యము ననునీమాహాత్మ్యమునుగూడ వినఁబడినది. అక్కారణమువలన జీవులెల్ల నీకుఁ బరతంత్రులగుటంబట్టి గూడ "నేనేకర్తను" అనుమొదలగు నామోహము నశించినది. (౩) ఓపరమేశ్వరా! నీస్వరూపమును నీవెట్లు వర్ణించితివో అది యట్టిదేకాని వేఱుకాదు. ఐనను నీపరమేశ్వరస్వరూపమును జూడఁ గాంక్షించెదను. మాటయందు విశ్వాసము లేదా యని యూహింపకుము. చూడవలయు ననునిచ్ఛ యతిశయముగా నున్నది. ఈవిషయము సర్వజ్ఞుండవగు, సర్వాంతర్యామివియు నగుటవలన నీవే యెఱుంగుదువు. అయినను నాకాంక్ష యతిశయముగా నున్నందున విన్నవించితిని. (౪) ఓప్రభూ! యోగేశ్వరా! అరూపము నాకుఁ జూడ శక్యమైనదని నీవు తలంతువేని, నేను మిక్కిలి యాశపడుటవలన నవ్యయమగు నీరూపము నాకుఁ గనఁబఱిచి కృతకృత్యుని జేయుము. చూడరాని నారూపము నేల చూడఁగోరుచున్నావని ప్రశ్నింపకుము. బదులు చెప్పఁజాలను.

(౫) అని ప్రార్థింపఁగా భగవంతుఁ డిట్లుపలికెను. పార్థా!

మపి చావ్యయం. ౨. ఏవమేతద్యథాత్థ త్వమాత్మానం పరమేశ్వర, ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ. 3. మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో, యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మానమవ్యయం. ౪. శ్రీభగవానువాచ.—పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ

నారూపము లసంఖ్యాకములు, అనేకవిధములు, అప్రాకృతములు, నానావర్ణములు, నానావిధాకృతులు. కావున నట్టి నారూపములం జూడుము. (౬) ఓభారతా! ద్వాదశాదిత్యుల నష్టవసువులను, ఏకాదశరుద్రులను, నిర్వనశ్వినీదేవతలను, నలవడితో మ్మండ్రుగురను మరుత్తులను బరికింపుము. ఇంతియగాక యీవరఱ కెన్నఁడు నెవ్వరును జూడనియాశ్చర్యములు వెక్కలుగలవు. వానినెల్లం గనుంగొనుము. (౭) నిద్రను జయించిన యోకాంతేయా! నా యీదేహమునందు నొక్కచోటనే యుండుస్థావరజంగమాన్వితసమస్తజగత్తు నిప్పుడే చూడుము. వెండియు మనమే జయింతుమో వారే మనల జయింతురో యని యనుమానించితివికదా. దానింగుఱించి గనఁగోరుదువేని నా యీదేహమునందే చూడుము. దాన నీకుఁ గలసందేహములు తొలఁగును. (౮) పార్థా! ఒక్కమాట ముందు వినుము. నారూపమును జూపఁదలఁచితినిగాని ప్రాకృతమగు నీదృష్టిచేత నన్నుఁ జూడ శక్యముకాదు. కావున మిగుల నాశపడియున్నాఁడవు. కావున నీకు దివ్యదృష్టి నిచ్చెదను. దానిచేత నీశ్వరుఁడనగు నాయోగమహిమమును జూడుము. (౯) అని పలికి హరి చేసినకార్యమును జెప్పఁదలంచి సంజయుఁడు ధృతరాష్ట్రున కిట్లు

సహస్రశః, నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీనిచ. ౫. పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా, బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత. ౬. ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరం, మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి. ౭. న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా, దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరం. ౮. సంజయ ఉవాచ.—ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగే

నియె. రాజా! ఈవిధముగా మాటలాడి దివ్యదృష్టి నిచ్చినతరు వాత మహాయోగీశ్వరుఁడగు శ్రీకృష్ణమూర్తి పార్థునకుఁ బరమ పావనమగు తనవిశ్వరూపమును గనఁబఱచెను. (౧౦,౧౧) సం ఖ్యకు మించినముఖములు కన్నులును గలదియును, లెక్కకు మీఱిన యాశ్చర్యదర్శనముల కునికిపట్టైనదియు, లెక్కింపఁ దరముగాని దివ్యాభరణములుగలదియు, ననేకాయుధములను ధరించినదియు నగురూపమును భగవంతుఁ డర్జునునకుం జూ పెను. దివ్యకుసుమములను వస్త్రములను దాల్చినవాఁడును, దివ్యగంధమును బూసికొనియున్నవాఁడును, సర్వాశ్చర్యమ యుండు ననంతుఁడును, సర్వతోముఖుఁడు నగునీశ్వరుని బొం డు నందనుఁడు కనుఁగొనియెను. (౧౨) నభోభాగమునం దొక్క మాఱు సహస్రసూర్యులప్రకాశము వెలసినచో నయ్యది యా మహాత్మునిదగు నప్పటితేజస్సునకు సమానము కావచ్చునేమో యని యూహింపఁదగినదై యుండెను. (౧౩) పాండవుఁ డాసమ యమునందుఁ బరమమగు నాదేవదేవుని విశ్వరూపమునందు నానావిధములగుభేదములఁగూడిన సర్వప్రపంచము నొక్కచోఁ జూచెను. (౧౪) ధనంజయుం డంత నావిశ్వరూపమును గాంచి

శ్వరో హరిః, దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరం. ౯. అనేక వక్త్రనయన మనేకాద్భుతదర్శనం, అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతా యుధం. ౧౦. దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనం, సర్వాశ్చర్య మయం దేవమనంతం విశ్వతోముఖం. ౧౧. దివి సూర్యసహస్రస్య భవే ద్యుగపదుత్థితా, యది భాస్సదృశీ సా స్యాద్భాస్తస్య మహాత్మనః. ౧౨. తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా, అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా. ౧౩. తతస్సవిస్మయావిష్టోహృష్టరోమాధనంజయః, ప్రణమ్య శిరసా దేవం కృతాంజలిరభాషత. ౧౪. అర్జునఉవాచ.—పశ్యామి దేవాం

యచ్చెరువొంది రోమాంచితశరీరుఁడై యమ్మహాత్మునకు మ్రొక్కి కరములు జోడించి శిరస్సువంచి యిట్లు వినయమునఁ బలికెను. (౧౫) దేవా! నీ యీశరీరమునందు సర్వవిబుధులను భూత సమూహములను భూమధ్యంబున మేరుకర్ణికాసీనుఁడగు ప్రజాపతి యనఁబడు బ్రహ్మదేవుని దివ్యులగుమహర్షులను భుజగులను గనుచున్నాఁడను. (౧౬) ఓవిశ్వేశ్వరా! విశ్వరూపా! అసంఖ్యములగు బాహువులు, నుదరములు, ముఖములును, నయనములును గలవాఁడవు. లెక్కలేనిరూపములు గలవాఁడవు. ఇట్టి నిన్ను సర్వత్ర చూచుచున్నాఁడను. నీ యీరూపమునకు నాదిమధ్యాంతములు కనఁబడకున్నవి. ఇదేమిమాయయో యొ అంగఁజాలకున్నాఁడను. (౧౭) మహనీయకిరీటముగలవాఁడవు. గదాధారివి. చక్రహస్తుఁడవు. నిరుపమానతేజోనిధివి. ఎల్లయెడలఁ బ్రకాశమానుఁడవు. దీప్తాగ్ని సూర్యులచందమున వెలుఁగుచున్న వాఁడవు. అప్రమేయుఁడవు. దుర్నిరీక్షుఁడవు. ఇట్టి నిన్ను సర్వభాగములయందును గాంచుచున్నాఁడను.(౧౮) మహానుభావా! నీవు ముముక్షువు లెఱుంగవలసిన యక్షరపర

స్తవ దేవ దేహే సర్వాంస్తథా భూతవిశేషసంఘాన్, బ్రహ్మాణమీశం కమలాసనస్థమృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్. ౧౫. అనేకబాహూదర వక్త్రనేత్రం పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపం, నాంతం న మధ్యం న పునస్తవాదిం పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప. ౧౬. కిరీటినం గదినం చక్రిణం చ తేజోరాశిం సర్వతో దీప్తిమంతం, పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతాద్దీప్తానలార్కద్యుతిమప్రమేయం. ౧౭. త్వమక్షరం పరమం వేదితవ్యం త్వమస్య విశ్వస్య పరం నిధానం, త్వమవ్యయం శాశ్వతధర్మగోప్తా సనాతనస్త్వం పురుషో మతో మే. ౧౮. అనాదిమధ్యాంతమనంతవీర్య

బ్రహ్మవు. నీవే యీసర్వజగత్తునకుఁ బరమాశ్రయమయినవాఁడవు. నీ వవ్యయుఁడవు. శాశ్వతమైనధర్మమును రక్షించువాఁడవు. సనాతనుఁడగు పరమపురుషుఁడవన నీవే యని నేను దలంచుచున్నాఁడను. అప్రతర్క్యమయి యనుపమానమగు నీ యైశ్వర్యమును జూచుటచేత నాయూహ లిట్లున్నవి. (౧౯) ఆదిమధ్యాంతములు లేక యుండుదువు. నీ వీర్య మనంతము. నీబాహువు లసంఖ్యాకములు. చంద్రుఁడు సూర్యుఁడు నీకు నేత్రములు. జ్వలించునగ్ని యే నీముఖముగా నున్నది. స్వకీయ మగుతేజోవిశేషముచేతఁ బ్రపంచమంతయుఁ దాపము నొందునట్లు చేయుచున్న వాఁడవు. ఇట్టి నిన్ని చ్చటఁ జూచుచున్నాఁడను. (౨౦) మహాత్మా! భూమ్యాకాశములవివరమును, సర్వదిక్కులను నీవొక్కఁడవే వ్యాపించియున్నాఁడవు. అద్భుతము భయంకరమునగు నీరూపమును జూచి మూఁడులోకములు భయము నొందెను. (౨౧) శ్రీహరీ! భూభారమును హరించుటకై మర్త్యలోకమున నవతరించిన నిన్ను వస్వాదిదేవతలు ప్రవేశించుచున్నారు. కొందఱు భయంపడి కరములు ముకుళించి నిన్ను స్తోత్రముచేయుచున్నారు. మహామునులు సిద్ధులు దుర్నిమిత్తములు కనఁబడఁగా లోకమునకు మంగళమగుగాక

మనంతబాహుం శశిసూర్యనేత్రం, పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం స్వతేజసా విశ్వమిదంతపంతం. ౧౯. ద్యావాపృథివ్యోరిద మంతరంహ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః, దృష్ట్వాద్భుతం రూపమిదం తవోగ్రం లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్. ౨౦. అమీ హి త్వా సురసంఘా విశంతి కేచిద్భీతాః ప్రాంజలయో గృణంతి, స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాస్తువంతి త్వాం స్తుతిభిః పుష్కలాభిః. ౨౧. రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా

యని పలికి సంపూర్ణస్తోత్రరాజములచే నిన్ను వినుతించుచున్నారు. (౨౨) రుద్రాదిత్యవసుసాధ్యవిశ్వేదేవాశ్వినదేవతలు మరుద్గణములును, పితృదేవతలు, గంధర్వులు, యక్షులు, నసురులు, సిద్ధులు నాశ్చర్యమునొంది నిన్నుఁ దిలకించుచున్నారు. (౨౩) ఓమహాబాహూ! ప్రమాణాతీతములై యసంఖ్యాకములగు ముఖములు నేత్రములు హస్తము లూరువులు పాదము లుదరములు దంష్ట్రలును గలిగి మహాభయమును గలిగించుచున్న నీరూపమును గాంచి జగమునంగల ప్రాణులు భయము నొందియున్నారు నేనుఁగూడ సాధ్వసము నొందియున్నాఁడను. (౨౪) ఓవిష్ణూ! ఆకసమును దాఁకుచు మండుచు భయంకరములగు ననేకవిధములగు నవయవసంస్థానములుగలవాఁడ వగుచు వక్త్రములు తెఱచుకొని మండుచున్న విశాలనేత్రములుగలిగి వెలయు నిన్నుఁ గాంచినమాత్రమున మహత్తరభయమునొంది ధైర్యమునుగాని సంతోషమునుగాని పొందఁజాలకున్నాఁడను. (౨౫) దేవాధిపా! జగన్నివాసా! దంష్ట్రలచే భయమునుగలిగించుచుఁ బ్రళయకాలాగ్నులవలె మండుచున్న నీమోములంజూచి దిక్కులు కనఁబడక యున్నందున

విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ, గంధర్వయక్షాసురసిద్ధసంఘాః వీక్షంతే త్వాం విస్మితాశ్చైవ సర్వే. ౨౩. రూపం మహత్తే బహువక్త్రనేత్రం మహాబాహో బహుబాహూరుపాదం, బహూదరం బహుదంష్ట్రాకరాళం దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాహం. ౨౩. నభస్స్పృశం దీప్తమనేకవర్ణం వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రం, దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా ధృతిం న విందామి శమంచ విష్ణో. ౨౪. దంష్ట్రాకరాళాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానలసన్నిభాని దిశో నజానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ జగన్నివాస.

భయంపడుచున్నాఁడను. ఇట్టినాకుఁ బ్రసన్నుఁడ వగుమా. (౨౬,౨౭) ఓశ్రీకృష్ణా! ధృతరాష్ట్రపుత్త్రులు దుర్యోధనాదులు, భీష్మద్రోణకర్ణాదులు, వారలసంబంధముగలరాజులు, వారలపరివారము, మాపక్షమున నున్న యోధులు వీరెల్ల నీయందుఁ బ్రవేశించుచున్నారు. వారెల్లఁ గోఱలచే భీతినిబుట్టించుచు మనోధైర్యమును దుదముట్ట నశింపఁజేయు నీముఖములను ద్వరపడి ప్రవేశించుచున్న వారు. వారిలోఁ గొందఱు కోఱల నడుమఁ జిక్కుకొని తలలు చూర్ణములుకాఁగా మొండెములు గాఁ జూపట్టుచున్నారు. (౨౮) అనేకనదీప్రవాహములు సముద్రాభిముఖములై యెట్లు ప్రవేశించుచున్నవో యట్లే యీమానవవీరులు మండుచున్న నీముఖములందుఁ జొచ్చుచున్నారు. (౨౯) మిడుత లెట్లు తమనాశనముకొఱకు మండుచున్న నగ్నిహోత్రుని ద్వరగాఁ బ్రవేశించునో యట్లే ప్రాణికోటి తమనాశనముకొఱకు వేగమున నీముఖములం జొచ్చుచున్నారు. (౩౦) ఓవిష్ణూ! నీవుమాత్రము సమస్తప్రపంచమును నీతేజస్సు

---

౨౬. అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్త్రాస్సర్వే సహైవావనిపాలసంఘైః, భీష్మద్రోణస్సూతపుత్త్రస్తథాసౌ సహాస్మదీయైరపి యోధముఖ్యైః. ౨౭. వక్త్రాణి తే త్వరమాణా విశంతి దంష్ట్రాకరాళాని భయానకాని, కేచిద్విలగ్నా దశనాంతరేషు సందృశ్యంతే చూర్ణితైరుత్తమాంగైః. ౨౮. యథా నదీనాం బహవోంబువేగాస్సముద్రమేవాభిముఖా ద్రవంతి, తథా తవామీ నరలోకవీరా విశంతి వక్త్రాణ్యభివిజ్వలంతి. ౨౯. యథా ప్రదీప్తం జ్వలనం పతంగా విశంతి నాశాయ సమృద్ధవేగాః, తథైవ నాశాయ విశంతి లోకాస్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః. ౩౦. లేలిహ్యసే గ్రసమానస్సమంతాల్లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః, తేజోభిరాపూర్య జగత్సమగ్రం భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో. ౩౦. ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో

లచే ముంచి జ్వలించువక్త్రములతో నెల్లప్రాణులను మ్రింగుచుఁ జవిచూచుచున్న వాఁడవు. నీతేజోవిశేషములు భయంకరములై లోకములను దాపము నొందఁజేయుచున్నవి (౩౧) దేవాది దేవా! ఇంతక్రూరమగు నాకారముగలవాఁడవై యున్న వాఁడవే. ఇట్టి నీవెవ్వఁడవో చెప్పుము. నీకు వందనములు. నాయెడ సుప్రసన్నుఁడవగుము. ఆదిమపూరుషుఁడవగు నీవెవ్వఁడవో చక్కఁగాఁ దెలిసికొనఁ గాంక్షించెదను. నీవ్యాపారము నాకు విపరించి చెప్పకున్నఁ దెలిసికొనఁజాలక యున్నాఁడను.

(౩౨) ఇట్లర్జునుఁడు విశ్వరూపమును జూచి యచ్చెరువు భయమునొంది తా నెవఁడో తెలిసికొనఁదరముగామి ప్రశ్నింపఁగా శ్రీహరి యిట్లు బదులుచెప్పెను. పార్థా! నేను లోకక్షయము చేయఁగోరినప్రవృద్ధుఁడగుకాలుఁడను. ఇప్పుడు సర్వప్రాణులను సంహరించుటకై ప్రవర్తించితిని. ఒకప్పుడు నీవు యుద్ధముచేయకున్న నీశత్రుసేనలయం దున్నశూరులెల్ల వినాశమునొందక నిలువఁజాలరు.(౩౩)ఓసవ్యసాచీ! ఆకారణమువలన నీవు లెమ్ము. జయమువలనఁ గలుగుయశస్సును బొందుము. శత్రువులను జయించి సమృద్ధరాజ్యము ననుభవింపుము. వీరెల్ల నింతకుముందే నాచేతనే వధింపఁబడిరి. నీవు నిమిత్తమాత్రుఁడవే కావలయును. నీవిందుఁ జేయవలసినఘనకార్య మేది

నమోఽస్తు తే దేవవర ప్రసీద, విజ్ఞాతుమిచ్ఛామి భవంతమాద్యం న హి ప్రజానామితవప్రవృత్తిం.౩౦.శ్రీభగవానువాచ.—కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః, ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః. ౩౨. తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధం, మయైవ

యును లేదు. నేనే వీరినెల్ల రథములనుండి పడఁద్రోయుచుందును. కాని నీవే కర్తవని లోకులు తలంతురు. దాన నీకప్రయత్నసిద్ధమగు యశస్సుకలుగును. దానినేల పోఁగొట్టుకొందువు. నీవూరకున్నను భీష్మద్రోణాదులు బ్రదుకరనిమాత్రమునమ్ముము. జగత్సృష్టి ప్రళయసంకల్పులమగు మాకు నీకురుకులదహన మేమాత్రపుబని. ఇపుడు నిన్ను నిమిత్తమాత్రముగా నుంచుకొనఁ దలఁచితిమి. (౩౪) విజయా! ద్రోణుఁడు బ్రాహ్మణశ్రేష్ఠుఁడు ధనుర్వేదాచార్యుఁడు. విశేషించి నాకు గురువు. దివ్యాస్త్రములు గలవాఁడు. భీష్ముఁడు స్వచ్ఛందమరణముగలవాఁడు. దివ్యాస్త్రవేత్త పరశురాముని యంతవానితో ద్వంద్వయుద్ధముచేసియుఁ బరాజయమందక జయమందినమేటి. జయద్రథునితండ్రియగు వృద్ధక్షత్రుఁడు "నాపుత్రునిశిరస్సు భూమిమీఁద నెవ్వఁడు పడునట్లు గొట్టునో వానితలగూడ నప్పుడే భూమిపైఁబడును." అని కోరి తపస్సుచేయుచున్నందున నట్టిసైంధవుని జయింప శక్యమేకాదు. మఱియు నాతఁడు శంకరు నారాధించినవాఁడు. దివ్యాస్త్రసంపన్నుఁడు. కర్ణుఁడన్ననో సూర్యతనయుఁడు. సూర్యు నారాధించి దివ్యాస్త్రములను బడసినవాఁడు. ఇంద్రుని వలన ననేకపురుషులఁ జెందుసదియు నివారింప సాధ్యముకాని దియు నైనశక్తిని బడసినవాఁడు. కృపాశ్వత్థామలు భూరిశ్రవఃప్రభృతులు మహోత్సులు. అన్నిపద్ధతుల నాలోచించిన దుర్జయులే. ఇట్టి మహాశూరులుండఁగా శత్రువులను జయించి రాజ్యము నిట్లనుభవింపఁగలను? అని శంకింతువో యేమో. వినుము

వైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్. 33. ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ కర్ణం తథాన్యానపి యోధవీరాన్, మయా

ము లెలిపెద. ద్రోణభీష్మసైంధవులు కర్ణుడు మఱియు నితర వీరులును నాచేతనే హతులైయున్నారు. కావున నీవు నిమిత్త మాత్రుడవు కమ్ము. భయపడవలదు. యుద్ధముచేయుము. యుద్ధమునందు శత్రువుల సులభముగా జయింపగలవు. (౩౩) సంజయుఁడీలాగున వచించి యిట్లుచెప్పెను. ధృతరాష్ట్రా! భగవంతుఁడు పల్కిన యీవాక్యమును విని యజ్జనుఁడు చేతులుమోడ్చి వడంకుచు నమస్కరించి పలుమాఱు భయమువలనఁ బ్రణతుఁడై గద్గదకంఠముతో శ్రీహరితో మఱియు నిట్లు పలికెను (౩౬) హృషీకేశా! నీమాహాత్మ్యకీర్తనమును విని జగత్తు హర్షానురాగములను బొందుచున్నది. రాక్షసులు భీతులై దిక్కులకుఁ బాఱిపోవుచున్నారు. కపిలాదులందఱును నమస్కరించుచున్నారు. ఇదియంతయు నీవిషయమున నెంతయుఁ దగినదే. (౩౭) మహాత్మా! అనంతా! దేవేశా! జగన్నివాసా! నీ వందఱికంటె శ్రేష్ఠుఁడవు. హిరణ్యగర్భుఁడనఁబడు బ్రహ్మకును గారణంబవు. కావున నిన్నుఁగూర్చి వారెట్లు నమస్కారములు చేయకుందురు? సదసత్తులుపాధులుగాఁగల్గిన యక్షరశబ్దవాచ్యుఁడవు నీవు. పరమార్థమునందు నాసదసత్తులకుఁ బరమైనయక్షరము నీవే. అట్టి

హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్. ౩౪. సంజయఉవాచ.—ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాంజలిర్వేపమానః కిరీటీ, నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం సగద్గదం భీతభీతః ప్రణమ్య. ౩౫. స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ, రక్షాంసి భీతాని దిశోద్రవంతి సర్వే నమస్యంతి చ సిద్ధసంఘాః. ౩౬. కస్మాచ్చ తే నన్నమేరన్ మహాత్మన్ గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే, అనంతదేవే

నీకు సర్వప్రాణులు నమస్కరింతురు. ఇట్లు నమస్కరించుట కీతొమ్మిదియుఁ గారణములు. (3ర) ఓయనంతరూపా! ఆది దేవుఁడవు. పురాణపురుషుఁడవు. నీవే యీసమస్తజగత్తులకును నిధానభూతుఁడవు. సర్వజ్ఞుఁడవు. తెలియఁదగినవస్తువవు నీవే. పరమమగువైష్ణవపదము నీవే. ఈసమస్తము నీచే వ్యాపింపఁ బడియున్నది. ఈహేతుసప్తకముచేత నీవు సర్వజనులకు నమస్కరింపఁదగినవాఁడవు. (3ఴ) శ్రీహరీ! వాయువు, యముఁడు, నగ్నియు, వరుణుఁడును, చంద్రుఁడును, ప్రజాపతియును ఈదేవతలందఱు నీవే. లోకపితామహుఁడగు బ్రహ్మదేవునకుఁ దండ్రివి నీవు. నీకు నమస్కారము. వేయిమాఱులు నమస్కారము లొనరింతును. మఱియు నీకు ననేకపర్యాయములు నమస్కరించుచున్నాఁడను. (౪౦) నీకుఁ దూర్పుభాగమునకుఁ బశ్చిమభాగమునకు నమస్కారములు. అట్లే యెల్లదిక్కులందు నాయాయిరూపంబుల నున్ననీకు నమస్కారము. సర్వరూపముల ధరించు స్వామీ! నీ వనంతవీర్యము, ననంతపరాక్రమముకలవాఁడవై సర్వజగత్తును నీవొక్కఁడవే వ్యాపించియున్నాఁడవు. కావున సర్వము నీవే యగుదువు. లోపలను వెలుపలను వ్యాపించియున్నాఁడవు. సువర్ణము కటకకుండలాదికమునువలె

జగన్నివాస త్వమషీరం సవసత్తత్పరం యత్. 3౭. త్వమాదిదేవః పురుషః పురాణ స్త్వమస్య విశ్వస్య పరం నిధానం, వేత్తాసివేద్యం చ పరంచ ధామ త్వయా తతం విశ్వమనంతరూప. 3౮. వాయుర్యమోఽగ్ని ర్వరుణశ్శశాంకః ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ, నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః పునశ్చభూయోఽపి నమో నమస్తే. 3౯. నమఃపురస్తా దథపృష్ఠతస్తే నమోఽస్తుతే సర్వత ఏవ సర్వ, అనంతవీర్యామిత విక్రమస్త్వం సర్వం

సర్వకార్యమును వ్యాపించియున్నాఁడవు. (౫౧-౪౨) ఓకృష్ణా! ఓయాదవా! ఓచెలికాఁడా! నీవు నాతో సమానవయస్కుఁడవని తలంచి నీమహత్త్వము నెఱుంగక మూఢుఁడనై బుద్ధిలేకగాని స్నేహమునఁగాని నిన్నల్పునిగా నొనరించి సఖుఁడా యని పిలిచితిని. నిన్నుఁ బరిహాసముకొఱకు విహరించునపుడు శయనించునపుడును గూరుచుండునపుడును భోజనకాలమందును నీవు లేనితఱిఁగాని యెదుటఁగాని నిన్నవమానించితిని. నాయాయపరాధముల నన్నింటి నక్షమేయుఁడవగు నీవు క్షమింపవలయునని ప్రార్థించెదను.(౪౩)సాటిలేనిమహిమముగల శ్రీకృష్ణా! చరాచరప్రపంచమునకు నీవే తండ్రివి. పూజార్హుఁడవు. గురుఁడవు. గురువులకునెల్ల గురుండవు. ముల్లోకములయందును నీకు సమానుఁడే లేఁడు. ఇంక నధికుఁడుండునా?(౪౪) ఓదేవా! ఆకారణమువలన నీకు వందనమొనరించి నమ్రుఁడనై సర్వలోకేశ్వరుఁడు, స్తోత్రార్హుఁడవు నగునిన్నుఁ బ్రసన్నునిగా నొనరించుకొనుచున్నాను. పుత్రునియపరాధమును దండ్రి క్షమించునట్లును, మిత్రాపరాధమును మిత్రుఁడు క్షమించునట్లును, ప్రేయసీ

సమాప్నోషి తతోఽసిసర్వః. ౪౦. సఖేతి మత్వా ప్రసభం యదుక్తం హే కృష్ణ హే యాదవ హేసఖేతి, అజానతా మహిమానం తవేదం మయా ప్రమాదాత్ప్రణయేన వాపి. ౪౧. యచ్చావహాసార్థ మసత్కృతోఽసి విహారశయ్యాసనభోజనేషు, ఏకోఽథవాప్యచ్యుత తత్సమక్షం తత్క్షామయేత్వా మహమప్రమేయమ్. ౪౨. పితాసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్, న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో లోకత్రయేఽప్యప్రతిమప్రభావ. ౪౩.తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయే త్వా మహమీశమీడ్యం, పితేవ పుత్రస్య సఖేవసఖ్యుః ప్రియః

తప్పును బ్రియుఁడు సహించునట్లును, నాయపరాధమును నీవు క్షమింపవలయును.(౪౫) దేవా! దేవేశా! జగన్నివాసా! ఇంతకుముం దెన్నఁడు నెవ్వరుం జూడని యీవిశ్వరూపమును జూచి పరమానందముం బొందితిని. అయినను భయముకూడ నామనస్సును బీడించుచున్నది. కావున నామిత్రభూతమగు నారూపమునే కనఁబఱుపుము. నాయందుఁ బ్రసన్నుఁడవగుము (౪౬) సహస్రబాహూ ! విశ్వమూర్తీ ! కిరీటగదాచక్రములఁ దాల్చి పూర్వరీతిగా నున్ననిన్ను దర్శింప నాశించుచున్నాఁడను. కావున నిత్తరుణమున విశ్వరూపమున సహస్రబాహువులుకలవాఁడవై యున్ననీవు పూర్వరీతగాఁ జతుర్భుజములు గలవాఁడవయి నాకు దర్శనమిమ్ము.

(౪౭) అని ప్రార్థింపఁగా భయపడియున్న యర్జునునిం గాంచి శ్రీహరి యిట్లు భాషించెను. అర్జునా! నేను నీయెడ ననుగ్రహమునిచి యింతకుము న్నెన్నఁడు నీకంటె నొరు లెవ్వరు చూడనిది తేజోమయము విశ్వాత్మకము ననంతము నగు నీవిశ్వరూపమును నాయైశ్వర్యసామర్థ్యమువలన నీకుఁ గనఁబఱచితిని. (౪౮) కురుప్రవీరా! వేదపఠనములచేఁగాని, యజ్ఞా

ప్రియాయార్హసి దేవ సోఢుం. ౪౪. అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా భయేన చ ప్రవ్యథితం మనో మే, తదేవ మే దర్శయ దేవరూపం ప్రసీదదేవేశ జగన్నివాస. ౪౫. కిరీటినంగదినం చక్రహస్తమిచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ, తేనైవరూపేణ చతుర్భుజేన సహస్రబాహో భవవిశ్వమూర్తే. ౪౬. శ్రీభగవానువాచ.—మయాప్రసన్నేనతవార్జునేదం రూపం పరం దర్శితమాత్మయోగాత్, తేజోమయం విశ్వమనంతమాద్యం యన్మే త్వదన్యేన న దృష్టపూర్వం. ౪౭. న వేదయజ్ఞాధ్యయనైర్న దానైర్న చ

ధ్యయనములచేతఁగాని, దానములచేతఁగాని, కర్మములచేతఁ గాని, యుగ్రతపస్సులచేతఁగాని నీవు చూచిన విశ్వరూపము తోఁ గూడిననన్నుఁ జూచుట కీమానవలోకమునందు నీకుఁ దప్ప నితరులకెవ్వరికిని శక్యముకాదు. ఈరూపదర్శనాత్మకమై మిగుల దుర్లభమగు నాప్రసాదమునొంది కృతార్థుఁడ వైతివి. (౪౯) అర్జునా! భయమునుగలిగించు నా యీవిశ్వరూపమును గాంచుటఁజేసి నీకు భయము వలదు. మనోమోహము వలదు. నీవు మరల నిర్భయుండవై సంతుష్టహృదయుండవై నీకుఁ బ్రియ మగు నాచతుర్భుజరూపమునే పరికింపుము. (౫౦) అని తెలిపి సంజయుఁ డాంబికేయున కవ్వలివృత్తాంతమును దెల్పఁబూని యిట్లు పలికెను. వాసుదేవుఁ డీవిధముగా భాషించి యర్జునునకుఁ దనపూర్వస్వరూపమును గనఁబఱచెను.

(౫౧) అర్జునుఁ డారూపముం గాంచి యిట్లు పలికెను కృష్ణా! జనార్దనా! సౌమ్యమై నాకుఁ జిరపరిచితమునగు నియీ మానుషరూపమును జూచినపిదప నామన స్సిప్పుడు యథాప్ర కారముగా నుండినది. నాకు ధైర్యము కలిగినది. (౫౨) అని ప్రార్థిం పఁగా శ్రీహరి యిట్లు భాషించెను. నావిశ్వరూపమును దేనిని

క్రియాభిర్న తపోభిరుగ్రైః, ఏవం రూపశ్శక్య అహం నృలోకే ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర. ౪౮. మా తే వ్యథా మాచ విమూఢభావో దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదం, వ్యపేతభీఃప్రీతమనాఃపునస్త్వం తదేవ మే రూపమిదం ప్రపశ్య. ౪౯. సంజయఉవాచ.—ఇత్యర్జునం వాసుదేవస్త థోక్త్వా స్వకం రూపం దర్శయామాస భూయః, ఆశ్వాసయామాస చ భీత మేనం భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా.౫౦.అర్జునఉవాచ.—దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన, ఇదానీమస్మి సంవృత్తస్సచేతాఃప్రకృతిం గతఃౖ. ౫౧. శ్రీభగవానువాచ.—సుదుర్దర్శమిదం రూపం దృష్ట

నీ విపుడు చూడఁజాలితివో దాని నెవ్వరును జూడఁజాలరు. దేవతలుగూడ నీరూపమును సర్వదా కనుఁగొనఁ గోరుదురు. కాని చూడఁజాలరని యెఱుంగుము. నీయందు నాకుఁగల యనుగ్రహ మతిదుర్లభమని నమ్ముము. (౫౩) అర్జునా! వేద ములచేతఁగాని, చాంద్రాయణాదితపస్సుచేఁగాని, గోభూహిర ణ్యాదిదానములచేఁగాని యజ్ఞముచేఁగాని పూజనముచేఁగాని నీవు చూచినట్టి యావిశ్వరూపము నెట్టివారికిఁ జూడఁదరము గాదని నిశ్చయింపుము. (౫౪) అర్జునా! పరంతపా! ఎట్టిభక్తిచే వాసుదేవునికంటె నితరము సర్వకరణములచేత ననుభవింపఁ బడదో అట్టి యనన్యభక్తిచే మాత్రము విశ్వరూపుఁడనగు నన్ను నెఱుంగను జూడను నైక్యమునఁ బ్రవేశింపను సాధ్యము గును. వేదాంతవాక్యశ్రవణమాననిధిధ్యాసనముల పరిపాక ముచేత శక్యమగును అంతట స్వరూపసాక్షాత్కారమువలన నవిద్యాతత్కార్యములు నివర్తిల్లఁగా నాయాత్మమును బొందు టకుఁగూడ శక్యమగు. ముముక్షువు చిత్తశుద్ధికొఱకు శ్రద్ధా భక్తులతో బ్రహ్మమే యిది యంతయు. నగునని సవిశేషవిశ్వ రూపబ్రహ్మోపాసనము చేయును. దానిచేత భేదప్రత్యయము నశించును. దానివలన నాత్మ పరిశుద్ధమగును. నిర్విశేషపరబ్ర హ్మము నెఱుంగుటకును, సాక్షాత్కరించుకొనుటకును,తద్ద్వారా పావస్థానలక్షణమైన విదేహముక్తిని బొందుటకును దనయంత టనే శక్తుఁడగునని సారముకదా యని గ్రహింపుము. (౫౫) ఓపాండునందనా! నానిమిత్తమే సత్కర్మముల నొనరించువాఁ

వానసి యన్మమ దేవా అవ్యయస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః. ౫౨. నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా, శక్య ఏవం విధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా. ౫౩. భక్త్యా త్వనన్యయా శక్య అహమేవం

డును, నన్నే పరమగతిగా నిశ్చయించినవాడును, నాయందే భక్తిగలవాడును, ధనాదులయందుఁ బ్రీతిలేనివాడును, సకల భూతములయందును దనకపకారము చేసినవారియందును గూడ వైరములేనివాడు నెవ్వఁడో యతఁడు నన్నే పొందునని తెలియవలయు. ఇదియే యీగీతాశాస్త్రసారభూతమగు నర్థ మని యెఱుంగఁదగు. నిశ్శ్రేయస్సునొందఁగోరినవార లీయర్థము ననుసంధానముచేయుచు నిట్లనుష్ఠానమును జేయవలయునని యు నూహింపుము

ఇది విశ్వరూపసందర్శనయోగము.

మనీషావిశేషభూషితులారా! విశ్వరూపసందర్శనయోగ మను పదునొకండవయధ్యాయమును బఠించితిరి వీనివిశేషము లెఱుంగ సాధారణముగాఁ దరముకాదనియే నాభావము. తెలిసినంతవరకు విమర్శింతము. దీనిసార మిది యని తెలిసికొను టకుఁ బ్రథానము భక్తి. అది హృదయమున నొదవనివారల కీయధ్యాయగతవిషయము మోసమనియే తోఁచును. తదను రూపములగు నా క్షోభణములు వచ్చును. అవియుక్తములే యని తలలూఁపువాయును బెక్కండ్రు దొరకుదురు. వారిమాటలు నిష్ఫలములని వా రపరిపక్వచేతస్కులని భావించి యీవిషయ మును దర్కింపవలయును. అప్పుడే యొకత్రోవ పొడకట్టును. దాని నాధారముచేసికొని పయనము సాగించిన సత్పదము కనఁ

విభోఽర్జున, జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప. ౫౪. మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః, నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ. ౫౫.

ఇతి విశ్వరూపసందర్శనయోగః.

బడును. అందుఁ జొచ్చిన భగవత్సందర్శనము లభించును. ఇంచేది యొదవకయున్నను గొంచెము లాభముకూడఁ గలుగ దనియే నావిశ్వాసము. కావున భగవద్భక్తులకే యిది ముఖ్యము కాని యితరులకుఁ గాదు.

విభూతియోగము నాలకించి యర్జునుఁడు శ్రీకృష్ణా! నన్ననుగ్రహింపఁగోరి రహస్యాతిరహస్యమగు నధ్యాత్మయోగము నుపదేశించితివి. దానిచేత నాకుఁగల యజ్ఞానము తొలఁగెను. భూతముల జననమరణప్రకారములను వింటిని. నీమాహాత్మ్య మవ్యయమపరిమేయము ననియు నెఱిఁగితిని. ఇట్లే నీయైశ్వర్యరూపమునుజూడఁ గోరుచున్నాఁడను. అద్దాని దర్శించుటకు నాకు యోగ్యతగలదని నీకుఁదోఁచినచో నవ్యయమగు నీరూపమునుగనఁబఱుపుము.అని ప్రశ్నించెను.విభూతియోగమునఁ దెందెందు భగవద్విభూతి విశేషించి కలదో యది చెప్పఁబడినది. అంతియగాక లోకమున నేయేవస్తువులలో యదెల్ల నాయంశముగలదనియే తెలియఁదగుననియు బోధింపఁబడినది. దీనిచేత నర్జునునకుఁ గలసంశయములు తొలఁగినవి. కర్తృత్వాభిమానము దూరమైనది. కాఁబట్టియే నాయజ్ఞానము తొలఁగినదని చెప్పఁగలిగెను. ఆమీఁదివాంఛయేది? భగవత్సాక్షాత్కారమే. శ్రీకృష్ణమూర్తి యెదుట నున్నాఁడుకదా. మఱేల వేరొకరూపమును జూడఁగోరెను? అనున దొకప్రశ్నము.గీతాశాస్త్రము పదియధ్యాయములు విన్నంత నర్జునునకు భగవంతునిరూపము విశ్వరూపమే కానినాలుగాయుధములను దర్శించి మానుషరూపము కాదనిదృఢపడియెను. కాఁబట్టియే "దృష్ట మిదం తే రూపమైశ్వరం పురుషోత్తమ"అని ప్రశ్నించెను.ఇపుడు

భగవత్స్వరూపమనఁగా విశ్వరూపమే యని తేలినది. పార్థ సారథిరూపము వాస్తవరూపము కాదనియు నది యొకకార్యార్థము ధరింపఁబడినదనియును దెలిసినది. సర్వరూపములు సర్వనామములు భగవంతునివే యని దృఢపడినది. సర్వవ్యాపకుఁడు కావున నొకచోటనుండి యొకచోట లేఁడనఁగాదని స్పష్టమైనది. కావున నట్టిరూపమును జూడఁగోరెదనని యర్జునుఁ డాకాంక్షించుటయుక్తమే యనక తప్పదు. ఈజ్ఞాన మర్జునునకుఁ గలుగకపోయినచో నీప్రశ్నమే యసంగతమనక తప్పదు. గీతోపదేశము వ్యర్థమయ్యె ననకుండ వలనుపడదు. ఎదుట నేనే భగవంతుఁడనని శ్రీకృష్ణుఁడు పలుకుచుండ నీరూపమును జూడఁగోరెదననియు దానికి యోగ్యుఁడనని తోచినఁ గనఁబఱపు మనియుఁ గోరుట వెఱ్ఱిపట్టినదని తెల్పును. కావున నెదుట నున్నదియు నొకటి యనవలయునేకాని వేఱుకాదు. భక్తరక్షార్థము భగవంతుఁ డట్టిరూపముల నెన్నింటినో ధరించుచు నుండును. కార్యానంతరము వదలును. కాననే దానిం జూడ నర్జునుఁ డాకాంక్షించెను.

అర్జునుఁడు కోరినరూపము సర్వభూతమయము. సర్వనామములుగలది సర్వప్రీతికరము. సర్వేష్టదాయకము. "వృష్ణీనాం వాసుదేవోఽస్మి" అనఁగా నేమి? వాసుదేవుఁ డను పేరుగూడ నాకుఁ గలదనికాదా దానిభావము? దీనిచేత సర్వనామములు నాకే చెల్లునని చెప్పినట్లు కాలేదా. ఇట్లుండఁగా శివకేశవులకుఁ దారతమ్యము గల దనువా రెంతధన్యాత్ములో వచింపఁదరమా! ఏవిధమున నాలోచించిన నీత్రిమూర్తులు ప్రకృతివశమున నుండువారు. పరాత్పరుఁడు ప్రకృత్యతీతుఁడు. ఇట్లు తత్త్వము కనుపట్టుచుండఁగా నత్యల్పవిషయమగు శివ

కేశవభేదము నాధారముగఁ జేసికొని దూషించు వారిదౌర్భాగ్య మేమనవచ్చును?

అర్జునుఁ డిట్లు వాంఛింపఁగా భగవంతుఁడు కరుణామయుఁడు కావున నిట్లు పలికెను. కొంతేయా! నీవు కోరినరూపమును జూడుము. ఆయాకృతి యనేకాకృతి విశేషములు కలవి. దానివర్ణము లనేకములు. అందే సకలదేవతలుందురు. ఆశరీరమున నొక్కభాగమున నీబ్రహ్మాండమెల్ల నుండును. ఇంకేమేమి చూడఁగోరుదువో అదెల్ల నందే కనఁబడును. కాని యర్జునా! నీకిపుడుండుదృష్టిచేమాత్రము చూడఁజాలవు. దీని కది కనఁబడునదికాదు. నీకిపుడుండునది మాంసచక్షుస్సు. దాని కది లొంగునా? దివ్యదృష్టి నొసంగెదను. దాని నాపరమరూపమును బరికింపుము. అని నిజరూపమును ప్రదర్శించెను ఇందు నేమేని విశేషముకలదా? సకలవర్ణములు నీలపీతాదులుగలది. సకలదేవత లందుందురు. వారు వీరననేల? ఏల్లవారం దుందురు. ఆరూప మితరులకుఁ జూడ శక్యమ్లభము. విజయునకుఁ గనఁబఱచిన నీతనిశోంకలు లొలఁగును. మఱియు మనస్సు నిర్మలమగును. తానేమో కర్త ననుకొన్నదురూహ పటాపంచలగును. సర్వము భగవదధీనమనుబుద్ధి నెలకొనును. దానఁ దనపని సాగును ప్రతిజీవులు తమతమకర్మములు పురికొలుపఁగా లయమొందుచుందురు. ఇంకొక్కఁడు నిమిత్తమాత్రమే. ఆవిషయము ప్రత్యక్షమునఁ గనఁబడినచో నేలాటి సందియము లుండవుకదా. ఆఫల మర్జునునకుఁ గలుగవలయు ననియే పరమేశ్వరుఁడు తనరూపమును గనఁబఱచెనని ఎన్న శూహింపవలయును.

కొంద ఆవిషయము సర్వాబద్ధమనియుఁ బరకాయ ప్రవేశవిద్య కృష్ణుఁ డెఱుఁగుననియు దాన నర్జునునిమనస్సు మోసపుచ్చి సముస్థము గనఁబడఁజేసెననియుఁ జెప్పుదురు. మఱియు నారూపము తాదృశమైనచో నెల్లరకు నేల కనఁబడకుండుననియు నాక్షేపింతురు భక్తివిజాంకురలేశమైనను మనో భూమిని లేనిమహోత్పులపూటలకు మనము బదులు తెల్పఁ బూనుటయు ననవసరము. కాని యిందలి సత్యాసత్యములు కనుఁగొనఁ దలంచువారలు కొంతయుందురు. వారల మనస్సున కిది యుక్తమే యని తోఁచెనేని వారు నమ్ముదురు. అట్టివారి కొక్కరికైన నిది యుపకరించినఁ జాలుననియే చర్చించవలయు. లేకున్న నీచర్చ గతజలసేతుబంధమే యగును. శ్రీకృష్ణుఁడు "గారడి" యనువిద్యను జూపవలసిన యవసర మగపడదు. దాన లాభ మామహోత్సున కించుకంతయు లేదు. లాభములేనిదని యెవ్వఁడును చేయునని మన మూహించు నాచారములేదు విశ్వరూపమనఁగా సర్వప్రపంచమును తానే యని కనఁబఱచుటయే. ఆవిషయ మర్జునునకుఁ దెలిసినఁజాలును. ప్రపంచాకారమునఁ దాఁ గనఁబడుటయే విశ్వరూపమును జూపుటకదా. ఎల్లప్రాణులు తమతమకర్మానుసారము ఫలముల ననుభవించుచుండును. ఏయేప్రాణి యేయేప్రాణికపకారమోఁడుపకారమో చేయఁబూని ప్రయత్నించునట్లు వారివారికర్మములే పురికొల్పుచుండును. వానిచేఁ బ్రోత్సాహితులై ప్రాణులు ప్రవర్తించి కర్తృత్వమును దమయం దారోపించుకొని రజోగుణము ప్రధానముగాఁ బ్రవర్తింతురు. అది యూహలచేఁగాక ప్రత్యక్షమున మనము గాంచినయెడలఁ జక్కఁగాఁ గర్మసిద్ధాంత

మును నమ్ముదుము. ఒకప్రాణి వేఱొకప్రాణినిఁ జంపఁబూనినట్లు, అది చంపఁబడుచున్న యట్లు, ఈ రెండు నస్వతంత్రములే యైనట్లు మనము కన్నులారఁ గాంచినపుడు భగవంతునిసంకల్ప మెంత బలవత్తమమో మన మెఱుంగఁ గలముకదా.

ఇప్పు డర్జునునకుఁ గలిగినసంశయము విశ్వరూపప్రదర్శన మునఁ దొలఁగవలయును. విశ్వరూపము తనదని నమ్మఁదగినంత బోధించెను. ఆమీఁద దానిం జూపుమా యని యర్జునుఁడు ప్రార్థించెను. ప్రాకృతచక్షుస్సున కది చూడఁదరము కాదని శ్రీహరి దివ్యచక్షుస్సు నొసంగెను. జ్ఞానదృష్టి యనియు నంత ర్దృష్టి యనియు, యోగదృష్టి యనియు దానికే పేరులు. సుషు మ్నానాడీమార్గమున బాహ్యదృష్టిని మరలించిన నపారజ్యోతి స్స్వరూపమున వెలుఁగొందుదృష్టి సర్వమును గాంచఁజాలు నది లభించును. ఆజ్యోతిస్స్వరూపమే భగవంతుఁడని తేజ స్సుమారాధనతత్పరు లుపాసింతురు. జ్యోతిరుపాసన ముత్త మోత్తమమని పెద్దలందురు. బాహ్యదృష్టి నొక్కొక్కయంత రాభ్యగమున లయింపఁజేసిన నొక్కొక్కమహిమము గలుగు చుండునని యోగశాస్త్రము నుడువుచున్నది.

సూ."కాయరూపసంయమాద్బాహ్యశక్తిస్తంభేచక్షుష్ప్రకాశ
సంప్రయోగేఽన్తర్ధానమ్. ౨౧.
భువనజ్ఞానం సూర్యే సంయమాత్. ౨౬.
చంద్రే తారావ్యూహజ్ఞానమ్. ౨౭.
ధ్రువే తద్గతిజ్ఞానమ్. ౨౮.
నాభిచక్రే కాయవ్యూహజ్ఞానమ్. ౨౯.
కంఠకూపే క్షుత్పిపాసానివృత్తిః. ౩౦.

కర్మనాడ్యాం స్థైర్యమ్. 30.

మూర్ధ్నిజ్యోతిషి సిద్ధదర్శనమ్. 31

(పాతంజలియోగసూత్రములు విభూతిపాదము.)

యోగసాధనములేక దివ్యదృష్టి కలుగదనుట సిద్ధాంతము. భగవదనుగ్రహమున నన్నియు సులభలభ్యములే యగునుగదా. పరమాణు లెల్ల తావుల నిండియున్నను మనమాంస చక్షుస్సునకుం దోచనట్లు దివ్యచక్షుర్గమ్యము లున్నను మనకగ పడవు. యుద్ధరంగమునుండి నామహాకాయమున నొకమూల నుండునదియే దివ్యదృష్టిని బ్రసాదింపఁగా సర్వవ్యాప్తమగు పరమేశ్వరునాకారము కనఁబడెను. అంతు భీష్మాదులు తమయం తన తామే మృత్యువక్త్రమునఁ బ్రవేశించుచున్న ట్లగపడిరొను. ఇది వింతగాదు. దీపమును జూచి శలభము దానిపైఁబడును. ఇంచుక జ్ఞానముకలిగి చూచుచుండినవారు దీపాభిముఖముగా నిది కాలప్రేరితమై పోవుచున్నది. తనచావు తా నెఱుంగకున్నది. అనుకొనుచుండునంతలో నది దీపము నార్పఁబోయి యద్దానిచే మృతినొందును. దానికన్నుల కాశ్చర్యముగాఁగ నొకదీపము కనఁబడఁజేసి దాని నార్పఁబూనునట్లు దీనిఁ బ్రోత్సహించి యందుఁ బడునట్లుగాఁ జేసినది దానికర్మముగాక మఱేది? ఇట్లే మనచర్యలఁ గాంచుచుండుయోగులు కనుఁగొందురు. ఆమహాహవమునఁ జావఁగలవారెల్ల మృత్యువువక్త్రబిలమును దమయంత తారే శలభము దీపమును గాంచి పరుగిడునట్లు పరుగెత్తి చొచ్చుచుండ నర్జునునకుం గనఁబఱచెను. ఇతరులు ప్రయత్నించిన ట్లగపడును. కాని యితఁడును గర్తలు గారు. మనకర్మమే వారిని బ్రోత్సహించును వారును బరవశులే. కావు.

ననే శత్రువు లెవ్వరులేరని జ్ఞాను లందురు. ఈవిశ్వరూపము దివ్యచక్షుస్సుగల యర్జునునకుందప్ప నితరుల కెట్లు గనఁబడును. సంజయున కెట్లు తెలిసెననఁగా వ్యాసప్రసాదముననే యనవల యును. కావున భగవంతుఁడగుశ్రీహరి యర్జునునిమోహా నివృత్తికొఱకు విశ్వరూపమును గనఁబఱచుట మోసముకాదు.

"యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్."

అని శ్రీహరి పలికెఁగదా. ఇంతకుముందు ధృతరాష్ట్ర నకుం జూపలేదా యని కొంద ఱాక్షేపింతురు. అసత్యము హరి పలికెఁగదా యనియుఁ బలుకుదురు ధృతరాష్ట్రునకు భీ ష్మాదు లిట్టిప్రయత్నమున నున్నయట్లు కనఁబఱుపలేదనియు దుర్యోధనాదులు తన్నొక్కనిగా భావించి కట్టివేయఁబూను టుంజేసి తనకెంత బలమున్నదో తెలియఁజేయుటకే తగినంత రూపమును గనఁబఱచెననియు సమాధానముగా వారు గ్ర హింపవచ్చును. భగవదుక్తియందుఁ బూర్వాపరవైషమ్యము లుండదు. ఎవ్వరియోగ్యతానుసారము వారి కవి యర్థము గును. సమన్వయముఁ జేసికొనుశక్తియుఁ దదనుగుణముగనే యుండును. కావున నసంగతప్రశ్నములను జేసి తమమనస్సును గలవిలపా టొందించుకొనక భగవదుక్తింగలసారమును గ్ర హించి కృతార్థులు కావలయునని కోరుటకన్న వేఱొండు ప్రార్థనమేల?

అర్జునుం డాయాకారమును వీక్షించెను. అది సర్వతో ముఖము. నిరుపమానతేజోబంధురము. అందొక్కభాగమున బ్రహ్మాండము లుండెను. అవి యనేకభంగుల విభజింపఁబడి యుండెను. నరుం డారూపమును గాంచి నమస్కరించెను.

"ప్రవిభక్తమనేకధా"అని యున్నది. దీనిభావమేమి? ఒక్కొక్క లోకమున నొక్కరీతినుండు ప్రాణికోటు లుండును. ఎట్టికర్మము లుచేసినవారు తదనురూపఫలములను బొందఁదగు ననుకూలము లందుండును. సర్వకర్మఫలముల ననుభవించునవకాశము గల లోక మొక్కఁడుండుఁదు భూలోకముగాక చంద్రలోకమునఁ బితృదేవత లుందురని శ్రుతులు చెప్పుచున్నవి. పితృదేవతలనఁగా సర్వదా పరుల క్షేమములు గోరువారు. ఈలోకమున నందఱు పితృదేవతలు గారు. తత్సమానప్రతిభగలవారలు నుందురు. అట్లే యితరలోకములనని యెఱుంగవలయును. కావుననే స్వసుఖమును గోరికర్మములుచేయఁదగువారు మర్త్యలోకముననే యుందురని చెప్పఁబడినది యోగులు కొంత ఆలస్యము చెప్పుదురని నానుడిగలదు. కావుననేయీభగవద్గీతాప్రకరణమునందుఁ బెక్కురీతుల విభజింపఁబడి జగత్తులున్నట్లు చెప్పఁబడినది. బ్రహ్మ మొదలగుకీటకములవఱకుఁ గలప్రాణికోటి యందుండెను.ఆరూపమున కాద్యంతములు కానరాకపోయెను. రెండుచేతులుగల వారు మొదలు పెక్కుబాహువులుగలవారలవఱకు నందుండిరి. నాల్గుచేతులుండునా యని కొంత అల్పమతు లనుమానింతురు. ఏలయనఁగా నీలోకమునఁ జూచియుండలేదు. కావుననే యది యసంగతముగాఁ దోఁచును. ఇతరలోకములందు బహుపాదాదులు కలవారుందురు. లేరనరాదు. రెండుతలలు గలపామునుజూచుచున్నారము."పంచవక్త్రేణ భోగినా" యను రామాయణవాక్యమును దప్పనరాదు. ఏలయన మనము చూడనివి లేవనునూహ కలుగుట మంచిదిగాదు. రెండుతలలపాము

తఱుచుగా లేక యొకానొకచోట నుండఁగా మఱెందో యైదు తలలపా ముండఁగూడదని చెప్పుట పొగపాటుగాదా.

అందొకచో మోములు ప్రజ్వలించుచుండెను. ప్రళయ కాలజ్వలనుని బోలియుండెను. వానిం గాంచినంతన యర్జునునకు భీతిగదిరెను. ధృతరాష్ట్రసూనులు భీష్మాదులు తనయోధులాముఖముల జొరఁబాఱుచుండిరి. త్వరపడిపోవుచుండిరి కొందఱాముఖములం బ్రవేశించి దంతాంతరములం బడి భస్మమగుచుండిరి. లోకమునఁగల పెక్కండ్రుజీవులు త్వరపడి తమయంత తమరే పరుగిడి మండుచున్న యాముఖములఁ జొచ్చుచుండిరి. ఆవిషయము నేత్రగోచరముకాఁగా నశ్చర్యుఁడు దేవా! నీవెవ్వఁడవు? ఇంతయుగ్రరూపమునఁ గనఁబడుచున్నాఁడవు. నాకుం దెలుపుమా యని ప్రార్థించెను. ఏల యిట్లగపడియె? మహాజీవప్రళయము ముందు కాఁబోవుచున్నది. కాలుఁడు నోరు తెఱచుకొని యున్న వాఁడు. కర్మము వారిని బురికొల్పుచున్నది. వారు పరవశులు కావున నేమిచేయుదురు? ఒడలు తెలియనిపౌరుషమున విజృంభించి పరుగిడి మృత్యునక్త్రము మండుచున్న నందుఁ బ్రవేశించుచున్నారు. తనుయంతన నాము మృత్యుముఖగహ్వరమును జొచ్చుచుండఁగా నశ్చర్యుఁడక్కటా! వీరి నేనెట్లు చంపుదునని పరితప్తహృదయుఁడగుటకు భగవంతుఁడచ్చెరువడి వారిస్థితిని గనఁబఱచెను. "నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్" అని హెచ్చరించెను. ప్రత్యక్షముగఁ గాంచిన యర్జునునకు నంతకుముందు శ్రీహరిచేసిన యుపదేశమునకంటె నెక్కుడు విశ్వాసము కలిగెను. ఓహో! నేను జాలఁ బొరపడితిని. నేనేమి వీరిని వధించుటేమి? కర్తృత్వారోపణము కేవలాజ్ఞానము. భగవన్మా

యఁ దెలియ నాకే కాదు. బ్రహ్మాదులకైనఁ దరంబుగాదని తోఁచెను. కర్మ గరీయస్త్వ మప్పటికి దృఢపడియెను. కావున సౌమ్యరూపమునఁ గనఁబడిన శ్రీహరిని గాంచి యీభయంకరాకారమునఁ గనఁబడు నీవెవ్వఁడవో తెల్పుమాయని యడిగెను. నీముఖములు మండుచున్నవే యేమని యడిగెను. నీతత్త్వము నాకుఁ దెలుపుమా యని ప్రార్థించెను. యథాపూర్వరూపమును గనఁబఱుపుమా యని మొఱ్ఱయిడెను. చతుర్భుజమగురూప మును జూడఁగోరెదను. ఈరూపమును జూడఁజాలకున్నాఁడను. నన్నుఁ గరుణఁజూడుమా యని దీనత్వమున నభ్యర్థించెను. ఇట్లు ప్రార్థించునర్జునునిభావము నెఱింగి తనయుపదేశము ఫలించెనని సంతసించి యిట్లు పలికెను

కుంతీనందనా! నీయందు దయఁగల నేను నీకీరూపమును గనఁబఱచితి ఇది తేజోమయము నీవుతప్ప నితరుఁ డీరూపమును జూడఁజాలఁడు. పూర్వ మిలోకమున నెవ్వఁడును జూచినదియు లేదు. వేదపఠనము, యజ్ఞములుచేయుట, తులాపురుషాదిమహాదానములుచేయుట, అగ్నిహోత్రార్చనము, చాంద్రాయణాదికఠినవ్రతములు లోనగువానిచేతనన్ను మానవులు కాంచలేరు భయంపడకుము. విమూఢభావమును వదలుము. ఇది ఘోరరూపమని భావించితివికదా.. ఆభావమును వదలి సంతోషమున నుండుము. నీవు కోరినరూపమును గనఁబఱచెదను. దానినే గాంచుచుండుము. ఇప్పుడు జనక్షయముకొఱకుఁ గాలరూపుఁడనైతిని. నీకు మున్నువోలె సౌమ్యరూపమును గనఁబఱచెదనని శ్రీకృష్ణరూపమును గనఁబఱచెను. దీనిసారమేమి? వేదపఠనాదులు జ్ఞానాంగములు. వానివలన జ్ఞానముకలుగును. తజ్జన్య జ్ఞానము దృఢపడుటకు యోగము సహిభ్యంపవలయు. దాన

మనస్సు నిర్మలమగును. పవిత్రస్వాంతుఁడుగాని నన్నుఁ జూడఁ జాలఁడు. భక్తిపరాకాష్ఠనొందినఁగాని నాకరుణకుఁ బాత్రుఁడు కాఁడు. యజ్ఞాదులవలన స్వర్గాదిభోగములు కలుగునేకాని యపునరావృత్తికమగు పదము లభింపదు. సత్కర్మములను ఫలాభిసంధిరహితములుగ నాచరించిన భక్తి గలుగును. యోగము నభ్యసించిన బుద్ధిపరిశుద్ధమగును. ఈ రెండును గలిగిన నాకరుణ వారియందుఁబొదలును. వేదవేత్తల మనుకొనువారు నన్నుఁ గాంచఁజాలరు సుమా! ఏలయందువో తదుక్తప్రకారానుష్ఠానము వారికిలేదు. అది లేకయున్న సంపూర్ణఫలము నావేదపఠన మీయఁజాలదు. కావున నీవు ప్రాగ్జన్మసుకృతఫలమున నన్నాశ్రయించితివి. నాదివ్యరూపమును గాంచితివి. ఎల్లసంశయములు తొలఁగెనుగదా. ఇఁక నేను గర్తననునభిమాన మూనకుందువు గాక. ఇఁక నన్ను నొందఁగలవు. సంశయింపకుము. మదుక్తకర్మము నెఱవేర్పుము. అనన్యభక్తి నాకరుణకుఁ బాత్రునిగఁ జేయును. సకలకర్మములు నాకొఱకుఁ జేయుము. నన్ను రక్షకునిగా భావింపుము. నాయందు భక్తి నునుపుము. పుత్రకళత్ర మిత్రాదిసంగమునుండి దూరమున నుండుము. అది బంధకమగునుజుమీ. దానిం దగులుకొనినవాఁడు విడిచిపచ్చుట దుర్ఘటము. పరిణామమున నది దుఃఖప్రదము. నాభక్తి పరిణామమున నానందప్రదము. అని యుపదేశించిన శ్రీకృష్ణపరమాత్మను రక్షకుఁడనిమనము నమ్ముటకంటె వేఱొకటికోరఁదగిన దేముండును? ఇట్టు లీయధ్యాయమునుండి మనము భగవదుపదేశమును గ్రహించి తదనుగుణముగాఁ బ్రవర్తింపవలయును. ఇఁకఁ దరువాతివిషయమును బఠింపఁ గడఁగుదము.

పండ్రెండవయధ్యాయము.

భక్తియోగము.

(౧) ఇట్లు శ్రీకృష్ణపరబ్రహ్మము విశ్వరూపమును గనఁ బడఁజేసి దానివిధము నెఱిఁగింపఁగా నర్జునుఁ డిట్లు ప్రశ్నించెను. పరమేశ్వరా! నీవుపదేశించినట్లుగా నిరంతరము భగవత్కార్యాదులయందు వ్యాపారముగలవారలై యనన్యగతికులగుచు నేమానవులు విశ్వరూపుఁడవై యలరారు నిన్ను పాసింతురో ఏమానవులు సర్వకర్మముల సన్న్యసించి సర్వోపాధినిర్ముక్తమగుచు సర్వకరణాగోచరమగునక్షరము నుపాసింతురో ఈయుపదెగలవారిలో నెవ్వరుత్కృష్టయోగులగుదురు? కరుణించి యుపదేశింపుము. అని ప్రశ్నింపఁగా భగవంతుఁ డిట్లు సమాధానమును దెలిపెను (౨) అర్జునా! నాయందే మానసమును నిలిపి నిత్యయుక్తులై యుత్కృష్టశ్రద్ధాపూర్వకముగా నెవ్వారు నన్ను పాసించుచున్న వారో వారే యుత్తమయోగులని నాభావము. నీకు సగుణవిద్యయందే యధికారముగలదని యెఱిఁగితిని. అధికారానుసారముగా రతమ్యము క్రమముసాధనవ్రాతమునువిధింపబూనియిట్లుపలికితినని యెఱుఁగుము ఉపదేశముపదేశ్యునియోగ్యతానుసారముగ నుండవలయును. (౩-౪) నిర్గుణబ్రహ్మవిదుల

భక్తియోగః.

అర్జున ఉవాచ.—ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే, యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః. ౧. శ్రీభగవానువాచ.—మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే, శ్రద్ధయా పరయోపేతాస్తేమే యుక్తతమా మతాః. ౨. యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే, సర్వత్రగమచింత్యం చ కూటస్థమచలం ధ్రువమ్. ౩. సన్నియమ్యేం

కంటె సగుణబ్రహ్మవిదులే యుత్తములు. కావుననే వా రుత్కృ
ష్టులనిపలుక నవకాశముకలదు అని ప్రశ్నింతువేమో వినుము.
ఏప్రమాణములచేతను దెలియఁదరముకానిదియుఁ గావుననే
శబ్దముచేత నిది యిట్టిదని నిర్దేశింప శక్యముకానిదియు సర్వ
మును వ్యాపించినదియు మనస్సుచేత నేనుఁగూడఁ జింతింపనలవి
కానిదియు, మాయధిష్ఠానమగునదియు, రాశివలె వికారశూన్య
మగునదియు, నట్లగుటచే నిశ్చలము, నిత్యము నగునాశములేని
దియు నగుతత్త్వమును సర్వేంద్రియముల వశీకరించి యెవ్వ
రుపాసింతురో, ఎల్లప్పుడు నిష్టముగాని యనిష్టఫలముగాని లభిం
చినచో నా రెండింటియందును సమబుద్ధులును సర్వభూతహి
తులు నగునట్టి యాయష్టరోపాసకులు నన్నే పొందుచున్నారు.
(౫) అవ్యక్తమగునష్టరము నుపాసించువారలకు నితరులగు
సగుణోపాసకులకంటె శ్రమము మిక్కిలి యెక్కుడు. ఏలయ
నఁగా దేహాభిమానమును వదలినవారికే కాని యష్టరోపాసనము
శక్యముకాదు. దేహాభిమానవిశిష్టులకు నవ్యక్తప్రాప్తి లభించుట
కష్టమే యగును. (౬-౭) పార్థా! ఎవ్వారు కర్మములెల్ల నాకు
సమర్పించి పరమగతి నేనేయని నమ్మకముకలవారలై యనన్య
యోగమున నన్ను ధ్యానించుచు నుపాసింతురో వారు విశ్వ
రూపుఁడనగు నాయందు మనస్సు నునిచినవారు కావున నట్టి
భక్తులను మృత్యురూపమగు సంసారసాగరమునుండి త్వరగ
నుద్ధరించుచున్నాఁడను. నాభక్తుల కనాయాసముగ నాప్ర

ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః, తే ప్రాప్నువంతి మామేవ సర్వభూత
హితే రతాః. ౮. క్లేశోఽధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసాం, అవ్యక్తా హి
గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే. ౯.యేతు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య

సాదమున సిద్ధికలుగునని యెఱుంగుము (౮) అర్జునా! నాయం దే మనస్సు నిలుపుము. నాయందే బుద్ధి నిలుచున ట్లభ్యసిం పుము. అందుచేత దేహపాతానంతరము నాయందే మద్రూప మున నిశ్చయముగా వసింపఁగలవు. సంశయింపకుము. (౯) ధనంజయా! ఇఁక నాయుపదేశము ననుసరించి విశ్వరూపుఁడ నగు నాయందు మనస్సును స్థిరముగా నిలుపుటకు నీకు సామ ర్థ్యము లేనిచో నప్పుడు సులభమగు ప్రతిమాద్యాలంబనము నందు మనస్సు నిలిపి సమాధిచేయుట కుపక్రమించి (అభ్యాస యోగమును నాచరించుచు) నన్నుఁ బొందుటకు యత్నింపుము. సగుణబ్రహ్మధ్యానమునందు నశక్తులకు శక్తితారతమ్యమును బట్టి తొలునొలుత బాహ్యములగు ప్రతిమాదులయందు భగ వద్ధ్యానాభ్యాసంబును, దానియందు శక్తిలేనివారలకు భాగ వతధర్మానుష్ఠానమును, దానియందును శక్తిలేనివారలకు సర్వ కర్మఫలత్యాగమును ననుసాధనత్రయంబును జెప్పఁబూనితినని యెఱుంగుము. ఇదియే సులభోపాయమని నమ్ముము. (౧౦) అభ్యాసమునందు నీకు శక్తిలేదేని నాకొఱకుఁ గర్మముల నొన రించుచుండుము. అభ్యాసము ననుష్ఠింపకున్నను నన్నుద్దేశిం చియే కర్మములను జేయుచుందువేని నీవు క్రమముగా మోక్ష

మత్పరాః, అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే. ౬. తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారబంధనాత్, భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్. ౭. మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివే శయ, నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః. ౮. కథం చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరం, అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ. ౯. అభ్యాసేప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ, మదర్థమపి

ము నొందఁగలవు. శ్రవణకీర్తనాదిభాగవతధర్మమే నాకొఱకుఁ జేయుకర్మమని యర్థము. (౧౧) అర్జునా! ఇఁక మత్కర్మపరమ త్వముఁగూడ నీవు చేయఁజాలకున్న నప్పుడు నీవు చేయుకర్మ ములనెల్ల నాకర్పించి చేయుచు మనస్సును ఫలాభిసంధిగల దానినిగా నీయక సర్వకర్మఫలత్యాగమును జేయుము. (౧౨) అజ్ఞానపూర్వకమగు నభ్యాసమునకంటె జ్ఞానము శ్రేష్ఠమగును గదా. జ్ఞానమునకంటె జ్ఞానపూర్వకధ్యాన ముత్కృష్టము. ఆ ధ్యానమునకంటెఁ గర్మఫలత్యాగ ముత్కృష్టము. ఏమిటికంటేనో కర్మఫలత్యాగము సిద్ధించఁగానే సకలసంసారవిముక్తియే కలుగును. అంతకంటెఁ గావలసిన దేమియున్నది? కర్మఫలములే కామములు. కాఁబట్టి కర్మఫలత్యాగముకూడఁ గామత్యాగత్వ సామాన్యమువలన సర్వకామత్యాగఫలముచేవినుతింపఁబడుచున్నది.అట్టిది కుదురుటయే వాంఛింపఁదగినవిషయము. (౧౩-౧౪) చిత్తసమాధానలక్షణముగు యోగ మీశ్వరునియందు ముఖ్య మనువిషయ మింక వినుము. సర్వభూతములయందును ద్వేష ములేనివాఁడును, సర్వభూతములకును మిత్రుఁడును, దుఃఖిం చువారివిషయమున దయచూపువాఁడును, దేనియందుఁగాని మమకారములేనివాఁడును, అహంకారవిరహితుఁడును దుఃఖ ముగాని సుఖముగాని వచ్చినపుడుగాని ద్వేషరాగములు లేని వాఁడై సమానముగా వాని ననుభవించువాఁడును, దూషించి

కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి. ౧౦. అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః, సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్. ౧౧. శ్రేయోహి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే, ధ్యానాత్కర్మఫల త్యాగస్త్యాగాచ్ఛాంతి రనంతరమ్. ౧౨. అద్వేష్టా సర్వభూతానాం మైత్రః

నను భూషించినను వికారమునొందకయుండునంత యోర్పుగల వాఁడును, ఎల్లప్పుడు భిక్షాదికము దొరకినను దొరకకున్నను మంచిదిగాని చెడుపదార్థముగాని లభించినను సంతోషము గలిగియుండువాఁడును, సమాధిగలవాఁడును, దేహమును నిగ్రహించి స్వాయత్తముగ నుంచుకొనువాఁడును, ఆత్మతత్త్వ విషయమున దృఢనిశ్చయముగలవాఁడును, నాయందే మనోబుద్ధుల నునిచియున్న వాఁడును, ఈచెప్పినధర్మములుగల నాభక్తుఁడెవ్వఁడో యతఁడు నాకుఁ బ్రియుఁడగును. మందాధికారికి నక్షరోపాసన మత్యంత దుష్కరంబగుటంజేసి దానిని వలదని సుకరమగు సగుణోపాసనము విధించి యందున శక్తికొఱత తమ్యము ననువదించుచుఁ దక్కినసాధనములఁగూడ విధించితిని. అట్లు విధించుట యేలనఁగా సర్వప్రతిబంధరహితుఁడై యుత్త మాధికారము గలిగి ఫలభూతాక్షరవిద్యయందుఁ బ్రవేశించు ననుతలంపుచేతను, సాధనవిధానము ఫలార్థమగుటచేతనని యెఱుంగుము మఱియు నిట్టిభక్తునకు సత్వరముగాఁ బరమేశ్వరప్రసాదహేతుభూతధర్మములఁ జెప్పినఁగాని కృతార్థుఁడు కాఁడని వీనిం జెప్పుచున్నాఁడనియు నిశ్చయింపుము. (౧౫) ఎవ్వనివలన లోకము సంతాపమునొందదో ఎవ్వఁడు లోకమువలన సంతాపము నొందఁడో ఎవ్వఁడు హర్షామర్షభయోద్వేగములు లేకయుండువాఁడో అట్టిసాధువు నాకుం బ్రియుఁడు. హర్షమనఁగాఁబ్రియలాభమునందురోమాం

కరుణఏవ చ, నిర్మమో నిరహంకారస్సమదుఃఖసుఖః క్షమీ. ౧౩. సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః, మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః. ౧౪. యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే

చాశుభపాతాదిహేతువై యానందాభివ్యంజకమగు చిత్తవృత్తివిశేషము. అమర్ష మనఁగాఁ బరోత్కర్షసహనరూపమగు చిత్తవృత్తివిశేషము. భయమనఁగా వ్యాఘ్రాదిక్రూరజంతుసందర్శనమునఁ గలుగుచిత్తవృత్తివిశేషము. ఉద్వేగమనఁగా ఏకాకిని ఏవిధముగా సర్వపరిగ్రహశూన్యమగుమానవులు లేనితావున జీవింపఁగల ననువ్యాకులతారూపమగు చిత్తవృత్తివిశేషము. (౧౬) కౌంతేయా! దేనియందు నపేక్ష లేనివాఁడును, బాహ్యాభ్యంతరశౌచముగలవాఁడును, తాఁజేయఁదగుకార్యములందు సమర్థుఁడును, మిత్రప్రభృతులయందుఁ బక్షపాతములేనివాఁడును, నిర్భయుఁడును, ఇహపరలోకసుఖసాధనములయి కామహేతువులగు సర్వకర్మములను వదలినవాఁడును నగుభక్తుఁడెవ్వఁడో వాఁడు నాకుం బ్రియుఁడగును. (౧౭) ఏమానవుఁడిష్టఫలలాభమునందు హర్షము, అనిష్టఫలలాభమునందు ద్వేషము లేకయుండునో, ఇష్టఫలము నశించినపుడు శోకింపక, ఇష్టఫలము లభింపనియపుడు దానిఁ గాంక్షింపక యుండునో, శుభాశుభకర్మములను బరిత్యజించునో అట్టిభక్తుఁడు నాకుఁ బ్రియుఁడు. (౧౮) శత్రుమిత్రులయందు సమానుఁడై యుండువాఁడును, తనను బూజించిన నవమానించినను సమానమగునిర్వికారచిత్తముతోఁ నుండువాఁడును, శీతోష్ణసుఖదుఃఖరూపద్వంద్వములు సంభవించినను వికారమునొందనివాఁడును, సర్వము

చ యః, హర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్స చ మే ప్రియః. ౧౫. అనపేక్షశ్శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథః, సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః. ౧౬. యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి, శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః. ౧౭. సమశ్శత్రౌ

నందు నాసక్తిలేనివాఁడు నగుభక్తుఁడు నాకుం బ్రియుండగును (౧౯)నిందించినను వినుతించినను సమముగాఁదలంచువాఁడును మౌనము గలవాఁడును, ఆహారాదులవెట్టివి లభించినను సంతోషించువాఁడును, నియతనివాసస్థలము లేనివాఁడును, బరమార్థవస్తువిషయమున స్థిరబుద్ధిగలవాఁడు, నాయందు భక్తిగలవాఁడు నాకుఁ బ్రియుఁడు. (౨౦) కుంతీనందనా! ఎవ్వారు నే నిపుడు చెప్పినప్రకారమున నీధర్మ్యామృతమును శ్రద్ధగలవారలై యనుష్ఠానమున నుపాసింతురో అట్టిభక్తులఁడనగు నేనే పరమగతిగలవారలగుదురో పరమార్థజ్ఞానరూపమగు నుత్తమ భక్తి నాశ్రయించిన యట్టిసన్న్యాసులే నాకత్యంతప్రియులగుదురు.

ఇది భక్తియోగము.

ఆర్యమహాశయులారా! భక్తియోగమును బఠించితిరి. ఇది పండ్రెండవయధ్యాయము. ఏడవయధ్యాయము మొదలు పండ్రెండవయధ్యాయముదనుకఁ గలయాఱధ్యాయములచేత భక్తియోగమే చెప్పఁబడియెనని కొందఱందురు. మొదటి యాఱు కర్మయోగమనియు దానికన్న నీభక్తియోగ ముత్కృష్టమనియు వాకొనుచుందురు. ఆమాటల కర్థమే లేదని నాయా

చ మిత్రే చ తథా మానావమానయోఃశీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగ విపర్జితః. ౧౮. తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్, అనికేత స్థిరమతిర్భక్తిమాన్ మే ప్రియో నరః, ౧౯. యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే, శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః. ౨౦.

ఇతి భక్తియోగః.

శయము. ఏలయనఁగాఁ గర్మయోగమే గీతాశాస్త్రమంతయుఁ దెలుపుచున్నది. ఆకర్మయోగమునఁ గర్తృత్వాభిమానము నశించుటకే తక్కినవిషయనులు తెలుపఁబడినవి. భక్తిజ్ఞానములు కుదిరినఁగాని కర్తృత్వాభిమానము నశింపదు. సత్కర్మానుష్ఠానమునఁగాని భక్తిజ్ఞానములు కుదురవు. భక్తిజ్ఞానములు మనస్సు పరిశుద్ధముగా నుండుటయే హేతువులుగాఁగలవి. మనఃపరిశుద్ధ్యము సత్కర్మానుష్ఠాన మూధారముగాఁగలవి. కావున నివి యన్యోన్యాశ్రయము గలవగును. ఈవిషయ మంగీకరింపకతప్పదు. కర్మమనాదియనువిషయము నెట్లంగీకరింపక యున్న వలనుపడదో యిదియు నట్లే యని సారము. కర్మయోగము ఫలాభిసంధిరహితముగా నభ్యసించుటకుఁ దగినవిషయము లించుక బోధించి కర్తృత్వాభిమానము లేకయుండఁ జేయుటకే శ్రీకృష్ణుఁ డీగీతాశాస్త్రము ననువదించెననుట సిద్ధాంతము.

ఇఁక భక్తియోగసార మేమనునదియే ముఖ్యము. కృష్ణా! నిరంతరము భగవత్కర్మము విధివిహితముగాఁ జేయుచుండు భక్తులకును, అవ్యక్తమగు నక్షరతత్త్వము నుపాసించువారలకు గలభేదమేమి? ఎవ్వరిందుత్తములు? అని యర్జునుఁడు ప్రశ్నించెను. అనఁగా సగుణోపాసకులు నిర్గుణోపాసకులు అనువీరిలో నెవరుత్తములనియే ప్రశ్నసారము. విశ్వరూపము చూపితివి. అంతకుముందుఁ జతుర్భుజునివిగ నుంటివి. ఈరెండురూపముల నుపాసించువారు కలరు. ఈయిరువురిలో నెవ్వారుత్కృష్టులు? ఎవ్వరు నికృష్టులు? అని యర్జుననిశంక. అనఁగా విగ్రహార్చకులు కొందఱు విశ్వరూ-

పార్థకులు కొందఱు. వీరిలో నుత్తముఁ లెవరు? అని యర్జునుఁడు ప్రశ్నించెనని మనమూహించుట ప్రమాదము కాదు. ఈ ప్రశ్న మునకు భగవంతుఁడు సమాధానము చెప్పఁబూని యిట్లు చమత్కారముగాఁబలికెను. సగుణోపాసనము నిష్ఫలమన్న చో నర్జునుఁడు ఖిన్నుఁడగును యుద్ధముచేయఁడు. సఫలమన్నచో సత్యదూరము కావున నంటీయంటనట్లు తగిలితగులనట్లు సమాధానము చెప్పవలయును. సగుణోపాసకులే లోకమునఁ బెక్కండ్రుగలరు. నిర్గుణోపాసకులు కొలఁదిసంఖ్యాకులే యుందురు. కాని నిర్గుణోపాసకుఁడుకాక యున్నము క్తిలేదని పెద్దలమతము. సగుణోపాసనము వ్యర్థమాయన్నగాదు. ఆమార్గమునఁ బ్రవర్తింపఁగా భగవంతుని విశ్వరూపధ్యానమున కవకాశము దొరకును. కాఁబట్టి యివియన్నియు భగవంతుని సర్వవ్యాపకునిగాఁ జూచుటకు మార్గములని యెఱుంగవలయును.

ఇప్పట్టునఁ గొలఁదిపంక్తులు వ్రాయవలసియున్నది. భగవంతునికరుణకుఁ బాత్రులుకావలయు నన్న భక్తియే ముఖ్యమార్గమని కొందరందురు. భక్తి భక్తి భక్తి యిని వదరుచున్న భగవంతుడగపడునా? ఇది కేవలము కసటనాటకసూత్రధారులకుఁ బితరులగుమాయయోగులమాటలు. "నిత్యయుక్తా ఉపాసతే" అని పలుమాఱులు శ్రీహరి పల్కెను.అనఁగా భావమేమి? భగవంతు నాత్మారాముని గ ధ్యానించుటె. ధ్యానమునకుఁ బ్రధానాంగము మంత్రము. స్తోత్రాదులుకావు. అది భగవద్విభూతిని పావనచరిత్రమును దెలుపును. వీనిచేత మనస్సునందుఁ బరమేశ్వరుని ధ్యానించునూహా కలుగును. ధ్యాననుచేయుటకుఁ బెక్కుపర్యాయములుండవచ్చును. అందు మంత్రోపాసనమార్గమే

ప్రథానము. ఆమంత్రమునఁగల బీజాక్షరములు భగవద్మూర్తిపాకర్షణాక్షములై యుండును. కావునఁ దదుచ్చారణమున గొప్ప ఫలముకల్గును. ఆయుచ్చారణమే ప్రథానమనుకొనిన లాభము లేదు. మంత్రాధిదేవతాధ్యానము హృదయదర్పణమునఁ బొడకట్టవలయును. ఆమంత్రబీజవర్ణము లాయాకృతిత్వమును దెలుపును. సత్త్వరజస్తమోగుణములలో నేది ప్రథానమో యద్దానినిదెలుపునట్టిదియే మంత్రబీజవ్యూహము కార్యము. మంత్రోచ్చారణము తద్మూర్తిపదర్శనము ననునీరెండుకార్యము లితరకార్యమున మనస్సు పోవకుండఁజేయుటకై యుపయోగింపవలయును. అట్లుపయోగింపవేని సఫలములు కావండ్రు. ఇక్కార్యమునకు యోగాభ్యాసము ప్రథానము. అదియే యుపాసమనియుఁ జెప్పవచ్చును. భగవద్మూర్తిపము మనోదర్పణమున సర్వదా ప్రతిఫలించునంతదనుకనే మంత్రముసాయము కావలయును. అదియే యోగసిద్ధి. ఆవల మంత్రము నుచ్చరింప నక్కఱలేదు. సంతతధ్యానమున మనస్సులవాటుపడియుండును. ఆవలిపని సర్వభూతములయందుండు పరమేశ్వరుని సమముగ భావించుటయే. ఇది సాధుమార్గము. ఉపాసనమనఁగ నిట్టిదేకాని వేఱుకాదు.

కొంద ఱలసులు అనఁగా వేషధారులు యోగులవలెఁ దిరుగుచు భక్తిని బోధింతురు. ద్రవ్యార్జనముననే వారికి యోగసిద్ధి. వారిమాటలకు మోసపోవువారు పెక్కండ్రుకలరు. వారికి మంత్రోపాసనమన నేమో తెలియదు. కావుననే వారు మంత్రములు వ్యర్థము లందురు. మంత్రములు ప్రణవరహితముగానైన నుండునుగాని నమశ్శబ్దరహితములుగా నుండవని వారు

ప్రేలుదురు. సీ! సీ! వారికి మంత్రరహస్యములే తెలియవు. సమశ్శబ్దరహితములగుమంత్రములే యధికసంఖ్యాకములు. ప్రణవరహితములే కొలఁదిసంఖ్యాకములు. ప్రణవమే ప్రాణము. మంత్రమునకుఁ బ్రాణము ప్రణవమే. అట్టిది లేకున్న వియుఁ గొన్ని కలవు. కాని తత్తుల్యబీజములు కొన్నిగలవు. అవియైన నందుండును. అవియులేకున్న నది శాబరమంత్ర మనవలయును. ఇది దీనిరహస్యము. ఈవిషయమునఁ బరిశ్రమము చేయక యుపాసకులు కాకధనార్జనమునకై వేషమునువేసికొని తమకంటె నజ్ఞానులను గొందఱశిష్యులను జేర్చుకొని గురుమహిమ మపారమని తెలుపుచు ద్రవ్యములాగుచు వెట్టియోగములను గొన్నింటిని ఎప్పటికిని బనికిరానివానిని బోధించుచు బూటకపుమాటలతో నుపన్యాసవేదికల నిండించుచుఁ దిరుగుదురు. అంతతోనుండరు. ఇతరులనుదూలనాడుదురు.నిరంతరఫలాభిసంధిరహితకర్మాచరణమొకయుపాసనము. అది స్వార్థమునఁగాక పరోపకారార్థముగాఁ జేయుచునే యుండవలయును. జపము లేటికనువారిమాటల నెంతమాత్రము నమ్మరాదు. వారికి జపమన నేమో తెలియదు. రామకృష్ణాదినామములఁ బఠించుట మేలుకాదనరాదుకాని దానికన్న జప ముత్తమోత్తమము. కావుననే "యజ్ఞానాంజపయజ్ఞోఽస్మి"యని శ్రీహరియే బోధించెను. రామకృష్ణాదినామపారాయణమునమాత్రమే ముక్తి లభింపదు. ఏనాఁటికిని లభింపదు. మతేమనిన దాన భగవంతునియం దాదరము కలుగును. కొంతకాలమున కాపారాయణము మనోమాలిన్యమునడంచును. దాన సత్కర్మానుష్ఠానమున కున్ముఖుఁడగును. ఇట్లువరుసఁగా భగవంతుని గనుఁగొనుట కవకాశము కలదు. సర్వ

కాలనామజపముచేత నేమిగలుగునన్న సర్వకర్మఫలత్యాగము చేయుమూహ కలుగు. ఇదియు నొకయుపాసనమే. కాని యింత కంటె విధివిహితమంత్రజప ముత్తమోత్తమ మనవలయు. సర్వ కాలములందును నామజముచేయుట యనఁగా సత్కర్మాచరణము ప్రాగ్జన్మమున సాగియుండినదనియే. దానికి ఫలమే యిది. దీనిచేత మంత్రజప ముత్తమము కాదని తిరస్కరింపఁబడదని యెఱుంగవలయు. జపమేటికి? తపమేటికి? అని కొంద ఱందురు. జపతపములకు భేదమేమో గొప్పదియున్నట్లు వారియూహ. దీనిచేతనే వా రలసులని యిందలిత త్త్వ మెఱుంగరని స్పష్టము. ఈ రెండింటికి భేదము లేదనవలయు. రీతిభేదమే. విభీషణుఁడు బ్రహ్మనుగూర్చి తప్పు చేసెననఁగా భావమేమి? ఆకర్షణబీజన్యాస పూర్వకముగా బ్రహ్మను ధ్యానించెననియేగాని వేఱుకాదు. మహర్షులు తపస్సుచేయఁగా నాతపొగ్ని ప్రజ్వరిల్లి లోకములఁ గాల్పఁబూనఁగా దేవతలు భగవంతునికడకుం బోయి యెఱిం గించి రను పురాణములతాత్పర్యమేమి? అదియే జపపరాకాష్ఠ యని యెఱుంగుఁడు.

అర్జునుని ప్రశ్నమునకుఁ దగినసమాధానము చెప్పఁబూని శ్రీహరి మఱియు నిట్లు పలికెను. కౌంతేయా! అవ్యక్తాసక్తచేతస్కులకు (నిర్గుణోపాసకులకు)నధికక్లేశము కలదు. సకలకర్మములనాకు నర్పించి నన్నుఁ బరమగతిగాఁ దలంచుచు ననన్యయోగమున ధ్యానించుచు నుపాసింతురో వారిని సంసారమునుండి యుద్ధరించువాఁడను నేనేయని యెఱుంగుము. ఈమార్గమునీవు నవలంబింపుము. దాన నాయందే నీవుందువు. అనఁగా ముక్తి నొందుదువు. ఇట్టియభ్యాసమునందు శక్తి నీకుఁ జాలదేని

యింకొక్కమార్గము కలదు. నన్నుగుఱించియే కర్మముల నాచరింపుము. దాన యోగసాధనబుద్ధి కుదురును. దానిమూల మున సిద్ధి నొందుదువు. ఆకార్యమునకుఁ జాలవేని సర్వకర్మఫల త్యాగము నొనరింపుము. అని తెలిపెను. దీనిచేతనే సగుణో పాసనము నిర్గుణోపాసనమునకంటె నించుక యల్పమని తేలును. ఎంతసులభమార్గము నాశ్రయింతురో యంత యల్పఫలమని యేకదా దీనిసారము. దీనినుండి మనము గ్రహింపఁదగినభావ మేమి? ప్రతిదేహికి నొక్కమార్గమే భగవదారాధనమందు నను కూలము కాదనియు నాయాయికర్మముల నాచరించి తదనురూ పముగా మాఱిన మనస్సుగలవారలకుఁ దదనుకూలమార్గ ముపదేశింపఁదగునని యామార్గము నమ్మి భగవంతు నారాధిం చిన దానికంటె నుత్తమమార్గము తనంతన లభించునని చిట్టి చివరకు నిర్గుణోపాసనమార్గము దొరకునని మన మెఱుంగవల యును. ఇదియే యీయుపదేశతాత్పర్యము. ఈమార్గమున నడుపఁ బశక్తుఁడవైన నీమార్గము. ఇదియు వలనుపడదేని యీ మార్గమని తెలుపుటకిదియే కారణముగాక యింకేదియుండును. ఇట్లు లీయుపదేశమునుండి మనము తెలిసికొని మనశక్తికిందేది యనురూపమని యూహించుకొని శక్తిచాలనిమార్గము నాశ్ర యించి చెడక యనురూపమగుత్రోవ నాశ్రయించి భగవంతు నారాధింపవలయును. దాన నుత్తమపదము లభించుచునే యుండును.

ఇఁక సగుణోపాసనమునందును విగ్రహార్చన ముఖ్యమాధ మము. అనఁగాఁ బ్రథమసోపానము. లోహనిర్మితబింబములు దారుపాషాణనిర్మితప్రతిమలు ప్రధానములుగాభావించి యాము

రణము తదారాధనమేచేయుట ప్రథమసోపానమే. అదికేవల పామరుల కుపయోగించును. పెద్దలుకూడిన నాచరించిరే యనఁ గా లోకసంగ్రహార్థమే యనవలయు. విగ్రహార్చన మప్రధాన మనుటకేకదా సాలగ్రామశివలింగములు, ఆదిత్యగణనాథాంబిక లను నిరవయవములుగా నుంచి పూజించుటకు శాసించిరి. ఈ దేవతాప్రతిమలు పీఠాలంకారములుగా నుంచుట కలదుకదా. అభిషేకాదులు నిరవయవములకేకదా సాగును. దీనిరహస్య మేమి? విగ్రహములు ప్రధానములు కావనియు నిరవయవము ప్రధానమనియుఁగాక మతేమగును. ఈసాలగ్రామాదివస్తువు లుకూడఁ బ్రధానములు కావని మానసికపూజ చెప్పఁబడిన దికదా. కావునఁ దొలుదొలుత విగ్రహరూపమునఁ బూజించి యామీఁద సాలగ్రామాదినిరవయవమూర్తుల నర్చించి పిదప మానసమున ధ్యానింపవలయును. ఇది నిశ్రేణికాన్యాయము ననుసరించుపద్ధతి.

ఈరీతిగా నీభక్తియోగము నుపదేశించెను. భక్తి యనఁగా భగవంతునియందు నిరంతరప్రీతియే యని సాధు మతము. అన్నిమార్గములందును భక్తియుండవలయు. భక్తి యం దన్నిమార్గము లుండవలయును. అనఁగా సత్కర్మాను స్థానము భక్తిమార్గమే యగునని భావము ఇది యందఱి కుప యోగింపకున్నను గొందఱి కుపయోగించును. ముఖ్యముగా నీయధ్యాయమున యోగమార్గమే చెప్పఁబడినది. నాయందు మనస్సు నిలుపుమనఁగా నదిగాక మతేమిటి? ఇఁక నీవిషయము నర్జునున కుపదేశించుటకుం గలసారమేమనఁగా నాప్రీతికై కర్మ ములను జేయుము. వానిమూలమున సిద్ధిని బడయుదువు.

మనస్సు నాయందే నిలుపుము. కొంతేయా! "మయ్యేవ మన ఆధత్స్వ మత్కర్మపరమో భవ, నుదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి." అనుటచేత నాకుఁ బ్రీతికరమైన దిపుడు సంగ్రా మము. దానిని నాకొఱకుఁ జేయుము. మనస్సు నాయం దును పుము. ఇది భగవత్కార్యము. చేయువాఁడు చేయించువాఁ డును భగవంతుఁడే. నేను నిమిత్తమాత్రుఁడను, కర్తనుగాను. అని చేయుమని యాదేశించుటయే యని యెఱుంగవలయును. ఇం దెచ్చోటఁగాని యాచార్యునకు సర్వమర్పింపవలయునని గాని భగవంతుఁడే యాచార్యుఁ డనిగాని భగవంతునికంటె నాచార్య నెక్కుడుగా భావింపవలయుననిగాని చెప్పఁబడలే దనుట రూఢముగదా ఏటికో నామధారులు కొంద ఱాచా ర్యులమని, ఆచార్యపూజయే ప్రధానమని, దానిని జేయకున్న భగవదనుగ్రహము కలుగదని యుపదేశించుచుందురు. వారల కధోగతియే కాక మఱేమగును? కపటయోగులకు జన్మాంతర మున నుత్తమగతి లభించుననుట కల్లగదా. ధనార్జనమునకుఁ జెక్కుమార్గములుండ నీభగవన్నామవిక్రయ మేల చేయవల యునో తెలియకున్నది. అట్టివారియుపదేశములకు లోఁబడక భగవంతుఁ డుపదేశించినమార్గమును జక్కగనెఱింగి భగ వంతు నుపాసించి తత్కరుణకుఁ బాత్రులు కావలయుననుటయే ప్రధానము.

శ్రీహరి తనకు నెవరియం దెక్కుడు ప్రీతి యుండునో వారిలక్షణములు విశేషించి యిందుఁ దెలిపెను. ద్వేష మేజం తువునందు లేకుండుట, ఇంకను గొన్నిలక్షణము లందుఁగలవు. వానియం దొక్కదానినేని యభ్యసించినను శ్రీపరమేశ్వరుకరు

కాకుఁ బాత్రుఁడు కావచ్చుననుట నిస్సంశయము. ఇట్లు లీభక్తి యోగమునఁగృష్ణమూర్తి ప్రియశిష్యునకుఁ గలసంశయములను దొలఁగించి తనకార్యముగా భావింపక భగవత్కార్యముగఁ దలంచి చేయుమని యుపదేశించెను. దీనిని బారాయణము చేయుటమాత్రము చాలదు భగవంతున కెట్టివానియం దెక్కుడుప్రీతియుండునో యందులకు లక్షణము లేవి చెప్పఁబడినవో వాని నెఱింగి యభ్యసింపవలయు. అదియే తరణోపాయమగును. ఇఁక దరువాతియుపదేశమును బఠింపఁబూనుదము.

పదమూడవయధ్యాయము.

ప్రకృతిపురుషవివేకయోగము.

(౧) ఇట్లు భక్తియోగమును బోధించి శ్రీకృష్ణపరబ్రహ్మము మరల నర్జునుని కిట్లనియె. కౌంతేయా! ఈశరీరము క్షేత్రమని చెప్పంబడును. దీని నెవ్వఁ డెఱుంగునో యాతఁడు క్షేత్రజ్ఞుఁడని క్షేత్రజ్ఞులలక్షణముల నెఱింగినవారు పలుకుదురు. ఇంతకుముందే మృత్యుసంసారసాగరమునుండి వారల నుద్ధరించువాఁడను నేనని చెప్పితిని. ఆత్మాజ్ఞానలక్షణము మృత్యువు అట్టిదానినుండి యాత్మజ్ఞానముచేతఁ దప్ప వేఱొండు మార్గమున నుద్ధరింప వలనుపడదు. ఆకారణముచేత నెట్టి యాత్మజ్ఞానమున సంసారసాగరమునుండి మరలుట సిద్ధించునో, ఎట్టి తత్త్వజ్ఞానముగలవారు పూర్వోక్తాద్వేష్టృత్వాది గుణములుగలిగిన కర్మసన్న్యాసులుగ మున్ను చెప్పఁబడిరో

ప్రకృతిపురుషవివేకయోగః.

అర్జునఉవాచ.—ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవచ,

యట్టి యాత్మజ్ఞానము వివరింపఁదగును. అందు నద్వితీయుండగు పరమాత్మతోఁగూడినజీవునకు భేదము లేదనువిషయము ప్రధానము. సర్వవిధానర్థములు తద్భేదభ్రమహేతువులగును. మఱియు నందు సంసారులైన ప్రతిక్షేత్రమును భిన్నులగుజీవులకు నేకారణమున నసంసారియు నద్వితీయుఁడు నగు పరమేశ్వరునితోఁ నెట్లభేదంబగు ననుసంశయము కలుగును. అందులనుగా సంసారమును, భిన్నత్వము ననునివి యవిద్యాకల్పితములగు నానాత్మధర్మము లైనకారణమున జీవునకు సంసారిత్వము, భిన్నత్వము ననునవి లేవని నిరూపింపవలయును. ఆ నిరూపణముకొఱకు దేహేంద్రియాంతఃకరణరూపము లగు క్షేత్రములనుండి వివేచించి క్షేత్రజ్ఞుఁడగుపురుషుఁడు, జీవుఁడు ప్రతిక్షేత్రము నొక్కఁడే నిర్వికారుఁడని తెలుపుట కొఱకు క్షేత్రక్షేత్రజ్ఞవివేకము చేయఁబడును. మున్ను రెండుప్రకృతులని తెల్పియుంటినిగదా వాని నెఱింగించుమూలమునఁ దత్త్వంబు నిరూపింపఁబూని యీవిషయమును జెప్పఁదలంచితిని యెఱుంగుము. ఈవిషయమును జక్కఁగా శ్రద్ధాయుక్తుఁడవై వినుము. (౨) భారతా! సర్వక్షేత్రములనుండు క్షేత్రజ్ఞుఁడను నేనే యని యెఱుంగుము. క్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానమేదియో అదియే చక్కనిజ్ఞానమనినాయభిప్రాయము. దేహేంద్రియాదులకంటె విలక్షణుఁడై స్వప్రకాశుఁడై యుండు క్షేత్రజ్ఞునిఁ బ్రతిపాదించి యాక్షేత్రజ్ఞుని పారమార్థికతత్త్వమును, అసంసారియగు పరమాత్మతోఁ నైక్యమును జెప్పఁదలంచియే

ఏతద్వేదితుమిచ్ఛామి జ్ఞానం క్షేయం చ కేశవ. ౧. శ్రీభగవానువాచ.—
ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే, ఏతద్యో వేత్తి తం ప్రాహుః

యీవిషయము నెఱింగించితినని యెఱుంగుము.(3)ధనంజయా! ఆక్షేత్ర మేలాటిదో దానిధర్మము లెట్టివో ఎట్టివికారములు దానిగుండునో యెట్టి యాక్షేత్రములవలన నేకార్యములు కలుగుచున్నదో అంతియగాక యాక్షేత్రజ్ఞుఁ డెట్టివాఁడో యెట్టి యుపాధిచే నెట్టి ప్రభావములుగలవాఁడగునో యావిధమెల్లఁ జూలసంగ్రహముగాఁ దెలిపెదను. ఇరువదినాలుగుభేదంబులచే భిన్నమైనట్టిప్రకృతియే క్షేత్రమని చెప్పఁబడినది వాస్తవమే. అయిన నది దేహరూపమునఁ బరిణమించిన యాప్రకృతియందే యహంభావమున నవివేకము స్పష్టమగుచున్నది. కావునఁ దద్విపరీతార్థ మీశరీరము క్షేత్రమను విషయము చెప్పఁబడినది. దాని విస్తరించుటకై విశేషించి పలుకక తత్సారమును దెల్పుటకే యీప్రతిజ్ఞయని యెఱుంగుము. (4) ఆక్షేత్రజ్ఞులయాదార్థ్యము వసిష్ఠాదిమహర్షులచే బహువిధములుగాఁ దెలుపఁబడినది. నానాశాఖలుగల ఋగాదివేదములచే వివేకమున సిద్ధాంతీకరింపఁబడినది. యుక్తియుక్తములయి నిశ్చితార్థబోధకములగు బ్రహ్మసూత్రపదములచేతను నిరూపింపఁబడినది. (5-6) సూక్ష్మమహాభూతము లైదును, దత్కారణమగు నహంకారమును, దత్కారణమైనబుద్ధియుఁ, దత్కారణమగుమూలప్రకృతియు, నింద్రియములు పదియును, మనస్సును, శబ్దాదివిష

క్షేత్రజ్ఞ ఇతి తద్విదః. 2. క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత, క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తద్జ్ఞానం మతం మమ. 3. తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్, స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు. 4. బహుధిర్బహుధా గీతం ఛందోభిర్వివిధైఃపృథక్, బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః. 5. మహాభూతాన్యహం

యము లైదును స్థూలమహాభూతము లైదు, నిచ్ఛాద్వేషము లును, సుఖదుఃఖములును, దేహేంద్రియసంఘాతమునం దభి వ్యక్తమగు నంతఃకరణవృత్తియు, ధృతియు నీమొదలగు నంతఃక రణధర్మములును నివియన్నియు సంక్షేపమున వికారసహి తము క్షేత్రమని చెప్పఁబడినది. (౭-ఁ) ఆత్మశ్లాఘనము లేకుం డుట, అచరించుధర్మమును బయల్పఱుపకుండుట, ప్రాణికోటిని బాధింపకయుండుట, యితరులు తన కపకార మొనరించినను వికారము లేకుండుట, కపటము లేకయుండుట, ముక్తిసాధనో పాయము నెఱిఁగించు నాచార్యునిసేవలచే నుపాసించుట, దేహమును మనస్సును బరిశుద్ధముగా నునుచుకొనుట, ముక్తి పథమున నిలుకడకలిగియుండుట, దేహేంద్రియములను గుమా ర్గనులఁ బోవకయుండ సన్మార్గమునందే నిలుచునట్లు నిగ్ర హించుట, ఇహపరలోకములయందు శబ్దాదిభోగములయందు వైరాగ్యము, అహంకారరాహిత్యము, జన్మమరణములయం దును వార్ధకమునందును, వ్యాధులయందును, దుఃఖరూపము లివియనియు దుఃఖ మొక్కండే వీనిమూలమునఁ గలుగుననియు ననుసంధించుటయును. (౮) విషయములయందుఁ బ్రీతిలేకుం డుటయుఁ బుత్రదారగృహాదులయందుఁ దానే యవి యను భావము పొడమకుండుటయు, నిష్టానిష్టములు ప్రాప్తించినను

కారో బుద్ధిరవ్యక్తమేవ చ, ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియ గోచరాః. ౬. ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః, ఏత త్క్షేత్రం సమాసేన సవికారముదాహృతం. ౭. అమానిత్వమదంభిత్వమహిం సా క్షాంతిరార్జవం, ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః. ౮. ఇంద్రియార్థేషు వైరాగ్యమనహంకార ఏవ చ, జన్మమృత్యుజరావ్యాధి

సర్వదా హర్షవిషాదములు లేక సమచిత్తము గలిగియుండుటయు. (౧౦) నాయందు ననన్యయోగముచేతఁ జలింపని భక్తి కలిగియుండుటయు, భయరహితమై పవిత్రమైన యేకాంత ప్రదేశమున నుండుటయుఁ, బ్రాకృతజనసంఘమును వదలుటయు. (౧౧) ఆత్మానాత్మవివేకము సర్వకాలములయందును గలిగియుండుటయుఁ దత్త్వజ్ఞానఫలభూతమగు ముక్తినాలోచించుచుండుటయు ననునీసాధనసమూహము జ్ఞానహేతువగుటవలన జ్ఞానమనియే చెప్పఁబడుచున్నది. దీనికి విరుద్ధము లగు నమానిత్వము మొదలగునవి సంసారకారణము లగుటవలన నజ్ఞానంబనియుఁ జెప్పఁబడుచున్నదని యెఱుంగుము (౧౨) కౌంతేయా! యిట్టిజ్ఞానముచేతఁ దెలియఁదగినదేదని శంకింతువేమో వినుము. దానిఁ దెలిసినంతటనే మరల మరణము నొందఁడు. మోక్షము నొందును. అది యనాదియయి నిరతిశయమునగు బ్రహ్మము. దానిని సత్తు అనిగాని, యసత్తనిగాని చెప్పశక్యముకాదు. అది సర్వశబ్దాదివిషయమునగు. (౧౩) అర్జునా! ఆబ్రహ్మము ప్రాణికోటియందంతటను హస్తచరణములు గలదియు, నేత్రములు శిరస్సులు ముఖములు గలదియు సర్వత్ర శ్రోత్రములుగలదియు నగును. అయ్యది సర్వంబును వ్యాపించియున్నది. ఈసర్వదేహమునందలి పాణిపాదాదీంద్రియములన్ని

దుఃఖదోషానుదర్శనం. ౯. ఆసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు, నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు. ౧౦. మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ, వివిక్తదేశసేవిత్వమరతిర్జనసంసది. ౧౧.అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనం, ఏతజ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతోఽన్యథా. ౧౨. జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యద్జ్ఞాత్వాఽమృతమశ్నుతే, అనాది

జ్ఞలక్షణములగు నీశ్వరుని పరాపరప్రకృతులు చెండును అనాదులని తెలియందగును. బుద్ధ్యాదివికారములను, సుఖదుఃఖాద్యాకారపరిణతములగు సత్త్వాదిగుణములను ప్రకృతిజన్యములని గ్రహింపుము. జగత్కారణమగుటవలనఁ ప్రకృతి యనాదియయ్యె. దానికిని గారణముకలదన్నయెడల ననవస్థాదోషము సంభవించును. సర్వజగమును వానిధర్మాధర్ములచేతనే ప్రయుక్తమగుటవలనఁ బురుషుండు ననాదియగును. ఇట్లు ప్రకృతి యనాది యని సిద్ధమగుటవలన నది భూతయోని యని మున్ను చెప్పినది యుపపన్నమగుచున్నదికదా. (౨౦) దేహేంద్రియాదులను సుఖదుఃఖమోహాదులను బుట్టించునదియగుటంజేసి ప్రకృతి సంసారమునకుఁ గారణముగాఁ జెప్పఁబడుచున్నది. పురుషుఁడుసుఖదుఃఖభోక్తయగుటచే సంసారమునకుఁ గారణముగాఁ జెప్పఁబడుచున్నాఁడు. (౨౧) పురుషుఁడు దేహేంద్రియాదిరూపములఁ బరిణమించి యందుఁ బ్రకృతిని అది తానే యని తలఁచి పొందియున్న వాఁడగుటవలనఁ బ్రకృతిజము లగుసుఖదుఃఖాదిగుణములను నేనుసుఖినినేను దుఃఖిని అను మొదలుగా భుజించుచున్నాఁడు. వీనికి అవిద్యయే గాక యీప్రకృతిగుణములందు నాసక్తిగూడ దేవబ్రాహ్మణాద్యుత్తమయోనులందును బశ్వాద్యధమయోనులందును జన్మాదిసంసారమునకుఁ గారణము. కావున దానిని వర్జింపవలయును. అవికారియు జన్మరహితుఁడు నగువానికి భోక్తృత్వ మేలాగు

క్షేయం చోక్తం సమాసతః, మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే. ౧౯. ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి, వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్. ౨౦. కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృ

కలుగు ననుశంక దీనివలనఁ దీర్చుకొమ్ము. (౨౨) పార్థా! పైవిషయమునే విస్తరించి చెప్పెదను. అవహితుఁడవు కమ్ము. ఈదేహమునం దున్నయవ్యక్తాతీతుఁ డగుపరమపురుషుఁడు కార్యకారణములవగు వ్యాపారముల నన్నింటిని దాను నిర్వికారుఁడై చెంతనుండి చూచుచున్నవాఁ డగుటవలన నుపద్రష్ట యనఁ బడును. మఱియు వానివ్యాపారములను దాను నిరాకరింపకయనుమోదించుటవలన ననుమంత యనియుఁ జెప్పఁబడును. ఇంకను స్వచైతన్యముచేతనే వానికిస్వరూపధారణముచేయుటవలన భర్త యని చెప్పఁబడును అంతియకాక తద్వృత్తులనన్నింటిని విభాగముచే నెఱుంగుటవలన భోక్తయనియు ననువదింపఁబడును. మఱియుఁ దాని వానికన్నింటికినతీతుఁడై స్వతంత్రుఁడగుటవలన మహేశ్వరుఁడనియు, నవిద్యచే నాత్మత్వంబునఁ గల్పితములగుదేహాంద్రియాదు లన్నింటికంటె నుత్కృష్టుఁడగుటవలనఁ బరమాత్మయనియుఁ జెప్పఁబడుచున్నాఁడు. (౨౩) అర్జునా! ఈరీతిగా నాత్మయే తానననియుఁ బ్రకృతియుఁ దత్కార్యములు నాత్మసంబంధులుకావనియు మిథ్యాకల్పితములనియు నెవ్వఁ డెఱుంగునో యాతఁ డెట్టియాచారము గలవాఁడైనను వెండియు జన్మము నొందఁడు. ఇంక సదాచారముకలవాఁడైన యెడలఁ జెప్పవలసినదేమి? (౨౪) కొంద ఱుత్తమాధికారులు మనస్సు నేకాగ్రముగాఁ బ్రత్యగాత్మయందే నిలిపి ధ్యానముచేఁ

తిరుచ్యతే, పురుషస్సమదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే. ౨౧. పురుషః ప్రకృతిస్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్, కారణం గుణసంగోఽస్య సదసద్యోనిజన్మసు. ౨౨. ఉపద్రష్టానుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః, పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః. ౨౩.

బ్రత్యగాత్మయే పరమాత్మయని యెఱుంగుచున్నారు. మధ్యమాధికారులు కొందఱు గుణములు దృశ్యములనియుఁ దాను ద్రష్టయై తద్విలక్షణుండగు నాత్మయనియు విమర్శించి యిట్టి సాంఖ్యయోగముచేఁ గ్రమముగా నట్టిజ్ఞానము నొందుచున్నారు కొంద అధమాధికారులు కర్మయోగముచేతఁ జిత్తశుద్ధి జ్ఞానోత్పత్తిద్వారమున నట్టివిజ్ఞానమును సంపాదించుచున్నారు. (౨౫) పార్థా! పూర్వోక్తసాధనములలో నేదానిచేతనైన నాత్మ నెఱుంగుటకు శక్తిలేనివారు సజ్జనులవలన శ్రవణముచేసి తదుపదేశమును శ్రద్ధమెయి నుపాసింతురు. అట్లు తమకు వివేకశక్తి లేక పరోపదేశమే ప్రమాణముగా నమ్మి యుపాసించువారును గ్రమంబున సంసారసాగరమును దప్పక తరింతురని నమ్ముము. మిక్కిలి మందమతుల కిదియే జ్ఞానసాధనమని యెఱుంగుము. (౨౬) భరతకులోత్తమా! స్థావరముగాని జంగమముగాని యేవస్తువు పుట్టుచున్నదో యది యంతయు క్షేత్రక్షేత్రజ్ఞులయథ్యాసరూపమగు సంయోగమువలననే పుట్టుచున్నదని యెఱుంగుము. అథ్యాసము స్వరూపజ్ఞానమువలన నశించుం గావున జ్ఞానికి సర్వప్రపంచనివృత్తియై మోక్షము సిద్ధించును. (౨౭) బ్రహ్మమొదలు స్థావరాంతముగనుండు సర్వప్రాణులయందును నిర్విశేషుండై యవి నశించుచున్నఁదాను నశింపక యేకరసుండై యుండునట్టియాత్మను స్వరూపమున

య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ, సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే. ౨౪. ధ్యానేనాత్మని పశ్యంతి కేచిదాత్మానమాత్మనా, అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే. ౨౫. అన్యే త్వేవమజానంతశ్శ్రుత్వాన్యేభ్య ఉపాసతే, తేఽపి చాతితరంత్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః. ౨౬. యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజంగమం,

నెవ్వాఁడు చూచుచున్నాఁడో యతఁడే యాత్మజ్ఞుఁ డగును. (౨౪) అర్జునా! సర్వభూతములయందును సమానముగా నున్న యాత్మను నిర్విశేషునిగాఁ జూచుచున్న వాఁడు తన్నుఁదా హింసింపఁడు. అందువలనఁ బరమగతిని (మోక్షమును) బొందుచున్నాఁడు. (౨౯) సర్వకర్మములు త్రిగుణాత్మకమగు భగవన్మాయయగు ప్రకృతిచేతనే చేయఁబడుచున్నఁదనియు, క్షేత్రజ్ఞుఁడగు తాను నకర్త సరోస్వాధివర్జితుఁ డనియు నెవ్వాఁడు తెలియుచున్నాఁడో యతఁడు పరమార్థము నెఱింగినవాఁడు. ఇట్టి నిర్విశేషుం డగునాత్మకు భేదము కలదనుటకుఁ బ్రమాణమే లేదు. (౩౦) సమ్యగ్దర్శనమునే విస్తరించి పలుంచెదను. అవధరింపుము. భూతములభేదములెల్ల నాత్మయం దొక్కనియందే యున్నవి. ఇవన్నియు నాత్మయే యనియు, నాత్మవలననే వీనియుత్పత్తిసాగుననియు నెప్పుడు శాస్త్రములవలన నాచార్యోపదేశమువలన నెఱుంగుచున్నాఁడో యప్పుడే బ్రహ్మమే యగుచున్నాఁడు. (౩౧) అనాదియగుటను నిర్గుణుఁ డగుటను ఈ పరమాత్మ నిర్వికారుఁడు. అందువలన శరీరములయం దుండిన వాఁడే యైనను గర్మమును జేయఁడు. తత్ఫలముల నంటఁడు. (౩౨) ఆకాశ మెట్లు సర్వపదార్థములందును వ్యాపించియున్న

క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ. ౨౭. సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరం, వినశ్యత్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి. ౨౮. సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరం, న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిం. ౨౯. ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః, యః పశ్యతి తథాత్మానమకర్తారం స పశ్యతి. ౩౦. యదా భూతపృథగ్భావమేకస్థమనుపశ్యతి, తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా

డైనను, సూక్ష్మగుటవలన నేపదార్థముతో సంబంధింపదో అట్లే యాత్మ సర్వదేహములయందును వ్యాపించియున్నవాడైనను దేహేంద్రియాదులతో సంబంధింపడు. (33) భారతా! ఎట్లు సూర్యుడొక్కరుండే యీసమస్తలోకమును ప్రకాశింపజేయుచు నలిపుడై యున్నాడో అట్లు పరమాత్మయొక్కడే మహాభూతాదిధృత్యంతమగు సమస్తక్షేత్రమును ప్రకాశింపజేయుచు నలిపుడై యున్నాడు. (34) ఈరీతిగా క్షేత్రక్షేత్రజ్ఞుల వైలక్షణ్యమును, అవిద్యావిమోచనప్రకారమును జ్ఞాననేత్రమున నెవ్వరు తెలిసికొనుచున్నారో వారు పరబ్రహ్మము నొందుదురు.

ఇది ప్రకృతిపురుషవివేకయోగము.

మహనీయగుణభూషితులారా! ప్రకృతిపురుషవివేకయోగమను నీపదుమూడవయధ్యాయమును బఠించితిరి. దీని సారమేదని యించుక విచారింపవలయును. భగవంతుడు భక్తియోగావంతరమునందు నీవిషయము తెల్పెను. క్షేత్రక్షేత్రజ్ఞులకుఁ గలతారతమ్యము నెఱుంగునట్టిజ్ఞానమే నాకు సమ్మతమని శ్రీహరి యెఱిఁగించెను. పిదప జ్ఞానాజ్ఞానములకు లక్ష్మి

---

30. అనాదిత్వాన్నిర్గుణత్వాత్పరమాత్మాయమవ్యయః, శరీరస్థోఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే. 31. యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే, సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే. 32. యథా ప్రకాశయత్యేకః కృత్స్నంలోకమిమం రవిః, క్షేత్రం క్షేత్రీ తథాకృత్స్నం ప్రకాశయతి భారత. 33. క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమంతరం జ్ఞానచక్షుషా భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాంతి తే పరం. 34.

ఇది ప్రకృతిపురుషవివేకయోగః.

ణము లెఱిఁగించెను. అందుఁ బరబ్రహ్మము సత్తుగాదు. అసత్తు గాదని బోధించెను. దానిస్వరూప మెఱిఁగించుచు సర్వమును నావరించి యది యుండునని తెల్పెను. అది నిర్గుణ మనుటకు గుణభోక్త యనుటకును దగిననిదర్శనములు గనఁబఱిచెను. సూర్యాదిగోళములయందు జ్యోతిస్సునుగది యా బ్రహ్మమే యని తెల్పెను. అజ్ఞానమున కది దూరమనియె. దానిచేఁ బర బ్రహ్మము లేనిపదార్థము ప్రకాశింపదనియే మన మెఱుంగవల యును. ఇది యెఱిఁగిన నాభక్తుఁడు ముక్తినొందునని తెల్పెను. అనఁగా బ్రహ్మమన్నిచోవుల నుండునదియనియు నాసిషయము నెఱుంగుటయే భక్తునికృత్యమనియు దాన ముక్తి దొరకు ననియుఁ గదా సారము.

ప్రకృతిద్వయము. ఈశ్వరుఁడు ఈరెండు ననఁగాఁ బ్రకృతిపురుషు లనాదులు. వీ రెప్పుడుపుట్టిరో యెఱుంగఁదర ముగాదు. ఆద్యంతములు లేనివారని భావము. వికారములు గుణములు ప్రకృతినుండియే కలుగును. అనఁగాఁ బ్రకృతి సర్వ సృష్టిపాలనలయకర్త్రి యని సారము. పురుషుఁ డనఁగాఁ బరబ్ర హ్మము కారణమగు ననఁగాఁ దదిచ్ఛయే ప్రకృతిగానఁ దా నుదా సీనుఁడుగా నుండుననియుఁ దదిచ్ఛామాత్రమునఁ బ్రకృతి సర్వ వికారములనఁగా సకలబ్రహ్మాండముల నిర్మించుననియుఁ దాత్ప ర్యము. ఆప్రకృతియందుండి సర్వమును భగవంతుఁ డనుభవిం చుట్లుండును. భగవంతుఁడు లేక పదార్థముండదు. ఇట్లు పురుషనియాదార్థ్యము నెవ్వఁ డెఱుంగునో గుణములతోఁ బ్రకృతి నెవ్వఁ డెఱుంగునో వానికిఁ బునర్జన్మము లేదనియు అనఁగాఁ బ్రకృతిపురుషులతత్త్వ మిది యని యెఱిఁగినవాఁడు

మరల జన్మింపఁడనియు ముక్తినొందుననియు భావము మనము గ్రహింపవలయును.

ఆత్మదర్శనమున బహూపాయములు కల్పింపఁబడినవని యు, ధ్యానము సాంఖ్యయోగము కర్మయోగము లోనగునవి యాయుపాయములనియు, నీయుపాయములలో నెద్దానిచేతను దత్త్వమెఱుంగఁజాలకున్న వాఁడు జ్ఞానులచేఁ జెప్పఁబడినవిషయమున శ్రద్ధగలిగియుపాసించినయెడల వారును దరింతురనియు శ్రీహరి యెఱిఁగించెను. ఏమార్గమునైనఁ దత్త్వమిది యని యెఱుంగుటయే ప్రధానమనియు భావము. ధ్యానసాంఖ్యయోగాదులంబట్టి తత్త్వమెఱుంగఁజాలనివారు పెద్దలసేవించి వారుచెప్పినదానిఁ బదిలముగా నిడుకొని దానినే యుపాసించుచున్నయెడలభగవదనుగ్రహముకలుగునుగాన దానిచే వారును దరింతురనిసారము. భగవంతుఁడుసర్వత్రయుండియు వానినంటఁడనుటకాకాశముదాహరణముగాఁ జెప్పఁబడినది. ఈయుదాహరణముచేతనే భగవంతుఁడు తాసర్వవ్యాపియయ్యును గర్మబద్ధుఁడుకాఁడనియుఁ దేటఁతఁడును జ్ఞానచక్షుస్సుచే నెఱుంగుటకలవాటుపడినవాఁడు ముక్తుఁడగును. ఇట్టులీయధ్యాయమునఁ బ్రకృతిపురుషులనుఁ గలదారతమ్యము చెప్పఁబడినది. దీనినుండి మనమెఱుంగఁదగువిషయము లేవనఁగా ప్రపంచమంతయుఁ బ్రకృతిసంభవమనియు, నామెయే సర్వాధికారములుగలదనియుఁ, దదిచ్ఛామాత్రమున సకలబ్రహ్మాండములు కలుగుననియు, వానికన్నింటికి నధికారిపురుషులగు త్రిమూర్తులు లోనగువారిని నిర్మించునధికారము ప్రకృతిదేయనియుఁ, బరాత్పరుఁడు నామరూపాదులులేక సర్వవ్యాపియై యుండుననియుఁ, బ్రకృతి

యనఁగాఁ దదిచ్ఛయే యనియు, నామహాతత్త్వము నిచ్ఛామాత్రమునఁ బ్రకృతి యభివ్యక్తముకాఁగా సర్వసృష్టియు సంభవించుననియు, నయ్యది పరతత్త్వమున లీనమగుటయే ప్రళయమనియు, బ్రహ్మాదులు త్రిమూర్తులు పరాప్రకృతిచేతిబొమ్మలనియు, వీరే ముక్తిదాతలనియు నొకరికంటె నింకొక్కరు గొప్పవారని వాదించుట యవివేకమనియుఁ బ్రకృత్యతీతుఁడు బ్రహ్మమే యనియు, దాని నెఱింగినఁగాని ముక్తి సాధ్యముగాదనియు, దానినెఱుంగుట కనేకమార్గములు కలవనియు, సందేమార్గమున నుపాసించినను భగవత్తత్త్వమును నెఱుంగుట కవకాశము కలదనియు నివియేయని మనమెఱుంగవలయును ఇఁకఁ దరువాతి భగవదుపదేశవిధిని బఱింతము.

పదునాలుగవయధ్యాయము.

గుణత్రయవిభాగయోగము.

౧ ప్రకృతిపురుషవివేకయోగమును దెలిపినపిదప శ్రీభగవంతుఁడిట్లు పలికెను అర్జునా! మున్ను ప్రకృతిస్థత్వమును. గుణములయందు సంగమును సంసారహేతువని తెలిపితిని, ఏగుణమునం దెట్లు సంగము? గుణము లేవి? ఆగుణము లెట్లు బంధించును? ఆగుణములనుండి విముక్తి యెట్లు కలుగును? ముక్తునిలక్షణం బెద్ది? అను నీవిషయములఁ దెలుపవలసియు

గుణత్రయవిభాగయోగః.

శ్రీ భగవానువాచ.—పరం భూయఃప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమం, యజ్ఞాత్వా మునయస్సర్వేపరాం సిద్ధిమితోగతాఃా. ౧. ఇదం జ్ఞానముపాశ్రిత్యమమ సాధర్మ్యమాగతాఃా, సర్గేఽపి నోపజాయంతే ప్రప

న్నది. ఏజ్ఞానమునొంది మునులందఱు నీసంసారబంధమునుండి మోక్షమును జెందిరో, అట్టి పరమాత్మవిషయమును, సర్వజ్ఞానములలో నుత్తమము నగుజ్ఞానమును నే నింతకుమున్ను చెప్పియున్నను మరలఁ జెప్పుచున్నాఁడను. (2) ఈజ్ఞానమును యథోక్తసాధనానుష్ఠానముచే సంపాదించి నాతో నైక్యమునొందినవారు సృష్టియందు జనింపరు. ప్రళయమునందు నాశనమును జెందరు ఈసిద్ధినియతంబని యెఱుంగునది. (3) భారతా! సర్వభూతములకు నుత్పత్తిస్థానమైనట్టినాయొక్కమాయ త్రిగుణాత్మిక, ప్రకృతి సర్వకార్యములకంటె గొప్పదియగుటవలనను, సర్వకార్యములను వృద్ధినొందించున దగుటవలనను మహాబ్రహ్మమని చెప్పఁబడుచున్నది. నేను దానియందు హిరణ్యగర్భాదిసర్వభూతములకును జనకారణమగు బీజము నునుచుచున్నవాఁడను. అందువలన హిరణ్యగర్భుఁడు లోనగుసర్వభూతములకును జన్మము కలుగుచున్నది. (4) కౌంతేయా! దేవతిర్యఙ్మనుష్యాదిసమస్తయోనులయందును, దేహరూపములగు నేయే యాకృతులు పుట్టుచున్నవో వానికన్నింటికినాయాయవస్థతోఁ గూడిన ప్రకృతియే కారణము నే నీశ్వరుఁడను. తండ్రివలెనే గర్భము నునుతును. దేవాదిదేహవిషయములకుఁ గారణాంతరములు సంభవించుచుండఁగా సర్వభూతములకును దానినుండియే యుత్పత్తి యెట్లని ప్రశ్నింతువని యూహించియే యీవిషయమును దెల్పితిని. (5) మహాబాహూ! గుణములేవి? అవి

యే న వ్యథంతి చ. 2. మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహం, సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత. 3. సర్వయోనిషు కౌంతేయ మూర్తయస్సంభవంతి యాః, తాసాం బ్రహ్మ మహద్యోనిరహం బీజప్రదః పితా. 4. సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః, నిబ

యెట్లు బంధించును? అనుశంకకు సమాధానము నాలకింపుము. సత్త్వమును, రజస్సని, తమస్సని, గుణములు మూఁడును ప్రకృతి వలనఁ బుట్టుచున్నవి. అవిగుణములవలెనే క్షేత్రజ్ఞునాశ్రయించి నవై తాను వాస్తవమున వ్యయరహితుఁడై దేహమునందు "ఇదినేను ఇదినాది" యను నధ్యాసముగల క్షేత్రజ్ఞుని బంధించు నట్లు కనఁబడుచున్నవి. (౬) నిష్పాపుఁడా! అందు సత్త్వగుణము నిర్మలమగుటవలనఁ బ్రకాశము నిచ్చునదియు నేలాటియుపద్రవ ము లేనిదియు నైయున్నది. మఱియు నయ్యది విషయసుఖము నందు సంగమును అంతఃకరణధర్మమగుజ్ఞానమునందు సంగమును బొందించి జీవుని బంధించుచున్నది. (౭) కౌంతేయా! రజోగు ణము రాగరూపమనియుఁ, దృష్ణకు, నసంగమునకుఁ గారణమ నియు నెఱుంగుము. అది దృష్టాదృష్టార్థము లగుకర్మముల యందు నాసక్తి నొందించి యాత్మను బంధించుచున్నది. (౮) భారతా! తమోగుణ మజ్ఞానసంభవమగునదియు, నెల్లజీవుల కును మోహముకలిగించునదియు ననియెఱుంగుము. అది ప్రమాదము, నాలస్యమును, నిద్రను బొందించి జీవుని బంధిం చుచున్నది. (౯) భారతా! జీవుని సత్త్వగుణము సుఖాసక్తు నిగ నొనరించుచున్నది. రజోగుణము కర్మమునం దాసక్తునిగాఁ జేయుచున్నది. తమోగుణము సత్త్వకార్యమగుజ్ఞానము నావ

భ్నంతి మహాబాహో దేహీ దేహినమవ్యయమ్. ౫. తత్ర సత్త్వం నిర్మల త్వాత్ప్రకాశకమనామయం, సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ. ౬. రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సంగసముద్భవం, తం నిబధ్నాతి కౌంతేయ కర్మసంగేన దేహినమ్. ౭. తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినాం, ప్రమాదాలస్యనిద్రాభిస్తన్నిబధ్నాతి భారత. ౮. సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత, జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సంజయత్యుత. ౯.

రించి ప్రమాదమున నాసక్తిగలవానిగాఁ జేయుచున్నది. (౧౦) భారతా! ఈకార్యములు గుణము లెప్పుడెప్పుడు చేయుననియు, దవేమో వినుము. సత్త్వగుణము రజస్తమోగుణములఁ దిరస్కరించి తాఁ నెప్పుడు వృద్ధినొందునో అప్పుడు జ్ఞాన సుఖాదుల నొసంగుకార్యము నారంభించును. రజోగుణముకూడ సత్త్వతమస్సుల మించి తాఁ జెలరేఁగునపుడు కర్మసంగాదిస్వకార్యము నారంభించును. అట్లుతమోగుణమెప్పుడు సత్త్వరజస్సుల నతిశయించినపుడు జ్ఞానావరణము లోనగుస్వకార్యములఁజేయ నారంభించును. (౧౧) ఇపు డీగుణ మారంభించినదని యెఱుంగుటకుఁ జిహ్నము లేవని ప్రశ్నింతువేమో వినుము. అర్జునా! ఈదేహమునందు నాత్మకు నుపలబ్ధిద్వారము లగుకర్ణములు లోనగునింద్రియములమూలమునను బుద్ధివృత్తిరూప మగు జ్ఞాన మెపుడు విస్పష్టముగాఁ గలుగుచున్నదో యపుడు సత్త్వగుణము వృద్ధినొందెనని యెఱుంగుము. (౧౨) భరతర్షభా! రజోగుణము వృద్ధినొందునపుడు పరద్రవ్యమును గ్రహించు నాశయుఁ బ్రవృత్తియుఁ గర్మములఁ బ్రారంభించుటయు హర్షరాగాదులను బొందుటయు సర్వసామాన్యవస్తువులయం దాశయుననునివి కలుగుచున్నవి (౧౩) కురునందనా! తమోగుణము చెలరేఁగినపుడు మిగుల నవివేకము, ప్రవృత్తిలేక యూరకుండుట, ప్రమాదము మోహము ననునివి కలుగుచున్నవి. (౧౪).

రజస్తమశ్చాభిభూయసత్త్వం భవతి భారత,రజస్సత్త్వంతమశ్చైవ తమస్సత్త్వంరజస్తథా. ౧౦ సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే, జ్ఞానంయదా తదా విద్యాద్వివృద్ధం సత్త్వమిత్యుత. ౧౧. లోభః ప్రవృత్తిరారంభః కర్మణామశమస్పృహా, రజస్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ. ౧౨. అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ, తమస్యేతాని

మరణకాలమునందుఁ బెంపొందినసత్త్వాదులకు ఫలవిశేషమును జెప్పెద. ఆలకింపుము. జీవుఁడు సత్త్వము వృద్ధినొందియుండునపుడు మరణముగల్గునేని మహదాదితత్త్వవేత్తలు పొందు నిర్మలములగు నుత్తమలోకములను బొందును. (౧౫)జీవుఁడు రజోగుణము వృద్ధినొందియుండుతఱి మృతిఁబొందినయెడలఁ గర్మాసక్తిగలమానవజాతియందుఁ బుట్టును. ఆరీతిగానే తమోగుణాభివృద్ధికాలమునఁ దనువును వదలినఁ బశువులు లోనగువానియందుఁ బుట్టుకంగాంచు. (౧౬) అర్జునా! సాత్త్వికకర్మములకు సాత్త్వికము నిర్మలము నగుఫలము సంభవించును. రాజసకర్మమునకు రాజసమనంబడు దుఃఖము ఫలమగును. తామసకర్మమునకుఁ దామసమగు నజ్ఞానము ఫలమని తత్త్వవిదులు వక్కాణింతురు. (౧౭) సత్త్వగుణమువలనఁ జక్కనిజ్ఞానము కలుగును. రజోగుణమువలన లోభము కలుగును. తమోగుణమువలనఁ బ్రమాదమోహాములు నజ్ఞానమును గలుగును. (౧౮) సత్త్వగుణప్రయుక్తము లగుజ్ఞానకర్మములయందుండువారు దేవతాదులయందుఁ బుట్టుదురు. రజోగుణప్రయుక్తకర్మములయం

జాయంతే వివృద్ధే కురునందన, ౧౩ యదా సత్త్వే ప్రవృద్ధేతు ప్రళయం యాతి దేహభృత్, తదోత్తమవిదాం లోకానమలాన్ ప్రతిపద్యతే. ౧౪. రజసి ప్రళయం గత్వా కర్మసంగిషు జాయతే, తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే. ౧౫. కర్మణస్సుకృతస్యాహుస్సాత్త్వికం నిర్మలం ఫలం, రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్. ౧౬. సత్త్వాత్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ, ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞాన మేవ చ. ౧౭. ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థా మధ్యే తిష్ఠంతి రాజసాః, జఘ

దుండువారు మానవజాతి జన్మింతురు. తమోగుణప్రయుక్తకర్మములయందుండువారు పశ్వాదులయందు జనింతురు. పూర్వోక్త త్రిగుణచిహ్నములచేత నివిగుఱింపఁబడును.(౧౯)కాం తేయా! పూర్వోక్తకార్యకరణాత్మకములగుగుణములే కర్తలుగాని వానికంటె నన్యుఁడైవ్వఁడును గర్తలేఁడని జ్ఞానియెప్పుడెఱుంగునో గుణవ్యాపారసాక్షీభూతమగు నిర్గుణబ్రహ్మమునుగాఁ దన్నెఱుంగునో యప్పుడాజ్ఞానిమద్భావము నొందుచున్నాఁడు. ప్రకృతిగుణములచేఁ గలుగుసంసారమును విస్తరించిపలికి తద్వివేకమునఁ గలుగుఫలమగుముక్తిని దెలిపితినని నిశ్చయింపుము. (౨౦)మాయోపాధిరూపములగుచుదేహముపుట్టుటకు హేతువులగు నీసత్త్వాదిగుణములను మూఁడింటి నతిక్రమించి విద్వాంసుఁడు జన్మమృత్యుజరాదుఃఖములచే ముక్తుఁడై జీవించి యున్నయప్పుడే మద్భావరూప మగుముక్తి నొందుచున్నాఁడు.

(౨౧) ఇట్లు జీవించియున్నప్పుడే గుణములమించి యమృతమును బొందుచున్నాఁడని శ్రీహరి నిర్వచనముచేయఁగా విని యర్జునుఁడు గుణాతీతునిగుఱుతులను, వానియాచారమును, గుణాతీతుఁడగుటకుఁ దగినయుపాయము నెఱుంగఁగోరినవాఁడగుచు నిట్లు ప్రశ్నించెను.సర్వలోకప్రభూ ఈమూఁ

న్యగుణవృత్తస్థా అధో గచ్ఛంతి తామసాః. ౧౮. నాన్యంగుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి, గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి. ౧౯. గుణానేతానతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్, జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే. ౨౦. అర్జున ఉవాచ.—కైర్లింగైస్త్రీన్ గుణానేతానతీతో భవతి ప్రభో, కిమాచారః కథం చైతాం స్త్రీన్గుణానతి

డుగుణముల నతిక్రమించినవాఁ డేచిహ్నములు గలిగియుండును? అతనియాచార మెట్టిది? ఎట్లు మఱి యీమూఁడుగుణముల నతిక్రమింపవచ్చును? నాకుఁ దెలుపుము. (౨౧) ఇట్లు ప్రశ్నింపఁగా విని శ్రీభగవంతుఁ డిట్టులనియె అర్జునా! సత్త్వరజస్తమోగుణకార్యములగు ప్రకాశప్రవృత్తిమోహములు కలుగఁగా గుణాతీతుఁడు వాని ద్వేషింపఁడు. అవి నివృత్తి నొందఁగా వానిని గోరఁడు. మున్నే "స్థితప్రజ్ఞస్య కా భాషా" యను మొదలగుప్రశ్నములను జేసితివి. "ప్రజహాతి యదా కామాన్" అను మొదలగునుత్తరములను జెప్పితిని. వానికే మఱియొకమార్గమును దెలియఁగోరి యడుగుచున్నావని యెఱిఁగి యీసమాధానమును వచించితిని. (౨౩) కొంతేయా! రెండుపక్షములుగాఁజేరి వాదించునపు డందేపక్షమునఁ జేరక యుండు మధ్యస్థునివలెఁ దాను గూటస్థుఁడనని తెలిసికొని దేని యందును సంబంధమును గలుగఁజేసికొనక యవిక్రియారూపుఁడై యుండు నేపురుషునిగుణములు అవి తమరొండొంటి యందుఁ బ్రవర్తించుచున్నవేకాని తన కేమియు సంబంధమందులేదని నిశ్చయించుకొని యెవ్వఁడు తనస్వరూపావస్థనుండి చలింపక యట్లే యుండునో యతఁడు గుణాతీతుఁడనియెఱుంగవలయును. (౨౪) దుఃఖసుఖములు ప్రాప్తించినపుడు సమానుఁడై సర్వదా ప్రసన్నుఁడై మృత్పాషాణకాంచనములు

వర్తతే. ౨౧. శ్రీభగవానువాచ.—ప్రకాశంచ ప్రవృత్తిం చ మోహమేవ చ పాండవ, న ద్వేష్టి సంప్రవృత్తాని నివృత్తాని న కాంక్షతి. ౨౨. ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే, గుణా వర్తంత ఇత్యేవ యోఽవతిష్ఠతి నేంగతే. ౨౩. సమదుఃఖసుఖస్స్వస్థస్సమలోష్టాశ్మకాంచనః, తుల్యప్రియా-

మొదలగువానిని దుల్యముగాఁ గాంచువాఁడయి ప్రియాప్రియములయందు సమానుఁడై స్తుతినిందలయందు సమదృష్టిగలిగియుండు వివేకబుద్ధిసంపన్నుఁడెవఁడో యతఁడు గుణాతీతుఁడగును. (౨౫) అర్జునా! తన్ను సమ్మానించినను నిందించినను సముఁడై మిత్రామిత్రపక్షములందు సనువృత్తిగలవాఁడై దేహయాత్రకుఁ గావలసినవితప్పఁ దక్కినసమస్తకర్మములను బరిత్యజించినవాఁడెవ్వఁడో వాఁడే గుణాతీతుఁడగును. (౨౬) ఎవ్వఁడు సకలభూతహృదయములనున్న సర్వేశ్వరుని నన్ను సర్వదా నిశ్చలమగుభక్తియోగముచేత సేవించుచుండునో వాఁడు సత్త్వరజస్తమోగుణముల నతిక్రమించి జీవన్ముక్తుఁడు కాఁగలఁడు. (౨౭) పార్థా! అమృతము, నవ్యయము, నిత్యము, జ్ఞానయోగ మనుధర్ముచేతఁ బ్రాప్యము, నిత్యానందరూపము నగు బ్రహ్మమునకు నేనే ప్రతిష్ఠను, బ్రహ్మశక్తిరూపుఁడను. నేనే బ్రహ్మము. కావున నన్నే భజింపుము.

ఇది గుణత్రయవిభాగయోగము.

సాధుమనీషులారా! గుణత్రయవిభాగయోగ మనునీయధ్యాయమును బఠించితిరి. ఇద్దానినుండి మనము గ్రహింపఁదగుసార మేదని యించుక విచారింతము. భగవద్భక్తుఁడగు

ప్రియో ధీరస్తుల్యనిందాత్మసంస్తుతిః ౨౫. మానావమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః, సర్వారంభపరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే. ౨౫. మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే, స గుణాన్సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే. ౨౬. బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్య చ, శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాంతికస్య చ. ౨౭.

ఇతి గుణత్రయవిభాగయోగః.

బుద్ధిమహత్త్వమున మనము నెమకుట యపరాధము కాదు. కాని మన మూహించినను సదీషయసారను తెలియరానిచోఁ బెద్దలు తెలిపినయెడల వారి నాక్షేపించుటమాత్రము మహాపరాధము. భగవంతుఁ డీవఱకే తెల్పియున్నయభిప్రాయమును మరల నిందుఁ జెప్పఁబూనెను ఏల? ఈవిషయమును విన్నపిదప మఱికొన్నివిషయములు తనవలన విన్నయర్జునునకు మరల నీవిషయమును దెల్పినఁ దత్సారము చక్కఁగా మనస్సునకుఁ బట్టుననియే కాని కాలక్షేపార్థము కాదు. అందులకే "జ్ఞానానాం జ్ఞానముత్తమమ్" అని తెలిపెను. పూర్వోక్తవిషయములు విన్నమీఁద నిది మరల విన్నఁ గృతకృత్యుఁడగునని శ్రీకృష్ణపరమాత్మ యూహించినట్లు మనము నిశ్చయింపవచ్చును. జ్ఞానమనఁగా దేనినెఱింగినఁ బరమగతి లభించునో యదియేకదా. ముక్తియనఁగాఁ బునర్జన్మ మెప్పటికిని లేకుండఁ జేయునదియేకదా. అట్టిజ్ఞానమునే యిప్పుడు మరల సర్జునునకు నుపదేశింపఁబూనెను.

అర్జునా! సర్వభూతములను బుట్టించునది నామాయ. అది త్రిగుణాత్మికప్రకృతి యనంబడు. మహాబ్రహ్మమని దానినే పిలుతురు. ఆనామాయయందు బ్రహ్మమొదలు సకలభూతములకు జననకారణమగు బీజము నునుచుచున్నాఁడను. అద్దాని వలన బ్రహ్మాదులు కలుగుచున్నారని తొలుదొలుత నుపదేశించెను. ఇందేమిసారముగలదు? బ్రహ్మాదులు ప్రకృతిసంభవులనియు, ఆప్రకృతి నాదియనియు, అదియుఁ దనయంతఁ దానుబుట్టుననియు నన్నెడఁబాయదనియు, దాని మూలమున జగత్సృష్టి మొదలగుకార్యముల నొనరింతుననియేకదా సారము. ప్రకృత్యతీతుఁడు పరంధాముఁ డొక్కఁడే. ఆతఁడే నేను.

తక్కుంగలవారందఱు ప్రకృతివశంవదులు. సకలభూతములకు జనయిత్రి ప్రకృతి. అదియు మదిచ్ఛయే. ఇందుచేతనే సాక్షిమాత్రుఁడనునేనయితిని. సర్వకార్యములు నేనే యొనరించుచోనాకు నియామకుఁడు వేఱొకఁ డుండవలయుఁగదా! కావున దేవాదులయందుఁ గలుగుభూతజాలమునకు నేనే బీజప్రదుఁడ నని యెఱుంగుము.

ఈయుపదేశమున నర్జునున కొకశంక మది నంకురించెను. ఏగుణములెట్లు బంధించును? అనునదియే యాతనిశంక. ఆసందేహము నెఱింగిన పరమేశ్వరుఁ డిట్లు సమాధానము చెప్పెను. ప్రకృతి మూఁడుగుణములను బుట్టించెను. సత్త్వమని, రజస్సని, తమస్సని వానినామములు. అవియే యవ్యయుండగుదేహిని బంధించుచున్నవి. అందు నేయేగుణమున కేలక్షణములు. వానివలన నేయేఫలములు గలవని ప్రశ్నింతువేమో వినుము. అని వానిగుణములను తత్ఫలములను దెలిపెను. మఱియు నాగుణములలో నేది ప్రధానముగా నుండునో యదిగలవా రేచోట నుత్పత్తియగుదురో యాసిద్ధాంతము నెఱింగించెను. ఈగుణములను మూఁడింటి నతిక్రమించి యనఁగా వీనివికారముల నెఱింగి వానికి లోఁబడక వాని కంఱెబర మేదియని తెర్కించి నన్నుఁ గనుఁగొనువారు నాపదము నొందుదురని శ్రీహరి నొక్కి వక్కాణించెను. దీని తాత్పర్యమేమి? సర్వము ప్రకృతివికారము. ఆవికారములలోఁ జిక్కి తత్తఱిల్లక యింకెట్లు దాఁటుదునని గుటకలు మ్రింగక దాని నుపాసించి తదనుగ్రహపాత్రుఁడై నన్నుఁ బ్రకృత్యతీతునిగా నెవఁ డెఱుంగునో వాఁడు నాభావము నొందును. ఎఱుంగు టెట్లనఁగా గుణవ్యాపారపాక్షీభూతునిగా నిశ్చయిం

చుటయేగాని వేఱుకాదు. త్రిగుణములనతిక్రమించు టెట్లు? ఈవ్యాపారములన్నియు గుణజన్యములు. వీనికి లోఁబడకుండినఁగాని సంసారనివృత్తికాదు. అని తలపోయుచు నెట్టులేఁ గష్టపడి యోగము సభ్యసించి మనస్సును బరిశుద్ధమగునట్లు చేసికొని ప్రకృతి నాశ్రయించి తదతీతుఁడగుపరాత్పరుని ధ్యానించుటయే యని యెఱుంగుము. ఈయుపాయము తక్కుంగలయుపాయములలో నుత్తమోత్తమము. తక్కుంగల యుపాయములు సాపాయములు. ఇదియొక్కటియే నిరపాయము. ఈమార్గము దొరకు టెట్లు? సత్కర్మముల నాచరించి ఫలాభిసంధిరహితుఁడై యుండినఁగాని యీయూహా పొడమదు. సత్కర్మములు పెక్కువిధములు. అందు జపయోగము త్తమోత్తమము. దాని నసుస్థానమున నాశ్రయించిన నదియే యిది తరణోపాయమని యీమార్గమును జూపును. తక్కుంగల మార్గములు వ్యర్థములా యన్నఁగావనవలయు. కాని యవి ద్రావిడ ప్రాణాయామమువంటివి. కాన వానిని మాని యీ మార్గను సులభమని, ద్రవ్యార్జనశ్రమ మక్కఱలేనిదని, యితరసహాయము నపేక్షింపనిదని, ప్రాయశ్చిత్తములు లేనిదని, దేహశ్రమ మన్నింటికంటె దక్కువగనుండునట్లు చేయునదని తలంచుచు నాత్రోవ నాశ్రమింపవలయు.

ఏగుణము ప్రధానమని కనుఁగొనుటకుఁ గొన్నిదృష్టాంతములు తెల్పెను. ఒక్కనియలవాటులంబట్టి వీనితనువున నేగుణము ప్రధానముగా వ్యాపించియున్నదని మనము కనుఁగొనుట కాలక్షణములుతగియున్నవి. దానింగాంచి యాగుణము నెఱుంగవలయును. ఆవల వాని త్రిప్పలకు లోఁబడనట్టి యలవాటు

గలిగియుండవలయును. భక్తి సాంద్రరీతిగా నుండఁగా భగవంతుని విధివిహితముగా నారాధించువాఁడు ముక్తుఁడగును. ఇట్లు లీయధ్యాయమున శ్రీకృష్ణుఁడు గుణత్రయవిభాగము దానినుండి ముక్తిదొరకుమార్గమును దెలిపి యర్జునుని బవిత్రాంతఃకరణుఁ జేసెను. ఈగుణత్రయవిభాగము తెలుపుటవలనఁ గర్మముల నొనరించునపు డేగుణము నాశ్రయించినవృత్తితోఁజేసిన దదనురూపమగుఫలము గలుగుననియుఁ గావున సర్వదా కృష్ణచరణమునందు సత్త్వగుణముగా నుండునట్లు గట్టిప్రయత్నము చేసి తాఁజేసినకర్మమునుభగవదర్థమని సంకల్పింపవలయుననియు నట్టికర్మ మనంతఫలదమై తుదకు భగవత్సాక్షాత్కారమును గల్పింపఁజాలుననియు మనము గ్రహింపవలయును. మఱియు భగవంతుఁడు సాక్షిమాత్రుఁడే యనియుఁ గర్మములే ఫలమునిచ్చుననియు మనము విశ్వసింపవలయును. ఈవిశ్వాసమున వే ఱొకలాభము కలదు. సుఫలముగాని దుష్ఫలముగాని మనకుఁ గలుగునపుడు దానికి మనముచేసినకర్మమే హేతువుగాని యితరులుగాఁగనియు నితరులనుగాని యితరమతములను నితర దేవతలనుగాని నింపించుకొంతయు దుష్కార్యమనియు, నది మనపురోభివృద్ధిని బాడుచేయుననియు మనము చక్కఁగా నెఱుంగవలయు. ఇంతకంటె గొప్పలాభ మేదికలదు? ఇట్టిలాభమును బాడుచేయుప్రయత్నమే మనము నిరంతరము చేయంబూనక మనము తరించునుపాయము వెదకుటుచితము. ఇంకఁ దరువాతిభగవదుపదేశ మెట్టిదో మన మరయుదము.

పదునైదవయధ్యాయము.

పురుషోత్తమప్రాప్తియోగము.

(౧) గుణత్రయవిభాగ యోగము నుపదేశించినపిదప నర్జునుఁ డేమియుఁ బ్రశ్నింపక యూరకుండఁగా నీక నీతనిమ నస్సు నుమటఁబడిన్నది. కర్మసిద్ధాంతము తెలిసికొనినాఁడు. యోగమున నియుక్తుఁడయ్యెను. కర్మఫలకర్మఫలము, జ్ఞాను లజ్ఞానఫలము నాయధీనము లేహేతువుననగునో యట్టి నన్ను భక్తియోగమున సేవించినవారలు నాయనుగ్రహపాత్రులై జ్ఞాన ప్రాప్తమూలమున గుణముల నతిక్రమించి ముక్తినొందుదురు. కావున నిక నీశిష్యునకు నాతత్త్వసార మెఱిఁగింపవలయు. ఇఁకఁ జేయవలసినప్రశ్న మేమని యాలోచించుచు నేమడిగిననేమందు నోయని లజ్జించుచున్న వాఁడు. వేగముగ నాతత్త్వము నెఱిం గించెద. అని యాలోచించి స్వయామేయ తత్తత్త్వసారము నెఱిఁ గించువాఁడై యిట్లు పలికెను. అర్జునా! ఈసంసారవృక్షముమా యామయమునుమా! ఈసంసారవృక్షమునకు బ్రహ్మమే మూలము. (వేరు) దానిక్రింద నొప్పుచుండుమహదహంకారతన్మా త్రాదులు శాఖలవంటివి. వృక్షమును ఆకులు కప్పుకొని కాపాడురీతిని ఆసంసార వృక్షమును గర్మకాండరూపము లగువేదములు ధర్మాధర్మతత్ఫలబోధములగుచు నాచ్ఛాదించి కాపాడును. ఈమహావృక్షము ఆద్యంతములులేని దేవాసిపరం పరను గల్గించునట్టిదైనను నశ్వత్థ మనఁగా తేపుగూడ నుండ నిది (క్షణకాలమున నశించునది) అని వేదములు చెప్పుచున్నవి. అట్టి యీసంసారవృక్షమును మూలసహితముగా నెవ్వఁడెఱుం

పురుషోత్తమప్రాప్తియోగము.

శ్రీభగవానువాచ.— ఊర్ధ్వమూలమధశ్శాఖమశ్వత్థం ప్రాహురవ్య

గునో, యాతఁడు సర్వవేదములయర్థము నెఱింగినవాఁడగును. మూలభూతబ్రహ్మముతో నీసంసారవృక్షతత్త్వము నెఱింగినవాఁడు కర్మకాండరూపసకలవేదసారము నెఱింగినవాఁడగును. (౨) ఆసంసారవృక్షమున కేయనన్యమగు నవయవకల్పనము నింక వినుము. మానవులు మొదలుకొని స్థావరములవఱకుఁ గ్రిందుగాను, మర్త్యలోకము మొదలు సత్యలోకమువఱకును మీఁదుగాను, ఆయాజీవులయొక్క జ్ఞానకర్మఫలములు సత్త్వరజస్తమోగుణములచేత వృద్ధినొంది శబ్దాదివిషయములే పల్లవములుగాఁ గల్గినవగుచు, నాభవమహీరుహమునకు శాఖలుగా వ్యాపించియున్నవి. మఱియు ముందుముందుగా నున్న కర్మములవలనఁ గలుగురాగద్వేషాదులు వాసనలు మూలములరీతిగా (వేరులవలె) ధర్మాధర్మరూపకర్మమునకును గారణములగుచున్నట్లే క్రిందుగను మీఁదుగను మర్త్యలోకమునందంతటను వ్యాపించియున్నవి ఊర్ధ్వాధోలోకములయందేది యనుభవింపఁబడినదో తత్తద్భోగవాసనలచేతఁగాదే కర్మవృక్షమున మర్త్యలోకమును బొందినవారలకుఁ దదనురూపములగు కర్మములయందుఁ బ్రవృత్తికలుగుచున్నది. ఈలోకమునందే కర్మాధికారముకదా. ఇతరలోకములయం దదిలేదు. అక్కారణముచేతనే మర్త్యలోకమని చెప్పఁబడినదని తలంపుము.(౩)కౌంతేయా! ఈసంసారవృక్షస్వరూపమింతగా వినుతించినట్లు ఎవ్వరికిఁగాని సంసారావస్థయందు గానరాదు. అట్లేదీనియంతము మొదలు మధ్యభాగము

యం, ఛందాంసి యస్యపర్ణాని యస్తం వేద స వేదవిత్ .౧.ఆధశ్చోర్ధ్వం చ ప్రసృతా స్తస్యశాఖాగుణప్రవృద్ధా విషయప్రవాళాః, ఆధశ్చ మూలాన్యనుసంతతాని, కర్మానుబంధీని మనుష్యలోకే. ౩. నరూపమస్యేహ తథోపలభ

గూడ నించుకంతయైనఁ గనంబడదు. ఈరీతిగా నంతటను మూల ములుపాఱి పాదుకొనియున్న యీసంసారభూరుహమును దృఢ వైరాగ్యఖడ్గముచేత సబీజముగా నఱికివైవలయును. (ర) పార్థా! ఈసంసారమహీరుహమెల్ల నేపురుషునినుండి కల్గినదో సర్వమున కాదిభూతుఁడగు నాపరమాత్మనే శరణుచొచ్చు చున్నాఁడనని తదితరముల నన్నింటిని విసర్జించి తదేకశరణుఁడై సంసారవృక్షమున కవ్వలనుండు నా పరాత్పరునే వేదాంత వాక్యములమూలమునఁ జక్కఁగా విచారించి తెలియవల యును వాని నెఱింగి తద్భావమునుబొందినవారు మరల సం సారమును జెందరనుట నిశ్చితము. (ళ) ఫల్గునా! అహంకార వివేకములు లేనివారును, సంగదోషమును జయించినవారును, నిరంతరముగాఁ బరమాత్మస్వరూపపరీక్షాలోచనమును జేయు వారును, కామములనెల్ల వదలినవారును, సుఖదుఃఖాదిద్వంద్వ ముల నిర్జించినవారునునై యజ్ఞానమును వదలినసాధువులు పూర్వోక్తమై యపునరావృత్తిక మగునిరుపమానపదమును బొందుదురు. పరిమార్గణపూర్వకముగా భగవత్పదము నొందు వారల కివి యంగాంతరములని యెఱుంగందగు. (ఱ) పూర్వో క్తపరమపదమునే విస్తరించి యింకను దెలిపెదను. పార్థా!

భ్యతే నాంతో న చాదిర్న చ సంప్రతిష్ఠా, అశ్వత్థమేనం సువిరూఢ మూలమసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా. 3. తతః పదం తత్పరిమార్గితవ్యం యస్మిన్ గతా న నివర్తంతి భూయః, తమేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ. ర. నిర్మానమోహాజితసంగ దోషా అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః, ద్వంద్వైర్విముక్తాస్సుఖదుఃఖసంజ్ఞై రచ్ఛంత్యమూఢాః పదమవ్యయం తత్. ళ. న తద్భాసయతే సూర్యో న

స్వయంప్రకాశతేజోరూపమగు నెట్టిపదమును సూర్యచంద్రాగ్నులుకూడ బ్రకాశింపజేయఁజాలరో మఱియు దేనిని బొందిన వారికిఁ బునరావృత్తి లేదో అట్టిదియే నాపరమపదమగును. (౭) సంసారమునందు భోక్తయని కర్తయని ప్రసిద్ధినొందిన సనాతనుఁడగుజీవుఁడు ఘటాకాశము మహాకాశముగాఁదోఁచు చందమున ట్లుపాధివశంబునఁ బరమాత్మనగునాయంశముగాఁ దోఁచుచున్న వాఁడు. అట్లు వాస్తవముగ నాలోచింప నాకంఠ నభిన్నుఁడైనను, ఆయవిద్యాకృతోపాధిచేతనే మనస్సుతోడ, నింద్రియనులతోడను సంబంధించియుండుటవలన సంసారము నొంది యీయింద్రియముల నాకర్షించుచున్నాఁడు. సుషుప్తి ప్రళయములయందు నాయంశములగుటవలన సర్వజీవులకు నాయందు లయము గలుగుటచే మత్పదప్రాప్తికలుగుట వాస్తవము.వినవిద్యాసమావృతుఁడై యనుశయసహితుఁడైనవానికి సప్రకృతికుఁడనగునాయందు లయమగుంగాని శుద్ధునియందు లయము లేదనియెఱుంగుము.అందువలనమఱియుసంసారమునకు నిర్గమించునవిద్వాంసుఁడు ప్రకృతియందు బీజమ్మైయుండు స్వోపాధిభూతములగునింద్రియముల నాకర్షించుచున్నాఁడు. విద్వాంసుఁడన్నఁ శుద్ధస్వరూపమునొందుటవలనఁ బునరావృత్తి యతనికి లేదని యెఱుంగుము. (౮) దేహాదిసంఘాతమునకుఁ బ్రభువగుజీవుఁ డెప్పుడుతనువును వదలిపోవుచున్నాఁడో యప్పుడు మనస్సుతో నాఱుగునింద్రియముల నాకర్షించుచున్నాఁడు. ఎప్పుడు వేఱొకతనువును బొందుచున్నాఁడో

శశాంకో న పావకః, యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ. ౬. మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః, మనష్షష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి. ౭. శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రా-

యప్పుడు వాయువు పుష్పాదులనుండి గంధములను సంగ్ర హించునట్లు ఆమనస్సుతో నాఱగు నాయింద్రియములను దీసి కొనిపోవుచున్నాఁడు. ఆకర్షించి యేమిచేయు ననుసందేహము తోలఁగుట కీవిషయమును దెల్పితిని యెఱుంగుము (౯)పార్థా! శ్రోత్రాదులగునింద్రియములను వీనిలోపల నొకొక్కదానితోఁ గలిసినమనస్సు నధిష్ఠించి దేహమునం దీజీవుఁడు శబ్దాది విషయముల నేవించుచున్నాఁడు (౧౦)ఇట్లు దేహమును వదలి పోవునప్పుడుగాని వెండియు దేహము నొందియున్నప్పుడుగాని శబ్దాదుల ననుభవించునప్పుడుగాని సుఖదుఃఖమోహాముల నొం దునప్పుడుగాని యీయాత్మ తమస్వరూపమే కావునఁ దేటతెల్లముగా నెఱుంగదగినవాఁడై యున్నను విషయభోగవశత్వ మున బహువిధములుగా మూఢులుగా నుండువారు దీని నెఱుంగకున్నారు. ఇది విచారకరము. వివేకదృష్టిగలవారుమా త్రమే యెఱుంగఁగలరు. కార్యకరణవ్రాతముననుండి వివేచించి యిట్టియాత్మ నెల్లవార లేకారణమున నెఱుంగఁజాలరని సంశ యింతువేని అందుల కిదియే సమాధానము. (౧౧) సమాహిత చిత్తముగలిగి శ్రవణాదికముచేయువారుమాత్రమే తమ బుద్ధి యందున్న యీయాత్మనీతఁడే నేనని స్వస్వరూపంబునఁజెఱుంగఁ గల్గుదురు. తమస్సుచేత నింద్రియనిగ్రహముచేతను జిత్తసంస్కా రమునొందని యవివేకులు శ్రవణాదికమును జేసిననుగూడ నీ

మతీశ్వరః, గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్. ౮. శ్రోత్రం చక్షుస్స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ, అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే. ౯. ఉత్క్రామంతం స్థితం వాపి భుంజానం వా గుణాన్వితం, విమూఢా నానుపశ్యంతి పశ్యంతి జ్ఞానచక్షుషః. ౧౦. యతంతో

యాత్మ నెఱుంగఁజాలరు. (౧౨)సూర్యచంద్రాగ్నులయందుండు నే తేజస్సుసమస్తలోకములఁబ్రకాశింపఁజేయుచున్నదో ఆ తేజస్సు నాదని తెలియుము. అనఁగా సూర్యచంద్రాగ్నులయందుఁగల యేతైజస్యజ్యోతి లోకముఁ బ్రకాశింపఁజేయుచున్నదో యట్టి తైజస్యజ్యోతి నాదని యెఱుంగుము. (౧౩) అర్జునా! నేను భూమిని ప్రవేశించి యందలిస్థావరజంగమభూతముల నన్నిటిని నాబలముచేత నిలువరించుచున్నాఁడను. నేనే రసాత్మకుఁడ గుచంద్రుఁడనై యోషధులనన్నింటిని బుష్టినొందించుచున్నాఁ డను (౧౪) ప్రాణులజఠరమునందు వైశ్వానరవహ్నిరూపుఁడనై నేనే ప్రాణుల దేహమును ప్రవేశించి ప్రాణాపానవాయు వులతోఁగూడి భక్ష్యభోజ్యలేహ్యచోష్యరూపచతుర్విధాన్న మును బక్వముచేయుచున్నాఁడను. (౧౫) శిష్యుఁడా! నేను సర్వప్రాణులబుద్ధియందాత్మనై యున్నాఁడను.ఆత్మనగునావలననే సర్వప్రాణులకును బూర్వజన్మకర్మానుసారముగాఁ బుణ్యకర్ములకు స్మృతిని జ్ఞానమును, బాపకర్మముల నాచరించినవారలకు నాస్మృతిజ్ఞాననాశమును గలుగుచుండును. వేదములన్నింటిచే తను నెఱుంగవలసినపరమాత్మను నేనే. లోకమున వేదాంతా

యోగినశ్చైనం పశ్యంత్యాత్మన్యవస్థితం, యతంతోఽప్యకృతాత్మానో నైనం పశ్యంత్యచేతసః. ౧౧. యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలం, యచ్చంద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకం. ౧౨. గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా, పుష్ణామి చౌషధీస్సర్వాస్సోమో భూత్వా రసాత్మకః. ౧౩. అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః, ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం. ౧౪. సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తస్స్మృతిర్జ్ఞానమపోహనం చ. వేదైశ్చ సర్వైర

ర్థసంప్రదాయమునకుఁ బ్రవర్తకుఁడగువాఁడను నేనే. వేదార్థమెల్ల నెఱింగినవాఁడను నేనే యని తెలిసికొనుము (౧౬) పార్థ! ఇపుడు నారాయణాఖ్యపరమాత్మయే క్షరాక్షరోపాధులచేఁ బ్రవిభక్తుండని నిర్ధారణమొనర్చి నిరుపాధికుఁడై కేవలుఁడనంబడునాత్మస్వరూపమును నిరూపించుచున్నాఁడను. చక్కఁగా వినుము. సంసారమున క్షరుఁడని, యక్షరుఁడని, యిర్వురు పురుషులు గలరు. వారిలో సర్వకార్యరాశి క్షరుఁ డనంబడు. సర్వసంసారబీజమైన భగవంతుని మాయాశక్తియే యక్షరుం డనఁబడునని తెలిసికొమ్ము (౧౭) అర్జునా! ఈక్షరాక్షరపురుషుల కంటె నుత్తముఁడగు పురుషుఁడు క్షరాక్షరముల యుపాధిదోషమునంటక వీరికంటె మిక్కిలి విలక్షణుఁడై యున్నాఁడు. అవిద్యాకల్పితులగు దేహాద్యాత్మలకంటెఁ బరముఁడగు నాత్మకావున వానిని బరమాత్మయని వేదాంతములు (ఉపనిషత్తులు) చెప్పుచున్నవి. ఆపరమాత్మయే తనచైతన్యబలశక్తిచేత బ్రపంచమునంతయు వ్యాపించి తనవ్యాప్తిచేతనే సర్వమును భరించుచున్నాఁడు. అతనినే యవ్యయుండనియు నీశ్వరుఁడగు నారాయణమూర్తి యనియుఁ జెప్పుదురు. (౧౮) అశ్వత్థ మనుపేరుగల సంసారమాయావృక్షరూపముగల క్షరపురుషు నతిక్రమించి నే నాసంసారవృక్షమునకుఁ బీజభూతమగు నజ్ఞానమగు నక్షరపురుషునికంటె నుత్కృష్టుఁడనై యున్న వాఁడను. కాఁబట్టి

రహమేవ వేద్యో వేదాంతకృద్వేదవిదేవ చాహం. ౧౫. ద్వావిమౌ పురుషౌ లోకేక్షరశ్చాక్షర ఏవ చ, క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ౧౬. ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః, యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః. ౧౭. యస్మాత్క్షరమతీతోఽహమక్షరాదపి

ప్రసంగమునందును శ్రుతియందును పురుషోత్తముఁడనునామము నాకుఁ బ్రసిద్ధమైయున్నది. (౧౯) భారతా! పూర్వము తెలిపినట్లు సర్వాత్మత్వము లోనగువిశేషణములతోఁగూడిన యీశ్వరుని నన్ను, ఇపుడు తెల్పినట్లు క్షరాక్షరాతీతత్వమునఁ బురుషోత్తముఁడని ప్రసిద్ధుఁడైనవానిని విమోహుఁడై యేపురుషుఁడు "ఇతఁడే నేను" నని తెలిసికొనుచున్నాఁడో యాతఁడు సర్వాత్మబుద్ధిగలవాఁడగుచు సర్వవేత్త కాఁబట్టి సర్వజ్ఞుఁడే యగును. సర్వాత్ముఁడనై వెలయు నాయందే నిలిచినచిత్తము గలవాఁడగుచు సర్వభూతములయందున్న నన్నే పొందుచున్నవాఁడు. (౨౦) ఈయుపదేశ మెట్టిదో చెప్పెదను వినుము. నిష్పాపుఁడవగు నోయర్జునా! గీతాశాస్త్రము నర్థమును సర్వవేదార్థమును సంగ్రహముచేసి పరమరహస్యమైన యీశాస్త్రమును నీకుఁ జెప్పితిని. నాయుపదేశించినరీతిగా దీని నెఱిఁగిన వాఁడు జ్ఞానియై కృతార్థుఁడగును. వాని కిఁక గర్తవ్యమేమియు నుండదు.

ఇది పురుషోత్తమప్రాప్తియోగము.

జిజ్ఞాసువులగు నోమహానీయులారా! పురుషోత్తమప్రాప్తియోగమను నీగీతాధ్యాయమును బఠించితిరి. పేరును బట్టియే దీనియుపయోగము తెలియవచ్చుచున్నది. కర్మయోగ

చోత్తమః, అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః. ౧౮. యో మామేవ మసమ్మూఢో జానాతి పురుషోత్తమం, స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత. ౧౯. ఇతి గుహ్యతమం శాస్త్రమిదముక్తం మయానఘ, ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత. ౨౦.

ఇతి పురుషోత్తమప్రాప్తియోగః.

మున కిది ఫలము. కర్మయోగానుష్ఠానమునఁ జిత్తము పరిశుద్ధ ముకాఁగా నాపావనత్వమునకు యోగము ప్రధానాంగము కాఁగా దానికిఁ బ్రతిఫలముము క్తియే యను టెల్లరకు స్పష్టమే. కావునసే భగవంతుఁడు ముక్తినిబొందుమార్గము తెలుపుటకే యీయధ్యాయగతవిషయము నుపదేశించెను. ఇంతేదనుక నుపదేశించినవిషయముల కన్నింటికి నిదియే ఫలమని మన మెఱుంగవలయును. ఎన్నికర్మముల నాచరించినను, ఎన్నివిధ ముల భగవంతు నారాధించినను ఎన్నియోగముల నభ్యసించి నను దుదకుఁ గాఁగలఫలము ముక్తియే. కావున నర్జునుకు నీవిషయము తెలిపెను. ముందు మహాసంగ్రామము కాఁబోవు చుండఁగాఁ దదనురూపమగు విషయజాతము నుపదేశింపక ముక్తి యేల యుపదేశించెనని ప్రశ్నింప నవకాశము కలదు. కర్తృత్వము తనకు లేదని యర్జునుఁ డెఱుంగవలయును. దాన నహంకారము మానును. గమ్యస్థానమన నేది? అను నాలోచనము కలుగును. అది నివర్తించినఁగాని కార్యము సాగింప వలనుపడదు. గమ్యస్థానము నేనే యని శ్రీహరి తెలుపఁబూను చొంతయు సమంజసముగా నున్నదనక తప్పదు. దీనిచేత సకల కార్యములకుఁ దన్నే యాశ్రయింపవలయునని యర్జునుఁ డెఱుంగవలయు ననుకొనుచేతనే కావలసినవిషయముల నెల్లం దెలిపెను. కాఁబట్టి దీనిచేతఁ బ్రకృతకార్యమునకుఁ బ్రతి బంధమేదియు రాఁబోదు. పురుషోత్తమప్రాప్తి యనఁగా మోక్షము. అదియే యెల్లరకు నెన్నిజన్మములకేని ప్రాప్యము. అది యొకతావు కాదు. అందొకసింహాసనము లేదు. వానిపై నెవ్వరు కూరుచుండియుండరు. ఆచోటు ద్వీపమున లేదు. ఈమోక్షార్థి.

యెచ్చటికిఁబోయి యాఫలము నొందవలయుననన్న యెడల సమాధానము రాదు. ఏల? "ఎచ్చటికిఁ బోయి" యన్నమాట కర్థము లేదు. ఒక్కచోటని నిర్ధారణముచేయఁగానే యదిక్షేత్రమను వాదమునకు బదులులేదు. ఒక్కస్థలమన్న యెడల నది నశ్యముగాక తప్పదు. ఏవస్తువుకాని నశింపని దేలోకమునను లేదు. కావున నది యెట్టిదన్న ప్రశ్నము రావలసినదేకదా. భగవంతుఁడనఁగా వైకుంఠముననో కైలాసముననో సత్యలోకముననో యుండువాఁడని చెప్ప నవకాశము లేదు. సర్వవ్యాపకుఁడన్న నామ మాతని కప్పుడు చెల్లదు. ఆచోటు స్థిరమన్న యెడల వస్తు నిర్దేశము చేసినట్లగును. పదార్థములయం దొక్కటి స్థిరమన్న వాదమసంగతము. సర్వాంతర్యామి యగుభగవంతుఁ డొక్కఁడే స్థిరమన్న వాదమే సద్వాదమని యెల్ల రంగీకరించిరి. శ్రుతులదియే తెలుపంబూనినవి. సకల పురాణములు దానినే నిర్దేశించెను. కావున వైకుంఠాదిలోకములలో నొక్కతావు ముక్తిస్థానమని నిర్వచించుట కేవలాజ్ఞానము.

"ఆబ్రహ్మభువనాల్లోకాఃపునరావృత్తినోఽర్జున,
మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మ న విద్యతే."

యని యింతకుముందే శ్రీహరి తెల్పెనుగదా ఒక్కనిర్దిష్టస్థలము శాశ్వతము కానేరదు. ఆవిషయమే యీయుపదేశమునఁ గన్పట్టెడిని. దానినెఱుఁగఁగోరి తత్సారము నించుక చర్చింతము.

సంసారమునుండి విరక్తుఁడైవ్వఁడగునో వానికేభగవత్తత్త్వజ్ఞానమునం దధికార ముండును. కాని వేఱొకకారణమునఁ గానేరదు. కావున నింతకుముం దుపదేశించినట్టి పరమేశ్వరాధీనప్రకృతిపురుషసంయోగకార్యమగుసంసారమును వృక్షరూ

పమునఁ గల్పించి వై రాగ్యమును దెలిపి యీవృక్షమును వర్ణించి దానిని ఛేదించువిధము దెలిపెను. సముద్రాదిరూపములసంసారమును వర్ణింపక వృక్షరూపమున నేల వర్ణించెనని కొందఱు ప్రశ్నింతురు. ఇట్టిప్రశ్నముల కనవస్థాదోషము సంభవించును. కాన వర్ణించినదానిని బరిశీలింతము. ప్రస్తుతమగు గుణాతీతత్వమునకు వైరాగ్య ముపాయమగును. కాన ఊర్ధ్వమనఁగాఁ బరబ్రహ్మము ఏల?అది సరోత్కృష్టము. ఎందుల కనఁగా నా పరబ్రహ్మము స్వప్రకాశపరమానందముగదా! అదియే మాయ చేత నీసంసారభూరుహమునకు మూలము. అధశ్శబ్దస్వారస్యముచేత నిటీవలివారలు కార్యోపాధులునగు హిరణ్యగర్భాదులు గ్రహింపఁబడుదురు. వారు నానాదిక్కుల వ్యాపించి యీవృక్షమునకు శాఖలవలె నున్నారు. కాఁబట్టి యాతరువధ శ్శాఖ మయ్యెను. అశ్వత్థము. అతి శీఘ్రముగా నశించునది. ఎల్లి యే నుండునదికాదు. కావున నశ్వత్థ మనువేరు పెట్టఁబడినది. ఇట్టిదాని నవ్యయమని యేల చెప్పుదురు? అన్న నది యాద్యంత ములులేని దేహాదిపరంపరకు నాశ్రయము. ఆత్మజ్ఞానములేక నశింపనిది. అట్టులగుట నవ్యయమనియు నంతము లేనిదనియు శ్రుతిస్మృత్యాదులు ఘోషించుచున్నవి. ఇట్టి దీనిస్వరూపము నెఱింగినవాఁ డెవ్వఁడే నుండిన నాతఁడే వేదవిదుఁ డగును. ఇతరులు కారని యెఱుంగఁదగును.

ఇట్టి రూఢమూలమగు సంసారవృక్షమును వదలిపోవుట కొక్కటియే యుపాయము కలదు. దీనిని ఛేదించియే పోవల యును. కల్పితవృక్షమును ఛేదించు టెట్లు? అసంగ మనునదియే యొకశస్త్రము. శస్త్రసహాయమున వృక్షచ్ఛేదనము చేయుచంద

మున నసంగమనఁగా దానియం చాసక్తి లేకుండుట. కాఁబట్టి యసంగశస్త్రమున దీని బాధలంటకుండఁ దప్పించుకొనవలయు. అనఁగా నిస్సంగుఁడు కావలయు. ఎల్లఁరఁజేర్చుకొని వారిచే మర్యాదలందుచు వారిని దరింపఁజేయఁబూనినట్లు నటించుచు నింకను సంగమును బెంచుకొని తా నందులో మునిఁగి నశింపక నిస్సంగుఁడు కావలయును. తనను దరింపఁజేసికొనలేనివాఁడితరులఁ దరింపఁ జేయుననుట పరిహాసాస్పదము. ఏకాంతవాసమును గోరవలయు. అది లభించినఁగాని సంసారబాధలు తొలంగవనుట రాజమార్గము. ఏశంకలు లేవు. ఎవ్వఁడు సంగవర్జితుఁడు కాఁడో వాఁడు సంసారియే యగును కాని సంసారవిముక్తుఁడు కాఁజాలఁడు. అట్టివారు శుకాదులు కారా యన్న నగుదురు కాని వారు నిస్సంగులై యుండి పరిపక్వజీవులను దరింపఁజేయు పొంచి నాసమయమునఁ బొడచూపి వారి కామార్థమును దెలిపి పోవుదురు. వారినే కూడి వ్రేలాడుచుండరు.

అర్చావతారము లనేకములు గలవు. వాని నన్నింటిని బూజించిన ముక్తి రాదాయని ప్రశ్నింపరాదు. వానింబూజించినఁగాని దృఢభక్తి కుదురదు. ఆరూపము హృదయగమ్యము కావలయును. దారు పాషాణమయముగా నుండ నర్చించుట ప్రథమసోపానము. సర్వవ్యాపకత్వ మాపరతత్త్వముదగుట సర్వప్రాణియం దారూపమే పొడకట్టవలయు. ఆస్థితియందు భేదబుద్ధి నశించును ఏకత్వమే దృఢమగును. అట్టి దృఢవిశ్వాసములవారలకు నసంగత్వ మలవడుట శ్రమముకాదు. అతి సులభము. వారికిఁ బరమపదము లభించుట యనఁగా దన్మయత్వము నొందుట యచ్చెరువు కాదు. ముక్తిస్థానమును వర్ణించిన

భాగము సుంత పరికించిన నాచోట్టిట్టదని స్పష్టమగును. సూర్య శశాంకులు హుతవహుఁడు ప్రకాశింపఁజేయఁజాలనిస్థానమేదో యట్టి నిరుపమానస్థానము నాది. అనికదా భగవన్ముక్తి. అనఁగా సారమేమి? నిరుపమానతేజస్సు నాస్వరూపమని కాదా. అది యొకస్థానము కాదని యింతకంటె వేఱుగఁ జెప్పవలయునా? సూర్యునియందుఁ దుహినదీధితియందుఁ గలతేజస్సు నాదని భగవంతుఁడు బోధించెను. దీనిభావమేమి? తేజోధాముఁడను నేనని నాతేజస్సులేనితావు ప్రకాశింపదనియుఁ గాదా. ముక్తి యనఁగాఁ దన్మయత్వ మొందుటయే కాని యొకద్వీపమున నొక యారామమున నొకసరస్తటమున నొకసౌధమున నొకరత్న సింహాసనమున నెన్ని యోచేతులు గలపురుషునికడఁ జేతులు జోడించుకొని యుండుట కాదు. అట్టిస్థితి ముక్తి యనఁబడునని వచింప నించుకంతయు నవకాశము లేదు.

మఱియుఁ నేను భూమియందు వ్యాపించి సర్వభూతముల ధరించుచున్నాఁడను. చంద్రుఁడనై సర్వౌషధులఁ బోషించుచున్నాఁడనని శ్రీకృష్ణుఁడు వచించెను. సర్వము మన్మయమనుట కింకేయుదాహరణములు కావలయును? కావున నోమహాశయులారా సర్వవ్యాపకుని నిరంజనుని బరాత్పరుని నిశ్చలభక్తి సేవించిన ముక్తిగలుగునని యీయుపదేశసారము కావున స్వల్పవిషయములలో భేదములఁ బాటింపక భగవత్సేవచేయుటయే పరమపురుషార్థము. సర్వదేవతాస్వరూపుని సర్వతేజోమయుని భగవంతుని మదిని ధ్యానించి తద్వ్యతిరిక్తము ప్రపంచమున నించుకంతయు లేదని విశ్వసించి నిరంతరయోగాభ్యాసబలమున సర్వప్రాణులయందుండు నేకరూపమును గనుఁగొనఁ

బ్రయత్నింపవలయును. శివవిష్ణ్వాదిరూపభేదములంబట్టుకొని కలహించుచుఁ దమపురుషార్థమును బోఁగొట్టుకొనక తమకుఁ దరణోపాయ మేదని యాలోచించుకొని సాధుసమ్మతమార్గమునుసరింపవలయును. సంసారసంగవర్జితుఁడు కానిచో ముక్తి దొరకదు. కావున నట్టియభ్యాసమున నిరతులము కావలయును. ఇంకఁ దరువాతివిషయమును బఠింతము.

పదునాఱవయధ్యాయము.

దైవాసురసంపద్విభాగయోగము.

(౧) అర్జునా! సర్వప్రాణులప్రకృతులు దైవియు నాసురియు రాక్షసియు నని మూఁడువిధములుగా నుండునని యీవఱకే చెప్పియుంటినిగదా. ఆవిషయమునే విస్తరించి తెలిపెదను. సంసారముక్తికొఱకు దైవప్రకృతి యుపకరించును. సంసారనిబంధనార్థము ఆసురియు రాక్షసియు నుపయోగించును. కావున దైవప్రకృతి యెట్లు సంపాదింపవలయునో. తక్కిన యాసురీరాక్షసీప్రకృతుల నెట్లు పరిత్యజింపవలయునో యనువిషయములు తెలియందగినవి కావున వానిం దెలిపెదను. అవహితుఁడవు. కమ్మని శ్రీభగవంతుఁడిట్లు బోధించెను. ఏవిషయమునందు నేకాలమునందును భయము లేకుండుటయు నంతఃకరణము వ్యవహారములయందును బరవంచనామాయానృతాదులయందును విముఖమై పరిశుద్ధముగా నుండునట్లుచేయుటయు, శాస్త్రమునుండియు నాచార్యులనుం

దైవాసురసంపద్విభాగయోగః.

శ్రీభగవానువాచ.—అభయం సత్త్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః,

డియు నాత్మాదిపదార్థముల నెఱుంగుటయుఁ దానెఱింగినవాని నింద్రియాదుల నుపసంహరించి యేకాగ్రతచేఁ దనకు సమంజసముగాఁ దెలియునట్లుచేసికొనుటయు, నీజ్ఞానయోగముల రెండింటియందును నిష్ఠగలవాఁడగుటయు దైవప్రకృతియని యెఱుంగవలయును. ఈప్రకృతియే సాత్త్వికమని పెద్దలచే వ్యవహరింపఁబడుచున్నది. ఈప్రకృతిగలిగియుండుటయు శక్తికనురూపము నార్తులకు నన్నాదులొసంగుటయు నింద్రియనిగ్రహము, శ్రౌతస్మార్తరూపమగు నగ్నిహోత్రదేవయజ్ఞాదికము, వేదపాఠము, తపస్సు, ఋజుత్వము అనఁగాఁ దనయందు విశ్వాసము నునిచినవారలకుఁ దానెఱింగినయర్థమును దాఁపక తెలుపుట యని భావము. ఈయవి దైవప్రకృతిగుణములు. (౨) ప్రాణులఁ బీడింపకయుండుటయు, నప్రియము ననృతమును వదలి విషయమును దెలుపుటయు, నితరులు నిందించినపుడుగాని దండించినపుడుగాని తనకుఁ గల్గినక్రోధము నుపశమించునట్లు చేయుటయు, సంసారాసక్తి లేకుండుటయు, నంతఃకరణనిగ్రహము, నితరులలోపములను దెలుపకయుండుటయు, సకలభూతదయయు, విషయసన్నిధానమున నింద్రియములు వికారము నొందకుండఁ జేయుటయు, మృదుత్వము, లజ్జయుఁ బ్రయోజనములేనితఱి వాక్కులోనగువాని వ్యాపారము లేకుండ నియమించుట యనునివియు దైవప్రకృతు లనంబడును. (3) ప్రాగల్భ్యము, ఓర్పు, దేహముగాని యింద్రియములు

దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్. ౧. అహింసా సత్యమక్రోధస్త్యాగశ్శాంతిరపైశునం, దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్. ౨. తేజః క్షమా ధృతిశ్శౌచమద్రోహో నాతిమానితా, భవంతి సంపదం దైవీమభిజాతస్య భారత. 3. దంభో దర్పోఽతిమానశ్చ క్రోధః

గాని యలసినప్పుడు దానిని వొలఁగించునంతఃకరణవృత్తివిశేషము, బాహ్యాభ్యంతరశౌచము, పరులను హింసించునిచ్ఛయే లేకుండుట తానే యతిపూజ్యుఁడ ననుదురభిమానము పూనకయుండుట యనునీగుణములు దైవసంపద నుద్దేశించి జన్మించినవానికి గలుగుచున్నవి. (౪) పార్థా! ఆసురసంపదతోఁ జన్మించినవానికి డంభము, మదము, అతిమానము, క్రోధము, పరుషవచనము, అజ్ఞానము ననునీగుణములు కలుగుచున్నవి. (౫) పాండునందనా! పూర్వోక్తసంపదలయందు దైవసంపద సంసారబంధమునుండి, మోక్షమునొందుటకు సాధనమగును. ఆసురసంపద సంసారబంధమునందే మెలఁగునట్లుచేయును. కావున శోకమునొందకుము. నీవలయందు వేమోసీపుద్దైవసంపదతో జన్మించినవాఁడవు (౬) పార్థా! ఈసంసారమునందు దైవమనియు నాసురమనియు భూతసృష్టిద్వివిధముగానున్నది. అందు దైవసంపదను విశేషించి నీకునుపదేశించితిని. ఇంక నాసురమును విపులముగా దెలిపెద. వినుము. (౭) పురుషార్థసాధనమునందు శాస్త్రవిహితప్రవృత్తినిగాని, యనర్థహేతువునుండి శాస్త్రనిషిద్ధమగు నివృత్తినిగాని యాసురు లెఱుంగరు. అంతియగాక వారియందు శుచిత్వముగాని యాచారముగాని లేవని యెఱుంగుము. (౮) కౌంతేయా! ఆసురజనులు మనమేలాగు అసత్యప్రాయులమో

పారుష్యమేవచ, అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపదమాసురీం. ౪. దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా, మాశుచస్సంపదం దైవీమభిజాతోఽసి పాండవ. ౫ ద్వౌభూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ, దైవోవిస్తరశః ప్రోక్త ఆసురం పార్థమే శృణు. ౬. ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః, న శౌచం నాపి నాచారో న సత్యం తేషు విద్యతే. ౭. అసత్యమప్రతిష్ఠంతే జగదాహురనీశ్వరం, అపరస్పరసంభూతం

అట్లే జగత్తుకూడ నసత్యమే యనియు దానికి ధర్మాధర్మము లాధారములు కావనియు, నాధర్మాధర్మముల మూలమున శాసించునీశ్వరుఁడే యీలోకమునకు లేఁడనియుఁ బలుకుచున్న వారు. మఱియుఁ గామప్రయుక్తులగు స్త్రీపురుషుల యన్యోన్యానుయోగమువలన జగంబంతయుఁబుట్టినది. కాఁబట్టి ప్రాణుల కామమే ప్రపంచమునకుఁ గారణముకాని ధర్మాధర్మరూపమగు నదృష్టకారణము నేలోకమటలేదనియుఁ జెప్పుచున్న వారు. పార్థ! వేదప్రతిపాదిత ధర్మములయందు నాసురజనులు ప్రవృత్తినివృత్తుల నెఱుఁగుఁగరు? ధర్మాధర్మముల నంగీకరింపనిచోఁ బ్రపంచమునకు సుఖదుఃఖాదికావస్థయే హేతువునుండి కలుగుచున్నది? వా రెట్లు శౌచాచారాదివిషయమగు నీశ్వరాజ్ఞను మీఱుదురు? ఈశ్వరుఁడు కలఁడని యంగీకరింపనియెడల దేని వలన జగత్తు కలుగును? అను నీప్రశ్నములకు నీమనస్సాస్పదమొసంగునేమో యని యూహించియే యీవిషయము నుపదేశించితిని యెఱుంగుము. (౯) పాండునందనా! ఈచెప్పిన నాస్తికమతము నాశ్రయించి పరలోకసాధనమునుండి భ్రష్టులై విషయములయందే నిరతులై యుండుటవలన నల్పబుద్ధులై హింసయే స్వభావముగలిగి లోకమునకు శత్రువులై లోకనాశముకొఱకు రాసురులు పుట్టుదురు. (౧౦) పార్థా! ఆసురులు ఎట్టి ప్రయత్నములచేతను బూరింప శక్యముగాని కామము నాశ్రయించి దంభము మానము మదము గలవారలై యజ్ఞానమువలన నమంగళకర్మనులగు నిశ్చయములకులోనై యపరి

కిమన్యత్కామహైతుకం. ౮. ఏతాం దృష్టిమవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః, ప్రభవంత్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః. ౯. కామ

శుద్ధవ్రతములు చేయుచు లోకమునఁ బ్రవర్తింతురని యెఱుఁగుము. (౧౧) అంతియగాక వారు మృతివఱకు నింతయని చెప్పనలవిగాని చింతను వహించియుందురు. విషయోపభోగమే పరమపురుషార్థమనియు, దానికన్నను వేఱుపురుషార్థము లేదని నిశ్చయించు కొన్నవారని తెలియందగును.(౧౨) పార్థా! దుష్పారములగు నాశాపాశములచే బంధింపఁబడి వానిచే నానావిధములగు విషయములచే నాకర్షింపఁబడుచుఁ గామక్రోధములనే ప్రధానములనుగా నాశ్రయించి విషయోపభోగనిమిత్తమై పరద్రవ్యాపహరణము లోనగు పాపకృత్యములచే నర్థములను జేర్చుచున్నారు. (౧౩) అర్జునా! ఈయర్థమిప్పుడే నాకులభించినది. ఇఁక దీనిని గూడ వాంఛపూర్తియగునట్లు పొందఁగలను. నాయొద్ద నింతద్రవ్య మిప్పుడున్నది. ఇంకమీఁదనింతద్రవ్యను చేరఁగలదు. అంతట మిగుల ధనవంతుఁడ నేనగుదును. అని యిట్లాసురులు తలంచుచుందురని నిశ్చయింపుము. (౧౪) అంతియగాదు. బలశాలియగు నీపగవానిం జంపితిని. ఇంక నల్వులగు వైరులఁ జెండాడెదను. నాకు సమానుఁ డింకనుండఁడు. ప్రభువును నేనే. క్రీడినేనే భోగిని. నేనే పుత్రపౌత్రాదిసంపన్నుఁడను. నేను సామాన్యమానవుఁడనుగాను. బలశాలిని

మాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః, మోహాద్గృహీత్వా సద్గ్రాహాన్ ప్రవర్తంతేఽశుచివ్రతాః. ౧౦. చింతామపరిమేయాం చ ప్రళయాంతాముపాశ్రితాః, కామోపభోగపరమా ఏతావదితి నిశ్చితాః. ౧౧. ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః, ఈహంతే కామభోగార్థ మన్యాయేనార్థసంచయాన్. ౧౨. ఇదమద్యమయాలబ్ధమిదం ప్రాప్స్యే మనోరథమ్, ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనం. ౧౩. అసౌ మయా హత

సుఖవంతుఁడను నేనే యగుదును. ఇతరులెల్ల భూమికి భార
మువంటివారే (నిరర్థకులు). అని యీరీతిగా నాసురు లూహిం
తురు. (౧౫) ధనవంతుఁడను, సత్కులప్రసూతుఁడను నేనే.
నాతోసమానుఁడని చెప్పఁదగిన వాఁడెవ్వఁడులేఁడు. యజ్ఞ
ముల నొనరించి యందఱికంటె నధికుఁడనను ప్రఖ్యాతిఁగాంచె
దను. అపాత్రములకు దానముచేసెదను. మహానందమునొందు
దును. అని యిట్లాసురు లజ్ఞానముచేత నానావిధములుగా
మోహమునొంది యూహించుచునే యుందురు, (౧౬) విజ
యా! ఈరీతిగా ననేకదుష్టసంకల్పములు గలిగి నానావిధము
లుగా భ్రాంతులగుచు మోహబంధవశంగతులై విషయ
భోగ మాత్రాసక్తులై యాయసురులు
తుట్టతుదకు హేయమైన వైతరిణ్యాదినరకమునఁ బడుదురు.
(౧౭) అంతియగాక వారు తమరే గుణవంతులమని పొగడు
కొనుదురు. అడఁకువలేక గర్వించిమిట్టి పడుదురు. దంభార్థము
శాస్త్రోక్తప్రకారమును లెక్కపెట్టక వేరునకు మాత్ర మాశపడి
యాగములొనరించి యజ్ఞములుచేసినవారను ఖ్యాతినొందఁ
గోరుదురు. (౧౮) ధనంజయా! ఆయాసురు లహంకారమును,
బలదర్పములను, గామక్రోధముల నాశ్రయించి తమదేహము

శత్రుర్హనిష్యేఽ చాపరానపి, ఈశ్వరోఽహ మహం భోగీ సిద్ధోఽహం బల
వాన్ సుఖీ. ౧౪. ఆఢ్యోఽభిజనవా నస్మి కోఽన్యోస్తి సదృశోమయా, యక్ష్యే
దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః. ౧౫. అనేకచిత్తవిభ్రాంతా
మోహజాలసమావృతాః. ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ.
౧౬. ఆత్మసంభావితా స్తబ్ధా ధనమానమదాన్వితాః, యజంతే నామయజ్ఞైస్తే
దంభే నావిధిపూర్వకం. ౧౭. అహంకారం బలం దర్పం కామం క్రోధంచ

లందును బరదేహములందును దద్బుద్ధి కర్మసాక్షినై యున్న నాయందు మదాజ్ఞాతిక్రమణముచేసి ద్వేషించి సాధువుల గుణములవిషయమున నసూయగలవారలగుదురు (౧౯) ఈరీతిగా సన్మార్గద్వేషులు సాధువిరోధులు నగుటయేకాక నన్ను ను ద్వేషించుచుఁ గ్రూరులైయధర్మాసక్తులై సర్వకాల మశుభకర్మముల నాచరించు, నీచులగు నాయాసురులను నేను ఘోరతరనరకములయందుఁ బడఁద్రోసి యంతఁ గ్రూరకర్మములనే యొనరించుచుండు సింహవ్యాఘ్రాదిజంతుయోనులం బుట్టునట్లుచేయుదును. (౨౦) కౌంతేయా! ఆరీతిగావారు ప్రతిజన్మమునందు నాసురయోనియందే జన్మించుచు మూర్ఖులై నన్నుఁబొందుటకు సాధనంబగు సన్మార్గమును గూడ నది నాచేతనే శాసింపఁబడుటంజేసి దానిం బొందఁజాలక యంతకంటె నీచమగుగతి నొందుదురు. (౨౧) ఇది నరకద్వారము, ఆత్మను నశింపఁజేయునదియునయి మూఁడువిధములు గలది ఈద్వారమును బ్రవేశించినంతనే పురుషుఁడెట్టిపురుషార్థమునకును యోగ్యుఁడుగాక చెడిపోవును. ఆమూఁడు విధములేవనఁగాఁ గామక్రోధలోభములే యగు. కావున నీయూఁడింటని ద్యజింప వలయును (౨౨) ఓకౌంతేయా! దుఃఖమోహామయమగు నరక

సంశ్రితాః, మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః. ౧౮. తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్, క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు. ౧౯. ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని, మామప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాం గతిం. ౨౦. త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః, కామః క్రోధస్తథాలోభస్తస్మా దేతత్త్రయం త్యజేత్. ౨౧. ఏతైర్విముక్తః కౌంతేయ తమోద్వారైస్త్రి

మునకు ద్వారములగు నీకామాదులమూఁడింటిని విడిచిన మానవుఁడు తనకే దానివలన శ్రేయస్సుగలుగునో యట్టి కర్మము నాచరించుచున్నాఁడు. దానివలన ముక్తినిఁబొందుచున్నాఁడు. (౨౩) ఏమానవుఁడు ధర్మమిది యధర్మమిది యని స్పష్టముగాఁ దెలియఁజేయు విధినిషేధరూపమగు శాస్త్రము నుల్లంఘించి కామప్రయుక్తుఁడై వర్తించుచున్న వాఁడో ఆపురుషుఁడుపురుషార్థమును బొందఁజాలఁడు. ఈలోకమునందును సుఖముగాంచనేరఁడు ఇఁక నతనికి స్వర్గముగాని మోక్షముగాని కలుగనేరదని వేఱుగఁజెప్పవలయునా. (౨౪) కుంతీనందనా! ఆకారణమువలన ధర్మాధర్మములను (కార్యాకార్యములు) నిశ్చయమున నెఱుంగుటకు నీకుశాస్త్రమే ప్రమాణమగును. ఇట్టి శాస్త్రమునందు ధర్మముగా నీకేది నిషేధింపఁబడినదో యావిషయమునెఱింగి నీవు దానినే యీలోకమునం దాచరింపుము.

ఇది దైవాసురసంపద్విభాగయోగము.

శ్రద్ధాళువులారా! దైవాసురసంపద్విభాగయోగమను నీపదాఱవయధ్యాయమును బఠించితిరి. దీనిసారమేమి? మనమిద్దానినుండి యాచరింప నింతమాత్రము శక్యమగుననిగ్రహింపఁదగినవిషయమేమి? అని విమర్శింపఁబూనుకొను టుచి

భి ర్నరాః, ఆచరత్యాత్మనశ్శ్రేయస్తతో యాతి పరాంగతిం. ౨౨. యశ్శాస్త్ర విధిముత్సృజ్య వర్తతే కామ కారతః, న స సిద్ధిమవాప్నోతి న సుఖం నపరాంగతిం. ౨౩. తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ, జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి. ౨౪.

ఇతి దైవాసురసంపద్విభాగయోగో నామ షోడశోధ్యాయః.

తము. భగవంతుఁ డింతకుముందు పురుషోత్తమప్రాప్తియోగము నుపదేశించెను. దానివెంటనే యీయోగము నుపదేశించెను. ఏల? పురుషోత్తమప్రాప్తి ప్రతిబంధవిషయములేవి? తదనుకూలవిషయములేవి? వేనిని బట్టి మన మీవిషయములఁ దెలిసికొనఁగలమో యాగుణుతులు తెలియుటకే భగవంతుఁ డీయోగము నుపదేశించెను. ఇందు ముఖ్యముగా దైవసంపదగల వారు వీరని తెలిసికొనుటకుఁ గొన్నిచిహ్నములు తెలుపఁబడినవి. ఆసురసంపదగలవారు వీరని తెలిసికొనుటకుఁ గొన్ని గుణుతులు చెప్పఁబడినవి. తొమ్మిదవయధ్యాయమునఁ బ్రకృతులు మూఁడనియును, అవి దైవియు నాసురియు. రాక్షసియు ననఁబడుననియుఁ దెలుపఁబడియె.

శ్లో. మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః,
రాక్షసీ మాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః.౧౨
మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతి మాశ్రితాః,
భజం త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయమ్. ౧౩

అనియే యాయుపదేశము. ఇపుడు దైవి ఆసురి యనునవియే చెప్పఁబడినవి. రాక్షసి ఆసుర్యంతర్భావమని యూహింపఁదగును. ఇందు దైవసంపద మోక్షమును గల్పింపఁజాలును. ఆసురి బంధమునే కల్పింపఁజాలును. ఇందే సంపదగలవారు వీరని యెఱుంగుటకు లక్షణములు కొన్ని తెలుపఁబడినవి. ఆలక్షణముల ననుసరించి మన మూహించుకొనవలయును. సాధారణముగా లోకులలోఁ బెక్కండ్రు హేతువాదులే యగుదురు. హేతువు నెఱుంగుటకుఁ బ్రశ్నించుట తప్పుగాదు కాని బుద్ధ్యతీతవిషయములను బుద్ధి సాధ్య హేతువుల

చేతనే యెఱుంగుట శక్యమా కాదా యని బుద్ధిమంతు లూహించుకొనవలయును. అట్టి విషయములను దెలుపునవి శ్రుతులు తదర్థోపబృంహితములగు పురాణములు నగును. వానిమూలమునఁ దెలిసికొని స్వానుభవమున నెఱుంగుటకుఁ బ్రయత్నింపవలయును. ఆయనుభవము యోగాభ్యాసము భక్తియను నీమార్గముల మూలమునఁనే కావలయును. కాని తోచినట్లెల్లఁ బ్రశ్నించుచుఁ గాలమును వ్యర్థముచేయుటం జేసి లభింపనేరదు. కాఁబట్టి మతిమంతులగువారు పెద్దలమా టులం బరికించి శ్రద్ధగలిగి తదుక్తమార్గమున ననుస్థానముచేయవ లసియుండును. హేతువాదులు తుచ్ఛులను శాస్త్రోక్తి కిదియే కారణము. వారు సర్వదా యాక్షేపించుటయే పురుషార్థ మను కొనువారు. అతీంద్రియవిషయములను బుద్ధిచే నెఱుంగశక్య ముకాదని సామాన్యులుకూడ నెఱుంగుదురు. కావున నది సత్కర్మముల నాచరించి తదుపలబ్ధభక్తిచే వానినెఱుంగవల యుననుట నపాయమగుమార్గము. అపుడుమాత్ర మెట్లెఱుంగ వచ్చు ననుప్రశ్నము కలదు. అజ్ఞానతమోవృతమగుబుద్ధిజ్ఞానదీ పమున వికసించును. అజ్ఞానము సత్కర్మాచరణమున నుద్భవి ల్లును. ఒక్కదాని కొక్కటి యధికరణ మనంబడును. సత్క ర్మముల నాచరింపక జ్ఞానము కలుగదు. జ్ఞానములేక సత్కర్మ ముల నాచరింప శక్యముకాదు. పూర్వజన్మకృతసుకృతలేశ మున నెట్లో సత్కర్మము నాచరించి దానిచేఁ గలిగినయల్పజ్ఞా నమున సత్కర్మస్వరూప మిదియని యెఱింగి దానినే మరలమ రల నాచరింప నజ్ఞానధ్వాంతము నిశ్శేషమగుచుండును. జ్ఞానము పాదుకొనుచుండును. దీనికి నిరంతరాచరణము సాధ

నమగును. విసుగు నొందక సాధుకర్మము నాచరించుచుండుటయే దైవసంపదగలవాడని యూహింపదగియుండును. దీనినిబట్టి యూహింపగా సత్కర్మాచరణపరాయణత్వమే సర్వసంపత్ప్రతిష్ఠానమని తేలకమానదు. దానిని మానినచో నేలవిడిచి సాముచేసినట్లే యగును. ఎంతటిబుద్ధిమంతుడైనను ముక్తుడగువఱకు సత్కర్మాచరణపరాయణుడు కావలయును. ఆసమయమునసే,

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ.

అన్నభగవదుక్తికి బాత్రుడగును. అంతకుముందో పైవాక్యమునకు సర్వధర్మాన్ పరిత్యజ్య ఏకం. మామేవ శరణం మా వ్రజ మా ప్రాప్నుహి" అని యర్థముచేసికొనవలయు. అనగా సర్వధర్మములను వదలిపెట్టి నన్నాశ్రయింపకుమా. అని భగవంతుడర్జునున కుపదేశించెనని యూహించుకొని సర్వధర్మముల ననగా దనకు శక్యనుగువాని నాచరించుచు వానిఫలముల నాశింపక భగవంతునందు సమర్పించుచుండవలయును. ఇట్లుండిన భగవదనుగ్రహ మాతనికిం గలుగకమానదు. భగవదనుగ్రహపాత్రుడైనపిదప లోకసంగ్రహార్థ మాచరించిన నాచరింపవచ్చును. వదలిన వదలవచ్చును. అట్టిషరీక్షలోఁ దేలినంతదనుక సత్కర్మాచరణము మానరా దనుట నిర్వివాదమగు సిద్ధాంతము. అలసులై కర్మములు బంధకములగుననియు, వానిని వదలి భగవంతు నాశ్రయించిన ముక్తిలభించు ననియుఁ బలుకుచుండుట కలదు. వారు పరవంచకులే యగుదు రనక తప్పదు. కావున నీయోగమున శ్రీహరి తెలిపినచందమున

దైవసంపదగలవాఁడని తెలుపులక్షణముల నెఱింగి ప్రవర్తింపవలయును.

ముఖ్యముగా నీయుపదేశమున భగవంతుఁ డర్జునునకు స్వీయకర్మాచరణవిముఖత పనికిరాదని యుపదేశించెను. శాస్త్రమే కరాకర్మముల శాసించుననియు, నట్టిశాస్త్రము విధినిషేధరూపమనియు దాని నమ్మవలయునని దాని నమ్మకపోయినవాఁడు భ్రష్టయలోకభ్రష్టుఁడగుననియు, నెవ్వఁడు శాస్త్రములఁ దూలనాడునో వాఁడు తనమేలును బాడుచేసికొనువాఁడగుననియు, మనము దృఢనుగా నమ్మవలయును. తనమే లెఱుంగనివాఁడితరులకు నుపదేశింపఁ గర్హుఁడుకాఁడని వేఱుగఁ జెప్పవలయునా? శ్రీహరి కంఠోక్తముగా శాస్త్రము ప్రమాణమని తెల్పెను. దానిని బాటింపనివారు భగవదుక్తిని నమ్మనివారే యనుట విచిత్రముకాదుకదా. వారిహపరదూరులగుదురనుటయు నచ్చెరువు కల్పింపఁజాలదు కొందఱు తమయజ్ఞానమును గప్పిపుచ్చుఁబూని శాస్త్రములు కల్పితములుగాన వానినినమ్మరాదనియుఁ దనబుద్ధితో నాలోచించి ప్రతివిషయమును జేయఁబూనవలయుననియు నుద్ఘోషింతురు. వారిమార్గము ననుసరించువారు వారివలెనే యిహపరలోకసుఖదూరులగుదురనుట విచిత్ర మేలయగును? ఇతరులమాటలయందు విశ్వాసము లేకయున్నఁ దరణోపాయము లేనేలేదు. సురాపాననుచేయువాఁడాలోచించినచో దాన నెంతయో సుఖమున్నదనియు, నేకష్టము కొంతకాలము తోడుపకయుండుననియు నదియే యానందమనియు దాని ననుభవించుటకంటె బురుషార్థము లేదనియు సిద్ధాంతముచేసికొనును. ఇట్లే యితరులును దమరుచేయు

కార్యము లుత్తమములనియే యూహించుకొందురు. దానఁ జేటుమూడక పోవదు. కావునఁ గృతార్థులు కాఁదగినవార నఁగాఁ బరిపక్వజీవులు పెద్దలమాటల నాలకించుచు వాని నాచరణమునకుఁ దెచ్చుకొనుచు శాస్త్రమేరీతిగా నుపదేశించు నని పరికించుచు నా రెండును సరిపడుఁజెట్లని యాలోచించుచు సరిపడకున్న బుద్ధిమంతుల నడుగుచు నిట్లు ప్రయత్నించి ప్రయ త్నించి తుదకు వానిని దనయనుభవమూలమున సరిచేసికొని భగవంతు నారాధించినఁ గృతార్థుఁ డగు ననునదియే చక్కని సిద్ధాంతము. దీనిని మించినసిద్ధాంతముగనఁబడుట యాశ్చర్యమే యగును. కావునఁ బెద్దలమాటల నమ్మి శాస్త్రవిధిని బరిశీలించి భగవంతునిపాదారవిందముల నాశ్రయించి కృతకృత్యులు గావలయును. ఇది దైవసంపత్తుగలవారలకుఁ దగుమార్గము.

ఇఁక నాసురసంపదగలవారలవిషయ మించుక పరిశీలిం తము. అహంకారాదులు మిగులఁ గలిగి నన్నెవరు ద్వేషిం తురో నాసంపన్మహత్వమున కెవ్వరసూయాపరవశులగుదురో యట్టి దుర్మతులగునారాధములను సంసారార్ణవమునఁ బడ వేయుదునని శ్రీహరి వక్కాణించెనుగదా. వారాసురయో నులం బుట్టుచుఁ గిట్టుచు నెన్ని యోజన్మము లందేయుందురు గాని నన్నెఱుంగఁజాలరనికూడ భగవంతుఁ డనువదించెను. ఈయుపదేశమును బరిశీలించినఁ బరమేశ్వరున కించుక పక్ష పాతముగలదని తోఁచునుగదా? సర్వసముఁడగు దైవమునకు నీపక్షపాత మేల యని కొందఱుందురు కాని యది మిగులఁ బొరపాటు. ఆపక్షపాతము భగవంతునియం దారోపింపరాదు. కర్మసిద్ధాంతము నెఱుంగనివారే యట్లు లారోపింతురుగాని

దాని నెఱింగినవా రట్లుపలుకరని నానమ్మకము. అసత్కర్మము లకు ఫల మూరీతిగనే యుండును. తమరుచేసినకర్మములకుఁ దగుఫలములఁ దారొందకయున్న నీక మెవ్వరు? ఆకర్మముల ననుసరించి భగవంతుఁడు ఫలప్రదాత యగుచుండునుగాని స్వతంత్రించి ఫలము నీయఁబూనఁడు. దుష్కర్మములకుఁ దగినఫలములఁ గొంద ఱనుభవింపకయే యున్న వానిని మానవులయునని యెవ్వరికిఁ దోపఁకయే యుండును కాఁబట్టి యాయాయికర్మములకుఁ దగునాయాఫల ముల వా రనుభవింపక తప్పదు. దానికి భగవంతు నాఁజేపిం చుట మఱింత పాపహేతు వగును. కష్టములఁ గుడుచువారు తమదుష్కర్మములకుఁ జింతించుచుఁ నిట్టివి చేయరాదని యూ హించుచుఁ జేసినవానికి ఫలములసొందుచు వానికి దుఃఖింపక పరాత్పరా! ఇఁక నిట్టిదుష్కర్మముల నొనరింపకయుండ మమ్ము ననుగ్రహింపుమా యని ప్రార్థించుచు నుండవలయు. దాన నించుక దుష్కర్మఫలము నశించును. భగవత్కరుణయుఁ బొడ చూపును జన్మాంతరమునందు సత్కర్మానుష్ఠానమునకు నూహలు గలుగును. క్రమక్రమమున నుత్తమమార్గము గోచరించును. కావున నట్టియుత్తమమార్గమునకుఁ బ్రతిబంధకములగు నహం కారాదులమాని భగవంతునిపై నసూయ నూనక దాసులమై తత్పాదసేవ చేయుచుండుటతప్ప నింకొక్కపురుషార్థము గోరుట మంచిదికాదు. ఇట్టిదై వాసురసంపద్విభూతియోగము శాస్త్రము ననుసరింపక తప్పదనియు, నహంకారాదులమానవల యుననియు, సర్వభూతదయాదిసద్గుణముల నలవరించుకొనవ లయు, బోధించుచున్నది. దీనింబఠించినంతనే తృప్తినొందక

యిందలివిషయముల ననుభవమునకుఁ దెచ్చుకొనుటకుఁ బ్రయత్నింపవలయును.

పదునేడవయధ్యాయము.

శ్రద్ధాత్రయవిభాగయోగము.

(౧)ఈరీతిగా నాశ్రీకృష్ణపరబ్రహ్మ ముపదేశింపఁగా విని యర్జునుం డిట్లు ప్రశ్నించెను. శ్రీకృష్ణా! ఎవ్వరు శాస్త్రవిధానము నెఱుంగక దానినిమాని శ్రద్ధతో యజనముచేయుచున్న వారో వారియజనప్రకారము సాత్త్వికమా, రాజసమా, తామసమా, నాకుఁ దెలుపుము. శ్రద్ధ సాత్త్వికమగుట వలనను, క్లేశబుద్ధిచేతఁగాని యాలస్యముచేతఁగాని శాస్త్రమునం దనాదరము రాజసతామసంబగుటవలనను మూఁడువిధముల సందేహము. వారు సత్త్వభావసంశ్రితులగుదురేని అప్పుడు సాత్త్వికులగుటవలన వారికిని బూర్వోక్తమగునాత్మజ్ఞానమునం దధికారముకలుగును. ఆట్లుకాదేని కలుగదు. కావున నాయీ ప్రశ్నమునకు నుత్తరంబిచ్చి సంశయము తీర్పుము. (౨) అర్జునుని ప్రశ్నము నాలకించి భగవంతుఁ డిట్లు బదులుచెప్పబూనెను. ధనంజయా! శ్రద్ధ మూఁడుప్రకారములుగా నుండును. దేహధారుల కయ్యది పూర్వజన్మమందలి ధర్మాదిసంస్కారరూపమగు వాసనవలనఁ బుట్టును. సాత్త్వికమనియు రాజసమనియుఁ దామసమనియు నామూఁడువిధములకు నామములు. వానివిధము

శ్రద్ధాయవిభాగయోగః.

అర్జున ఉవాచ. యేశాస్త్రవిధిముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః. తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః. ౧. శ్రీభగవానువాచ. విధాత్రీ భవతి శ్రద్ధా జీవినాం సా స్వభావజా, సాత్త్వికీ రాజసీ చైవ

క్రమముగా నెఱింగించెద. అందు నేమానవులు శాస్త్రక్రమ
మును బరిత్యజించి తదుక్తరీతిగా యజించుటయందు శ్రద్ధగల
వారలగుదురో వార లాశ్రద్ధాభేదముచే భిన్నులగుచున్నా
రు. అందెవ్వరు సాత్త్వికశ్రద్ధగలవారుగ నుందురో వారు దేవత
లు. వారు శాస్త్రోక్తసాధనమునం దధికారులు. దానిఫలమును
బొందఁదగుదురు. ఎవ్వరు రాజసముగాని తామసముగాని
శ్రద్ధగలవారలగుదురో వా రసురులు. శాస్త్రానుకూలసాధన
మునం దధికారులుకారు. తత్ఫలమును బడయ నర్హులుగారు.
అని నిర్ధారణచేసి తెలిపెదను. అవహితుఁడవుకమ్ము.(3)భారతా!
దేహధారుల కంతఃకరణ మెట్టిసంస్కారముకలదగునో యట్టి
సంస్కారముతోఁగూడిన యంతఃకరణమునకు ననురూపముగా
ననఁగా దానిసంస్కారమునకుఁ దగినట్లుగా శ్రద్ధయు నుండును.
అక్కారణమున నెవని కెట్టిశ్రద్ధయుండునో యదియే వానిస్వ
రూపము. వానిప్రవర్తనమంతయు నట్టిశ్రద్ధ కనురూపముగా
నుండునని యెఱుంగుము. (ర) ఏయుపాయముచే నాశ్రద్ధ
నెఱుంగవచ్చును? అని యూహింతువేమో? దేవపూజాదికార్య
ములచిహ్నముచేత నది యనుమేయంబగు ననువిషయమును
దెలిపెదను. సత్త్వనిష్ఠగలవారు దేవతలను బూజింతురు. రజో
నిష్ఠగలవారు యక్షులను రాక్షసుల నారాధింతురు. తమోనిష్ఠ
గలవారు భూతప్రేతగణముల నర్చింతురు. వీరొనరించు నారా
ధనప్రకారమును గాంచి వీరినిష్ఠ యిట్టిదని యూహింపవల

తామస శ్చేతి తాం శృణు. 3. సత్త్వానురూపాసర్వస్యశ్రద్ధా భవతి భారత,
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సః. 3. యజంతే
సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః, ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే

యును. (౫) శాస్త్రవిధిని వదలినచో నత్త్వాదినిష్ఠలు కార్యమును బట్టియే నిర్ణీతము లగుచున్నవి. అందు సహస్రసంఖ్యాకులలో నొక్కఁడే దేవపూజాసక్తుండై సత్త్వనిష్ఠగలవాఁడుగనుండును. అధికసంఖ్యాకులు రజోనిష్ఠయుఁ దమోనిష్ఠయుఁ గలవారే యగుదురు. కావున నేమిచేయఁ దగునని ప్రశ్నింతువేమో? కాంతేయా! యాలకింపుము. శాస్త్రవిహితముకానిది, తనకు నన్యులకును బీడాకరమైనదియు నగుతపస్సు నేమానవులుచేయుదురో, దంభము, అహంకారము, కామము, రాగబలముగలిగి శరీరమందలి యింద్రియములను గృశింపఁజేయుచుఁ దత్కర్మములకు బుద్ధికిని సాక్షీభూతుఁడనై యంతర్యామినైయుండు నను నాయాతతిని దాఁటుటంజేసి యవివేకులగుదురో యట్టివారలను నాసురనిష్ఠవారలని యెఱింగి దూరముగా వారలుండునట్లు ప్రవర్తింపుము. (౭) అర్జునా! ఆహారముకూడ మువ్విధములుగా నుండును అందొక్కొక్కటి సాత్త్వికరాజసతామసులకు వరుసగాఁ బ్రియముగా నుండును. అట్లే యజ్ఞము తపస్సు దానము మూఁడువిధములై సాత్త్వికరాజసతామసులచే వరుస ననుష్ఠింపఁబడుచుండును. వానిభేదముల నెల్ల నీకు నుపదేశించెదను. (౮) ఆయుస్సును సత్త్వబలారోగ్యములను సుఖమును, ప్రీతిని వృద్ధినొందించునవియు, రసయుక్త

యజంతే తామసా జనాః. ౬. అశాస్త్రవిహితం ఘోరంతప్యంతే యే తపోధనాః, దంభాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః. ౫. కర్శయంతశ్శరీరస్థం భూతగ్రామమచేతసః, మాం చైవాంతశ్శరీరస్థం తాన్ విద్ధ్యాసుర నిశ్చయాన్. ౬. ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః, యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు. ౭. ఆయుస్సత్త్వబలారోగ్యసుఖ

ములును, స్నేహవంతములును, (యూ ... వీనిలోగలిసి నవి) దేహమునం దధికకాలము నిలుచునట్లును, హృద్యమగు ప్రీతి కరములునునగు నాహారము లేనిలవో యవి సాత్త్వికులకు ప్రకృతిగ లవాని కిష్టములుగ నుండును ఈయాహార మిష్టమై యున్న తఱి బుధులు తమను సత్త్వగుణ మధికముగా నున్నవానితె లిసికొని యాపదార్థములనే యనుభవము భుంజవలయునని యే దీని సారమని గ్రహింపుము.(౯)చేదు, పులును, ఉప్పు, వేడి కారము నగుపదార్థములును, స్నేహాక్తములును, ఎంతోపజ నకములు నగుచు దుఃఖశోకరోగములను గల్పించుచు నుండు నాహారములు రజోగుణప్రధానుని కిష్టములుగ నుండును. (౧౦) ధనంజయా! చక్కగా నుడుకబట్టబడనిదియు, రస శూన్యముగ నప్పు డుండుపదియు, దుర్గంధముగలదియుఁ బక్వ మైనపిదప రాత్రిగడచినదియు, దినగా మిగిలినదియు ని విత్ర మునునగు నాహారము తామసులకిష్టముగ నుండును. (౧౧) యజ్ఞముకూడ మూఁడువిధములుగా నుండును. అందు సాత్త్వి కయజ్ఞమును దెల్పెదను యజ్ఞముచేయవలసినదని చేయుట యేగాని ఫలాభిసంధిలేనివారు దానిఫల మించుకంతయు వలదని సిద్ధాంతముచేసికొని శాస్త్రచోదితమగు నెట్టియజ్ఞ మును జేయుచున్నారో అది సాత్త్వికయజ్ఞ మనంబడు.

ప్రీతివివర్ధనాః, రస్యాస్నిగ్ధాస్థిరా హృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః ౯. కట్వామ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః, ఆహారా రాజసస్యేష్టా దుఃఖ శోకామయప్రదాః. ౯. యాతయామం గతరసం పూతిపర్యుషితం చ యత్, ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియం. ౧౦. అఫలా కాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే, యష్టవ్యమేవేతి మనస్సమాధాయ

(౧౭) భరతశ్రేష్ఠా! ఫలాభిసంధికిని దాను ధార్మికుడ ననుఖ్యాతిని గలిగించుకొనుటకును జేయుయాగము రాజసమగు ననినిశ్చయించుకొనుము. (౧౩) శాస్త్రవిధిలేనిదియు, నన్నదానశూన్యమును, మంత్రవిహీనమును, దక్షిణలేనిదియు, శ్రద్ధావివర్జితమును నగుయజ్ఞము తామసమని తెలియందగు, (౧౪) ఇంకఁ ద్రివిధమగు తపస్సును వినుము. దేవతలను, బ్రాహ్మణులను, గురువులను, ద్రికాలవేత్తలను బూజించుటయు, బాహ్యాభ్యంతరశౌచము విహితకర్మప్రవృత్తియునిషిద్ధకర్మనివృత్తి మును ననఁబడు నార్జవము, బ్రహ్మచర్యము, అహింసయు ననునివి మున్నియు శారీరకమగుతపస్సని చెప్పఁబడును. (౧౫) ఇతరులకు దుఃఖముగలిగింపనిదియు, సత్యమును ప్రియమును హితమగువాక్యమును యథావిధివేదపాఠమును, ఇవి వాఙ్మయతపస్సని చెప్పంబడును. ఈతపస్సునకు వాచికతపస్సనియుఁ బ్రసిద్ధి గలదు. (౧౬) మనస్సును ప్రసన్నముగా నునుచుకొనుట, సౌమ్యత మౌనము, మనోనిగ్రహము, పరులతో వ్యవహరించునపుడు కపటము లేకుండుటయు ననునివి మానసతపస్సని చెప్పంబడును. (౧౭) శారీరవాచికమానసభేదమునఁ ద్రివిధమని

సాత్త్వికాః. ౧౮. అభిసంధాయ తు ఫలం దంభార్థమపి చైవ యత్, ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్. ౧౯. విధిహీనమసృష్టాన్నం మంత్రహీనమదక్షిణం, శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే. ౧౩. దేవద్విజగురుప్రాజ్ఞపూజనం శౌచమార్జవం, బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే. ౧౪. అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్, స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే. ౧౫. మనఃప్రసాదస్సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః, భావసంశుద్ధిరిత్యేతత్తపో మానసముచ్యతే

తెలిపినతపస్సునకు సాత్త్వికాదిభేదమునఁ ద్రైవిధ్యముగలదు. దానిం దెలిపెద నాకర్ణింపుము. త్రివిధమగు నాతపస్సు నుత్కృష్ట శ్రద్ధాయుక్తుఁడై ఫలాపేక్షమాని సిద్ధియందు నసిద్ధియందుసము లై యనుష్ఠించినచో నది సాత్త్వికతపస్సనంబడును. (౧౮) కాంతేమా! తన్ను మానవులెల్ల సత్పురుషుఁడనుకొనవలయు ననియు, గారవించుచుండవలయుననియుఁ, బూజించుచుండ వలయుననియుఁ, గోరుచు దంభముతో నే తపస్సుచేయఁబడు నో యాతపస్సు రాజసమనందగును. ఇది నియతముగానిదియు క్షణికమునునగునని యెఱుంగుము. (౧౯) అవివేకకృతదురాగ్ర హముచేత స్వదేహాదులను బీడించుకొనుచు నేతపస్సుచేయఁ బడునో, పరవినాశనార్థ మేదిచేయఁబడునో, యాతపస్సు తామస మనఁబడునని యెఱుంగుము. (౨౦) ఇఁక ద్రివిధమగు దానిస్వరూపము నాలకింపుము. దానము చేయవలయునని విధి కలుగుటవలన నీవలసినదియే కాని, దానఁగలుగుఫలము నాకు వలదని నిశ్చయముతోఁ బుణ్యదేశమునందును బుణ్యకాలము నందును బాత్రములగువారికిఁ, బ్రత్యుపకారము చేయనివారికి నేదానము చేయఁబడునో యది సాత్త్వికదానమని చెప్పం బడును. (౨౧) ప్రత్యుపకారము నపేక్షించి యో స్వర్గాది

---

౧౭. శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః, అఫలాకాంక్షిభిర్యుక్తైస్సాత్త్వికం పరిచక్షతే. ౧౮. సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్, క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువం. ౧౯. మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః, పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతం. ౨౦. దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే, దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతం. ౨౧. యత్తుప్రత్యుపకారార్థం ఫల

ఫలము నాకాంక్షించియో, యింతధన మీయవలసివచ్చెఁగదా యను భేదముఁగూడియో, యేదాన మీఁబడునో యది రాజసదానమని నిర్ణయింపఁబడును. (౨౨) దానార్హములు కాని దేశకాలములయందు నాదేశకాలదోషములను బరిగణింపక యే దానము చేయఁబడునో, పాత్రములు కాని నటవిటప్రముఖుల కేది యీఁబడునో, దేశకాలపాత్రములు దొరకినపుడు పాత్రభూతులగు ప్రతిగ్రహముచేయువారిని దిరస్కరించుచు నేది యీయఁబడునో యాదానము తామసదానమని చెప్పంబడును. (౨౩) "ఓంతత్సత్" అను మూఁడునామములచే వేదాంతముల యందు బ్రహ్మవేత్తలు పరబ్రహ్మమును సంస్మరించిరి ఆత్రివిధ నామమునచే తొల్లి విప్రులును వేదయజ్ఞములును నిర్మింపఁబడినవి. కావున నీమూఁడు నామములలో దేనినిగాని స్మరించి యేకర్మముల నొనరించినను సాద్గుణ్యము నొందును. (౨౪) ధనంజయా! ఆకారణమున వేదాధ్యయనసంపన్నులగువారు తమ రొనరించునట్టి శాస్త్రవిహితము లగుయజ్ఞములు దానములు తపస్సులు లోనగుకర్మముల నెల్లపుడు, 'ఓ' మ్మనుబ్రహ్మనాదము నుచ్చరించియే చేయుదురు. (౨౫) "తత్" అనఁబడు నాబ్రహ్మనామము నుచ్చరించి ముముక్షువులు ఫలాపేక్షమాని ఫలు

ముద్దిశ్య వాపునః, దీయతేచపరిక్లిష్టం తద్దానం రాజసంస్మృతం. ౨౧. ఆదేశకాలే యద్దానమపాత్రేభ్యశ్చ దీయతే, అసత్కృత మవజ్ఞాతం తత్తామస ముదాహృతం. ౨౨. ఓంతత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధ స్స్మృతః, బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురాః. ౨౩. తస్మాదోమిత్యు దాహృత్య యజ్ఞదానతపఃక్రియాః, ప్రవర్తంతే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినాం. ౨౪. తది త్యనభిసంధాయ ఫలంయజ్ఞతపఃక్రియాః, దానక్రియాశ్చ

విధము లగుయజ్ఞములను, దపస్సులను. దానముల ననుష్ఠిం తురు. (౨౬) పార్థా! లేదని శంకగలిగినతఱిఁ గలదనుటయం దును, అసాధు వనుశంకగలిగినపుడు సాధు వనుటయందును స త్తను నీబ్రహ్మనామము ప్రయోగింపఁబడుచున్నయది. అట్లు ప్రశ స్తవివాహాదికర్మమునందును సచ్ఛబ్దము ప్రయోగింపఁబడు చున్నది. (౨౭) యజ్ఞమునందును, దపస్సునందును, దానము నందును నిష్ఠ యేదిగలదో యదియు సచ్ఛబ్దముచేఁ జెప్పఁ బడును. వానిని దగినట్లు నెఱవేర్చుటకుఁ జేయుకర్మముకూడ, మఱియు నీశ్వరార్పణ మగుఁగాక యసుబుద్ధితోఁ జేయుకర్మ ముకూడ సచ్ఛబ్దముచేతనే చెప్పంబడును. (౨౮) ఓపార్థా! శ్రద్ధావిహీనముగాఁ జేసిన హోమదానతపస్సులు నితరకర్మము లేవిగలవో యవియన్నియు నసత్తని చెప్పంబడును. అవియ న్నియు నించుకేఁ బరలోకమునను ఫలింపవు. ఈలోకమునం దును ఫలింప వని యెఱుం గుము.

ఇది శ్రద్ధాత్రయవిభాగయోగము.

మహానుభావులారా! శ్రద్ధాత్రయవిభాగయోగ మను పదునేడవయధ్యాయమును బఠించితిరి. దానిసార మేమని

వివిధాశ్చ క్రియంతే మోక్షకాంక్షిభిః. ౨౫. సద్భావే సాధుభావే చ సది త్యేతత్ప్ర యుజ్యతే, ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థయుజ్యతే. ౨౬. యజ్ఞే తపసి దానే చ స్థితి స్సదితి చోచ్యతే, కర్మచైవ, తదర్థీయం సదిత్యే వాభిధీయతే. ౨౭. అశ్రద్ధయా హుతందత్తం తప స్తప్తంకృతం చ యత్, అస దిత్యుచ్యతే పార్థ! న చ తత్ప్రేత్య నో ఇహ. ౨౮.

ఇతి శ్రద్ధాత్రయవిభాగయోగః.

యించుక మనకుఁ దెలిసినంతదనుక విమర్శించుట తప్పుకాదు. ఆపనికిం గడంగుదము. దైవాసుర సంపద్విభాగయోగము వినినయర్జునుఁడు శ్రీకృష్ణపరమాత్మతో నిట్లు ప్రశ్నించెను. పరమేశ్వరా! లోకమున నెవ్వరు శాస్త్రవిహితమార్గమును వదలి దేవాదులనారాధింతురో వారియారాధనము సాత్త్వికమా, రాజసమా తామసమా నాకు నెఱిఁగింపుము. ఇదియే ప్రశ్నార్థము. అనఁగా శాస్త్రము ననుసరింపకయుండరాదని భగవంతుఁడుపదేశింపఁగా నొకప్పుడద్ధాని నాశ్రయింపకచేసిన దేవతాపూజాదికము పూర్వోక్తరీతులలో దేనియందుఁ జేరుననికదా యర్జునుని యూహ? శాస్త్రము ననుసరింపక యెవ్వరేనెట్లో దేవతల నారాధించువారుండిన వారిగతియేమని ప్రశ్నసారము. శ్రద్ధ యనునది పరిశుద్ధమని భగవంతుఁడే యింతకుము ఱుగాఁ దెలిపియుండెను. శాస్త్రము ప్రధానమనియు నెఱిఁగించెను. ఈ రెండును బ్రధానములే యని యేర్పడెను. వీనిలో నొకదానిని (శాస్త్రమును) మాని శ్రద్ధతోఁ గర్మముల నాచరించుట యసంభవముకాదుకదా? కావున నట్టివారిగతి యేమని ప్రశ్నించుట సంగతముకాదు. కావున నర్జునునిశంక యుక్తమే యని యెంచి భగవంతుఁడు సమాధాన మొసంగెను. శాస్త్రము నుమాని కర్మ మాచరింపవలనుపడునుగాని శ్రద్ధలేక యది యాచరింప వలనుపడదు. కావుననే భగవంతుఁ డాశంకతొలంగ సమాధాన మొసంగెను.

ఆలస్యము లోనగుదోషకారణములచేత శాస్త్రము నాదరింపక శ్రద్ధాపూర్వకముగాఁ బెద్దలు వ్యవహరించినమార్గమునే యనుసరించుచుఁ బ్రవర్తించువారు శాస్త్రము నాదరిం

పకయుండుట యనుశధర్మగాన దాని సాధర్మ్యముచేతను, శ్రద్ధా పూర్వకమగు ననుష్ఠానము దేవధర్మము కావున దత్సాధర్మ్య ముచేతను అసురులా? లేక దేవతలా యనుశంకను రాజసతా మసశ్రద్ధాపూర్వకముగా రాజసతామసయజ్ఞాదుల ననుష్ఠించు వారసురు లనఁబడుదురు. వారు శాస్త్రవిహితజ్ఞానసాధనమునం దధికారులుకారు. సాత్త్వికశ్రద్ధాపూర్వకముగా సాత్త్వికయ జ్ఞాదుల నాచరించువారుమాత్రము దేవత లనఁబడుదురు. వారు శాస్త్రీయజ్ఞానసాధనమునం దధికారముకలవార లగుదురు అని యాశ్రద్ధనుఁ మూఁడువిధములని ప్రవర్తించి దానిమూలమున నాహారము మూఁడువిధములుగా నుండుననియుఁ గనఁబఱచి యాశంకను దొలఁగించెను. ఇదియే సమాధానసారము

శ్రద్ధ పవిత్రపదార్థమేయైనను సత్త్వగుణప్రధానమయ్యె నేని యాకర్మము నాచరించువారు దేవతాంశసంభూతులనియు నది రజస్తమోగుణప్రధానమయ్యెనేని కర్మము నాచరించు వారు రాక్షసాంశజనితులనియు మన మూహింపవచ్చును. ఎల్లరకు శ్రద్ధ సమానమేయైనను, ఆహారాదుల ననుసరించియు వారు చేయుకర్మములు పరహితములు పరబాధాజనకములు నగుచుండుననియు మనమెఱుంగవలయును. సత్త్వగుణసహిత శ్రద్ధ తనకు నితరులకు హితముచేయుననియు రజస్తమోగుణ యుక్తశ్రద్ధ తనకు నితరులకునహితము చేయుననియుఁ గావున నట్టికర్మములఫలము లట్టివని యెఱింగి తత్కర్త లీతెగవా రనియు మనమూహించి మానఁదగినశ్రద్ధతుల మాని గ్రహింపఁ దగుమార్గముల నెఱింగి కృతకృత్యులము గావలయును. మఱియు మనము గ్రహించునాహారములనుబట్టియు మన

యందు సత్త్వరజస్తమోగుణములయం దేది ప్రధానముగా నుండుననియు గ్రహింపవచ్చును. కావున నాహారపదార్థములు కూడ నిట్టివి గ్రహింపదగినవనియు నుపదేశించి పరాత్పరుండగు శ్రీకృష్ణమూర్తి తనకరుణను దెల్పెను. సాత్త్వికాహారనియతి గలిగి సత్త్వగుణప్రధానుడై యజ్ఞతపోదానములను జేయ వలయుననియీ యాయధ్యాయోపదేశసారము. తొలిజన్మమున నేయే మానవు లెట్టికర్మముల నాచరించియుందురో వానికింగగిన యట్లు ప్రస్ఫుటీభూతియు నాహారము తపస్సు లోనగువాని నాచ రించునుపాయంబును గలుగును. వారియలవాటులంబట్టియే యితరులిట్టికర్మముల నీ విధముచరించియుందురని యూహింపవచ్చును. కొంతకాలమునకు వారియలవాటులు మాఱ్పునొందును అప్పు డాకర్మలను ముగిసినఫలనియు నింకొకకర్మఫల మనుభవము నకు వచ్చినదనియు మన మూహింపదగును. దుష్పదార్థము లను గ్రహించుచు వేదాంతార్థముల సుహృన్యసించువాడు జగద్వంచనుడనంగగుదుడు. దాన హారలక్ష గణగుణలాభ మేమ నంగాగు జీవితమును బాడుచేసికొనుటయు నిట్లు చేసికొను చున్నాడుగదా యని యాలోచింపకుండుటయు ననుటకంటె వేఱొం డెద్దియుఁ గావదు ఫలమునుగోరి యజ్ఞముల నాచ రించక ఫలాపేక్షను గోరి దానమాయక లోపులమర్మాకసుగోరి తపస్సు సేయక శ్రీకృష్ణకర్ణబ్రహ్మ ముపదేశించినమార్గము ననుసరించి యందు నోనరించి కృతకృత్యులుగావలయు ననుటయే యీయధ్యాయోపదేశసారము. ఇంక దయవాతి యుపదేశమును బఠింతము.

పదునెనిమిదవయధ్యాయము.

మోక్షసన్న్యాసయోగము.

(౧) ఈవిధముగాఁ బరాత్పరుఁడు శ్రద్ధాత్రయవిభాగ యోగము నుపదేశింపఁగా సన్న్యాసము, త్యాగము ననునీ రెండువిషయములే యీయాయుపదేశసారసర్వస్వమని యర్జునుఁ డెఱింగి వానిస్వరూప మింకను దెలిసికొనఁగోరి యిట్లు ప్రశ్నించెను. (ఇంతకుముం దుపదేశించినదానియందు శ్రద్ధాత్రైవిధ్యము, ఆహారయజ్ఞతపోదానత్రైవిధ్యముకలదు. వానిమూలమునఁ గర్మములకుఁ ద్రివిధత్వము చెప్పఁబడినది. సాత్త్వికములు గ్రహింపఁదగినవనియు రాజసతామసములు త్యజింపఁదగినవనియు సారము. ఇట్లుపదేశించి యిఁక సన్న్యాసత్రైవిధ్యమును బ్రతిపాదించి సన్న్యాసులకుఁ ద్రైవిధ్యముగలదని స్ఫుటపాదింప శ్రీహరి పూనెను. అందుఁ దత్త్వజ్ఞానముఁ దెలిసిన తరువాతనే యేది ఫలభూతకర్మసన్యాసముగలదో యది యీవఅఁకే పదునాల్గవయుపదేశమునఁ బ్రతిపాదింపఁబడినది. దానియందు సాత్త్వికరాజసతామసభేదము సంభవింపదు.మఱియుఁ దత్త్వజ్ఞానమునకుఁ బూర్వమేది తదర్థకర్మసన్న్యాసము తత్త్వజిజ్ఞాసచే వేదాంతవాక్యవిచారముకొఱకు నగునో యదియు నింతకుముందే నిర్ణయంబని తెలుపఁబడినదియే. ఇఁక నేయది తత్త్వబోధము కలుగనివారికిని, మఱియుఁ దత్త్వజిజ్ఞాసయుఁ బుట్టనివారికిని, సన్న్యాసము గౌణముగఁ జెప్పఁబడినదో

మోక్షసన్న్యాసయోగః.

అర్జునఉవాచ. సన్న్యాసస్తు మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుం

దానికిఁ ద్రివిధత్వము గలదు. దాని నెఱుంగఁగోరియే యర్జునుఁ డిట్లు ప్రశ్నించెనని యెఱుంగవలయును ఓమహాబాహూ! కేశిదానవసంహారకా! శ్రీకృష్ణా! సన్న్యాస శబ్దార్థమునకుఁ ద్యాగశబ్దార్థమునకునుఁ బ్రత్యేకించి తత్త్వముగలదని తెలిసి కొంటిని. దాని నిపు డెఱుంగఁగోరుచున్న వాఁడను. నాకు నుప దేశింపుము. (౨) అని ప్రశ్నింపఁగా భగవంతుఁ డిట్లు సమా ధానము తెల్పెను. ధనంజయా! యీవఱకే యందందు సన్న్యా సత్యాగశబ్దము లుపదేశింపఁబడినవి. వాని నిష్కృష్టార్థ మటఁ దెలుపలేదు. దాని నిందుఁ దెలిపెదను. అవహితుఁడవు కమ్ము. అశ్వమేధాదికానేక కామ్యకర్మములు ననుష్ఠింపక వానివదలుట సన్న్యాసశబ్దమున కర్థమని కొందఱు పండితులయాశయము. నిత్యనైమిత్తికకర్మముల నాచరించి తత్ఫలనుల భగవదర్ప ణముచేయుట అనఁగా వానిని వదలుట త్యాగశబ్దమున కర్థ మని కొందఱుపండితులు పలుకుచున్నారు (౩) అర్జునా! బుద్ధి శక్తిగలవారు కొందఱు సాంఖ్యమతముల నాశ్రయించి కర్మములు బంధకములు కావున దోషవంతములుగ నుండును. ఆకారణమునఁ గర్మాధికృతులుగుండ సర్వకర్మములను బరిత్య జింపవలయునని పలుకుచున్నారు. రాగాదిదోషముల నెట్లు వదలిపెట్టఁదగునో యట్లే సర్వకర్మములను విడువవలయు ననియుఁ బలుకుదురు ఇంకను గొందఱు పండితులు యజ్ఞ దానతపోరూపము లగుకర్మములను వదలఁగూడదనిచెప్ప

త్యాగస్య చ హృషీకేశ పృథక్కేశినిషూదన. ౧. శ్రీభగవానువాచ. కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః, సర్వకర్మఫల త్యాగం ప్రాహు స్త్యాగం విచక్షణాః. ౩. త్యాజ్యం దోషవది త్యేకే కర్మ

దురు. విద్వాంసులుకానివారలకు ఫలత్యాగమాత్రమే త్యాగ శబ్దార్థముకాని కర్మత్యాగము కాదను నీవిషయమునే యితర మతములను నిరాకరించి చెప్పదలంచి యీవిషయములను దెలిపితినని యెఱుంగుము. (ర)ఓపార్థా! ఇట్లు చెప్పిన యీపక్ష ములయందు నానిశ్చయమును దెల్పెదను. ఆలకింపుము. త్యాగ సన్న్యాసశబ్దముల కొక్కటియే యర్థముకాని వేఱువే అర్థము లు గలవని తలంపకుము. పూరుషవ రేణ్యా! త్యాగమనునది తా మసాదిభేదములచే మూఁడువిధములని శాస్త్రములయందుఁ జెప్పఁబడినది. (గ) యజ్ఞము దానము, తపస్సుననునీకర్మములను వదలనేకూడదు. వీనిని దప్పక యాచరింపవలయును. ఎందుల కందువో ఈమూఁడును ఫలాంకాక్షలేనివారలకు నంతఃకరణ శుద్ధి కలిగించును. (ఙ) పార్థా! యజ్ఞదానతపస్సు లనునీసత్కర్మములను వానియందుసంగమును దత్ఫలములనువదలి ముము క్షువు చేయవలయుననని నానిశ్చయము. ఇది యుత్తమమగుమ తము (కావున నీవ ట్లనుష్ఠింపుము.) (ఛ) నిత్యకర్మపరిత్యా గము యుక్తముకాదు. అజ్ఞానమువలన దానివదలుట యను నది తామసత్యాగమని చెప్పంబడును. (ఞ) కర్మము దుఃఖాత్మక

ప్రాహుర్మనీషిణః, యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే. 3.నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ, త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధ స్సంప్రకీర్తితః. ర. యజ్ఞో దానం తపః కర్మ న త్యాజ్యం కార్యమేవ తత్, యజ్ఞో దానం తపశ్చైవ పావనానిమనీషిణాం. ఱ. ఏతాన్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ, కర్తవ్యానీతి మే పార్థ నిశ్చితం మత ముత్తమం. ఱ. నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే, మోహా త్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః. ఽ. దుఃఖమిత్యేవ యత్కర్మ కాయ

మని దేహకష్టమున కోపక దానివదలుట యనునది రాజసత్యా
గము. అట్టిత్యాగము నొనరించినపురుషునకు జ్ఞానపూర్వకస
న్న్యాసఫలము కలుగనే కలుగదు. (౯) అర్జునా! నిత్యకర్మము
కర్తవ్యమే యనునిశ్చయమున దానిఁజేయుచు నందాసక్తిని
ఫలమునువదలుట యనున దేదో ఆసంగఫలత్యాగము సా త్త్వి
కత్యాగమని చెప్పఁబడినిది. (౧౦) ఏమానవుఁడు సంగమును
ఫలాకాంక్షను మాని నిత్యకర్మము ననుష్ఠించుచున్నాఁడో వాని
యంతఃకరణము ఫలంగాదికముచేత నకలుషముగాఁ జేయఁబ
డినదగుచు నిత్యకర్మములచే సంస్కరింపఁబడుచుఁ బరిశుద్ధమగు
చున్నది. విశుద్ధము ప్రసన్నమై యాత్మావలోకక్షమం బగుచు
న్నది నిత్యకర్మముల నొనరించుటచేత విశుద్ధాంతఃకరణుఁడై
యాత్మజ్ఞానాభిముఖుఁ డైనవానికి వరుసగా నేరీతిగాఁ దన్నిష్ఠ
కలుగునో యది వక్తవ్యమగునుగాన వచించెద వినుము. ఇట్లు
సంగముల వదలి నిత్యకర్మముల ననుష్ఠించుట యనుసాత్త్విక
త్యాగము కర్మయోగము ననుష్ఠించి చిత్తశుద్ధి నొందినవాఁడై
క్రమముగా నాత్మజ్ఞానలక్షణ మగుప్రజ్ఞనుబొందు యద్దానిచే
నవిద్యాకృతములగు సర్వసంశయములను వదలినవాఁ డేమాన
వుఁడగునో యాతఁ డశుభమగుకామ్యకర్మమునందు ద్వేషము
వహింపఁడు. కుశలరూప మగునిత్యకర్మమునందును బూర్ణకా
ముఁడగుటచేఁ బ్రీతినివహింపఁడు. ఇట్టి లక్షణములఁ బరికించి

క్లేశభయాత్త్యజేత్, సకృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్. ౮. కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున, సంగం త్యక్త్వా ఫలం చైవ సత్యాగ స్సాత్త్వికో మతః. ౯. న ద్వేష్ట్యకుశలంకర్మ కుశలే

సాత్వికత్యాగపరినిష్ఠితుఁడని యొఱుంగవలయును (౧౧) దే
హమునం దాత్మాభిమానముకలిగి తాను కర్తనని తలంచువాఁడు
సర్వకర్మములను సన్న్యసింపశక్తికలవాఁడుకాడు. కాఁబట్టియ
తఁడునిత్యకర్మముల నాచరించుచు వానిఫలములయందుఁ కాం
క్షనుమాత్రము విడువవలయును. ఆస్థితియందున్న వాఁడు కర్మ
ముల నాచరించుచున్నను సన్న్యాసి యని వినుతింపఁబడును.
ఇట్టులగుటచేతనే యజ్ఞునకుఁ గర్మత్యాగము సంభవింపదు.౧౨.
నరకము నొందుట తిర్యగ్యోనిని బ్రాపించుట లోనగుననిష్టఫల
మును, దేవశరీరప్రాప్తి మున్నగునిష్టఫలమును మనుష్యత్వప్రా
ప్తిరూపమగు మిశ్రఫలమును అను నీత్రివిధకర్మఫలము పర
మార్థసన్న్యాసులుకాని కర్మయోగులకు దేహము వదలిన
పిమ్మటఁ గలుగక తప్పదు. పరమార్థసన్యాసులకుమాత్ర మెప్ప
డును గలుగనేరదని గ్రహింపుము. దేహధారియై పరమాత్మ
జ్ఞానశూన్యుఁడు నై కర్మయయ్యను గర్మఫలాభిసంధిత్యాగ
ముచేసిన గౌణసన్న్యాసికిని బరమాత్మజ్ఞానవంతుఁడై దేహా
భిమానరహితుఁడై సర్వకర్మత్యాగియగు ముఖ్యసన్న్యాసికిని
ఫలమునందు విశేషమేమి? ఏయది లభింపకుండుటచే నొకటి గౌ
ణమగునో ఏయది లభించుటచే రెండవది ముఖ్యమగునో
ఆవిశేషమేమి? సర్వకర్మఫలత్యాగిత్వమో యిద్దఱియందును
సమానమే. కావున మఱియొకవిశేషము చెప్పవలయునని
యూహించియే చెప్పితిని. (౧౩) ఓయిమహాబాహూ! సర్వక

నానుషజ్జతే, త్యాగీసత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః. ౧౦. న హి
దేహభృతాం శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః, యస్తు కర్మఫలత్యాగీసత్యాగీ
త్యభిధీయతే. ౧౧. అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణో ఫలం, భవత్య
త్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్. ౧౨. పంచైతాని మహా

ర్మములను సిద్ధినొందుటకు గారణములని కర్మపరిసమూ ప్తిహే తువగు నాత్మజ్ఞానమును దెలుపునట్టివేదాంతమునందుఁ జెప్పఁ బడిన యీయైదింటిని జెప్పెద వినుము.(౧౪) శరీరము బుద్ధ్యా దులగునుపాధులతోఁ గూడినభో క్తయు శ్రోత్రాదీంద్రియద్వా దశకము, ప్రాణాపానవ్యానోదానసమానములను పంచవాయు వులు ఈనాలుగుఁ గాక వీని కైదవదియుఁ జతుర్దాద్యనుగ్రాహక మగు నాదిత్యసైవైవము ఈయైదును కర్మకారణములు.౧౫ కాంతేయా! మానవుఁడు వాఙ్మనఃకాయములమూఁడింటచేత నేకర్మమును జెయుచున్నాఁడో యధి ధర్మోపేతమైనను ఆసర్వక ర్మమునకు నీయధిష్ఠానాదు లైదే హేతువులగునని యెఱుంగు ము.౧౬ ధనంజయా! ఇట్లు సర్వకర్మమునకు నధిష్ఠానాదులే కర్తలగుచుండఁగా శాస్త్రమువలన నాచార్యోపదేశమువలన సంస్కారమునొందనివాఁ డగుటచేతనే మానవుఁ డాయధిష్ఠా నము లోనగువానియందుఁ దననభేదమునఁ గల్పించుకొని యవి యనుష్ఠించుకర్మములను దా నొనరించుచున్నానని పరిశుద్ధుఁ డగునాత్మనే కర్తనుగాఁ దలపోయుచున్నవాఁడో యాతఁ డాత్మతత్త్వమునుగాని కర్మతత్త్వముగాని యెఱుంగఁడు. సర్వ దా జననమరణప్రాప్తి హేతువగుబుద్ధిగలవాఁ డగుటవలన

భావో! కారణాని నిబోధ మే, సాంఖ్యే కృతాంతే ప్రోక్తాని సిద్ధయే సర్వ కర్మణాం. ౧౩. అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధం, వివిధా చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమం. ౧౪. శరీరవాఙ్మనోభి ర్యత్కర్మ ప్రారభతే నరః, న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః. ౧౫. తత్రైవం సతి కర్తారమాత్మానం కేవలం తు యః, పశ్యత్యకృతబుద్ధిత్వాన్న స

నాతఁడు దుర్మతియనంబడునని నిశ్చయింపుము. (౧౭) ఇఁక సుమతి యనఁగా నెవ్వాఁడో వచియించెద. వినుము. నేను గర్త నను నహంకార మెవ్వరికిని లేకుండునో, ఎవ్వానియంతఃకరణమునందు నేను గర్మము ననుష్ఠించితి ననుభావము కలుగకుండునో యట్టివాఁడు సర్వప్రాణులనుజంపినను వధింపనివాఁడే యగును. తత్ఫలములతో సంబంధము లేనివాఁడగును. (౧౮) ఎఱుంగుట జ్ఞానమునంబడు. ఎఱుంగఁదగినది జ్ఞేయమనంబడును. ఎఱుంగువాఁడు పరిజ్ఞాత యనఁబడును. అవిద్యాకల్పితుఁడగు భోక్త యనియు వానికేపేరు అని మూఁడుప్రకారములు కర్మములకుఁ బ్రవర్తకము గలుగును. బాహ్యశ్రోత్రాదికము నాంతరబుద్ధ్యాదికము కరణము. కర్త కల్పితతమమును జేయఁబడునది కర్మము. చేయువాఁడు కర్త ఉపాధిలక్షణుఁడనఁబడును. అని మూఁడువిధములు కర్మసంగ్రహము. సకలకర్మములు నీ మూఁడింటినే యాశ్రయించి ప్రవర్తించును. ఇంతకుము న్నధిష్ఠానాదిపంచకమే క్రియాహేతువగుటచే నాత్మసర్వకర్తృత్వం స్పర్శి యని చెప్పఁబడినది. ఇపు డాయభిప్రాయమునే జ్ఞానేంద్రియాదిప్రక్రియా రచనచేతను త్రైగుణ్యభేదవ్యాఖ్యానముచేతను వివరింపఁబడినదని తెలిసికొమ్ము. (౧౯) జ్ఞానముకర్మము కర్తయు సత్త్వరజస్తమో గుణభేదముచేత మూఁడువిధములే యగునని కపిలమునిరచియించినసాంఖ్యశాస్త్రమునందు విధింపఁ

పశ్యతి దుర్మతిః. ౧౬. యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న విద్యతే, హత్వాపి స ఇమాఁల్ లోకా న్నహంతి న నిబధ్యతే. ౧౭. జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా, కరణం కర్మకర్తేతి త్రివిధః కర్మసంగ్రహః. ౧౮. జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః, ప్రోచ్యతే

బడినది జ్ఞానాదులను,గుణకృతములగు వాని భేదములనుగూడ శాస్త్రమునను సరించి తెలిపెదను. అవహితుడవుకమ్ము. (౧౯) ధనంజయా! అందు మొదటి దగు జ్ఞానము త్రివిధములుగలదిగా నుండును. ఎట్లనఁగా, అవ్యక్తము మొదలు స్థావరాంతములగు సకలభూతములయందును, అవి ప్రతిదేహమునందును, విభక్తములె యున్నను విష్ణుపదమువ్రాతి నిరంతరమై యవిభక్తమై వ్యయమే లేయున్న యాత్మవస్తువు నొక్కదానినే యేజ్ఞానముచేఁ దెలియుచున్నాఁడో యట్టి యద్వైతాత్మజ్ఞానము సాత్త్వికమని తెలిసికొమ్ము. (దానినే సంపాదింపఁ బ్రయత్నింప వలయునుజుమీ!) (౨౧) సర్వభూతములందును. వానిభిన్న లక్షణములనుబట్టి యాత్మలును నానాప్రకారములుగా భిన్నములుగా నున్నవని భేదమున నేజ్ఞానముచేత నెఱుంగుచున్నాఁడో యాజ్ఞానము రాజసమని తెలియుము. (౨౨) దేహముగాని ప్రతిమాదికముగాని యొక్కకార్యమునే పూర్ణముగాఁ దలంచి దేహమే యాత్మయగునని, ప్రతిమాదికమే యీశ్వరుండగునని యంతకంటె నుత్కృష్టములేదని దానియందే యాసక్తమును, యుక్తిశూన్యమును, బరమార్థవిరహితమును, అల్పమునునగు నేజ్ఞానముగలదో యదియే తామసమని చెప్పంబడును (౨౩) ఇఁకఁ గర్మమునకుఁగల త్రైవిధ్యము

గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి. ౧౯. సర్వభూతేషు యేనైకం భావమవ్యయ మీక్షతే, అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికం. ౨౦. పృథక్త్వేన తు యద్జ్ఞానం నానాభావాన్ పృథగ్విధాన్, వేత్తి సర్వేషు భూతేషు తజ్జ్ఞానం విద్ధి రాజసమ్ ౨౧. యత్తు కృత్స్నవదేకస్మిన్ కార్యే సక్తమహైతుకం,అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతం. ౨౨.

నెఱింగించెద నాకర్ణింపుము. ఆసక్తిగాని రాగద్వేషములుగాని లేక ఫలాభిసంధిలేక యుండుపూరుషుఁడు చేయునిత్యకర్మము సాత్త్వికమని చెప్పంబడును. (౨౪) కుంతీనందనా! ఫలాపేక్షయు నేను సత్కర్మనిరతుఁడ ననునహంకారమునుగల వాఁడు మిగుల నాయాసముతోఁ జేయునట్టికర్మము రాజసమని యెన్నంబడు (౨౫) ముందుఁగలుగఁబోవుకష్టమును, జేయఁబూనినకర్మమునుండి కలుగఁబోవుక్షీణియమును, అర్థక్షయమును, బ్రాణిహింసను, స్వశక్తినూహింపక యవివేకమువలననేకర్మమారంభించి చేయఁబడునో యది తామసకర్మమనంబడును. (౨౬) సంగవర్జితుఁడగువాఁడును, కర్తను నేనని వ్యవహరింపనివాఁడును, ధైర్యోత్సాహములుకలవాఁడును, ఫలముగలిగినను గలుగకున్నను వికారము నొందకయుండువాఁడు నగుకర్త సాత్త్వికుఁడని పిలువంబడును. కర్త త్రైవిధ్యమున నిదిమొదటిదని యెఱుంగుము. (౨౭) తాఁజేయుకర్మమునందుఁ గామాదులచే వ్యాకులచిత్తముగలవాఁడును, దానిఫలమును గోరువాఁడును, బద్రవ్యమునందుఁ బేరాశగలవాఁడును, స్వీయధనమును ధర్మకార్యార్థము వదలనంగీకరింపనివాఁడును, బరుల నెప్పుడు బాధించువాఁడును, శాస్త్రోక్తమగు శౌచములేనివాఁ

నియతం సంగరహిత మరాగద్వేషతః కృతం, ఆఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్విక ముచ్యతే. ౨౩. యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః, క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతం. ౨౪. అనుబంధం క్షయం హింసామనపేక్ష్య చ పౌరుషం, మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే. ౨౫. ముక్తసంగోఽనహంవాది ధృత్యుత్సాహసమన్వితః, సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తాసాత్త్విక ఉచ్యతే. ౨౬. రాగీ కర్మఫల

డును, ఇష్టానిష్టప్రాప్తులయందును, కర్మసిద్ధ్యసిద్ధులయందును హర్షశోకములను బొందువాడునగు కర్తరాజసుడనబడును. (అ) ధనంజయా! తాఁజేయవలసిన కార్యములయందుఁ జంచల స్వభావుఁడును, శాస్త్రసంస్కార మిసుమంతయేని లేనివాఁడును, బెద్దలయందు నమ్రత లేనివాఁడును, వంచకుఁడును, బరుల వృత్తిని బాడుచేయువాఁడును, దప్పక చేయఁదగు కార్యముల యందుఁ బ్రవృత్తి లేనివాఁడును, సర్వదా మఃఖించుస్వభావము గలవాఁడును. దత్కాలమునఁనే చేయవలసిన కార్యము నెంత కాలమునకో చేయువాఁడును, నగుకర్త తామసుఁడని చెప్పం బడును. (అఁ) ఇఁక బుద్ధికిని ధైర్యమునకును గల త్రైవిధ్యమును దెలిపెదను. ధనంజయా! అభేదము సత్త్వాదిగుణములవలనఁ ద్రివిధమై యుండును. దానిని సాకల్యముగా విభజించి చెప్పెదను. చక్కఁగా నాలకింపుము. (౩౦) ఓపార్థా! బంధహేతువగుకర్మమార్గమును, మోక్షకారణమగుసన్న్యసమార్గమును, దేశకాలాదులననుసరించి కార్యాకార్యములను జేయుటయును, చేయకయూరకుండుటయును, భయకారణమును, అభయకారణమును, సహేతుకబంధమోక్షములను, ఏబుద్ధిచే నెఱుంగునో యాబుద్ధి సాత్త్వికమనంబడును. (౩౧) పార్థా! ధర్మ

ప్రేప్సుర్లుబ్ధో హింసాత్మకోఽశుచిఃహర్షశోకాన్వితఃకర్తా రాజసఃపరికీర్తితః. ౨౮. అయుక్తఃప్రాకృతఃస్తబ్ధఃశఠోనైష్కృతికోఽలసఃవిషాదీదీర్ఘసూత్రీచ కర్తా తామస ఉచ్యతే. ౨౯. బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు, ప్రోచ్యమానమశేషేణ పృథక్త్వేన ధనంజయ. ౩౦. ప్రవృత్తిం చనివృత్తిం చకార్యాకార్యే భయాభయే, బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ సాత్త్వికీ. ౩౦. యయా ధర్మమధర్మంచ కార్యం చాకార్య

మును, వానినిజేయుట, చేయకుండుట, సాకల్యమున ననిశ్చిత ముగా నేబుద్ధిచేతఁ బురుషుఁడు తెలియుచున్నాఁడో యది రాజసమని చెప్పంబడును. (32) పృథాపుత్రా! విశేషజ్ఞాన విరోధియగుదోషముచే నావరింపఁబడిన యేబుద్ధిచేత నధర్మ మును ధర్మమునని, అట్లే జ్ఞేయపదార్థముల నన్నింటినిగూడ విపరీ తములుగా నేపురుషుఁ డెఱుంగుచున్నాఁడో యాబుద్ధి తామ సమని పిలువఁబడును. (33) కుంతీనందనా! సర్వదా బ్రహ్మావిష యముగు నేకాగ్రతనుండఁగూడియుండు నేధృతిచేత మనోవ్యా పారములను, ప్రాణవ్యాపారముల, నింద్రియవ్యాపారములను శాస్త్రహితమార్గమును దాఁటకయుండ నియమించుచున్నాఁ డో యాధృతి సాత్వికమని ప్రసిద్ధిగాంచినది. (34) ఓయర్జు నా! వైధైర్యముచేత ధర్మకామార్థములను వానివానిని ధరించు ప్రసంగమున వానిఫలములఁగోరి మనస్సునందుఁ బురుషుఁడు నిత్యకర్తవ్యములుగా నిశ్చయించుకొనుచున్నాఁడో యాధై ర్యము రాజస మనంబడును. (35) నిద్రను భయమును శోకవి షాదమదములనేధైర్యముచే దుర్మతియగుపురుషుఁడు వదలక ధరించునో యది తామసధైర్యమని యెఱుంగుము (36) ఓభర

మేవ చ, అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థరాజసీ. 31. అధర్మం ధర్మ మితి యా మన్యతే తమసా వృతా, సర్వార్థాన్ విపరీతాంశ్చ బుద్ధిస్సా పార్థ తామసీ. 32. ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేంద్రియ క్రియాః, యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ సాత్త్వికీ. 33. యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున, ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతిస్సాపార్థ రాజసీ. 34. యయా స్వప్నం భయం శోకం విషాదం మద మేవ చ, న విముంచతి దుర్మేధాః ధృతిస్సా పార్థ తామసీ. 35. సుఖం

తశ్రేష్ఠా! ఇపుడు గుణభేదముచేతఁ ద్రివిధముగ నున్న సుఖమును దెలిపెదను. సావధానముగా నాలకింపుము. ఒక్కఁ డ్యాయ మనుభవించినసుఖమును మరలఁ బొందినపుడు పురుషునకు సంతోషము దుఃఖశాంతియుఁ గలుగును. కావున సకల వ్యవహారములకు ఫలభూతమగుసుఖభేదముల నవశ్యము తెలియవలయును. (౩౭) ధనంజయా! ఏసుఖము మొదట జ్ఞానవై రాగ్యప్రభృతులయభ్యాసకాలమునందు విషమువలె దుఃఖాత్మకమగునో, ఆవెనుకఁ దత్పరిపాకావస్థయం దమృతతుల్యమగునో, ఆసుఖ మంతఃకరణనైర్మల్యమువలనగాని ఆత్మజ్ఞానప్రకర్షమువలనఁగాని కలుగునది. కావున సాత్త్వికమని చెప్పఁబడినది. (౩౮)విషయముల నుపభోగించుటవలనఁ బ్రసిద్ధమగు నేసుఖము కలుగుచున్నదో ఆసుఖ ముపభోగావసరమందు నమృతసమానమై యుపభోగాంతమునందు బలవీర్యాదిహానికి హేతువగుటవలన నధర్మమునకు నరకాదిప్రాప్తికి హేతువగుటవలనను విషతుల్యమగును కావున నాసుఖము రాజసమగును. (౩౯) తత్కాలమునందు సుత్తరకాలమునందుఁ బురుషునకు మోహముఁకలిగించునదియు, నిద్రాలస్యప్రమాదజనితము నగు సుఖమేదియో యది తామస మనఁబడును. (౪౦) భూలోకము

త్విదానీం త్రివిధం శృణుమే భరతర్షభ, అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాంతం చ నిగచ్ఛతి. ౩౬. యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమం, తత్సుఖం సాత్వికం ప్రోక్త మాత్మబుద్ధిప్రసాదజం. ౩౭. విషయేంద్రియసంయోగా ద్యత్త దగ్రేఽమృతోపమం, పరిణామే విషమివ తత్సుఖం రాజసం రాజసం స్మృతం. ౩౮. యదగ్రే చానుబంధే చ సుఖం మోహనమాత్మనః, నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతం. ౩౯. న తదస్తి

నందు మానవులు లోనగువారియందుఁగాని దేవలోకము నందు నమరులయందుఁగాని ప్రకృతిసంభవములగు నీసత్త్వాది గుణములు మూఁడింటిచే శూన్యమగువస్తువు స్థావరజంగమ ములలో నేదియు లేదని తెలియందగును. (౪౧) పరంతపా! బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకును శూద్రులకును వారివారిస్వభావ ముచేతఁ గలిగినసత్త్వాదిగుణములనుబట్టి వేఱువేఱుగాఁ గర్మ ములు శాస్త్రముచేత విధింపఁబడినవి. ఎట్లనఁగా బ్రాహ్మణస్వభా వమునకు సత్త్వగుణము ప్రభవము. క్షత్రియస్వభావమునకు సత్త్వోపసర్జనమగు రజోగుణము ప్రభవము. వైశ్యస్వభావము నకుఁ దమోగుణోపసర్జనంబగురజోగుణము ప్రభవము. శూద్ర స్వభావమునకు రజోగుణోపసర్జనమగు తమస్సు ప్రభవము. ప్రశాంతి, ఐశ్వర్యము, ఆశ, మూఢత్వము.ననుస్వభావము లీజా తులయందుఁ బ్రధానముగాఁ గనఁబడుటంబట్టి యీగుణములు నిశ్చయింపఁబడియెను. స్వభావమనఁగా జన్మాంతరమునందుఁ జేయఁబడుసంస్కారము ప్రాణులకు వర్తమానజన్మమునందు స్వకార్యాభిముఖమై యభివ్యక్తమగునది యని యర్థము. అది యేగుణములకుఁ బ్రభవమగునో యది స్వభావప్రభవ మగుగు ణము. ఇట్లెఱుంగుము. (౪౨) శమము, దమము, శారీరాదిత్రి విధ తపస్సు బాహ్యాభ్యంతరశౌచము, క్షమయు, ఋజుత్వము, నిష్కపట్యము, జ్ఞానవిజ్ఞానములు, ఆస్తికతయు ననునివి బ్రాహ్మ

పృథివ్యాం వా దివి దేవేషు వా పునః, సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభి స్స్యాత్త్రిభిర్గుణైః. ౪౦. బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరంతప, కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః. ౪౧. శమో దమస్తపశ్శౌచం క్షాంతిరార్జవమేవ చ, జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజం.

ణులకు స్వభావములగుకర్మము లగును. (౪౩) పరాక్రమము, ప్రాగల్భ్యము, ధైర్యము, దక్షతయు, యుద్ధమున శత్రువులకు వెన్నిచ్చిపాఱిపోవకుండుటయు, దానము, ప్రభుత్వము ననునివి క్షత్రియజాతికి స్వభావము లగుకర్మము లగును. (౪౪) కృషియుఁ బశుపాలనము, క్రయవిక్రయాదికముననునివి వైశ్యజాతికి స్వభావకర్మములు. శూద్రునకుఁ బరిచర్యాత్మకకర్మము స్వభావముగా నగును.(౪౫)స్వస్వవర్ణాశ్రమములకు విహితమగు కర్మమును దప్పక ఫలాపేక్షమాని యాచరించుపురుషుఁడు పరిశుద్ధచిత్తుఁడై జ్ఞాననిష్ఠకుఁ దగినవాఁడగును. వాఁడు స్వకర్మను స్థానముచే నేపిధముగా సిద్ధినొందునో ఆపద్ధతి నెఱిఁగించెద. ఆకర్ణింపుము. (౪౬) అర్జునా! సర్వభూతములకు నేయీశ్వరుని వలన నుత్పత్తి కలుగుచున్నదో, వానికి సర్వవిధములగువ్యాపారములు అంతర్యామి యగు నెవ్వనివలనఁ గలుగుచున్నవో, యీసర్వప్రపంచము నేపరమేశ్వరునిచే వ్యాపింపఁబడియున్నదో అట్టి యీశ్వరుని స్వీయకర్మముమూలమున నారాధించి మనుష్యుఁడు జ్ఞాననిష్ఠకుఁ దగుసిద్ధిని బొందుచున్నాఁడు (౪౭) ఆకారణమువలన యథాశాస్త్రముగా నాచరించినసరధర్మముల

---

౪౨. శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనం, దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజం. ౪౩. కృషిగౌరక్ష్యవాణిజ్యం వైశ్యకర్మ స్వభావజం, పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజం. ౪౪. స్వే స్వే కర్మణ్యభిరతస్సంసిద్ధిం లభతే నరః, స్వకర్మనిరతస్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు. ౪౬. యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతం, స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః. ౪౭. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్, స్వభావనియతం కర్మ కుర్వన్నా

కంటెను స్వధర్మము గుణహీనమైనను దానినే యథాశక్తిగా నాచరించుటయే శ్రేయము. స్వభావనియతమగుకర్మము నాచరించుటంజేసి పుణ్యము కలుగునుగాని పాపము కలుగదని యెఱుంగనగును. (౪౪) ఓకౌంతేయా! స్వభావనియతమగు కర్మము దోషయుక్తమైనను దానిని విడువఁగూడదు. ఎందుల కనఁగా సర్వకర్మములును త్రిగుణాత్మకము లగుటవలన స్వకర్మములు పరకర్మములుఁగూడ నగ్నిహోత్రుఁడు ధూమావృతుఁడగునట్లు దోషయుక్తములుగనే యున్నవి. కాఁబట్టి స్వధర్మమును విడిచి పరధర్మము నాచరించినను దోషము మాత్రము తప్పదు. అందువలననే స్వధర్మము నెంతమాత్రము విడువఁగూడదు. విహితమగుహింసాదికము వీకారణమున బ్రహ్మత్యాయ హేతువు కాదో పరధర్మము భయావహ మగునో సామాన్య దోషమున సర్వకర్మములును దుష్టములే యగునో అకారణమున సహజకర్మమును మానరాదని యెఱుంగుము (౪౫) ఈరీతిగా స్వకీయకర్మాచరణముచేతఁ బరమేశ్వరు నారాధించుచు నాజగదీశ్వరుని యనుగ్రహమున నంతఃకరణశుద్ధిని గాంచి పుత్ర కళత్రాదులయందు స్పృహలేనివాఁడగుచు నింద్రియముల జయించి యాత్మను వశీకరించుకొని దేహమునందును జీవిత భోగములందును స్పృహయే లేనివాఁడునగుచు నాత్మవేత్త సర్వకర్మసన్న్యాసముచే సదోషము క్తిరూపమగు నైష్కర్మ్య సిద్ధినొందుచున్నాఁడు. అనఁగా నేకారణమునఁ గర్మముల నాచ

హ్నోతి కిల్బిషం. ౪౭. సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్, సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః. ౪౮. అసక్తబుద్ధిస్సర్వత్ర జితాత్మా విగతస్పృహః, నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధి

రించునపుడు దోషాంశము లేక గుణాంశముమాత్ర మే సిద్ధించు నని ప్రశ్నింతువేమో యని యూహించి యీసమాధానము చెప్పితిని (౫౦) కౌంతేయా! స్వకర్మముచేతఁ బరమాత్మను బూజించి తదనుగ్రహమున జ్ఞాననిష్ఠాయోగ్యతారూపమగు సిద్ధి నొందినవాఁడెవరుసగా బ్రహ్మమును బ్రాపించుచున్నాఁడో యాక్రమమును సంక్షేపమునఁ జెప్పెదను వినుము. ఆపరబ్రహ్మ ప్రాప్తియే జ్ఞానమున కాత్యంతికమగుపరిసమాప్తి కావున దానిని దప్పక నీవు నిశ్చయంబునఁ దెలిసికొనవలయును. (౫౧ ౫౩) సందేహావిషయరహితమగు బ్రహ్మతత్త్వనిశ్చయము గలవాఁడై ధైర్యముచే దేహాదికమును వశీకరించి శరీరస్థితికిఁ గావలసినవితప్ప దక్కినశబ్దాదివిషయముల నన్నింటిని విడిచి శరీరస్థితికి లభించినవానియందును రాగద్వేషములు వహింపక యేకాంతములును, పవిత్రములు నగు నరణ్యాదిప్రదేశముల నాశ్రయించి లఘ్వాహారముండుగొని వాక్కు కాయము మనస్సును నియమించుకొనుచు నెల్లకాలము ప్రధానముగా నాత్మస్వరూపవిచారము, నాత్మవిషయమునందే యేకాగ్రతయు నభ్యసించుచు దృఢవైరాగ్యముకలవాఁడై యుండవలయును. (౫౩) మఱియును దేహేంద్రియాదులయం దహంకారము, కామరాగాదియుక్తమగుబలమును దర్పమును, కామక్రోధ

గచ్ఛతి. ౫౮. సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాప్నోతి నిబోధ మే, సమాసే నైవ కౌంతేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా. ౫౦.బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ, శబ్దాదీన్ విషయాంస్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ. ౫౧. వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః, ధ్యాన యోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః. ౫౩. అహంకారం బలం

ములను, పదార్థపరిగ్రహణమును మాని దేహమునందు జీవ
నాదులయందు మమత్వము లేనివాఁడగుచు నేమాత్రమైన
నాయాసము లేక యుపరతుఁడై సర్వదా ధ్యానయోగనిష్ఠుఁగలి
గినయతి బ్రహ్మభావమునకు నర్హుఁడగును (౫౪) ఈచెప్పిన
విధముగా బ్రహ్మమే నేనని, పరమానందముగలవాఁడెట్టి
యాపద సంభవించినను బరితపింపఁడు. ఎట్టిమంచిపదార్థమును
గాని కోరఁడు. సర్వభూతములయందును దనయందుంబోలె
సుఖదుఃఖములయందు సమదృష్టి గలిగియుండును. అట్టి
జ్ఞాననిష్ఠుఁడును సమాధిపరిపాకముచేత జ్ఞానలక్షణమైన నాభ
క్తిని నాల్గవదిగా ననువదింపఁబడినదానిని బొందుచున్నాఁడు.
(౫౫) కౌంతేయా! జ్ఞానలక్షణమగుభక్తిచే సోపాధికుఁడనైన
నేనెంతటివాఁడనో, నిరుపాధికుఁడనగు నేనెంతటివాఁడనో,
నావాస్తవమగు చైతన్యమాత్రైకరసస్వరూపమును దెలిసి
కొనుచున్నాఁడు. అవ్వల నేనే యాతఁడగుచున్నాఁడు. (౫౬)
నిత్యము నైమిత్తికము ననుకర్మములను మాత్రము కాక
కామ్యములు నిషిద్ధములు నగుకర్మములను సర్వదా చేయుచు
న్నను నాయందే సదాత్మభావము నర్పించియుండుభక్తుఁడు
నాయనుగ్రహమున నిత్యము నవ్యయము శాశ్వతమునగు
నాపదము నొందుచున్నాఁడు. (౫౭) అర్జునా! ఆకారణమువలన

దర్పం కామం క్రోధంపరిగ్రహం, విముచ్య నిర్మమశ్శాంతో బ్రహ్మభూయా
య కల్పతే. ౫౩. బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి, సమ
స్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరాం. ౫౪. భక్త్యా మామభిజానాతి
యావాన్ యశ్చాస్మి తత్త్వతః, తతో మాం తత్త్వతో జ్ఞాత్వా
తదనంతరమ్. ౫౫. సర్వకర్మాణ్యపిసదా కుర్వాణో మద్వ్యపాశ్రయః,మత్ప్ర

వివేకముచేత సకలవిధకర్మముల నాయందే సమర్పించి నన్నే పరమాత్మనుగాఁ బ్రాప్యతమునిగా నెఱింగి యాశ్రయించిన వాఁడయి యనన్యశరణత్వమనుబుద్ధియోగమునే యాశ్రయించి యెల్ల కాలమునందు నాయందే చిత్తము నిలిపియుండుము (౫౮) కుంతీనందనా! నాయందే చిత్తము నిలిపియుండువేని నాయనుగ్రహమువలన నవిద్యాకామకర్మాదులగు దుస్తరములైన సంసారకారణముల నెల్లను దరింపఁగలవు అట్లుగాక నీవు నేనెఱుంగని దేమున్నదని నాయుపదేశము నాలకింప కున్న యెడలవినాశమును బొందుదువు (౫౯) అర్జునా! ఇపుడు నీపహంకారముచేత యుద్ధముచేయననియే నిశ్చయనుగలవాఁడవగుచున్నావో, ఆనిశ్చయము నెఱవేఱదు నీక్షత్రియస్వభావము నీచేతయుద్ధను చేయింపకమానదు (౬౦) ఓకౌంతేయా! నీక్షత్రియజాతికి స్వభావమగుకర్మముచేత బంధింపఁబడినవాఁడవగుచున్నాఁడవు. నిన్ను బంధించిన యాకర్మమును నీవు మోహపోవశేక్తుఁడవు కావు. కాఁబట్టి యవివేకమున నీవు యుద్ధముచేయనొల్లకయున్నను క్షత్రియజాతిస్వాభావికకర్మమునకు నీవు లోఁబడియే యుద్ధముచేయుదువు. (౬౧) అర్జునా! పరమేశ్వ

సాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్. ౫౬. చేతసాసర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః, బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతంభవ. ౫౭. మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి, అథ చేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినంక్ష్యసి. ౫౮. యద్యహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే, మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి. ౫౯. స్వభావజేనకౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా, కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపితత్. ౬౦. ఈశ్వరస్సర్వభూతానాంహృద్దేశేఽర్జునతిష్ఠతి, భ్రామయన్

రుఁడు సర్వప్రాణులహృదయమునం దంతర్యామియై యంత్ర మునఁ జిక్కినట్లు పరవశములయిన సర్వభూములను, యంత్ర మునకుఁ దగిలించినదారువులను సూత్రధారుఁడు త్రిప్పుచంద మున మాయచే దత్తకాన్వభావికకర్మమునందుఁ బురికొల్పు చున్నాఁడు. కావున నీవు యుద్ధకార్యమును సాగింపక విర మింపఁజాలవు. (౬౨) ఓభారతా! ఈసంసారకాఁపము శమిం చుటకొఱకు నీ వాపరమేశ్వరునే మనోవాక్కర్మములచే నాశ్ర యనుఁగా భజింపుము. ఆసర్వేశ్వరుని యనుగ్రహమున సంసా రోపరతినిబొందినవాఁడవై నిత్యమగుపిష్టస్థాన మునంబడుపరమ పదమును బొందెదవు (౬౩)అర్జునా! ఈవిషయము రహస్యవిష యములలో రహస్యమగు శాస్త్రము. దీని నెల్లవిషయముల నెఱింగిననేను నీకుఁ దెల్పితిని. ఈశాస్త్రమంతయు మఱియు నేఁజెప్పి నయర్థమంతయుఁ జక్కఁగా విమర్శించి నీకుఁ దోఁచినట్లాచరిం పుము. విమర్శింపక యేవిషయమునందును బ్రవర్తింపఁబడు ఈ శాస్త్రమునందుఁ గలవిషయసంగ్రహమును వచించెద. పరిశుద్ధ ముకాని యంతఃకరణముగల ముముక్షువునకు మోక్షసాధ నమైనజ్ఞాన ముదయించునట్టి యోగ్యతగలుగుటకు నష్టముగా నుండుపాపములు నశించిపోవుటకు ఫలాపేక్షను నశింపఁజేయు టచేఁ బరమేశ్వరార్పణబుద్ధిసంయోగమున వర్ణాశ్రమధర్మా ష్ఠానము, పిదప శుద్ధమగునంతఃకరణముకలవాఁడుకాఁగా జిజ్ఞా సకలిగినతరుణమున గురువు నాశ్రయించి జ్ఞానసాధనమగువే

సర్వభూతాని యంత్రారూఢాని మాయయా. ౬౧. తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత, మత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వ తమ్. ౬౨. ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా, విమృ

దాంతవాక్యవిచారముకొఱకు బ్రాహ్మణునకుఁ గర్మసన్న్యాసము తరువాతఁ బరమేశ్వరైకశరణత్వముచేత విజనదేశసేవ మొదలయినజ్ఞానసాధనాభ్యాసమువలన శ్రవణము మనననిధిధ్యాసములనువానిచే నాత్మసాక్షాత్కార ముదయింపఁగా మోక్షము, సన్న్యాసమునం దధికారము లేని క్షత్రియాది ముముక్షువునకుమాత్రము, అంతఃకరణశుద్ధి గలిగినతర్వాతఁగూడ భగవదాజ్ఞను బరిపాలించుకొఱకు లోకసంగ్రహార్థము. ఏవిధముననైనను గర్మములు చేయుచున్నవానికిని భగవదేకశరణత్వముచేతఁ బూర్వజన్మకృతసన్న్యాసాదిపరిపాకమునఁగాని హిరణ్యగర్భునకుంబోలె సన్న్యాసానపేక్షమునఁగాని పరమేశ్వరానుగ్రహామాత్రమున నీజన్మమునందే తత్త్వజ్ఞానప్రాప్తిచేతఁగాని, భావిజన్మమునందు బ్రాహ్మణజన్మలాభమునం జేసి సన్న్యాసపరిగ్రహణపూర్వకజ్ఞానప్రాప్తిచేఁ గాని మోక్షము లభించును. అని యీరీతిగా విచారించినచో మోహమొందునవకాశమే లేదు. అనునదియే యీశాస్త్రసంగ్రహము. ఇంతకంటె రహస్యమగుశాస్త్రమే లేదు. కావునఁ జక్కఁగా నాలోచించుకొనుము. వీది చేయఁదగునో దాని నాచరింపుము. (౬౪) గుహ్యావిషయము లేవేవి గలవో వానిలోనెల్ల గుహ్యము, నత్యుత్తమము నగునా వాక్యమును ఇదివఱకు నీకుఁ బెక్కుసారులు చెప్పితిని. వినను మతియు వచించెదను. వినుము. అర్జునా! నీవునాకు మిక్కిలిప్రియుఁడవు. కావున నీకు మిగులహితమగు జ్ఞానప్రాప్తిసాధనమును జెప్పెదను. (౬౫) ధనంజయా! నీవు నాయందే

శైత్యతదశేషేణ యథేచ్ఛసి తథా కురు. ౬౩. సర్వగుహ్యతమం భూయ శ్శృణు మే పరమం వచః, ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే

మనస్సును నిలుపుము. నాయందే భక్తిగలవాఁడవుకమ్ము. నన్నే యారాధింపుము. నన్ను ధ్యానించియే నమస్కరింపుము. ఈరీతిగా నాచెప్పినప్రకారము చేయుదువేని నన్నే పొందఁగలవు. నీవు నాకెంతయుఁ బ్రియుఁడవు. కావున సత్యముగాఁ బ్రతిన చేయుచున్నాఁడను. (౬౬) పార్థా! ధర్మాధర్మముల నన్నింటిని వదలిపెట్టి కర్మములనెల్ల సన్న్యసించి సర్వాత్మయు సర్వేశ్వరుఁడు ననఁబడునేనొక్కఁడనే కాని మఱియొకటి లేదని నిశ్చయించి యాత్మాభేదమున శరణుపొందుము. ఇట్లు నిశ్చితబుద్ధిగలనిన్ను నేను ధర్మాధర్మబంధనరూపము లైన సర్వపాపముల నుండి ముక్తుని గావించెదను. శోకింపవలదు. (౬౭) కుంతీసుతానమా! ఇప్పుడు నేను నీకుపదేశించినయీగీతాశాస్త్రమును తపస్సుచేయనివానికిని, భక్తుఁడుకానివానికిని, గురుశుశ్రూష చేయ నిచ్ఛయింపనివానికిని, భగవంతుఁడనగునాయం దసూయగలవానికి నెట్టిసమయములందును దెలుపఁదగదు. ఇందుఁ దెల్పినగుణములలో నొక్కటి యుండినంతనే యోగ్యుఁడని తెలుపరాదు. తపస్సుచేసి భక్తుఁడై గురుశుశ్రూషానిరతుఁ డై నాయందు నసూయలేక యుండువాఁ డెవ్వఁడో యట్టివానికే తెలుపవలయును. (౬౮) ప్రత్యక్ష మోక్షసాధనము, మిగుల

హితమ్. ౬౪. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు, మామే వైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే. ౬౫. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః. ౬౬. ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి. ౬౭. య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి, భక్తిం మయి పరాం

రహస్యము గీతారూపము నగునీసంవాదమును నాభక్తులని యెఱింగి వారికిఁ దెలియఁజేయుటయే పరమకారుణికుఁడు గురూత్తముఁడు నగుపరమేశ్వరునకు శుశ్రూషచేయుట యని తలంచి నాయందు భక్తిగలిగి యెవ్వఁడు మద్భక్తులకుఁ జక్కఁగాఁ దెలుపునో యతఁడు తప్పక ముక్తిఁబొందును. సందియమే లేదు. (౬౯)పార్థా! ఈశాస్త్రమును నాభక్తులకు నుపదేశించు వానికంటె మానవులలో నెవ్వఁడు నాకత్యంతప్రియుఁడు కలుగఁడు. వర్తమానకాలమందే యిట్లుండఁగా నిఁక భవిష్యత్కాలమున నాతనికంటె మిక్కిలిప్రియుఁడు మఱియొక్కరుఁడు మర్త్యలోకమున నుండఁబోవఁడు (౭౦) అర్జునా! మన యిరువురియొక్కసంవాదరూపమయి ధర్మ్యమునగు నీగీతోపదేశము నేమానవుఁడు పాఠాంతరణము చేయునో యాపురుషుఁడు జ్ఞానయజ్ఞముచేత నన్నారాధించుచున్నాఁడనియే నానిశ్చయము. (౭౧) శ్రద్ధగలవాఁడగుచు నాయందసూయలేని వాఁడగుచు భక్తిచేత నేమానవుఁడీగీతాశాస్త్రమునువినునో, శ్రవణమాత్రమైనను జేయునాపురుషుఁడుకూడ నగ్నిహోత్రాది పుణ్యకర్మములు చేసినవా రొందునట్టి పుణ్యలోకములను బొందును. (౭౨) ధనంజయా! నేఁజెప్పిన యీగీతాశాస్త్ర

కృత్వా మామేవైష్యత్యసంశయః. ౬౮. న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః, భవితా న చ మే తస్మాదన్యఃప్రియతరో భువి. ౬౯. అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః, జ్ఞానయజ్ఞేన తేనాహమిష్టస్స్యామితి మే మతిః. ౭౦. శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః, సోఽపి ముక్తశ్శుభాఁల్లోకాఁ ప్రాప్నుయాత్పుణ్యకర్మణాం. ౭౧. కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ త్వయైకాగ్రేణ చేతసా, కచ్చిద

మును నీవేకాగ్రచిత్తమునఁ దెలిసికొంటివా? లేక యనవధాన మునఁ బగిగ్రహింప వైతివా? నీకుఁ బొడసూపినయజ్ఞానమో హము తుదముట్ట నశించెనా? లేదా? తెలుపుము. సంశయము లున్న నింకను దీర్చెదను. (౭౩) అని యిట్లు పరమకారుణికుం డగు శ్రీకృష్ణపరమాత్మ ప్రశ్నింపఁగాఁ దదాభవము నెఱిఁగిన వాఁడు కావున నర్జునుం డిట్లు పలికెను. ఓయచ్యుతా! నీయను గ్రహమువలన నాయజ్ఞానము నశించినది. ఆత్మస్మృతి కల్గినది. ఇఁక నీయానతి దాఁటను. సంశయములు వదలిపోయెను నీవు చెప్పినమాటను దప్పక చేసెదను. అంతకంటె నాకు వేఱొకటి చేయఁదగినదియే లేదు. (౭౪) అని కృష్ణార్జునులసంవాదమును దెలిపి ధృతరాష్ట్రునకు సంజయుఁ డిట్లు పలికెను. రాజా! ఈ ప్రకారముగా నేను బార్థవాసుదేవులసంవాదమును గరు ర్వాటు గలిగించుదానిని విస్మయమును గల్గించుదానిని విన్నాఁ డను. (౭౫) వ్యాసులు నాకుఁ బ్రసాదించిన దివ్యదృష్టివలన యోగేశ్వరుఁడగు శ్రీకృష్ణుఁడు తనపరమేశ్వరరూపమునఁ జెప్ప చుండఁగాఁ బరమగుహ్యము యోగప్రతిపాదకము నగునీసం వాదమును నేను సాక్షాత్తుగా విన్నాఁడను. (౭౬) రాజా! ఈసంవాదమును విన్నంతనే పాపముల హరించుదాని విస్మయ

జ్ఞానసమ్మోహో ప్రణష్టస్తే ధనంజయ. ౭౩. అర్జునఉవాచ.—నష్టో మోహ స్మృతిర్లబ్ధాత్వత్ప్రసాదాన్మయాచ్యుత స్థితోస్మి గతసందేహః కరిష్యే వచనం తవ. ౭౪ సంజయఉవాచ.—ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః, సంవాదమిమమశ్రౌషమద్భుతం రోమహర్షణమ్. ౭౫. వ్యాస ప్రసాదాచ్ఛ్రుతవానిమం గుహ్యతమం పరం, యోగం యోగేశ్వరాత్కృ ష్ణాత్సాక్షాత్కథయతస్స్వయమ్. ౭౬. రాజన్ సంస్మృత్య సంస్మృత్య

మును గల్గించుదానిని విని ప్రతిక్షణము నేను సంతోషించుచున్నాను. (౭౭) ధృతరాష్ట్రభూపాలా! అత్యద్భుతమై భగవంతునిదగువిశ్వరూపమును దలంచుకొన్నచో నాకు నింతితనరాని యచ్చెరువు కలుగుచున్నది.మాటిమాటికి నుప్పొంగుచున్నాఁడను (౭౮) రాజా! విశేషించి చెప్పనేల? ఏపక్షమందు యోగముల కన్నింటికి నీశ్వరుఁడును సర్వయోగబీజము నగు శ్రీకృష్ణమూర్తియు, గాండీవనామకధనుర్ధారి యగునర్జునుఁడు నుందురో, ఆపాండవపక్షమందు శ్రీవిజయములు, నందే భూతియు నందే శ్రీ విశేషవిస్తారము, చలింపనిదియు నగు నీతియుఁ దప్పక యుండును.

ఇది పదునెనిమిదవయధ్యాయము.

భగవద్గీతాశాస్త్రము సంపూర్ణము.

సంవాదమిమమద్భుతం, కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః. ౭౬. తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః విస్మయో మే మహాన్ రాజన్ హృష్యామి చ పునఃపునః. ౭౭. యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః, తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ. ౭౮.

ఇతి శ్రీమహాభారతే శతసాహస్ర్యాయాం సంహితాయాం వైయాసిక్యాం భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే మోక్షసన్న్యాసయోగో నామాష్టాదశోఽధ్యాయః.

శ్రీభగవద్గీతా సమాప్తా.

ఉదారధీవిభవులగు భక్తవర్యులారా! మోక్షసన్న్యాస యోగ మనుపదునెనిమిదవయధ్యాయమును బఠించితిరి. ఇది గీతాసర్వస్వమని మనమూహింపవలయు. ఇందు భగవంతుఁ డర్జునునకుఁ జెప్పఁదగినముఖ్యవిషయములను దెల్పుటయే కాక చేయఁదగిన విషయమునుగూడఁ జెప్పెను. ఈయధ్యాయమే కొసది. ఇఁక యుద్ధము కావలయును. కావున జ్ఞాన ముపదేశించి సన్న్యాసివి కమ్మనెనా? యుద్ధము చేయుమాయనియాజ్ఞాపించెనా యని మనమూహింపవలయుఁగదా? లోపలనే తెలుపఁదగినవిషయముల నన్నింటిని దెల్పెను ఐనను దుట్టతుదినేమి యుపదేశించెనో పరికింతము. దానింబట్టిగీతాశాస్త్రము ప్రధానముగా దేనిని దెల్పునని మనము నిశ్చయించుకొనవచ్చును.

శ్రద్ధాత్రయవిభాగయోగ మనుదాని నుపదేశించినపిదప నర్జునున కొక్కసంశయము గలిగెను. కావునసే సన్న్యాసమునకుఁ గలలక్షణమనఁగాఁ దత్త్వము నెఱుంగఁగోరుచున్నాఁడ నని ప్రశ్నించెను. ఈప్రశ్నమును వినఁగానే యర్జునుని మనస్సు ఎట్లు పరిపక్వమైనదో భగవంతుఁ డూహించెను సన్న్యసతత్త్వమును, త్యాగతత్త్వము నడుగఁగనే కర్తవ్యమెఱుంగఁగోరి ప్రశ్నించెనని యెల్లరకుఁ బొడకట్టక మానదు. ఈరెండువిషయముల నెఱిఁగించిన నిస్సంశయచిత్తుఁ డగునని భగవంతుఁ డాతత్త్వముల నెఱిఁగించెను. అర్జునా! శిఖాయజ్ఞోపవీతత్యాగమే సన్న్యాసమనుకొనరాదు. కామ్యకర్మముల వదలుటయే సన్న్యాసము. ఫలప్రాప్తినిగోరి చేయునశ్వమేధాదియజ్ఞముల మానుటయే సన్న్యాసము. అనఁగా ఫలమును గోరక కర్మములు చేయవలయును. దీనిసార మేమి? నిత్యకర్మములు

తప్ప స్వర్గాదిఫలములను గోరి కర్మములు చేయరాదనియే. నిత్యకర్మములు ఫలమునుగోరి చేయునవికావు. చేయకయున్న దోషము. అని సన్న్యాసలక్షణమును దెల్పెను. త్యాగమనఁగా సర్వకర్మఫలత్యాగము. తాఁజేసినకర్మములఫలములు తన్ను జెంద నభిముఖము లగునుగాన వానిని వదలుటయే త్యాగ మనిసారము. అని త్యాగతత్త్వమును దెలిపి యీలక్షణము పెద్దలకు సమ్మతమని పోచ్చరించి నీయభిప్రాయ మేమని మరలఁ బ్రశ్నించునేమో యని యూహించి యర్జునా! నాని శ్చయ మేమనఁగాఁదాగము మూఁడువిధములుగా నుండును అందు యజ్ఞదానతపస్సులు వదలఁదగవు.అవియే పావనములు, అనఁగా మానవులను బరిశుద్ధాంతఃకరణులనుగాఁ జేయునవి. వానిని గూడ నాసక్తిమాని ఫలములనుగోరక మానవుఁడగు వాఁడెల్లఁ జేయఁదగినవనియే చేయవలయును. ఇదియే నానిశ్చ యము. ఇది యుత్తమ మగునామతమని నమ్ము. నామతమను టకుం గలహేతు వేమనఁగా శాస్త్రములకుఁ దోఁచిన ట్లెల్ల నర్థము చెప్పుదురు. ఆయాయికర్మములు చేసినవారి కాయాయ ర్థము లనుకూలములుగాఁ దోఁచుచునే యుండును. అందేది నిశ్చయ మనుశంక యర్జునునిమనస్సునఁ గలుగక యుండ సకల శాస్త్రతత్త్వ మగు నామత మిది యని శ్రీహరి యెఱిఁగించెను. త్యాగము మువ్విధములని వానిలక్షణములఁ దెల్పెను. ఇట్లు త్యాగము చేయుట యెల్లరకు శక్యమా యని యడుగునేమో యని యూశంకించుకొని శ్రీహరి ధనంజయా! దేహధారుల శందఱకు నిట్లు కర్మముల నెల్ల సన్న్యసింప శక్యము కాదు. కావున నట్టివారు నిత్యకర్మముల నాచరించుచు వానిఫలము

లను బొందువాంఛను మానిన నట్టివారు కర్మములు చేయు చున్నను సన్న్యాసులనంబడుదు రని తెల్పెను. తరువాత జ్ఞాన కర్మ కర్తలను వానిలక్షణములఁ దెలిపెను.

పిదప యుద్ధాదులు ప్రతిఫలాభిసంధి గలవిగనుక వానిని సన్న్యసించుటయే మేలని యర్జునుఁడు భావించునేమో యని యూహించి యాశంకను గల్గకయుండఁ జేయందలంచి యిట్లు తెలిపెను. బ్రాహ్మణక్షత్రియ వైశ్యులకును శూద్రులకును గర్మములు వేఱువేఱుగ మున్నే నాచేత విభజింపఁబడినవి. అవి యాయాజాతిస్వభావముచేఁ గల్గిన సత్త్వాదిగుణభేదములను బట్టియే వేఱుగా నుండును. అనివానినెల్లవరుసగాఁ దెలిపెను. ఎట్టివారికిం గాని జాతిస్వభావగుణము గల్గి యుండకపోదు. సంస్కారము సనాతనము. అది మాఱుట మిగులఁ గష్టము. కావున నవి తప్పక యాయాయి జాతికిఁ జెందినవారి ననుసరించియే యుండును అని శ్రీహరిభావము.

ఈఘట్టమున నాల్గుమాటలు వ్రాయక తప్పదు. మూఁడు జాతులకును గుణములు తెలిపి శూద్రులకుఁ బరిచర్యాత్మక మగుకర్మము నిర్ణయించెను. ఇది పక్షపాతము కాదా యని యీకాలపువారు ప్రశ్నింతురు. ఆక్షేపించువారు దానియర్థ మును జక్కఁగా నాలోచించి యుండరని భావింపవలయును. దానితత్త్వ మేమనఁగా బ్రాహ్మణులు వేదాధ్యయనాదులు చేయవలయును. క్షత్రియులు రాజ్యపాలనాదులు చేయవలయును. వైశ్యులు కృషిగోరక్షణాదుల నొనర్పవలయు. శూద్రులు పరిచర్యాత్మకమగుకర్మము చేయవలయును. బ్రహ్మక్షత్రియవైశ్యులకు సేవచేయుటయని దానియర్థము. పరిచర్యాత్మక

కర్మమనఁగా నేమో వారికి నేయేవిషయములయం దధికా రము కలదో స్మృతులను బురాణముల నించుక పరిశీలింతము. పరాశరస్మృతి.—

"శూద్రస్య ద్విజశుశ్రూషా పరమో ధర్మ ఉచ్యతే,
అన్యథా కురుతే కించి త్తద్ఫలం వేత్తస్య నిష్ఫలమ్."

ఆచారకాం. ౬౪. శ్లో.

"అథ శూద్రస్యాసాధారణధర్మానాహ.—శూద్రస్యేతి. అత్ర ద్విజశబ్దో బ్రాహ్మణపరః. తచ్ఛుశ్రూషాయాఃపరమత్వం నామ నిశ్శ్రేయసహేతుత్వాత్". అని మాధవాచార్యులు వ్యాఖ్యా నము చేసిరి. అనఁగా నిందుఁ జెప్పఁబడినవి శూద్రులకు సాధా రణధర్మములు గావు. అసాధారణధర్మములు. జ్ఞానసంపాదనా ర్థము వేదవేదాంతవేత్తయగు బ్రాహ్మణుని గురువుగాఁ దలంచి సేవింపవలయును. ఇందుఁ దప్పేమి? గురుసేవ యొల్లరకు ధర్మ మేకదా. ఈసేవ కాక మఱి యేయేధర్మములు శూద్రజాతికిం గలవో పరికింతము.

విష్ణుపురాణమునందు

శ్లో. "ద్విజశుశ్రూషయైవైష పాకయజ్ఞాధికారవాన్,
నిర్జా జయతి వై లోకాన్ శూద్రో ధన్యతరస్స్మృతః."

దేవలస్మృతియందు

"శూద్రధర్మాః త్రివర్ణశుశ్రూషా కళత్రాదిపోషణకర్షణ పశు పాలనభారోద్వహనపణ్యవ్యవహారచిత్రకర్మనృత్తగీతవేణువీణా మురజమృదంగవాదనాదీతి"

యాజ్ఞవల్క్యస్మృతి

శ్లో. "భార్యారతిశ్శుచిర్భృత్యభర్తాశ్రాద్ధక్రియాపరః,
నమస్కారేణ మంత్రేణ పంచయజ్ఞాన్న హాపయేత్."

ఆనుశాసనికపర్వము

శ్లో. "అహింసకశ్శుభాచారీ దేవవద్ద్విజపూజకః,
శూద్రో ధర్మఫలైరిష్టైస్స్వధర్మేణైవ యుజ్యతే."

"న కేవలం విప్రశుశ్రూషా అపితు వృత్తిరపి"

ఇట్లు స్మృతులు పురాణములు తెలుపుచున్నవి. శుశ్రూషచే సద్బ్రాహ్మణుల నారాధించుట జ్ఞానసంపాదనార్థము. వృత్తులు కృషి పశుపాలనము. గోనెసెద్దులపై వస్తువులం దీసికొనిపోయి విక్రయించుట, శిల్పములు, నృత్యము, గానము, వీణావేణుప్రముఖవాద్యములులోనగునవి జీవనాధారములు. అన్నియు మాని బ్రాహ్మణశుశ్రూషగాని క్షత్రియవైశ్యులకు సేవచేయుటగాని విధింపఁబడలేదు.

బ్రాహ్మణులు స్వవృత్తిచే జీవింపఁజాలకపోయి వైశ్యవృత్తిచే జీవించునెడల లవణాదివస్తువుల నమ్మరాదని నిషేధింపఁబడినది. శూద్రుల కట్లు నిషేధింపఁబడక

శ్లో. "లవణం మధుతైలంచ దధితక్రం ఘృతం పయః,
న దుష్యేచ్ఛూద్రజాతీనాం కుర్యాత్సర్వేషు విక్రయం."
(పరాశరస్మృతి.)

శ్లో. "సమ్యక్కృతతి మాంసేన లాక్షయా లవణేన చ
త్ర్యహేణ శూద్రో భవతి బ్రాహ్మణః క్షీరవిక్రయీ,
శూద్రస్తు లవణాదీని విక్రీణన్నహి దుష్యతి."
(మనుస్మృతి.)

ఈస్మృతులు లవణాదివస్తువుల శూద్రులు విక్రయింప వచ్చునని విధించుచున్నవి. వ్యాపారము వారికి నిషేధ మగు నని విధించుపక్షమున నీనిషేధ మేల? శూద్రులు కూడ విక్ర యింపఁ దగినవస్తువు లివియని పరాశరస్మృతి తెలుపుచున్నది.

శ్లో. "విక్రీణన్మద్యమాంసాని హ్యభక్ష్యస్య చ భక్షణమ్,
కుర్వన్నగమ్యాగమనం శూద్రః పతతి తత్క్షణాత్.
కపిలాక్షీరపానేన బ్రాహ్మణీగమనేన చ,
వేదాక్షరవిచారేణ శూద్రస్య నరకం ధ్రువమ్." ౬౭

దీనింబట్టి విక్రయింపఁదగనిపదార్థము లివి యని చేయఁ డగనికార్యము లివియని స్పష్ట మయ్యెడిని. "శూద్రగ పతతి" అనఁగా జాతిభ్రష్టుఁ డగునని యర్థము. "నాస్తి తు పంచమః" అనుస్మృతివాక్యమునుబట్టి చూడఁగా జాతులు నాలుగనియే తేలును. అకార్యములుచేసినశూద్రుఁడు జాతిభ్రష్టుఁడగుననఁగా నైదవజాతియే లేదు కదా. ఎందుఁ జేరును? అనుశంక కలుగ వచ్చును. శూద్రశబ్దము గంభీరార్థము కలది. పావనుఁ డనునర్థ మిచ్చును. ఇప్పుడు కనఁబడు బ్రాహ్మణక్షత్రియవైశ్యులు కాని వారెల్ల శూద్రు లనఁబడుచున్నవారు. అది కేవలము పొర పాటు. సచ్ఛూద్రు లెవరు? అని నిర్ణయింపవలయును. ఆవిష యము నాపనికాదు. వారే పర్యాలోచింపవలయు. ఆజా తిలోఁ గలయవాంతరభేదములందుఁ జేయఁదగనిపనులు చేసినశూద్రుఁడు చేరుననియే భావము. వేదము శూద్రులు చదువరాదని యిందును, ఇతరస్మృతిపురాణములయందును గలదు. అట్లు నిషేధించుట పక్షపాతముకాదా యనుప్రశ్నము రావచ్చును. కాని ఆప్రశ్నము చేయువారు మహర్షులభావ

మేమని యాలోచించినవారు కారనక తప్పదు. ఎందులకనఁగా నిట నాలుగుమాటలు వ్రాసెదను.

బ్రాహ్మణులకు వేదపాఠము యజ్ఞములు చేయుట యను నివి విధింపఁబడినవి. అనఁగాఁ ద్రివర్ణములమేలుగోరి బ్రాహ్మణుఁడు పాటుపడవలయునని మహర్షులభావము. క్షత్రియుఁడు రాజ్యపాలనము చేయవలయునని విధి. అదియుఁ దనప్రాణములు పరులకై వ్యయించి వారికి బాధలు లేకయుండఁ జేయవలయునని తెల్పెడిని. ఈయిరువురు స్వకార్యములు మానరాదని తాత్పర్యము వైశ్యుఁడు వ్యాపారము చేసి ధనము సార్జించి ధాన్యమును సంగ్రహించి పశువులను సేకరించి కృషియుఁ జేయుచుండవలయునని విధి. పై రెండుజాతులు చేయనసుకూలము లేదుగాన నీతఁ డీకార్యములను జేయవలయును. ఇదియు నెల్లర సుపకరించునదియే కదా. శూద్రుఁడు సేవావృత్తి చేయుచుఁ గృషిచేయుట, పశువులను బాలించుట, వ్యాపారము చేయుట లోనగుపనులు చేయవలయునని విధి. ఈపనులు చేయకున్నఁ బ్రపంచమే సాగదు. ఇట్లు నాలుగు జాతులు నొకొక్కకార్యమును బ్రధానముగాఁ జేయుచుండవలయుననియు దాన నెల్లరకు మేలుకలదనియు వా రూహించిరి. వారియూహ సత్యసహితమే కాని యసత్యము కానేరదు. వేదార్థశూన్యునకు నెట్లు ముక్తికలుగును? శూద్రుల కది లేదుకదా. ఇది పక్షపాతము కాదా యని కొంద ఱందురేని వారికి స్మృత్యర్థము చక్కఁగాఁ దెలియ దనవచ్చును. పంచయజ్ఞములు శూద్రునకును గలవు. అమంత్రకముగా నమస్కారమంత్రము చేతనే వాని నొనరింపవలయును. ఫలము

సమానమే. మంత్రములతోఁ బంచయజ్ఞముల నాచరించిన బ్రాహ్మణునకును, నమస్కారమంత్రముతోఁ బంచయజ్ఞముల సను ష్ఠించిన శూద్రునకును ఫల . మొక్కటియే. పొండరీకాదియజ్ఞ ములు విప్రులకు విధించినపుడు శూద్రునకు విధింపవలదా యని ప్రశ్నింపవచ్చును. పెద్దలు విధించిరో లేదో యించుక పరిశీలిం చినఁ దేటపడును.

శూద్రజాతికిఁ గృషి విధింపఁబడినది కదా. కృషియం దొక్కపాపము సంభవించును. అట్టిపాపము నశించుటకై శూద్ర నకు యజ్ఞము చెప్పఁబడినది. చూడుఁడు.

శ్లో. "సంవత్సరేణ యత్పాపం మత్స్యఘాతీ సమాప్నుయాత్,
అయోముఖేన కాష్ఠేన తదేకాహేన లాంగలీ. ౪
పాశకో మత్స్యఘాతీ చ వ్యాధభ్రాంకునికస్థథా,
అదాతా కర్షకశ్చైవ పంచైతే సమభాగినః. ౯
వృక్షాఁ ఛిత్వా మహీం ఛిత్వా హత్వాతు క్రిమికీటకాన్,
కర్షకః ఖలయజ్ఞేన సర్వపాపైర్విముచ్యతే." ౧౦
(పరాశరస్మృతి)

"తేషాం సర్వేషాం ఖలే ధాన్యదానం ప్రతీకారః" (ఈయన్ని పాపములకును కళ్లమున దోసిట ధాన్యదాన మొనర్చినఁ బరి హార మగును.)

శ్లో. "భూమిం ఛిత్వౌషధీశ్ఛిత్వా హత్వా కీటపిపీలికాన్,
పునంతి ఖలయజ్ఞేన కర్షకా నాత్ర సంశయః.
యూపోఽయం విహితో మధ్యే మేధిరాన్నమ హి కర్షకైః,
తస్మాదతంద్రితో దద్యాత్తత్ర ధాన్యార్థదక్షిణాం."
(హారీతస్మృతి).

"యో న దద్యాద్ద్విజాతిభ్యో రాశిమూలముపాగతః,
స చోరస్య చ పాపిష్ఠో బ్రహ్మఘ్నం తం వినిర్దిశేత్."

(పరాశరస్మృతి)

"ఖలయజ్ఞాకరణే ప్రత్యవాయమాహ.—యఇతి. కర్షకస్యాయంఖలయజ్ఞో నిత్యఃకామ్య ఇతి వచనద్వయబలాదవగమ్యతే. అకరణే ప్రత్యవాయా న్నిత్యత్వం. ఛేదనాది పాఠనివర్తకత్వాత్కామ్యశ్చ. ఖలయజ్ఞస్య నిత్యత్వం శివపురాణే దర్శితం. 'అదత్వా కర్షకో దేవి యస్తు ధాన్యం ప్రవేశయేత్, తస్య తృప్తాభిభూతస్య దేవి పాపం బ్రవీమ్యహం. దివ్యం వర్షసహస్రంతు దురాత్మా కృషికారకః, మరుదేశే భవేద్వృక్షస్సుపుష్పఫలవర్జితః. తస్యాంతే మానుషో భూత్వా కదాచిత్కాలపర్యయాత్,దరిద్రో వ్యాధితో మూర్ఖఃకులహీనశ్చ జాయతే.' ఇతి."

ఈస్మృతిపురాణవాక్యసార మేమనఁగా. బ్రాహ్మణునకుఁ బంచమహాయజ్ఞములు నిత్యము లనియు, నగ్నిష్టోమాదులు ఫలమునుగోరి చేయఁబడుటంబట్టి కామ్యము లనియు, నట్లే క్షత్రియులకును విశేషించి వారి కశ్వమేధము విధింపఁబడిన దనియు, వైశ్యులకు బ్రాహ్మణులకువలె యజ్ఞములు నిత్యములు కామ్యములు విధింపఁబడినవనియు, నట్లే శూద్రులకు నమస్కార మంత్రనిమంత్రితములుగాఁ బంచయజ్ఞములునిత్యము లనియు, విశేషించి కృషికర్మమునఁ దగులుదోషముల నిర్మూలించుకొఱకు ఖలయజ్ఞము (కళ్లమున దానము చేయుట) విహితమనియు, దాన సకలదోషములు తొలఁగు ననియు, ఖలయజ్ఞము విధియగుటంజేసి నిత్యమగుననియు, దోషాపనోదనఫలముగలుగుటంజేసి కామ్య మగుననియు, నద్దాన యజ్ఞఫలము

గలుగుననియు సారము. బ్రాహ్మణులుయజ్ఞము చేసిన నేఫలము కలుగునో యాఫలమే ఖలయజ్ఞమున శూద్రులు పొందుదురని యెందున్నది? పై నుదాహరించిన స్మృతిపురాణవాక్యముల యందుఁ జెప్పఁబడలేదే యని కొందఱాక్షేపింపవచ్చును. కాని వారు స్మృతులను నిష్పక్షపాతబుద్ధిం జదివినవాఁడు కారేమో యనుశంక యుదయించెడిని. చూడుఁడు.

శ్లో. "భార్యారతిశ్శుచిర్భృత్యభర్తౌద్ధక్రియారతః,
సమస్కారేణ మంత్రేణ పంచయజ్ఞాన్న హాపయేత్." ౧౨౧
(యాజ్ఞవల్క్యస్మృతి, ఆచారకాండము.)

వ్యా. "నమఇత్యనేన మంత్రేణ ఘూరోక్తాం పంచమహాయజ్ఞాన్ అహరహర్న హాపయేదనుతిష్ఠేత్. నమస్కారమంత్రంచ కేచిత్ 'దేవతాభ్యః పితృభ్యశ్చ మహాయోగిభ్య ఏవచ, నమస్స్వాహాయై స్వధాయై నిత్యమేవ నమోనమః' ఇతి వర్ణయంతి. నను ఇత్యన్యే. తత్ర వైశ్వదేవం లౌకికాగ్నౌ కర్తవ్యం. న వైవాహికేఽగ్నావితాన్యాచార్యాః"

అని విజ్ఞానేశ్వరకృతమితాక్షరావ్యాఖ్య.

అహింసా సత్యమస్తేయం శౌచమింద్రియనిగ్రహః,
దానం దమో దయా క్షాంతిస్సర్వేషాం ధర్మసాధనమ్. ౧౨౨
(యాజ్ఞవల్క్యస్మృతి.)

దీనింబట్టి మనమూహింపవలసిన దేమనఁగా వైశ్వదేవము పంచమహాయజ్ఞములు ఖలయజ్ఞము ననునివి శూద్రునకు విహితము లైనపుడు బ్రాహ్మణక్షత్రియులకు వైశ్యులకు వలె ఫలముగలదనియే. లేకున్నఁ బంచమహాయజ్ఞములు వైశ్వదేవము శూద్రుల కేల విధింతురు. అందును వీనిని వదలరాదని శాసించియుండుట పరికింపవలదా.

ఆయాయిజాతులకుఁ దగినకర్మములు నిత్యనైమిత్తిక ములు విధింపఁబడినవి. వాని నాచరించినపుడు ఫలము సమాన మగును. కావున వేదవిహితకర్మములు శూద్రులకు లేవే. మహర్షులు పక్షపాతము చేసిరే యని నిందింప నవకాశమే లేదు. వేద మేల చదువరాదనిరి? అనియందురేమో. అనవసర పరిశ్రమము లాభకారికాదనియే. శూద్రులు కృష్యాదికర్మములు చేయువలయును. వానఁ బక్కినజాతులు బ్రదుకుదురు. ఇట్టి మహోపకర్తలగుశూద్రులకు సులభములై మహాఫలప్రదము లగుకర్మ ములుండవలయునని, యతీంద్రియజ్ఞానసంపన్నులగు మహర్షు లాలోచించిరి. ఇది సామాన్యవిధి. విశేషవిధులు గలవు. మనుస్మృతి రెండవయధ్యాయమునందు

శ్లో. "శ్రద్ధధానశ్శుభాం విద్యామాదదీతావరాదపి,
అంత్యాదపి పరం ధర్మం స్త్రీరత్నం దుష్కులాదపి." అని పరిశుద్ధుఁడై విధినిషేధముల మానినయోగికి జాతిధర్మము లక్క ఱయే లేదని స్మృతులే విధించుచున్నవి.

"అంత్యశ్చండాలస్తస్మాదపి జ్ఞాతిస్మరాదేర్విహితయోగ ప్రకర్షాత్ దుష్కృతదోషోపభోగార్థమవాప్తచండాలజన్మ తః పరం ధర్మం మోక్షోపాయమాత్మజ్ఞానమాదదీత. తథా అజ్ఞానమేవోపక్రమ్య మోక్షధర్మే ప్రాప్యజ్ఞానం బ్రాహ్మణాత్ క్షత్రియాద్వైశ్యాచ్ఛూద్రాదపి నీచాదభిక్ష్ణం శ్రద్ధాతవ్యం శ్రద్ధధానేన నిత్యం" అనికుల్లూకభట్టు వ్యాఖ్యపూర్వజన్మను యోగాభ్యాసాదు లూనర్చి యేదో యొకిదుష్కృతవిశేష మునఁ జండాలత్వమున జన్మించినను దత్ప్రాపశేష మనుభవించు టకే యాజన్మ మెత్తినను నీచుఁడని భావింపక మోక్షధర్మము

నాతఁ డేఁతెంగినట్లు తెలిసినచో వానినుండి దాని గ్రహింప వచ్చునని మనుస్మృతిభావము. సామాన్యవిధులను విశేషవిధి బాధించును. ఇట్లు పరమకారుణికులగుమహర్షులు విధించి యుండుటం జూచియుఁ బక్షపాతమున శూద్రులకు వేదపఠ నము నిషేధించి రనుట మిగులఁ బొరపాటు. సులభమార్గమున స్వజాతిధర్మములమూలమున ఫలము లభించుచుండ మఱొక జాతికి విధించియున్న ధర్మముల నవలంబింపనేల? ఈవిషయ మునే శ్రీకృష్ణపరమాత్మయుఁ దెలిపెను.

"స్వేస్వే కర్మణ్యభిరతస్సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరతస్సిద్ధిం యథా విందతి తచ్ఛృణు."

అని. కొందఱు కులములు ప్రధానములు కావు. కల్పి తము లందురు. గుణములే ప్రధాన మందురు. ఆవిషయము ముందే వ్రాయఁబడినది. మరలఁ జర్చించుట్ యుక్తము కాదు. ఆయాయిజాతిధర్మముల ననుసరించి భగవంతు నారాధించి నచో ఫలము సమానముగాఁ గల్గునని భగవంతుఁడే తెల్పెను.

"యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్,
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః."

అని. సర్వజనకుఁ డగుపరాత్పరుని స్వనియతకర్మముచేత నారా ధించిన సిద్ధిని అనఁగా జ్ఞాననిష్ఠాయోగ్యతాలక్షణ యగుసిద్ధిని బొందుచున్నాఁడు. ఈశ్లోకమునకు శ్రీశంకరాచార్యవర్యులు శ్రీరామానుజాచార్యవర్యులు భాష్యము వ్రాసిరి. ఏకాభిప్రా యమే యనవచ్చును. శ్రీమధ్వాచార్యవర్యులు భాష్యము వ్రాయ లేదు. భిన్నాభిప్రాయ ముండిన వ్రాసియే యుందురు.

భగవంతు నేజాతిమానవుఁ డాజాతికి విహితములగు ధర్మములనే యాశ్రయించి నన్నారాధించినచో వారిని ధరింప

జేయుదునని విధించి యుండ నాయుపదేశమం దేల విశ్వాస మునుపరాదో తోఁపకున్నయది. భగవంతు నారాధించినఁగాని ముక్తి లేదన్న మాట శాస్త్రమునుండియే నేర్చుకొంటిమి. అందుఁ దెల్పియున్న విషయములఁ గొన్నింటిని విశ్వసింపక యుండుటు త్తమమార్గము కానేరదు. విజాతిధర్మముల నాశ్రయించిన ముక్తి లేదని భగవంతునితాత్పర్యమని స్పష్టముగుచున్నది. ఎట్లనఁగా,

"శ్రేయాఁ స్వధర్మో విగుణఃపరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్."

అని విధించుటయే పైయూహకుఁ గారణము. జాతిభేదములే తుచ్ఛము లనువారియసంగతాలాపములకు గీతాశాస్త్రము తలవంచుకొనుచున్నది. భగవంతుఁడే లేఁడనుట యావాద మునకంటె నుత్తమ మనవచ్చును. ఏల యనఁగా సర్వము మిథ్య యనువారు రెండవవారు. మొదటివారికి శాస్త్రమునఁ గలవిశ్వా సముద్బుశ్యాదృశ్య మనవచ్చును. కొందఱు శ్రీకృష్ణోపదేశమున కుఁగాలోచితమగునర్థము కల్పించువారును గలరు గీతల కర్థము ప్రాచీనోక్తము పనికిరా దనియు, నీకాలమునకుఁ దగినట్లర్థము చెప్పవలయుననియు నుద్ఘోషింతురు. శబ్దార్థము పనికిరాఁ డనియు రహస్యార్థము మాకు మహర్షులు తెలిపిరనియు నింకఁ గొందఱు పలుకుదురు. పాప మీఁడాంబికులకు మహర్షులు కనఁ బడి "లోకము మునిఁగిపోవుచున్నది. నీ వీయర్థము నుపదేశిం పుము. లేకున్నఁ జాల హానికల్గును" అని మొట్టపెట్టుకొనిరి కాఁబోలు. మహర్షులు వేదార్థమును మార్చువారు కారు. అవి వేకులును గారు. కావున వారిపల్కు లివియనుట సర్వా సంగతము.

మతికొందఱు సర్వమానవసోదరత్వమును నెలకొల్ప ప్రయత్నింతురు అది కేవలము పొరపాటు. సర్వమానవసోదరత్వము నెలకొల్ప శక్యమా? ఏనాటికిని గాదు. అట్టివాఁడీలోకమున నొక్కఁడుకూడ నుండఁడు. భగవంతుఁడొక్కఁడే యనవలయును. సర్వసమత్వము సామాన్యమా? కేవల గౌరవమును గోరియే యట్లుపన్యసింతురు. కాని వారికే యామాట కర్థము తెలియదు. ఇవ్విషయము నింతట వదలి భగవంతునుపదేశమును మాత్రమే తెలిసికొందము. వీరియుపదేశవాక్యములు జల్పములని త్రోసివేయుదము.

భగవంతుఁడు సదోషమే యైనను వదలఁగూడ దనఁగా నర్థమేమని యించుక విచారింతము. భగవంతుఁడే దాని కర్థమును దెనిపెను.

"సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్,
సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః."

సర్వకర్మములు దోషసహితములే. సత్త్వరజస్తమోగుణ భేదములవలన నని హేతువు చెప్పఁబడినది. ధూమమగ్ని నావరించి యున్నట్లు అని యుదాహరణ మియఁబడినది. స్వధర్మమును మాని పరధర్మము నాశ్రయించిన నదియు దోషయుతమేకావున నిర్దోషముకాని పరధర్మము నేల యాశ్రయింపవలెనని భగవంతుఁడడుగుచున్నవాఁడు. దీనింబట్టియే స్వజాతిధర్మముల వదలరాదని యర్థము కాలేదా. ఇఁక సారమేమనఁగాఁ దనజాతికి విధింపఁబడినకర్మములు నిస్సారము లనియుఁబరజాతిధర్మములుత్కృష్టములని తలంపక తాఁజేయుచున్నకర్మములను శ్రద్ధమై నాచరించుచు వానిఫలములసుమాత్ర మాశింపక భగవత్ప్రీతి

లోఅంకే కర్మములు చేయుచున్న వాడనని సంకల్పించుచున్న భగవంతునను గ్రహమున నాతడు కృతార్థుడగును. ఇంత కంటె నీవిషయమున సార మెంత యోజించినను గానరాదు.

కర్మయోగమున సిద్ధుడైట్టివాడనువిషయము నాలో చింతము. జ్ఞానసిద్ధునకు లక్షణములే యన్వయించును. భగవదర్పణముగా దాడ జేయుకర్మముల నాచరించి జ్ఞానసిద్ధి నొందిన వాడు విజనప్రదేశమున నుండి మితముగ ననఁగా దేహస్థితికి మాత్ర మనుకూలముగా భుజించుచు వాక్కును దేహమును మనస్సును నియమమున నునిచి సర్వదా ధ్యానయోగనిష్ఠుడై సర్వవస్తువ్యులయందు మమకారమును వదలి యుండునని భగవంతునిపలుకు. అహంకారాదుల మాని నిర్మముడై పరమశాంతుడై యుండుననియుఁ దదుపదేశము. ఎవ్వఁడు దృఢమనస్కుఁడో వాఁ డిట్టులుండును. ఈలక్షణములను బరిశీలించి వీఁడు వైరాగ్యవంతుఁడని మన మూహింపవచ్చును. అట్లుగాక సర్వదా మానవులలోఁ గలిసియుండి వాక్కాయమానసము లనియతము లగుచుండఁగా మాటలే ధ్యానముగాఁ బరదూషణమే జ్ఞానముగా స్వభూషణమే కర్మయోగముగా నుండు డాంబికు లజ్ఞాను లనఁదగుదురని భగవద్వాక్యమునుబట్టి మనము నిర్ణయింపవచ్చును ఇక్కాలమున నిట్టివా రెందఱో వంచకులు గలరు.

ఇట్లు భగవంతుఁడు శ్రీవిభుఁడుపదేశించి కడపట నర్జునునకిట్లు తెల్పెను. అర్జునా! నాయం దాసక్తుఁడవు కమ్ము. సంసారవారిధిని దరింతువు. దానికి నాయనుగ్రహమే కారణమగును. వేఱొకటి కానేరదు. నీవు నామాట నమ్మక యహం

కారము నాశ్రయించి యుద్ధము చేయనని తలంచితివేని నీయూహ నిష్ఫలమగును. నీ స్వభావకర్మము నిన్ను నిర్బంధింపఁగలదు. అనఁగాఁ గౌరవులుమార్కొని బాణముల నొప్పింప నీ కిపుడున్న శాంతము తొలఁగి యహంకారము కల్గునుజుమీ యని భగవంతుని యాశయము. జాతి స్వభావమగు కర్మము నిన్ను నిర్బంధింపఁగలదు. నీవిష్టపడకున్ననదియే నీచేతఁ జేయించును. భగవంతుఁడు నీహృదయమున వసించియున్న వాఁడు. సకలభూతములను జంత్రసుబొమ్మలవలె నాడించును. కావున నీయహంకారము కార్యకారి కానేరదని భావము. ఇంకనైన నాపరమాత్మను శరణు పొందుము. తత్ప్రసాదమున శాశ్వతపదము నీకు దొరకును.

ఆర్యులారా! దీనింబట్టి గట్టిగా నాలోచింపఁగా శ్రీకృష్ణుఁడు జాతిస్వభావకర్మములను వదలితి మన్న నవి నిర్బంధించుననియు నవశుఁడై వాని నాచరించుననియు సారమని తేలునుగదా. అజ్ఞానులు జాతు లిటీవలఁ గల్పితము లనుట పొల్లు గాదా. వారికి జాతిస్వరూపము తెలియు నన నవకాశము గలదా. అల్పబుద్ధులై తమకేమో యనుభవము లున్నట్లు వ్యభిచరించుట వంచింపఁ గోరియే కదా. వారు తమమేలును బాడుచేసికొనునంతటి యవివేకులు గారా. తుట్టతుదకు శ్రీకృష్ణుఁడర్జునున కేమని సారభూతోపదేశము చేసెను? అర్జునా! నాయండే మనస్సుంచుము. సర్వవిధముల నన్నే యారాధింపుము. నాకే నమస్కరింపుము. నన్నుఁ జెందుదువు. అనఁగా సర్వమునకు నన్నే నమ్ముకొనియుండుమని భావము. అని పలికి మఱొక్కయుపదేశము చేసెను.

"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామిమా శుచః."

అని. ఈశ్లోకమునే కొందఱు చరమమంత్ర మని యందురు. ఈమంత్రము సోమరిపోతులకు మహోపకారము. సర్వధర్మములను జేయుట మాని నన్నే శరణము నొందుము. సర్వదురితములు తొలఁగునట్లు చేయుదును. నిశ్చింతముగా నుండుము. అని దీని కర్థము చెప్పుచుఁ గర్మముల వదలుమార్గ మన్వేషించువారల కీశ్లోకము ప్రాణపదమువంటి దగును. భాష్యవిరుద్ధమైనను సకారణముగనే యిట్లర్థము చెప్పఁదలంచినాఁడను.

అర్థము. సర్వధర్మాన్=సకలవిధధర్మములను, పరిత్యజ్య=వదలివెట్టి, ఏకంమా=ఒక్కనన్నే. శరణం=రక్షకునిగా, మా వ్రజ=ఆశ్రయింపకుము. సకలధర్మములను జాత్యుక్తముల నాచరించుచు, వానిఫలములను నాకర్పించుచు ననున్ను శరణుపొందుము. నీ వట్లుచేసిన పాపములను దొలఁగింతును. దుగ్ధింపకుము. అని. ఈయర్థము వక్తవ్యముగునా యన్న నించుక సమాధానము వ్రాసెదను. "కురు కర్మైవ" యని కర్మసిద్ధాంతమును బెక్కుతావుల స్థాపించెను. జాతిధర్మములను విధించెను. వాని నాచరించి తరించుచెట్లో తెల్పెను. ఇన్నియుపదేశములను బోధ్రోలి యిట్లుపదేశించునాయని యాక్షేపింప నవకాశము కలదు. సకలవిధముల నాతనిమనస్సును బరీక్షించి సకలసంశయములు తీర్చి తుదిమార్గము తన్నాశ్రయించుటగాన దాని నుపదేశించె ననునదియే దానికి సమాధానము. అంతియగాని లోఁగలయుపదేశములు వ్యర్థములనియుఁ బ్రొద్దుపోక యుపదేశించితిననియు నిదియే నాభావమనియుఁ దరణో

మామేకం=ఇచటఁ బ్రయర్థమందు వృద్ధ్యభావమార్షమనవలయును.

పాయ మిదియే యనియుఁ గాదు. సకలకర్మములు విధియుత ముగా నాచరించి తత్ఫలములను భగవదర్పణము చేయుటయే కదా భక్తునిలక్షణము.భగవంతు నాశ్రయించుటనఁగా నదియే. కావున సకలధర్మములను మాని నన్నాశ్రయింపుమా యను దానికి విపరీతార్థము చేయరాదు.చేయుచున్న ధర్మము లన్నియు నాకర్పింపుమా యనియు వానిఫలములఁ గోరకుమా యనియుఁ జేయుచుండియు నాసక్తిలేకయుండుఁ డనఁగాఁ దత్ఫలములఁ గోరకుండుఁ డే వానిని వదలుట యనియు దానిసారము. సకల ధర్మములను బరిత్యజించి భగవంతునే యాశ్రయించువాఁడు ముక్తుఁడే యగును. ఆస్థితియం దుండువానికిఁ బ్రపంచమంత యు భగవద్రూపముగనే కనఁబడును. కాని వేఱువిధముగాఁ గనంబడదు. అట్టివాఁడు చేయఁదగుకర్మ మేదియు నుండదు. ఆస్థితియం దుండఁదగనివారెల్ల నాశ్లోకము నమ్మి కర్మములు వదలుట యనఁగాఁ దమతరణోపాయమును వదలుఁ డనియ ర్థము. దుర్మతులై పరద్రవ్యాభిలాషు లగువారు గురువుల మని పేరుపెట్టుకొని యీచరమమంత్రము నుపదేశింతురు. తమ్ము నమ్మినపామరులను సంసారాంధువున ముంచి తమరు మునుంగుదురు. అట్టిగురువుల నమ్మిమోసపోవక స్వజాతివిహిత కర్మముల నాచరించి ఫలము నాశింపక భగవత్ప్రీతికొఱకై వానిని దారవోసి సర్వశరణ్యుఁడు కరుణాసముద్రుఁడు భక్త రక్షణబద్ధదీక్షుఁడు నగుశ్రీకృష్ణపరబ్రహ్మము నాశ్రయింపవల యును. ఇదియే గీతాశాస్త్రసారము. ఇంతకంటె సారతరమగు విషయము వెదకిచూచినను గానరాదు.

ఇఁక నుపసంహరించుచు భగవంతుఁ డేమిచెప్పె ననుదానిం బరికింతము. అర్జునా! యీశాస్త్రము రహస్యము తపో

రహితునకును,భక్తుడు కానివానికిని, గురుశుశ్రూషానిరతుడు గాకుండువానికిని, నన్ను ద్వేషించువానికి నుపదేశింపరాదు. అనఁగా నీనాలుగుగుణములుగలవానికే యుపదేశింపవలయు నని కృష్ణపరమాత్మ తెల్పెను. ఏల! తథోనిరతుఁడు గానివానికి శ్రద్ధయుండదు .కష్టములకోర్చుపట్టుదలయుండినఁగాని వాఁడు యోగ్యుఁడు కాఁడు భక్తుడు కానివాని కాయుపదేశమునం దుఁ బ్రీతియుండదు.పరమప్రీతియుండినఁగాని విన్నదానిని మరల మరల మననముచేయునాసక్తియుండదు.గురుశుశ్రూష చేయని వాని కహంకారమునశింపదు.నాకన్న నధికులు గల రనుభావమే నిరహంకారలక్షణము.అట్టి యహంకారము వదలినఁగాని చెప్పి నదానియందు విశ్వాసము గుదురదు. ఈమూఁడును గుదిరినను భగవంతునికల్యాణగుణములను విని నిష్టపడనిదుర్గుణ ముండిన నేయుపదేశముఫలింపదు కావున నీనాలుగుగుణములు కలవాఁ డెవ్వఁడో వాని కుపదేశించిననే ఫలించును. లేనిచో నాయుపదే శకాలమువ్యర్థముచేసినట్లగును. ఇదియే శ్రీహరిభావము.గొందఱు ప్రార్థించి ప్రార్థించి గీతార్థము నుపదేశింతురు. కాని యుపదే శించువారికిఁగాని వినువారికిఁగాని గీత ఫలము నీయదని మన మూహింపవలయును. కీర్తికాములై గొందఱు గీతార్థమును జెప్పుచుందురు. ప్రార్థించి వినఁ గోరిన పాత్రుఁడగుశ్రోత దొర కినఁగాని వేదాంతవిషయములను బలుకరాదు. తుద కవి యప హాస్యమునకుఁ దావలము లగును. కనుకనే పరాత్పరుఁ డిట్టి లక్షణములుగలవానికి నుపదేశింపఁ దగునని యాజ్ఞాపించెను. భక్తులెల్లరును భగవంతునియాజ్ఞను శిరసావహించి గీతాశాస్త్ర మును బఠించి దానియర్థమును భక్తిభావమునఁ దెలిసికొని

తెలిసికొంటిమి ఇకఁజాలునని తృప్తిపడక యనుకూలమున్నంత దనుక దాని నాచరింపఁ బ్రయత్నింపవలయును.

శ్రీభగవద్గీతాహృదయము.

నిష్పక్షపాతమతులారా ! సత్యాన్వేషణతత్పరులారా! భక్తిభావభూషితులారా! భగవద్గీతాశాస్త్రము పదునెనిమిద ధ్యాయములు పఠించితిరి. నావ్రాసినయభిప్రాయమును జదివితిరి. ఇఁక గీతాశాస్త్రహృదయ మేమని సంగ్రహించి వ్రాసెదను. ఇందెందేని ప్రాగుక్తవిషయములు రావచ్చును. అవి పునరుక్తిదోషలక్ష్యములుగాఁ దలంపకుఁడు అభిప్రాయభేదములున్నంతన నను దూఱకుఁడు. ఏకాభిప్రాయ మెల్లరకు నుండుటసంభవనము. ఇందెమేని సారము కలదా యని విచారించుట సుజనులధర్మము. దానిని పదలక పఠించినయెడల సత్య మేది యని తోఁచును.

భగవంతుఁ డీశాస్త్రమునఁ గర్మసిద్ధాంతమునే బోధించెనని వ్రాసియుంటినిగదా. మొదటియాఱధ్యాయములు కర్మమును దెలుపుననియు, రెండవషట్కము భక్తిని దెలుపుననియు, మూఁడవ షట్కము వైరాగ్యమును దెలుపుననియుఁ గొందఱమతము. ఈపదునెనిమిదధ్యాయములచేతను శ్రీహరి యర్జునునకుఁ గర్మము చేయఁదగినదని బోధించెననియు, నవాంతరములగు భక్తిజ్ఞానములు కర్మస్వరూపము దృఢపడుటకే దెలుపఁబడినవనియు నాయాశయము. ఇదియే యాసమయమున నుపదేశింప నర్జునునియుఁ గార్యరూపమునఁ గర్మసిద్ధాంతమే పరిణమించెననియు నీరెండుకారణములను బట్టి యాలోచింపఁగా నాయాశయమే దృఢపడుననియు నాసిద్ధాంతసారము.

యోగము భక్తి యనువిషయముల నేల వచించెననఁగా నర్జునుని చిత్తము వ్యాకులమైయుండుటంబట్టి తా నెల్లఁబూనువిషయమును జక్కఁగా గ్రహింపఁ జాలదనియు, గ్రహించినదానిని నిలుపుకొనఁ జాలదనియుఁ దలంచి శ్రీహరి నాలుగుమాటలు యోగమును గుఱించియు నాలుగుమాటలు భక్తినిగూర్చియుఁ దెల్పెను. భక్తిలేనిచో భగవంతునారాధింప వీలులేదనియు, భక్తిలేక చేసినకర్మము నిష్ఫలమే యనియు నాహారియాశయము. భక్తియనఁగా నిరతిశయప్రీతి. అది కలిగి చేసిన నేకార్యము సఫలమగును. అది విడిచిచేసినది నిష్ఫలమగును. భక్తియందు శ్రద్ధయు నంతరూఢమయి యుండు. కావున వాని స్వరూపమును దెలిపి శ్రీహరి యర్జునుఁడు చేయఁదగినకర్మమును దెలిపెను. ముక్తికాముఁడర్జునుఁ డని హరి తలంచెనా? అట్టి యూహా పరాత్పరున కేలగలుగును? పోనిండు. కర్మముగాక మఱెద్దానిని బ్రధానమనితెల్పెనో ఫలమద్దానికిఁ బ్రతికూలముగ నుండఁదగునా? అర్జును నొకసాధనముగాఁ గొని మహావీరుల వధింపనెంచిన శ్రీకృష్ణమూర్తి యర్జునుని సన్న్యాసిగానో యోగిగానో చేయనెంచునా? ఇన్నివిషయము లుపదేశించి తుట్టతుదకు నీజాతిస్వభావకర్మము నిన్ను నిర్బంధించి చేయించును. కావున నాయుపదేశమును జక్కఁగా విమర్శించి యేది చేయఁదగునో దానిని జేయుమని తెల్పెనుగదా! నీవు యుద్ధము చేయమానినను నీచేఁ దది చేయింపక వదలదని యేల పలికెనో. ఇంచుక యూహించినఁ దోఁపకపోవునా? కావుననే యిందుఁ బ్రతిమానవుఁడు తనజాతిస్వభావానుగుణము లగు కర్మములను విధియుతముగా నాచరింపక తప్పదనియే తెల్పె

నని నే నభిప్రాయపడితిని. దానిని సమర్థించుప్రమాణముల నుదాహరించుచున్నాడను. ఆశ్లోకముల నన్నింటి నుదాహరించిన గ్రంథవిస్తరమగునన్నభీతిచేతను, ఈగ్రంథముననే మూలమంతయు నుండుటంజేసియు నాయాయధ్యాయముల సంఖ్యయు, శ్లోకాదిపాదమును వ్రాసెదను.

రెండవయధ్యాయము.

	శ్లో.		శ్లో.
అంతవంత ఇమే దేహాః	౧౮	బుద్ధియుక్తో జహాతీహ	౫౦
స్వధర్మమపి చావేక్ష్య.	౩౧	కర్మజం బుద్ధి యుక్తాహి	౫౧
యదృచ్ఛయా చోపపన్నం	౩౨	మూడవయధ్యాయము.	
అథ చేత్త్వమిమం ధర్మం	౩౩	లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా	౩
అకీర్తిం చాపి భూతాని	౩౪	న కర్మణామనారంభాత్	౪
భయాద్రణాదుపరతం	౩౫	న హి కశ్చిత్ క్షణమపి	౫
అవాచ్యవాదాంశ్చ	౩౬	యస్త్విన్ద్రియాణి మనసా	౬
హతో వా వాప్స్యసిస్వర్గం	౩౭	నియతం కురు కర్మత్వం	౮
సుఖదుఃఖే సమే కృత్వా	౩౮	యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర	౯
ఏషాతేఽభిహితా సాంఖ్యే	౩౯	సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా	౧౦
నేహాభిక్రమనాశోఽస్తి	౪౦	ఇష్టాన్ భోగాన్హివోదేవాః	౧౨
వ్యవసాయాత్మికా బుద్ధిః	౪౧	యజ్ఞశిష్టాశినస్సంతః	౧౩
కామాత్మానస్స్వర్గపరాః	౪౩	అన్నాద్భవంతి భూతాని	౧౪
కర్మణ్యేవాధికారస్తే	౪౭	కర్మ బ్రహ్మోద్భవం విద్ధి	౧౫
యోగస్థః కురు కర్మాణి	౪౮	ఏవం ప్రవర్తితం చక్రం	౧౬
దూరేణ హ్యవరం కర్మ	౪౯		

	శ్లో.
యస్త్వాత్మరతిరేవస్యాత్	౧౭
తస్యాదసక్తస్సతతం	౧౯
కర్మణైవహి సంసిద్ధిం	౨౦
యద్యదాచరతి శ్రేష్ఠః	౨౧
సక్తాః కర్మణ్యవిద్వాంసః	౨౫
న బుద్ధిభేదం జనయేత్	౨౬
తత్త్వవిత్తు మహాబాహో	౨౮
మయి సర్వాణి కర్మాణి	౩౦
యే యే మతమిదం నిత్యం	౩౧
యే త్వేతదభ్యసూయంతః	౩౨
సదృశం చేష్టతే స్వస్యాః	౩౩
శ్రేయాన్ స్వధర్మో విగుణః	౩౫

నాల్గవయధ్యాయము.

కాంక్షంతః కర్మణాం సిద్ధిం	౧౨
చాతుర్వర్ణ్యం మయా సృష్టం	౧౩
న మాం కర్మాణి లింపంతి	౧౪
ఏవం జ్ఞాత్వా కృతం కర్మ	౧౫
కిం కర్మ కిమకర్మేతి	౧౬
కర్మణో హ్యపి బోద్ధవ్యం	౧౭
కర్మణ్యకర్మ యః పశ్యేత్	౧౮
యస్య సర్వే సమారంభాః	౧౯
త్యక్త్వా కర్మఫలాసంగం	౨౦
నిరాశీ ర్యతచిత్తాత్మా	౨౧
యదృచ్ఛాలాభసంతుష్టః	౨౨
గతసంగస్య ముక్తస్య	౨౩
బ్రహ్మార్పణం బ్రహ్మహవిః	౨౪
దైవమే వాపరం యజ్ఞం	౨౫
సర్వాణీంద్రియకర్మాణి	౨౭
ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞాః	౨౮
యజ్ఞశిష్టామృతభుజో	౩౧
ఏవం బహువిధా యజ్ఞాః	౩౨
శ్రేయాన్ ద్రవ్యమయాత్	౩౩

ఐదవయధ్యాయము.

సన్న్యాసః కర్మయోగశ్చ	౧
యోగయుక్తో విశుద్ధాత్మా	౭
బ్రహ్మణ్యాధాయ కర్మాణి	౧౦
కాయేన మనసా బుద్ధ్యా	౧౧
యుక్తః కర్మఫలం త్యక్త్వా	౧౨
సర్వకర్మాణి మనసా	౧౩
న కర్తృత్వం న కర్మాణి	౧౪

ఆఱవయధ్యాయము.

అనాశ్రితః కర్మఫలం	౧
ఆరురుక్షోర్మునేర్యోగం	౩
యదాహి నేంద్రియార్థేషు	౪

తొమ్మిదవయధ్యాయము.

యత్కరోషి యదశ్నాసి	౨౭

	శ్లో.
పదునొకండవయధ్యాయము	
తస్మా త్త్వ ముత్తిష్ఠ	౩౩
ద్రోణం చ భీష్మం చ	౩౪
మత్కర్మకృ న్మత్పరమః	౫౫
పండ్రెండవయధ్యాయము.	
యే తు సర్వాణి కర్మాణి	౬
ఆభ్యాసేఽప్యసమర్థోఽసి	౧౦
శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్	౧౨
పదునాల్గవయధ్యాయము.	
కర్మణ స్సుకృత స్యాహుః	౧౬
సత్త్వాత్సంజాయతే జ్ఞానం	౧౭
ఊర్ధ్వంగచ్ఛంతిసత్త్వస్థాః	౧౮
పదునేడవయధ్యాయము.	
అఫలాకాంక్షిభిః	౧౧
అభిసంధాయ తు ఫలం	౧౨
విధిహీన మసృష్టాన్నం	౧౩
దేవద్విజగురుప్రాజ్ఞ	౧౪
అనుద్వేగకరం	౧౫
మనఃప్రసాద సౌమ్యత్వం	౧౬
శ్రద్ధయా పరయా తప్తం	౧౭
సత్కారమానపూజార్థం	౧౮
మూఢగ్రాహేణాత్మనః	౧౯
దాతవ్య మితి యద్దానం	౨౦

	శ్లో.
యత్తు ప్రత్యుపకారార్థం	౨౧
అదేశకాలే యద్దానం	౨౨
ఓం తత్సదితి నిర్దేశః	౨౩
తస్మాదోమిత్యుదాహృత్య	౨౪
తదిత్యనభిసంధాయ	౨౫
సద్భావే సాధుభావే చ	౨౬
యజ్ఞే తపసి దానే చ	౨౭
అశ్రద్ధయా హుతం దత్తం	౨౮
పదునైదవయధ్యాయము.	
యజ్ఞో దానం తపః కర్మ	౫
ఏతాన్యపి తు కర్మాణి	౬
నియతస్య తు సన్న్యాసః	౭
దుఃఖమిత్యేవ యత్కర్మ	౮
కార్య మిత్యేవ యత్కర్మ	౯
న హి దేహభృతాం కర్మ	౧౧
అనిష్టమిష్టం మిశ్రం చ	౧౨
జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా	౧౮
జ్ఞానం కర్మ చ కర్తా చ	౧౯
సర్వభూతేషు యేనైకం	౨౦
నియతం సంగరహితం	౨౩
యత్తు కామేప్సునా కర్మ	౨౪
అనుబంధం క్షయంహింసాం	౨౫
ముక్తసంగోఽనహంవాదీ	౨౬
రాగీ కర్మఫలప్రేప్సుః	౨౭

	శ్లో.		శ్లో.
ముక్తసంగోనహంవాదీ	౨౬	అసక్తబుద్ధిస్సర్వత్ర	౪౯
బ్రాహ్మణక్షత్రియవిశాం	౪౧	సిద్ధిం ప్రాప్తో యథాబ్రహ్మ	౫౦
శమో దమస్తప శ్శౌచం	౪౨	సర్వకర్మాణ్యపి సదా	౫౬
శౌర్యం తేజో ధృతిః	౪౩	చేతసా సర్వకర్మాణి	౫౭
కృషిగౌరక్ష్యవాణిజ్యం	౪౪	యదహంకార మాశ్రిత్య	౫౯
స్వేస్వే కర్మణ్యభిరతః	౪౫	స్వభావజేన కౌంతేయ	౬౦
యతః ప్రవృత్తి ర్భూతానాం	౪౬	మన్మనా భవ మద్భక్తో	౬౫
శ్రేయాన్ స్వధర్మోవిగుణః	౪౭	సర్వధర్మాన్ పరిత్యజ్య	౬౬
సహజం కర్మ కౌంతేయ	౪౮	నష్టో మోహః	౭౩

మహానుభావులారా! యీ ప్రమాణములం బరికించి తిరి కదా! గీతాశాస్త్రము నుపసంహరించుచు భగవంతుఁ డను గ్రహించిన దేమని "యర్జునా! అహంకారమూని యుద్ధము చేయనని నీవంటివేని నీజాతిస్వభావకర్మము నిన్ను నిర్బంధించి నీచేతనే యుద్ధము చేయించుఁ జుమీ. అవశుఁడవై నీవే యపుడు యుద్ధము చేయుదువు. కావున సర్వేశ్వరుఁడ నగునన్ను శరణు నొందుము. నావాక్యము ననుసరించి కర్మము నొనరింపుము. ఫలమును గోరకుము. ధర్మ మనుబుద్ధిచే గర్మమును జేయుము. సర్వఫలముల నాకర్పింపుము." అని కదా యుపదేశించెను. అర్జునునకు వైరాగ్యమును గల్గించుటూహయే శ్రీహరికి నుండిన విజనప్రదేశమున 'ముక్కు మూసికొని తపస్సు చేయుమా' యని యడవులకేల పంపియుండఁడుఁ? ప్రతిమానవుఁడు జాత్యుక్తకర్మమును ధర్మమనియే నిశ్చయించి యాచరింపవలయుననియుఁ, దాను కర్త ననునహంకారమును గాని

యీఫలము నాకు రావలయుననన్న వాంఛయుఁ బొందక నిరహంకారుఁడై నిర్మముఁడై తాఁజేయుకర్మములను భగవదర్పణముచేయవలయుననియు, నదియేతన్ను సేవించుమార్గమనియు శ్రీకృష్ణమూర్తిభావ మనవలయును. ఆయుపదేశము నాలకింపఁ సకలసంశయములు దూరముగఁ దొలఁగిపోవఁగా నర్జునుఁడు నీవాక్యముచొప్పునఁ జేసెదనని బదులు చెప్పెను. నీచెప్పినట్లఁగా యుద్ధమును జేసెదను కర్తను నేననునహంకారమ తొలఁగినది. అనియేకదా యర్జునునిభావము. ఈరెండు విషయములను బరిశీలించినఁ దేలెడి సిద్ధాంతమేది? పైఁజెప్పినదిదే కాక మఱియొకఁడగునా కావునసే గీతాశాస్త్రము ప్రతివానవ్వుఁడు జాతికిఁ దగినకర్మముల నాచరింపవలయుననియు, జాతివదల రాదనియుఁ, బరకీయధర్మములు తనజాతిధర్మములకంను త్తమములని యాశపడి వాని నాచరింపరాదనియు, నట్లాచరించిన భగవదనుగ్రహమునకు బాత్రుఁడు కాఁడనియుఁ, దనజధర్మములు నీచములను భావమే యుండరాదనియు, నేవాఁకాని స్వజాతిధర్మముల నాచరించిన భగవదనుగ్రహము నొఁనననియు, భగవత్కరుణయెల్లరకు సమానముగాఁ బొందునవశము కలదనియు స్పష్టపఱచుచున్నది. శ్రీహరికరుణకుఁత్రుఁడు బ్రాహ్మణుఁడేయనుభావ మూని యాధర్మములనేమనకూడ నాచరింపవలయుననుభావను న్యాయ్యముకాదని కృష్ణమూర్తియే స్పష్టీకరించెను. పరజాతిధర్మము భయావహయగునని తేటపఱచెను. జాతిస్వభావకర్మములు నడుమ నెఱతనో కల్పింపఁబడినవి కావనియు, సర్వజ్ఞుఁడనగు నాచేతనే కఁసఁబడెనని తేటతెల్లముగఁ బలికెను. నాకరుణను గోరువాఁ స్వజాతిధర్మముల విడువరాదని హెచ్చరించెను. ఏకర్మము

ాచరింతురో వానిఫలములను మాత్రము కోరరాదని యెఱిం
గించెను శాస్త్రములనేనమ్మి తదుక్తప్రకారము నడువవలయును-
గాని తోఁచినట్లెల్లఁ బ్రవర్తింపరాదని హితము తెలిపెను.అట్టివా
ఁహాపరములకు దూరులగుట తప్పదని నచ్చఁ జెప్పెను. నాల్గుజా
లలలో స్వజాతిధర్మముల నాచరించుచు నన్నారాధించువారికి
లము సమానమేయనునదినాభావమునివిశదీకరించెను. జాతులు
ర్మములు నడుమ నెవరిచేతనో కల్పింపఁబడె ననుమాటలు
చ్చములని యనువదించెను. తనకుఁ దోఁచినట్లే ప్రవర్తింప
ాదని వాక్కు చ్చెను. శాస్త్రమే శరణమని నమ్మకపోయిన నాభ
ఁడు కానేరఁడనుభావముచ్చేర్చెదమునఁ బలికెను.ఆర్యు
ా! ఇవ్విధమున నీగీతాశాస్త్రము వర్ణాశ్రమధర్మముల బో
ంచుచు యోగాభ్యాసము ముఖ్యతమమని తేటపఱచుచు
నాశ్రితకర్మములను భక్తిసాంద్రుఁడై యాచరింపవలయునని
ఁపదేశించుచుఁ గడతేఱునుపాయమును స్పష్టపఱచుచు
ది. కావుననే యిది యుపనిషత్తనఁ బ్రఖ్యాతిఁ గాంచెను.
వంతునిచెంతకుం జేర్చునది యనియే యుపనిషచ్ఛబ్దార్థ మని
క్తనులభావము. కావున నెల్లరు భక్తిభావమున దీనిం
ంచి యంతతోఁ దృప్తినొందక దానియర్థమును జక్కఁగా
ళింగి చాలునని తనివిచెందక దాని నాచరించుటకుఁ బ్రయ
ంచి శ్రీపరాత్పరునికృపకుఁ బాత్రులు కావలయునని కోరు
న్నాఁడను. ఇంతట నీగీతాశాస్త్రవిషయమును బరిసమాప్తి
ఁ జేయుచున్నాఁడను.

ఓం తత్సత్ శ్రీ. శ్రీ. శ్రీ.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.